శ్రీ

వర్ణనరత్నాకరము

1-2 భాగములు.



దాసరి లక్ష్మణస్వామి,

పిఠాపురము, (తూర్పుగోదావరిజిల్లా.)

1927.

రాజపోషకులు.



మహారాజరాజశ్రీ శ్రీ దామెర సీతారామస్వామిగారు, పిఠాపురము.

శ్రీ చెలికాని చినజగన్నాథరావుగారు
శ్రీ చెలికాని ధర్మారావుగారు, బార్. ఎట్. లా.
శ్రీ చెలికాని సూర్యారావుగారు
} ఎర్నగూడెము గౌరీపట్నము వగైరా యెస్టేట్ల జమీందారులు, చిత్రాడ.

శ్రీ రాజా కోటగిరి వేంకటకృష్ణారావుబహద్దరుగారు, కుమారజమీందారు, గంపలగూడెము.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరుగారు, జమీందారు, ఉయ్యూరు.

శ్రీ రాజా సూరానేని వేంకటనారాయణరావు బహద్దరుగారు, జమీందారు, మైలవరము.

శ్రీ రాజా మల్రాజు వేంకటనరసింహారావు బహద్దరుగారు, జమీందారు, నర్సరావుపేట.

శ్రీ మంత్రు రాజా అంకినీడుప్రసాద్ బహద్దరు దొరగారు. B. A. జమీందారు, చల్లపల్లి.

శ్రీ రాజా వెల్లంకి వేంకటకృష్ణారావుబహద్దరుగారు జమీందారు వ్రాటుకూరు.

శ్రీ సూరానేని వేంకటరామ అప్పారావుబహద్దరుగారు జమీందారు ఉల్లిపాలెము.

శ్రీ రావు తిరుపతిరాయనింగారు
శ్రీ రావు వేంకటరావుగారు
} కంచనపల్లిప్రొప్రైటర్సు, తిమ్మాపురము.

రాజపోషకులు.

శ్రీ పిఠాపురము ఎస్టేటు దివాను కోకా వేంకటసుబ్బారావు నాయఁడు గారు.

శ్రీ పిఠాపురము ఎస్టేటు పెర్సనల్ అసిస్టెంటుదివాను చిల్లరిగె జోగయ్యపంతులుగారు.

శ్రీ పిఠాపురము ఎస్టేటు తాణేదారు, & తాలూకాబోర్డుప్రెసిడెంటు, పిళ్ళారిశెట్టి రంగబ్రహ్మారావునాయఁడుగారు.

శ్రీ పిఠాపురము ఎస్టేటు యింజనీయరు కె. కృష్ణస్వామిఅయ్యరుగారు.

శ్రీ ద్రోణంరాజు రామమూర్తిగారు Assistant Superintendent Maharajah's Orphanage.

శ్రీ రావు సూర్యారావుగారు Commissioner Hindu Religious Endowments Board, Madras

శ్రీ ఇనుగంటి వెంకయ్యగారు చిత్రాడ.

శ్రీ రావువేంకటరావుగారు. గోరస.

శ్రీ రావు రామారావుగారు ఈనాందార్లు కొండెవరం.

శ్రీ గజరావు చిన్నారావుగారు ఈనాందార్లు కొండెవరము.

శ్రీ యినుగంటి అచ్చియ్యగారు ఈనాందార్లు పిఠాపురం.

శ్రీ చెలికాని రమణయ్యమ్మగారు ,,

శ్రీ చెలికాని సీతయ్యమ్మగారు కాటావ్రిపులపల్లి

శ్రీ రాజా అల్లూరి చినసూర్యనారాయణ రాజుగారు, ప్రొప్రయిటరు, చించినాడ.

శ్రీ రాజా వత్సవాయ వేంకట జగన్నాధ జగపతిబహద్దరుగారు పెద్దాపురము.

శ్రీ రాజా దాట్ల వేంకట సూర్యనారాయణజగపతిరాజు...

శ్రీ రాజా వత్సవాయ రాయజగ...

రాజపోషకులు.

శ్రీ పంతం వెంకయ్యగారు }
శ్రీ పంతం సుబ్బయ్యగారు } ల్యాండ్‌లార్డ్సు, గొద్దనాపల్లి.
శ్రీ పంతం వెంకట్రావుగారు }

శ్రీ మత్కిశాంబి రంగాచార్యులుగారు, M. A. B. L. Prof of Mathematics Maharajah's Vizianagaram.

శ్రీ వసుమర్తి వీరభద్రస్వామిగారు B. A. విజయనగరము.

శ్రీ వి. రామకృష్ణగారు I. C. S. దివాను జయపురము.

శ్రీ తంపా వెంకయ్యగారు పిఠాపురము.

శ్రీ చందవాల వీరాస్వామిగారు ఈనాందార్లు పిఠాపురము

శ్రీ చక్రవర్తుల పద్మరాజుగారు గ్రామమునసబు పిఠాపురము.

శ్రీ రాజా దాట్ల వేంకట అనంత విజయరామ రాజుగారు, }
శ్రీ రాజా దాట్ల వేంకటఅప్పలరాజుగారు, } శ్రీ వేంకటరామరాజుగారి పుత్రులు, ధర్మవరము.

శ్రీ రాజా దాట్ల వేంకటకృష్ణంరాజుగారు, విజయనగరము.

శ్రీ దారా త్రిపురసుందరలింగముగారు, ప్రొప్రైటరు బొద్దాంవాలండా.

శ్రీ తాడి బుల్లిగంగిరెడ్డిగారు యూనియన్‌బోర్డుప్రెసిడెంటు గొల్లలమామిడాడ.

శ్రీ మండ తమ్మయ్యరెడ్డిగారు ఈనాందార్లు గొల్లలమామిడాడ.

శ్రీ దాట్ల వేంకటసుబ్బరాజుగారు ల్యాండ్‌లార్డు వీరవరము.

శ్రీ బాకురుపండా వేంకటరమణమూర్తిగారు విశాఖపట్టణము.

శ్రీ తీమూళ శంకరయ్యగారు ,,

శ్రీ బ్రహ్మాండం వేంకట లక్ష్మీనారాయణరావుగారు శ్రోత్రియందారు బాపట్ల.

శ్రీ కలగాని సూర్యనారాయణగారు పిఠాపురము.

శ్రీ పిడి వెంకన్నగారు ,,

ప్రధానపోషకులు.



శ్రీ విక్రమ దేవవర్మగారు, విశాఖపట్టణము.

శ్రీ ప్రభల లక్ష్మీనరసింహముపంతులుగారు, B. A. B. L. హైకోర్టు వకీలు.

శ్రీ భూపతిరాజు వేంకటపతిరాజుగారు, C. I. E. హైకోర్టువకీలు.

శ్రీ బొడ్డు వేంకటేశముదొరగారు, విజయనగరము.

శ్రీ చెవ్వూరి సుబ్బారావుగారు, B. A L. T. విజయనగరము.

శ్రీ వరదా కామేశ్వరరావునాయఁడుగారు, జమీందార్ of పూండి.

శ్రీ గొట్టుముక్కల సీతారామరాజుగారు, ఈనాందార్లు, ప్రత్తిపాడు.

శ్రీ కొక్కొండ రామశేషగిరిరావుగారు, ,, కిర్లంపూడి.

శ్రీ తోట సూర్యారావుగారు, పెద్దాపురం తాలూకాబోర్డు వైస్‌ప్రెసిడెంటు, వీరవరము.

శ్రీ తోట పద్మనాభంగారు, ల్యాండ్‌లార్డ్ వీరవరము.

శ్రీ పిఠాపురము ఎస్టేటు యెలక్ట్రిషన్ & మోటారు సూపరింటెండెంటు ఈయూణి వెంకట నరసింహాచార్యులుగారు.

శ్రీ పిఠాపురము ఎస్టేటు ఓవర్సీయరు నాయని పెరుమాళ్లు నాయఁడుగారు.

శ్రీ కోలంక వీరవరమువగైరా ఎస్టేట్లదివాను అకొండి వెంకటరత్నము పంతులుగారు, పిఠాపురము.

శ్రీ రెడ్డిం అప్పారావుగారు, పెత్తనదారు & పిఠాపురము యూనియన్ బోర్డు మెంబరు.

శ్రీ బొంగు జగన్నాథముగారు, పిఠాపురము.

శ్రీ రేపాక వెంకటాద్రిజు & సన్సు జనరల్ మర్చెంట్సు పిఠాపురము.

శ్రీ బాదం సూర్యముగారు, జనరల్ మర్చెంట్సు, పిఠాపురము.

ప్రధానపోషకులు.

శ్రీ ఇనుగంటి వేంకటభుజంగరావుగారు, బొబ్బిలి.

శ్రీ పసుపులేటి సుబ్బారావుగారు, నేటివ్‌డాక్టరు, పిఠాపురము.

శ్రీ అంగర వీరరాజుగారు, ఈనాందార్లు, ,,

శ్రీ సాగిరాజు గోపాలరాజుగారు, గ్రామమునసబు, రాయవరము.

శ్రీ ఓలేటి రామిరెడ్డిగారు, గ్రామమునసబు, నరసింగపురము.

శ్రీ అరవ రామస్వామిగారు, గ్రామమునసబు, భోగాపురము.

శ్రీ చోడిశెట్టి వెంకట్రాజుగారు, గ్రామమునసబు, తిమ్మాపురము.

శ్రీ వత్సవాయ వేంకటసూరపరాజుగారు, ఈనాందార్లు, దొంతమూరు.

శ్రీ బండారు సముద్రముగారు, ఈనాందార్లు, చిత్రాడ.

శ్రీ చప్పిడి కోటిలింగముగారు, యూనియన్‌బోర్డు చైర్‌మన్ తుని.

పోషకులు.

శ్రీ వడకుదుటి సీతారామయ్యగారు, ల్యాండ్‌లార్డ్, పిఠాపురము.

,, ఆర్. ఉక్కి రామూర్తినాయఁడుగారు, పోస్టుమాస్టరు, పిఠాపురము.

,, తణికెళ్ళ వెంకయ్యగారు, మేనేజరు & హెడ్‌మాస్టరు రామా ఎలిమెంటరీస్కూలు, పిఠాపురము.

,, S. T. నరసింహాచార్యులుగారు, B. A. L. T Proffessor of Sanskrit, *Maharajah's College.* విజయనగరము.

,, ఇయ్యాణి వేంకటవీరరాఘవాచార్యులుగారు, B. A క్లాసు ,,

,, భాగవతుల వేంకటరామానుజగోపాలాచార్యులుగారు, ,,

,, దువ్వూరి జగన్నాథశర్మగారు ప్రొప్రైటరు, గంధర్వమహాల్ ,,

,, ఆర్. సంజీవరావు & సన్సు, విజయనగరము.

పోషకులు.

,, సూరంపల్లి రెడ్డిశాస్త్రిగారు, ల్యాండ్‌లార్డ్, విజయనగరము.

,, పోచిరాజు రాజేశ్వరరావుగారు, M. B. B. S. బరహాంపురము.

,, శ్రీ రాజా పూసపాటి వేంకటసీతారామరాజుగారు, జొన్నవలస.

,, శ్రీ రాజా వత్సవాయ రామకృష్ణరాజుగారు, ప్రత్తిపాడు.

,, శ్రీ రాజా దంతులూరి పెదనారాయణజగపతిరాజుగారు, ల్యాండ్ హోల్డర్, విజయనగరము.

,, శ్రీ దంతులూరి సూర్యనారాయణజగపతిరాజుగారు, ఆనందపురము.

,, డి. వి. జగన్నాథరావుగారు, ఈనాందార్లు, పాత్రేరు.

,, చందనాల లక్ష్మయ్యగారు. పిఠాపురము.

,, దండా చంద్రరాజుగారు. బెంచికోర్టు మెంబరు, పిఠాపురము.

,, తోండంగి కృష్ణమ్మగారు, టైలర్ పిఠాపురము.

,, నాయబ్ సయ్యద్ హుస్సేన్ సాహేబుగారు, బెంచికోర్టుమెంబరు, పిఠాపురము.

,, బాదం సుబ్బారావుగారు, షరాఫ్, పిఠాపురము.

,, పాతర్లగడ్డ కూటన్నగారు
,, జల్లు సత్యనారాయణగారు } క్లాత్ మర్చెంట్సు, పిఠాపురము.

,, పట్నాల కన్నయ్యగారు, గోల్డుస్మిత్, పిఠాపురము.

,, అంబరపు అప్పారావుగారు, ,, ,,

,, తాళాబత్తుల సాంబమూర్తిగారు, గోల్డుస్మిత్, పిఠాపురము.

,, వరదా గున్నేశ్వరరావుగారు, ఈనాందార్లు, పిఠాపురము.

,, మందరపు బంగారయ్యగారు, ,, ,,

,, పోలవరపు వీరన్నగారు, ,, ,,

,, బావిశెట్టి నారాయణస్వామిగారు, గ్రామమునసబు, పొన్నాడ.

,, పిల్లా సూరయ్యగారు, గ్రామమునసబు, కందరాడ.

,, దొడ్డి పద్మనాభుడుగారు, గ్రామమునసబు, కొండెవరము.

సహాయులు.

శ్రీ రాజావత్సవరాజా మీర్జా అచ్యుతరామరాజు బహద్దరుగారు, ఆల్ ఇండియా మహారాజా క్షత్రియసంఘసభ్యులు, తుని.

,, దంతులూరి బుచ్చిభాస్కరరాజుగారు, మొఖాసాదార్లు, తుని.

,, వత్సవాయ వేంకటసుబ్బరాజుగారు, ఈనాందార్లు, వేలంక.

,, మామిళ్లపల్లి సూర్యసుబ్రహ్మణ్యముగారు, వేలంక

,, యామిజాల నారాయణమూర్తిగారు, కరణము, నాగులాపల్లి.

,, మంచికంటి గున్నారావుగారు, ఈనాందార్లు, గోకివాడ.

,, రావు అచ్చయ్యగారు, ఈనాందార్లు, కొవ్వాడ.

,, సాగిరాజు సుబ్బరాజుగారు, ఈనాందార్లు, రాపర్తి.

,, బొమ్మిడి రుద్రయ్యగారు, కొండెవరము.

,, దుర్భ వేంకటలక్ష్మీనృసింహముగారు, పిఠాపురము.

,, మనకపల్లి కామరాజుగారు, పిఠాపురము.

,, మనకపల్లి వెంకట్రాజుగారు, ,,

,, బొల్లు సత్యముగారు, పిఠాపురము.

,, కుకునూరి వీరన్నగారు, పిఠాపురము.

,, అప్పికొండ సూర్యారావుగారు, పిఠాపురము.

,, అనపర్తి సుబ్బారావుగారు, అద్దములవర్తకులు, పిఠాపురము.

,, సామోజు వీరాచార్యులుగారు, గోల్డుస్మిత్, పిఠాపురము.

,, ముంతా సోమలింగముగారు, పిఠాపురము.

,, అనపోతు నూకరాజుగారు, పిఠాపురము.

,, పెదగాడి కూటన్నగారు, నేటీవుడాక్టరు, పిఠాపురము.

,, కావిశెట్టి రామమూర్తిగారు, కొండెవరము.

,, సయ్యద్ హసన్ & సన్సు Perfumers & Optician Specialists,

పిఠాపురము.

సహాయులు.

,, చెలికాని చెల్లారావుగారు, విశాఖపట్టణము.

,, బుద్ధవరపు చిననారాయణమూర్తిగారు, B A.B.L. హైకోర్టువకీలు

,, చెలికాని అన్నారావుగారు, బొబ్బిలి.

,, రావు వేంకటశోభనాద్రిసూర్యారావుగారు, ,,

,, రావు గోపాలరావుగారు, ,,

,, రావు వెంకయ్యగారు, ,,

,, రావు నారాయణస్వామిగారు, ,,

,, సూరుదు రామదాసుపంతులుగారు, B. A. L. T. Headmaster Maharajah's College, విజయనగరము.

,, గుండాల రామావతారముగారు, చైర్మన్, విజయనగరము.

,, మొసలికంటి హనుమంతరావుగారు, B A.L. T. విజయనగరము.

,, చోడిమెళ్ల జోగిరాజుగారు, B. A. విజయనగరము.

,, దాసరి శ్రీరాములుగారు, బ్యాంకర్, విజయనగరము.

,, మోటమఱ్ఱి సీతారామయ్యగారు, విజయనగరము.

,, దామెర వేంకటరాజగోపాలసూర్యనారాయణస్వామిగారు, పాత్రేరు

,, వైశ్యరాజు సూరయ్యరాజుగారు, బరహంపురము.

,, దూడల వెంకటనీలయ్యగారు, ఈనాందార్లు, చిల్లంగి.

,, దాడి నారాయణస్వామిగారు, ఈనాందార్లు, కిర్లంపూడి.

,, తోట వెంకటాచలంగారి పుత్రులు సుబ్బారావుగారు, వీరవరం.

,, తోట వరహాలయ్యగారు, పిఠాపురంతాలూకాబోర్డు ప్రెసిడెంటు

,, దిడ్డి సూర్యారావుగారు, ల్యాండ్‌లార్డ్, రామకృష్ణాపురము.

,, కట్టి భామిరెడ్డిగారు, ల్యాండ్‌లార్డ్, గొల్లలమామిడాడ.

,, ద్వారంపూడి సుబ్బిరెడ్డిగారు, జనరల్ మర్చెంట్సు, గొల్లలమామిడాడ

చందాదారుపత్రికం



శ్రీ బచ్చు రంగమన్నారుగారు, సాల్టుసబ్ యినస్పెక్టరు, పిఠాపురము.

,, చక్రవర్తుల తాతాచార్యులుగారు, మునిసిపల్ కౌన్సిలర్, విజయనగ.

,, కానుకుర్తి లక్ష్మీనరసింగరావుగారు } ల్యాండ్ హోల్డర్సు, విజ

,, కానుకుర్తి వేంకటనరసింగరావుగారు } యనగరము.

,, తాడి రామమూర్తిగారు, జనరల్ మర్చెంట్సు, ,,

,, తాడూరి జోగారావుగారు, ,,

,, ద్రోణంరాజు సత్యనారాయణగారు, ఫష్టుగ్రేడ్ ప్లీడరు ,,

,, దాగా వీరభద్రస్వామిగారు, విజయనగరము.

,, పూసపాటి సూర్యనారాయణరాజుగారు, విజయనగరము.

,, నిట్టల అప్పయ్యదీక్షితులుగారు, పిఠాపురము.

,, టి. వి. శ్రీనివాసరావుగారు, విశాఖపట్టణము.

,, విన్నకోట జగన్నాథగుప్తగారు, ,,

,, రామకూరు సీతాపతిరావుగారు } ల్యాండ్ లార్డ్స్,

,, రామకూరు వెంకటరమణయ్యపంతులుగారు } బొబ్బిలి.

,, సాకా చిన్నస్వామిసెట్టిగారు, జనరల్ మర్చెంట్సు, బరహంపురం.

,, బ్రహ్మపురాంధ్ర భాషాభివర్ధనీసమాజమువారు ,,

,, అధికార్ల సూర్యనారాయణరావుగారు, B A. B. L. వకీలు పార్వతీపురము.

,, గిడుగు సీతాపతిరావుపంతులుగారు, B. A. L. T. లెక్చరర్, పర్లాకిమిడి.

,, పూడిపెద్ది శ్రీరామమూర్తిగారు, హెడ్ మాస్టరు, V. G. S. స్కూలు, కిర్లంపూడి.

చందాదారులు.

నారాయణ విశ్వనాథంగారి వెంకటరమణయ్యగారు, విజయనగరం.

పెమ్మరాజు రాజగోపాలరావుగారు, రివిన్యూయిన్‌స్పెక్టర్,
పిఠాపురంఎస్టేటు.

బాలనాగుల లచ్చన్నగారు, జనరల్ మర్చెంటున్, పిఠాపురము.

కొత్త మాణిక్యాలుగారు, ఈనాందార్లు, ,,

ఏతం రామస్వామిగారు, ,,

గుంటముక్కల సుబ్బారావుగారు, ,,

బెహరా వెంకటాద్రియుడుగారు, కరణం, కొండెవరం.

భాగవతుల నరసింగరావుగారు, విశాఖపట్టణము.

సేనాపతి సత్యన్నారాయణశాస్త్రిగారు, ,,

వృద్ధుల బాలకామేశ్వరశర్మగారు, కిర్లంపూడి ఎస్టేటుమేనేజరు,
బొబ్బిలి.

...న్ని ఆళ్వారుగారు, పేలస్‌డాక్టర్, ,,

. B. జగన్నాధరావుగారు, సబ్‌రిజిస్ట్రారు, ,,

...వరాజు వేంకటకృష్ణారావుగారు, Proprietor Vegujukka
PrintingWorks. బరహంపురం.

...గవతుల నృసింహశర్మగారు, Proprietor Vegujukka
Grandhamala బరహంపురం.

...ందుపూరి నరసింహముసెట్టిగారు, ,,

...ద్దూరి శ్రీరామమూర్తిగారు, కాకినాడ.

...త్త అప్పన్నగారు, వ్యవసాయదార్లు, చిల్లంగి.

...మ్మల కొండయ్యగారు, ఈనాందార్లు, ప్రత్తిపాడు.

...ంచే తమ్మన్నగారు, గ్రామమునసబు, వేలంక.

...కా అప్పలరాజుగారు, } కాండ్రకోట.
...కా కృష్ణయ్యగారు, }

చందాదారులు.

శ్రీ బచ్చు శ్రీ దాట్ల వేంకటఅప్పలరాజుగారు, ఓవర్సీయరు, పెద్దాపురం.

,, చక్రవర్తి ,, దాట్ల వేంకటజోగజగన్నాథరాజుగారు, ధర్మవరము.

,, కానుకు ,, ఎల్లపు వీరరాజుగారు, కిర్లంపూడి.

,, కానుకుర్తి ,, లింగం వెంకటాచలపతిరావుగారు, కరణం, ధర్మవరము.

,, తాడి ర ,, తంత్రివహి జోగిరాజుగారు, కరణము } పెద్దాపూడి.

,, తాడూరి ,, కాకర రామచంద్రరావుగారు, గ్రామమునసబు }

,, ద్రోణం ,, పోకల అబ్బాయిగారు, రాజుపాలెము.

,, దారా కి ,, వంగా వీరరాఘవరెడ్డిగారు, గ్రామమునసబు, చిక్కవోలు.

,, పూసపా ,, కొత్త సదానందమూర్తిగారు, చిక్కవోలు.

,, నిట్టల అ ,, కత్తా అచ్చయ్యగారు, రాజమండ్రి.

,, టి. వి. ,, దేవులపల్లి లక్ష్మీపతిశాస్త్రిగారు, సాని.

,, విన్నకోట ,, దేవులపల్లి వెంకయ్యగారు, వకీలు పత్తిపాడు,

,, రామకూ ,, అవ్వారు బాలయ్యపిచ్చయ్యగార్లు, జరీబట్టలవర్తకులు, పుల్లంపేట.

,, రామకూ ,, R. సీతారామచంద్రరావుగారు, M. A. L. T హెడ్మాస్టర్ సంస్థానం హైస్కూలు బొబ్బిలి.

,, సాకా వి

,, బ్రహ్మవు ,, బుఱ్ఱా బాలకృష్ణశాస్త్రిగారు, Secretary Telugu branch High School, బొబ్బిలి.

,, అధికార్ల

,, M. V. నరసింహశాస్త్రిగారు, Lecturer Chemists College, Vizianagaram.

,, గిడుగు సీ ,, నరవ పల్లయ్యగారు, గోల్డుస్మిత్ - పిఠాపురము.

,, పులిమిరి గుంపస్వామిగారు, బొబ్బిలి.

,, పూడిపెద్ది ,, కావ్యకంఠ గొర్తిసూర్యనారాయణశాస్త్రిగారు, విజయనగరము.

,, కొల్లూరుధర్మారావుగారు, B. A. విజయనగరము.

,, వసుమర్తి శ్రీనివాసరావుగారు, తులసీరామాయణాదిగ్రంధకర్తలు, విజయనగరము.

విజ్ఞప్తి.

"ఇదంకవిభ్యః పూర్వేభ్యో । నమోవాకం ప్రశాస్మహే
వందేమహి చ తాం వాణీం । అమృతామాత్మనః కలాం"
(భవభూతి)

విసు వొకింతయుఁ జెందక ♦ విమలమతులు
మామకీనమైన మహాశ్ర ♦ మంబుఁ దెలిసి
సావధానమతిని గ్రంథ ♦ సారమెఱిఁగి
ప్రీతినాదరింపుఁ డిదియె ♦ విన్నపంబు.


పీఠికాపురసంస్థాన ♦ విశ్రుతులును
అస్మదీయగురూత్తము ♦ లార్యవరులు
నయిన వేంకటరామకృ ♦ ష్ణాఖ్యకవులు
సరసవిద్యాప్రసక్తిన ♦ న్నాదరమునఁ
జూచి యొకదినంబున నిట్లు ♦ సూచనంబుఁ
జేసి "నీవు విద్యాభిలా ♦ షివయి యుంట
మేమొకఁడు మహాకార్యంబు ♦ మెప్పుగలుగఁ
జెప్పుచున్నార మాలింపు ♦ మొప్పమీఱఁ
బూర్వకవివర్యుల ప్రబంధ ♦ ములను గల్గు
వర్ణనాంశములంగల ♦ పద్యరత్న
నివహము స్సమకూరిచి ♦ కవితపేరఁ

గ్రాలుచున్న మీాపత్రికా ◆ రాజమందు
నెమ్మిమీాఱ ముద్రింతురే◆నిఁ గవులకును
సర్వజనముల కుపయోగ ◆ సరణినొప్పు
గ్రంథమగుఁగాన శీఘ్ర మ ◆ కార్యమునకు
యత్నమొనరింపుఁడంచు మ ◆ మార్యజనులు
ప్రోత్సహించుచునున్నారు ◆ పొసఁగనట్లు
సల్ప నిమ్మెడల నవకా ◆ శంబులేదు
గాన నీవదినముకూర్తు ◆ వేని యాంధ్ర
భాషనుండు గ్రంథమ్ముల ◆ భావమెల్లఁ
గనఁగనఁగఁ గీర్తివడయుదు" ◆ వనుచుఁబల్కఁ
జిత్తమవినే గురులయాజ్ఞ ◆ శిరమునంచుఁ
దాల్చి యాంధ్రభాషఁగల గ్రం ◆ థమ్ములెల్లఁ
గ్రమమునను సేకరించుచుఁ ◆ గాలమెల్లఁ
దద్విషయమందె కడపుచుఁ ◆ దాల్మితోడ
ముఖ్యవస్థానముల నేర్చి ◆ ముఖ్యులైన
పండితులకుఁ జూపుచు నభి ◆ ప్రాయములను
గొనుచునుండ మామకభాగ్య ◆ మున హితుఁడు వి
మర్శకుండు తేవప్పెరు ◆ మాళ్లయబుధుఁ
డంత నాకూర్పుగ్రంథంబు ◆ నరసిచూచి
హర్షమున "నాంధ్రవాఙ్మయ ◆ మందు నిట్టి
గ్రంథమొక్క డుండఁదగును ◆ గాదె" యనుచుఁ
గొంతసవరించుచుండ నా ◆ కోవిదుండు
దైవవిధి నక్కటా కాల ◆ ధర్మమొందెఁ
బిదపఁ బరిశోధకుఁడులేమి ◆ మదినిఁ గుంది

చుండ నాయదృష్టమున మా ◆ యూర సూర్య
రాయ సూత్న నిఘంటువు ◆ వ్రాయుచున్న
పండితాధ్యక్షుఁడైన శ్రీ ◆ పాదవంశ్య
లక్ష్మీపతిశాస్త్రి నన్నా లా ◆ లనముఁ జేసి
యస్మదీయవృత్తాంతంబు ◆ నంతయువిని
పూర్వసంకల్పితంబగు ◆ పుస్తకంబు
సాంతముగఁ బరిశీలించి ◆ సంతసించి
శేషభాగము సవరించి ◆ శీఘ్రముగను
దమయభిప్రాయ మిటు ద్యోత ◆ కముగురీతిఁ
బరమకృపతోడఁ బీఠిక ◆ వ్రాసి యొసఁగె
నమ్మహితునకు వందనం ◆ బాచరింతుఁ
దలఁపునఘటించి ప్రణుతింతు ◆ ధన్యు సాధు
మతినిఁ గీర్తిశేషునిఁ బేరు ◆ మాల్లయబుధు
నస్మదీయపురోవృద్ధి ◆ నాత్మనభిల
షించి సదుపదేశంబుఁ ◆ గావించినట్టి
గురులు రామకృష్ణకవుల ◆ కును ముదమున
సర్వదా కృతజ్ఞుఁడనౌదు ◆ నుర్వియందు
గ్రంథపరిశోధనంబునఁ ◆ గరుణతోడ
నాదినుండియు నాకు న ◆ హాయపడిన
ప్రథితపన్నాలసత్కులా ◆ ర్ణవసుధాంశుఁ
డాంధ్రగీర్వాణనిగమ వి ◆ ద్యాప్రవీణుఁ
డైన మల్లికార్జునశాస్త్రి ◆ కధికభక్తి
సతతమున్ శతాధికనమ ◆ స్కృతులొనర్తు
వడిగినంతనె యాంధ్రభా ◆ షాభిమాన

గరిమ ముద్రితాముద్రిత ◆ గ్రంథములను
సద్దయామతినొసంగిన ◆ సజ్జనులకు
నంజలియొనర్తు నీగ్రంథ ◆ మందు వర్ణ
నాదికవ్యత్యయము గన ◆ నయ్యెనేని
గార్మికుమిఝుంప విబుధుల ◆ గోరుదు.

ఇట్లు
విధేయుండు
దాసరి ◆ లక్ష్మణుండు.



శ్రీః

పీఠిక.

ను జగత్కారణకారణమును సర్వవ్యాపకమ్ము
ము. ఆనందప్రాప్తికై(బ్రాణి లోకమంత
ు గావించుచున్నది. ఆయానంద ముపాధిభేద
గ ననుభవింప(బడుచున్నది. నిరతిశయమై
హ్మానందము తరువాత గణింప(దగినది కావ్యా

బ్రహ్మలు ప్రకృతిపదార్థములయందలి యపారసౌందర్యము
ను జూచి వాని భావవిలాసాదుల భావనాప్రపంచమున భావించి తన్మ
యత్వరూపమైనయానంద మనుభవించి తదానందమూలమగు కల్పనా
విశేషముల రసము తొణ(కుండ(గ ఛందోబద్ధంబుల(గావించి లోక
మున కనుగ్రహించిరి. లోకమున ధన్యతనొందెడు భాగ్యముగలవారు
గురుకటాక్షమునను స్వబుద్ధివిశేషమునను మహాకవిప్రసాదితమగు నపర
బ్రహ్మానందమైన కావ్యానంద మనుభవించుచున్నారు. కావుననే కావ్య
పరీక్షకాకారులు కావ్యోపయోగముల(దెల్పుచు నైహికాముష్మిక
ఫలములు కొన్ని దెలిసి తుదకు " కావ్యం...సద్యఃపరనిర్వృతయే ".
(కావ్యము తత్కాలమున సర్వప్రపంచవిస్మృతి(గలిగించుమహానందము
నకు హేతువు) అనిరి.

నాగరకతగలదేశములలో(దలిదండ్రులుగాని పోషకులుగాని
బాలుర విద్యాభ్యాసపరుల(గావించి మహాకావ్యముల(బఠింప(జేసి

ప్రతిగృహమునకు భూషణమ్మును ప్రతిపుస్తకభాండాగారమునకు నలంకారమునై యాంధ్రులకన్నుల నద్దుకొనఁదగినదియై విలసిల్లఁగలదని దృఢముగ . గింపఁగలను.

ముద్రితాముద్రితమహాప్రబంధముల సంపాదించి సవిమర్శనముగాఁజదివి సక్రమముగ సరసపద్యము లేర్చికూర్చిన యిట్టిగ్రంథరాజము వెలువఱుప ధృత్యుని కవకాశముఁగలిగించిన శ్రీమదాంధ్రభోజపీఠికాపురాధీశ్వరుని యౌదార్యాతిశయంబు సర్వజనప్రశంసార్హంబు.


ఇట్లు వండితవిధేయుఁడు

శ్రీపాదలక్ష్మీపతిశాస్త్రి,

పండితుఁడు, కార్యవ్యవస్థాపకుఁడు (మేనేజరు)

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యస్థానము,

పీఠికాపురము.



ఆమోదము.

ఆంధ్ర మహాకవుల సుప్రసిద్ధకావ్యములయందు మనోహరములగు నానావిధవర్ణనములతో నొప్పు పద్యరాజములలో నుత్తమములయినవానిని సేకరించి ‘‘ వర్ణనరత్నాకర ’’ మనుపేరితో నొకగ్రంథము వెలువరింపఁదలఁచిన భాషాసేవకుఁడు దాసరి లక్ష్మణకవి యొకనాఁడు నాకడకు వచ్చి తగుసాహాయ్యము నొనర్పఁగోరఁగా, నాయీగ్రంథములలోని యచ్చటచ్చటి వర్ణనపద్యములు గొన్నిటి నప్పుడప్పుడు చెప్పి చూపుచు వచ్చితిని.

లెక్కకుమిక్కిలిన గ్రంథములలోని యసంఖ్యాకపద్యములన్నిటిని జదివినఁగాని యందు శ్రేష్ఠములయినవానిని నిర్ణయించుటయు సంగ్రహించుటయు సాధ్యముగాదు, మఱియు నట్టికార్యముకొలఁది యెడరాని విసువును బుట్టించుననుటయు విద్వాంసులకెల్లరకు విశదమే. అయిన నిట్టి మహాశ్రమమున కోర్చి బహువిధవర్ణనములుగలపద్యరాజములను సంకలనముచేసిన యేతద్గ్రంథసంగ్రహకారుఁ డెంతయు స్తవనీయుఁడు.

ఏతాదృశగ్రంథనిర్మాణము లోకమునకుఁ గ్రొత్తది గాదు. ‘‘ సుభాషితావళి, సుభాషితరత్నాకరము, సుభాషితరత్నభాండాగారము ’’ మొదలగునవి గీర్వాణభాషయందును, ‘‘ సకలనీతిసమ్మతము, ప్రబంధమణిభూషణము ’’ మొదలగునవి యాంధ్రభాషయందు నితఃపూర్వము వెలయుచున్నవి.

అయినను కాలము గతించినకొలఁది భాషయు గ్రంథములును వృద్ధియగుటంజేసి గణితములగు ప్రబంధములలోని పలువితములగువర్ణనముల నేర్చికూర్చిన గ్రంథమునొకదానిని భాషాజిజ్ఞాసువులు గోరుచుండురనుట యత్యుక్తి కానేరదు. కావున నీయుద్గ్రంథము వెనుకటివానికన్న మిన్నయనియుఁ జెప్పక తప్పదు.

ఇట్టిగ్రంథములు, లోకోపకారకములనియు, భాషకావశ్యకములనియు, క్రీ. శ. 1430 ప్రాంతమునందుండిన ‘‘ మడికిసింగనమహాకవి ’’ తన ‘‘ సకలనీతిసమ్మతము ’’ న నీరీతి వ్రాసియున్నాఁడు :—



వర్ణనరత్నాకరము

పండితాభిప్రాయములు.

1. శ్రీ పీఠికాపురసంస్థాన విద్వత్కవులు శతావధానులు రామకృష్ణకవులలో నొకరునగు బ్రహ్మశ్రీ ఓలేటి వేంకటరామశాస్త్రిలుగారు,

క. నిర్ణిద్రదీక్షతో సం
పూర్ణముఁ గావించి లోక ♦ మునకిచ్చిన నీ
వర్ణనరత్నాకర మా
కర్ణించితిఁ బరమకౌతు ♦ కం బుప్పొంగన్.

గీ. చెప్పితిమి హేలగా నిట్లు ♦ సేయుమనుచు
నదియె గురుపదముగ హృద ♦ యముననిల్పి
శ్రమమునకు నోర్చి వర్ణన ♦ క్రమములరసి
తుదకుఁ బూర్తిచేసితివి సం ♦ తోషమయ్యె.

గీ. ప్రస్తుతిం గన్నయాంధ్రప్ర ♦ బంధజాల
మెల్ల శోధించి వినువారి ♦ యింతలేక
దానఁ గలవర్ణనమ్ములు ♦ తత్తదుచిత
ఫణితి నేర్చి కూర్చుటపయి ♦ పయినఁగలదె?

గీ. ఆంధ్రకావ్యప్రపంచంబు ♦ నందుఁ గల్గు
వర్ణనములెల్ల నరయంగ ♦ వలయునన్న
నరయఁగావచ్చు నీదుర ♦ త్నాకరమునఁ

గరతల సమర్పితామల • కంబుపగిది.

గీ. తెలుఁగుబాసను జెంపునొం • దింపఁజేయ
వలయు పనులెన్నొయున్నవి • వానిలోన
నొకటి గావించి నీవు ధ • న్యుండవైతి
సూక్ష్మబుద్ధివి దాసరి • లక్ష్మణకవి.

---

2. శ్రీ పీఠికాపురసంస్థానపండితులు వ్యాఖ్యాతలు నగు
బ్రహ్మశ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రిలుగారు.

మ. రా. శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు తెలుఁగుగ్రంథములన్నిటినుండి యేర్చి కూర్చిన 'వర్ణనరత్నాకరము' ను పొత్తమును నేనక్కడక్కడఁ జూచితిని. ఈపుస్తకమునకు బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిలుగారు వ్రాసినయుపోద్ఘాతము నామూలాగ్రముగ మిక్కిలియవధానములో వింటిని. దీనివలన నీగ్రంథముయొక్క ప్రాశస్త్యము స్పష్టమగును. సంస్కృతభాషయందు మున్నిట్టికావ్యమును బద్యరత్నభాండాగారమనుదానిని జాలంగాలముక్రిందటనేఁ జూచితిని. అప్పటినుండియు దెనుఁగున నిట్టికావ్యముండునేని యాంధ్రలోకమునకు మిక్కిలి యుపకరించునఁగదా యని తలఁచుచుంటిని. చిరకాలమునకు నేనట్టికావ్యమును జూడఁగల్గినందులకు మిక్కిలి సంతసించుచున్నాను. ఈగ్రంథమును మిక్కిలి జాగ్రత్తగాఁ జూచినచో నించుమించుగా నాంధ్రగ్రంథముల రచియించిన మహాకవులందఱియాశయములు గ్రహింపవచ్చునని నాయభిప్రాయము. ఇందు శృంగారాదిరసములన్నియు ప్రసాదాదిగుణములన్నియు మొదలగు కావ్యలక్షణములెల్ల నుండఁబోలునని తలంచెదను. ఇన్నిమహాగ్రంథములను సంపాదించి చక్కఁగఁబరిశీలించి ప్రశస్యములగు వర్ణనములఁగూర్చి విభజించి వ్రాయుట మిక్కిలి శ్రమాకరమని నిస్సంశయముగాఁ దోఁచును. ఇట్లు మిక్కిలి శ్రమపడి యిట్టి

మధురతరగ్రంథము నాంధ్రలోకమునకుఁ గల్గఁజేసిన వీరు మిక్కిలి శ్లాఘ్యులని నా యభిప్రాయము.

---

౩. మహారాజశ్రీ కూచి నరసింహపంతులుగారు బి. ఏ.
రిటైర్డు హెడ్‌మాష్టరు పిఠాపురంహైస్కూలు.

దాసరి లక్ష్మణస్వామిగారు నాయొద్దకువచ్చి తనచే సంకలితమైన "వర్ణనరత్నాకరము" నకు బ్ర. శ్రీ. శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు ప్రౌఢముగావ్రాసిన యవతారికయు, వర్ణనాంశములపట్టికయుఁ జదివి వినిపించినారు పుస్తకములోని కొన్నిపద్యములు నేఁజదివినాను, మిగుల మనోహరముగా నున్నవి. ఇది విశేషవివేచనాప్రయాస సాధ్యమైనపని. లేఖనముద్రణప్రమాదము లెంతమాత్రము లేకుండ నచ్చొత్తించినచో నీగ్రంథము సమస్తభోగపదార్థము లొక్కచో నమకూర్చిపెట్టినయాపణమువలె విద్యాభిలాషులగు పెద్దలకుఁ జిన్నలకుఁగూడ మిక్కిలి యుపయుక్తమై నాతిశ్రమముతో వారికిఁ జిత్రవిచిత్రభావభాషానందముల నిందియునుటకు సందేహము లేదు.

నిత్యభృత్యవర్గములోనుండు లక్ష్మణస్వామిగారి కింతభాషాభిరుచి గలుగుటకును, నిట్టిపద్యరత్నములు వివిధప్రబంధములనుండి యేర్చి కూర్చుటకును దగినయవకాశమునిచ్చిన శ్రీపీఠపురప్రభువుగారెంతయు స్తవనీయులు. తమపద్ధతిలోనుండు నితరమహీపతులకు మార్గదర్శకులు.

---

౪. ఢిల్లీసామ్రాజ్యశాసనసభాసభ్యులును ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకులును శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటుసంపాదకులు నగు రిటైర్డుడిప్యూటికలెక్టరుగారును నగు మహారాజశ్రీ జయంతి రామయ్యపంతులుగారు, ముక్తేశ్వరము.

దాసరి లక్ష్మణస్వామిసంకలితమగు "వర్ణనరత్నాకర" మను గ్రంథ మచ్చుపడుటఁ జూచినాఁడను. ఇందనేకములు రసవంతములగు పద్యములు గలవు. ఇంకను జేర్పఁదగినవికూడ ననేకములున్నవి. వీనినిఁ జేర్చి కవి కాలక్రమముగా ముద్రింపించినయెడల నాంధ్రకవిత్వము కాలక్రమమున నెట్లుమార్పుచెందెనో తెలిసికొనుట కవకాశము కలుగునని నాయభిప్రాయము. ఉద్యమము మంచిది.

N. B.—వీరియభిప్రాయానుసారముఁ గవికాలపద్యాదులు జేర్పఁబడినవి.

---

5. సనాతనధర్మరత్నాకరమహామహోపాధ్యాయ సర్వతంత్రస్వతంత్ర, వేదవేదాంగశాస్త్రజాలమహోదధి, విద్యాదానవ్రతమహోదధి, పండితరాజ బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రిలుగారు,

చెన్నపట్టణము.

సరస్వతిలోకమున నెన్నివిధముల విలసించునో కని యెప్పటికప్పటి యాశ్చర్యానందము లనుభవింపవలయునేగాని అన్నివిధములును ఊహకు ఎవరికిని ముందుగా అందవు. అట్టివిశేషములలో శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారి మహోద్యమ మొక్కటి. వీరికిమున్ను వీరివలెనే బహుగ్రంథగతవిషయములను ఏకత్ర సంకలించి లోకులకొసంగినవారు సర్వవిషయములను సంపూర్ణముగా పరామర్శించినవారు గారు. వీరు అట్లు ఏకదేశమాత్రప్రదర్శనముచే తనియక ఈభాషయందు వర్ణనలు ఎన్నివిధముల నెలకొనియున్నవో అన్నిటికిని సమగ్రముగా సకలగ్రంథములనుండియు వాఙ్మయమును ఉద్ధరించి ఒక్క ధర్మహట్టమున నిలిపినారు. ముద్రితాముద్రితములగు సంస్కృతగ్రంథములనుండియు వర్ణనలను కూర్చినారు. ఇన్నిగ్రంథముల యుపలబ్ధికి వీరియందు తాటియాకుప్రతుల లోఁగూడ నున్నవానినిసయితము ఇంత బాల్యములోనే చదివి రసమెఱిఁగి సమకూర్చుట నాకు ఆశ్చర్యకరముగా నున్నది. ఈయుద్యమము యొక్క ప్రయోజనము కష్టమెఱుఁగనివారికి తెలియదు. ఇట్టిగ్రంథమొకటి

నాకు చిరకాలమునకు మున్ను దొరికియుండిన మదీయనైషధవ్యాఖ్యక ఆముక్తమాల్యదావ్యాఖ్యకును మిక్కిలి సాయమయి యుండును. దీని యందు కవులకాలక్రమమునుగూడ పాటించినారు. అది కరమపేక్షణీయము. దీనిని ఎంతయో శ్రమపడి శుద్ధముగా ముద్రింపించిన గ్రంథకోశములందును పండితులకేమి విద్యార్థులకేమి కవులకేమి ఎల్లవారికిని ఇది భాషాదేవతయొక్క పండిన పెరటికల్పకముగా నుండునని చెప్ప నక్కఱలేదు.

---

6. కల్పలతాధిపతులు సుప్రసిద్ధులు నగు మహారాజశ్రీ

ఆచంట వేంకటరాయసాంఖ్యాయనశర్మగారు, విశాఖపట్టణము.

వివిధరత్నములకు వివిధప్రదేశము లుత్పత్తిస్థానములు. అవి యన్నియు లభించుచోటు రత్నాకరము. కావ్యశరీరమునకు వర్ణనములు రత్నములు. ఆంధ్రసారస్వతమునఁగల ప్రబంధరాజము లనేకముల నుండి వివిధవర్ణనములను రత్నములను సంగ్రహించి వర్ణనరత్నాకరమున సులభసాధ్యములఁ గావించినగ్రంథకర్త యెంతయుఁ బ్రశంసనీయుఁడు. సంగ్రహించిన రత్నములన్నియు నమూల్యములగుటచేత నీవర్ణనరత్నాకరమునకు విలువ యింతయనిచెప్ప నెవరితరము. కావలెనన్నంతనే రత్నాలరాసుల నలవడఁజేయు నీవర్ణనరత్నాకరము హస్తగతమగుటవలన నాంధ్రలోకము ధన్యమగుచున్నది. గ్రంథసంపాదకులగు శ్రీయుతులు లక్ష్మణస్వామిగారిఋణము నాంధ్రు లెన్నటికిని దీర్పఁజాలరు.

---

7. శ్రీ విజయనగరంమహారాజావారి ఆంగ్లేయపాఠశాలా ప్రధాన సంస్కృతోపాధ్యాయులగు మేడేపల్లి వేంకటరమణాచార్యులుగారు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సంకలితమయిన వర్ణనరత్నాకరమును నే నచ్చటచ్చట జదివియున్నాను. ఇట్టిగ్రంథమొకటి

లేదనుకొనెద నీయాంధ్రలోకమున కీగ్రంథకర్తగారు పూర్తిజేసినందుకు మిగుల సంతసిల్లుచున్నాను. ఈగ్రంథము కవనముజెప్పువారికి నితరాంధ్రపండితులకు మిక్కిలి యుపయోగకరమని తలంచుచున్నాను. గ్రంథసంకలన మత్యద్భుతముగా నున్నది. ఇది శీఘ్రముగా ముద్రితమయినచో లోకమునకు మహోపకారము జేయును.

---

8. జాతీయ మహాప్రసిద్ధాంధ్రకవులు

మ. రా. శ్రీ వేంకటపార్వతీశ్వరకవులు, కాకినాడ.

మనోజ్ఞచిత్రంబులనెల్ల నొక్కయద్దమునఁ బ్రతిబింబింపఁజేసినట్లు మధురరసంబులనెల్ల నొక్కరసాయనంబున సమ్మేళనంబుగావించునట్లు బహుముఖంబులఁ బ్రవహించుచున్న యాంధ్రకవితానదప్రవృత్తుల నేకముఖంబుగావించిన యీ " వర్ణనరత్నాకరము " మహాత్ములగు నాంధ్రమహాకవులనందఱ నొక్కచోఁ బ్రదర్శించు దివ్యజ్ఞానదీపమువలె నియ్యాంధ్రలోకమున వెలయఁజాలియున్నదని చెప్పుట యతిశయోక్తి కాదని భావించుచున్నాము.

అతిప్రయత్నమున నిట్టిసంఘటనముంగావించిన శ్రీ దాసరి లక్ష్మణస్వామిగా రాంధ్రులకృతజ్ఞత కెంతయుఁ బాత్రులై యున్నారు! చిన్నతనమునుండియు నిట్టిభాషావిషయికసత్కార్యములయందే పాటుపడుచున్న వీరికిఁ బరమేశ్వరుఁ డాయురారోగ్యభాగ్యములొసంగుఁగాక.

---

9. మ. రా. శ్రీ శేషాద్రిరమణకవులు, శతావధానులు,

నందిగామ, కృష్ణాజిల్లా.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారుకూర్చిన వర్ణనరత్నాకరము పరమార్థమనుటలో సంశయములేదు. మహాకవుల యమూల్యభావములు నున్నరూపమునొందుననవకాశము వర్ణనావసరములయందె తటస్థిం

చును. కొన్ని ప్రబంధసముద్రములలో వర్ణనపద్యములు రత్నములై. అట్టి రత్నముల నుద్ధరించి యాంధ్రభాషాసేవకులకు, బంచి యొసంగ సాహసించి కృతార్థులైన యీలక్ష్మణస్వామిగారు ఆంధ్రలోకమున శాశ్వతకీర్తిఁ గడించిరి.

ముద్రితాముద్రిత గ్రంథములనుండి వర్ణనాంశములయందుగల రసవత్తరములగుపద్యముల నేరి కవికాలాదికముల నిరూపించి సంకలితరం బొనరించుటలో గ్రంథకర్తగారు మిగుల శ్రమపడి యాంధ్రమహాజన కృతజ్ఞతాపాత్రులైరి. భగవంతుఁ డీగ్రంథకర్తగారికిఁ జిరాయుర్భాగ్యములఁ బ్రసాదించి యుత్తమగ్రంథముల రచింప ననుగ్రహించుఁగాక.

---

10. అనేక నాటకాదిగ్రంథకర్తలు సుప్రసిద్ధవక్తలు నగు
మ. రా. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు, రాజమండ్రి.

పీఠికాపురవాసులగు శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారిచేత సమకూర్పఁబడిన "వర్ణనరత్నాకర" మనుగ్రంథముఁ గొన్నిపద్యములు విని దానియేర్పాటునంతయు గ్రంథకర్తగారివలన నాకర్ణించి మిక్కిలి సంతసించితిని. అనేక నూతనాలంకారములతో విరాజిల్లుచున్న యాంధ్రసారస్వతమున కిట్టిమహాగ్రంథము లేకపోవుట గొప్పలోపము. అనేక ముద్రితాముద్రితగ్రంథములను పరిశోధించి చిరకాలము శ్రమపడి యాంధ్రవాఙ్మయమునంగల యాలోపముఁ దీర్చినందుకు లక్ష్మణస్వామిగారి కాంధ్రులు కృతజ్ఞులయి యుండవలెను. ఈమహాగ్రంథ మెవ్వరి యొద్దనుండునో యాతఁడు సకలాంధ్రకవులమధ్యమున గూర్చుండి వారితో ముచ్చటించినట్లే యానందపారావారమున దేలుచుండును. సకల పుష్పలతాభరితమైన యుద్యానవనమట్లు సర్వరత్నగ్రథితమైనహారమట్లు సకలవస్తుసంపూర్ణమైన యంగడియట్లు పాఠకుల కీగ్రంథము మహామోదప్రదమై యమూల్యమై మనోరథపూరకమై విరాజిల్లుఁగాక.

శ్రీ

11. బ్రహ్మశ్రీ వేరి పేరయ్యశాస్త్రిలుగారు,
సంస్కృతోపాధ్యాయులు, మల్లాది సత్యలింగం
హైస్కూలు, కాకినాడ.

అనేక గ్రన్థసముద్ధృతపద్యపూరితంబగు నీ 'వర్ణనరత్నాకర' మను గ్రన్థము మాధుర్యాదిగుణములుగలిగి యనేక పుష్పసముద్ధృత మకరన్ద పూరితంబగు మధుకోశంబువోలె సర్వజనానన్దకమగుచున్నది.

---

12. మ. రా. శ్రీ రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరు జమీందారుగారు, అష్టావధానులు, ఏలూరు.

చ. ఒకనికి నారికేళములు ♦ నొక్కనికిం గదళీఫలంబు లిం
కొకనికి ద్రాక్ష యిష్టమయి ♦ యుంకుట నందఱికిన్ ఘనంపుటు
త్సుకత ఘటించు వర్ణనల♦తో ఫలతోయముతో సుధాన్న వ
ప్రికటితకీర్తిసంపద వి♦రాజిలు నీకృతిరాజమెంతయున్.

మత్తేభవృత్తమాలిక.

ఘనుఁడో నన్నయభట్టసత్కవిలస♦ద్గానంబుతో నెఱ్ఱనా
ర్యనితాంతోన్నతవాక్యవీచికలతో ♦ రంజిల్లునా మంత్రి తి
క్కనరమ్యాన్వయసద్గభీరరచనా ♦ కాండంబుతో నల్లపో
తనవక్త్రోదితబద్యరత్నములతో ♦ నా భాస్కరస్తవ్యపా
వనపాదంబులతోడ ధూర్జటిమహా ♦ భక్తిధ్వనివ్యాప్తితో
డను శ్రీనాథునిపీనశయ్యను జొకా♦టంబై విరాజిల్లు సో
మునిరాకందగునుబ్బుతో విమలుఁడో ♦ మూర్తిప్రతిష్ఠుండు రా
మునియాశ్లేషవిశేషపోషణముతో ♦ బాల్పొందు తిమ్మన్నదా
రిని బెద్దన్నవచఃప్రవాహములతో ♦ శ్రీరామలింగప్రధా
నినవీనామృతకల్పనేర్థజయుడిం ♦ డీరంబుతో వీరభ
ద్రినిసత్త్వప్రథతోడ రుద్రనిమహా ♦ రూఢప్రయోగంబుతో

డె నృసింహోజ్జ్వలదారదర్శనపటి ♦ ష్ఠత్వంబుతో రంగనా
థనృపాలాములశబ్దశబ్దములతోఁ ♦ దమ్మయ్యపూర్ణార్థగుం
ఛనతో సూరిసనత్ప్రథపరిచుంటో ♦ భాయుక్తసంచారితన్
వినుతింగాంచుచు లోకజాలమున వ్యా ♦ ప్తింగాంచి యీనవవ
ర్ణనరత్నాకర మెల్లకాలము బుధా ♦ నందంబుఁ జేకూర్చెడున్.

మ. అలరత్నాకరమేమియిచ్చువలవే ♦ యర్థ వల్లెవేయంగని
ముగ్ధలరత్నాకర మిద్దియిచ్చు నమృతం ♦ బుం బద్యరత్నంబులం
బలుభంగంబులకాలయంబది ; వివ ♦ ద్భంగంబుఁగావించు ను
జ్జ్వలరత్నాకరమిద్ది ; దీనఁదరియిం ♦ పంజాలు లోకంబొగిన్.

---

13. శ్రీమదుయ్యూరుసంస్థానాధిపతులగు
శ్రీరాజా వేంకటాద్రిఅప్పారావుబహద్దరుగారు,

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారి 'వర్ణనరత్నాకర' మును జూచితిని. ఈగ్రంథము పండితులకుఁ బామరులకుఁగూడ నుపయోగించునది. ఈకవిగారిగ్రంథము లిదివరకు కొన్ని జూచియుంటిని. ఈగ్రంథముమాత్రము బహుకష్టముతోఁ బరిశోధించిన శ్రద్ధయొక్క సత్యవసానము. మహాజను లీపుస్తకముఁ బరిశీలించునప్పుడు అనేకగ్రంథములనుండి సారముతీసి తమముందు దేటతెల్లముగాఁ బెట్టిన యీగ్రంథనిర్మాత పరిశ్రమమును దలంతురుగాక.

---

14. ఆంధ్రపరిశోధకమహామండలీసంస్థాపకులు అముద్రితాంధ్రగ్రంథసర్వస్వాధికారులును నగు
మ. రా. శ్రీ కావ్యనిధి చెలికాని లచ్చారావుగారు,
చిత్రాడ.

దాసరి లక్ష్మణస్వామిచే వ్రాయఁబడిన 'వర్ణనరత్నాకరము' నా

గ్రంథమందుఁ బొందుపఱచిన వర్ణనల నక్కడక్కడ నే నడిగినవానిని గుఱించి చదువ వింటిని. ఇయ్యది నూత్నగ్రంథకర్తలకు శబ్దరత్నాకరముబోలె సహాకారియై తనరారుచున్నది. మఱియు నిందు సుప్రసిద్ధ పూర్వకవిప్రణీతంబులగు అమూల్యగ్రంథరాజంబులనుండి సముత్కృష్టవర్ణనాసమంజసములగు పద్యరత్నంబులు స్వీకరించుటంజేసి యమ్మహామహుల యమృతవచనంబు లొక్కయెడ విరాజిల్లుచు, గంటకద్దము గట్టినట్లు 'ఆంధ్రకవులచరిత్రము' బోలె నీపూజనీయుల నెల్లర నొక్కసభామంటపము నలంకరింపఁజేసినట్లు ఎంతయు నొప్పారుచున్నది. ఇయ్యది పాఠశాలలయందును గ్రంథాలయంబులయందును ప్రవేశము గావించిన ఆంధ్రలోకమున కెంతయు నుపయోగకరముగా నుండును.

---

15. చాటుపద్యమణిమంజరీత్యాదిగ్రంథప్రకాశకులుఉభయభాషాకవులు నగు మ. రా. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు,

చెన్నపురి.

అయ్యా సంస్కృతమునఁబద్యరత్నభాండాగారమువలె తెలుఁగున మీరు సంధానించుచున్న వర్ణనరత్నాకరము ప్రచారముఁ గాంచఁగలదు. కవులకు, విమర్శకులకు, విద్యార్థులకు నిదికరము సాహాయ్యకరము. కవికాలము, కావ్యకావ్యనపద్య చేర్పుట యత్యావశ్యకమే. ఇది యెంతో పరిశ్రమచేసినఁగాని కానిపని. నిర్దుష్టముగా నీగ్రంథము ముద్రితమై శీఘ్రముగాఁ బయల్పడి మాబోంట్ల కుపకరించుఁగాకయని కోరుచున్నాఁడను. అసామాన్యమయిన మీపరిశ్రమ నభినందించుచున్నాఁడను.

---

16. ప్రబంధమణిభూషణాద్యనేకసద్గ్రంథసంపాదకులు విస్మృతకవిగ్రంథప్రకాశకులు విమర్శకాగ్రేసరులునగు

మ.రా.శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు, M. A. చెన్నపట్టణము.

శ్రీమద్దానరి లక్ష్మణస్వామిగారిచే రచింపఁబడిన వర్ణనరత్నాక

రము నచ్చుటచ్చుటఁ జూచినాఁడను. ఇందుదాహరింపఁబడిన పద్యములకు మూలగ్రంథముల నామములను విషయసూచికను దిలకింపఁగా వీరు బహుకాలము బహుగ్రంథములఁ జాలఁబూనికతోఁ బరీక్షించి మంచి మంచిప్రకరణములలోని యుత్కృష్టపద్యములనే యేఱియున్నారని తెలియుచున్నది. నేటికాలపుస్థితిననుసరించి బహుగ్రంథములు సాంతము గఁజదివినానాకవుల నానావిషయముల మనోభావముల వ్యక్తు లెఱుంగఁ జాలనివారికి నిక్కముగా నిట్టిగ్రంథములు నిధిప్రాయములు. ఇందు దేశ కాలస్థితులననుసరించి కవికాలనిర్ణయములును బద్యములు గ్రహింపఁబడిన ప్రకరణములును జూపబడియె. కాలనిర్ణయవిషయము చాల సందిగ్ధమై యప్పటికి నపరిష్కృతమైనను గొందఱకది రుచించుననుట నిశ్చయము. భావమందు గ్రంథకర్తగారికిఁగల యాదరణమును నేతద్భాషాసేవయుఁ దప్పక యెల్లరు మెచ్చుకొనుదురని నమ్ముచున్నాను.

... ...

... ...

---

17. ఆంధ్రవాల్మీకిరామాయణాద్యనేక గ్రంథకర్తలగు
మ. రా. శ్రీ ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావు
పంతులుగారు, చెన్నపురి.

మదీయగ్రంథప్రకటనమున నాకిహపరలోకముల శాశ్వతస్థానంబు గలిగించి యభినవభోజుఁడని విఖ్యాతిగడించిన శ్రీ పిఠాపురమహారాజులవారి కాశ్రితుండును, నాకుఁ బరమమిత్రుండైన క్రొత్తపల్లి పద్మనాభశాస్త్రులవారిచే సాహిత్యాన్నప్రాశముఁ గొన్నవాఁడునునైన దాసరి లక్ష్మణస్వామిచే గ్రథితంబైనవర్ణనరత్నాకరము కవితాకామినికిఁ గ్రొత్తయుంకువలు సంపాదింప సాహిత్యమకరాలయంబున దేవులాడువారికిని సాహిత్యరసాస్వాదనతత్పరులకు నుపకారకంబగుట యీప్రయత్న మత్యంతశ్లాఘ్యము.

ఉదాహృతపద్యములకాకరములు వ్రాయుట యత్యంతావశ్యకము.

కవిదేశకాలనిర్ణయము పెక్కురవిషయంబున బురదలోని కంబము. కవితాభాషాపరిణామక్రమజిజ్ఞాసువులకుఁగాక యితరుల కది యనావశ్యకము. కాలనిర్ణయమనుద్దిష్టము. కొందఱకాలము తెలియంగరాదు, ఆవిషయమున శ్రమించుట ప్రయాస మధికము.

ఆధునికకవు లాంధ్రీకరించిన సంస్కృతకావ్యనాటకరత్నములు కొన్నిగలవు. ఇందలివర్ణనలు పూర్వసంస్కృతకవులవే కావున నాధునికులకృతులని నిరసింపఁగారణము కానరాదు. భాషారచనయాధునికము. విషయము పురాతనమే కావున నాంధ్రీకృతములైన ఋషికాళిదాసాది కవుల గ్రంథములనుండియు గ్రహించుటొప్పు.

వచనములందుఁ గొన్ని యుత్తమవర్ణనములు కానవచ్చుచున్నవి. వచనములనునెపమున వానినిమానక గ్రహింపఁదగును. వర్ణనచమత్కృతి గ్రాహ్యముకాని యది వచనంబున నున్ననేమి? ద్విపదనైననేమి?

ఈగ్రంథము కేవ లాత్యంతప్రయాసకృతమనుటనిస్సంశయము. దీనికై దీర్ఘకాలము శ్రమించి యముద్రితగ్రంథములను సేకరించి పఠించిపద్యరత్నములేఱిన వీరియోర్పు, నోపిక, సాహిత్యపటిమయు శ్లాఘ్యము. ఇది బాలకవులకేగాక ప్రౌఢకవులకును భావమార్గప్రదర్శనంబునను సూచనలయందును మిక్కిలి తోడుపడఁగలదు వినోదపఠనమునకును దగియున్నది గావున నిది సమస్తజనులకు నాదరణీయమగు.

N. B.-వీరియభిప్రాయానుసరణమేగాక మరికొన్ని విశేషవిషయములును 2 వ భాగమునందు వెలువరింపఁబడును.

---

18. ఆంధ్రపత్రికాధిపతులగు మ. రా. శ్రీ దేశబాంధవ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు, చెన్నపట్టణము.

మహారాజశ్రీ దాసరి లక్ష్మణకవిగా రాంధ్రలోకమునకు చిరపరిచితులు. వారు రచియించిన నాటకాదిగ్రంథములు వారిరచనా

సామర్థ్యమును తెలుపుచున్నవి. వారు చిరకాలమునుండియును చాల పరిశ్రమచేసి ఆంధ్రగ్రంథములను చదివి పరిశీలించి "వర్ణనరత్నాకరము" అనుగ్రంథమును సిద్ధముచేసిరి. ఆగ్రంథమునందు మహాకవులు రచియించిన కావ్యాదిగ్రంథములనుండి కాలానుక్రమణముగ వివిధ వర్ణనలను పరిశోధించి ప్రత్యేకశీర్షికలక్రిందను చేర్చిరి. ఈగ్రంథావలోకనమువలన నాంధ్రవాఙ్మయమంతయును మనోగోచరమయి సహజానందము గలుగఁగలదు. వీరేరితీసిన పద్యములన్నియును రత్నములవలె ప్రకాశించుచు మనోహరముగ నున్నవి. ఈగ్రంథము బహుగ్రంథముల సంపుటిగ నున్నది. గ్రంథమును కలిగియున్నవారందరును మహాకవుల సాంగత్యలాభమును బొందఁగలరు. ... ...

... ...

... ...

---

19. విజ్ఞానచంద్రికాగ్రంథమండలీప్రతిష్ఠాపకులు బహుగ్రంథనిర్మాతలు విజ్ఞానసర్వస్వసంపాదకులునగు

మ. రా. శ్రీ కొమఱ్ఱాజు వెంకటలక్ష్మణరావుగారు, చెన్నపట్టణము.

శ్రీయుత దాసరి లక్ష్మణకవిగా రాంధ్రులయుపయోగార్థము ఆంధ్రవాఙ్మయమునంతను పరిశోధించి కూర్చుచున్న "వర్ణనరత్నాకరము" అనుగ్రంథమును చూచి చాల సంతసించితిని. ఇట్టిపని చేయుటకు నెంతయు సహృదయతయుఁ బాండిత్యమును ఓపికయుఁ గావలయును. ఇయ్యది కవిత్వము చెప్పఁదలఁచినవారికిఁ గల్పవృక్షమువంటిదనుటకు సందేహములేదు. వాఙ్మయచరిత్రయు, ఆంధ్రకవితాభివృద్ధి యెట్లయినదియుఁ దెలిసికొనఁగోరువారికిని ఈగ్రంథము ఎక్కుడుగా నుపయోగించుననుటకు సందేహములేదు. ఇయ్యది శీఘ్రకాలములోనే ప్రకటింపఁబడునుగాక యని కోరుచున్నాను.

---

20. శ్రీ విజయనగరమహారాజావారి కళాశాలాపండితులును శృంగారనైషధవ్యాఖ్యాననిర్మాతలు బహుగ్రంథరచయితలునగు

బ్రహ్మశ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు కూర్చిన వర్ణనరత్నాకరమను గ్రంథమును జదివితిని. ఆంధ్రప్రబంధములనెడి మహాగహనంబులం బరిభ్రమించి మిక్కిలిగ పరిశ్రమించి మణిఖనిప్రదేశములవంటి యుత్తమవర్ణనములఁ బరిశీలించి యుత్తమజాతిపద్యరత్నంబులను సంపాదించి యొకమాలగా గూర్చి యాంధ్రభాషామతల్లి కంఠసీమ నలంకరించి తదీయకాంతిసంతతులచే నాంధ్రభాషామతల్లికే కాక తత్పుత్రులగు నాంధ్రమహాజనులకుఁగూడ వింతవన్నెగల్గించిన శ్రీలక్ష్మణస్వామిగారి పరిశ్రమకరంబు శ్లాఘనీయంబు. ఆంధ్రభాషాగ్రంథములఁ జదువతీఱికలేనివారికి మనపూర్వకవుల యుత్తమవర్ణనామృతరససారమును రుచిచూపించినందుల కాంధ్రు లెంతయుఁ గృతజ్ఞత చూపవలయును. పెక్కుగ్రంథములసారమును సులభముగా చవిచూచుట కింతకంటె సులభసాధనము మనయాంధ్రమున నిప్పటికి లేదు. ఈగంథ మాంధ్రులకు నాంధ్రభాషకును మిగుల నావశ్యకము.

---

21. ఆంధ్రగీర్వాణవిద్యాలయాధ్యక్షులగు

మ.రా.శ్రీ తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు,

గోదావరీతీరము కొవ్వూరు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సమకూర్పఁబడిన వర్ణనరత్నాకరమను గ్రంథమును అందలివధకమును గాంచితిని. గ్రంథములు చదువుటయే కష్టము. చదివినవానిలో సమానస్కంధములగు భాగములను స్ఫురించుట మఱియొకకష్టము. వానినేర్చి కూర్చుట యింకను గష్టము. వీనినన్నిఁటిని ఆంధ్రవాఙ్మయమునఁగల పూర్వగ్రంథముల

నెన్నిఁటినో పరిశోధించి అందందుఁగల వర్ణనలను విడదీసి ప్రోవులు ప్రోవులుగా నొక్కచోటఁ గనుబఱచిన లక్ష్మణస్వామిగారి ప్రయత్న మంతయు సంస్తవనీయము. మిగిలినవారిమాట యటుండ విమర్శకలో కమున కీగ్రంథమువలనగలుగులాభ మపారము. వీరి మహోద్య మమునకు ఆంధ్రలోకము కృతజ్ఞులు. ఇదిశీఘ్రముగ వెలువడి నిర్దుష్ట ముగ సాంధ్రలోకము గాంచుభాగ్యము సమకూరుగాకయని పరమేశ్వ రుని వేఁడుచున్నాను. ఇంకను ఆంధ్రవాఙ్మయమున కిట్టిమహోపకార మును చేయ లక్ష్మణస్వామిగారి కాయురారోగ్యములు కలుగుగాక.

---

22. సుప్రసిద్ధవిమర్శకులు సకలజనమనోరంజనాదిమనోహర ప్రబంధసంధానచతురులు నగు

మ.రా.శ్రీ నడకుదుటి వీరరాజుపంతులుగారు, పిఠాపురము.

శ్రీయుత దాసరి లక్ష్మణకవివర్య సంకలితంబగు 'వర్ణన రత్నాకర' గ్రంథమును జాలవఱకుఁ బరీక్షించితిని. ఈయన దీనివిష యమునఁ గైకొనిన పరిశ్రమము మిగుల సంస్తవనీయము; ఆశ్చర్యదా యకము. అపారమైన యభిలాషముతోఁ, గడుంగడు శ్రద్ధతో నిట్టిసత్కా ర్యమునకుఁ బూనిన యిక్కవికి నాంధ్రులందఱును మిక్కిలియునప్పు పడియుందురని చెప్పఁదగును. శర్కర, తైలము, పిష్టము—వీనిని వేఱుగ ననుభవించుటకంటె వాని నోపికమెయి నొకఖాద్యముగ నొన రించి యుపయోగించుటవలన నతిశయమైనరుచి యొదవునట్లే, యా యాగ్రంథభాగముల నప్పుడప్పుడు చదువుటవలనఁ గలిగెడు నామోద ముకంటె నందందలి రసవత్తరవర్ణనములనెల్ల నేర్చికూర్చిన యీగ్రంథ రాజము తన్నుఁజదువు భాషాభిలాషికి—భాషాభిలాషికేయననేల ?— విద్యార్థికి, కవికి, పండితునకు—అందఱకును గల్పతరువుంబోలె నతిశ యానందముం గూర్చుననుట యతిశయోక్తి గానేరదు. ఈగ్రంథము

సందలి వర్ణనములలోని పద్యములన్నియు, నాయాగ్రంథములలోని వర్ణనములలో మేలైనవియే యగుటంజేసి పాఠకులకు నిసుమంతయు విసువు జనింపనేరదు. ఏతద్వర్ణనసంగ్రహాకార్యమునందు నీతఁడు చేసిన వ్యవసాయము మఱి యేయితరశాస్త్రాభ్యాసనమునం దుపయోగించి యుండినను గొప్పపండితుఁడను పదవిం గైకొనియుండును. కాని యుపాండిత్యమును గడియించుటవలనఁ గలుగు నల్పకాలస్థాయియగు యశముకంటె నీసంకలితగ్రంథమువలనఁ బొడము సమజ్ఞయే యాచంద్రార్కముగ నుండునని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

ఈగ్రంథమువలన నాంధ్రలోకమున కింకొకగొప్పమేలుగలదు. అది యేదియన, ఏకవియైన, దేనింగూర్చియైన, నేదియే నొకపద్దెమును రచింపవలయునను తలంపుఁగొనుచో, నిందులేని క్రొత్తభావమునకై యాకవి యన్వేషించునట్లు చేయుచు, వినూత్నభావములుగలపద్యము లాయాకవులచే రచియింపఁబడునట్లు చేయుచు, నాంధ్రభాషాదేవిని నవనవాలంకారకలితను జేయున ట్లీగ్రంథ మొనర్పఁగలదని హృదయానందపూర్వకముగఁ జెప్పుచున్నాను.

23. ఆంధ్రగీర్వాణభాషావిశారదులు కవిశల్లజులు నగు
మ. రా. శ్రీ శ్రీ విక్రమదేవవర్మగారు, విశాఖపట్టణము.

తే. గీ. ఆంధ్రసాహిత్యముకురమ్ము ♦ నాంధ్రకవిత
యనెడి పైఁడిపన్నెలఁ గనుఁ♦గొనఁ గపమ్ము
గవులకును రసికులకును ♦ గల్పకమ్ముఁ
బ్రథితవర్ణనరత్నాక♦రమ్ము సుమ్ము.

---

24. కవిభూషణ, కవిరాజ, శ్రీరాజావత్సవాయ
వేంకట సీలాద్రిరాజుగారు, తుని.

ఉ. వ్యాకరణం బలంకరణ ♦ వైభవముల్ రసభావపోషణ
స్వీకరణంబు వర్ణన వి♦శేషచమత్కరణం బనంగ నా
నాకవికావ్యలోకమున ♦ నాలుగుసారములందు నిందు సు
స్వీకృత మయ్యె వర్ణనవి♦శేషచమత్కరణం బశేషముల్.

---

25. అభినవపాండవీయము, పామపాపరాభవాది గ్రంథకర్తలును
శ్రీ గంపలగూడెపుఁ గుమారజమీందారుగారును నగు
శ్రీరాజా కోటగిరి వేంకట కృష్ణారావు బహద్దరుగారు,
గంపలగూడెము.

అధికశ్రమంజేసి శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారు సమకూర్చుచున్న "వర్ణనరత్నాకరము" యొక్క ప్రాశస్త్యము వర్ణనాతీతము.

ఈయుత్కృష్టగ్రంథరాజ మాంధ్రభాషాయోషామణికి నూత్న విభూషణము. విమర్శకులకీగ్రంథము కమంగముఁ దోడ్పడఁగలదు. ఆంధ్రలోకము లక్ష్మణకవి కెంతయో కృతజ్ఞత జూపింపవలసి యున్నది. ఆంధ్రమహాశయు లీకవి కార్థికముగఁ గూడఁ దోడ్పడి గ్రంథముద్రణము నిర్విఘ్నపరిసమాప్తి నొనర్తురుగాక యని యాసించుచున్నాను.

ర్వవిశేషములును గల యిట్టి యుద్గ్రంథము లిదివఱ కాంధ్రమునఁ లేవు, నేఁటి కా కొఱఁత తీరినదని చెప్పుట కెంతయు సంతసముగ నున్నది.

---

30. మ. రా. శ్రీ పవ్వ మల్లికార్జునరావు గారు B. A. డిప్యూటీ తహశ్శీల్దారు, పిఠాపురం.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారిచే సమకూర్పఁబడిన ‘‘వర్ణన రత్నాకరము’’ను తిలకించినాఁడ. అయ్యది భాషాయోష కొక యమూల్యభూషణంబగుటకు సందియము లేదు. పూర్వకవు లందఱు సభ చేసియుండి యొక్కొక్క విషయము పోటాపోటిగ వర్ణించుచున్నట్లు చదువరుల కీగ్రంథరాజము చదువుపట్ల స్ఫురింపఁజేయును. ఇది క్రొత్త వారికి నాంధ్రగ్రంథములయెడ నభిరుచి జనింపఁ జేయుచుఁ గవులకును, వ్యాఖ్యాతలకును బరమప్రయోజనకారిగా నుండుననుట నిర్వివాదాంశము. మఱియు వర్ణనలు కాలక్రమము ననుసరించియే యుద్ఘాటింపఁబడుటచేత మనపూర్వు లొక్కొక్కవిషయ మెట్లు పెంపు చేసి క్రమముగా వర్ణించినదియుఁ దెలిసికొనుట కవకాశము గలుగుచున్నది. ఇట్లు వ్రాయుట చాల దుర్ఘటమగు విషయ మనుటలో భిన్నాభిప్రాయ ముండదు. ఎన్నియోరోజులు శ్రమపడి యెన్నియో గ్రంథములు పరిశీలించి హృద్యమగు వర్ణనలయందు సద్రుచి కలిగియుండి వాని నొక్కచోఁ బ్రదర్శింపఁ గలిగిన యీ గ్రంథకర్తగా రాంధ్రపాఠకలోకమునకు మహోపకారము గావించి వారికృతజ్ఞతకు శాశ్వతముగాఁ బాత్రులై యున్నారు.

పూర్వగ్రంథాభిమానము సడలుచున్న యీకాలములో సారవంతములుకాని స్వతంత్రకల్పనాగ్రంథములకంటెఁ బాటుపడి రచించెడి యిట్టి గ్రంథములే భాషకు నెక్కుడుమనుంగు లుపకారము చేయునని నాయభిప్రాయము. ఇట్టి వింకను విరచించుటకు దేవుఁ డీగ్రంథకర్తగారి కాయురారోగ్యైశ్వర్యాభివృద్ధు లొసంగుఁగాత.

శ్రీ పిఠాపురం హైస్కూలు పండితులు

బ్రహ్మశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.

శ్రీయుతులగు దాసరి లక్ష్మణస్వామిగారిచేఁ గూర్పఁబడిన "వర్ణనరత్నాకరము"ను స్థాలీపులాకన్యాయముగాఁ జదివితిని. ఆంధ్ర మహాకవుల యల్లిక జిగిబిగువులు ముద్దుపల్కులు పదగుంభనములు నొక్కయెడఁ గూర్చిన వీరిపరిశ్రమ మతిశ్లాఘనీయము. వర్ణనరత్నాకరముఁ జదివినచో వర్ణనవిషయమునఁ జదువరుల కన్యగ్రంథపఠన మనవసరమనియు వర్ణనరత్నాకరముఁ జదువనిచో నన్యగ్రంథపఠనపరిశ్రమము వ్యర్థమనియుఁ దలఁతును. భవిష్యత్తున నీగ్రంథరాజ మాంధ్రవిశ్వవిద్యాలయపాఠ్యగ్రంథములలో నగ్రగణ్యమగుగాతమనియు లక్ష్మణస్వామిగారి కిత్తోధికమగు పరిశోధనాశక్తి యలవడుఁగాక యనియు దేవదేవుని వేఁడుచున్నాను.

శ్రీ దాట్ల సీతారామరాజుగారు, జొన్నవలస.

ఉ. ఎన్నిక కెక్కుపద్యము ల । నేకము గూరిచి వర్ణనాబ్ధి వి
ద్వన్నికరంబు గన్గొని సె । బా సనున ట్లొనరించి తెంతయే
ని న్నిను మెచ్చఁగా వలదె । నీబుణ మీఁగఁగ లేరు పాఠకుల్
సన్నుతిఁ గాంచు నీయశ మ । జస్రము దాసరి లక్ష్మణాహ్వయా.

*　　*　　*　　*　　*　　*

క. పురుషార్థంబులు నాలుగు
కరతలధాత్రియును బోలె । ఘటియిల్లును నీ
వరవర్ణనరత్నాకర
మురుతరభక్తిం బఠించు । యోగ్యుల కెల్లన్.

కృతజ్ఞత.

నేనీవర్ణనరత్నాకరము సమకూర్చుట కుద్యమించి సుమారు పదునాల్గువత్సరములు కావచ్చినవి. పదునొకండవశతాబ్ది మొదలిరువదియవశతాబ్దివఱకుఁ గల కవీంద్రవిరచితము లగుముద్రితాముద్రిత ప్రబంధము లత్యంతప్రయత్నమున సంపాదించి యందలివర్ణనాంశములంగల పద్యరత్నంబుల నానేర్చుకొలందియును, కవితావిమర్శనానికషాయమాణులయిన సహాయసుధీమణుల మనీషావిశేషంబునను సంఘటించుచు నిప్పటి కొక్కదరిఁ జేరినాఁడను.

ఇందు నేకాభిప్రాయములో నుండు పలువురకవుల పద్యములందు ప్రాయికముగా భావభేదంబు ననుసరించి వర్ణనాంతరములం గైకొంటిని. బ్రహ్మశ్రీ జయంతి రామయ్యపంతులుగారి యభిప్రాయము ననుసరించి కవికాలక్రమమును, మ. రా. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు సూచించిన విధముగ నాశ్వాసాదికసంఖ్యయును సాధ్యమయినంతవఱకు నిరూపించితిని. కవుల కాలనిర్ణయాదికము రావుబహద్దరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి యాంధ్రకవులచరిత్రమునం దున్నంతవఱకుఁ దదనుసరణంబునను, తదితరకవుల కాల మితరాధారములవలనను గావించితిని. తక్కుంగల కొందఱుకవుల కాలము దృఢముగ నిశ్చయింపఁదగిన యాధారములు లభింపలేదు. అలభ్యము లగు నథర్వణభారతము మున్నగు నయిదారుగ్రంథములయందలి పద్యములను శ్రీకందుకూరి వీరేశలింగముపంతులుగారి యాంధ్రకవులచరిత్రనుండియే గ్రహించితిని. కొందఱ యభిప్రాయానుసారము వర్తమానకవుల ప్రబంధములనుండికూడఁ గొన్నివర్ణనము లేర్చి కూర్పఁదలంచితిని. కాని ప్రాచీనకవిపుంగవులపద్యములే వేలకు మీఱియుండి యనేక


ములు తగ్గింపవలసివచ్చినందున నట్టిది మొదవభాగముగా ననుసంధింప నెంచితిని. కొందఱ ప్రబోధంబుననుసరించి రసభేదంబులును బ్రకీర్ణ భాగంబునఁ గొన్నివిశేషంబులును నవకాశమునుబట్టి చేర్చితిని.

అనేక కవిబ్రహ్మలచే సృష్టింపఁబడిన మహాకావ్యప్రపంచమంత యు నవలోకించి నిర్వచించు టెంతటివారికిని సాధ్యముకాదు. కావున మందధీయుతుఁడనగు నాయందు దేలోపము నుండదని వాకొనఁజాలను. ఏగ్రంథమందైన నుత్తమజాతిపద్యరత్నంబులు ప్రమాదవశమున నాకుఁ గోచరింపనివి కొన్ని మిగిలియుండవచ్చును. మఱియు నా కలభ్యము లగుపాత్తములింక ననేకములు మిగిలియుండవనికూడ నేఁ జెప్ప సాహ సింపను. ఇంకను మాఱుమూలలనుండు గ్రంథముల సేకరింపఁ దలం పుగలిగియున్నను సుమారు నాలుగేండ్లకుఁ బూర్వమునుండియే సాహి తులును నభిప్రాయప్రదాతలును దీనిముద్రింపించుటకై పలుమఱు ప్రే రేపించుచుండుటంబట్టి యిప్పుడ యీగ్రంథ మాంధ్రలోకమునకు సమర్పింప సాహసించినందులకు మన్నించి లోపములఁ క్షమింప విబుధుల వేఁడికొనుచున్నాఁడను.

ఏప్రభూత్తముఁ డాంధ్రదేశంబున భాషామతల్లి కూఁతకర్త్రయై సర్వవిధంబుల శ్లాఘ్యతనొంది వర్ధమానుఁ డగుచున్నవాఁడో యా పీఠపురాధీశ్వరుని ప్రాపుఁ జేరియున్నవాఁడ నగుటం జేసి యేత న్మాత్రము భాషాసేవ యొనర్పఁగలిగినందులకు బ్రహ్మానంద మొందుచు శ్రీ మహారాజావారికిని మఱియు నీగ్రంథసంఘటనంబున ననేకవిధము లఁ దోడ్పడిన సహృదయులకందఱకును సాష్టాంగనమస్కృతు లాచ రించుచుఁ గృతజ్ఞుఁడ నగుచున్నాఁడను.

గ్రంథకర్త.





3, 4 భాగములు (600 పుటలు) ఫెదర్ వెయిట్

కాగితములపై

ముద్రింపఁబడుచున్నవి.

గ్రంథాదిప్రణాళిక.

గ్రంథములనామములు.	గ్రంథకర్తలనామములు.	శతాబ్ది
అచ్చతెలుఁగురామాయణము	కూచిమంచి తిమ్మకవి [ర్యులు	17
అచలాత్మజాపరిణయము	తిరుమలబుక్కపట్టణవేంకటాచా	18
అనిరుద్ధచరిత్రము	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	18
అధ్యాత్మరామాయణము	కాణాద పెద్దనసోమయాజి	17
అప్పకవీయము	కాకునూరి అప్పకవి	17
అభాగ్యోపాఖ్యానము	కందుకూరి వీరేశలింగకవి	20
అష్టమహిషీకళ్యాణము	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు	16
అహల్యాసంక్రందనీయము	సముఖ వేంకటకృష్ణప్పనాయఁ	18
ఆనందసుందరీచాతుర్యవిలాస	బసవరాజు నాగేంద్రకవి [డు	18
ఆముక్తమాల్యద [ము	కృష్ణదేవరాయలు	15
ఇందుమతీపరిణయము	కుమారధూర్జటి	16
ఇందుమతీపరిణయము	మతుకుమల్లి నృసింహకవి	19
ఉత్తరహరివంశము	నాచన సోమనాథుఁడు	14
ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము	తక్కెళ్ళపాటి లింగన	18
ఉత్తరరామాయణము	కంకంటి పాపరాజు	18
ఉద్భటారాధ్యచరిత్రము	తెనాలి రామకృష్ణకవి	16
ఉషాకళ్యాణము	కైప మాయనకవి	18
ఒడయనంబివిలాసము	అజ్జరపు పేరయకవి	18
ఓఘవతీపరిణయము	అక్కినేపల్లి నృసింహకవి	18
కకుత్స్థవిజయము	మట్లి అనంతభూపాలుఁడు	16
కళావిలాసము	నన్నెచోడదేవకవి	12
కళాపూర్ణోదయము	పింగళి సూరన్న	16

కవికర్ణరసాయనము	సంకుసాల నృసింహకవి	16
కవిరాజమనోరంజనము	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	18
కవిజనరంజనము	అడిదము సూరకవి	18
కవిచకోరచంద్రోదయము	అల్లమరాజు రామకృష్ణకవి	19
కవిజనచకోరచంద్రోదయము	నారపరాజు కాంతకవి	19
కార్తికమాహాత్మ్యము	కుందుర్తి వేంకటాచలకవి	18
కార్తికమాసమాహాత్మ్యము	మండపాక కామేశ్వరకవి	19
కాళహస్తిమాహాత్మ్యము	ధూర్జటికవి	16
కాళిందీపరిణయము	శొంఠి భద్రాద్రిరామకవి	19
కావ్యాలంకారచూడామణి	విన్నకోట పెద్దన్న	14
కాశీఖండము	శ్రీనాథకవి	14
కిరాతార్జునీయము	గోపాలునిసింగయ్య	18
కుచేలోపాఖ్యానము	గట్టుప్రభువు	18
కుబ్జాకృష్ణవిలాసము	అక్కినప్రగడ హరిదాసు	18
కుమారనృసింహము	కొక్కొండ వేంకటరత్నశర్మ	19
కుమారసంభవము	నన్నెచోడ దేవకవి [కుఁడు	12
కువలయాశ్వచరిత్రము	సవరము చిననారాయణనాయ	16
కృష్ణకళ్యాణము	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి	19
కృష్ణభూపాలీయము	చంద్రకవి	19
కృష్ణరాయవిజయము	కుమారధూర్జటి	16
కృష్ణజన్మఖండము	గోపీనాథ వేంకటకవి [ధాని	19
కృష్ణార్జునసంవాదము	వెలిచెరుకుల వేంకటరామప్ర	19
కృష్ణార్జునచరిత్రము	మంత్రిప్రెగడసూర్యప్రకాశకవి	19
కృష్ణామాహాత్మ్యము	తాతంభట్టుగురుమూర్తిశాస్త్రి	19
కృష్ణాభ్యుదయము	మండపాక పార్వతీశ్వరకవి	19
కేయూరబాహుచరిత్రము	మంచనకవి	13
కొక్కోకము	ఎఱ్ఱనకవి	16
కౌసల్యాపరిణయము	శ్రీపాద వేంకటాచలకవి	19

క్రీడాభిరామము	వల్లభరాయకవి	15
గణోదయము	చిలకమర్తి నారాయణకవి	19
గయోపాఖ్యానము	రామనామాత్యుఁడు	18
గాధేయోపాఖ్యానము	అనంతనార్యుఁడు	18
గంగాగౌరీవిలాసము	వీరనార్యుఁడు	17
ఘటికాచలమాహాత్మ్యము	తెనాలి రామకృష్ణకవి	16
చంద్రభానుచరిత్రము	తరిగొప్పుల మల్లనమంత్రి	16
చంద్రరేఖావిలాపము	కూచిమంచి జగ్గకవి	16
చంద్రదేవోపాఖ్యానము	ధూళిపాళ కృష్ణకవి	...
చంద్రాంగదచరిత్రము	పైడిమర్రి వేంకటపతి	17
చంద్రికాపరిణయము	సురభిమాధవరాయప్రభువు	18
చంపూరామాయణము	ఋగ్వేదకవి వేంకటాచలకవి	17
చమత్కారమంజరి	సింహాద్రి వేంకటాచార్యుఁడు	17
చారుచర్య	మంత్రి యప్పన్న	13
చారుచంద్రోదయము	చెన్నమరాజు చెన్నమరాజు	16
చిత్రభారతము	చరిగొండ ధర్మన్న	16
చిత్రసీమ	శొంఠి భద్రాద్రిరామకవి	19
చెన్నపురీవిలాసము	మతుకుమల్లి నృసింహకవి	19
చెన్నబసవపురాణము	అత్తనూరి పాపయకవి	18
చౌడేశ్వరీవిలాసము	నన్నయభట్టు	11
జానకీరాఘవము	బేతపూడి కృష్ణయ్య	18
జాహ్నవీమాహాత్మ్యము	ఏనుగు లక్ష్మణకవి	18
జైమినిభారతము	పిల్లలమర్రి పినవీరభద్రకవి	14
తపతీసంవరణోపాఖ్యానము	అద్దంకి గంగాధరకవి	16
తారకబ్రహ్మరాజము	చింతగుంట రాధామాధవకవి	16
తారాశశాంకవిజయము	శేషము వేంకటపతి	18
తాలాంకనందనీపరిణయము	మరింగంటి సింగరాచార్యులు	17
దశకుమారచరిత్రము	కేతనకవి	13

నీలాసుందరీపరిణయము	కూచిమంచి తిమ్మకవి	17
నృసింహపురాణము	ఎఱ్ఱాప్రెగడ	13
నృసింహవిలాసము	పైడిపాటి వేంకటనృసింహకవి	17
పంచతంత్రము	బైచరాజు వేంకటనాథుఁడు	15
పంచతంత్రము	దూబగుంట నారాయణకవి	15
పండితారాధ్యచరిత్రము	పాలకురికి సోమనాథుఁడు	15
పట్టాభిరామాయణము	ఘట్టు వేంకటరామకృష్ణకవి	18
పద్మపురాణము	మడికి సింగన్న	15
పద్మినీపరిణయము	ఉన్నవ యోగానందసూరి	...
పరమయోగివిలాసము	తిమ్మనృపాలుఁడు	16
పర్వతపురాణము	శేషనాథార్యుఁడు	18
పలునాటివీరచరిత్రము	శ్రీనాథకవి	14
పాండురంగమాహాత్మ్యము	తెనాలి రామకృష్ణకవి	16
పాంచాలీపరిణయము	కాకమాని మూర్తికవి	17
పారిజాతాపహరణము	నంది తిమ్మన్న	15
పార్వతీపరిణయము	కోటి రఘునాథతొండమాన్	18
ప్రద్యుమ్నచరిత్రము [విలాసము	పొన్నాడ పెద్దిరాజు	...
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయ	గణపవరపు వేంకటకవి	17
ప్రబంధరాజశిరోభూషణప్రకృష్టబలరామచరిత్రము	గుడారు వేంకటదాసకవి	18
ప్రబోధచంద్రోదయము	నందిమల్లయ్య, ఘంటసింగన్న	15
ప్రభావతీప్రద్యుమ్నము	పింగళి సూరన్న	16
ప్రభులింగలీల	పిడుపర్తి బసవప్ప	...
ప్రభులింగలీల (ద్విపద)	పిడుపర్తి సోమనాథుఁడు	16
బలరామక్షేత్రమాహాత్మ్యము	మండపాక కామేశ్వరశర్మ	19
బసవపురాణము (ద్విపద)	పాలకురికి సోమనాథుఁడు	12
బసవపురాణము	పిడుపర్తి సోమనాథుఁడు	16
బహుళాశ్వచరిత్రము	దామెర్ల వేంగళభూపాలుఁడు	16

యయాతిచరిత్రము	పొన్నికంటి తెలగనార్యుఁడు	16
యాజ్ఞవల్క్యచరిత్రము	గట్టుప్రభువు	18
యాదవరాఘవపాండవీయము	నెల్లూరి వీరరాఘవకవి	18
యామినీపూర్ణతిలకావిలాసము	చళ్ళపిళ్ళ నరసకవి	18
రంగరాయచరిత్రము పద)	దిట్టకవి నారాయణకవి	18
రంగనాథరామాయణము (ద్వి	రంగనాథుఁడు	13
రంగనాథరామాయణము ,,	కాచభూపతి, విఠ్ఠలరాజు	13
రంభానలకూబరవిలాసము	బండి వెంకటస్వామినాయనికవి	19
రఘురామచరిత్రము	కృష్ణగిరి కృష్ణకవి	19
రసికజనమనోభిరామము	కూచిమంచి తిమ్మకవి	17
రసికజనమనోరంజనము	కందుకూరి వీరేశలింగకవి	20
రాఘవపాండవీయము	పింగళి సూరన్న	16
రాఘవపాండవయాదవీయము	అయ్యగారి వీరభద్రకవి	19
రాజశేఖరచరిత్రము	మాదయగారి మల్లన	16
రాజవాహనవిజయము	కాకమాని మూర్తికవి	17
రాజశేఖరవిలాసము	కూచిమంచి తిమ్మకవి	17
రాధామాధవసంవాదము	వెలిదండ్ల వేంకటపతి	18
రాధాకృష్ణసంవాదము	మండపాక పార్వతీశ్వరకవి	19
రాధికాసాంత్వనము	ముద్దుపళని	18
రామచంద్రోపాఖ్యానము	వారణాసి వేంకటకవి	19
రామచంద్రోపాఖ్యానము	మిక్కిలి మల్లికార్జునుఁడు	19
రామవిలాసము	ఏనుఁగు లక్ష్మణకవి	18
రామరాయవిలాసము	దేవులపల్లి సుబ్బరాయకవి	19
రామాయణము	భాస్కరాదులు	14
రామాయణము	మొల్ల	16
రామాయణము	గోపీనాథ వేంకటకవి	19
రామాభ్యుదయము	అయ్యలరాజు రామభద్రకవి	16
రామేశ్వరమాహాత్మ్యము	ఏనుఁగు లక్ష్మణకవి	18

రావువంశ ముక్తావళి	దేవులపల్లి వేంకటకృష్ణకవి	19
రుక్మాంగదచరిత్రము	ప్రౌఢకవి మల్లనార్యుఁడు [డు	14
రుక్మిణీకళ్యాణము	జన్నాడ వేంకటరంగాచార్యుఁ	19
రుక్మిణీపరిణయము	కూచిమంచి తిమ్మకవి	17
రుక్మిణీపరిణయము	సత్యవోలు భగవత్కవి [రులు	18
రెట్టమతశాస్త్రము	అయ్యలరాజు, అయ్యలభాస్క	18
లంకావిజయము	పిండిప్రోలు లక్ష్మణకవి	18
లక్ష్మీవిలాసము	రాయసము వేంకటపతి	16
లక్ష్మీనారాయణపరిణయము	శివపల్లి సర్వోత్తమకవి	18
వరాహపురాణము	నందిమల్లయ్య, ఘంటసింగన్న	15
వరాహపురాణము	హరిభట్టు	17
వల్లీవల్లవోల్లాసము	మాడభూషినృసింహాచార్యుడు	19
వసుచరిత్రము	రామరాజభూషణుఁడు	16
వాల్మీకిచరిత్రము	రఘునాథభూపాలుఁడు	17
వాసవదత్తాపరిణయము	వక్కలంక వీరభద్రకవి	18
వాసవదత్తాపరిణయము	ఎఱ్ఱమిల్లి లక్ష్మీనారాయణ	19
విక్రమసేనము	చిమ్మపూడి యమరేశ్వరుఁడు	13
విక్రమార్కచరిత్రము	జక్కనకవి	14
విజయసేనము	తిక్కనసోమయాజి (?)	13
విజయవిలాసము	చేమకూర వేంకటకవి	17
విజయనందనవిలాసము	మంగళగిరి ఆనందకవి	18
విజ్ఞానేశ్వరము	కేతన	13
విజ్ఞానప్రదీపిక	చెన్నవీరయ	19
విప్రనారాయణచరిత్రము	చదలువాడ మల్లయకవి	16
విశ్వకర్మపురాణము	వీపూరి వేంకటాచార్యుఁడు	...
విశ్వగుణాదర్శనము	తిరుమలబుక్కపట్టన[illegible]తాతా	19
విష్ణుపురాణము	వెన్నెలకంటిసూరన్న [చార్యుడు	15
విష్ణుమాయావిలాసము	రోసనూరి వేంకటపతి	17

వర్ణనానుక్రమణిక.

తే. చతురకాంతాప్రసూనప◆సంతవేళ, రసికవిటజనమధుకరా◆రామలక్ష్మి
మధురకవిరాజనవహంస◆మానసంబు, నాఁగ ధనదపురంబు వ◆ర్ణనలఁ దనరు. 7
కేయూరబాహుచరిత్రము, ఆ 1 పద్య 16.

సీ. కనకంపుఁబెనుఁగోట ◆ కనువీథిఁ గడవంగ, మణిగోపురములు స◆మగ్రములుగ
బంధురప్రాసాద◆పంక్తులు నుత్తుంగ,హర్మ్యరేఖలు మనో◆హరత నలర
రాజమార్గం బభి◆రామంబుగాఁ బణ్య,పదము లుజ్జ్వలశిల్ప◆భంగి నమర
నమరసద్మములుఁ జై◆త్యంబులు సభలును, బ్రపలు నపూర్వంపు◆రచన మెఱయఁ
తే. గోరణాట్టాలకంబులు ◆ దోరములుగఁ, గూపదీర్ఘికాసరసులు ◆ గొమరుమిగుల
గృతకపర్వతోద్యానంబు◆లతులములుగఁ,బరగుపురమునిర్మించె న◆చ్చెరువుగాఁగ.
హరివంశము, ఉత్తరభాగము. ఆ 2 పద్య 16.

సీ. దిగ్గజోపమమద◆ద్విపదాననిర్ఝర, దుర్దినాయితభూమి ◆ దోహలంబు
హరితురంగోపమ ◆ హరిఖురక్షుతహేమ, కుట్టిమోత్థితరేణు ◆ గూహితంబు
జితమనోజవహయో◆ర్జితమణిస్యందన, విస్తారితాదిత్య◆విపులరథము
నన్యోన్యవిభవాప◆హాసిమహాయోధ, శరభపంచానన ◆ సంకులంబు
తే. సురవధూపమయోషిత్సు◆శోభితంబుఁ, గనకమందిరధృతమేరు◆గౌరవంబు
నిప్పురోత్తము మెంతయు◆నొప్పు ననుచుఁ, జూచి సంతస మందిరి◆చూడ్కు లలరఁ
భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 2515.

సీ. గంభీరపరిఖ నా◆గస్త్రీల కశ్రాంత, కేళీవిహారదీ◆ర్ఘిక యనంగ
నుత్తాలసాల మ◆న్యులకుబ్బి దివిఁ బ్రాఁకఁ, జేసినదీర్ఘని◆శ్రేణి యనఁగఁ
జతురచాతుర్వర్ణ్య◆సంఘ మర్థులపాలి, రాజితకల్పకా◆రామ మనఁగఁ
బ్రాంతసుస్థిత యైన ◆ భవజూటవాహిని, భుక్తిముక్తిప్రద◆మూర్తి యనఁగ
తే. నెప్పుడును నొప్పు రాజమ◆హేంద్రవరము,ధరణిఁ గల్పించె నేరాజు◆దనదు పేర
నట్టిరాజమహేంద్రుని◆యనుఁగుమనుమ, డెసఁగుఁ జాళుక్యవిశ్వన◆రేశ్వరుండు.
కావ్యాలంకారచూడామణి, ఉల్లాస 3 పద్య 94.

సీ. ప్రత్యగ్రరచనాతి ◆ భాసురప్రాసాద, నిర్జితగోత్రావ◆నీధరంబు
ప్రాకారశిఖరాగ్ర◆బంధురమణిగణ, ద్విగుణితతారకా◆విభ్రమంబు
పరిఖాజలాంతర◆ప్రతిబింబితద్రుమ, స్మారితపాతాళ◆భూరుహంబు
వరపుష్పసౌరభా◆వర్జితమధుపశూ,న్యీకృతాశావార◆ణేంద్రగండ
తే. మప్సరస్స్వప్రభాణీయలీ◆లాతిశయము,లాసినీజననేత్రవి◆లాసజనిత

కుసుమశరబాణ*నైపుణ్య ♦ మసదృశార్ఘ, నిర్జితాలక ముజ్జయి♦నీపురంబు. 11

అమరేశ్వరుని విక్రమసేనము.

గీ. పరిఖ గుడివోలెఁ దనచుట్టుఁ♦దిరిగియుండఁ, బరుల కేరికి గ్రహణగో♦చరము గాక
విషధరాధీశభాషిత♦విషమభాష్య, పక్కికయుఁబోలె నొప్పె న♦ప్పట్టణంబు. 12

శృంగారనైషధము, ఆ 2 పద్య 38.

సీ. శిల్పికల్పితానూన♦చిత్రరేఖాయుక్తి, గొమ్మలందును గోట♦కొమ్మలందు
నవరసపదయుక్తి ♦ నానార్థ¶గరిమలు, రాజులందును గవి♦రాజులందు
గవిలోకసంతోష♦కరజీవనస్థితి, సరసులందును గేళి♦సరసులందు
నవనవశ్రీ సుమ♦నఃప్రవాళవిభూతి, మావులందును సెల♦మావులందు
గీ. గలిగి సముదగ్రసౌధాగ్ర♦తలసమగ్ర, శాతకుంభమహాకుంభ♦జాతగుంభి
తోరురత్నవినూత్నశృం♦గార మగుచు, సిరుల నొప్పారు విక్రమ♦సింహపురము.

విక్రమార్కచరిత్రము, ఆ 7 పద్య 133.

సీ. పద్మరాగోపల♦ప్రాకారరుచిజాల, గండూషితవ్యోమ♦మండలంబు
పాతాళజలఝరీ♦పర్యాప్తకల్లోల, సుకుమారపరిఖోప♦శోభితంబు
శక్రనీలశిలావి♦శాలగోపురరోచి, రసమయజనితమి♦థ్యాతమంబు
కనకగోపానసీ♦ఖచితముక్తాఫల, రాజీవిలగ్నతా♦రాగణంబు
గీ. రాజసదనాగ్రదేశవి♦రాజమాన, తోరణాలీనమణిగణ♦ద్యుతివితాన
విభవలక్ష్మీవిలంబిత ♦ విలసదింద్ర, చాపరుచిచాపలము హస్తి♦నాపురంబు. 14

శకుంతలాపరిణయము (పి. పిన వీ.), ఆ 1 పద్య 69.

ఉ. సారకవీంద్రచాతకవి♦శాలహిరణ్మయవృష్టిధార ని
స్సారదరిద్రభారతరు♦షండనికారకుఠారధార సం
సారకృశానుతప్తజన♦శైత్యకరామృతధార గాక యా
ధార దలంప నన్యవసు♦ధారమణీశపురోపమానమే. 15

భోజరాజీయము, ఆ 2 పద్య 45.

సీ. వేదశాస్త్రపురాణ♦విద్యావిజృంభిత, కలితధాత్రీసుర ♦ కలకలంబు
గజహయారోహణ♦కౌశలసంచార, మహితరాజకుమార♦మండలంబు
వజ్రముక్తాఫల♦వస్త్రసువర్ణాది, సకలవిక్రయవైశ్య♦సంకులంబు
నానాయుధాభ్యాస♦నైపుణ్యధౌరేయ, విశ్రుతసచ్ఛూద్ర♦విభ్రమంబు
గీ. కల్పితానల్పదేవతా♦గారభూమి, రత్నకీలితఘనసౌధ♦రాజితంబు

* "వైహాస్యము" అని పాఠాంతరము. ¶ (గౌరవంబు ?)

నగుచునమరేంద్రునగరంబు♦నగుచుధాత్రిc, బొలుచుcబాటలీపుత్త్రమ♦న్పురవరంబు.
పంచతంత్రము (దూ. నా.), ఆ 1 ప 48.

సీ. వనజగర్భకటాహ♦వర్ధిష్ణువరణంబు, బలిబహూకృత పుణ్య♦సలిలఖేయ
మరుణాంశుకలశభా♦సురరత్నసౌధంబు, సుధరభిద్గృహచుంబి ♦ గోపురంబు
ధనదనాక్రీడ స♦ద్గాత్రనిష్కూటకంబు, బ్రహ్మనిష్ఠద్విజ♦పాళిజలంబు
భార్గవశౌర్యవై♦భవయుతక్షత్త్రంబు, పౌలస్త్యనిభవణి♦గ్భానురంబు
గీ. పద్మనాయకశుభవిభా♦భర్త్స్యమాన, విద్య దావాసమండలీ♦విహరమాణ
భూరిసంతాపతిమిరంబు♦ పొగడనెగడుc, బూర్ణగరిమంబు పాటలీ♦పురవరంబు.
పంచతంత్రము బై. వేం. ఆ 1.

సీ. ఏవీటిసతుల పా♦లిండ్లపైc గంబూర, నవహారములచిప్ప♦కవుcచు మాన్చు
మలయజం బేవీటc ♦ దొలిచెక్కడులిచి మే, డలకిడ్డ మిగులుభూ♦ములకు డిగ్గc
గలcచు నేవీటిసిం♦హళగజంబులగాలి, చైత్రవేళనుదగ్ధ♦శాగజంబుc
దాల్తు రేవీటిప్రా♦క్తనభూపనిర్మాల్య, మరకతంబులు వెలి♦ధరణిపతులు
గీ. కపివరనియుక్త గిరిసదృ♦గ్గహననిలయ, గాత్రిగాహితకనక ము♦క్తాకవాట
గోపురావేదితోచ్చతా♦క్షోభ్యవప్ర, దనరు దక్షిణమధుర సాం♦ద్రద్రుమధుర.
ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 3.

మ. వరుణాద్వీపవతీతటాంచలమునన్ ♦ వప్రస్థలీచుంబితాం
బరమై సౌధసుధాప్రభాధవళిత♦ప్రాలేయ రుఙ్మండలీ
హరిణంబై యరుణాస్పదం బనcగ నా♦ర్యావర్తదేశంబునం
బుర మొప్పు మహీకంఠహార తరళ♦స్ఫూర్తి న్విడంబించుచున్. 19
మనుచరిత్రము, ఆ 1 పద్య 49.

సీ. సౌధచర ద్వధూ♦జన దర్పణీభవ, ద్దివ్యలోకస్రవం♦తీజలంబు
రజతవప్రస్థాణు ♦ గజచర్మశాటీభ, వత్పరిఖావారి ♦ వలయితంబు
శాతమన్యవశిలా♦స్థగితకాంచీదామ, భానురోపవనాళి♦పరివృతంబు
పౌరప్రతాప ది♦గ్భ్రాంతికృ త్కుట్టిమ, స్థలశోణమణిరుచి♦స్థపుటితంబు
గీ. బహువిధామోదమోదిత♦భసలకలభ, విసరవిస్మృమరఝంకార♦వేణునినద
పరసగాయక గానప్రి♦సంగసౌఖ్య, కరణకర మగు నావంచి♦కాఖ్యపురము. 20
రాజశేఖరచరిత్రము, ఆ 1 పద్య 44.

సీ. కమలాకరములౌటc ♦ గమలాకరము తౌట, జలజాప్తవిస్ఫూర్తి ♦ తెలియcబడక
రాజమండలమౌట ♦ రాజమండలమౌటc, గువలయప్రియస్ఫూర్తి ♦ వివరపడక

మాణిక్యచయమౌట ♦ మాణిక్యచయమౌటఁ, గ్రొత్తడాలు సెలంగ♦గుఱుతుపడక
యమరదీర్ఘిక లౌట ♦ నమరదీర్ఘిక లౌట, ఘనసువర్ణాబ్జత ♦ గానఁబడక
గీ. గోపురము లౌట మణిమయ♦గోపురంబు,లౌట గురుసమున్నతి మెయిఁ♦దేటపడక
ద్వాపరంబున విలసిల్లు ♦ ద్వాపరంబు, గరిమఁ దనరారు మాణిక్య♦పురవరంబు.

నిరంకుశోపాఖ్యానము, ఆ 1 పద్య 43.

సీ. జాతరూపమనోజ్ఞ♦జాతరూపం బైన, కోటచే వలయాద్రి ♦ నోటుపఱచి
మధురసుధారసపూర ♦ మధురనీరం బైన, పరిఖచే వారాశి ♦ భంగపఱచి
నవరత్నచితాగ్రభి ♦ నవయత్నకము లైన, యిండ్లచేఁ గనకాద్రి ♦ యేపుగఱచి
కాంతనిర్మలచంద్ర♦కాంతబద్ధము లైన, కుట్టిమంబుల ధాత్రిఁ ♦ గొంచెపఱచి
గీ. కమలగర్భుండు దనసృష్టి ♦ గాని భువన, కోశగర్వంబు నణఁగింపఁ ♦ గోరి దీని
వేడ్క నిర్మించె ననఁ బొల్చు ♦ విమతహృదయ, ఘట్టనం బైన సాకేత♦పట్టనంబు.

కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 103.

సీ. శ్రీరమారమణవి♦హారహారిగృహంబు, బహుశోభనాన్విత ♦ ప్రత్యహంబు
సతతపౌరజనాచ ♦ రితవిస్తృతమహంబు, దుర్వారచతురంగ ♦ ధూర్వహంబు
శ్రీమహారత్నమగంధ♦సహితగంధవహంబు, దీపితారాతిగ♦ర్వాపహంబు
నాయికానాయకో♦న్నతరహఃకలహంబు, సర్వవస్తువ్రాత♦సంగ్రహంబు
గీ. మహిని రహిమీరు నౌర పఁ♦పానదీత, రంగసంఘుమంఘుమా♦రవవిధూత
జాహ్నవీనిమ్నగానుధా♦సాగరంబు, విజయనగరంబు సుజనసం♦విత్కరంబు. 23

కృష్ణరాయవిజయము, ఆ 1 పద్య 43.

సీ. అతులితశ్రీమనో♦హరవాసమై సర్వ, మంగళాన్వితమహా♦మహిమ నెనసి
సూనితవాక్ప్రతు♦రాననస్థితిఁ జెంది, విబుధాధినాథస♦ద్విహృతి నెనసి
ధర్మపాలనశుభో♦దయరీతిఁ జెల్వొంది, భువనైకవైభవ♦స్ఫురణ నలరి
ధనదాత్తనవనిధా♦ననదానగతి మించి, ప్రబలపున్నాగసం♦పద వహించి
గీ. జగతి వైకుంఠకైలాస♦సత్యలోక, దిగ్వరపురాధిరాజమం♦దిరనిభప్ర
భావభాసిత మగుచుసం♦పదలఁ బొదలు, నఖిలవిద్యాకరం బయో♦ధ్యాపురంబు.

ఇందుమతీపరిణయము, (కుమా. ధూర్జ.) ఆ 1 పద్య 141.

సీ. శ్రీభావిశేషమి♦శ్రీభావిభవనంబు, సారసకలితకా♦సారసమితి
ప్రాకారవజ్రదీ♦ప్రాకారహర్మ్యంబు, కుంజరంజితభద్ర♦కుంజరంబు
రమణీయతావాస♦రమణీయుతవిలాసి, కాంచనసౌధాఢ్య♦కాంచనంబు
రాజహంసకులీన♦రాజహంసకులంబు, బంధురమ్యగృహస్థ♦బంధురంబు

గీ. కల్పకౌనల్పశోభసా♦కల్పకంబు, గోపురద్వారచుంబిత♦గోపురంబు
సింధుజన్మాశ్వదేశీయ♦సింధుజంబు, గజపురం బొప్పు జితమరు♦ద్గజపురంబు. 25
తపతీసంవరణోపాఖ్యానము, ఆ 1 పద్య 43.

సీ. ఆతరు లమరలో♦కాలోకమున కెక్క, జగతి గాఁగల దేమొ♦ గగనభాగ
మాదంతులు కులాచ♦లాలానముం గొన్నఁ, గుమ్మరించు నేమొ ది♦క్కుంజరమ్ము
లామావు లాతోఁ్రివ♦కలఁతి దాఁటులు దాఁట, నరివీథి గను నేమొ♦తరణిహయము
లావీరభటులు సా♦హసపుసాములఁ బూయఁ, బైపూఁతయగు నేమొ ♦ బలపరాగ
గీ. మూచకోరాక్షులకటాక్ష♦మందు నేమొ, సాంగముగఁ జూడసామ్రాజ్య♦మంగభవున
కాపురము కాణయాచిగ్గౌ♦యమరు నేమొ, కాఁపురము సేయవీరశ్రేం♦గారములకు.
కకుత్స్థవిజయము, ఆ 1 పద్య 123.

సీ. వరసుమనోభవ్య♦తరుల కావాల మ, త్యలఘుకలాపాలి ♦ కలరు భరణి
సరిలేని తెలిముత్తె♦సరులకొటారు క, ళ్యాణపరంపర♦లతో లుదీవి
సురు చిరమణుల కా♦కరసీమ శ్రుతిహిత, భాషితద్విజకోటి♦పట్టుఁగొమ్మ
సరసుల కారామ ♦ సరణి శ్రీరంగ గే, హక్రోడవాసిని ♦ కాటపట్టు
గీ. వెలయు నావరణాంబుసం♦వీతహాట, కాండమోహదపరిఖావృ♦తాంఘ్రివప్రి
ఎంతురగప్రాంతగంగాని♦రంతరాగ్రి, భూరివరణం బధ్యస్థాన♦పురవరంబు. 27
వసుచరిత్రము, ఆ 1 పద్య 94.

సీ. శూలశయాభీల♦శూలదుర్వారంబు, భూరిమాయుగతి ప్ర♦భూషితంబు
రాజితనానాస్థి♦రాజిపరికరంబు, నవతరసాతినం♦దద్విజంబు
ఘననాట్యభూతాళి♦కారవనాచాల, మధిక రక్తాశ్వదీ♦ప్తాజిరంబు
పాత్రిజ్యధూమనిరంత♦రచితానలవితాన, మనవధికార్తస్వ♦రాభిపూర్ణ
గీ. మలఘుభూతియగణ్యపు♦ణ్యాజనపాళి, కాసమపనం బయోధ్య థై♦ర్యాపమాన
మంత్రికృత్యాస్పద మనూన♦మానసాబ్జ, గుంభితాశ్చర్యుఁడైకనుం♦గొనుచువచ్చి.
హరిశ్చంద్రనళోపాఖ్యానము, ఆ 5 పద్య 6.

సీ. ధాత్రీమహాదేవి ♦ తాల్చినమున్నీటి, మొలనూలికత్నంపు♦మొగ పనంగ
జలధిపేరిటిపాప♦తలచుట్టు గలధరి, త్రీమూర్తిశివుచిత్ర♦తిలక మనఁగ
నఖరదిక్సతి కట్టి♦నట్టిసాగరమను, పుట్టంపుఁదుది వ్రాఁత♦మొగడ యనఁగ
వరుణగోపురబద్ధ♦వార్ధితోరణమధ్య, గుంభితనవపుష్ప♦గుచ్ఛ మనఁగ
గీ. విశిఖమణిమయగృహదీప్తి♦విసరకలిత, శోభితశోభిత ఘనగవాక్ష♦తాపురంబు

దవులఁ గాన్పించెఁ దనుఁ జూడ ♦ దైవవిభుఁడు, వేయికన్నులుఁ జాలక ♦ వెఱఁగుపడఁగ.

(ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 1 పద్య 54.)

చ. అగణితలీల నప్పురము ♦ నందు విరాజిలుచుండు నెంతయున్
మృగమదలేపపంకముల ♦ మేలిమికోటలు పువ్వుఁదోఁటలున్
[illegible]టంకసులు ♦ నీలపుమేడలు పైడిగోడలుం
[illegible]కములఁ ♦ బచ్చలతిన్నెలు వింతవన్నెలున్. 30

కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 114.

సీ. [illegible]దయ సమూ ♦ లోకానవపరిభా, నాటితబహుచంద్రి ♦ నాటకంబు
సమ్మర్దగళితభూ ♦ షారత్నమంజరీ, యోజితరథ్యాప్ర ♦ పూజనంబు
కైలాసశైలసం ♦ కాశసౌధనివేశ, కాముదీకవచిత ♦ గగనతలము
విస్తీర్ణవిపణివి ♦ న్యస్తవస్తువ్రజ, ప్రకటితరత్నగ ♦ ర్భాజఠరము
గీ. విపులపవమానతాండవ ♦ వేపమాన, లాంఛనధ్వజపట్టప ♦ ల్లవలలామ
మాలికరచితికశాకృత్య ♦ హేలిహయము, దీపితం బగుశ్రీకాళి ♦ కాపురంబు. 31

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 103.

సీ. శ్రీకరానేకర ♦ త్నాకరప్రాకార, గోపురప్రాసాద ♦ దీపితంబు
సౌధాగ్రసంచర ♦ జ్జలజముఖీముఖ, మణిదర్పణితచంద్ర ♦ మండలంబు
కనకనికేతనా ♦ కలితకేతనపటా, పల్లవాంకితదిశా ♦ పతిపురంబు
ప్రతిమందిరాళింద ♦ భాగముక్తాఫల, రంగవల్లీవిభా ♦ రాజితంబు
గీ. నీలమణిరాగకీలితో ♦ న్మీలదభ్ర, చుంబిహర్మ్యకదంబనీ ♦ లాంబుదభ్ర
మప్రదాలోకనర్తితా ♦ మరవసాహి, భుగ్వితానంబు కాంచికా ♦ పురవరంబు. 32

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 2 పద్య 161.

సీ. మణినాగయోధస ♦ మగ్రదేశము గాని, కుటిలవర్తనశేష ♦ కులము గాదు
ఆహవోర్వీజయ ♦ హరినివాసము గాని, కీశసముత్కరాం ♦ కితము గాదు
సుందరస్యందన ♦ మందిరం బగుఁ గాని, సంతతమంజుశా ♦ శ్రమము గాదు
మోహనగణికాస ♦ మూహగేయము గాని, యూథికానికరసం ♦ యుతము గాదు
గీ. సరసనత్పుణ్యజననివా ♦ సమ్ము గాని, కఠిననిర్దయదైత్యసం ♦ ఘమ్ము గాదు
కాదు కాదని కొనియాడఁ ♦ గలిగినట్టి, పురవరాగ్రమ్ము సాకేత ♦ పురవరమ్ము. 33

మొల్లరామాయణము, బాల పద్య 2.

చ. కెల దొకపట్టణంబు మిహి ♦ కాకరహాళినివాసహాసి పే
[illegible]

జలరుహామిత్రవంశనృప♦చంద్రయశో లతికాలవాలముం
బలెఁ బృథువజ్రసాలము స♦ఖం బొరయంగ నయోధ్య నా మహిన్. 34
సుదక్షిణాపరిణయము, ఆ 1 పద్య 63.

సీ. తగఁ గోటఁ డాచిన ♦ మగమానికంబులఁ, దెలిరంగు లెపుడు వె♦న్నెలలు గాయ
మేడలపై నాడు మెలఁతలుఁ దెలిగంటి, కొమ్మలు నేప్రొద్దుఁ ♦ గూడి తిరుగఁ
జిలువచాయ లగడ్త ♦ వలినీటిపైఁ దేలి, యొరిమతో ననయంబు ♦ నోల లాడ
మేలిమిబంగారు♦ మేలిపచ్చలడాలు, మిసిమి మింటికి నెల్లఁ ♦ బసిమి రొనఁగఁ
గీ. జదల రాసినకొమ్మల♦చాలుకలన, మీఁద రారాకయల ప్రొద్దు♦ మెలఁగుజేటు
గవనులనె రాకపోకలు♦గా మెలంగఁ, దనరుఁ బుడమిఁ బ్రతిష్ఠాన♦మనఁగ వీడు.
యయాతిచరిత్రము, ఆ 1.

సీ. గోపుర గోపుర ♦ గోపురప్రతిమంబు, కల్పద్రు కల్పద్రు ♦ గౌరవంబు
మానవ మానవ ♦ మానవాధిశయంబు, మణిజాల మణిజాల ♦ మంజిమంబు
సారంగ సారంగ ♦ సారంగ నయనంబు, సుమనోజ్ఞ సుమనోజ్ఞ ♦ శోభితంబు
బహుధామ బహుధామ ♦ బహుధామ చిత్రంబు, ఘనసార ఘనసార♦గంధిలంబు
గీ. భవ్య కాసార కాసార ♦ బంధురంబు, జవన సైంధవ సైంధవ ♦ సంకులంబు
బహుళ కేతన కేతన♦ధన్యలంబు, నై విజృంభించె సిరి నయో♦ధ్యాపురంబు.
షట్చక్రవర్తి చరిత్రము, ఆ 1 పద్య 15.

సీ. రమణీయ తేజోవి♦రాజులు రాజులు, పటుపరాక్రమ సము♦ద్భటులు భటులు
నిజబలాధరిత ది♦గ్గజములు గజములు, హరిణవేగజితార్కు ♦ హరులు హరులు
వివిధక్రతుప్రీత ♦ విబుధులు విబుధులు, కవితాభినుత మరు♦త్కవులు కవులు
రతిరాజ కంరహో♦రమణులు రమణులు, పరధర్మ వర్తకుల్ ♦ వర్తకులును
గీ. గలిగి కైవల్యఫలదాయ♦కక్షితిందరి, భూమిరుహావల్లి యైన య♦ప్పురమతల్లి
విలయమున నశ్వరముగాక ♦ వెలయ నరసి, శాశ్వతంబుగ నేలు స♦ధీశ్వరుండు.
వైజయంతీవిలాసము ఆ 1 పద్య 48.

సీ. ఆకాశవాహినీ ♦ నీకాశపర్యంత, భూసరయూనదీ♦భాసురంబు
పవనభుగ్స్వామినీ ♦ పాథోవిహార యో, గ్యానేక పరిఖాజి ♦ తార్ణవంబు
సౌధ శృంగన్యస్త ♦ జలజరాగప్రభా, పాటలీకృత దిగ్ధ♦నస్థలంబు
నికట లీలారామ ♦ వికచనానావిధ, ప్రసవ సౌరభ్య వి♦భ్రాజితంబు
గీ. కరము గొనియాడఁ దగు నహో♦కారనైరి, ధారుణీశ్వరజులట స♦మీరణరతి

ప్రబల విస్ఫారితము మహోత్సవజనకాయ, కేసరికేతనము సా♦కేతపురము.

హరిశ్చంద్రోపాఖ్యానము, శంకర. ఆ 1 పద్య 84.

సీ. మదపుష్టసింగళీల ♦ మదదంతులఁ దనర్చి, తమ్మినైపురిఁ జెక్కు♦పలములఁ దగి
కనకాద్రిశిఖరశ్రీఁ గాం♦చనకూటములమించి, మహిజమ్ముమాస్థలిఁ గో♦ష్ఠులఁ జెలఁగి
కమలాకరముగతిఁ ♦ గలుపదంబుల మీఱి, దివిరీతి విబుధాళిఁ ♦ దేజరిల్లి
పలుకుఁగప్రపుఁజాయ ♦ చలువతావులమించి,నముఁగుఁదోల్కరిమాస్థ♦సునులనలరి
గీ. గాంగగాంగేయజలజాత ♦ భృంగభావ, జీవమణిసౌధపాళి కే♦ళీవిలోల
లోల మృగశాబలోచనా♦లోచనప్రి, భాళి యగుద్వారకాపుర♦పాళి మెఱయు.

భానుమతీపరిణయము, ఆ 1 పద్య 4.

క. ఆపీడు పనకు వేలుపు, దాపీడు ధరాపురాళిఁ ♦ దలఁతురె యనుచుం
దాపీడు భోగవతిని ను, గ్గావీడున్నలయాశఃప్ర♦తాపోజ్జ్వలమై. 40

బహులాశ్వచరిత్రము ఆ 1 పద్య 78.

సీ. వినుత సపక్ష మే♦రునగాయమాన శే, లన సమాకలిత ర♦క్షవప్రజంబు
పప్రిజల విస్తరసాను♦భాను శైలోపము, ధారాళ దానసే♦దంతకులము
పవమాన మానస ♦ జనవిగీషునిర్ల, ళోన్నతత్తురంగ స♦ముత్కరంబు
పరవాహినీశ ని♦స్స్వానసీరసాంగణ్య, విలయాగ్నిసంకాశ ♦ బలచయంబు
గీ. మహిత గంభీర పరిమాయ♦స(హ్యా)?..., కన్యకాభయవాహినీ ♦ ధన్యతరము
తేళికా దీర్ఘికాయితా ♦ వేలపుణ్య, పుష్కరిణి రంగధామంబుఁ♦బొగడఁదరమె.

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 6.

శా. పండప్రిపస్థిర సౌధశైలవపర♦ప్యాపూ కుచద్వంద్వ ని
స్తంద్రప్రత్యహలిప్తగంధకలనా ♦ సంతోపితద్వ్యోమనీ
సాంద్రప్రస్ఫుటహాటకాంబురుహ చం♦చచ్చంచరీకోత్కరం
బింద్రప్రస్థపురంబు భాసిలు రమా♦హేలాకళావాసమై. 42

విజయవిలాసము, ఆ 1 పద్య 66

సీ. శ్రీకరంబు రమాప♦తీకరంబు శుభస్రి, యాకరం బనఁగఁ బెం♦పావహించి
సుందరంబు సువర్ణ♦మందిరంబు శుభాద్రి, కందరం బనఁగఁ బ్ర♦ఖ్యాతిఁ గాంచి
పావనంబు విహగ♦భావనంబు జనాళి, జీవనం బనఁగఁ బ్ర♦సిద్ధి మించి
భాసురంబు విశిష్ట ♦ భూసురంబు న్యాయాబ్ధి, నీసరంబనఁగ వ♦న్నియ ఘటించి
గీ. [illegible]

శాకలిత నాకసమసంప♦దాకరంబు, నైకయపురంబు లసరు భో♦గైకపురము. 43

ముకుందవిలాసము, ఆ 2 పద్య 41.

ఉ. ఆపురమందుఁ గెంపుజిగి♦యండపుఁగోట పయోధికన్యకుం
బ్రాపయి తమ్మిపోలికను ♦ భాసిలెఁ గొమ్మలు రేకులట్లు చా
లై పరగెం దదంతర గ♦భస్తినచూళికలీల నట్టివీ
థీప్రకరంబు కర్ణికగ♦ నెన్ హరి సెనలు చల్లు నైపడెన్. 44

సత్యభామాసాంత్వనము ఆ 1.

సీ. జనజితపవనమై ♦ నంగాధేయురంగిక, మిందుపాణింగ్రమా♦హేమచరణ
మభ్రంలిహాభ్ర♦విభ్రమసౌధంబు, పరిలోలుపనృపాల ♦ భాసితంబు
నాగేశయప్రియా♦భోగగేహము కోర, కత్తారకోద్యాన ♦ కలితశాఖి
ఉంనీకృతాధికా ♦ మరపురీసఖ్యంబు, † పరమరిపుబృజమనః ♦ పండితంబు
గీ. కలితఘనటాసముత్కట ♦ కటకటాహ, జటిల ఘనఘురీకృతసకీ♦విటపటుత్వ
నటదహార్యపవాహ్య సంఘ♦ఢాలజాల, మోదనంబగు నప్పుట ♦ భేదనంబు. 45

చంద్రాంగదచరిత్రము ఆ 1 పద్య 2.

సీ. సింధురచితపాద ♦ బంధురాభ్రవితాన, సింధురకటదాన ♦ గంధలీన
మారవపపమాన ♦ సారవజ్జవమాన, గౌరవహయమాన ♦ సారమాన
మసమానశరమాన ♦ లసమానతేజోన, లసమాన ధరణీశ♦రసనిధాన
మమరనాథవిమాన ♦ సమరజయనిధాన, సమరధాత్యుత్థాన ♦ కమనయాన
గీ. మమిత గోప్యభిఘనగోపు♦రాగ్రభాగ, నిరతరమణీయ హీరమ♦ణీకదంబ
విశదకాంతవినిర్మిత ♦ దశదిశాంత, ఘట్టనము వేంకటాచల♦పట్టనంబు. 46

సీ. రసరసాధికసంత ♦ మసమసారగవిహా, యసమసాధూన్నతి ♦ హర్మ్యకంబు
ధరధరార్చకమహీ♦సురసురాజకవైశ్య, వరవరావరవర్ణ ♦ గురుతరంబు
మదమదావళిబలా♦స్పదపదాత్యాజికో, విదవిదాశ్వాశతాంగ ♦ విలసితంబు
నవనవామోద సూ♦నవనవాప్యుల్లసైక, రవరవాన్విత బంభ♦రవ్రజంబు
గీ. వెలయుఁ బారావతారావ ♦ కలితలలిత, భావసంభవ కేళికా♦ప్రౌఢమూఢి
వార వారణయానాంఘ్రి ♦ పదనటిత, వితతమణినూపురంబు తి♦రుపతిపురంబు.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. ఆ 1 పద్య 1-6(13.

సీ. పావనయాత్రే ♦ పరమపవిత్రంబు, పురుహూతికాంబకుఁ ♦ బుట్టినిల్లు
యేలానదీజలా♦వృతతటానీక, మశ్రీలశక్తులకు వి♦హారభూమి

† (పరిమర ?)

తోరంపులవణ పాథో ♦ నిధితీరంబు, నిర్మల గౌతమీ ♦ నికటసీమ
కుంతిమాధవదేవు ♦ గురుతరస్థానంబు, విలసిత భీమమం ♦ డలతలంబు
గీ. సేతు కాశీ ప్రయాగా ద్య ♦ శేషదివ్య, తీర్థరాజంబులందుఁ బ్ర ♦ తిష్ఠఁగాంచి
సకల దోషాపనోదక ♦ శక్తి నలరు, పుణ్యసారంబు పీఠికా ♦ పురవరంబు. 48

రుక్మిణీపరిణయము. కూచి. తి. ఆ 1 పద్య 23.

సీసప. అవనిపై భోగమో ♦ క్షాకరంబగుచు, దివిజేంద్రునగరి నెం ♦ తేనగఁజాలి
కొత్తడంబులడంబు ♦ కోటలలంబు, కత్తలానులకోపు ♦ గజములయేపు
కేతనంబులసించు ♦ గీములమించు, నాతిమిన్నలసౌరు ♦ నగరులతీరు
పసిఁడి మేడలచెల్వు ♦ పరిఖలనల్వు, కుసుమవాటులసొంపు ♦ కొలఁకులపెంపు
చప్పరంబులవిప్పు ♦ జగిలెలయొప్పు, కప్పురంబులతావి ♦ గాణాలఠీవి
యాపణంబులపేర్మి ♦ యనుఁగులకూర్మి, గోపురంబులయంగు ♦ గోడలరంగు
పుడమివేల్పులపెల్లు ♦ బోజుఁగులత్రుళ్లు, పడకటిళ్ళహొరంగు ♦ పనులమెఱుంగు
రాచమొత్తముటెక్కు ♦ రాణువయుక్కు, గోచయంబులదిండు ♦ కోమట్లమెండు
రంగవల్లులగచ్చు రసికులహెచ్చు, రంగస్థలులపట్టు ♦ రచ్చలమట్టు
మణికదంబముకల్మి ♦ మాన్యులబల్మి, గణికలపోఁడి లెం ♦ కలసెఱవాఁడి
వనములసొంపు దే ♦ వళ్ళములమంపు, పెనువజీరులనేటు ♦ ప్రెగడలనీటు
కాపుగేస్తులబోజు ♦ గడితలతేజు, ధూపవాసనమేలు ♦ తోడవులవీలు
గలిగి లోకాతీత ♦ గరిమఁ జెన్నొంది, తిలకింప గౌతమీ ♦ తీరదేశమున
సేతు కాశీ ముఖ ♦ క్షేత్రంబులట్లు, భూతలఖ్యాతి చేఁ ♦ బొదలుచుఁ గోటి
లింగతీర్థస్నాన ♦ లీలఁ జెంపొ, సంగి మార్కండేయ ♦ శంభుపదాబ్జ
పూజావిధప్రాప్తి ♦ బొసఁగ నెసంగు, రాజమహేంద్ర ♦ వరంబను వీడు. 49

సారంగధరచరిత్ర కూ. తి. ఆ 1.

మ. శశికాంతోపలజాలనిర్మిత, మహా ♦ సౌధాగ్రభాగోల్ల స
ద్వశదాబ్జారిముఖీ జనాంచితముఖా ♦ విర్భూతమందస్మి తా
తిశయప్రస్ఫుటకౌముదీముదిత హృ ♦ ద్దేశానిశోద్యచ్చకో
రశకుంతావళియై తనర్చుఁ జెలువా ♦ రం దత్పురం బెంతయున్. 50

రాజశేఖరవిలాసము ఆ 1 పద్య 41.

సీ. వెలలేని వలుఁదకో ♦ ర్నెలరాలమాడువుల్, దట్టంపుఁ బసఁగ మొ ♦ త్తములు గాఁగ
రంగుబంగరువుమె ♦ ఱుంగుటరుంగులు, నిద్దంపుటినుకతి ♦ న్నియలు గాఁగ
గుబ్బకుఁబాయపురాచ ♦ తలిరా కుఁజోఁగ [illegible] గాఁగ

మేటిపల్గొమ్మల ♦ మెకపురా తుటుములు, బలితంపు బఱపు గు♦బ్బలులుగాఁగ
గీ.వన్నియలుమీఱిచెలువారు♦వారువములుకొమరుఁదఘకొత్తుబలుమాని♦కములుగాఁగ
బొంకముగ నెల్లసిరులకుఁ ♦ జెంకియగుచుఁ, బాలమున్నీటిపగిది సా♦క్ప్రోలు దనరు.

నీలాసుందరీపరిణయము ఆ 1 పద్య 27

సీ. పెనురాచముంగిళ్లఁ ♦ బెంపుడుతోఁటల, మాప్రులు మాఘులు ♦ ప్రోవుమీఱ
నాడెంపుఁ గోటల ♦ నాగవాసమ్ములఁ, గొమ్మలుఁ గొమ్మలు ♦ గొనబుఁజెన్నార
గరితలబొమ్మల ♦ గడితంపుగోడలఁ, బట్లును బల్లునుఁ ♦ బసఁబొసంగ
దొడ్డిపట్టులదొడ్డ ♦ దొరసానులయొడళ్ల, సొమ్ములు సొమ్ములు ♦ సొంపుమెఱప
గీ. నంగడులఁ జేలఁ బద్దయు ♦ రంగెసంగి, ముత్తెసరులును బరువంపు ♦ ముత్తెసరులు
వఱలఁ దరలనిసిరులఁ బ♦ల్కుఱును మెఱసి, వీడలరు వేల్పురాసెల♦వీడుగాఁగ. 52

అచ్చతెలుఁగురామాయణము బాల. పద్య 33.

సీ. ప్రాకారములపెంపు ♦ పరిఖలచెలువంబు, వనములపెంపు జ♦వ్వనులసొంపు
బావులకీవి క♦ప్రపుధూపములతావి, జగిలెలరంగు ర♦చ్చలహొరంగు
గణికలయొప్పు బం♦గరుమాడువులవిప్పు, గోపురంబులమించు ♦ కోట్లసంచు
తేరులతీరు ము♦త్తెపుఁబందిరులసౌరు, నగరులకల్మి యే♦నుఁగులబల్మి
గీ. కత్తలానులయేపు మే♦ల్కట్లకొప్పు, మదురుగోడలమెఱపు వా♦ల్కగలయొఱపు
తలుపుగమిపీలు నిలువుట♦ద్దములమేలు, దనరవెలుఁగొందునాప్రోలు♦ధరణియందు.

రసికజనమనోభిరామము ఆ 1 పద్య 36.

మ. వెలయున్ సర్వపురాధిరాజములలో ♦ విఖ్యాతమై యొక్కప్రోల్
బలభిత్ప్రత్నవినూత్నకాంచనకన♦త్ప్రాసాదకేళీకళా
కలనాకౌశలకామినీముకురశం♦కాకారిరాకానిశా
త్పలినీబాంధవమండలం బవని నిం♦ద్రప్రస్థనామంబునన్. 54

సుభద్రాపరిణయము ఆ 1 పద్య 27.

సీ. జలధరాధికవత♦చ్ఛాయలఁ దనరిన, గంధగంధిలదంతి ♦ ఘటలచేత
ననిలచిత్తాతీత ♦ ఘనరయక్రియలచేఁ, జాలరంజిలిన తే♦జీలచేత
రణధాత్రినంగజా ♦ రాతియే తెంచిన, గెలిఁజేసెడి యుక్కు♦డీలచేత
కనకాద్రిశృంగరే♦ఖలనీసడించిన, దండినిండిన యర♦దాలచేత
గీ. గణనకెక్కు ధరాసుర ♦ క్షత్రియార్య, చరణజాఖిల ధనధాన్య ♦ శాలిశోయ
ఘంటనాగతఠకటక రా♦జగృహకంజ, రాజసంస్థాని సాకేత ♦ రాజధాని. 55

దశరథరాజనందనచరిత్రము ఆ 1 పద్య 42

సీ. శ్రీకరప్రాసాద ♦ జితదేవసాలంబు, రత్నశృంగోచ్ఛల♦ద్ప్రమారంభంబు
ధ్వజపటపల్లవో♦ద్ధతదివ్యమేఘంబు, రథగతిచలితాహి♦రాట్ఫణంబు
కరిపుష్కరహృతాభ్రి ♦ గంగాసరోజంబు, సప్తివల్గితపత♦త్సద్గణంబు
ప్రత్యుష్టిహాస ని♦ర్భగ్నాబ్జజాండంబు, గృహవినిర్జితమేరు ♦ మహీధరంబు
గీ. భూపురంధ్రీమణీరత్న ♦ నూపురంబు, సతతనైపుణ్య కబళితా ♦ శాపురంబు
ధర్మకామార్థములకును ♦ దాఁపురంబు, తేజరిలుచుండు నెపుడవం♦తీపురంబు. 56

మిత్రవిందాపరిణయము. కుం. వెం. ఆ1 పద్య ౪.

మ. ఘనజాంబూనదరత్నసౌధవిచర♦త్కాంతాకటాక్ష నూ
తననూనవ్రజవాసనాగత సుధాం ♦ ధస్సింధుకల్లోలినీ
వనజాతాంతరసంభ్రమన్మధుకర ♦ వ్రాతస్వనోదగ్రతం
జినబల్లాపురమొప్పు నెప్పుడు రమా♦సీమంతినీవాసమై. 57

ఉ. కోటల మేల్పసిండిజిగి♦గోడల మేడల జాతికెంపు టా
నీటుల రాజు వాకిటుల ♦ నీటికొలంకులఁ గమ్మతావిపూఁ
దోఁటల భూరివైభవము♦తో నమరావతిఁ గ్రేణిసేయు న
ప్పీటికి సాటిఁజెప్పఁగ భు♦వింగలవే నగరంబు లెన్నఁగన్. 58

వేదాంతరసాయనము. ఆ 1 పద్య 12–16.

మ. విలసత్సాలవిశాలకేతనపటా♦విర్భూతవాతాహతో
చ్ఛలితాంభోధరగర్భనిర్గళిత చం♦చచ్చంచలాశేముషీ
కలనాకర్మదభర్మహర్మ్యవిచర♦త్కాంతానితాంతప్రభా
కలితంబై యిలనొప్పు ద్వారవతినాఁ♦గాఁ బట్టణంబెంతయున్. 59

భోజనుతాపరిణయము. ఆ 1 పద్య 55.

సీ. పత్త్యస్థలము లెల్లఁ ♦ బద్మాకరములు ప, ద్మాకరతతులు మ♦హావనంబు
లావనంబులు వినో♦దాగంబు లావినో, దాగముల్ గోపురా♦గ్రాంచితములు
గోపురాగ్రంబులు ♦ గురుసభావళులు స, భావళుల్ దైవాల♦యములు చూడ
దైవాలయంబులు ♦ ధామస్థితుల్మతి, ధామస్థితుల్గడు ♦ ధర్మ్యలరయ
గీ. ధర్మ్యలతిభద్రకరులు త♦ద్భద్రకరులు, యాధములనెన్నఁగాఁ బ్రమ♦దోత్కరంబు
లచటఁ బ్రమదోత్కరములు ప్ర♦భాసమాన, లనఁ బ్రభాసమానంబగు♦నప్పురంబు.
సీ. ప్రాకారమును రెండవ ♦ లోకాంతమన్నచో, హర్మ్యజాలోన్నతు ♦ లడుగనేల
స్తావంబులెల్ల ర♦త్నమయంబు లన్నచో, నొడలి సొమ్ముల వింత ♦ లడుగనేల
ప్రతిపీఠియును [illegible] ♦ [illegible]నన్నచో, నగరాజములమే ♦ లడుగనేల

శాల్యంబు లర్థిక♦త్యధికంబు లన్నచో, నైశ్వర్య విభవంబు♦ లడుగ నేల
గీ. శుకపికాదులు సరసవ♦చోవిలాస, కృతపురాణపరిసంగ మో♦దితజనాళు
లన్నచో విద్వదధికారి ♦ మడుగనేల, జగదలంకారమైన య♦న్నగరమునను. 61

కవిరాజమనోరంజనము ఆ 1

సీ. చారుముక్తామయ ♦ సౌధశోభావళి, క్షితినభశ్చరదబ్జ ♦ హేలిహాయంబు
పౌరందరప్రాగ్గ ♦ బద్ధతోరణవిభా, శ్యామితామరధునీ ♦ సారసంబు
పృథుశోణమణిరమ్య ♦ కృతకాద్రిభా నిరం, తరసాంధ్యరాగితాం♦బరతలంబు
మరకతస్థాపిత ♦ వరసాలలోలప్ర, భాపలాశీకృత ♦ భవ్రిజంబు
గీ. రంగదుత్తుంగ గోపుర ♦ రజత సింహ, దర్శనాగతభీపున♦ర్ధావదంబ
రాపగానీరపానస్పృ♦హాగతేంద్ర, భద్రగజమొప్పు సాకేత♦పట్టనంబు. 62

సమీరకుమారవిజయము ఆ 1 పద్య 43

చ. స్థిరసుమనోవితానముల♦చే ననిమేషవిలోలలోచనో
త్కరములచే ననర్ఘమణి♦కామయకూటచయంబుచే సిరిం
గరము పొసంగు వీటి నవ♦కాంచనసౌధపరంపరల్ మరు
ద్గిరివరవైఖరిం బొలుచు ♦ దివ్యపథం బధరీకృతంబుగాన్. 63

చంద్రికాపరిణయము ఆ 1 పద్య 98.

సీ. సత్కళాపూర్ణ రా♦జప్రకాశం బయ్యు, రాజిల్లుఁ బద్మాభి♦ రామ మగుచు
వీరకంఠీరవ ♦ విభవభూషిత మయ్యు, రహిఁ బూను మత్తసా♦రంగగతుల
నఘదైన్యహారి సూ♦ర్యాలోకనం బయ్యు, హరినీలఘనతమ♦స్స్ఫురణఁ దాల్చు
భువనాద్భుతోదార ♦ భూరివత్సం బయ్యుఁ, గోకిలవాణుల ♦ కొమరు నెరపు
గీ. జవన హరిరథ సముచిత♦చరితమయ్యు, భోగి సౌఖ్య నివాసమై ♦పొగడుగాంచుఁ
బలుకుచెలువకు నలువకుఁ♦బలుక నలవి, గాని సిరిఁ బూని యారాజ♦ధాని వెలయు.

రామవిలాసము. ఆ 1.

సీ. రంభోర్వశీముఖ్య♦రమణీవిలాసంబు, లంగనారత్నంబు♦లందుఁ గూర్చి
ఘనవైజయంత వి♦ఖ్యాతసౌభాగ్యంబు, ప్రాసాదపంక్తులఁ ♦ బదిల పఱచి
కమనీయ సురదీర్ఘి♦కా కళీరత్వంబు, పరిఖాపయోరాశిఁ ♦ దిరముఁ జేసి
దివిజద్రుమాణిక్య♦ధేనుదానవినోద, శైలి రాజులయందు ♦ సంగ్రహించి
గీ. పద్మభవుఁ డమరావతీ♦పట్టనంబు, సారము హరించి యమ్మహీ♦దారపురము
కౌశలంబొప్ప నిర్మించె♦గాకయున్నఁ, గలదె తాదృక్ప్రసిద్ధ శృం♦గారలక్ష్మి.

రామేశ్వరమాహాత్మ్యము. ఆ 5 పద్య 7.

సీ. ప్రాకారరత్నశా♦ఖాకాంతు లుడువీథిఁ, గంకణగ్రహణ నై♦ఖరులు పూన
సౌధాగ్రనిహిత కాం♦చనకుంభరుచిమిన్న, వాకతమ్ములకుఁ బై♦వన్నె యొసఁగఁ
జలదురుధ్వజపటా♦నిలము నందనఖేల, నమరదంపతుల కా♦హ్లాద మొసఁగ
గోపురాగ్రస్థ వ♦జ్రోపలచ్ఛవు లభ్రి, కరిమేనికాంతులు ♦ గలసి మెలఁగ
గీ. చైత్రరథ సన్నిభారామ ♦ సరస కుసుమ, సమితి సౌలభ్యలహరి ని♦ర్జరమహీజ
చరదళులవిందునకుఁ బిల్వఁ♦బరఁగుఁ బుష్ప, పురము నేత్రోత్సవముఁ జేసె♦భూమిపతికి.

దిలీపచరిత్రము. ఆ 2 పద్య 233.

సీ. హరిబింబరమా ఖ♦హరకేళిశ్రాంతి, హరికేతనమనో♦హరి రథము
గంధనాగ ధుతాభ్ర♦గంధవతీజాత, గంధప్రసూన స♦గంధపథము
వాహవైకగతిప్ర♦వాహపాంసులగంధ, వాహ ధూసరితాంబు♦వాహఘటము
వీరరసోన్నిద్ర♦వీరభద్రహసద్ధ, వీరమాహవమహా♦వీరభటము
గీ ధర్మ పరధర్మ సాధర్మ్య♦ధర్మ విశ్వ, కర్మ నిర్మిత శర్మద♦నర్మ హర్మ్య
నిర్మలాభోర్మి దృశిధాతు♦ కర్మి విమ్య, తాభ్రిమధ్యాపురం బయో♦ధ్యాపురంబు.

దశావతారచరిత్రము. ఆ 7 పద్య 3.

సీ. మంజుల మాణిక్య♦పుంజరంజిత ఘన, ప్రాకార చుంచితా♦భ్రస్థలంబు
చంద్రికాంతోపల♦సౌధపాండురకళా, మ్రేడిత ప్రాలేయ♦ఘృణికరంబు
రత్నకుడ్యావళీ♦రమ్యాంశుసందోహ, బహులీకృతార్క ప్ర♦భాచయంబు
గంభీరపరిఖా సి♦తాంభశ్ఛటా తమో, లోకీకృతాధర♦లోకవితతి
గీ. ధూమికాహతిజాత ది♦శాధినాథ, పురభయంకర భేరికా♦భూరిధంధ
ణంధణధణధ్వనిప్రతి♦నాదదాయి, గోపురం బొప్పు నుజ్జయి♦నీపురంబు. 68

హంసవింశతి. ఆ 1 పద్య 40.

సీ. ఋభుసరిత్కోకకార్క♦ఘృణిసంశయాపాది, జలజరాగచ్ఛవి♦చ్ఛన్నసౌధ
ఘటితబర్హిసవిద్యు♦దభ్రవిభ్రమద సు, భ్రూయుక్త నీలశి♦రోగృహౌఘ
మైందవ మృగతృణ♦బృందసందేహకృ, ద్గారుడాశ్మప్రభా♦గారచయము
సారాగ మధుపాబ్జ♦శంకాకృదురు నీల, జలఖేయమధురసా♦కలితవరణ
గీ. మనుదినచకోరనికరస♦మగ్రచంద్ర, చంద్రికాభ్రాంతికారి వి♦శాలహీర
మణిగభస్తిపరిభ్రాజ♦మానగోపు, రం బధిష్ఠానపుటభేద♦నంబు దనరు. 70

శకుంతలాపరిణయము. పె. నా. ఆ 1 పద్య 69.

సీ. సౌధాగ్రతలకేళి♦బాగరిస్త్రీనేత్ర [illegible], స్ఫుటసృశ్యమానేంద్రి♦పురవరంబు
[illegible]

మబ్జినీకాంతశు♦ద్ధాంతీభవత్ప్రాంత, సంతతోదాత్త శా♦సారవార
మిందిరానుతభవ్య♦మందురానీక ర,మ్యామోదకారణా♦రామసీమ
గీ. యందమగు మేరుమందరా♦హార్యమధ్య,తల మహీమండలమున ను♦ద్దామభీమ
మేదురోద్భటభటసింహ♦నాదచలిత,దిగ్గజపురంబు పద్మావ♦తీపురంబు. శుకస. ఆ1.
మ. కల దుర్విన్ బలగర్వితాహితకచ♦గ్రాహగ్రహోద్యద్భుజా
ర్గళ రాజద్విజరాజగోత్రశిఖర♦ప్రాజన్య సౌజన్యపు
ష్కలసద్వస్తుసమస్తహస్తినగరా♦ఖ్యాప్రఖ్యరాజన్యతీ
తిలకం బంగకళింగవంగముఖ ది♦గ్దేశాధిపాశాస్యమై. 72

శకుంతలాపరిణయము, (కృష్ణకవి.) ఆ 1 పద్య 105.

సీ. శ్రీకంఠ వైకుంఠ♦సేనావికుంఠ వం,దారుమందిరము బం♦దారుపురము
నిరతోత్సవైశ్వర్య♦నికరాభిభూత బృం,దారకపురము బం♦దారుపురము
సంతతాయాత యా♦చకజనవాఞ్ఛిత మం,దారభాసురము బం♦దారుపురము
సకలవర్ణాశ్రమా♦చారసంపత్తమం,దారతిభరము బం♦దారుపురము
గీ. శిల్పి నర్తక వర్తక ♦ చిత్రకార, సూత్రకారాది వివిధవి♦చిత్రకృత్య
దాన ధర్మ పరప్రజో♦త్కరచకోర, కారవిందారికరము బం♦దారుపురము. 73

భల్లాణచరిత్రము, ఆ 1 పద్య 100.

సీ. పద్మాకరము రీతిఁ ♦ బ్రియుడాళులఁ జెలంగి, పనరాశి కరణి వా♦హినులఁ బెనఁగి
హారాళిపగిది నా♦యకరత్నములమీఱి, పుష్పమంజరిభాతి♦భూతి వెలసి
విష్ణుచక్రములీల ♦ విశిఖావళుల మించి, దివిమాడ్కి విబుధను♦స్థితుల నలరి
కలభంబురీవి పు♦ష్కరసంపదలఁ గుల్కి, కులగిరిగతి దుర్గ♦ములఁ దనర్చి
గీ. తరుణ రాజీవమణిగణ♦స్థగితహేమ,కుంభసంభరితాగ్ర వి♦శ్వంభరాది
నాథసౌధనిధాన ర♦థ్యాదివసతిఁ, దనరి చెలువొందు నాప్రోలు♦ ధరణియందు.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 1.

సీ. సకలకళాపూర్ణ♦చక్రమ్మునకు ధాత్రి, భువనత్రయాబ్జకుఁ ♦ బుట్టినిల్లు
భాసురనిగమాళి♦పాళికి దొరసాని, పరమసౌభాగ్యంపుఁ♦బట్టుఁగొమ్మ
నిఖిలప్రపంచస♦న్నిధికి నిధానంబు, మానసంపదలకు ♦ మందసంబు
పావనక్షేత్రక♦ల్పకలతాస్థానంబు, మహిమాలిశయముల ♦ మనువుఁబల్లి
గీ. మహితగుణవిశ్వకర్మని♦ర్మాణధర్మ,సూత్రకౌశలమునకుఁ దో♦ల్చూలనంగ
వరధరణియందు సకలశై♦లపవితాస,ఘుష్టనము వేంకటాచల♦పట్టనంబు. 75

వేంకటేశ్వరవిలాసము, ఆ 1 పద్య 1.

సీ. బంగారుకోటల ♦ రంగుఫూఁదోఁటలఁ, బూచినమావు లిం♦పులు ఘటించు
నూటమేడలయందు ♦ నాటచేడియలందు, వెలిచవు లెంతయున్ ♦ వింతగుల్కు
నుజపనేహములందు ♦ గజదేహములయందు, దానధారాపాని♦జాని మీఱు
జలుమందనంబుల ♦ లలితకావ్యంబుల, బహువర్ణాచ్ఛవి♦భ్రిమము మెఱయు
గీ. ధీరులందును రణరంగ♦వీరులందు, ధర్మగుణశక్తిమహిమంబు ♦ దనరియుండు
నహహ యీరాజధానియం♦దగుసొగసులు, వర్ణనలుసేయఁజిత్రి మి♦వ్వసుధలోన.
సీ. పద్మరాగారుణ♦ప్రతిభచేఁ జెలువొంది, ఘనచంద్రమండల♦కాంతి మించి
వరమంగళప్రౌఢి ♦ నిరవొంది సద్బుధ,స్థితిఁ గాంచి గురుకళా♦సిద్ధి మించి
సుకవివిస్ఫురదుక్తిఁ ♦ జూపట్టి ఘనగతి, నీలాసితద్యుతిఁ ♦ జాల మీఱి
రహిమీఱఁగను సుధీ♦రతమస్థితి వహించి, కర్బురకేతు స♦త్కాంతి నూని
గీ. గగనమండలగతిఁ జెలం♦గఁగ ననూన, గరిమ విలసిల్లు ధనధాన్య♦కలితలలిత
వైభవంబుల మించియు ♦ వసుధ వసుధ,రాజపురమన నలరు నా♦రాజధాని. 77
కవిచకోరచంద్రోదయము, ఆ 1.

సీ. శ్రీలీల రత్నాక♦రాలయోన్నతిఁ గాంచి, హరితెఱంగున లక్ష్మీ ♦ కాస్పదమయి
వాణిరీతి సువర్ణ♦వైఖరి నింపొంది, శతధృతిగతి సర♦స్వతి నెసంగి
కాళికైవడి రాజ♦మౌళిసంగతి గల్గి, హరునిచందమున నా♦ర్యాప్తి నొంది
[illegible]ల్లు [illegible]ర్గవిలాసమున మించి, వైకుంఠమట్లు ము♦క్తాకరమయి
గీ. స[illegible]మట్లు పరమహం♦సప్రచార, చారుతరమయి బ్రహ్మాంబు♦సరణిఁ బరకు
రూపమై మీఱు నిత్యేంది♦రాపదాబ్జ,ఘట్టనంబు వేంకటగిరి♦పట్టనంబు. 78
రాధాకృష్ణసంవాదము, ఆ 1 పద్య 149.

[illegible]. కలిత సదాబ్జహంసమం♦డలము గాన, రమ్యపుష్కరకమలాక♦రప్రదంబు
మఱియుఁ గాదేని గురుకవి♦మకరమిథున,పరివృతముగాఁగ నేల ప♦త్పురవరంబు.
ఇందుమతీపరిణయము, నృసిం. ఆ 1 పద్య 14.

సీ. గారుత్మతపరద్ధి♦కలు సైకతములుగా, సౌధముల్ గర్భస్థ♦శైలములుగ
శశికాంతకృతచతు♦ష్పథములు ఝరులుగాఁ. గరిఘటల్మకరసం♦ఘాతములుగ
నుత్తాలసాలంబు ♦ లుల్లోలతతులుగాఁ, దతపతాకములు మ♦త్స్యములు గాఁగ
నఖిలాంగనాజనం ♦ బప్సరోగణముగాఁ, బురలక్ష్మి కల్మిపూఁ♦బోఁడి గాఁగ
గీ. సతతమంగళతూర్యని♦స్వనము లెల్ల, ఘనతరంగరవంబులై ♦ కడలు కొనఁగ
క్షీరవారాశియో యనఁ ♦ జెలువు మిగిలి, హరికి శుభకరమైయొప్పు♦నప్పురంబు.
[illegible], ఆ 1 పద్య 100.

మ. చతురంబై చతురశ్రిమండలసమ♦స్థానస్థితంబై మహో
ద్ధృతశోభాస్పదమై యభూతచరమై ♦ పొల్పారి కోశ్రిటర్ణయా
యశవిస్తారము నాపురిన్ సపరిఖా♦హస్ఫూర్తి రాణించు నం
చితపార్శ్వద్వయ సాంద్ర సౌధ నివహ♦శ్రీవీధికా శ్రేణికల్. 81

మ. వరవప్రావృతమై యుదగ్దిశ సద♦న్వత్స్రయదుర్ధర్ష దు
స్తరమై తూర్పున దక్షిణంబున సము♦ద్యద్యంత్రదుర్దర్శ దు
ర్గరమాదుర్గమమై ప్రతీచిని మహా♦గాధాబ్ధిశాఖాప్రవా
హరయాఢ్యం బయి యొప్పు నప్పురి మ♦భేద్యంబై యజేయస్థితిన్. 82

చెన్నపురీవిలాసము, ప్రథమ స్వ,

సీ. కమలాస్త్రబింబంబుఁ ♦ గలశంబుగాఁ జేసి, కొనఁజాలు పడగలఁ ♦ దనరు రథము
లటు కరంబులు సాఁచి♦యమరధునీసరో,జములఁ గ్రుంపఁగఁజాలు♦సామజములు
హరి తేరిబాబాల ♦ కర్థపులాయిల,క్రమముఁ జెప్పఁగఁ జాలు ♦ ఘనహయములు
పిడికిటిపోటుల ♦ బిరుదుకొండల సైనఁ, బిండిచేయఁగ నోపు ♦ వీరభటులు

గీ. కనకరౌప్యవినిర్మిత♦గగనచుంబి, మేరు కైలాస సన్నిభా♦గారములను
నందనోపమోద్యానవ♦నములు గలిగి, పొలుచు వేంకటగిరినాము♦పురవరంబు. 83

గోపీనాథరామాయణము, పీఠిక పద్య 55.

గీ. భవ్యగుణరత్నబహుసుధా♦భవనరాజ,మండలోదయసదనంత♦మహితభోగ
లసితపురుషోత్తమశ్రీవి♦లాసలలిత,మగుచు విలసిల్లె నప్పుర ♦ మబ్ధికరణి. 84

వల్లభీపల్లవోల్లాసము, ఆ 1 పద్య. 53.

సీ. చదలేటిదరఁగల ♦ జాలుచిన్కులనాను, గడునెత్తుగురుఁజాలు♦గల్గుగోట
లలరు నత్తెలిచెట్టు ♦ నలరులఁ గేరెడు, ననలీను చెట్లను ♦ దనరుదోఁట
లలచందురునిజింక♦కెల గడ్డియను నాన, ల్చిడు చందుకొడుకుటా♦లెనఁగు న్నగ్గరు
లెన్నిక దలయిండ్ల♦హొన్నగిండులఁగ్రాలు,తొగదాయరతనాలఁ♦దోఁచుతొగరు

గీ. లొనర జెండాలకోకల♦నుట్టుగాలి, నచ్చరలకొందు నలయిక ♦ లిచ్చు నడఁచి
సిరుల నెలకొన్నగేస్తుల♦చేఁజెలంగి, చక్కఁదనరు నయోధ్యనా♦నొక్కయూరు.

శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రము, ఆ 1 పద్య 4.

సీ. ప్రాకారములు సుధీ♦ప్రాకారములు బహి,ర్గోపురంబు లతీత♦గోపురములు
కాసారములు సూర్మి♦కాసారములు సౌధ,జాలకంబులు రత్న♦జాలకములు
చతురంగములు మహా♦చ్చతురంగములు రాజ్ఞి,కేతనంబులు బద్ధ♦కేతనంబు
లారామములు సత్ఫ♦లారామములు తత్స,భాజనములు ధర్మ♦భాజనములు

గీ. జగతి నలసత్తనగరరా♦జగతి మిగుల, నెన్నిపురు లొప్పు నన్నిటి♦నెన్నితనరు
భావనాతీతదివ్యప్ర♦భావనాళి, నాపురంబు జయేందిర♦కాపురంబు. 86

రామరాయవిలాసము, ఆ 1 పద్య 80.

ఉ. శ్రీమహితేందుకాంతమణి♦చిత్రిత నిర్మలహర్మ్యరాజి శో
భామలితాఖిలాంబుజభ♦వాండము గావున వార్ధికన్యకున్
నేమపుసద్మమైన సిత♦నీరజమో యన విశ్వకర్మ తాఁ
గాను మెలర్పఁ జేసెఁ దగఁ ♦ గన్నుల కింపగు ద్వారకాపురిన్. 87


కాళిందీపరిణయము, ఆ 1 పద్య 52.

సీ. నారికేళఫలసార ♦ నారికేళులరీతి, సరసజన్మఫలాప్తి ♦ సంఘటించుఁ
గమలాకరంబులు ♦ కమలాకరములట్లఁ, బటుసారసముల శో♦భలవహించు
రాజమార్గంబులు ♦ రాజమార్గంబుల,భంగి సద్రత్నసం♦పదలఁ జెలఁగు
వాహినీవరములు ♦ వాహినీవరముల,గతి సింధుకాండసం♦గతిని మించు
గీ. రాజు లారామలాలిత♦సీమలవలె, నిత్యసుమనఃప్రమోదత ♦ నెరయ మెఱయు
నహహ తత్పురి వర్ణింప ♦ నలవియగునె, ధాతకైనను గోకర్ణ♦నేతకైన. 88

సరసభూపాలరాజీయము, ఆ 1.

సీ. మగఱాల జగితూల ♦ నగఁజాలువగఁ ద్రాలు, తెలిడాలుగల మేలు♦తిన్నెలమరఁ
బెనుగట్టులను రట్టు♦లను బెట్టుననుగుట్టుఁ, గొని తిట్టఁగనుపట్టు ♦ కోట లడర
నలరమ్ముచెలువమ్ము♦లలిఁ గ్రమ్మి వెలిగ్రుమ్మ, మురిపెమ్ము నెఱవమ్ము♦ముగుద లఱర
నెనలేని గొనబూని ♦ పెనుకోనలను దేనె,తెర లానుదొరలేని ♦ తేఁటు లొలయ
గీ. పెచ్చెఁ గనుఁగొన్న నేనుంగు♦లేపుచూప, నెల్లచోటుల గుఱ్ఱంబు♦లెసక మెసఁగ
నుజ్జ్వలంబులఁగల ప్రోళ్ళ♦ముఱువు నవ్వ, యలరుచుండు నింద్రప్రస్థ♦మనెడు వీడు.

రసికజనమనోరంజనము, ఆ 1 పద్య 29.



సౌధవర్ణనము.

౧౦



చ. అలఘుతరంబులై తుహిన♦హారసుధారుచి నిందులోఁచిరా
కులశశికాంతవేదిపృ♦థుకుంజగళజ్జలనిర్ఝరంబులన్
విలసితజాహ్నవీవిమల♦వీచివిలోల లసత్పతాకలం
బొలుపగుఁ దత్పురీభవన♦ముల్ హిమశైలముఁబోలి యున్నతిళ్. 90

భారతము, ఆది. ఆ 8 పద్య 72.

ఉ. సోరణగండ్ల రాఁ గొదమ ♦ చుక్కలు పట్టి సతుల్ కవాటముల్
చేరుప మౌక్తికంబు లని ♦ చిల్లులు వుచ్చి రు దమ్మటంచుఁబో
ల్పారు వితానహారముల ♦ యందొకహారత వ్రేలి సౌధ్గవాఁ
గా రతి డస్సి గాడ్పులకుఁ♦గాఁ జెరువ న్గను విచ్చిమేడలన్. 91

ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 13.

సీ. పాండురప్రభఁ గ్రిందు♦వడిన చీఁకటివోలె, జిగినొప్పు నీలంపు ♦ జగతి మెఱసి
యౌన్నత్యమున మిం్రింగి♦నట్టినింగులుగ్రికు[illegible] వాతాక్షముల వెడల
ధారుణీపతి సుగం♦ధద్రవ్యములుదాఁచు, [illegible]శములు
నెలవులై చెలువారు♦నిలువుల విలసిల్లి, కో[illegible]ము పదగఁ
గీ. బసిఁడినీటలిఖించిన ♦ ప్రతిమలమర, నీఁగవా[illegible]సఁగు
నట్టి సకినలమంచము♦లాదిగాఁగ, మెఱయు పరికరములనొప్పు మేడమీఁద. 92

మనుచరిత్రము, ఆ 6 పద్య 3.

క. పురి రాకొమరులగీ స్త్రీం, బరవాహిని భుజగపురికి ♦ బలువిడిఁ జని యం
బరవుకొన సెడముచాలమి, పరలినవరి బుగ్గలన న♦మరు సౌధంబుల్. 93

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 107.

మ. శ్రవణోదంచితశబ్దవిస్ఫురణమై ♦ శయ్యావిశేషాలవా
లవినోదాస్పదమై సముజ్జ్వలతరా♦లంకారమై చిత్రభం
గవితానస్ఫుటమై సువర్ణరుచియు♦క్తంబై విజృంభించు స
త్కవికావ్యంబును బోలి చూపఁదగు రం♦గత్కోటిసౌధంబునన్. 94

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 5 పద్య 97.

ఉ. పున్నమరేలఁ దత్పురము◆పొంతనె పో శిఖరాళిఁ దాకి వి
చ్ఛిన్నగతిన్ సుధారసము◆చింది పయిం దిగువాఱ నంతనుం
డి న్నెఱ సన్నగిల్లు నది◆నిక్కము గాదని రేని యా పదా
ర్థాన్నెపసిండిమేడలకు◆రాఁ బని యే మిల సౌధనామముల్. 95

విజయవిలాసము, ఆ 1 పద్య 72.

శా. చానల్ మించులు గాఁగఁ జిత్రిజరుచుల్ ◆ చక్రాయుధశ్రీలుగా
నానారత్ననిబద్ధభూమితల మం◆తర్వారిపూరంబుగా
నానందధ్వనితంబు గర్జితముగా ◆ నభ్రంకషాగ్రంబులై
శ్రీనిండారెడు వీటిమేడలు ఘన◆శ్రేణిన్ విడంబింపవే. 96.

రామవిలాసము, ఆ 1.

సీ. శశికాంతమణిగణ◆స్థగితభూములతోడ, నీలపురాల తి◆న్నియలతోడ
నిలువుటద్దములు ప◆న్నినకుడ్యములతోడఁ, బటికపు గుండ్రకం◆బములతోడ
వన్నెలీనెడు జాళు◆వాదూలములతోడఁ, గలధౌతమయవిటం◆కములతోడఁ
దీర్చైనకెంపుల◆చూరుమొగ్గలతోడ, మరకతంబులగుజ్జు◆పరుపుతోడఁ
గీ దగడుమెఱుఁగుల ద్వారబం◆ధములతోడఁ, బచ్చిపగడపుఁదలుపుల◆బారుతోడఁ
గళలలరు ప్రాఁతపసుల మే◆ల్కట్లతోడఁ, జూడఁదగు నంతరంబుల ◆ మేడలోన.

వాసవదత్తాపరిణయము, వక్క. వీ. ఆ 1 పద్య 179..

ఉ. మేడలఁ బువ్వుఁబోఁడులు స◆మేలముతోడ విపంచిగీతముల్
పాడఁగ గోత్రవైరివిని◆పంబినవేడుక నింద్రనీలముల్
పాడినిబంపెనాఁగ మధు◆పంబులు వేలుపుటేటినుండి యా
గోడల చూరుపట్టైలను ◆ గూర్చినతమ్మిల ప్రాలవచ్చెడున్. 98

కవిజనచకోరచంద్రోదయము, ఆ 1 పద్య 57.

క. ఆనగరి సౌధయూధము, లా నగరిపు నగరిదెంత◆యునినగు రుచిరం
బైన గురుత్వమున సుధా, శ్రీనగు రుచికలిమిఁ గ్రిందు◆సేయుచు నెపుడున్. 99

రామరాయవిలాసము, ఆ 1 పద్య 63.

ఉ. చక్కని రాచకన్నియలు ◆ సౌధములన్ శ్రవణామృతంబుగా
మక్కువఁబాడుచున్ లయ స◆మానగతింబడఁ జెండుఁగొట్టుచోఁ
జుక్కలఁ జేఁడు మైమఱచి ◆ చూచుచు నిల్వఁగ నప్పురంబునం
దెక్కట చెండు తాకుపడి ◆ యాతని మేనికిఁ గందుగల్గెఁగా. 100

శంతనూపాఖ్యానము, ఆ 1 పద్య 27.

గీ. భాగ్యరాజ్యాధిపతుల సం♦బంధమునను, ఊరసౌధంబులకు రా♦యోగమొప్పె
భాగ్యరాజ్యాధిపతులసం♦బంధమునను, రాజయోగం బొనర్పఁ జి♦త్రంబె పుడమి.
సావిత్రీపరిణయము, ఆ 1 పద్య 105.

చ. కువలయపత్రిలోచనలఁ♦గూడి సుఖించుచుఁ గేళికారస
ప్రవణనిజాంతరంగులు ప♦రంగులు నిల్వఁగ సప్తభూమికా
భవనము లొప్పు భూరిబిల♦వారచరత్సురసిద్ధదంప(తీ?)
నివహములైన తారధర♦ణీధరమందరశైలముల్బలెన్. 102
చెన్నపురీవిలాసము, ప్రథమ స్వ.

ఉ. చొక్కపుఁబైడిమేడలను ♦ సొంపగు పచ్చలచూరుపట్టెలం
జెక్కినకప్పుటాలపని ♦ చిత్తరువ్రాఁతలపారువంబులన్
ఢక్కినటించుఁ బట్టుకొన ♦ దగ్గఱమ్రాఁకుల నుండుడేగచాల్
నిక్కుచు నంతద వ్వేగయ ♦ నేరక క్రమ్మఱివచ్చు నిచ్చలున్. 103
రసికజనమనోరంజనము, ఆ 1 పద్య 31.

పరిఖావర్ణనము.



మ. పరిఖం దత్పురకామినీజనము లం♦భఃకేళి సల్పంగఁ ద
ద్గురువక్షోరుహాలిప్తసంకుమద క♦స్తూరీమిళచ్ఛందసా
గురు పంకంబుల సౌరభంబులఁజుమీ ♦ కుంభీనసావాస ని
ర్జరకల్లోలినికందు భోగవతినాఁ♦జన్ సంజ్ఞ గల్గె న్దగన్. 104
ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 6.

చ. తనమణులన్నియు న్మను ము♦దంబలరార సురల్హరించి రం
చును బరికించి మేరుగిరి♦చుట్టును జుట్టక యాక్రమించెనో
వననిధి కాండమున్కఱయ♦వచ్చి యనం గననొప్పు నప్పురిం
గనకపుఁగోడచుట్టును బొ♦గడ్తకునెక్కు యగడ్తచక్కఁగన్. 105
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 25.

ఉ. లోకము లన్నియుం దనకు ♦ లోనుగ నుండఁగ దన్ను లోనుగా
జేకొనెఁ జక్రివాళి మని♦పావకి సన్నిధిఁ దాఁ దపంబు ర

త్నాకరమాన నగ్గిరి తదావరణావృతిఁజేసినిల్పెనో
కాక యజుండు చుట్టు ననఁగాఁ దగు నద్ధి యగడ్త రూపమై. 106
అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 54.

మ. హరివశ్వస్ఫురదశ్వఘోరఖురభిన్నారామభూనారికే
రరసారుట్పలనిర్గళద్విమల నీరస్ఫారధారాధరాం
తర వర్తిష్ణుతఁ దోయపూర్తిఁ గని దానన్ మబ్ధుధారాధరా
ళ్య రహింపన్ జలరాశివ్యర్థమయి ఖేయస్ఫూర్తిఁ గొల్చెం బురిన్. 107
ఉత్తరరామాయణము, ఆ 1 పద్య 55.

క. పురిపరిఖయొప్పనహితా, మరసాక్షీజలవిహారమంగళమహిమా
కరరుచిపరిపూర్ణాంభ, స్సరోలలామంబనంగ సత్కవి హితమై. 108
కౌసల్యాపరిణయము, ఆ 1.

ఉ. శైవలనీలముం గమలశాలియునైన యగడ్తనీరు ప
ద్మాపవళిస్రాఁలతోడి కరకంచుగ నొప్పుచుఁ గోట శాటిలా
గై వఱలంగ హర్మ్యకనకాంశునికాయము పేరఁ దత్పుర
శ్రీవిలసిల్లు నభ్రచరసింధువు హాళికి మల్లెదండగన్. 109
కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 112.

క. నరవరమణిహర్మ్యవిభా, కరబంధురకనకవరణకైతవజాగ్రి
త్పరిధియుతమధ్యతలమై, పరిఖాపుష్కరము తేటపడు నవ్వీటన్. 110
చంద్రభానుచరిత్రము, ఆ 1 పద్య 61.

సీ. మారుతోద్ధూతవిస్మయ తరంగంబులు, మిన్నేటితోడుత మేల మాడఁ
గమలనీలోత్పలకైరవకల్హార, పుష్పవాసనలుర్వి బుగులు కొనఁగ
ఘుహదద్భుతగ్రాహమత్స్యకచ్ఛపములు, సంతత విశ్రాంతి సంచరింప
బకచక్రవాక షట్పదమరాళంబుల, నాదంబు చెవుల కానంద మొసఁగఁ
గీ. బంతమొప్పఁగబడబాగ్ని బాధఁబట్టి,యుదధి యందుండితావచ్చియున్నదనఁగఁ
బరపు నిడుపును లోఁతును బరగఁగలిగి, పరిఖయొప్పును సాకేతపురమునందు.
మైరావణచరిత్రము, ఆ 1 పద్య 42.

చ. తనపయి నొక్క పర్వతము దాపయి యుండఁగ లోన నుండున
వ్వననిధికెంత గొప్పయని వారక యున్నతమైన కోటచు
ట్టును తనునిల్చి యాద్యసరఘుల్యధినాథ విహారయోగ్య శో

ఖన సవిలాశయంబగుచు ♦ భాసిలు చుండును ఖేయమప్పురిన్. 112

రుక్మిణీకళ్యాణము, జ. వేం. ఆ 1 పద్య 50.

క. నూత్నముగఁ బరిఖ యొప్పెఁ బ్ర, యత్నముగా నచట తటయు♦గాబద్ధమహా
రత్నాకరఘనసంపద, రత్నాకర మన గభీర♦రచితాంతరమై. 113

ముకుందవిలాసము, ఆ 1 పద్య 100.

చ. సురుచిరమాధురీజలము ♦ చొప్పడె నేని ప్రఫుల్లహల్లకాం
బురుహ సితోత్పలప్రభవ♦పుష్పమరందరసానులుబ్ధ బం
భరములు కల్గెనేని, తన♦భంగగుణంబు లడంచెనేని, యా
శరనిధి తత్పురీపరిఖ♦సాటియొనర్పఁగ వచ్చునెన్నఁగన్. 114

పద్మినీపరిణయము, ఆ 1 పద్య 61.

చ. అతులమహాగభీరపరి♦ఖాంబువిహార భుజంగమాంగనా
ప్రతతి మహాఫణద్యుతులు♦పల్కెను నారసి పుష్పలావికల్
మతినరుణోత్పలాబ్జకును♦సంభ్రమ డాసి తదీయ భీకరా
కృతి పరికించి తత్తటిలి♦త్రిమ్మరుచుండుదు రప్పురంబునన్. 115

రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 1 పద్య 54.

గీ. నల్లగలువలు దొగలు కెం♦దామరలును, నీలమణిశుక్తి విద్రుమ♦లీలఁదనర
శీకరంబులు మౌక్తిక♦శ్రీవహింపఁ, బరగు రత్నాకరముఁబోలెఁ♦బురము పరిఖ.


హరిశ్చంద్రోపాఖ్యానము, శం. క. ఆ 1 పద్య 89.

ఉ. ఆనగరంబువప్రమున♦కావృతియైన యగడ్త తీరు నం
భోనిధిసౌరు నేర్పుఱుపఁ♦బొంకము గామిఁ బ్రజల్ భ్రమింపగా,
నానలినోద్భవుండు సహ♦జాంబునిధిన్ జలనీలికామషిన్,
బూనిచి ముద్రవేయఁగ స♦ముద్రమునాఁజను వార్ధియిప్పుడున్. 117

భోజసుతాపరిణయము, ఆ 1 పద్య 58.

క. పడమటియాదిసాగరమని, యెడు తద్జ్ఞులమాటఁదక్క♦నేతత్పురి న
ల్గడలందుఁ బరిఖలెవ్వియొ, జడనిధియెయ్యదియొ♦తెలియశక్య మెప్రజకున్. 118

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 1 పద్య 65.



కోట.

గీ. అమరు హాటకమయ కవా♦టములతోడ, గురుతరంబైన యప్పీటి ♦ కోటగవను
కులిశధారకుఁదప్పి యెం♦క్కలును దాను, బయటఁ గోలువున్న పసిఁడికొం♦డయును బోలె
శృంగారనైషధము, ఆ 2 పద్య 42.

... ... క్య పాషా♦ఘటితమైన, యప్పురము కోట యాకాశ♦మంటి యొప్పు
వేడ్కఁ బాతాళభువనంబు♦వెడలివచ్చి, చుట్టివచ్చినయట్టి వా♦సుకియుఁ బోలె.
శివరాత్రిమాహాత్మ్యము, శ్రీనాథ. ఆ 2 పద్య 4.

గీ. పారిఖఁగను పట్టి హేమర♦శ్ములు సెలంగఁ, బాదవుకతమున సూత్క్రమై♦పొల్చుఁ జూడఁ
బట్టసము కోటకొమ్మల♦పంక్తి గగన, మండలశ్రీకి సంపంగి ♦ దండవోలె. 121
ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 5.

గీ. నీలమణి సౌధరుచి పేరి♦నిండుకొప్పు, సురధునీ మల్లికాదామ ♦ పరిచితంబు
... సలరొత్తు పురలక్ష్మి♦కొనరె మణుల, మొగపుఁదీగయుఁ బోలె న♦న్నగరికోట
కకుత్స్థవిజయము, ఆ 1 పద్య 113.

సీ. కలధౌతవేళి న♦గంబుగాఁ బోలును, పనరుచున్నది శంభు♦తనువులీల
ఘనపుష్పచాంపేయ♦పనమిది గాఁబోలు, నేలుచున్నది పురీ♦తోలుసిరుల
వారినీలసోపాన♦సరణి గాఁబోలును, బగటుచున్నది నల్ల♦పాఁప పేరుఁ
బపథంపు టలపసౌ♦భాగ్యంబు గాఁబోలుఁ, జాటుచున్నది జటా♦జూటరుచిని
గీ. సరసిగాఁబోలుఁ గ్రాలెడు♦సురనదిగతి, నోడగాఁబోలుఁ బోలెడి♦నుడుపతికళ
ననిమిషాధిప చూచి తే♦యల్ల పసిఁడి, కోట సడిమి శృంగారపు♦దోఁటలోన. 123
పారిజాతాపహరణము... పద్మ

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 1 పద్య 63.

చ. అహిమకరప్రచార నుదు♦రాసదమై నిబిడాంధకార స
న్నహనము పోల్పఁ దెల్పుచుఁ ద♦నర్చు సముద్రమహోదకంబుచే
బహిరభివేష్టితంబగుచు ♦ భాసిలుఁ దత్పురికోట మిక్కిలిన్
మహిమను జక్రవాళగిరి♦మాడ్కిని జూడ్కికి వేడ్క సేయుచున్. 12‡
కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 109.

చ. పరిఖ నిజాశ్రయాంబుపరి♦పాటిఁ దలిర్పఁ బదాలువన్నెబం
గరువునసైన రాజగృహ ♦ కల్పనకర్ణికగాఁగ గంధసిం
ధురములు తేఁటులై మొనయఁ♦ గోరపుఁ గొమ్మలు ... ...

ధరయనుకొల్నిలో మొలచు ♦ తామర పూవనఁ గోట మీటగున్. 125

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 106.

ఉ. అన్నగరంబుకోట తన♦రారుఁ గవాటపటుత్వసంపదన్
విన్నొరయంగఁ దన్నగర ♦ విగ్రహముల్తవ క్రిందుగాఁగఁ గై
కొన్నధృతి న్సరోజభవుఁ♦గూర్చి తపంబొనరింపఁ బక్షము
ల్గన్న సుమేరువోయనఁగఁ♦గాంచనదీప్తుల నుల్లసిల్లుచున్. 126

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 24.

మ. పరిఖావారిధి కూతురైన సిరి క♦బ్జాతంపుటిం డ్లొక్కెడ
న్వీరియు న్మోడ్చు నొకప్పుడంచు మది వా♦నిం జాల నిందించి సు
స్థిరతం బన్నిన సంతతోన్మిషిత మా♦చెందమ్మిచందమ్మునం
బరగుం బంగరుకోట వీటఁబలుకొ♦మ్మల్ ఱేకులై మించఁగన్. 127

చంద్రభానుచరిత్రము, ఆ 1 పద్య 58.

చ. తనపురి ముందుక్రిందుపడఁ♦దన్న!నగద్దకుఁ దేలికొంకు వే
చనియెద నంచు నమ్మిధిలఁ ♦ జక్కఁగ జుట్టి పురారిచాపమ
ర్దనచణు నత్తవారినగ♦రంబనియెంచి హితుండ పోలెఁ గా
చిన పలునోటిచిల్వ యనఁ♦జెల్వగు వజ్రపుఁ గోట వీటికిన్. 128

బహులాశ్వచరిత్రము, ఆ 1 పద్య 83.

ఉ. నీసరి యైన దేవతటి♦నిం గలఁగించెద, నీవడంపుమా
నాసరి శేషపన్నగ ఫ♦ణానివహంబు పటంచు నప్పురిన్
బాసలు సేసికొన్న వన♦భాసిలు సాల శిఖాళి ఖేయమున్
మోసమె యైన విష్ణుపద♦మున్ బలిపీఠము మట్టసేటికిన్. 129

విజయవిలాసము, ఆ 1 పద్య 70.

సీ. వసుమతీవలయాధి♦పత్య రాజద్రాజ, పరితోవిజృంభిత ♦ పరిధియనఁగ
విక్రమత్రియభృశో♦పక్రమాధోక్షజ, చరణవిన్యస్త హం♦సక మనంగ
నఖిల భూభరణ స♦మగ్రయాచ్ఛాదయాత, మండలీకృత మహా♦కుండలియన
భువనత్రయాస్ఫుత ♦ పురరమాకటిలగ్న, ధగధగన్మణికాంచి♦దామమనఁగ
గీ. యొసఁగు బహుజీవనపరీదా♦త్పృత్వవిష్ణు, పద సమాశ్రయతాభోగ♦భాసురత్వ
పురుషరత్నాభిరామత్వ♦పూర్ణమహిమ, విమల హేమకవాటి మ♦వ్వీటికోట. 130

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య [illegible]

చ. శరధరవాహనుండు గులిశంబున రెక్కలు దున్మెనంచు ని
ర్జరగిరి కిన్కచే నపరజన్మముఁ గైకొని వీటి కోటయై
పరగి కవాటదంభమునఁ బక్షయుగంబున నేకవజ్రబం
ధురతనువున్ ధరించి విమతున్ గెలువం గగనంబు ప్రాఁకెడున్. 131

సుమనోమనోభిరంజనము, ఉల్లాస. 1 పద్య 53.

క. రాయుచున్న ఘనపయోధరములుగలిగి, నడుములోకకొంతబయలయి బెడగుమిగిలి
చూడనొప్పారు రేఖల సొంపుమెఱసి, కోటకొమ్మలమరునీటి కొమ్మలట్లు. 132

ప్రద్యుమ్నచరిత్రము.

వప్రవర్ణనము.



క. పురివప్రఖచితమణిగణ, సురుచిరదీధితులవలన సారిదిని దివియల్
సరకుగొన రెట్టిరాత్రులఁ, గరమరు దప్పరముకోట కావలివారల్. 133

విక్రమార్కచరిత్రము, అ పద్య 68.

సీ. కృష్ణపక్షవిభావరీవేళలఁ జకోర, సమితి చంద్రికలంచు సంతసింప
వలిపకొ్రిందళుకు మేల్ వెలిపట్టుఁ బుట్టముల్, గట్టినయట్లు దిక్కాంత లలర
గంగాతరంగ సంఘము వీటిపైఁబొర్లి, యేల వచ్చెనటంచు నిందుఁ డరయఁ
దారకాకైరవోద్యన్నభఃకాసార, ముదుటు రాయంచల యునికిఁ దెలుపఁ

గీ. బరగు శరదంబుధర దిగంబర గురుప్రకాశ పేశల వజ్రసంఘటితవప్ర
దీప్రరోచిః పరంపరల్ దివముఁ బ్రాఁకి, పరతమోలీలఁ దూల నొప్పట్టినమున. 134

ఉత్తరరామాయణము, ఆ 1 పద్య 54.

చ. వలనుగ నప్పురంబు ఘనవప్రసమున్నతి యర్కు తేరికి
న్నలపున దాఁటరామి నతఁడందుల దిడ్డులు దూఱి రాకపో
కలు సతతంబుఁ జేయుటయుఁ గాదె జగంబునఁ దేటతెల్లమై
వెలుచన బాలభానుఁడనఁ బిన్నతనంబొగిఁ గాంచె నెంతయున్ 135

మైరావణచరిత్రము, ఆ 1 పద్య 41.

చ. అరుణగభస్తి రేయి చరమాద్రికి నేఁగుచు నప్పురిం గదం
బరుదగు తుంగవప్రశిఖరాగ్రము దాఁకి కడిందిఁ గంద దు
ర్భరమగు మచ్చ వచ్చె నిది బద్ధని పల్కఁ గళాంచితక్షపా
పరునకు లోనఁ గందు గనవచ్చుటకుం గతమేమి నిచ్చలున్. 136

రామచంద్రోపాఖ్యానము, మి. మ. ఆ 1 పద్య 53.

చ. ధరణిని వార్ధిగిందగు విధంబునఁ జుట్టిన చక్రవాళభూ
ధరమును జూడఁగాఁ దివిరి దాఁ జదలంటుచు నొయ్య నొయ్యనన్
బెరిఁగినదో యనంగ నతిభీకరమై గనుపట్టు నూత్న భా
స్వర నవరత్నసంచయ నిబద్ధమహోన్నతసాల మప్పురిన్. 137

రుక్మిణీకళ్యాణము, జ. వేం. ఆ 1 పద్య 49.

ర థ ము లు.

చ. హరునరదంబు మృణ్మయ మహస్కరు తేరొకబండికంటి దా
నరయ విరూపమైన రథమా దనుజారిదటంచు నెంచి నుం
దరతర నేమినిస్వనమునన్ బ్రహసించిన చంద మొంది య
ప్పురి నరదంపు గుంపు దగు భూరి ధరాధర శృంగతుల్యమై. 138

ఇందుమతీపరిణయము, కుమా. ధూ. ఆ 1 పద్య 153.

ఉ. సారథిఛాందనుండు బడిసాగదు చక్రయుగంబు పాఁతె పం
చారపుగుజ్జుముల్ రథియు శౌర్యమునం దరమాని సాత్మవి
స్తారము ఖండఖండములు తానఁట మా సరియంచుఁ దత్పురిం
దేరులు నవ్వ శంకరుని తేరిని గేతన కింకిణీధ్వనిన్. 139

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 115.

ఆ. ధనదు నాశ్రయింపఁ దనకు నిరాధార, గతియటంచు రత్నగర్భుఁ జేరి
యనేక రూపములఁ దదాధారగతులను, బొలుచు పుష్పకములు పురరథములు. 140

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 22.

గీ. తత్పురస్యందనములయందములుహృదయ, వీధినిడుకొనిమతినుమీవిశ్వకర్మ
కమలవనబాంధవునిశతాంగముగుబేరు,పుష్పకంబునుసృజియించెఁబోలుపుదొలక
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకర. ఆ 1 పద్య 95.

ఉ. దారున రత్నకుట్టిమ శతంబులఁదోపశతాంగరీతులన్
హరిమణిశిరోగృహములందుఘలింపవిమానలీలలన్
హీరపురాలజాలిచననిచ్చఁ దనంతట స్యందనస్థితిన్
దీరలు మీఱ నూరఁ దగు తేరులు పేరులు సార్థకంబుగన్. 142
ముకుందవిలాసము, ఆ 1 పద్య 121.

మత్తకోకిల. చక్రముల్ జతగూడ బంగరుచాయ నింగి చెలంగఁగాఁ
బ్రక్రమాద్భుతపద్మతన్ శరవర్ణణాస్పదవృత్తులై
వక్రగామిత లేమిఁ జైత్రినవప్రతాపవిజృంభణో
పక్రమస్థితి మీఱుఁ దేరులుభానుమండలనై ఖరిన్. 143
తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 26.

చ. అలఘునిజధ్వజాంచిత పటాంచలజాతసమీరవారితా
మల గగనస్థలీయుతవిమానవిహారనిలింపదంపతీ (?)
సలలిత పంచబాణరససంజనితోరుపరిశ్రమంబులై
యలరఁ బురిన్ శతాంగము లవగ్రవిరోధిచమూవిభంగముల్. 144
అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 71.

మ. వతనీలోన్నతి మించుటం దనరె దీవ్యద్రాజరాజాప్తి భూ
ధరరూఢిం గననాట శృంగకలనన్ దళ్కొందెఁ గేతుస్థితిం
గరమొప్పారుట నభ్రముం దొరసెఁ జక్రస్ఫూర్తి వర్తిల్లుటన్
హరలీలన్ వహియించెఁ గాంచనశతాంగానీక మప్రోలునన్. 145
ఉత్తరరామాయణము, ఆ 1 పద్య 69.

ఉ. సరసపదక్రమమ్ములు బొసంగెడి సాంగతురంగపుంగవో
త్కరములు పద్మరాగము లుదారకళం దగుపుష్యరాగముల్
బరగునవక్రచక్రములు వాటిలియున్నపురీరథాళికిన్
గురథము తున్కలై నవతఁగ్రుంకిన సాటి యనంగఁ జెల్లునే. 146
అచలాత్మజాపరిణయము, ఆ 1 పద్య 21.

మ. శివధర్మోన్నతిమించి భూరిరుచులం జెల్వొందిభూభృత్కులా
దిపరిస్తుత్యతఁ గాంచిసత్పతి మహాతేజంబు దీపించినన్ 147

ఘుపిలోఁ దమ్ము బహూజ్జ్వలత్స్వరహారుల్ ♦ పూనంగ దివ్యోర్ధ్వస్థితిన్
వివరం బేర్పడ నవ్వు మేరుగిరి న♦వ్వీటన్ రథవ్రాతముల్. 148

కవిచకోరచంద్రోదయము, ఆ 1.

క. ఆనగరి రథములకుసరిఁ, బూనఁగ జేజేలయరద♦ములు గడఁగి స్థిరా
నూనగతిలేమి నోడి వి,మానములను సంజ్ఞఁగనె న♦మానుషభంగిన్. 149

కృష్ణకళ్యాణము, ఆ 1.

ఉ. బంగరువెండికొండలని ♦ పల్కుదు రార్యులు మిమ్ము మాకు మీ
రంగులు చూపుమంచు నతి ♦ రాజసమొప్పఁగఁబల్కువానితోఁ
జంగున దాఁటలేకపుడు ♦ చట్లగతిం గన భూరితారకో
త్తుంగధరద్యుతు ల్గొనుచుఁ♦దోఁచె ననం బురి నొప్పుఁ దేర్లొగిన్. 150

కౌసల్యాపరిణయము, ఆ 1.

గీ. నూత కంఖాణ ఘంటికా♦కేతుచక్రి, రత్నచక్రప్రకాశోగ్ర♦రథికవిస్ఫు
టంబు లొకొ ముద్దఁ జేసిన♦పవర లనఁగఁ, దిరుగు రథములు విరివి న♦ప్పురము నందు.

సత్యభామాపరిణయము, ఆ 1 పద్య 43.



గోపురములు.



చ. ఒనరుఁ బురాధిరాజమున ♦ నుజ్జ్వల వజ్రకలాపు గోపురా
గ్రనిహిత హేమకుంభములు ♦ గాంగహిరణ్మయకంజమంజిమం
దనరఁగ నిక్కి దిక్కరుల ♦ తండము తుండముసాఁచునంచు నుం
చిన వెలిబొమ్మలో యనఁగ ♦ జిత్రితసాంద్రమృగేంద్రరూపముల్. 152

వసుచరిత్రము, ఆ 1 పద్య 108.

ఉ. ఆపురి నిండు వెన్నెలల ♦ నగ్రవిధూపల సంభవాంబుధా
రా పటలచ్ఛలామర త♦రంగిణి ఖేయ పయోధిఁ గూడరాఁ
బ్రాపుగ గచ్చు నిచ్చెనలు ♦ వన్నినకైవడి గోపురావళుల్
కైపు వహించె మెట్లుపల♦కల్వలె వాకిళు లుల్లసిల్లఁగన్. 153

చంద్రభానుచరిత్రము, ఆ 1 పద్య 62.

మ. పురి నింద్రోపలగోపురోపరిసము♦ద్భూతప్రభల్ భూనభోం
తరముల్నిండ నకాలసంజనితకృ♦ష్ణవ్యంజనచ్ఛాయ లా
హరిదశ్వాశ్వకషష్ఠలీనవివృతా♦స్యవ్యక్తదంతంబులం
దరుదారంగనుఁడా ననూరుఁడు తదీ♦యాయుఃపరిజ్ఞానమున్. 154

విప్రనారాయణచరిత్రము, ఆ 2 పద్య 5.

గీ. గగన గంగాతరంగిణీ♦కనక కమల, హరణ గమనార్థజన కల్పి♦తాతి హృద్య
విమల శశికాంత సోపాన♦వితతులనఁగ, బొలుచుఁగలధౌతగోపుర♦ములుపురమున.

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ 1 పద్య 92.

ఉ. ఆపురిగోపురాగ్రసము ♦ దంచితకాంచనకుంభముల్ మహో
ద్దీపితలీలలన్ మెఱయు ♦ ధీరతనందులసుందరీజనం
బేపలరుంబయోధరము ♦ లీపగిదిం దమకంచు నిర్జరేం
దూపమచారు వక్త్రిలకు♦నొయ్యనఁ జూపఁగ నిల్పిరోయనన్. 156

రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 1 పద్య 40.

మ. అరజాబిల్లి మెఱుంగుబాసికముచా♦యంబూనఁ గాఁ దారక
ల్నెరయన్ జల్లినసేసబ్రాలకరణి♦న్నిండార సౌవర్ణని
ఝరిణీకంకణయుక్తకేతుకరకం♦జంబొప్ప భద్రత్నగో
పుర మాగోపురలక్ష్మి పెండిలయియొ♦ప్పున్ ప్రాప్తకళ్యాణమై. 157

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 6.

శా. పౌరాముల్మణిగోపురాగ్రములనే♦ప్రొద్దున్ నిలింపుల్నితాం
తారామస్ఫుటసూనగుచ్ఛమకరం♦దాసారశైవాలినీ
తీరాంభస్సరసీవిహారముల నెం♦తేనిర్గతశ్రాంతి నా
యారన్నిల్చి సుఖింపుచుం డ్రనుదినం ♦ బుత్సాహయుక్తాత్ములై. 158

విజయనందనవిలాసము, ఆ 1.

ఆ. వె. కనకగోపురాగ్ర♦ఘటితగారుత్మత, రత్నరుచులు కుముద♦రాజులేడి
తొడరిమెసవఁజూచు♦దూర్వాంకురములని, చనుమృగేంద్రముఖము♦లునికినులికి.

బిల్హణీయము, ఆ 1 పద్య 25.

ఆ. వె. గోపురాగ్రహైమ♦కుంభ స్తనంబులు, కేతనాంశుకంబు♦వాతజాత
సంచలచ్ఛలమున♦జాఱఁదత్పురలక్ష్మి, విష్ణుపదముఁజేర్చు♦విస్మయముగ. 160

సమీరకుమారవిజయము, ఆ 1 పద్య 45.

ఉ. అంబుజరాగరత్నమయ◆హాటకకుంభకలాపగోపురా
గ్రంబుల నాకలోకకరి◆గాంచి వియత్తటినీసరోజకో
శంబు లటంచుఁ జేరి తట◆సంఘటితారులఁ జూచి మొగ్గస్వ
ర్గంబున కేఁగిన న్నియత◆కాలపురీవకృతంబు దప్పునే. 161

వేంకటేశ్వరవిలాసము, ఆ 1 పద్య 7.

క. ఆపురగోపురమణి నిజ, రూపము వీక్షించి రవిహ◆రుల్ప్రతిహయధీఁ
గోపించి హీరహరులన, నాపట్టునఁ జూచికాదె◆యబునిటుతోలఁగుక్. 162

హల్లీపల్లవోల్లాసము. ఆ 1 పద్య 62.

క. పుర గోపుర శిఖరంబులఁ, గరిమ నుదై పద్మరాగ◆కలశము లమరున్
జరమాచరమాద్రులపై, సరిపున్న నుదోచుసూర్య◆చంద్రులభంగిన్. 163

పరిదృన్నాకరిత్రము.



వీథులు, అంగళ్లు.



ఆ. వె. నీర నగ్గియునికి◆ నారయ విస్మయం, బనుచు బాడబాగ్ని◆ కడలి యప్పు
రంబుఁ జొచ్చెనొక్కొ◆రత్నాకరముమఱి,లనఁగఁ జెలువ మమరు◆నాపణములు.

ఒకిమసేనము.

సీ. పాథోధిజలయుక్తిఁ◆బ్రాచిఁ పట్టినదిశా, కరులనాఁదగుమర్కత◆కతఫుగరులు
కరుల తొండముసిక్క◆గబళించిమిగ్రింగిన, హారులనాఁదొండమొ◆ప్పగుఁ దపశ్మ
హారులుదాపిన తాప◆లమర నేనుఁగుదోయి, నీరార్చునహింజి◆నీటిక్రాంతి
శ్రీలుతత్పార్శ్వచి◆త్రితశంఖచక్రము, లగ్నిన్నంపుఁదిన్నెలఁ◆బ్రతిఫలింపఁ
గీ. వెలపురాశిగృహశ్రీలఁ◆జెంద్లియాడ, భవనరాజులుగట్టిన◆బాసిక మనఁ
దనరు మణితోరణములతో◆ద్వారవితతి, పరగు వీథులు పురిసూత్ర◆పట్టిసట్లు. 165

ఆముక్తమాల్యద, ఆ 1 పద్య 53.

ఆ. ఉచిత సమయ మగుట◆యొనుకిత్నగర్భ ప్రదు, నూలి నొందియున్న◆చొప్పు మెఱయ
వివిధమణిసమృద్ధి◆వీక్షింపఁగానొప్పు, నప్పురంబులోన◆నాపణములు. 166

కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 19.

సీ. నిరత యాతాయాత ♦ కరిఘటా నిర్యత్న, నిర్యదస్త్రమదౌఘ♦నిర్ఝరములు
గృహచత్వరశ్రేణి ♦ బహువిధానోకహ, రాజిఫలస్రవ♦ద్రసఝరములు
చంద్రకాంతోపల ♦ సౌధేందుకర సంభ, వన్నిర్ఝరద్వారి ప్ర♦వాహతతులు
పుష్పవత్కుల సము♦ద్భూత ధూపవాసిత, ధారాళ దానాంబు♦పూరములును
గీ. బహుళ కంఖాణ గతుల జం♦బాలమగుచు ఘనుల మేనులపై వ్రాలు♦గంధవడుల
స్త్రీల మైజారు కాశ్మీర♦రేణు పటలి, నణఁగియుండుఁ బ్రతివీథు♦లప్పురమున.

షట్చక్రవర్తి చరిత్ర, ఆ 1 పద్య 26.

చ. అరయ విశాల మీనగర ♦ హానని వేడె నుతింప నేర్వ యం
దిరుకెన మేటిమాడువులు ♦ హెచ్చుగ గచ్చుటరుంగుపంచలు
స్ఫురపగు నంగణంబులును ♦ నారికెడంపు విటంపుపందిరల్ (?)
వెలలఁగ వీథికాశత మె♦లర్చెడిచోఁ దతదీర్ఘరేఖయై. 168
చ. ఇరుగడ నొక్క టొంటి కెడ♦మియ్యక క్రిక్కిఱియంగఁ గొండల
ట్లరుదగు హర్మ్యమాలిక ల♦హర్పతిమార్గముఁ గప్పి యొప్ప న
ప్పురవర వీథులం జనులు ♦ పూర్ణసుఖాప్తిఁ బగళ్ళ నెండసోఁ
కెఱుఁగక సంచరింతురు న♦వీనత(?) రెండవ జాము దక్కఁగన్. 169

చెన్నపురీవిలాసము, ప్రథమ. స్వ.

చ. లలిత జలోర్ధ్వ యంత్రపృషత♦లం బసపాడఁగ ధూప ధూమ కుం
తలములు కేతుహస్త కల♦నన్ నగరేందిర విప్పి సొమ్ములం
దళియల నుంచెఁ బోవులుగ♦నాఁ బొలుపై నవరత్నరాసుల
న్విలసిలుఁ గాంచనాంచిత వ♦ణిగ్విపణీ రమణీయ హట్టముల్. 170

భద్రాపరిణయము, ఆ 1 పద్య 104.

బ్రాహ్మణులు.

సీ. అనవద్య వేదవి♦ద్యా లతావితతికి, నాలవాలములు జి♦హ్వాంచలములు
రాజిత బహుకళా♦రాజహంసికలకు, మానస సరసులు♦మానసములు
చారు సత్యవ్రత♦సౌరభ్య లక్ష్మికి, నుచిత వాక్యములు పు♦ష్పోద్గమములు
సాంద్ర కారుణ్య♦మేదుర జ్యోత్స్నకు, మధురాకృతులు శశి♦మండలములు

గీ. గా సమస్త మహాధ్వరక్రతులు ప్రీతిఁ జేసి, భూతిఁ దనరి యఖిలలోకపూజ్యు లగుచు
నిరుపమాన సద్గుణగణనీతినిరతు, లై ధరామరు లొప్పుదు రప్పురమున. 171
నిర్వచనోత్తర రామాయణము, ఆ 1 పద్య 57.

క. బ్రహ్మత్వము లఘు వగు నని, బ్రహ్మయు నీయంతవాఁ డనఁగాక
బ్రహ్మాదు లెల్లఁ దప్పరి, బ్రహ్మజనుల్ బ్రహ్మఁ జక్కఁ బలుకఁగఁ జర్చన్. 172
భాగవతము, స్కం. 10 పూర్వభా. పద్య 1000.

సీ. సంతత భువనపవిత్ర సంచారులు, సత్కుల గోత్ర విస్తారశీలు
లవనీసతిపరిగ్రహార్థసముత్సులు, పరిచరప్రహ్లాద నిరతగుణాలు
ప్రకట పదక్రమ ప్రాగల్భ్య నిరతులు, పరపక్ష ఖండనప్రౌఢమతులు
ఖరదూషణక్షయంకరశక్తియుక్తులు, కృష్ణవర్త్మాధికకృత్యపరులు 173
గీ కలిత సర్వజ్ఞ విగ్రహుల్ కలిమలాప, కర్షణోద్దీర్ణ సద్ధర్మకర్మపరులు
నగుచు శ్రీవిష్ణుమూర్తుల ననుకరించి, వెలయుచుందురు తత్పురి విప్రవరులు. 174
శ్రీరంగమహాత్మ్యము, భైర. క. ఆ 4 పద్య 1010.

చ. అల తొలివేల్పురాపగర యాఁకటిపంటలు వేదబీజముల్
మొలచినచే లుదారగుణము ల్జనియించిన యిండ్లు సత్క్రియా
ఫలతరువుల్ వివిక్తశుకపంజరము ల్గళకల్మి ధాతతా
తల మన నేర్తురారవర తత్త్వవిధిజ్ఞులు వీటిభూసురుల్. 175
పంచతంత్రము, బై. వేం. ఆ 1 పద్య 85.

చ. చిరసముపాశ్రితాగ్నితడిఁ జెంది నశించునటంచునో కృతా
ధ్వరతఁ దదగ్ని మై నునికి దాన నొకంగము దాఁచుచేతనో
పుర ధరణీసురు ల్నిగమభూధరముల్ జపయజ్ఞశీలు రా
హరి ధనదేశు లైన వల హస్తము సాఁపరు వారిధారకున్. 176
ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 24.

క. గురుతరము తప్పురాంతర, ధరణీశ్వర శాస్త్రకోవిదస్వాంశ బాహా
గురుతరము గాదు నారఁడు, గురులరముంగాదు వారిఁ గూడి వచింపన్. 177
నిరంకుశోపాఖ్యానము, ఆ 1 పద్య 48.

చ. అల హరి యాన నాంబుజమునందు జనించుటఁ జేసి మేము ము
ఖ్యులము తదీయనాభి కమలోద్భవుఁ డావిధి మాకు నెవ్విధిన్
దెలిసిన నీడు గాఁగలఁడె దిగ్గడు మాకని గ్రేణినేయుచుం

బోలుపురు విప్రపుంగవులు ♦ బోలున వేదరహస్యవేదులై. 178
రామాభ్యుదయము, ఆ 1 పద్య 137.

క. క్రతుభుజులకు గృహపాచకు, లతిగూఢబ్రహ్మనిధికి♦నాంజనికులు భా
రతికిం జేలోలగములు, ప్రతి లేకలరుదురుపురము♦బ్రాహ్మణవర్యుల్. 179
కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 9.

సీ. తలవాకిటను రాణి ♦ నిలిపి సమ్మతిఁ జెందె, దనరాయసమునకుఁ♦దప్పుగాదె
విబుధాహితోక్తుల♦వెలసె నశ్రాంతంబు, తన కవిరూఢి వ్య♦ర్థంబుగాదె
క్షితి సవ్యసంజాత♦గతి నాడికెలఁ జెందెఁ, దన బుధత్వంబు వం♦ద్యంబుగాదె
చేకొనె శిష్యు దో♦షాకరుండగువానిఁ, దన గురుత్వంబు నిం♦ద్యంబుగాదె
గీ. యనుచు నభిమాన సవన స♦మగ్రజన్మ, సాధు శిష్యాదరప్రౌఢి♦సహజముగను
వనజభవ శుక్రబుధ బృహ♦స్పతుల నగుచు,వెలయు నవ్వీటఁగల మేటి♦విప్రకోటి.
ఇందుమతీపరిణయము, కు.భూ. ఆ 1 పద్య 145.

సీ. సతతశ్రుతిస్మృతి♦శుభయోగ్యతకుఁ దాన, నెలవై సదాచార♦కలిత మగుచు
నత్రిసకృద్విస♦స్యందనవ్యాపార,ముల తెఱఁగంటి విం♦దులు నడుపుచు
హంస రథాంగ బ♦లాభిరామ సరోచి,రామోద భరితమై ♦ యంద మొంది
ప్రౌఢ భుజంగ వా♦క్ప్రాబల్యము ఖరమై, కమనీయ వనమాలి♦కలఁ దనర్చి
ఆ. వింటి కంటె నేమి ♦ వెలితి నా నచ్చోట, జంపుఁ గను నిలాని♦లింపగణము
చూడమే జపాపు♦నూనసన్నిధి నున్న, స్ఫటిక మెట్టు లున్న ♦ ప్రాప్తదీప్తి.
కకుత్స్థవిజయము, ఆ 1 పద్య 125.

మ. చతురాస్యుల్ పురుషోత్తముల్ బుధగురుల్ ♦ సర్వజ్ఞమూర్తుల్ మహా
శతమన్యుల్ శుచి ధర్మ పుణ్య జనతా♦శ్లాఘ్యుల్ ప్రచేతుల్ సదా
గతు లక్షీశనవార్థకర్తలు కలా♦కాంతుల్ జగద్బంధు లా
క్షితిదేవుల్ పురి దేవతామహిపులం ♦ జెన్నొందుటల్ చిత్రమే. 182
వసుచరిత్రము, ఆ 1 పద్య 97.

శా. చాతుర్యాది గతాఖిలశ్రుతిచయుల్ ♦ షడ్దర్శనీపారగుల్
శ్రౌత స్మార్త విధి ప్రసిద్ధ పదవీ♦సంచారలీలాఢ్యగుల్
చేతోహామ విలోచనాచలిత ల♦క్ష్మీనాథసంజ్ఞాదిమ
జ్యోతిర్నిత్యనిరీక్షు లప్పురములో ♦ నున్నట్టి యుర్వీసురుల్. 183
కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 118.

చ. చదువుల పుట్టినిండ్లు శమ◆సంపదయిక్కలు పుణ్యలక్ష్మికిన్
మొదలిదివాణముల్ సురస◆మూహము నాఁకటి పంట లంచితా
భ్యుదయనిసర్గబంధువులు ◆ ప్రోదతనంబుల తానముల్ పురిన్
బొదలెడి భూసురోత్తముల ◆ భూరి పవిత్ర శరీరవల్లరుల్. 184

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 109.

సీ. ప్రకటానురాగసం◆పన్ను లౌదురు గాని, రమణీయ రుక్మకా◆రకులు గారు
శుభపవిత్రోజ్జ్వల◆సూత్రధారులు గాని, టక్కరి హాస్యనా◆టకులు గారు
ఉభయసంధ్యాసే◆వ్యుక్తకర్ములు గాని, చర్చింపఁగా నిశా◆చరులు గారు
తిలకించి చూడ స◆ద్ద్విజు లౌదురే కాని, తలఁపంగఁ బక్షిజా◆తములు గారు
గీ. బాడబులు గాని యగ్నిరూ◆పములు గారు, పండితులు గాని విజ్ఞుల◆పగిది గారు
ధీవరులు గాని జాతినిం◆దితులు గారు, పరమపావను లాపురి◆ధరణిసురులు. 185

మొల్లరామాయణము, బాల. పద్య 34.

క. గురునకు గురువులు విద్యా, పరిణతి నలబ్రహ్మకైన ◆ బ్రహ్మము దెలుపన్
బరిణతి గలిగి వేదవుఁ, గరువులనన్ విప్రవరులు ◆ గల రప్పీటన్. 186

సుదక్షిణాపరిణయము, ఆ 1 పద్య 80.

సీ. కౌమరొప్పు కళలు త◆క్కువగాని ద్విజరాజు, లాశాపరుల్గానియట్టి◆బుధులు
మంటమారులు గాని ◆ మహనీయబాడబు,*లపరిదాతలు గానియట్టి ◆ ఘనులు
కులగోత్రవిద్వేష◆కులు గాని శతముఖుల్, ఘనవక్రమార్గులు◆గానిభోగు
లల పుణ్యజనవిరో◆ధులు గాని శ్రీకాంతు,*లపరిభుగ్గాని ప◆న్యాకప్రిచేతు
గీ. లనగఁ బొగడొందుచుందు ర◆త్యంతనిష్ఠ, ఫణిలఁజతురాననులును స◆ర్వజ్ఞులగుచు
హరి భాషావిశేషతా◆ర్యానుకూల,తాపరిపీణులు పురిలోని ◆ విప్రవరులు. 187

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 16.

సీ. పుణ్యజనాధార ◆ పురభేదియగు భూత,పతికి నశ్వంబులఁ ◆ బట్టెఁగాక
ధీవరులకు డాఁగి ◆ తిరుగుజంతువుచేత, నరయ విద్యావంతుఁ ◆ డయ్యెఁగాక
పద్మినీరతుఁడు చెం◆పటపేళఁ దాఁ ప్రాఁగ, యసురులతోఁ డఁబో ◆ రాడెఁగాక
తనయాడువిబుధసం◆తతిచెండ వసియించ మహి నిమ్మ లేకుండ ◆ వసలెఁగాక
గీ. కాకయుండిన విధికృత◆క్రతువిశేష,హుతసమాహూత పురుహూత◆హోత్రముఖస్త
దివిజతత్పురినారణీ◆దివిజవరుల, నాటి గాకున్నె పంకజ ◆ సంభవుండు. 188

విష్ణునారాయణచరిత్రము, ఆ 2 పద్య 9.

* రెండవ లక్ష్యమున "అపరిదాతలు" "అపరిభుజులు" అని యగును.

సీ. చదువుచో నలుచెసల్ ♦ వెదకనిస్రష్టలు, పలుకుచో నడుగునఁ ♦ బడనిభోగి
వరు లిరుమూల ని♦ల్వనిద్విజరాజులు, ధీసురాచార్యతఁ ♦ దేనిగురులు
క్రిమ మెక్కుడై యుగ్రి♦గతిలేని వసుమతు, లొగిమేరనజడులౌ♦ నుదధితతులు
సత్యోక్తి మాఱువే♦షములేని ధర్మ్ములు, పటుధృతి గండ మే♦ర్పడని యచలు
గీ. లనఁగఁ జతురాస్యత నహీన♦తను గళాని,ధిత్వమున విష్ణుపదసక్తి ♦ స్థిరత నూర్మి
కోన్నతస్థితి భీమాగ్ర♦జన్మభావ,ధీరతల నొప్పుదురు ధరా♦దివిజు లచట. 189

రాజవాహనవిజయము, ఆ 1 పద్య 48.

క. చదువులపాలంతి ముదిమది, నెదిరిం దన్నెఱుఁగ కెవరి ♦ యెప్రు డోడెనో యీ
చదువులప్రోవుల కపు డట, కదలక తన మగని నోటి ♦ కావలి యుండున్. 190

నలచరిత్రము, (సి. ధ.) ఆ 1 పద్య 200.

సీ. విషమదర్శనవృత్తి ♦ వీడుసర్వజ్ఞులు, కావ్యచాతురి మెచ్చుఁ ♦ గాంచుబుధులు
కలయుక్తి వాదింపఁ♦గల చతురాననుల్, పరమంత్రముల కాస♦పడని గురులు
శ్రితసంపద మించఁ♦జాలు మహాశయుల్, ఘనశబ్దవిస్ఫూర్తిఁ ♦ దనరు కవులు
జ్యోతిర్వరస్ఫూర్తి ♦ సొగయు కళాధరుల్, సదలంకృతిఘటించి♦పొదలు సూరు
గీ. లర్వి వళితాపశబ్దము ♦ లుజ్జగించి, సభఁ జరించు సరస్వతీ♦విభులు దలఁప
దృష్టతరబ్రహ్మవిజ్ఞాన♦ధీప్రవరులు, విపదురగవిప్రవరులు త♦ద్విప్రవరులు. 191

చండాంగదచరిత్రము, ఆ 1 పద్య 18.

చ. పలుకువెలందికి న్మనికి♦పట్టగు చాలుపుమోముఁదామర
ల్గలిగియుఁ బ్రాతపల్కులు చో♦కాటముగా నుడువంగ నేరకే
తలకగవ్రేటులం బడియెఁ ♦ దా నొకనేరుపుకాఁడె యంచు న
వ్వలువను మాటిమాటికిని ♦ నవ్వుదు రచ్చటి నేలవేలుపుల్. 192

అచ్చతెలుఁగురామాయణము, బాల పద్య 39.

సీ. నాలుగునువేయువక్త్రంబు♦లోలిఁగలిగి,శ్రుతులుభాష్యంబునడుపుట♦ప్రతిభయనుచు
విధి ఫణీంద్రుల నిరసించి♦వేదశాస్త్ర,ములువచింతురొక్కొక్క రా♦ప్రోలిద్విజులు.

రసికజనమనోభిరామము, ఆ 1 పద్య 42.

చ. కెక్కుముఖంబులన్ జదివె ♦ వేదము లంతట నిద్రపోమగై
గ్రక్కున నీటిలోఁ గలిపె ♦ క్రిమ్మర నేర్చుట సామెఱుంగు నీ
యొక్కువయేమి బ్రహ్మకని ♦ యేకముఖంబున సాంగవేదముల్
పక్కఁగ నేర్చి బాఢి నచ♦లస్థితిఁ దాలుతు రప్పురద్విజుల్. 194

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 15.

మ. కులసంరక్షణులున్ సువాక్సుమహితుల్ ♦ గోత్రాహితుల్ జాగ్రవే
దులు ధర్మాత్ములు భానురాశ్యభువనా♦ప్తుల్ సజ్జగజ్జీవనుల్
కలితార్థప్రదు లార్జితార్యులు కన♦త్కాంతుల్ తమోమారు ల
య్యిల ధాత్రీసురు లెంతయున్ విబుధులై ♦ యింపొందుటల్ చిత్రమే. -195

బిల్హణీయము, ఆ 1 పద్య 29.

సీ. అతని జన్మస్థాన ♦ మగు విష్ణునాభికి, నూర్ధ్వముఖమున ♦ నుదయమైరి
అతఁడు నల్మోగముల ♦ నభ్యసించినయట్టి, చదు వేకముఖమునఁ ♦ జదువుకొనిరి
అతని రాజసగుణ♦స్థితికంటె నుత్తమం, బగు సాత్త్వికమున శు♦ద్ధాత్ము లైరి
అతఁడు మున్ చిరతపో♦గతిఁ గన్న హరిని భా,వితభక్తివరదుఁ గా♦వించుకొనిరి
గీ. పెద్దపిన్నతనంబు రూ♦పించుకొనిన, యధికు లనవచ్చు హంసవా♦హనునికంటె
సకలసౌజన్యగుణసుధా♦సారనిధులు, భూసురేంద్రులు గలరు త♦త్పురమునందు.

అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 63.

సీ. అశ్రాంతనియతిఁ బ♦ద్మాసనస్థితు లౌట, భాషాప్రియోదార ♦ భావు లగుట
సత్యప్రవర్తన♦శ్లాఘ్యత వెలయుట, నామ్నాయపతిచతు♦రాస్యు లగుట
విబుధాగ్రగణ్యతా♦విస్ఫూర్తిఁ గాంచుట, నస్మత్ఖాంభోరుహ♦జనితు లగుట
హంసేశ హరిహితో♦ద్యద్గతి మెలఁగుట, సౌమనోధర్మాగ్ర♦జన్మ లగుట
ఆ. నలహిరణ్యగర్భ ♦ నపరావతారంబు, లగుట కింత సంశ♦యంబు గలుగ
దప్పురంబులోన ♦ నొప్పారుచున్నట్టి, భూమిసురుల మహిమ♦పొగడ వశమె.197

కవిరాజమనోరంజనము, ఆ 1

సీ. జడజాతికలతోఁడ ♦ కడువేడుకలనుండు, పద్మభవల్లభుని వై♦రాగ్య మెంత
వెలిద్విజా లెక్కిరింత♦లు సల్పఁదగునట్టి, జలజసంభవుని యా♦చార మెంత
తల వాంచికొని నాలు♦కలుతొట్రుపడనిల్చు,సురగధూర్వహునివా♦క్ప్రౌఢిమెంత
పగలె పుష్పిణియైన♦పద్మినిఁ గలసి భా,సిలుహాళి కర్మసా♦క్షిత్వ మెంత
గీ. దక్షిణాశయొకప్పుడుఁ ♦ దరుగనట్టి, కుంభసంభవుగాంభీర్య♦గుణమదెంత
యనుచుఁదమయోగ్యగుణములె♦జనులుపొగడఁ,బొలుతురప్పట్టనంబున♦ 198
భూమిసురులు.

అచలాత్మజాపరిణయము, ఆ 1 పద్య 18.

ఉ. వేదములభ్యసించి సుక♦విత్వవిలాసము నేర్పుమించి యా
హ్లాదముతో శతక్రతువు♦లద్భుత లీలలఁజేయఁగాంచి య
త్యాదరణంబుతో నతిథి♦యాఁకలిఁదీరిన నన్నమిష్టు ర

య్యాదిమునీంద్రులోయనఁగ ♦ నప్పురి విప్రజనంబు లొప్పఁగన్. 199

మైరావణచరిత్రము, ఆ 1 పద్య 43.

మ. అకలంకాకృతులై నిరంతరకళా♦వ్యాసంగులై చక్రమో
దకులై చర్చితదోషులై కుటిలవృ♦త్తిప్రస్తులై యార్యసే
వకులై యున్నతపక్షపాతరహితి♦వ్యాపారులై యుంట సా
ర్థకమయ్యెన్ ద్విజరాజనామ మన వి♦ప్రవ్రాత మెప్పంబురిన్. 200

మిత్రవిందాపరిణయము, రావు. జ. రం. ఆ 1.

మ. ఋజుభావు ల్వరవర్ణభవ్యతరులు♦న్వృత్తుల్ విశాఖాస్పదుల్
ద్విజదాశాంతులు సత్త్వధప్రసరణ♦ల్భాస్వల్లస్వరూపు ల్సదా
త్యజదత్యంతతమఃప్రచారు లసమ♦వ్యక్తప్రతిష్ఠాణు లై
ద్విజరాజా ద్విజరాజవృత్తులు పురిన్ ♦ దీపించుటల్ చిత్రమే. 201

రఘురామచరిత్రము, ఆ 1 పద్య 45.

ఉ. వారిజసంభవుండచటి ♦ బ్రాహ్మణవర్యులతో డసేదు గా
నేరక తన్నుఁ గెల్చుటకు ♦ నిక్కము వారిటఁ జేగుచెంతు రం
చారయుచుండునట్లైన ల♦హర్నిశముల్లనుఁ గిన్నియట్టియం
భోరుహమందుఁ డాగు నిది♦ పొల్పుగఁ దెల్పుఁ దదాస్యపీఠముల్. 202

కాళిందీపరిణయము, ఆ 1 పద్య 59.

సీ. ఘ్రితిపదక్రమలీలఁ♦ జూపనేర దటంచు, శేషునిఁ గ్రిందుగాఁ♦జేయఁ గలరు
కావ్యసంపదనించు♦కయు నెఱుంగ డటంచుఁ, గవినాదిఁ గృతిగా♦ నెరపఁగలరు
పంచశిరోమణి♦ప్రౌఢిఁ జాలఁ డటంచు, బ్రహ్మను మాటలఁ♦బట్టఁగలరు
కడుపఁబ్రభాకరయుక్తిఁ♦గనియడంగునటంచు, ద్విజరాజు నొకటఁ గుం♦దింపఁగలరు.
గీ॥ సాంగవేదంబు సాహితీ ♦ సంగతియును, తర్కమీమాంస లెల్లసాం♦తముగఁ దెలిసి
వెలయుదురు కల్పతరుపరి♦మళము లెఱిఁగి, భూమిసురులనవస్వేటి♦భూమిసురులు,

ముకుందవిలాసము, ఆ 1 పద్య 115.

చ. తగవున శేషునిన్ ఘ్రితిప♦దక్రమలీలలు నేరఁ డంచు ది
వ్యగురునిఁ గావ్యగోష్ఠి నిసు♦మంతయెఱుంగఁ డటంచు సద్ప్రతుం
డగుద్విజరాజునుం గడుఁ బ్ర♦భాకరమిన్కులఁ జిన్కనంచు నెం
చఁగఁ గలరప్పురిన్ నిగమ♦శాస్త్రకళాచతురుల్ మహీసురుల్. 204

భద్రాపరిణయము, ఆ 1 పద్య 106.

గీ. నాల్గుమోముల వేదముల్ ♦ నాల్గుఁబల్కు, లదియునొకచిత్రమేయని ♦ యచటివిప్ర
ముఖ్యులెల్లఁ జదుర్వేద ♦ ములు బఠింతు, రెలమి సంహిత తప్పక ♦ లలితసరణి. 205

నరసభూపాలరాజీయము, ఆ 1

చ. ఎన మతిలేక ప్రాఁజదువు ♦ లెల్లను నేర్చుటె కాని లాఁతిచే
తను దలకొట్లనొందెనని ♦ తామరచూలిని దూటి వేయునో
ళ్ళను దుదముట్టఁగాఁజదువు ♦ లంగనుటొక్కటె రెండునాల్కలం
చొనరఁగఁబాపజేని నగి ♦ యుందురు పోత్రిలిని నేలవేలుపుల్. 206

రసికజనమనోరంజనము, ఆ 1 పద్య 40.

క్షత్రియులు.



క. తిరుగరు పలు కర్థులకును, సురుఁగరు ధనమిత్తు రితర ♦ సుదతీమణులన్
మరుగరు రణమునఁబిఱిఁదికి, నరుగరు రాజన్యతనయు ♦ లానగరమునన్. 207

భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 1602.

చ. ఉరవడిఁ బోరికై కవచ ♦ మొల్లరు మంత్రములందుదక్క సు
స్థిరనిజశక్తినైదుపది ♦ సేయరుదత్తినఁదక్క మంటికై
పొరల రథీశుఁడీ కమల ♦ బుద్ధి ఖళూరికఁదక్క వజ్రదోః
పరిఘవశీకృతాన్యనర ♦ పాలకు లప్పురి రాకుమారకుల్. 208

ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 25.

సీ. అత్యంత బాల్యంబు ♦ నందవిశ్వామిత్రు, లాశ్చర్యమొందు శౌ ♦ ర్యంబుఁజూపి
యుజ్జ్వలకాంతిచే ♦ నుగ్రధర్మమడంచి, మహిజనాశ్రయసత్య ♦ మహిమఁబొంది
యాజగమానిత ♦ మగు మహావనినెల, ర్పుచు సమున్నతమగు ♦ రూఢిఁజెలఁగి
యతుల గంభీరత ♦ నంభోధిలంఘించి, గరిమ నలంకార ♦ కలితులగుచు
గీ. స్వప్రగల్భతఁబౌలస్త్య ♦ జయముఁగాంచి, కుజనవారణలీలఁనై ♦ కొని యయోధ్య
బలసమగ్రతచేఁబట్టి ♦ భద్రలైరి, రామవిభులౌర యప్పురి ♦ రాజవరులు. 209

నిరంకుశోపాఖ్యానము, ఆ 1 పద్య 47.

శా. పౌనఃపున్యము చేతఁగాని రిపులం◆భంజింపలేఁడయ్యె భూ
దానం బొక్కటిగాని షోడశమహా ◆ దానంబులుం జేయలేఁ
డేనీతిన్ జమదగ్నిరాముఁడు సముం◆డిద్ధప్రసిద్ధోన్నమ
ద్దానస్తోత్రగుణంబులన్ బురవరాం◆తః క్షత్రియశ్రేణికిన్. 210

కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 10.

సీ. గురుకర్ణహరణ దు◆ష్కర మహాధర్మ్యుఁడై, మను పేడి యనిపించు◆కొనకయున్న
నొకశిఖండికిఁజాల◆యొద్దికయై బ్రహ్మ, చర్యవ్రతునిఁ జంపఁ◆జనకయున్న
నాయుధంబులమాని◆ప్రాయోపవిష్టుఁడౌ, పుణ్యాత్ముకరమేయఁ◆బూనకున్న
దురములో నొకగొల్ల◆దొర సహాయుఁడుగాక, కలకాలమున్స్వశక్తి ◆గలిగియున్న
గీ. మెచ్చవచ్చునువివ్వచ్చు◆మెచ్చుగాఁగ, ననుచు బ్రహసింతురధిక బ◆లైకరణజి
తారివీరులు నసహాయ◆శూరులైన, రాట్కుమారులు తత్పురీ◆రత్నమనను. 211

కృష్ణరాయవిజయము, కుమా. ధూర్జ. ఆ 1 పద్య 48.

క. కుధరశరాసను శౌర్యము, మధురశరాసనుని సౌకు◆మార్యముగలవా
రధికరథికు లధిగతనిర, వధికయశుల్ సూర్యసోమ◆వంశజులందున్. 212

కకుత్స్థవిజయము, ఆ 1 పద్య 126.

సీ. పగలైనఁదెల్విఁగో◆ల్పడనిరాజులుశరం, బులుచన్న పెలపెల◆బోనిఘనులు
ధనదాశఁగేలుమో◆డ్పనిసార్వభౌమాంకు, లని వెన్క ముందుఁజూ◆డనికుమారు
లరిమెచ్చఁగరములు◆నెరపనియినులాల, మున వాలుచులునని◆పురుషసింహు
లనయంబు నడకఁద◆ప్పనిగోత్రపతులెప్పు, డును సీదగములేని◆యానఘాఘగు
గీ. లౌర వీరన వీరన◆యైకపరులు, వలులుదురువీఁట బుష్పస◆ద్వంశ్యులగుటఁ
గువలయాధారకమలాను◆గుణవిహార, సారసౌజన్యధరులు రా◆జన్యవరులు. 213

వసుచరిత్రము, ఆ 1 పద్య 98.

శా. నానాయుద్ధవిహారశూరులు గుణా◆నందద్జయశ్రీసఖాం
కానూనభ్రమదాయుధప్రణకిణో◆దంచచ్ఛరీరుల్ సదా
దానప్రౌఢియశోవిశేషజిత వాం◆దారుల్ గభీరుల్ మహా
మానాధారులు రాకుమారు లతిభూ◆మన్ మింతురవ్వీటిలోన్. 214

కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 119.

ఉ. పుట్టిననాటనుండియును◆బుణ్యులు సత్ఫలమొందునంతకున్
బట్టినకార్యమీశ్వరుఁడు ◆ పట్టిన నీనిదృఢప్రతిజ్ఞులే
పట్టున ధర్మములువ్వడని◆ప్రాజ్ఞులకౌక్ జ్ఞులపాలిపేలుపుం

జెట్టులు పోరనైదుపది♦సేయని శూరులు వీటిరానుతుల్. 215

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 110.

సీ. గురుతరార్యామోద♦కర నిరూఢి వహించి, నిరతశౌర్యాసంగ♦గరిమఁగాంచి
ధర్మరక్షణకళా♦ధరసమున్నతిఁ జెంది, దివదినాభ్యుదయప్ర♦వర్తనల నొంది
దీర్ణనానాసద్యు♦తిపరిచారతమించి, ద్విజరాజపోషణ♦ధృతిఁ జరించి
యతిదుర్నిరీక్ష్యభా♦సిత తేజమునఁ బొల్చి, పంకపరిభంజన♦పరితిభఁ దాల్చి
గీ. రాజనమ్మున మీఱి వి♦భ్రాజమాన, కరసముద్దండమండలా♦గ్రప్రభిన్న
పరతమస్తోములగుచు నే♦ర్పఱ్ఱినమున, దనరుదురు వేడ్క రాజమా♦ర్తండు లబల.

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 2 పద్య 174.

ఉ. రాజులు కాంతియందు రతి♦రాజులు రూపమునందు వాహినీ
రాజులు దానమందు మృగ♦రాజులు విక్రమకేళియందు గో
రాజులు భోగమందు దిన♦రాజులు సంతతతేజమందు రా
రాజులు మానమందు నగ♦రమ్మున రాజకుమారు లందఱున్. 217

మొల్లరామాయణము, బాల. పద్య 35.

గీ. బాహాసంపదంబు ధారుణీ♦సద్మముఖికి, విజయలక్ష్మికి శాతాసి♦విడిదిఁజేసి
సాహసంపాప్తకీర్తి♦దిగంతిములకుఁ, బనిచిరఁట నెన్నఁదగునెత♦త్పార్థివులను.

సుదక్షిణాపరిణయము. ఆ 1 పద్య 81.

సీ. గురుబుధపరిముఖులం♦గరుణించి పేరితిచేఁ, బర కుజన్మచయంబు♦నుఱుముఁజేసి
దక్షిణనాయక♦త్వమునఁ బెంపువహించి, కర్పూరాధికసమా♦ఖ్యను జెలంగి
వాహినీజీవనా♦వనరూఢిఁ బెంపొంది, దాక్షిణ్యమహిమ నెం♦తయును వెలసి
కరమొప్ప రాజశే♦ఖర మైత్రి పచరించి, యతులసత్యాధ్యత♦నమరి జిష్ణు
గీ. లనఁగ శుచులన సమవర్తు♦లనఁగ బుణ్య, జనులనంగను భువనపు♦లనఁగ గంధ
వహులనఁగ శ్రీదులనఁగస♦ర్వజ్ఞులనఁగ, బొలుతురప్పురపుప్పవ♦త్కులజన్మపులు.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 17.

ఉ. హైమకరార్కవంశభవు♦లప్పురిరాకొమరుల్ పరాక్రమో
ద్దాములు వారు బాహుబల♦దర్పమునం బగఁ బూనిరేని ను
(త్రామునినైన పేర)ల సమ♦రంబునఁ బిల్తురు దానవైఖరిన్
హేమనగేంద్రమెక్కనిక♦యిత్తురు కైవస మై చెలంగినన్. 220

విప్రనారాయణచరిత్రము, ఆ 2 పద్య 10.

ఉ. శత్రుబలచ్ఛిదాచణులు♦శౌర్యసరప్రథసత్త్వభూతికిం
బాత్రులు దివ్యకల్పులస♦మగ్రమహాహవభాగసద్యముల్
మిత్రసుభోదయాశయస♦మీహితసుస్థితిచేఁ బవిత్రస
ద్గోత్రులు దూరితాహితభయ♦కోటులు బొల్తురిలేంద్రులప్పురిన్. 221

ముకుందవిలాసము, ఆ 1 పద్య 116.

క. రాజులయివచ్చు నృపులప, రాజులపదళింతురతిర♦యంబునబలువా
రాజుల నపరాజుల నయ, రాజులఁ దరహాసె యచట♦రాజులఁబొగడన్. 222

రాజవాహనవిజయము, ఆ 1 పద్య 49.

సీ. వేరంపుఁ బరునికి♦ వెన్నిచ్చె ననికాని, ఘనుఁడు దధీచియొ♦క్కరుఁడె సాటి
నెఱసైన మగతనం♦బఱఁగొఱంతనికాని, కనకాద్రి ధన్వుఁ డొ♦క్కరుఁడె సాటి
గణుతించుచోఁ గళం♦కముఁ జెందెననికాని, కమలాభియాతియొ♦క్కరుఁడెసాటి
ప్రతిదినంబును భంగ♦పాటొందుననికాని, కన్నిధిస్వామి యొ♦క్కరుఁడెసాటి
గీ. కాని యితరులు సరిగారు♦దానశూరు, లతుల విక్రము లకలంకు♦లతిగభీరు
లగుచు వెలసిన రూపజి♦తార్థిపుత్రి, మారులకుఁ బురిరాజకు♦మారులకును. 223

నలచరిత్రము, సిరి–న. ఆ 1 పద్య 20.

సీ. కమ్మిరయొంటరిగాని♦దొమ్మినొంచు యశంబు, బైటిపల్లెలుగూల్చు♦బలిమి కలిమి
అనిఁ బాఱుపోతురా♦తునడంచి కొనుగెల్పు, పాలపాపనిఁదాఁచు♦ప్రాభవంబు
సూనాస్త్రుఁ దెగటార్చఁ♦జూచినవిక్రమం, బంధకుఁడునుమా బా♦వాతిశయము
బొడ్డువీడనిబిడ్డ♦పుసుకఁ ద్రెంచినలావు, మొగపుఁ గేల్ దానిపైఁ♦దెగిన పెంపు
గీ. మహిని నక్షత్రవరశిఖా♦మణితఁ దెలుప, రాజశేఖరనామమ♦గ్రంబెతనకు
ననుచు నగునిండుమగఁటిమి♦హరుననింద్య, జన్యసమితియప్సరము రా♦జన్యసమితి.

చంద్రాంగదచరిత్రము, అ 1 పద్య 20.

గీ. కలుకుఁ జూపక వ్రంతలు♦గనక నెత్త, ములఁబొరలు పెనుఁబాముల♦మొగినలుగక
వేల్పుదొరకైన వెఱవక♦వెలయునచటి, పుడమిదాలుపుగమి హెచ్చు♦పొగడనరిది.

అచ్చతెలుఁగురామాయణము, బాల. పద్య 40.

సీ. బుధవత్సలులు కళా♦పూర్ణులు పరచక్ర, హరణులు కువలయా♦హ్లాదకరులు
వసుసమన్వితులు స♦ర్వజ్ఞశిరోమణుల్, శుభలక్షణులు పరి♦శుద్ధమతులు
సహజలక్ష్మీకుల♦స్తిమితతమస్కులు. మండలప్రభులు స♦న్మార్గచరులు
మిత్రానుకూలురు♦గోత్రాభ్యుదయులు నై, వాత్మకు లోషధీ♦శ్వరులు సుప్రి
గీ. సన్నతాభ్యాసవ్రతులు ప్రకా♦శాతపశీన, చతురు లతిశీతలప్రసన్నచు బునగ్రి

మోహనాకారరేఖాస♦ముల్లసితులు, రాజు లలరుదు రప్పుర♦రాజమునను. 226

రసికజనమనోభిరామము, ఆ 1 పద్య 43.

సీ. ఒమ్మైన బహుపశుగో♦త్రమ్ములుదొరిబ్బిన, బొమ్ములఁ గాయమ్ము♦లెమ్మెనిమాఱు
దండెమ్ములోసిన♦కండెమ్ముల భుజా, కొండమ్ములను సాన♦కత్తులమర
గాటంపు వీఁకన♦దాటైన మేనుల, యజహానిగెనికల్♦హారుప్రమాఱు
వికటారి వీరుల♦ప్రకటాహమికమాన్సు, చికటారిపాడసికల్♦చెన్నుమిగుల
గీ. హల్లకద్యుతి చెంగావి♦చల్లడాలు, డాలుమీఱిన వెలిపచ్చ♦డాలు నమర
నమరనాయకవిభవ ని♦రాకులంబు, రాకులంబు చరించు నా♦రాజధాని. 227

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 16.

మ. అరినిర్భేదనశక్తి సత్వధచర♦త్యౌర్యాఢిలోకైక ను
స్థిరసోమాబ్జసమాఖ్యభూరిసుమన♦శ్శ్రేణీమనోమోద కృ
ద్వరసంపూర్ణకళాప్తత స్ఫువలయో♦త్సాహప్రధానం నం
బురరాజంబున రాజమండలము పో♦ల్పుంగాంచు నత్యున్నతిన్. 228

విజయనందనవిలాసము, ఆ 1.

సీ. చక్రిములకుఁ గీడు♦సలుపనిరాజులు, దివిరిసత్తముల బే♦దింపని యిను
లిలఁగుభృత్తులకువే♦న్నినిమూర్మిపతులు, గోత్రివర్గముబల్మిఁ♦గూల్పనిందు
లరికి మార్మొముగా♦నట్టిప్రారుషసింహు, లనయంబువూలనుం♦తనిను పోశు
లోకనిదాఁపునఁజేర♦నోపనిక్రీదులు, పుణ్యాంబుఁఎప్పని♦పుణ్యజను
గీ. నౌర వీరన వీరన♦యైకపరులు, పరగుదురు పురి శుచిభాను♦వంశులగుటఁ
గువలయానందసంధాయి♦గురుతమోప, సరణ నైపుణ్యవిభులు రా♦జన్యవిభులు. 229

బిల్హణీయము, ఆ 1 పద్య 30.

సీ. సముదీర్ణచంద్రహా♦స కళావినోదముల్, సుఖములందును రణో♦న్ముఖములందు
ధర్మగుణానుసం♦ధానతాచతురతల్, శయములందును హృదా♦శయములందు
బుధగురు చక్రావ♦నఘనీతిచిహ్నంబు, లాఖ్యలందు నిజాన్వ♦యాఖ్యలందుఁ
బ్రకటపంచానన♦ప్రక్రియావిభవముల్, భటులందుఁ విక్రమా♦టులయందు
గీ. వెలయ వెలయుదు రనివార్య♦వీర్యశౌర్య, [illegible] కా♦ర్యతుర్య
ధుర్యులైనట్టి బాహుజ♦వర్యులెపుడు. [illegible] నప్పుర♦వరమునందు.

అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 64.

సీ. పౌరుషంబుకొఱంత♦పౌరవిరోధంబుఁ, గలుగ దీ రాజశే♦ఖరులయందుఁ
బక్షపాతంబుస్వ♦భావకారిన్యంబు, పొరయ దీ గోత్రాధి♦పతులయందు

నోరుదండనిలిచియే♦యుటనై రిధాటికి, విముఖమూ లెఱుఁగమి♦విజయులందు
సత్కళామిత్రత ♦శత్రువుడలచూప, నిచ్చటఁజూడమి♦యినులయందు
గీ. ననుచు జనులెంచ మఱియుఁగ♦ళ్యాణగృహని, వానులైనిత్యధర్మవి♦లాసులై య
నంత రాయభోగిష్ఠులై ♦యమితవాహ, వంతులై బాహుజులు ప్రవ♦ర్తింతురచట.

కవిరాజమనోరంజనము, ఆ 1.

క. పుడమిం బోఱియలు దూఱెడు, పిడుగులు, నడవులనెడాఁగు♦బెబ్బులి, [illegible]లం
దడఁగెడు సింహము సరియే, వడిగలతనమునను రాచ♦వారికి వీటన్. 232

కవిజనరంజనము, ఆ 1 పద్య 10.

గీ. రాజరాజును హరిరాజు♦రాజుహరుని, హరిని హరిరాజు నిరసింతు♦రచటిరాజు
లరయ ధనవిక్రమంబుల♦నందమునను, శౌర్య తేజోబలంబుల ♦ జగతిలోన. 233

కవిచకోరచంద్రోదయము, ఆ 1.

సీ. నవసుధావసుదీప్తి♦నానాటఁ గనుఁగాక, వసుధావసుప్రాప్తి♦నెసఁగునొక్క
రాకరాజికళాప్తి♦రాగిల్లుఁగాకవే, వేగపూర్ణకళాప్తి♦నాగునొక్క
పగలైనవెల్వెలఁ♦బాఱి నారులనేచు, గాకనైరులనేచఁ♦గ్రాలునొక్క
కువలయంబులకుఁ జే♦కూర్చుగాక సువర్ణ, వలయంబులకుఁగూర్చ♦నలరునొక్క
గీ. పాసఁగదీనులఁబొంగింపఁ♦బొలుచుఁగాక,దీనులనుబొంగఁజేయంగఁ♦దివురునొక్కొ
విధునకేటికి రాజని♦విధివిధించె, నామ మనుచును నగుదురా ♦ నగరినృపులు. 234

రఘురామచరిత్రము, ఆ 1 పద్య 46.

ఉ. రాజకుమారు లగ్ర్యమతి♦రాజకుమారులు భోగసత్కళా
రాజకుమారు లర్థనిధి♦రాజకుమారులు వీర్యపార్వతీ
రాజకుమారు లర్థిరుచి♦రాజకుమారులు రూపభార్గవీ
రాజకుమారు లాస్యజల♦రాజకుమారులు బోల్తు రప్పురిన్. 235

నరసభూపాలరాజీయము, ఆ 1.

సీ. సమదారిబలభిదా♦చణులై మహాహవ, భాగసద్యములౌచుఁ♦బరిఢవిల్లి
యనుజాతశౌర్యాప్త♦ఘనతరైశ్వర్యులై, దివ్యకల్పులగుచుఁ♦దేజరిల్లి
గురుహితార్థప్రదా♦నరతులై వరమేఘ, రమణీయహయులౌచు♦రమణకెక్కి
సకలస్తుతపవిత్ర♦సద్గోత్రులైపాలి, తాఖిలవిబుధులై♦యతిశయిల్లి
గీ. స్థిరసుధర్మాధిగతులయి♦చిరవినోద, కర సదారంభులగుచు భా♦స్వరతఁదనరి
సారతరభోగతతయశ♦స్సాంద్రులగుచు,నింద్రులననొప్పుచుంద్రురా♦జేంద్రులచట.

భద్రాపరిణయము, ఆ 1 పద్య 107.

సీ. చెవులేకన్నులుగాక♦దవుసేలదాల్పరుల్, పలునాలుకలులేని♦పజదోరలాకో
పగవానిఁగనిపాటి♦బలుకొండకలుగున, డాఁగనిపసిఁడిపు♦ట్టంపుదాల్పు
లొగిఁబగల్ సేయని♦జగముచుట్టంబులు, నడకఁ దప్పనియట్టి♦పుడమిదాల్పు
లొక్కనిఁజేరని♦రొక్కంపుటొడయండ్లు, నుఱిక్కిమైమఱవని♦చక్కనయ్య
గీ. లౌరయని యెల్లవారును♦నలరుచుండ, నలరుచుందురు తద్దయు♦బలిమికలిమి
నాడితప్పక సరిలేని♦పాడిగలిగి, కోమటి పాయంపు సెఱరాచ♦కోమరులచట. 237
రసికజనమనోరంజనము, ఆ 1 పద్య 41.

వైశ్యులు.

క. రత్నాకరమై జలనిధి, రత్నము లీ నేర దేటి♦రత్నాకరమా
రత్నములఁ గొనుదు రిత్తురు, రత్నాకరజయులువైశ్య♦రత్నములు పురిన్ 238
భాగవతము, స్కం 10 పూర్వ. పద్య 1603.

క. ధనదులు పుణ్యజనేశులు, ననవరతశివాభినంది♦తాత్ములు నరవా
హనులు నిధిపతులు దార, య్యనఘ గారు కుబేరు లచట♦నుండెడు వైశ్యుల్. 239
శ్రీరంగమహాత్మ్యము, భైర. క. ఆ 4 పద్య 1012.

శా. దంభోపేతవితీర్ణతోయములర♦ధ్యందోట్టహట్టస్థిత
స్తంభంబుల్చిగురించు చున్నవి యనన్♦సర్మైక నిత్యార్జన
స్సంభూతంబగు పైఁడికోటికొకమై♦నానాఁటికిన్ హెచ్చు చ
య్యంభోధావళిఁ గప్పు కేతువుల వై♦శ్యశ్రేణి పొల్చున్పురిన్. 240
ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 26.

క. ఇచ్చెదనని సురశైలము, దెచ్చియు శోధించి విలువఁ♦దీర్పఁగఁ నడుగన్
బుచ్చుకొనఁ దిరుగ నమ్మఁగ, నచ్చటఁ గల వైశ్యులందు♦నధముఁడె చాలున్ 241
నిరంకుశోపాఖ్యానము, ఆ 1 పద్య 48.

ఉ. లేకి నిధివ్రజంబు లవ♦లేశము కాంచనభూధరంబు ర
... రత్నరాను లడి♦గంట్లు మరున్మణికామధున్సురా

నో౯ాహముల్ క్రియోచితవి♦నూతనవస్తువు లిట్టివట్టి వ
న్యాకులకంధరాని పుర♦వైశ్యుల సంపద లెన్ని చూపుచోన్. 242

కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 11.

మ. తనవిత్తంబులమొత్తముల్ నవతఁజెం♦దన్ గిన్నరాహ్లాదియై
తనమిత్రుండు దిగంబరత్వ మెనయన్♦దానుత్తరాశాస్థితిన్
గనువాఁడై యలకానిరూఢిఁ దగిలెన్♦గా శ్రీదుఁడేల్గౌ నటం
చనయంబుం ధననాథు మెచ్చరు కిరా♦టాగ్రేసరుల్ తత్పురిన్. 243

ఇందుమతీపరిణయము, కుమా-ధూ. ఆ 1 పద్య 147.

క. ఏలా సృష్టికిఁ బ్రతియనఁ, గా లోఁగిరి గాక రజత♦కాంచనమణులం
గైలాస మేరు రోహణ, శైలములకు మాఱుసేయఁ♦జాలరె వైశ్యుల్. 244

కకుత్స్థవిజయము, ఆ 1 పద్య 128.

ఉ. చెలిపులిగూరుమానుపని ♦ శ్రీదుని గాదని మిత్రి నక్షయో
[illegible] చేయ మిత్రవను♦సంపదకైన ఘనావరోధమున్
[illegible] చేయ నేర్తురు ను♦ణీవిపణీతపనీయరాశి పే
[illegible] టిల♦సప్తవ్రజకోటిఁ బురీ కిరాటకుల్. 245

వసుచరిత్రము, ఆ 1 పద్య 99.

చ. తమతమపెద్దవారు మును♦దాఁచిన ద్రవ్యము లున్న యట్ల యుం
డ మితము లేక యెప్పుడు ధ♦నంబులు దారు గడించి యుర్వి ని
త్యము నమితంబుగా నవని♦ధానములున్పుచు నప్పురంబులో
నమరెడు కోమటుల్ నగుదు♦రల్ల కుబేరు నిధీశ్వరత్వమున్. 246

కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 120.

గీ. బలయు రత్నాకరములు సం♦చులుగఁజేసి, పొదివినిధులెల్లగొనిసంచి♦మొదలుచేసి
బేరమాడెడిపాటి యు♦దారలక్ష్మి, బచ్చు లప్పురి నున్నారు♦పెచ్చుపెరిగి.

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 111.

చ. అనవరతంబు నెచ్చెలి ది♦గంబరియై భికిరంబు లెత్తఁ దా
ధనదుఁడ నంచు నెక్కు నొక♦తట్టువయైనను లేక మానిసిన్
బనిగొనెఁ గల్మి కల్మికిది♦మార్గము గాదని యెంచి మించి కై
కొనరు కుబేరు మేటిధన♦కోటిని మీటగు నట్టి కోమటుల్. 248

[illegible]మాహాత్మ్యము, ఆ 2 పద్య 175.

సీ. తగ దానవిఖ్యాతి ♦ ధరఁ గుబేరులు గాని, సతతాంగకుష్ఠపీ♦డితులు గారు
నిర్మలసత్కీర్తి♦ధర్మసూనులు గాని. చర్చింప ననృతభా♦షకులు గారు
ప్రకట విభూతి సౌ♦భాగ్యరుద్రులు గాని, వసుధపై రోషవ♦నసులు గారు
కమనీయ గాంభీర్య♦ఘనసముద్రులు గాని, యతులిత భంగసం♦గతులు గారు
గీ. వర్తకులు గాని పశులు లే♦వరుసఁ గారు, భోగులే కాని పాము తె♦ప్పలును గారు
సరసులే గాని కొలఁకుల♦జాడ గారు, పన్నె కెక్కిన యప్పురి♦వైశ్యులెల్ల. 249

మొల్లరామాయణము, బాల-పద్య 36.

మ. వలెనన్న న్వెలయిచ్చి కొంద్రు మారజి♦ద్వక్షస్థలీరత్నముం
బులి జున్నైనియు నమ్మఁజూప్రదురు త♦ప్పుల్వట్టి చేహారమే
వలన న్నేరఁ డటంచుఁ బల్కుదురు స♦ర్వజ్ఞాప్తునిం దత్పురిన్
గలిమిం బేరెలమిం దలిర్చిన వణి♦గ్వర్యుల్ యశోధుర్యులై. 250

సుదక్షిణాపరిణయము, ఆ 1 పద్య 82.

ఉ. శ్రీదుఁడు పెట్టికిం జెలిమిఁ♦జేసినఁ దానొక రాజశేఖరున్
శ్రీదునిఁ జేయలేఁడు తమి♦చెల్మి ననేకులు రాజశేఖరుల్
శ్రీదునియింటి శ్రీగలుగ ♦ శ్రీపతు లైరి యటంచు శ్రీదుని
న్మేదుర భాగ్యసంపదల ♦ మెచ్చరు మేటికిరాటు లప్పురిన్. 251

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 18.

క. పటుబుద్ధిని నేర్చెను ద,త్కటకస్థకిరాటవరుల ♦ కట్టడ ధనదుం
డెటువలె నయ్యెను యక్షుం, డటు తాను మనుష్యధర్ముఁ♦ డటు గాకున్నన్.

విప్రనారాయణచరిత్రము, ఆ 2 పద్య 11.

ఉ. మున్నిజపూర్వలోకు లల♦ముల్ దిని యుండఁగ నొక్కదిక్కుగా
నెన్నికఁ గొన్ని తానె ఘటి♦యించి యవిన్నపతం ఘటించనై
యున్న గుబేరుఁ బేరుకొన♦ రూర నవాహిక లాభసిద్ధిమా
ద్యన్నిధిమద్విహారులు ని♦హారులు ముత్తరముం దిరంబుగన్. 253

ముకుందవిలాసము, ఆ 1 పద్య 117.

క. కపటిగదా ధనపతి స్వారపుసంపదఁ దన్ను మించె♦రా యని పురి వై
శ్యపటలిఁ గనుఁగొని యోర్వక, యెపుడుం దన యలక విడువఁ♦డేమని చెప్పన్.

నలచరిత్రము, ఆ 1 పద్య 203.

సీ. ఇల్లు మంచము లేక ♦ నెల్లిపైఁ దేలాడ, శ్రీనాథుఁ డౌట వా♦సింప నేల
కడలిచ్చు మేస్తుక ♦ కడుపుఁ బోసికొనంగ, నైశ్వర్యసంతుఁ డౌ♦టనుగ నేల

తిరిపెంపుఁ జెరగంటి♦దొరపంచ పసియింప, ద్రవిణాధిపతియాట ♦ పడప నేల
యప్పులవార్మోచి♦యడ్డగింపుల నుండ, సిరిఁ గన్నవాఁడౌటఁ ♦ జెప్ప నేల
గీ. ననుచుఁ బకపకఁ బ్రహసించు♦నతులమహిమ, హరిహరకు బేరనిమ్నగా♦వరుల నెప్డు
డొచ్చములులేని సంపద ♦ నుల్లసిల్లి, వీట విహరించు మేటి కి♦రాటకోటి. 255

చంద్రాంగదచరిత్రము, ఆ 1 పద్య 23.

గీ. తనకుఁ దొమ్మిది పాతరల్ ♦ధనము గలద, టంచు జక్కుల ఱేఁడు గ♦ర్వించుఁగాని
లెక్క యిడరాని రొక్కంబు♦లీడు లేని, కొలుచు గలవెన్న నవ్వీటి♦కోమటులకు.

రసికజనమనోభిరామము, ఆ 1 పద్య 44.

గీ. ధనము బుధులకు నిడి పేరుఁ♦గనిన మేము, ధనదులము గాక యొకమూలఁ♦దనధనంబు
దాఁచుకొనెడుకు బేరుఁడే♦ధనదుఁడంచుఁ, గేరుదురు మాటికవ్వీటి♦యూరుభవులు.

సుభద్రాపరిణయము, ఆ 1 పద్య 39.

ఉ. నిచ్చలమైన కెంపులను ♦ నీలమణుల్ వరమౌక్తికంబులన్
పచ్చలు పుష్యరాగములు ♦ వజ్రములుం బగడాలు తూములన్
హెచ్చుగఁ గొల్తురెప్పుడు ధ♦నేశునిధుల్ దమ యప్పు వడ్డికిన్
వచ్చిన నొచ్చమెంతనుచు ♦ నవ్వుదు రప్పురి లోని కోమటుల్. 258

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 18.

శా. వాణిజ్యంబొనరించునో ద్విజుఁడు దు♦ర్వ్యాసస్థితిన్ వేడినన్
మాణిక్యావసురత్నముల్ బలులుగా♦మధ్యాహ్నపర్యంతమున్
పాణిం దాలిచి వేడ్కతో నిడుదురో♦భాస్వత్కృపాశీలురై
నాణెంబైన కిరాటకుల్ పురములో♦నన్ మేటిసంపన్నులై. 259

ఒడయనంబివిలాసము, ఆ 1 పద్య 20.

మ. ఒకశంఖంబునఁ బొంగు నర్థపతి యు♦ద్యోగంబు దామున్ భజిం
పక రత్నాకరుతోడి సఖ్యమునకుం♦బాటించి సంఖ్యాధిక
ప్రకటార్థాఢ్యతచేఁ జెలంగి బహుమి♦త్రప్రాభవా సిద్ధరూ
పక సంపద్విభవంబుఁ గాంతురు పురిన్♦వైశ్యోత్తముల్ వేడుకన్. 260

విల్హణీయము, ఆ 1 పద్య 31.

సీ. తనలోని రత్నసం♦తతు లధోగతిపాలు, పఱచుకోఁడేని సా♦గరుఁడు సాటి
తన మూలధనముకుఁ♦బగిన లాభము గూర్చు, కొనెనేని ధననాయ♦కుండు సాటి
తనకున్న బంగార♦మనువక్కఁజలకియ్యఁ, జాలినఁ గాంచనా♦చలము సాటి
తన మహత్త్వమునకు♦నెనయైన భోగాను, భవముండెనేని గి♦ల్పకము సాటి

గీ. గాని యితరులు తాదృశుల్♦గారనంగ, నర్థసంపదతోఁడ వి♦ఖ్యాత సుకృత
సంపద లనంతములుగాఁగ♦సంగ్రహించు, వైశ్యు లుండుదు రప్పుర♦వరమునందు.
అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 65.

మ. తమకుంజాలిన వర్తకంబున నిచే♦తం గామినో శంఖప
ద్మమహాపద్మము లక్షపున్ విడిచి శ్రే♦షున్ దప్పురీవైశ్యస
త్తములం జేసె ననంగ శంఖములు ప♦ద్మంబుల్ మహాపద్మముల్
పరిమితార్థంబుల వృద్ధిఁ బొంది సిరులన్♦భాసిల్లుఁ దద్గేహముల్. 262
కవిరాజమనోరంజనము, ఆ 1.

మ. అల వీటన్నెలకొన్న వైశ్యు లుపలా♦భాపేక్ష ద్వీపాంతరం
బులకుం బోయి సువస్తురత్ననికరం♦బుల్ నావలం దెచ్చుచోఁ
జెలువొప్ప న్వొలిదీవి కేఁగి కొని ల♦క్ష్మిం దెచ్చుటంజేసి వా
రలయిండ్లం గమలాదఘూటి తిరమై♦రాజిల్లు నెల్లప్పుడున్. 263
రామేశ్వరమాహాత్మ్యము, ఆ 5 పద్య 20.

చ. కనకము ఓచ్చుమెత్తు చెలి♦కానికి నీయఁగలేని లోభికిన్
ధనదసమాఖ్య చొప్పడునె♦ తన్నిధు లెన్నఁగ నాలుమూఁడునై
పనులకు రావటంచు ధన♦పాలుని మెచ్చరు మిత్రి బంధు స
జ్జనుల నుదాత్తవిత్తనిధి♦శాలులఁ జేతురు వైశ్యు లప్పురిన్. రామవిలాసము, ఆ1.

క. ఆర్యాగ్రిణులు నుతింప న, హార్యాగ్రిణిఁ శ్రేణిసేయ♦నగు భాండములన్
యార్యావతిసఖు నెంతు ర, వార్యమహిమ నప్పురాఢ్య♦వాస మహార్యుల్. 265
కవిచకోరచంద్రోదయము, ఆ 1.

క. పులిజున్ను వలచి వచ్చినఁ, గల దందురు నప్పురమునఁ♦గల వైశ్యతతుల్
వెలయ ధనదుండు వ్రాసిన, నలబుూపత్త్రిములె కలవు♦నమ్మగృహములన్. 266
చంద్రదేవోపాఖ్యానము, ఆ 1.

ఉ. తొమ్మిదివోట్ల ద్రవ్యములు♦తోరముగా నిలనుంచి యాశపైఁ
గ్రిమ్మనబుద్ధి వెండిమలఁ♦గాపరియై ఘనుకన్ గరించు భూ
తమ్ముల కునికిన్ దగు హి♦తంబు లొనర్చెడి కుచ్చితంపు బే
రమ్ములవాఁ డదెంతని పు♦రమ్మున నొప్పుదు రార్యు లీడ్యులై. 267
భార్గవపురాణము, ఆ 8.

చ. మునుదనపూర్వ లాకులల♦ముల్ దిని కాలము పుచ్చుచుండ మై
కొని యొకదిక్కునన్ నవతఁ♦గొన్ని నిధుల్ సమకూర్చు కొంచు ని

ట్లొనరు కుబేరుఁ బేరుకొన•కుందురు బేరులు పట్టనంబునం
దనిశనవాధికార్థనిధు•లంచిత దానకలాకళానిధుల్. 268

భద్రాపరిణయము, ఆ 1 పద్య 108.

చ. కలచెలిబిచ్చ మెత్తుకొనఁ•గాఁగనియోరిచి యున్నయూరునుం
గులికెడుదాయపాల్వఱచి•కొండలపాలయి మూలఁబడ్డ జ
క్కులదొర దూఱి వీటఁగల•కోమటు లొప్పుదురెల్ల నెచ్చెలుల్
కలుములనొప్ప నిల్లుకద•లంబనిలేకకడింది పేరునన్. 269

రసికజనమనోరంజనము, ఆ 1 పద్య 42.



శూద్రులు.

—:o:—

సీ. నృపులపదహాలరేఖల • కెల్ల మా భుజాగ్రహాలరేఖలే మూల • మనుచుఁ గోటి
కొండలుగ ధాన్యరాసులు • పండ వీట, సుజనభజనైకవిఖ్యాతి • శూద్రజాతి.

ఆముక్తమాల్యద, ఆ 2. పద్య 27

ఉ. హృద్రమణీయవారిజద•రీభ్రమరీభవధీశు లప్పురీ
శూద్రులు విప్రభక్తిజయ•శోభల భద్రులు జన్యరంగసౌ
భద్రులు ధైర్యనిర్జితసు•పర్వమహీధ్రులు దాతృతానిలిం
పద్రులు సర్వసస్యబల•భద్రులు బొల్తురు సద్గుణోన్నతిన్. 271

కృష్ణరాయవిజయము, ఆ 1 పద్య 50.

మ. హరిపాదోద్భవు లామహాబలులు సాం•ద్రామోదవత్ప్రౌఢిఁ ద
త్సరయూవార్లహరీప్రసారణుల కే•దారప్రదేశంబులన్
సరసారామపరంపరల్ మెలఁగుచో • సంపెంగలున్ బుప్పమం
జరు(లందందు)ల రాసులై మెఱయు టా•శ్చర్యంబె యాప్రోలునన్. 27

ఇందుమతీపరిణయము, (కుమా. ధూ.) ఆ 1 పద్య 148.

సీ. ఓర్వ్రనాఁగలిఁ గూర్చి • యొకకొండప్రయెత్తిన, ఫణిరాజుతలగుట్టు•బయలుపడదె
మానయించి కుఱుగాడె•ములలోన వేసిన, జమునిమంతకు వెన్ను•సందుపడదె

అద్దినేఁతకుఁజొచ్చి♦నపుడున్నదివితోఁ, బైయాఱుదీవులు ♦ పైరుగావె
యీఁగి చేయాఁగిన ♦ బ్రోఁగైనపంటకు, జగములన్నియుఁ గడుఁ♦జాలుఁగావె
ఆ. యొరుల నొడలు నలయఁ ♦ జొరరు గా కటు సేయ, నేలయనుచుఁ దగిన♦ నేలవలవ
నన్నివస్తువులు సెల♦గనిపించుఁద్రైలోక్య,భద్రకరులు వీటి♦శూద్రవరులు. 273

కకుత్స్థవిజయము, ఆ 1 పద్య 129.

మ. బలిచూడామణు లందు విష్ణుపదజుల్ ♦ వాటించుధాన్యంపుఁది
ప్పలు చంద్రామృతసాంద్రసేకమునఁ బై♦పైమోను లెత్తంగఁ ద
త్కలమాంకూరము మేయుచున్న నెలజిం♦కన్ సారెవారించువా
రల తోఁబుట్టువు గంగ పద్మముఖని♦ర్యద్భృంగ నాదార్భటిన్. 274

వసుచరిత్రము, ఆ 1 పద్య 100.

క. ద్విజులను శాస్త్రనియుక్తిని, భజియింపుచు నిండ్ల సకల♦భాగ్యవిభవ మ
క్కజమై తనర సుఖింతురు, సుజనులు తత్పురములోని ♦ శూద్రులు నెమ్మిన్.

కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 121.

గీ. శ్రీకరవ్యాప్తి నుద్యత్ప్రసిద్ధిఁ గాంచి, విబుధలోకైకసేవాభి♦వృద్ధి మించి
పుట్టినిల్లైన హరిపదాంబుజము వోలి, సొంపు వహియించు నవ్వీటి♦శూద్రకులము.

చ. హరిపదసేవఁ జెంది విబు♦ధాశ్రయవిశ్రుతజీవనస్థితిన్
దిరమయి నిర్మలాశయ మ♦నింద్యతమై తనరార సత్కవీ
శ్వరనుతయైనవాహిని య♦జస్రము లోకములెల్ల నిండ సో
దరియగు గంగతోఁ దొరయుఁ ♦ దత్పురి నాలుగుజాతి యెంతయున్. 277

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 2 పద్య 176-177.

సీ. ఒగి నేరు తలమోచి♦యొంటెద్దుబెట్టుక, శివుఁడు మాతోఁ గృషి♦సేయఁగలఁడె
యొకయావుపాఁడెంత ♦ ప్రకటింప మరలకు, మిగులఁ బాడికి మాకు♦మేరగలదె
మాధాన్యరాసుల ♦ మానంబు లెంచుచో, మేరుమందరములు ♦ మించి చనవె
హలధరులము మేము♦హలధరుండఁటె తాను, ముసలి మానాఁగలి♦మోయఁగలఁడె
గీ. యనుచుఁదమవాసిఁ బ్రకటింతు♦రచటిశూద్రు,లధికబలివర్గసంఘంబు♦ లమితసంఖ్య
ధేనుసముదయ మపరిమి♦మానధాన్య,రాసు లసదృశభవ్యదో♦ర్బలముఁ గలిగి. 278

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 19.

ఆ. వైరివిజయ మగ్ర♦వర్ణత్రయీసేవ, ప్రకటితాచ్యుతైక♦భక్తినిరతి
సత్యగుణముఁ బోలె♦సన్న్యాసులనుబోలెఁ, బురము శూద్రవరులు♦పొలుతురందు.

విప్రనారాయణచరిత్రము, ఆ 2 పద్య 12.

సీ. హరిపదావిర్భూతి♦ నాపహించుటఁ జేసి, హరిపదావిర్భూతి♦నాపహించి
హలధరారూఢిచే♦నతిశయించుటఁజేసి, హలధరారూఢిచే♦నతిశయించి
ప్రద్యుమ్న విస్ఫూర్తిఁ♦బరిఢవించుటఁజేసి, ప్రద్యుమ్నవిస్ఫూర్తిఁ♦బరిఢవించి
సఫలతుర్యోదయాం♦శత గ్రహించుటఁజేసి, సఫలతుర్యోదయాం♦శతగ్రహించి
గీ. నమరసింధువు తోడుగా♦నలరిమనుట, నమరసింధువు తోడుగా♦నలరిమనుచుఁ
దనరు వర్ణత్రయప్రీతిఁ♦గనుచుఁదాన, సార్థవిఖ్యాతి నచటఁ జ♦తుర్థజాతి. 280

ముకుందవిలాసము, ఆ 1 పద్య 118.

చ. పిడుగులలీల వైరితతి♦బిట్టు గలంచి నలంచి పేర్తు రె
య్యెడ నిజధర్మవర్తనల♦నేమరకుండుదు రర్థి సత్త్వమున్
విడువక స్వామికార్యహిత♦వృత్తి వహించి తనర్తు రాత్మలో
నుడుగని దానశీలరతి♦నొప్పుదు రప్పురిలో జఘన్యజుల్. 281

నలచరిత్రము, ఆ 1 పద్య 204.

మ. హల మేప్రొద్దు భుజాగ్రపీఠమునఁ గా♦యల్ గాయఁగా మోఁచి యు
త్కలికం దిమ్మరుఁగాని కానిపొలముం♦దా దున్ని పండించె నే
మొలకుం దెల్లనిబట్టఁ గానమ యినీ♦ముష్టాన్నఁ గల్ దావ్రు నా
హాలియంచు న్నిరసింతు రందు నయభా♦గ్యాకర్షకుల్ కర్షకుల్. 282

సుభద్రాపరిణయము, ఆ 1 పద్య 40.

ఉ. ఏరొక టబ్బె రామునకు♦నెడ్లుపొసంగవు చంద్రమఃకళా
ధారికి నొక్కయెద్దిది వి♦తావిత సీరము లేమిఁ గావునన్
సీరికి నొంటిపోగుకు వి♦శేషములే శివుఁ డాదిభిక్షు వం
చేరులు నెడ్లు గల్గి నుస♦మృద్ధిగఁ బాదెజు లుంటు రప్పురిన్. 283

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 20.

క. హలపాణి యొక్కయేరుం, గలవాడని తెల్లఁజేసి♦కడువేడ్కఁ! బురిన్
గల విష్ణుపాదజావళి, యలరారె సువర్ణయుక్తి♦వ్యవసాయమునన్. 284

బిల్హణీయము, ఆ 1 పద్య 32.

సీ. జన్మస్థలంబు ని♦ర్జరశిఖాకుసుమగం, ధావాసితంబైన♦హరిపదంబు
సైఁదోడు ప్రకట ధూ♦ర్జటిజటామకుటరం, గదభంగ నిజభంగ♦గగనగంగ
ప్రారంభ మఖిలవ♦ర్ణాశ్రమజన తిక్య, గాదిజీవనమైన♦హాలికంబు
స్వాచార మిష్టకా♦మార్థసిద్ధిదమైన, యనిరుద్ధమూర్తియ♦న్యర్చనంబు.

గీ. బుద్ధిబ్రాహ్మణభక్తియు♦భూతదయయు, శాంతమును గల్గిచెలువొందు♦సత్పథంబు
గాఁగ సౌజన్యశీలురై♦కలిమి బలిమిఁ, గలిగిసుఖియింపుదురుశూద్రు♦కులజులందు.
అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 66.

ఉ. అద్రులు ధైర్యవైభవస♦మగ్రత బ్రాహ్మణ సేవచే సదా
భద్రులు బాహుశక్తి బల♦భద్రులు రుద్రమునందభక్తి ని
ర్ణిద్రులు సత్కృపాగుణస♦మృద్ధిసముద్రులు చారుకీర్తిన
క్షుద్రులు శూద్రు లొప్పుదురు♦చూడఁ బురిన్ సుకృతైకముద్రులై. 286
కవిరాజమనోరంజనము, అ 1.

సీ. పారిజాతములు సం♦పాదించితిమి పుష్ప, మంజరుల్ గూర్చుట♦మాకుబరువె
యెలుతీఁగసల్లెలు♦సాధించితిమి చాలఁ, గుసుమముల్ చులుకఁగాఁ♦గూర్పలేమె
కణజముల్నిండ బం♦గారుతీఁగెలుగూర్పఁ, జాలమే మతిముత్తె♦సరులుగూర్ప
నర్థిపరియాగంబు♦లార్జింప నార్జింపఁ, గా నోప మెట్లు గం♦గాజలంబు
గీ. లంచు బహువిధచిత్రధా♦న్యములు గూర్చి, ధరణిసురపూజనవిధావ♦ధానులగుచు
వఱలుచుండుదు రప్పురీ♦వరము నందు, సుగుణమాణిక్యఖనులైన♦శూద్ర జనులు.
కవిజనరంజనము, ఆ 1 పద్య 13.

క. శూద్రు లసమానహాటక, శూద్రులు కోద్రవమసూర♦సుమనాదికరా
శ్యద్రులు ఘనవాహద్విప, భద్రులు గలరందు సుగుణ♦భద్రులు మిగులన్. 288
కవిచకోరచంద్రోదయము, ఆ 1.

గీ. భాస్వదురువర్ణశాలి సం♦ప్రాప్తనిగమ, మాళి సంచారమునుసద్ర♦మాకరప్ర
శస్తకృత్యాంచితంబునై♦శౌరిచరణ, భవ కులంబౌర జనకసం♦పదవహించె. 289
సుమనోమనోభిరంజనము, ఉల్లాస 1 పద్య 84.

క. హలరేఖలు లక్ష్మీకర, విలసనములు బహుళభద్ర♦విభ్రమగతులుం
గలిగి హరిచరణసదృశత, నలరుదు రలఘుబలమొప్ప♦నప్పురి శూద్రుల్. 290
భద్రాపరిణయము, ఆ 1 పద్య 109.

ఆ. తతసమృద్ధిశాలి♦తాస్ఫూర్తిచే నొప్పు, భూరి శూద్రరీతిఁ♦బొలుపు మించి
తతసమృద్ధిశాలి♦తాస్ఫూర్తిచే నొప్పు, భూరి శూద్రరీతి♦పొసఁగుపీట. 291
రామరాయవిలాసము, ఆ 1 పద్య 73.

ఉ. తెల్లనిధాన్యరాశి యొక♦దిక్కునఁ బచ్చని ధాన్యరాశియుం
దెల్లముగాఁగ నొక్కెడసఁ♦దీరిచి లోకుల కున్నవాని నే

కొల్లలుసేయ మున్పటికిఁ♦గొంటలుగాఁదగ వెండి పైఁడినం
చెల్లరు నెల్ల మెచ్చఁదగి♦రెంతయు ధాన్యములం బదోద్భవుల్. 292

భార్గవపురాణము, ఆ 8.

క. అద్రులు ధైర్యంబున బా, లార్కులు సత్కాంతిచేత♦సంచితసుగుణ సౌ
భద్రులు బలసంపదచే, రుద్రులు సమ్భూతి సంపద♦రూఢిగఁ జెలఁగన్. 293

వసభూపాలరాజీయము, ఆ 1.

చ. తెలతెలవోయి కట్టుకొనఁ♦ దెల్లని బట్టయె లేక మందలోఁ
పలఁ దగుద్రాగుఁబోతనుచుఁ♦బల్మరు వెన్నునియున్న నవ్వ మై
చెలువముఁ జీరలున్ సిరులు♦జెన్నెసఁగన్ మరియాడకల్గి య
గ్గలమగువేడ్కఁ బొల్తురటఁ♦గాపుకుమారులు పాఁడిపంటలన్. 294

రసికజనమనోరంజనము, ఆ 1 పద్య 43.

పుష్పలావికలు.



సీ. వెలఁది యీ నీదండ♦వెలయెంత నాదండ, కుసువెలఁబెట్ట నె♦వ్వసతరంబు
కలువతావులు గాన♦మలికదంబకవేణి, కలువతావులు వాడ♦కయ కలుగునె
కడివోదు నాకిమ్ము♦పడఁతి యీ గేదంగి, ననకడివోమి ముం♦దటికిఁజూడు
జాతు లేవంబుజే♦క్షణపద్మినులు సైత, మునున్నయెడ జాతు♦లునికి యరుదె

గీ. యనుచుఁ దొలినుడి నభిలాప♦లెనయమూఁగి, పలుకుతోడనె నర్మగ♦ర్భంబుగాఁగ
నుత్తరముపల్లవశ్రేణి♦కొసఁగు చలరు, లమ్మ్రుదురు పుష్పలావిక♦లప్పురమున. 295

ఆముక్తమాల్యద, అ 2 పద్య 19.

సీ. బాల నీమోమున♦గ్రేలకయున్నె యీ, పద్మముల్ దునిమిన ♦ పాతకంబు
కలకంఠి నీకన్నుఁ♦గవఁ గప్పకున్నె యీ, కువలయసంతతి ♦ కోయు నఘము
కొమ్మ నీమెడఁ జుట్టు♦కొనకున్నె యీపోక, పూఁబొత్తి చిదిమిన ♦ భూరికలుష
మెలనాగ నీపదం♦బులఁ బెన్గకున్నె యీ, పల్లవంబులు గిల్లు♦పాప మొకట

గీ. నని విటాలి నిజాంగమో♦హనత లెంచి, మరులుకొనితక్రిస్తరులుపల్కి♦విరులుకొనఁగ
మొలకనవ్వుల తళుకులు♦ వోలఁగఁ గలిగి, పుష్పలావిక లప్పురిఁ ♦ బొల్తు రెపుడు.

రామాభ్యుదయము, ఆ 1 పద్య 147.

సీ. కరముల కందిచ్చు♦విరులబంతులకంటె, వెడఁదోఁచుచన్నులు ♦ వేడ్కఁ జెనుప
మవ్వంపుఁగొననెత్తు♦పుష్పవెత్తులకంటెఁ, గరమూలరుచిచూడ్కిఁ♦గమిచి తిగువఁ
గోరిన నొసఁగెడు♦కొసరుపుష్పాలకంటె, మొలకనవ్వులు డెంద♦ములఁ గరంప
నిండారు సరముల ♦ నెత్తావిగమికంటె, సుముఖసౌరభములు ♦ చొక్కఁ జెనుప
ఆ. జట్టికాండ్రఁ దమదు♦సరససుందరపిలా, సములచేతఁ బార♦జట్టి గొనుచు
బురమువీథులకును ♦ భూపతుఃప్రాయమై, క్రాలుఁ బుష్పలావి♦కాజనంబు. 297

కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 21.

సీ. చిగురాకుపైఁ గెంపు♦సొగసయ్యొ బింబోష్ఠ, యది ప్రవాళప్రౌఢి ♦ నలరు గాదె
అలులు నీచూపుల ♦ కలరునే చపలాక్షి, పైఁడిగద్దినవాని♦పస యదెంత
గోరంటవిరిగుత్తి ♦ సౌరంటునె లతాంగి, చెప్పఁబో నీకేల ♦ గిల్ల నగునె
ఆననపరిమళం ♦ బమరునే చంద్రాస్య, వలచువారికి లేవె ♦ వలపువిరుల
గీ. టంచు భావార్థగూఢవా♦క్యములు మెఱయ, సరససాంబ్రాణిధూపవా♦సనలవిరులు
విటుల కందిత్తురప్పురి♦వీథులందుఁ, బూలపరులమ్మ ప్రాయంపుఁ♦బూవుఁబోండ్లు.

కృష్ణరాయవిజయము, ఆ 1 పద్య 55.

సీ. కొనఁగోరఁ జనుగొప్ప♦గుత్తులా యెలనాఁగ, కొనఁగోరఁ జనుగొప్ప♦గుత్తు లలరు
కొమ్మ యీలతకూన ♦ కిమ్మైనఁ జెలయెంత, కొమ్మన్నచో లత♦కూన యెంత
పున్నాగసుమనోను♦భూతి గల్గునె యిటఁ, బున్నాగసుమనోను♦భూతి గలదె
చూడవె కలువవని♦చ్చుటకు నేర్పరి కాదు, చూడవె కలువని♦చ్చుటయుఁ గలదె
గీ. అనుచుఁ జాతుర్య మెలయ వి♦టాళికెలమి, నుత్తరములిచ్చు నేర్పుతో♦నొఱపుమీఱి
విరులొసంగెడు పుష్పలా♦వికలు గలరు, భూరివిభవముఁ జెందు న♦త్పురమునందు.

ఇందుమతీపరిణయము, (కుమా. ధూ.) ఆ 1 పద్య 156.

సీ. పూవ్రలసరు లెత్తి ♦ భుజమూలమండలీ, కాంతిచేఁ జంపక♦భ్రాంతిఁ జేసి
విరులఁ గంటిరె యని ♦ వీక్షణంబుల సన్నఁ, గావించి యుత్పల♦కల్మ మొనర్చి
విలువచే మైజారు ♦ విపలించుకాంతిచేఁ, గుందకుట్మలశంకఁ ♦ గుదురుకొల్పి
హస్తాంబుజంబుల ♦ నప్పటిప్పటి కెత్తి, జలజాతవిచికిత్స ♦ సంఘటించి
గీ. యేకజాతిసుమంబుల♦నేకజాతి, కలితసుమనఃకదంబంబు♦గా నొనర్చి

పలచి తఱితీపుఁ బుట్టించి ♦ పిలుతు రర్థి, గట్టి వాలుంబడంతు ల♦ప్పట్టినమున.

తపతీసంవరణోపాఖ్యానము, ఆ 1 పద్య 61.

ఉ. నీవిరిదండ కేమివెల ♦ నీసిగకెంపులడంపడంపకుం
గోవయొ క్రేవయో యెదురు ♦ క్రొవ్విరియర్థముగోవఁ జూసినన్
గ్రేవ ఘటింపఁ గన్నెవిరి♦కెంపుల నింప దరస్మితప్రసూ
నావలి క్రేవ క్రేవమధు♦రాధరబింబశిఖాతటంబునన్. 301

కకుత్స్థవిజయము, ఆ 1 పద్య 133.

సీ. పొన్నపూ వొడి నేల ♦ పొదివితే చెలి యది, పొడమె బర్హివిషైఁ ♦ బొదువవలదె
చెలువ మాటితి వేల ♦ కలువచా లదియుఁ గ,ప్పఁగరాదె మిన్నుల♦బావికడది
మొగడతమ్మల నేల ♦ మూసితే సతి మాయఁ,దిగదె మానసభూని♦ధానము లవి
తరుణి పూరెమ్మ యో♦త్తె వదేల యది హేమ,శిఖరిదాపుది బయ♦ల్వెయఁ దగునె
గీ. యనుచు రసమర్మసరసోక్తు♦లాడునట్టి, జట్టికాండ్రి యుద్ఘోచిత♦సరసవచన
రచనఁ దేల్చుచు వివిధవి♦భ్రమము వఱల, విరులు విలుతురు పుష్పలా♦వికలు వీట.

వసుచరిత్రము, ఆ 1 పద్య 108.

చ. తొలఁకెడుహాసకాంతుల వి♦ధుద్యుతిఁ బోల్చి చకోరమైత్రి జో
కలు మెఱయించుకన్గవల ♦ కల్కితనంబునఁ బుష్పలావికల్
తలఁపులు గొల్లలాడి మగ♦లన్ బ్రమయించి యువవ్రజంబుచే
వెల లధికంబుగాఁ గొనుచు ♦ వేడుక నమ్మిరి పువ్వు లంగడిన్. 303

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 4 పద్య 126.

సీ. కొనుఁ డివె విరులన్నఁ♦గొనవేల నినుఁ జూడ,మరుఁడువు వ్వేడువిరు♦ల్వీరివియనుచు
నీవట్టిమాటల♦కా వచ్చుటన్న న, ల్లేను రా మిది వెల♦యింద మనుచు
నిపుడు మీయిష్టంబు♦ కిం చెప్వె యనిన నా,కవ్వె డాఁచినగుచ్ఛ♦కములె యనుచు
నివి చెల్లకవియమ్మ♦డివిచాలుఁ దలుఁడన్న, నెఱుఁగుదు మిపుడంట♦ మేమనుచు
గీ. పైటవాని నొల్లక తడి♦పాపడలను, బొదివి పెట్టిన యవి దివఁ♦బోవునట్టి
య్యువజనుల దంటమాటల♦ కొప్పి నగుచు, బుష్పలావిక లమ్మిరి ♦ పువ్వు లపుడు.

కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 19.

సీ. ఈవిరు లేవకియి ♦ మ్మొలసాగ కలయంగ, నీవిరు లేదకిన ♦ నిపుడు గలవె
యీసరుల్ బూనిన ♦ నెంతొ వింతయియుండు, నీసరు ల్దెలుపంగ ♦ నెలమి గలదె
యీవిరవాదుల ♦ కేపు జూపెద వేల, యీయలపులకొమ్మ ♦ యేల వచ్చు

... ...

గీ. ననుచుఁ గందువమాటల ♦ నొనర నిటుల, విటులఁ జటులపరివీణత♦వెలయఁ బలికి
తీవు లలరంగఁ దావుల♦తావు లైన, పూవు లమ్మెదు రిమ్మగఁ బువ్వుఁబోండ్లు.

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 2 పద్య 186.

ఉ. తావులపాటలంబులును ♦ దవ్వగుకల్వలు బొండుమల్లెలుం
గావలె నన్న హాసరుచి♦కాముని గన్గొనల న్నటింపఁ గె
మ్మోవులు పాటలల్ తిలక♦ముల్ గల వున్నవి లేవటంచు జా
రావళిఁ గేలిసేయుదు ర♦దంచితమూర్తులు పుష్పలావికల్. 306.

సుదక్షిణాపరిణయము, ఆ 1 పద్య 76.

ఉ. ఉన్నతి మల్లెపూలుఁ గొన♦రో యని పిల్చిన జట్టికాండ్రు సం
పన్నత నేఁగి యెవ్వి యనఁ ♦ బాణితలంబుల నించి చూప నీ
గన్నెఱపూవు లేఁటి కనఁ ♦ గన్గొని నవ్వుల వారిసంశయం
బెన్నుచుఁ దీర్చి పూలు తగ ♦ నిత్తురు తత్పురి పుష్పలావికల్. 307

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 28.

ఉ. ప్రాయపు గాయకుల్ వెలఁ♦బాసి నెగాడగఁ జూడ, 'నేర్పు లౌ
రా యివి! దండ మీఁదఁ గొన♦రం దొరఁకొంటిరి! మంచిసాములే
పో! యటు లైనచో పటిమ♦ముల్ గద మీ కివు డం'చు నవ్వరిన్
గాఁజుతు పూ లమ్ముదురు ♦ కందువమాటలఁ బుష్పలావికల్. 308

విజయవిలాసము, ఆ 1 పద్య 79.

సీ. కైదండ నొసఁగ లె♦క్కలు సేసి పలికెదు, కైదండె నీదు లె♦క్కలకు రాదు
చను గుత్తు లారక ♦ గనుఁగొనఁ దివిరెదు, చను గుత్తు లారక ♦ గనఁ దరంబె
నను నెత్తుకొనువేడ్క ♦ నెనసి మాటాడెదు, నను నెత్తుకొనువేడ్క ♦ నెనయవశమె
నారదచ్ఛదము నా♦నఁగఁ జాలఁ గొసరెదు, నారదచ్ఛదము నా♦నంగ నసదె
గీ. యనుచు దరితీపుఁ బెనుచు నె♦య్యంబు నినుచు, కలికిపలుకులు నేర్పులు♦గులుకరింపఁ
బలుకుదురు పల్లవులతోడఁ♦ దఘుకునగవు, వెన్నెల దలిర్పఁ బుష్పలా♦వికలు వీట.

చంద్రాంగదచరిత్రము, ఆ 1 పద్య 84.

సీ. చెలిమిఁ గైకొనియెదఁ♦జెండ్లిమ్మ చెలియన్నఁ, గొనుమా రుబేరము♦ల్కా సరకిపుడు
పొడలెడుచివురుసూ♦పెదవిదిముద్దియ, మేలనఁ బలుగెంపు ♦ లోలి నింపు
సుమకలంబకీర్తి ♦ నమరింపు సఖియన్న, నది నీవివదలింప ♦ కనువు గాద
యెల్లవేళలనుండు ♦ మల్లిక ల్గావేడ్క, ననఁగ మా పురములోఁ ♦ గొనియెనిడద
గీ. ననుచు దమఁజేరికేరిడు♦ననుపుకాండ్రఁ, గనుచు నెఱపంటపలుకులు♦వినుచు మదిని

జెనుచుమదముననలమ్మ♦కొనుచు మనుచుఁ,బుష్పలావికలుందుర♦ప్పూతమునందు.

రుక్మిణీపరిణయము కూచి. తి. ఆ 1 పద్య 54.

సీ. సరసిజంబులు సారె♦సారెకు చెనయించి
యంబుజంబులు పిరియం♦బలరఁ జేర్చి
చంపకమాలికల్ ♦ సొంపెసంగ నమర్చి
విచికిలస్తబకముల్ ♦ విస్తరించి
యుత్పలమాలిక♦లోలిపుగాఁ బొసఁగించి
కడు సుకేసరము ల♦క్కజ వెనంచి
లలితెలయు నుపజా♦తులు నాడెముగ నిల్పి
మఱియుఁ బేరగు వన♦మంజరులును

గీ. గరము మెఱయించినుకవుల♦కరణిఁ జెక్కఁ,చందములనీటుఁ జూపుచు♦సరసులనుప్ర
బంధలీలల నలరింతురి ♦ పటువిలాస, భాజనము లందు పుష్పలా♦వీజనములు 311

రసికజనమనోభిరామము ఆ 1 పద్య 49.

చ. ఎనసినతమ్మిమొగ్గలవి ♦ యేగతివిచ్చెను విచ్చు టబ్బిమా
యినకరసంగతంబయిన ♦ నీతొవలో యవి రాజవీక్షణం
బునకును లంకెలంచుఁ బూరిఁ♦బువ్వులు పిల్చును బుష్పలావికా
జనతతి పల్లవోక్తుల త♦పంబు లెఱింగి చమత్కృతుల్ దగన్. 312

మిత్రవిందాపరిణయము కుం. వేం. ఆ 1 పద్య 24

చ. కలువలకేమి నీవిపుడు ♦ కన్గొనినంతనె తెప్పతెప్పలా
నలినములెన్నిరావు లల♦నామణి నీవిటు మోముఁ ద్రిప్పినన్
వలసినసంపెఁగల్ గలుగ♦నా మఱి నీ మెయిచాయ డాయ నం
చెలమి విటాళిపల్కఁ విర♦చెత్తురు నప్పురి పుష్పలావికల్. 313

తారాశశాంకవిజయము ఆ 2 పద్య 29

సీ. నెత్తమ్మితూఁ జూచెద ♦ నీవింత వదలించు, నీవింత వదలక ♦ నేవిధంబు
నీకులుకఁ జెంగ్లేవి ♦ పైకమ్ముఁ దప్పించు, పైకమ్ముదప్పవే ♦ చేకొవంగ
నెంతనీకైదండ ♦ నిచ్చెదవటె మేలు, కైదండ యిత్తురే ♦ కరమెడలక
భావింపవుచియేమొ ♦ బంధుజీవం బేది, యీబంధుజీవనం ♦ బెందుగలుగు

గీ. ననుచు వీథుల సరస న♦ర్మానుకూల, వచనరచనల మెలఁగుచు ♦ వఱలు విటుల

కనుగుణంబుగఁ బలుకుచు ♦ ననుదినంబు, వెలయుమరువీటఁబుష్పలా♦వికలుప్రీతి.
బిల్హణీయము ఆ 1 పద్య 39

సీ. పలువరుసలకుంద♦ములఁజూడఁబ్రియమయ్యె, వెలయింపుసొంపునఁ♦బలుకఁగదవె
వగఁజూపు నల్లగ♦ల్వలవినోదము తానె, వలపులమించె న♦వ్వారిగాఁగ
మేలుచేఁ దమ్మికొ♦మ్మిన్నలుగులెక్కుడు, కూరిచి దయసేయు ♦ పేరుగాఁగఁ
బెంపొందెనాససం♦పెఁగ నిగన్నిగలచే, ముద్దియ వేఁడెద ♦ మొగి నొసంగు
గీ. మనుచు ననుచుముదంబున♦నంటిపలుకు, జాణల వచశ్చమత్కృతి♦ సరణిఁ దెలిసి
తెలివిఁజిఱునవ్వు లొలయంగ♦నలరి యలరు, లమ్ముదురుబుష్పలావిక♦లప్పురమున.
అనిరుద్ధచరిత్రము ఆ 1 పద్య 68

సీ. వెలకుఁజూపవుపొన్న♦విరియంతగోప్యమా, యదియరంటులలోను♦నయ్యెఁజుమ్ము
కప్పుకోనేల బం♦గారమా వువుబంతు, లవి సువర్ణలతోయ♦దములు సుమ్ము
మూసిపెట్టెదు మల్లె♦మొగ్గలింతబ్బ్రమా, యవి సుధారాశి దే♦రువవి సుమ్ము
దాఁచుకొంటివి యరు♦దా? నల్లగలువపే, రది యగాధసరోవ♦హనము సుమ్ము
గీ. టంచు ముసిముసినగవు ల♦న్యోన్యవచన, మంజులవ్యంగ్యచాతురీ♦వ్యంజకములు
గా విటులకమ్ముదురు విరుల్ ♦కాముకైక, జీవికలు పుష్పలావికల్ ♦ సెలఁగిపురిని.
కవిరాజమనోరంజనము ఆ 1

సీ. జాలకమాలికా♦జాలంబు లెత్తుట, నుమటు ముత్యపుఁబేరు ♦ లొసఁగు మనుట
సరసబంధూక గు♦చ్ఛముఁజూపి కప్పుట, నల పొన్నమ్రుంకఁగా♦వలయు ననుట
పళముగాఁ గెంపమ్మి ♦ పకముం జూప్పుట, నీమీఁదనురక్తి ♦ నెగడె ననుట
చికిలిసంపెఁగనసల్ ♦ సెలిమిచేనిచ్చుట, గుఱుతుచంపకలతా ♦ కుంజ మనుట
గీ. తెలుపకయ తెల్పికడు నేర్పు♦ జేట పడఁగ, నలరుబొంకులఁ జెలఁగించి♦యఖిలకమన
పాళి తమ దండకై యాస♦పడఁగఁ జేసి, విరులు విల్తురు కుసుమలా♦వికలు వీట.
చంద్రికాపరిణయము ఆ 1 పద్య 105.

సీ. పల్లకాగ్రింబుపై ♦ మొల్లమొగ్గలఁజేర్చి, పల్లవోష్ఠము దంత ♦ పంక్తిఁజూచి
పంకేరుహాముల ను♦త్పలములజతలుంచి, మొగమును గనుదోయి ♦ సొగనుఁ జూచి
కనకకోరకము చెం♦గటమల్లెవిరియుంచి, నాసయుఁ దద్భూష♦ణంబుఁ జూచి
చిగురుటాకులచెంత ♦ మొగలిరేకులుగూర్చి, కరతలంబులు నఖా♦గ్రములుఁ జూచి
గీ. విరులుగొనవచ్చియువజను♦ల్మరుని బారిఁ, జనుటఁగనిజాణతనమునఁ♦గొనుఁడుపూల
బంతులని వేలు వక్షము♦పై ఘటించి, విలువఁ దెమ్మంద్రు పుష్పలా♦వికలుపురిని.
వాసవదత్తాపరిణయము వక్క. పే. ఆ 1 పద్య 165.

ఉ. మా ముఖనేత్రబాహుకుచ♦మంజిమ లిట్టివియంచుఁ బ్రేమతోఁ
గాముకకోటికిం దెలుపు♦కైవడిఁ దమ్ములు నల్లఁగల్వలున్
గోమలపుష్పదామములు ♦ గుచ్ఛము లంగటఁ బెట్టి యమ్మెదు
ర్వామలుఁ బుష్పలావికలు ♦ పీటను నర్మవచఃప్రవీణతన్. కవిజనరం.ఆ1పద్య15.

ఉ. వాడనిపూలచెండ్లు గొన♦వచ్చితి నెచ్చెలి నీదుపజ్జకున్
వాడనిపూలచెండ్లకెన♦వచ్చిన పొమ్ము నువర్ణశైలమే
వేడుక నంతకెక్కుడగు♦విత్తము నిత్తు మటంచుఁ బల్కు మా
టాడక క్రొన్ననల్ విటుల♦కమ్మెదు రప్పురిఁ బుష్పలావికల్. రామవిలా. ఆ 1.

సీ. పొగడవిరుల్ లేవె ♦ మృగరాజమధ్యమ, విటరాజ చెంగల్వ ♦ విరులు గావె
జాతులేమైనను ♦ సంతరించి తెకొమ్మ, నేర్పుకోవలసిన ♦ నీటుకాఁడ
వగలాఁడి యిచట ను♦వర్ణముల్ గల్గునే, కలయింట్లఁ గలుగును ♦ జెలువరాయ
తమ్ములఁజూపవే ♦ తరుణీశిరోమణి, యాడఁగాఁజనిరి రే♦పాడి రమ్మ
గీ. వలయు పున్నాగతతులేవె♦ వన్నెలాఁడి, యేల యడిగెద వీయూర♦నేమి కొదవ
యని విటుల జాణతనముల ♦నపహసించి, పువ్వులమ్మెదురవ్వీటఁ♦బువ్వుఁబోండ్లు.
ఉత్తరరామాయణము ఆ 1 పద్య 72.

చ. కరకలితారుణద్యుతులు ♦ గ్రమ్మిన పాండుసరోరుహోత్కరం
బరుణసరోరుహంబులని ♦ యంచదపాంగవిలోకనోత్కరం
బౌరసిన తెల్లగల్వలసి♦తోత్పలపాళియటంచు డాయున
ప్పురి విటకోటి నవ్వెదురు♦వో చతురోక్తులఁ బుష్పలావికల్. 323
శకుంతలాపరిణయము, పై. నా. ఆ 1 పద్య 90.

సీ. కొనఁగోరెడను నాటి ♦ కుసుమమియ్యవె బోటి, యౌవనంబునను గో♦రంట లేదు
కొమ్మ పల్లవపాళి ♦ నమ్మవేల నెకాంచ, నమ్మ లొసంగక ♦ నమ్మరాదు
నుదతి యిచ్చనుగుత్తు♦లొపద్రమినవి నీ, కిచ్చెద నెపుడైన ♦ నిపుడు నిలువు
బాల ప్రవలన ర♦సాలసత్త్వము గంటి, మావిహారములందు ♦ మనను గలచె
గీ. యనుచుఁదమతమతమిఁ చెల్పి♦కొనుచువచ్చు,విటులనిటులలితోక్తిసం♦ఘటనపటిమ
నాదరించుచుఁగులుకుటొ♦య్యారములను,బొలఁతులమ్మెదురంగళ్ళఁ♦బువ్వులచట.
అచలాత్మజాపరిణయము, ఆ 1.

ఉ. అంగన నీవు పువ్వుగటు ♦ లాపైవె యా మగవారు లేరె లే
కంగడిఁ జేరినావె పఘ ♦ లా వెలకుం గొను మోవి తేనె జం
తిం గనకుండ నాతురఁ బె ♦ తేనకు చూపుదురా కటుండ కొ

న్నంగడి మారుబేరములె ♦ యంచు వచింతురు పుష్పలావికల్. 325

రాధామాధవసంవాదము, ఆ 2.

సీ. ఆలికుచంబు లే ♦ నంటి చూడఁగ నాసె, కొనగోరు మాటి పై♦కొనకు జాణ
పెదవింత మొగ్గజా♦పినఁ గొందు వగలాడి, ననుపంట నొక్కకు ♦ ననుపుఁ గాఁడ
సొబగొందునీదండ♦జోడుగావలె బాల, పైకమ్ముఁ జూపి చే♦పట్టు దిట్ట
వెలదింపు నీపొందు ♦ గలువ నెమ్మదిపచ్చు, నీ విమ్ముఁ జేర మ♦న్నించు దాన
గీ. ననుచుననిచిన నెరజాణ♦తనపువచన,రచన లలరించి మోహంపు♦రుచుల నించి
మంచివిరులంచు వలపుల♦మచ్చుఁ గొలిపి, విలువఁ గొందురు పుష్పలా♦వికలు పురిని.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 1.

సీ. వెలయ నీసరులేవే♦చెలియ నీవిపు డిమ్ము, వేరేయిఁ గనుయిందు(?)♦గోరఁదగునె
కొనఁగోరెదను బట్టు♦కొనవిమ్మనుబంతి, చనుబంతు లంటిచూ♦చినను గందు
ముద్దియ లేతమ్మి♦మొగ్గ లానఁగనీవె, పలుగెంపు లిడి గొను ♦ వలసి తేని
కన్నెమల్లియలతా♦వెన్న నెన్నఁడుగల్లు, దండ నుండినఁ గల్గి♦యుండు నెపుడు
గీ. ననుచుమృదువాక్యరచనల♦ననుచువేడ్క,నలరియలరమ్మపనుల నె♦య్యములఁ జూపి
సరసవిటులకు నెరిఁబూవు♦సరము లిడుచుఁ, బుష్పలావిక లుందురు♦ప్పురమునందు.

కపిచకోరచంద్రోదయము, ఆ 1.

గీ. లలితఘనపుష్పగుచ్ఛవి♦లాస లగుచు, భువనమోహనకాంతిచేఁ ♦ బొలుపు మీఱ
సత్పథస్థిత లగుచుఁ జం♦చలలరీతి, వెలయుచుందురు పుష్పలా♦వికలు పురిని. 328

మిత్రవిందాపరిణయము, (రావు. జ. రం.) ఆ 1.

చ. వలపుల నిచ్చు కుందముల♦వంకను బొంకపు మంకెనన్ రసో
జ్జ్వల మగు హేమమాలికల ♦ చక్కని జొక్కపుఁ బూవుబంతు లే
వలయునటంచుఁ బల్లవుల ♦ వల్కఁ బ్రివాళిమణుల్ నుచంద్రరే
ఖల నిడికొం డటంచు సుమ♦కాండము విల్తురు పుష్పలావికల్. 329

సుమనోమనోభిరంజనము, ఉల్లాస 1 పద్య 71.

ఉ. కాముఁడు తత్పురిన్ బహుళ♦కాముకరూపములం జరింపఁ ద
ద్భామినియుం బహుత్వమును ♦ దాలిచి యాతనికై తదీయసం
గ్రామసహాయతన్ శరప♦రంపర లిచ్చునన న్విటాళికిం
దామరసాదులైన విరి♦తండము లిత్తురు పుష్పలావికల్. 330

కృష్ణకల్యాణము, ఆ 1.

శాలిపాలికలు.

సీ. శిరులు దారాట నా◆శ్రితపద్మకర్ణికా,కృతిఁ జెవు ల్కమలక◆ర్ణికల మెఱయ
నతనుసారథ్యకృ◆చ్ఛ్రతిరేఖ మంచప్పై, నదలించు రొదఁ జిల్క◆ పదుపు పర్వఁ
దొగలమొగ్గల వైవ◆ దూర మేగమిఁ దొట్టు,చప్పట్లఁ జన్నులు◆ జడలు గదల
వెడ త్రోవ మును చెప్పి◆పడినవ్వఁ దిరుగున,ధ్వగులఁ గోలఁచి యప◆త్రపయును మరల
గీ. నధరరదనప్రసాదంబు◆నడుగ నోరు, దెఱచెనో యన వ్రీలి ము◆త్తెములు తోఁచు
చెఱకుజంఘులఁ బోలమి◆శిరసువాఁచు, రాజనముఁ గాచు గోపికా◆రాజి పొలిచె.

ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 164.

సీ. బలుగుత్తు లేపాటి◆ ఫలియించెనో భామ, చెప్పినఁ గనరావు◆ చేలచాలు
బంగారుతీఁగెలో◆ యంగన తెల్పవే, తనుకులు గనవచ్చుఁ◆ జారసిలిన
కలికి మహాదేవి◆ కాటుక లేపాటి, తెల్లనివస్త్రముల్◆ నల్ల నాను
బొలఁతి మహారాజ◆భోగముల్ గనరావు, లోపలి కసు దేరఁ◆ జూపు గలుగు
గీ. ననుచు నప్పురిపొలముల◆ ననుదినంబు, లీల లెసఁగంగ శాలిపా◆లికలు పాంథ
వరులతో నిట్లు వాక్యోప◆వాక్యములను, బలుకుచుందురు సరసభా◆వము లెసంగ.

భార్గవపురాణము, ఆ 1.

సీ. బలుము త్తెసరులసాం◆పులు చూపుమన నవి,కంచెలమీఁదుగాఁ◆ గానరాదె
రాజభోగింబు లే◆యోజనుండునో యన, పరులచాటునఁ జూడ◆ వాట మగునె
నూఁగారుఁ గన్న వి◆నోద మయ్యోను చెలి,గంటె వేమఱుఁ జెప్పఁ◆గా దరంబె
అరయఁగ నువు చూపు◆మనిన నవ్వుచును చామలలోనఁ జూపుట◆కలవి యగునె
గీ. యనుచుఁ బాంధజనాళితో◆డను తమదు చతురవచనములు బల్కుచుఁ◆ బరఁగుచుందు
రఖిలజనఘనమానసా◆హ్లాదగరిమ, పొలముకాపరిబోటు ల◆ప్పురవరమున. 333

కౌసల్యాపరిణయము, అ 1.

సీ. కలికిరో! నీయూరు◆గంటినదే కాదు, వాడెను జనుఁ బాల◆వనజనయన
పథికేంద్ర! బుతు వేఁగి◆పరికింప నెలదప్పె, నటుగాన వాఁడెఁ బ◆యన్ను తేక
పికవాణి! యొదఁ బండు◆టకుఁ గాల మెయ్యది, మాకెఱిఁగింపుము◆ప్రకటముగ
యీనినపిమ్మట◆నెదఁ బండుటకుఁ గాల, మనియెఱుఁగవె రసి◆కాగ్రగణ్య
గీ. యనుచుఁ బాంధజనులతోడ◆ననుదినంబు, హేతుగర్భోక్తు లాడుచు◆ నెదలఁ గరఁగ
మధురగానంబుచే యువ◆మనముఁ గొనుచు, శాలిపాలికలుందు రా◆ప్రోలియందు.

నాచికేతూపాఖ్యానము, (మిక్కి. మల్లి.) ఆ 2.

ఉ. సారిదిని బిట్టలం పెటుం వను ♦ చొప్పనఁ గేకలు వేసి తమ్ముఁ బ
ల్కులు గను చేఁగు సాతులను ♦ మాటికిఁ బిల్చుచుఁ జూడఁ గొమ్మల
స్నేరయురతిన్ ఫలంబులను ♦ నెతురె యందుటకంచుఁ బల్కుచుం
దురు చిలునవ్వు మోములకుఁ ♦ దోరముఁ గూర్చఁగ శాలిపాలికల్. 335

కవిజనచకోరచంద్రోదయము, ఆ 1 పద్య 73.

సీ. అక్కలసత్త్విని ♦ నలరారుచున్నవి, బలుగుత్తులా యవి ♦ జలజపాణి
సరసుఁడ వౌదుర ♦ నీరజాణ వెఱుఁగవే, గొరికుంకుమ రేఖఁ ♦ గప్పుకొనియె
గొరికుంకుమములోఁ ♦ గాంచినఁ గసరాదె, నీటిరత్నసరులందు ♦ నిండి యుండె
రత్నసరంబుల ♦ రహి లోనఁ గనరాద, జలరామభోగంబు ♦ నెలవు చెపుమ
గీ. సామి బంగారుతిఁగెల ♦ చాలులఁ గడు, నిశలఁ బోటలమాటున ♦ నెమ్మిఁ జెలఁగు
ననుచు సరసోక్తు లాడుదురు ♦ రసుదెసం [illegible] రసికవిటాలిపాలికా ♦ రమణు లచట.

సరసభూపాలరాజీయము, బాల—ఆ 1.

సీ. ఉవిదరో యెటులుండె ♦ నూరుదెల్పుమటన్న, ననఁటితోఁటకుదగ్గ ♦ ఱనుచుఁ బలుకు
మార్గంబుఁ జూపవే ♦ మదిరాక్షిరో యన, రెండుకొఁవలదండ ♦ నుండు నను
నడబావిఁ జూపవే ♦ నలినాక్షిరో యన, సోపానముల చెంత ♦ జరుగు మనును
లలన కొమ్మలచెంత ♦ నిలిచి పోయెద మన్న, నిచ్చఁదీఁగ నుండ ♦ వచ్చు ననును
గీ. ఇటుల రసగర్భనిర్భర ♦ చటులవాక్య, గరిమఁ బాంథులమనములఁ ♦ గరఁగఁ జేయఁ
జాలి యుద్యానసీమల ♦ నేలుచుండు, శాలిపాలిక లవ్వీటఁ ♦ జాలఁగలరు. 337

కాళిందీపరిణయము, ఆ 1 పద్య 66.

హాలికులు.

మ. బలిచూడామణి తండ్రి వియ్యముఁ బలం ♦ పన్ లచ్చిఁ గన్నయ్య సి
ర్కుల తోఁబుట్టినవాలుఁ గంటి యన స ♦ ద్వ్రజ్ఞాపతంబు ని
శ్చిలదానైకధురంధరుండు బుధర ♦ క్షాదక్షుఁ డెల్లుండు ధ
న్యులు గారె పురం హాలిక [illegible] ♦ [illegible] నాపాలికుల్. 338

సీ. ఉపరిష్ఠజనవార♦ణోక్తికిఁ జెవిఁదార్చి, యమ్మొగంబై జయ ♦ ల్చిమ్మి చిమ్మి
గవనివె న్నొరయ మి♦న్నవియ దట్టించుతో,త్రిధరుబంధపుచాంట్లఁ♦దతిమితతిమి
చలువచే ద్వారవే♦దులెతింగి నిల్చి త,జ్జనజిఘృక్షుకుఁ గేలు ♦ సాఁచి సాఁచి
డిండిమంబుల కుబ్బి♦గండాల్పదానమే,ఱులుగ దద్వహుఱాల♦లుబ్బియుబ్బి
గీ. వేణుకాహతులకు వీడు♦వెడలివెడలి, పరపథగజధ్వనికిఁ బోక ♦ తిరిగి తిరిగి
దృక్పుటలు వైరులకుఁ బంపు♦కృత్యలనవ,శానుగతిఁ జేరు వెలిఁ గరు♦లగ్గలికల.

ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 24.

మ. అరగంటం గనుఁగొంట మందగతిఁ బూ♦ర్ణాహంకృతిం బ్రార్థనా
కరభుక్తిస్థితి ముక్తలోకభయశం♦కావృత్తి నున్మత్తన
వ్యరతి న్నత్త్వసమగ్రత న్మృదితప♦ద్మాభ్యున్నతి న్గంధమం
థరదంతావళకోటి యొప్పు నవధూ♦తప్రక్రియన్ దత్పురిన్. 348

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 1 పద్య 25.

మ. వరుసన్ బృంహితహేషగర్జ లెసఁగన్ ♦ వర్షాంబుధారాగతిన్
వరగండద్వితయాగళత్పృథుఝరీ♦వారంబు లుప్పొంగ న
ప్పురమందున్ గజబృందముల్ పనరు నం♦భోధిస్థలోత్క్రాంతసం
చరదద్రీంద్రములో యనంగ నపరా♦జన్నీలమేఘోన్నతిన్. 349

కృష్ణరాయవిజయము, ఆ 1.

చ. పరబలభంగచంగము ల♦భంగురతుంగమతంగజంబు ల
ప్పురిఁ బరికీర్ణకర్ణపుట♦పూరితభూరితరానిలాహతి
న్విరియఁగఁదోల మేఘములు ♦ నింగిఁ దొలంగి తదంఘ్రిమూలముల్
శరణము నందఁబోలు నని♦శంబు పపంబు మదంబు పేరిటన్. 350

వసుచరిత్రము, ఆ 1 పద్య 101.

చ. ఘనమహిమ న్మహాప్రతిభఁ ♦ గాంచి లసత్కటకప్రభూతి యిం
పొనరఁగ దాల్చి పుష్కరస♦ముత్కటఘర్షణలీల మించి పై
నెనయు రజోగుణంబున న♦నేకపరాజము లప్పురంబులో
ననిశముఁ జూడనొప్పు నట♦యాడుచునుండెడి కొండలో యనన్. 351

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 20.

ఉ. చుట్టునుగట్టియుండు నొక♦చో నెఱ మించుక లేకయుండఁ ద
త్పట్టనబాహ్యభూముల మ♦దావళమండల మేమిచెప్ప ని
ట్టట్టిదెమబ్బులా కరిభ♦యంకరమై దివి తోఁడరామునన్

బెట్టనికోటగాదె గజ◆బృందము లెందును రాజధానికిన్. 352

విజయవిలాసము, ఆ 1 పద్య 74.

మ. పరిఖావారిధి మేరమీఱి తము ముం◆పన్ ధారుణిన్ దాల్పు దు
స్తరమంచున్ రవి మధ్యవర్తియగు నా ◆ సర్వంసహాభర్తకున్
హరికొప్పింపఁగవచ్చు దిగ్గజములో ◆ నాభాసుపాణింధమో
పరిభాగస్థపరాగముల్వేలయఁ గ◆న్పట్టున్పురీనాగముల్. 353

చంద్రాంగదచరిత్రము, ఆ 1 పద్య 28.

సీ. కేలెత్తి సురదంతి ◆ నాలంబునకుఁబిల్చు, పగిదితుండంబులు ◆ పైకిసాఁచు
కలశభవాచాంత ◆ జలధినించఁగఁజాలు, నివెయన్నగతి వమ◆థువులఁజల్లు
నొంటినెత్తఁగరావె ◆ యుర్వినాగాధిప, త్రియధృతినను మాడ్కిఁ◆దాల్చుమట్టి
పుడమియెల్లను నాలు◆గడుగుల నడుగునం, చనుగతి ముందటి ◆ కడుగు లిడును
గీ. కీలుమేలును మదభరో◆ద్వేలధార, లోలిఁగురియంగ సెలయేర్లఁ ◆జాల మెఱయు
శైలముల లీల నాలాన◆జాలబద్ధ, లైన మత్తేభఘటలొప్పు ◆ నప్పురమున. 354

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 23.

మ. పటుదంతప్రచురప్రఘాప్రకటశం◆పాజాలముల్ ఘీంకృతా
ర్భటగర్జారవముల్ సమగ్రమదధా◆రాసారవర్షంబు లు
త్కటధాటిన్నటియింప భూవిహరణో◆ద్యత్ప్రావృషేణ్యాంబుభృ
త్పటిమన్ దత్పుటభేదనద్విరదయూ◆థంబొప్పు సక్రోధమై. 355

అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 69.

మ. జగతీధ్రంబులు దేవపాపగతసం◆చారంబులై నిశ్చలం
బగువృత్తిం దపమాచరించి తతఘం◆టారావనిర్భీకయా
నగుణోన్నగత విగ్రహాంతరము లె◆న్నం దాల్చుటం గల్గెనో
నగసంబంధగతాదివృత్తియనఁగా ◆ నాగంబు లొప్పుం బురిన్. 356

కవిరాజమనోరంజనము, ఆ 1,

చ. ప్రతిగజశంకనభ్రసనిక◆రమ్ము రదమ్ములఁ గ్రుమ్మ దిక్కరి
ప్రతతుల మార్కొనంబిలుచు ◆ భంగిని బృంహితముల్ ఘటించు న
భ్రతటినిఁ బద్మముల్ పెనఁచి ◆ బట్టి పెకల్చుటకుం బలెన్ సము
న్నతకరముల్ నిగుడ్చు గగ◆నమ్మున కప్పురి మత్తవేనుఁగుల్. 357

ఉత్తరరామాయణము, ఆ 1 పద్య 67.

మ. పరిఖాధ్రియుంజల గస్సిని మహా◆ప్రాకార ఓ క్షేపణన్

స్థిరతుండంబువిదుర్చు ఫూత్కారములం ♦ దేవీ వ్యాహా వాతవే
గరయంబుద్ధతిఁదాకి మింటఁ జనా♦యభ్రింబులంగాంచియుం
ద్విపదానీకము గాదటంచు మదిలోఁ ♦ దెల్పొందు నాయేనుఁగుల్. 358
ధర్మాంగదచరిత్రము, ఆ 1.

గీ. తద్దయును వేలుపుల కేని ♦ దాడికోడి, గుంపులనుగూడి పఱతెంచి♦కోర్కులలరఁ
గడలిఁదాఁగవచ్చిన కొండ♦గమి యనంగఁ, గదిసితిరుగు నేనుంగు ల♦గడ్తయందు.
రసికజనమనోరంజనము, ఆ 1 పద్య 34.

గుఱ్ఱములు.

గీ. మనముశీఘ్రమె తనమి ప్ర♦వర్ణనువు మెఱసి, గాలినశ్వరూపంబు లు♦గాఁదరించెఁ
గాకయాజవసర్వమల్ ♦గలవెఘోటు, కములకెందునాఁబురిఁదురం♦గములులుచు.
నిర్వచనోత్తరరామాయణము, ఆ 1 పద్య 54.

శా. మానిక్రోధపథూతపత్రిములహా ♦ మాతో సపత్నుప్రిబ్రిదా
కానిండంచును గేకి రాక్షిరుచిమె♦ల్కల్పశిక్కలన్ శార్దతూ
జానల్పాహిపకల్పకాండతతులం ♦ దాఱన్నుఁరిఁబోల్చు నా
జానేయంబులు ధైనహాసమిడి తై ♦ జావెూలల్లార్చుచున్. 361
ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 26.

సీ. కట్టుడిఁ జెలియలి ♦ కట్టరయకట్టిగా, ప్రాస్త్రమైఁ జేలెంబు ♦ పెట్టుకుండ
లంఘనలాఘవ♦ంబనసంగా మైమొక్క, లించి వాస్త్రలు చాక♦ంపకుండ
బిట్టుదిగంతముల్ ♦ ముట్టఁజూపినవిధ, పవమానుగిడదెగఁ♦బాఱ కుండ
ఖురతాడనయముల ♦ నిరవేత్సగా లోక, ద్రష్టులుదనియ న♦ర్తింపకుండ
గీ. రయము దేఁ దిక్కగితంఁగె♦ల్చియును ఒతుల, మతులలోనన వర్తింప♦మానువలసె
ననుచు సిగ్గుఁ దలవంచు♦కొనిరొ కటుల, యనఁగ దగియొప్పుఁబ్రదనుత్త♦మాశ్వతతులు.
కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 14.

మ. జగతీజానికృతావరోహ మఖిలా♦శాలంఘనస్ఫూర్తియున్
గగనోడ్డీనగతంబహీనబలదు♦ర్గర్వాపహాప్రౌఢియున్
దిగధీశస్తవనీయసంతతలస♦ద్విఖ్యాతిఁ జెన్నొందఁగా
ఖగరాజస్థితిఁ బొల్చుఁ దత్పురమునన్ ♦ గం[illegible]. 363

ఇందుమతీపరిణయము, కుమారధూ. ఆ 1 పద్య 151.

శా. ఛత్రచ్ఛాయఁ బరిభ్రమించు ననిల♦స్కంధత్వగాసంతిన్
జైత్రత్వంబునఁ బొంచె దేవమణిబా♦స్వావర్భగసద్భావనై
చిత్రిన్ దర్తిఁ సాధులన్ మనిచి మిం♦చెం బంచకల్యాణులై
ధాత్రీమండలిఁ బట్టినభ్రములగతిం ♦ దత్పట్టణాశ్వనముల్. 364

తపతీసంవరణోపాఖ్యానము, ఆ 1

మహాస్రగ్ధర. పరభూభృత్ప్రాప్తి నక్షిం♦బడు రవిహారులం♦బ్రౌఢిఁ బాటింపవెందున్
సరిగాఁ దద్దిక్కృతుల్నైఁ♦చకర రవిహారియై♦చాయకున్ రానడంచున్
జరణోద్యద్ధూళిఁ దద్వా♦సతఁదగు హరియున్♦సప్తగాఁ బాదధారా
స్ఫురణం జేవింతయంచుం ♦ బురిహరులునగుం♦బూర్ణధారాసమృద్ధిన్.

వసుచరిత్రము, ఆ 1 పద్య 102

సీ. అడుగంటఁద్రొక్కిన♦యహితప్రతాపకీ, లములునాఁబసిఁడిలా♦ళములు మెఱయ
జవభీతనిజమృగ ♦ సంరక్షణకుఁ బొద, మొందినశశియన ♦ నందె సెలఁగ
మహనీయగళ దేవ ♦ మణిపార్శ్వఘటితము, క్తాపాళియనగవ్వ♦దండ దనర
ఘనతార్క్ష్యతాదష్ట ♦ కవికాహినిర్మోక, ఖండంబులన ఫేన ♦ కణిక లొలుకఁ
గీ. బట్టుపల్లంబుఁ గేడెంబుఁ ♦ బట్టియంబుఁ, దరకసంబును సింగిణి♦సిరిమితఱటు
జిగిదొలఁకులేవపాలాసి♦మొగసరియును, బూనిసాహిణి యొకకత్తి♦లానిఁదెచ్చె.

చంద్రభానుచరిత్రము, ఆ 2 పద్య 16.

ఉ. వేడుకనప్పురీహరుల ♦ వేగముఁ గన్గొని లేళ్లు గాడ్పుతోఁ
గూడి చన న్వలె న్మనము ♦ కూడఁగనోపక యోడినట్టివా
రోడనివారి మోచు టని ♦ యొద్దికఁ బందెము వైచి కూడలే
కోడెనుగాక మోయఁగ బ్రి♦యోజన మే మనిలుం గురంగముల్. 367

విజయవిలాసము, ఆ 1 పద్య 73.

శా. ధారారీతిసమీరపంచకము పా♦దక్షేణికం బట్టఁగా
నారాచంబులనోడి పార్శ్వముల నం♦టంగొల్వఁగా నాత్మవే
గాటోపం గనుచేన దేవమణిమా♦ద్యత్కంఠభూషాగ్యలం

కారంబుల్ పిరుదుల్ ధరించి బురిలోఁ ♦ గన్పట్టు ఘోట్టాణముల్. 36

ముకుందవిలాసము, ఆ 1 పద్య 120.

మ. అకటా తమ్ముల కాలివేగమున డా♦యన్ లేని పక్షీంద్రికా
లికిలోనౌ మిడిసాగుఘూనలకు జా♦లింబొందుగాలి న్గకా
పికలై వచ్చు మనోజభల్లములకు♦న్భీతిల్లు చిత్తంబుసా
టికి రానేరవె హేషపేరఁబరఘో♦టీఘోటకవ్రాతముల్. 369

చంద్రాంగదచరిత్రము, ఆ 1 పద్య 29.

ఉ. అందలికత్తలానిగమి♦వందఁగ గాడుపుత్రట్టువాలు వే
పందెము వైచి పర్వులిడుపట్టున ♦ నోడియకాదె లేళ్లుబల్
గొందలమంది పూరిఁదెను♦కొంచును రిత్తయ జంకిచూచుచున్
బందతనంబునిూఁ గడుఁ ♦ బాఱుఁదొడంగెను నాఁటనుండియున్. 370

అచ్చతెనుగురామాయణము, ఆ 1.

సీ. కనవుమోపరిగాలి ♦ ...తిరియే మాకంచు, నగినట్లు నదనఫే♦నములు రాల్చు
ధర సరి లేదు పా♦తాళమందేనియుఁ, గందమన్నతి ఖురా♦గ్రమునఁ ద్రవ్వు
ఇనరథాశ్వములట్లు ♦ మునుఁగుదుమేపూడ్తు, మన్గాలన్గతి రేఁచు ♦ నంఘ్రి రజము
తముఁగూడివచ్చుచి♦త్తమ్ములనల్కాచే, నదలించుకరణి న ♦ ల్లార్చు శిరము
గీ. లురము లందంబు పలు కంద ♦ముదుటికన్నులు, లరిదివెన్నులు తగనంద♦మైరయెసంగ
సింధు కాంభోజ శక పార♦సీకధట్ట, బాహ్లికారట్టఘోటక ♦ పంక్తులచట. 371

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 25.

చ. అరివిజయప్రతాపఘన♦యాన మహీభృదుపాశ్రియంబులం
బరగినవాటఁ గైటభవి♦భంజనజంభమదాపహారకుం
జరరిపువిక్రమానుగుణ♦సారతఁ జొప్పడు నప్పుకీహరుల్
హరులనునామధేయములు ♦ సార్థకమై యనువొందునట్లుగన్. 372

కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. సతతమానసగతి♦స్తుతవైభవముఁ గాంచెఁ, బ్రకటింప రాజమ♦రాళ మేమొ
దేవమణిప్రభా♦దీపితంబై యొప్పెఁ, దర్కింప నభ్రమా♦తంగ మేమొ
జవసమాహృతతీవ్ర♦పవనమై యలరారె, దర్వీకరకులావ♦తంస మేమొ
తేజోనిధిత్వసం♦స్థితిఁ బ్రకాశముఁ గాంచె, దంబైనతీవ్రాంశు♦బింబ మేమొ
గీ. ...

తత్పురమ్మున నుండుట♦తగదటంచు, విక్రమక్రియశక్తిని♦వెడలె నపుడు. 373
వాసవదత్తాపరిణయము, (వక్క. వీర.) ఆ 4 పద్య 17.

క. వీటిపటుఘోటకనిరా, ఘాటత్వర కోడి పూరిఁ♦గఱచు హరిణముల్
మాటికిని దదారోహకుఁ, డాటం బవమానుఁ డోడు♦ టబ్బుర మగునే. 374
కవిజనరంజనము, ఆ 1 పద్య 8.

సీ. రవగాలునకు సాటి♦రాక గాడ్పుపటాణి, పొదలుసిగ్గునఁబోయి♦పావఁజొచ్చె
జోడనల కొకింత♦జోడు గానేరక, వేల్పురాయని తేజి♦వెల్ల నయ్యెఁ
బలునిబ్బరమునకుఁ♦బ్రతిగాక గరుడి య, నామధేయునివాహ♦నం బవఁదగె
జుట్టుఁబర్వులకు నిం♦చుకయు నీడోందలే, కినుహయుల్ పిచ్చుకుం♦టునకగపడె
గీ. నింకనీవాహముల కెద్ది♦యెన యటంచు, జనులు వొగడ మనోవేగ♦మొనసి ధార
లొలసి లోకప్రసిద్ధుల♦నూని మేటి, సాహిణులశిక్ష నలరు న♦చ్చటిహయములు.
ఉత్తరరామాయణము, ఆ 1 పద్య 68.

సీ. జాబిల్లిచిన్నంపు♦బాబాహుమారంపు, సరదారుని యుదార♦తరజవంబు
శతకోటిధరువీటి♦కతిధాటిఁ జని సుధా, ఘుమ్ముఁ దెచ్చిన మేటి♦ఘనజవంబు
వలిజక్కవల కించు♦విలుకానియలసంచు, దెలుపు వేల్పుతురంగ♦ములజవంబు
బవరంబుభువివింటి♦దవిలించి విడువనం, టి యరాతిఁ దుంచుక♦ట్టియజవంబు
గీ. నెంచకనె సంచరించుచు♦నింద్రహయము, పుట్టినట్టితలం బెల్ల♦భూరిధూళిఁ
దార్చునో నాఖురమ్ముల♦ధరణిఁ ద్రవ్వి, కొనుచు విలసిల్లు నప్పురీ♦ఘోటకములు.
అచలాత్మజాపరిణయము, ఆ 1.

క. వీటను గల గుఱ్ఱంబుల, గాటపువడి కోడి గడ్డి♦కటిచెను లేడుల్
మాటికి వడఁకుచు గాలియుఁ, బోటరితన ముడిగి యొక్క♦మూలం బడియెన్.
రసికజనమనోరంజనము, ఆ 1 పద్య 35.

వీరభటులు.

చ. తులగిరులెత్తినైన పడిఁ♦గుంభినిఁ గ్రుంగఁగఁ ద్రొక్కనైన వా
ర్థులఁ గలఁగంగనైన జము♦దూతలమూలఁగఁ బోలనైన ది

గ్వలయమదేభసంభములు ♦ వ్రక్కలుసేయఁగ నైనఁ జాలు వో
ర్చులముల గెల్తురాజిఁ బరి♦పంథుల నందుల వీరసద్భటుల్. 378

భాస్కరరామాయణము, బాల. పద్య 32.

క. చరితివర్షంబును ధరను, ద్ధతిఁ బడియెడు పిడుగులెల్లఁ ♦ దగఁ గూర్చి నరా
కృతులుగ నొసఁగూర్చెనొకో, శతధృతియనఁబటసుభట ♦ సంఘము వొలుచున్.

కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 12.

సీ. పేసికొండలుపట్టి ♦ పిండిపిండిగఁ గొట్టి, జలధిలో వెదచల్లఁ ♦ గలబలంబు
యమకింకరులనైన ♦ గమకంబునణఁగించి, క్రిమ్మరింపఁగశక్తి ♦గలబలంబు
నెదిరించు కరినైన ♦ బెదరించు హరినైన, గండడంపఁగఁజాలు ♦ గుండెదిటము
అలమహాబలునైన ♦ నండజాధిపునైనఁ, బరిహసింపఁగఁజాలు ♦ పటుజవంబు
గీ. బళిబళీయనితమదొరల్ ♦ ప్రస్తుతింప, బిరుదుపంతంబులాడుచు ♦ భీకరగతిఁ
జటులతరశౌర్యులై భుజ♦సారదళిత, పరభటుల్ భటు లుందు ర♦ప్పట్టణమున.

ఇందుమతీపరిణయము, కుమా. ధూ. ఆ 1 పద్య 152.

సీ. జల్లులతోడి పె♦న్బల్లెంబు లెగవైచి, పట్టుచుఁ బేరముల్ ♦పాఱువారు
మెఱుఁగులుచూడ్కుల♦మిఱుమిట్లు గొలుపంగఁ, జేకరారులబయల్ ♦చిమ్ము వారు
*బెడిదంపుటరిగెలు ♦ బిఱబిఱఁద్రిప్పను, వడిబిల్లుమిరములు ♦ వైచువారు
తెగనిండఁదిగిచి స♦న్నద్దైసలకు బొట్టైకో, లలు జూపి పల్లటీల్ ♦ దాఁటువారు
గీ. నొండొరులకభిముఖమైన ♦ నుబ్బువారుఁ, గడలుచాఁపుచు వేడుక♦ కయ్యమునను
జెలఁగి తమదొరలకు నింపు♦సలుపువారు, నగుచువీరభటుల్ మించి♦రతిశయమున.

(*చూ. శ. ర. అరిగ) కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 41.

సీ. ధర్మగుణస్ఫూర్తిఁ ♦ దనరారుచున్న ప్ర, చేతులై యుండియు ♦ జిష్ణులగుచుఁ
బరదానరూఢి నె♦ప్పటి నుపరిత్రీకులై, మహిమమించియు నప్ర♦మత్తులగుచుఁ
బురుషోత్తమసమాఖ్యఁ ♦ బొసఁగినుదర్శనో, ద్యుక్తులై యుండియ♦త్యుగ్రులగుచుఁ
దేజంబుగల కుల♦దీపకులైయుండి, చెలువంపు వర్ధిత ♦ స్నేహులగుచు [తు
గీ. మాధవసహాయసంపత్తి♦నులయుచున్న, యసమశరులయ్యుబలభద్రు♦లగుచుఁబొలు
రతులసాహసవిగ్రహో♦దగ్రశక్ర, విక్రమోద్భటు లప్పురీ ♦ వీరభటులు. 382

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 23.

ఉ. గాళకు లాపురీభటశి♦ఖామణు లెక్కటి యుక్కటున్క లా
భీలతరాశనుల్ చిదిమి♦వెట్టినబంటులు వైరికొల్ల చే
తాఁసఁడు వచ్చి డగ్గతిన ♦ డబ్బర గా వొక దెబ్బ దీయఁగాఁ

జాలుమ రేమిచెప్ప మఱి ♦ సాదన నేటును సాహసమ్మనున్. 383

విజయవిలాసము, ఆ 1 పద్య 75.

ఉ. బాహుబలోద్ధతుల్ సమర♦భాగసట ద్రిపుచాతురంగిక
వ్యూహవిభేదనక్రమ స♦ముజ్జ్వల విక్రమవిస్ఫురన్మహా
సాహసికుల్ ధనుఃప్రముఖ ♦ సాధనధారణకౌశలుల్ సము
త్సాహరసాకృతుల్ సుభట♦సంఘము లప్పురమం దసంఖ్యముల్. 384

అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 72.

క. వాసవవాసవదీప్త స, వాసిని వాసినిజయించు ♦ నయ్యాయుధముల్
కేసరికేసరివత్తురు, భాసుర భాసురవు లచటి ♦ భటు లుద్వృత్తిన్. 385

కవిరాజమనోరంజనము, ఆ 1.

చ. గిరినికరమ్ము లైనఁ బిడి♦కిళ్ళనె వ్రియ్యాలొనస్త రుగ్రికే
సరిసట లైనఁ జేకొని నె♦సంబెకలింపుదు రత్యయాభ్రవి
స్ఫురదశనిప్రజంబయిన♦నో నఱచేతన తట్టివెతు రో
డరు హరుఁడైనఁ బోరులకుఁ ♦ డాసిన యప్పుడు వీరు లప్పురిన్. 386

ఉత్తరరామాయణము, ఆ 1 పద్య 70.

ఉ. భల్లవివేల్లనంబు కర ♦ పల్లవపాళిని మల్లివల్లరీ
వేల్లనతుల్యమై యనులఁ♦ బెల్లుగ నెల్లెడ నుల్లసిల్లుచున్
ఝల్లకభూమివల్లభుల ♦ కోటలకున్ శతకోటికోటియై
యుల్లసిలన్ సమీకపటు♦లొప్పుదు రప్పురి నుద్భటుల్ భటుల్. 387

అచలాత్మజాపరిణయము, ఆ 1.

గీ. శూలములు కేలఁగీలించి ♦ కాలు డైన, నోలిఁ గూలంగఁ జేసెదు ♦ లీలగలిగి
భూతిదనరార సర్వజ్ఞ ♦ మూర్తు లగుచు, నుగ్రభటులనఁదగుదురం♦దుగ్రభటులు.

కవిచకోరచంద్రోదయము, ఆ 1.

చ. పటిమఁబుగోపకంపతట♦వాటికల స్వడిబార్లుదీఱి యు
ద్భటసుఘటచ్ఛటాపటల♦ఘాటులు రేపును మాపు బాహుసం
ఘటితములౌ తుపాకుల చ♦కచ్చకలొప్పఁ గవాతుసేయ ని
ష్కుటకుటజప్రతిధ్వనిగ♦ఘూర్ణిలు ఘైర్ల ఘెళ ఘ్ఛెళధ్వనుల్. 388

చ. కుదురుగ నందు నందుఁ బురిఁ♦గుప్తికి నిల్పఁగ వీరరాడ్రిసం
పదల నెసంగు పోలినుల ♦ బంటులొగింబడునిద్దరల్పపుం(?)
గుబియలుపూని లాగులును ♦ గుత్తపుఁగంచుకముల్ ధరించువా

రదయతఁ గాలకింకర భ♦యంకరవృత్తిఁ జరింతు రెంతయున్. 390

చెన్నపురీవిలాసము, ప్రథమస్వర్గ.

క. చటులతరశస్త్రవిద్యన్, బటువగుపిడు గుక్కుతునియ♦లకుఁగూరిచి య
చ్చట విధి నరులుగఁ జేసిన, యటులుందురు బలసమగ్రు♦లగు వీరభటుల్. 391

కృష్ణకల్యాణము, అ 1.

చ. పిడుగులతున్క లన్నగరి ♦ వీరభటచ్ఛట లట్లుకానిచో
బెడిదముగా నిజేందుశర♦వృష్టికిమున్నగ శత్రుగోత్రముల్
పొడిపొడిగాఁ గడు న్వడి గు♦భుల్లుభులంచును గర్జితధ్వనుల్
గడలుకొనం బయింబడి జ♦గద్భయదార్భటి నేపుఁజూపు నే. 392

రామరాయవిలాసము, ఆ 1 పద్య 78.

వేశ్యలు.

సీ. చూపులకట్టు పూఁ♦మాపులచేపట్టు, నబలలచూడ్కుల ♦ యాయుధములు
తాయంబునకుఁ గండుఁ ♦ గోయిలఁ గూయించు, బాలలపలుకులు♦మూలమంత్రి
మెదిరికిఁ దేఁటుల ♦ నెడయాటలాడించు, నబలలయలకల ♦ యాప్తబలము
సవరణలకుఁ జంద్రుఁ ♦ జాలించుమగువల, మొగములనేనకుఁ ♦ దగిన మొగము
గీ. భావభవునకు నలుగాక ♦బలమె బలము, గాఁగఁ దిరిగెనె పెట్టిచే♦గాసిఁబడఁడె
యనఁగ సౌందర్యసంపద ♦ లభినవముగ, వఱలుదురు తత్పురంబున♦ వారసతులు.

విక్రమసేనము.

సీ. శుకమంజులాలాప ♦ శుభకరస్థితిమించి, పల్లవసందోహ ♦ భాతిఁ దనరి
కలకంఠకూజిత ♦ విలసనంబులనొంది, రంభానురేఖల ♦ రమణ మెఱసి
హరిచందనస్ఫూర్తి ♦ ననిశంబుఁ దనరారి, పుష్పసౌరభములఁ ♦ బొలుపు మిగిలి
సరసాలిమాలికా♦ సంసక్తివిలసిల్లి, విషమబాణాసన ♦ వృత్తిఁ జెంది
గీ. లలిత మాకందవైభవం♦బులఁ దనర్చి, యతిమనోహారాకారత ♦ నతిశయిల్లి
యుద్యదుద్యానవాటిక ♦ నుల్లసిల్లు, వారవనితలు నాపుర♦వరము నందు. 394

విక్రమార్కచరిత్రము, ఆ 1 పద్య 88.

సీ. ముడివిప్పనడుగుఁద♦మ్మికలపైనెవ్రాలుపె, న్నెఱులుదేంట్లగుటసం♦దియముగలదె
కన నెంతవానిలోఁ♦గొనుట నాదర్శంబు, నెమ్మొగంబగుట సం♦దియము గలదె
ఇఱిగొను మింటిపై♦మెఱయుటఁ జక్రిద్వి, తయిచన్నులగుట సం♦దియముగలదె
పొలుపుదొర్లఁగఁ జూచు♦కలికిచూపులమీలు, డెలిగన్నులగుట సం♦దియముగలదె
గీ. పొలసినవె తావి బుగులుకో♦నలరుఁదీగ, తిన్నని శరీరమగుట సం♦దియముగలదె
యనఁగఁ జెలువొందె సురతవై♦యాత్యనిధులు, పణ్యయువతులు పొలుతుర♦ప్పట్ట
నమున. 335

ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 30.

సీ. మొలకచీకటి జల♦జలరాల్పఁగా రాదె, కెఱలు మించినవీరి♦కురులయందు
కెరలించి యమృతంబు♦గిలకొట్టఁగారాదె, ముద్దుమూటెడివీరి♦మోవులందు
పచ్చబంగారుకు♦ప్పలుసేయఁగారాదె, గబ్బిమీఱినవీరి♦గుబ్బలందు
పండువెన్నెల తేటఁ♦బరిఢవింపఁగ రాదె, నగవుగుల్కెడివీరి♦మొగములందు
గీ. నార కరవాఁడిచూపుల♦యోఘళంబు, బాపురే భూరికటితటీ♦భారమహిమ
చాగు మదమందగమనల♦క్షణములనఁగ, నేరుపులమింతు రప్పురి♦వారసతులు.

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 117.

క. కాదంబరి స్వాదించియు, మోదంబునఁ గౌముదీస♦ముత్కర్షము సం
పాదించియుఁ దబ్బిబ్బుగ, వాదెంతురు రేలు వార♦వనితలు వీటన్. 337

కువలయాశ్వచరిత్రము, ఆ 1 పద్య 87.

సీ. తొడనిగ్గులకురంభ♦తోడ్తోడఁ దలవంప, శశిరేఖ నొసలికి♦సగముగాఁగ
దరహాసమునకుఁ జం♦ద్రికళ వెల్వెలఁబాఱ, నెమ్మోమునకుఁ గలా♦నిధి కృశింప
మునుతిలోత్తమమించు♦ముక్కు తేటకువాడ, హేమ మెచ్చఁగ నెమ్మె♦యికిఁగరంగఁ
దతబాహుల కనంగ♦లతిక కొండలువ్రాక, నరిది చూపులకింత♦హరిణి బెదర
గీ. ఘలముఁ గొని పల్లవావలిఁ♦బాసిపోక, యలఁతిగాక పలుకఁబాఱ♦కెలమి పడక
పడకవన్నియదఱుగక♦పచ్చఁదనము, వీగక వలం దగులకుంద్రు♦వేశ్య లచట.

బహులాశ్వచరిత్రము, ఆ 1 పద్య 88.

సీ. పలుకులు మత్తకో♦కిలవైఖరుల గొల్పఁ, గురులు చామరముల♦సరణిఁ దెల్పఁ
తనువుకాంత్రితావు లు♦త్పలమాలికల సీనఁ, జెవులు మంగళమహా♦శ్రీలఁ బూనఁ
జంపకమ్ముల సునా♦సలతీరుఁ దలపించ, గమనముల్ వనమయూ♦రములనించఁ
దరలభాగములు సే♦త్రిం... గనిపించ, హాస్యంబు లంబురు♦హముల మించ
గీ. హ్రాప్యసూక్తి ప్రవీణత♦నెసఁగి రౌర, చతురనవరసలసల♦కృతులు వీఱ

వర్ణనాకారమైన కా♦వ్యంబువోలె, నగరి వెలయాండ్రింపిండు మ♦న్మథునిదండు.
నలచరిత్రము, ఆ 1 పద్య 196.

గీ. సాటిగాఁ జూచి మెచ్చఁగ♦చ్చరలఁదలిరుఁ, బాప్రియమునవాటపాటల♦గాయకమున
నలరు జారవయోవృష♦భాళి వల్లె, తాప్రిటిదాఁటులు పురి వెల♦బోటు లరయ.
వేదాంతరసాయనము, ఆ 1 పద్య 21.

గీ. పల్లవానందరూఢిచేఁ ♦ బరిఢవిల్లి, పరభృతాంచితలీలచేఁ ♦ బ్రౌఢిఁ గాంచి
సుధురకలకంఠమహిమచే ♦ మహినిమీ రె, నలఘుకరమైనపురవార♦యౌవతంబు.
ఒడయనంబివిలాసము, ఆ 1 పద్య 23.

సీ. రంజితాధరసుధా♦రసనమేతంబులై, ముఖచంద్రబింబముల్ ♦ముద్దు గులుక
నవతంసకుసుమతా♦రావళీయుతములై, కచభారతమసముల్ ♦గరిమఁ జూపఁ
గమనీయమణిమరీ♦కాఘురాంచితములై, కుచకుంభశైలముల్ ♦కొమరు మిగులఁ
గంకణేందోగ్రపలాం♦కమిళింపచణములై, పాణిపద్మంబులు♦పరిఢవిల్లఁ

గీ. గలిత మోహనరూపరే♦ఖావిలాస, విభ్రమంబులు జగమెల్ల♦వినుతిసేయ
వతులగతి వారశృంగార♦వతులు వేన, వేలు విహరింతు రెపుడు న♦వ్వీటియందు.
అనిరుద్ధచరిత్రము, ఆ 1 పద్య 67.

శా. ఆవీటంగల వారకామినులు రం♦భాద్యప్సరఃకన్యకా
ప్రావీణ్యంబులు మెచ్చ రెన్నఁడును ని♦ద్రాహారవీటీలస
ద్భ్రావిక్షేప సుఖంబులేదనెడు సం♦తోషంబునంజేసి రా
జీవాస్త్రప్రసవాశుగంబులగతిన్ ♦ జెన్నొందితారుండుటన్. 403
పద్మినీపరిణయము, ఆ 1 పద్య 65.

సీ. లోకమోహనకళల్ ♦ చేకొనియుండంగ, నతను బాణములంట ♦ యబ్బురంబె
మహనీయలీలల♦మానసంబలరింప, నంచబోద లనంగ♦ననుపుపడదె
గగనమధ్యమనోజ్ఞ♦గతులు శోభిల్లుటఁ, జుక్కలంచు వచింప♦నూటిపడదె
వలపులుగొలుపు చె♦ల్వములు రాజిల్లుటఁ, బుష్పమంజరులని♦పోల్పఁ దగదె

గీ. వీఁనన నారు సిఁసన♦విజితరంభ, లంచితేక్షావధీరిత♦హరిణలగుచు
నచ్చరలమీఱఁజాలు నొ♦య్యారములను, వెలవెలందుక లుందు ర♦వ్వీటియందు.
కవిజనరంజనము, ఆ 1 పద్య 14.

శా. భవ్యార్థాగమమంత్రతంత్రవిధులన్ ♦భావంబుదీపింపఁగా
స్తవ్యశ్రీకరహోమయాగమహిత♦చ్ఛందస్స్ఫురద్వృత్తితో
నవ్యాజోన్నతమైన దవ్వరహిత♦వ్యాపారము ల్మీఱ వా

స్వచ్ఛ ల్వారసతుల్ పురిం బొలుతు రెంచన్ యజ్ఞపత్ను ల్బ్రాసెన్. 405

అచలాత్మజాపరిణయము, ఆ 1.

చ. ఘలుఘలుఘల్లుఘల్లుఘలుఘల్లని ఘంటలచేతఁ గాళ్ళపై
గొలుసులమండపున్నడలఁ గాల్పుల హంకరణంబు లొరచూ
పులవిడివాటు భాగజప్రబూనిక లాసకలున్ మదోద్ధతుల్
దొలుకఁగ గంధసింధురముఁ బోయనఁ బొల్తురు వారకామినుల్. 406

రాధామాధవసంవాదము, ఆ 2.

మ. ఆతులార్ధాశ్రియావృత్త స్తిమితశంకాస్వీత లంచత్పదాం
కిత లభ్యంతరభావగోపన లస్రీ భూతబంధాద్యలం
కృత శ్రీణకళాప్రవీణ లతిచతీ్ర భూతపర్ణాభిశో
భిత లై కావ్యవధూవిధంబుగణికాబృందంబు లొందుం బురిన్. 407

మిత్రవిందాపరిణయము, రావు. జ. రం. ఆ 1.

సీ. భమ నఖంబున కోడి నీనుఖమై నిర్వికా, గత వాదిగా స్వచ్ఛగతికి నోడి
వినతమై ముఖకలావ్యాకులయి గతికోడి, కకలతఁ గరమూలి వెలఁది తొడల
సిరికోడి కరబహిష్కృతమై కువృత్తి చే, నడుము మిన్నంది ......
శాతముఖంబయి సారసాయతలోచ, నావయవద్యుతి కవల నోడి
గీ. విపుల శుచివృత్తి దుర్వ్యస్త విక్రృతి విడిచి, యాశుగతినంతమునవిగ్రహంబుఁ దాల్చె.
వెఁదియనిషిలచుకొనియు నవ్వేలవెలంది, కుచ్ఛయానరానిగయ్యేఁ బోయ యుక్తిలేక.

రాధాకృష్ణసంవాదము.

సీ. పెదవిమెదల్చిరా మృదులపల్లవరాగ, సౌందర్యమాధుర్యవిస్యంద మొలుకుఁ
గేల్మమలంచిరా కిసలయాంబుజకోశ, లీలాభివయసన లేఖలలరుఁ
గన్నులల్లార్చిరా కమలకాండాళికో, త్పలవివిధానుభావములు గురియుఁ
గాలుగదల్చిరా కలహంసకాకల్ప, కమనీయలాస్యవైఖరులు వఱలు
గీ. మేను మెలగించి రా నుగుణానుబంధ, రతమనోజ్ఞోజ్జ్వలాంగషోరచులు వెలయు
సిరులనిగ వొందుతత్ప్రదేశగమునందు, చెలఁగుచెలయా నడ. స్మరజయశ్రీలు గారె

- ఇందుమతీపరిణయము, మతు. నృసిం. ఆ 1 పద్య 19.

చ. పొగరుమిటారి .... భూవరసంక్తినసించి కన్బొమల్
జిగిదగు కార్ముకంబులుగఁ జేసి మనోహరమైన యార్లు నా
ర్లగతి నొనర్చి చంచల విలోకనబాణము లంపవెర్చి కెం

జిగురుకటారిదాకఁగని జేవ గలంతురు వార్శికామినుల్. 410

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 1.

సీ. అమితరసపాత్రధి నలరెడు సరసుల,
 సెనయూటవలనఁ బల్లిమ్మలనంగ
లలితబంధవిశేషముల మహాభోగులఁ
 దనుపుటవలన భోగినులనంగ
ఘనతరాగముల పెంపెనపి పల్లవలాభ
 గరిమఁ దాల్చుటఁ గలకంఠులనఁగఁ
దత్జ్ఞులు వినుతింపఁ దగు పెల లందుచు
 మనుటచే సురుచిమణు లనంగఁ
గీ. బ్రబలి తతమంజులాస్యవిభ్రమసమృద్ధ
 లరఁబ్రతిభరతరహాస్యములను వెలఁతు
లగుచు రంభాదులనుగెల్చుసొగసునఁ బరి
 వెలయుచుందురువారమఁదలు భళిరె.

భద్రాపరిణయము, ఆ 1 పద్య 144.

అభిసారికలు.

సీ. శంపాలతికఁ బెంపెసంగు సెమ్మెనులఁ, గస్తూరిమళ్లకోకలు చెలంగ
రంగుబంగరుబొంగరాలఁగేర్......, రహిమీఱనగుకప్పు రైక లలర
దరమునుందరముఁ జింపరనొందఁజేయు గ, శసలి నిండ్రనీలములు గాలి
వదనైనఁ బ్రియుల గాఢాలింగనములొప్ప, సెదలగుంపులమృగమదము తెనఁగ
గీ. శ్యామసుందరవితతి సెంపొంగ నైన, విఱులుతుఱుమునఁ దుఱిమితత్తరముదోఁప
వనుపుఁ గాండ్రహితమ్ముఁ గనంగఁ జనిరి, ప్రకటమతులై నిశాభిసారికలగుంపు.

సత్యభామాపరిణయము, ఆ 3 పద్య 64.

ఉ. నల్లనిచీరఁగట్టి కడు ♦ నల్లనికాటుక కంటఁబెట్టి ధ
మ్మిల్లముఁ జక్కఁబెట్టి మది ♦ మెచ్చగుకస్తురి బొట్టుఁబెట్టి రా
జిల్లెడు నల్లఁగల్వగమి ♦ చేతనుబట్టి మనోజ్ఞచారిణీ
పల్లవపాణులుం జనిరి ♦ పల్లవకోటి నివాసభూమికిన్. 415

శ్రీకృష్ణవిలాసము, ఆ 3.

విటులు.

సీ. అతివినోదముగాఁగ ♦ రతుల మెప్పించు నీ,
పచ్చలకడియాల ♦ పద్మగంధి
చక్కెరమోవిచ్చి ♦ చవులఁ దేలించు నీ
ముత్యాలకమ్మల ♦ ముద్దులాఁడి
తృణముగా లోఁజేయు ♦ నెంతటివాని నీ
నీలాలముంగఱ ♦ నీలవేణి
వెలలేనిపొందిక ♦ విడివడ మెఱయు నీ
కెంపులబొగడల ♦ కీరవాణి
గీ. యనుచుఁ దమలోన నెఱజాణ ♦ తనము మీఱ, వారకాంతామణుల మేలు ♦ వార్తలెల్లఁ
దెలుపుచును వెన్నెలబయళ్లఁ ♦ గలసి నగుచు, విటులు విహరింతురప్పురీ ♦ వీథులందు.

విజయవిలాసము, ఆ 1 పద్య 81.

ఉ. పాటపుకూసముల్విడిచి ♦ వాటుకఁ దోఁటలఁ దాము నిల్చి చ
ల్గాటులు సేయఁగోరి తగు ♦ లాటపు బోటుల రాక గాంచుచున్
బాటలు నిక్కిచూచుచును ♦ పాంథులయుక్కడి గాఁగ నుక్కుచున్
జాటులఁ బొంచియుండిరి భు ♦ జంగులపోల్కి భుజంగవర్గముల్. 417

మ. సొగసుల్గుల్కెడు తెల్లపట్టువలువల్ ♦ సొంపొప్పఁగాఁగట్టి బల్
మగరాల్చెక్కినసొమ్ముఁబెట్టి సిగలన్ ♦ మందారమాలావళుల్
మిగులం జుట్టి విలాసవైఖరిఁదగన్ ♦ మేల్వెండిబెత్తంబుఁ బెం

పుగఁ జేపట్టి భుజంగులేగిరి వాటీ♦పుంజంబులం గూడఁగాన్. 418

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 3.

సీ. సారసదళనేత్రి ♦ చంపకమాలికల్, గూర్చియిచ్చెదనీకుఁ ♦ గోర్కెదీఱ
సమదేభగామిని ♦ సరసిజంబుల నీదు, పేరునఁ గూర్చెదఁ ♦ బెంపు దనర
నుత్పలమాలికల్ ♦ హారాయలుమీఱ రచించి, యిచ్చెద నీకు నో♦యింపులాఁకి
మంజుభాషిణి మణి♦మాలాదులను నీకు, నొసగెద నొగిఁ జేర్చి ♦ పసదలిర్ప
గీ. నరుచు నతినర్మగర్భవా♦క్యముల నాడి, జారులగు కోవిదులు రేయి♦జారిణీని
తంబినులఁ గూడి వేకువ♦డంబుమీఱ, మునుఁగులిడి పోవుచుందురు♦పాసఁగఁ బురిని.

కవిజనచకోరచంద్రోదయము, ఆ 1 పద్య 70.

వనవర్ణనము.

మాలిని. ఏచి తనర్చి తలిర్చిన క్రోవుల ♦ నిమ్మగు తావుల జొంపములన్
బూచిన మంచి యశోకములన్ సుర♦పొన్నలఁ బొన్నల గేదఁగులన్
గాచి బెడంగుగఁ బండిన యా సహ♦కారముల న్గదళీతతులన్
జూచుచు వీనుల కింపెసఁగన్ విను♦చున్ శుకకోకిలసుస్వరముల్. 420

భారతము ఆది ఆ 4 పద్య 19.

సీ. చంచులఁ జిగురాకుఁ ♦ జించి తోడుచు నలి, నెలుఁగించు గండుఁగో♦యిలలసొంపు
నలరఁ దేనియఁ గ్రోలి♦యొలయు సోలంబున, మరియు తేఁటులను♦మ్రోఁతయింపుఁ
జనిపండ్లరసమాని ♦ తమలోనఁ జెలఁగుచుఁ, బలికెడు రాచిల్క ♦ పదువు రంగు
గొలఁకుల కెలఁకులఁ ♦ గూడి క్రీడించుచుం, డెడు నంచతండంబు ♦ నడబెడంగుఁ
గీ. దరఁగఁ దేలుచుఁ బూఁదీవ♦దగులఁ బడుచు, వచ్చు చిఱుగాలిసోఁకును♦మెచ్చి మెచ్చి
తగిలి కొనియాడుచును విన♦తయును గద్రు,వయును మున్నిటి చేరువ♦వనమునందు.

భారతము అను. ఆ 1 పద్య 181.

సీ. ఎనసి యొండొంటితో ♦ ననఁగి పెనంగెడు, నవలతాతరు మిథు♦నముల సొగసు
సహకారపల్లవా♦స్వాదనక్రీడలు, సలుపు కోకిలదంప♦తుల బెడంగు
పొలయలుకలను చె♦ల్వుల నటించుచుఁ ద్రాలు, విటకులటాసుల ♦ విలసనంబు

సరసదాడిమఫలా♦స్వాదనలీలలఁ, గరమొప్పు శుకవధూ♦నరులచెన్ను
గీ. హంసవరటామనోజ్ఞవి♦హారవిభ్రమములఁ గొమరారు కమలషం♦డములభాతి
నర్థిఁ జూచుచు హలధరుం♦డల్లనల్ల, నేఁగి యొక్కెడ నొకపాద♦రింటి లోన. 422
మార్కండేయపురాణము, ఆ 1 పద్య 180.

చ. దలముగ నెల్లప్రొద్దును ల♦తానివహంబుల రాలు పుప్పొడుల్
పులినతలంబులై చెలువుఁ ♦ బూనఁగ మీఁదటఁ దేలు కేతకీ
దళములమొత్తె మోడల వి♦ధంబునఁ జేలఁగఁ బాఱుఁ బెద్దనై
ఫలరసవాహినుల్ పురము♦పాంతవనంబులఁ గొన్నిచోటులన్. 423
కేయూరబాహుచరిత్రము, ఆ 1 పద్య 60.

సీ. సరసపుష్పపరాగ♦సైకతంబులుదీర్చి, తేనియకాలువల్ ♦ తెరలిపాఱ
రమ్యమయూర సం♦భ్రమలీలఁ గల్పించి, ఘన తమాలాంబుద♦కాంతిదనర
లతికావిలాసినీ♦లాస్యంబు ఘటియించి, చతురమారుతనట♦స్వామివోలెయఁ
జారుపల్లవరాగ♦సంధ్యామహిమఁజూపి, విమలకోరకతార♦కములు మెఱయ
గీ. సతతవిహరణదంపతి♦చారుదేహ, రత్నభూషారుచిస్తోమ♦రమ్య మగుచుఁ
బొలుచు నారామసమితిత♦త్పురమునందుఁ, గల్పకావలిభువిమీఁదఁ♦గలిగెననఁగ.
విక్రమార్కచరిత్రము, ఆ 1 పద్య 89.

సీ. మదషట్పదంబుల♦మధుపానభూములు, రాజకీరంబుల♦రచ్చపట్లు
పుంస్కోకిలంబుల♦భోజనశాలలు, మలయానిలంబుల♦మలయు నెడలు
నవమయూరంబుల♦నాట్యరంగంబులు, మకరకేతనుసభా♦మండపములు
విటవిటీజనముల♦విరులచప్పరములు, మధులక్ష్మికై పథ్య♦మందిరములు
గీ. అలవసంతునిలీలావి♦హారసీమ, లిష్టలంబగువలపుల♦పుట్టినిండ్లు
చిరపరిశ్రాంతపథికసం♦జీవనములు, పావనము లప్పురంబున♦బాహ్యవనులు. 425
శ్రీరంగమహత్త్వము, భైర. క. ఆ 4 పద్య 1013.

సీ. ఉరగపూత్కారధూ♦మోగ్రగంధముఁబాసి, పొలయుఁబోయీతావి♦మలయపవనుఁ
డనలాక్షుపెడబొబ్బ♦నలమిన తలదిమ్మఁ, బాయుఁబోయీతేంట్ల♦పాటమరుఁడు
ఘర్మసామీప్యసం♦కలితదాహస్ఫూర్తి, నాఁగుఁబోయీనీడ♦నల్లమధుఁడు
గరళసౌదర్యాప్తి♦కర సుధాకటుకత్వ, ముడుపుఁబో యీతేనె♦నోషధీశుఁ
గీ. డనఁగఁ జంపక కురువక♦పనస తినిశ, నిచుల వంజులదాడిమీ♦విచికిలామ్ర
పాటలీ పూగ కేసర♦ప్రముఖతరుల, సొబగుమీఱునుద్యానంబుఁ♦జొచ్చియచట.
మనుచరిత్రము, ఆ 3 పద్య 73.

లయగ్రాహి.

ఈయిలఁగలద్రుమము♦లీయెడనమాడెనని, పాయకనుతింపనను♦వైయిరులుగ్రిమ్మన్
రాయకులకర్ణతతు♦లేయములుగానళులు, మ్రోయుచుగుళుచ్ఛముల♦చాయలనటింపం
గాయజునివాజులకు♦దాయములనందగిన,యాయతరసాలముల♦తోయములఁగ్రాలన్
శ్రీయెదలియూఅలకు♦పాయమయిచెన్నలరు, నాయుపవనంబుజగ♦నాయకుఁడు
సొచ్చెన్.427

జసవపురాణము, పి. సో. ఆ 4 పద్య 224.

సీ. విరహిరక్తముతోడి♦మరునిబల్లెము లన, నెల్లెడ విలసిల్లు♦పల్లవములు
బాంధమేదస్స్నేహ♦భరితకామాస్త్రాళి, నా నొప్పు సరస ప్రసూనములును
భావజుమిడిపింటఁ♦బాఱు నీలపు గుండ్ల, భంగిఁ జరించు పు♦ష్పంధయములుఁ
జేతోజబాణసము♦ద్ఘాతధూళియనంగ, రాజిల్లు సుమనఃప♦రాగములును

గీ. నసమసాయకజయబిరు♦దావళీని, పాఠవరవందిజనఘనా♦ర్భటి యనంగఁ
గడు విజృంభించు శుకపిక♦కలకలములు, నెలఁతకును గుండెదిగులుజ♦నింపఁజేసె.

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 3 పద్య 35.

లయభాతి.

అలికులము నీలముల♦చెలువమువహింపనవ, దళములు హరిన్మణుల♦పొలుపునఁదలిర్పం
దలిరుగమికెంపులుగఁ♦బలుదెఱఁగుకొప్పివ్వరుల,విలసనముముత్తియపు♦గుళికలకుఁదర్పం
గలమణులకుం బసిఁడి♦తళుకులకు నీ డగుచు, వెలయఁగఁబరాగములు♦లలితపువితానం
బులుగ గృహముఖ్యముల♦చెలువుప్రతిబింబములఁ, బలెఁ బురమునద్దెసలఁ♦బొలుచు
ను వనంబుల్.429

కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 115.

ద్విపద.

ననుచు కందములకం♦దములకుందముల, ఘనలవంగముల లుం♦గములఁ దుంగములఁ
దరులఁ గేళీశైల♦దరుల నిర్ఝరుల, సరసకుంజములఁ గం♦జముల పుంజముల
లలితపాలములఁగో♦లములఁనుమాధ, వులను మావులను రా♦వులను దావులను
గాలి భృంగాళితోఁ♦గ్రాలి సూనాళి, ధూళిమైఁ బోలి మ♦ధూళిమైఁ దేలి
మించి యెంతయు సంభ్ర♦మించి రమించి, పంచబాణునివెన్న♦బలమైచలింపఁ
గమ్మవిల్తుఁడు దాడి♦గదలంగ నెగయు, దుమ్మలోయనఁ బుప్ప♦దుమ్ములు నెఱయ
వెడవిల్తు కత్తుల♦విరహిరక్తములు, వడియు జాడఁ జిగుళ్ళ♦వడిఁ దేనె లురుల
హరికృపాదృష్టికే♦నగునిందువింటి, సరణిఁ బికశ్రేణి♦చదలఁ జూపట్ట
బాలమాపతచల♦ప్పగ్గంబౌఘు, మాలోలభోగభో♦గాళిఁ గేళింప

గగనంబునొరయుశాఖల మొగగుత్తు, లగణింపదాతలవణకింపుచుఁడఁ
గనకపునదిపిల్లకాలువలనఁగ, ఘనచూతరసములుత్కటములై నిగుడ
సతులమోవులఁ గ్రోలుసరసులు బోలె, లతలబింబములు చిల్కలుఁగ్రోలు చుండఁ
దరులక్ష్మిహాలికక్షతములిచ్చె ననఁగఁ, గరకబీజములు శాఖల నొప్ప నొప్పు
సందీప్తసవనంబుసకలయోగీంద్రు, బృందైకభవనంబుబృందావనంబు. 430

అష్టమహిషీకళ్యాణము, ఆ 1.

ఉ. వాడినదేహవల్లులునువక్రములైన నఖవ్రణంబులున్
గూడిన పత్రిజాలములుకుల్కెడి ఘర్మమరందబిందువుల్
వీడినకేశభృంగములువింతలుగా విలసిల్లుచుండఁగాఁ
జూడఁదగెన్ రతాంతసతిచొప్పున నవ్వని యప్పు డొప్పుగన్. 431

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 8 పద్య 29.

సీ. అనిమిషాధీశునందనవనంబునుఁబోలె, మందారకల్పద్రుమహితమగుచు
బాణవైరికుమారుతూణీరమునుఁబోలె, నవపుష్పకాండసనాథమగుచు
వనజనాభునిసుదర్శనచక్రమునుఁబోలె, దివ్యబృందావనోద్దీప్త మగుచు
గగనగంగాతరంగ ప్రవాహమువోలె, నవిరళామృతఫలోదారమగుచుఁ
గీ. బ్రౌఢదివ్యవధూముఖాబ్జమునుఁ బోలె, జారుతరకీరమధువాక్ప్రచార మగుచు
నలరు నవ్విప్రనారాయణార్యుపుష్ప, వాటి సంకల్పభవపటవాసపేటి. 432

వైజయంతీవిలాసము, ఆ 2 పద్య 3.

సీ. తరుణచందనలతాతనుసౌరభముతోడఁ, బద్మినీజాతివైభవముతోడ
సందీప్తకుంజరాశన మధ్యమముతోడ, నవమంజుకుచపాటనంబుతోడ
మన్మథబాణ నిర్మలరూపగతితోడఁ, బున్నాగకలనాభిపూర్తి తోడ
దుర్వారకాంచనద్యుతివిశేషముతోడఁ, బటుదంతకోరకపంక్తితోడఁ
గీ. దనరి తరుణియుఁబోలె నిస్తంద్రసాంద్ర, చంద్రకాంతాలవాలవిశాలలీల
బాల సురసాల సుఁసాలసాల వకుళ, తాల హింతాల ముద్యానజాలమలరు.

భానుమతీపరిణయము, ఆ 1 పద్య 18.

శా. ఆమోదాన్వితపల్లవైకగణికాశ్యామాంకముం బ్రిస్ఫుర
ద్దామోద్యద్దళముం బ్రఫుల్లకురువిందపహోజ్జ్వలత్సాలజా
లామేయోన్నతమున్ [illegible] వ
[illegible] శౌరిక[illegible] [illegible]. 434

సీ. కలకంఠసముదాయ♦ములకు భోజనశాల, జగహజారంబు వ♦సంతమునకు
నవ్యాలయానూతి♦కాయుధాగారంబు, గరిడి మందసమీర♦కాండమునకు
నళిపోతసమితికి♦నాపానసదనంబు, సంకేతభవనంబు♦శైత్యమునకు
శుకముఖద్విజరాజు♦లకు ధర్మసత్త్రము, నృత్యగేహము బర్హి♦నికరమునకు
గీ. మానినీజాతసంజాయ♦మానమాన, దానకలనాధురీణ వ♦చోనిదాన
శారికానూనవివిధచే♦ష్టావితాన, జీవనం బనఁదగుఁ దత్పు♦రీవనంబు. 435

చంద్రాంగదచరిత్రము, ఆ 1 పద్య 37.

సీ. రమణీయతరపత్త్రి♦రథపిహారములంది, ఘనమత్తసారంగ♦గతుల నలరి
పటుగంధవద్ధరి♦వలనాప్తిఁ జెలువొంది, మొనమించుదళముల♦వినుతిఁ గాంచి
శ్రీవిలసిల్లు నా♦నావర్ణములమీఱి, కదళికాచలనవై♦ఖరులఁ దనరి
యురుతరసాలశి♦ఖరములమిన్నంది, పల్లవామోదసం♦పదలఁ బొదలి
గీ. ప్రబలు మల్లులయుద్ధతిఁ♦బరిఢవిల్లి, చంద్రకాంతస్థలీవిలా♦సముల నమరి
చారుమహిళాభిశోభియై♦చంద్రవదన, యౌవనముఁ గంటె పట్టన♦శ్రీవహించె.

మిత్రవిందాపరిణయము, కుం. వెం. ఆ 2 పద్య 85.

సీ. సురసాలసంతతి♦సురసాలసంతతి, గతి ఖగాళికి ఫలో♦న్నతి యొసంగు
మహితకాంచనములు♦మహితకాంచనముల, పోలిక నామోద♦ములు ఘటించుఁ
గలితపున్నాగముల్♦కలితపున్నాగము, లట్ల కొమ్మలతోడ♦నమరియుండు
రంభాదినటనము♦రంభాదినటనము, కరణి మరుత్ప్రసం♦గములఁ బొదలుఁ
గీ. బనసలెంతయు బనసల♦భాతి ద్విజుల, కును బదక్రమసంయుక్తిఁ♦గొమరు మీఱు
నగము లున్నతినగముల♦పగిది వనుల, నలరుచుండు పవిత్రంబు♦లగుచుఁ బురిని.

బిల్హణీయము, ఆ 1 పద్య 27.

సీ. చెలువంపుఁ జిగురుటా♦కులు పాదములు గాఁగ, నవకంపురంభ లూ♦రువులు గాఁగ
సూనవాసనలు నె♦మ్మేనితావులు గాఁగ, నొఱపైన లతలు బా♦హువులు గాఁగ
గజనిమ్మపండ్లుచొ♦క్కపుఁగుచంబులు గాఁగఁ, గలకంఠరుతులు వా♦క్యములు గాఁగఁ
దులలేనిమల్లెమొ♦గ్గలు దంతములు గాఁగ, సుమిళిందమాలికల్♦చూపు గాఁగఁ
ఆ. బల్లవితతమాల♦పాదపచ్ఛాయలు, సరసమైన వేణి♦భరము గాఁగ
సెన్నఁ దగియె నప్పు♦డిందుబింబానన, యౌవనంబు బోలి♦యవ్వనంబు. 438

అనిరుద్ధచరిత్రము, ఆ 2 పద్య 45.

మ. నవసూనాంచితశాఖలాయెడనెడన్♦రత్నాంకసానుప్రభం
ధవ్ములంబై గుమిఁగూడుకోయిలలు చెం♦త న్మేఘబృందంబు గాఁ

బ్రివణం బ్రాఁకు లతాంగు లచ్చకలుగా◆భాసిల్లెడుం గంటె యా
చివురుంజొంపపుమావి మేరుగిరినాఁ◆జెన్నొందుఁ జందాద్రినా. 439

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము, ఆ 3 పద్య 18.

సీ. బాలాంబుజతిమాల◆మాలాభినవజాల, జాలామృతోల్లోల◆షట్పదౌఘ
రాగాదిపరమాగ◆మాగాంతసుపరాగ, రాగావచణభాగ◆రాళిపవన
కేళీగృహన్యాళి◆పాలిస్థితపికాలి, కాలీనరవలోలి◆తాధ్వగాత్మ
రాజీవశరవాజి◆వాజీననిరతాజి, తాజీజనకరాజ◆తామ్రఫలిక
గీ. భవ్యబుతుకాంతకాంతతా◆త్పర్యసృష్ట, ఘనవిషమబాణ బాణసం◆ఘాత కలిత
తిలక మధుగంధ గంధసం◆చులుకితాశ, కనదచిరధామధామ యి◆వ్వనికఁ గంటె.

చంద్రికాపరిణయము, ఆ 4 పద్య 53.

క. నలఫులపాణింధమములు, మలయానిలముల విహార◆మందిరములు పూ
విలుతుని యాయుధశాలలు, చలువలజన్మస్థలము ల◆చటిపూఁదోఁటల్. 441

కవిజనరంజనము, ఆ 1 పద్య 17.

సీ. బాలాలినివహాంబు ◆ బాలాలిభంగిని, లతలపైనిలిచియా ◆ లతులు సేయ
కోయిలజవ్వనుల్ ◆ గూడి కుహూకార, కాహళధ్వనులు చొ◆క్కముగఁ బూన
రాయంచలేమలు ◆ రహి నిల్వఁబొగడంగ, రాచిల్కజవరాలు ◆ రాగ మనఁగ
మలయానిలుండును ◆ మందమారుతమును, నలతాళకునిరీతి ◆ నాటఁ జూప
గీ. సంభ్రమంబున మంజరీ ◆ స్తనము లారయ, వైభవంబునఁగరపల్ల◆వములు సాఁచి
తరులతాంగవితతులు న◆ర్తనలు సలుప, నంతకంతకు వనలక్ష్మి ◆ యతిశయిల్లె.

పర్వతపురాణము, ఆ 4.

సీ. గురుతరోజ్జ్వలపుష్ప ◆ గుచ్ఛవక్షోరుహ, కోమలవల్లికా ◆ భ్రూమనోజ్ఞ
కుందకోరకదంత ◆ బృందబింబాధర, శోభిత శాఖాభు◆జాభిరామ
ఫుల్లసముల్లస◆త్పుష్పసంహతిహాస, చంపకకుసుమాతి ◆ చారు హాస
శుకపికకలనాద ◆ సురుచిరషట్పద, చయవేణి కిసలయ ◆ చారుపాణి
గీ. కదళికాసక్థికమనీయ ◆ కనకకలిత, వేదికాజఘనానూన ◆ విలసమాన
యనఁగఁ దనరెడు వనలక్ష్మి◆కైనగలాదె, మాధవునిపొందుగలదిందు◆మనకుఁజూడ.

ఉషాకళ్యాణము, ఆ 4 పద్య 111.

సీ. కలమాబ్జబిసదళ ◆ కాంతిసమ్మిశ్రిత, వరపిశంగారుణ ◆ హరిత రుచులు
నెరయఁగాఁగలిగిన ◆ చరదింద్రచాప ఖం, డాభంబులైనతో◆యములు గాంచి
యుడాకుటనఁటు◆నెగయుపుస్ఫడి జాలు, మైఁటుగోలెనుసాగె◆మాటుకొను చాఁ

గీ. మన్మథారామములపొంత♦మలసిమలసి, శుకపికాళివిహారంబు♦చూచిచూచి
సతులుఁ దాను జరించు వ♦సంతవేళఁ, బ్రమదవనమున విశ్వభూ♦పాలవరుఁడు.
కావ్యాలంకారచూడామణి, ఉల్లాస. 3 పద్య 116.

సీ. కిసలయంబులతోఁగ♦గెంగేలుదడవెట్టి, విరులపై నఖకాంతి♦విజ్జరాల్చి
లేఁదీగెలకుఁ బిసా♦లిలఁ గానుకయిచ్చి, గుత్తులుఁ జాలిండ్లు♦గొలిచి చూచి
చలిగాలినిశ్వాస♦సౌరభంబులనాఁగి, యళిపంక్తిఁ గురులతో♦నలుకఁదీర్చి
పుష్పాస్త్రసెలగండ్ల♦నులువియ్యమందించి, పూఁదేనెఁ జెమటల♦బుజ్జగించి
గీ. తొడలుననఁటికంబంబులు♦మెడలుఁబోక, బోదెలుసెలుంగులును బర♦పుష్టరుతులు
మాటలునుగీరభాషలు♦మక్కళించి, చిగురుఁబోఁడులు వనకేళి♦చేయఁజేయ. 454
ఉత్తరహరివంశము, ఆ 5 పద్య 50.

మ. సహకారాధిపుఁగౌఁగిలించుకొని వా♦సంతీలతాకాంతసా
రహరిద్రారసగౌరకేసరములన్♦రంజిల్లుమాధ్వీకవా
ర్గహరీస్వేదముచూపఁబట్టపగలే♦లాయింతటన్ సిగ్గులే
దహహా యంచుఁ దొలంగి నవ్వెఁ జెలిమా♦ద్యమ్ముద్దరాలయ్యెడన్. 455
మ. ఒకరామాతిలకంబు రత్నరుచితో♦నొప్పారు మందారకో
రకముం గర్ణవతంసత న్నిలుపుచున్♦రాఁగా లతాసక్తచూ
చుకచేలాంచలయై మెలంగి విడుమం♦చుం గేలు సాఁచెన్ససా
యకమూర్తిం దెగఁగొన్న మన్మథుని ప్ర♦త్యాలీఢపాదంబునాన్. 456
„ „ „ ఆ 4 పద్య 52, 53.

సీ. నుదతి మొల్లలు దెచ్చి♦నూడిదెయిచ్చినఁ, బలుతెఱంగులనవ్వఁ♦బాడి యగునె
కొమ్మసంపఁగిమొగ్గ♦గొమ్మరమ్మనిపిల్చి, న్యాయంబె యిదినాకు♦నానఁజూపఁ
బూఁబోఁడి యిపుడునా♦పూబంతులింక నీ, పాలింటివనుచు డా♦పంగ దగునె
కమలమొక్కటిచేను♦గాన్కగానిచ్చినఁ, గనుసన్నఁ గేళ్లింపఁ♦జనునె సకియ
గీ. యనుచు విభ్రమోల మేలంబు♦లాడుకొనుచు, నంగసౌందర్యసంసూచ♦నాభిరామ
చాటువాచాచమత్క్రియా♦సరణి మీఱ, గిల్లి రప్పుడు సతులు రా♦గిల్లి విరులు.
రామాభ్యుదయము, ఆ 1 పద్య 188.

సీ. అలరులకెత్తులో ♦ నఱచేతికెంజాయ, లొదవికోయిలల నో♦రూరఁ జేయ
నునుమేను లలసి భ్రమ♦నులమీఁదనొఱఁగుటల్, తీవలు భ్రాఁకిన♦తెఱఁగుఁదెలుపఁ
జెలికత్తియలలీలఁ ♦ బిలుచునున్నలుకులు, మదకీరములముద్దు ♦ మాటలార్వ
బుగబుగవలచును ♦ర్పులతావులెసఁగి భ్రో, న్నలకు విందువా♦సనలొసంగ

గీ. నిక్కికొనగొమ్మలందుఁ గో ♦ నీవిజాతి, బయలువడియొప్పనాభిరూ ♦ పములసొబగు
లంగలతలకు నరవిరు ♦ లై చెలంగ, సతులు పుష్పాపచయకేళి ♦ సలిపి రర్థి. 458

కవికర్ణరసాయనము, ఆ 4 పద్య 21.

సీ. కుసుమవాసనలెల్లఁ ♦ గొల్లలాడితి మింకఁ, బఱచుటామని యెంత ♦ పర్వులిడునో
చివురుజొంపములెల్లఁ ♦ జిదిమివైచితి మింకఁ, బగఱకోయిలయెంత ♦ యెగసిపడునో
ఫలపరంపరలెల్ల ♦ నులిచివైచితి మింకఁ, గొదమచిల్కలవెంత ♦ వదరుకొనునో
కమ్మఁదేనియలెల్లఁ ♦ గుమ్మరించితి మింకఁ, గట్టల్కనళులెంత ♦ చుట్టుకొనునో
గీ. యెఱుఁగరాదింతులారయీ ♦ లెఱఁగనిచట, మసలఁగానీక తోతెండు ♦ మనముగొనిన
కుసుమకిసలయఫలనవ ♦ ప్రసవరసము, లసమశరునకు నర్పింత ♦ మనుచు వెడలి.

వసుచరిత్రము, ఆ 3 పద్య 151.

సీ. అరవీడుకొప్పుల ♦ విరులవాసనకుఁ దో, రపుటూర్పుఁదావులు ♦ ప్రాపు గాఁగ
నడలమందతఁ జెంచు ♦ బడలికలకుఁ బిఱుం, దులవ్రేఁగుచనువ్రేఁగు ♦ తోడుపడఁగ
జెమటచిత్తడిఁ గ్రొత్త ♦ చెలువుగాంచినవళుల్, మొలనూళ్ళకాంతికి ♦ బలిమినొసఁగ
బయ్యెద లాడింపఁ ♦ బ్రభవించుకంకణ, నాదమందెలమ్రోఁత ♦ ప్రోది సేయ
గీ. మిగులరొదగాఁ గికాకిక ♦ వగుచురతుల, యాయములసోఁకనెద్దియే ♦ నాడుకొనుచు
సందడింపుమఁ బుష్పాప ♦ చయము సలిపి, యంతఁ గడఁగిరి డోలావి ♦ హారములకు.

కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 145.

ఉ. పుష్పాడి చల్లుతీవల క ♦ పూర్వగతిం గరమూలదీధితుల్
కప్పమొసంగుచున్ వలపు ♦ కానుక సేయుచునున్న పూవ్రబల్
గుప్పకు నూర్పుసంపదలు ♦ గూర్చుచు నేర్పున సంచరించిరా
కప్పురగంధులెందుఁదగుఁ ♦ గా యితరేతరబంధుకృత్యముల్. 461

సుదక్షిణాపరిణయము, ఆ 3 పద్య 63.

సీ. గొట్టుగు లేమావిఁ ♦ బొదలించె నొక్కర్తు, చూచియుఁ జేనంటి ♦ సొబగుమీఱ
బొన్నఁ బ్రేంకణమును ♦ బూయించె నొక్కర్తు, చిఱునవ్వునునుఁబాట ♦ దుఱఁగలింపఁ
బొగడను గంకేళిఁ ♦ దగవిరుల్ గలిగించె, నెమ్మిఁ గల్లుమిసి త ♦ న్నియు నొకర్తు
కొసరివావిలిఁ గొండ ♦ గోఁగును ననిపించె, మూర్కొని మాటాడి ♦ ముదిత యోర్తు
గీ. గ్రోవిఁ బూవులు నిండించెఁ ♦ గొమ్మయోర్తు, కదిసి కూరిమితోడుతఁ ♦ గౌఁగిలించి
చనుపకంబునఁ గ్రొన్ననల్ ♦ దనియనించె, ముదిత యొక్కతె తనముద్దు ♦ మోము జూపి.

యయాతిచరిత్రము, ఆ 4.

సీ. అల భారతీదేవి ♦ నసుదునె నని [illegible] చూపెఁ ♦ జెలువ యొకతె

యల రమాలలన నే♦నని హరిసన్నిధిఁ, జేరి వర్తించె మి♦టారి యొకతె
యల గట్టుపట్టి నే♦నని నవ్వుచును శివా, లింగనం బొనరించె ♦ లేమ యొకతె
యల వహ్నికాంత నే♦నని బర్హిసంగతి, నలరి వినోదించె ♦ నతివ యొకతె
గీ. యల మృగాక్షిని, నేనని♦యతిముదమున, మన్మథాలోకనము చేసె♦మగువయొకతె
యల యరుంధతినే నని ♦ కెలనిమౌని, గదిసి వేడుక రంజిల్లె ♦ ముదితయొకతె.
నలచరిత్రము, సి. ధ. ఆ 3 పద్య 227.

ఛ. గురుకుచలెల్లఁ జూడ నొక ♦ కోమలి సంపెఁగఁ జూడఁ జూపులన్
నెరసిన నల్లనయ్యెఁ జెలి ♦ నివ్వెఱయై కన హాసచంద్రికం
గరముగఁ దెల్లనయ్యె నది♦గాంచి యిదేమియటంచుఁ బట్టెఁ ద
త్కరరుచి నెఱ్ఱనయ్యె నది ♦ గారడియంచుఁ దలంచి రందఱున్. 464
,, ,, ఆ 3 పద్య 240.

సీ. కలవు లే వనఁజాలు ♦ గోఁదీవలు చలింప, వల్లీమతల్లికల్ ♦ వంచి వంచి
సమపీనకుచగుళు♦చ్ఛములు కంపముఁజెందఁ, గొమ్మిర్విరిగుత్తులు ♦ గోసె కోసి
లలితాంఘ్రిపల్లవాం♦ఘ్రులుదొట్రుపాటొందఁ,జిగురుటాకులబారుఁ♦జిదిమిచిదిమి
భుజమూలరుచిహేమ♦రజముబయల్ప్రాఁక, వలపుఁబుప్పొడులెల్ల♦డులిచిడులిచి
గీ. బాహునాళాధరోష్ఠబిం♦బకరకిసల, వదనజలజంబులకుమాఁగు ♦ వరమరాళ
శుకపికశిలీముఖాళికి ♦జుణిఁగి జుణిఁగి, సఖులు పుష్పాపచయకేళి♦సలుపునపుడు.
చంద్రాంగదచరిత్రము, ఆ 4 పద్య 199.

గీ. కురులు జడయల్లి మందార♦కుసుమ మునిచి,కప్పురపుబూదిమైఁబూసి♦గొప్పమల్లె
విరిసరు ల్దాల్చి తా మహే♦శ్వరుఁడనంచు, దానినదలించెనొకమత్త♦దంతియాన.
రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 62.

సీ. పొన్నగున్నలనీడఁ♦గన్నెమావులజాడ, మురియుచు డాఁగిలి♦మూఁత లాడు
వృక్షపుంజంబుల♦వివిధకుంజంబుల, నలరుఁ దీవియల సు♦య్యాలలూఁగుఁ
బుప్పొడుల పేరంట్లఁ♦గప్పురంపుటనంట్ల, నొప్పుగా వెన్నెల♦కుప్పలాడుఁ
బొదరింటిపట్టులఁ♦జదరంపునట్టులఁ, బంతుగాగోరింట♦బంతులాడు
గీ. వెదకిపువ్వులఁజిదుముఁదు♦మ్మెదలఁగదుము, ఫలరసంబులఁబిల్చుఁజి♦ల్కలనుబిల్చు
సిరులునలుదిక్కులనుదీడి♦చెలులఁగూడి, బాళినుప్పొంగి చంద్రిమ♦తీలతాంగి. 467
ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము, ఆ 3 పద్య 15.

సీ. అలరుతావులఁగూడు♦నలరుతావులఁజూడు, కోరకమ్ములయాన♦కోర కమ్మ
చాలమేలగుపొన్న♦చాలుమోలిగనున్న, మావికొమ్మలపండ్లు♦మావి కొమ్మ

బాలబిల్వములఁ జూడ◆ బాలబిల్వములు పోఁడ, కేఁగ్రాసుల కెద◆ కేఁగుమాను
పచ్చపూఁతలమించు◆ పచ్చపూఁతలనించు, చేలకొమ్మలఁ జూడ◆ చేలకొమ్మ
గీ లాక కదళితోపైఁ గోమ్మ◆లారఁ గసలి, నారికేళివనాళిఁ జె◆న్నారి కేళి
కింపుదులకింపొనరితమ◆కింపు మెఱయ, నాడిరతిపలు మరుఁడు వె◆న్నాడికొనఁగ.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 3.

సీ. చిగురుటాకులఁ గేలఁ◆జిగిమిటి మడిగాన, గండుఁగోయిలలెంక◆గనలనొక్క
ఫలసమూహములు సం◆గులునాంపలిమిగానఁ, గీరములు మ్రానెంత◆గినియునొక్క
తేనెవాఁకలు గట్టఁ◆దెమ్మెరలి మిగాన, భృంగదంపతులెంత◆రొంపిఁ దనొక్క
[illegible]
గీ చూతపల్లవప్రరోహంబు◆ గ్రోలదంతుఁ, బూతన్మృష్టిఁ గదుపక్కి◆ [illegible]
సపరివారంబుగాఁ బూజ◆పలుకు వలదు, వన మొక కొలంకున వాతె [illegible]

ఓషువతీపరిణయము, ఆ 3 పద్య 172.

సీ. చరియించు నొకకేకి◆ సురరావమున భావ, చూపెలఁ గొను శిలీ◆వగసికొనుచుఁ
గురియించు నొకచోట◆ సురవాటమున వాట, ము [illegible]◆బుష్పవృష్టి
స్మరియించు నొకమోర◆ శరసారనదితీర, మున మును గాంచిన◆భోగమును
దరియించు నొకవంకఁ◆దమిఁబొంకమగువంక, దరిపరిగొమ్మకై◆దండఁ దేయఁ

గీ. నొక్కచో నిల్చు నొకయిక్క◆ నిక్కి చూచు
నొకట సచివుని కేల్వట్టు◆ నొక్కచెంత
నుచితసల్లాపములు సల్పు◆ నొక్క దరిని
బూవుఁదేనియలాను నా◆భూమిభుండు. 470

శంతనూపాఖ్యానము, ఆ 2 పద్య 29.

సీ. సౌందర్యమానీలతా◆ సౌకర్య మెల్లను
జూచితివే మె యో◆సుందరాంగి
పుష్పసమృద్ధిచేఁ◆బొదలెడి యిండ్లపైఁ
గాంక్షించియున్నావె◆కంబుకంఠి
సహకారభూరుహ◆చారుఫలములి
చ్చటను నపేక్షించు◆చంచలాక్షి
శాఖోన్నతవిశాల◆సాలవృక్షశ్రేణి
నిర్మితంబులనివె◆నీలవేణి
గీ. ఘనతలచిత్రవేదికా◆తలసనమును, గడికాపూరి కర్పూర◆గంధములును

... ... తలఁచితివో లేదో యీవేళఁ♦దలిరుబోఁణి.

ఉ. జానకిఁగూడి రామజల♦జాప్తకులుండు సమృద్ధిఁ జెంది యు
ద్యానముఁ జేరి పాదపవి♦తానతలంబుల మల్లికాలతా
సూనవిశేషము ల్గనుచు♦సౌఖ్యముఁ గోరకగుచ్ఛపంక్తి సం
ధానములైన చంపకవి♦తానములం బరితృప్తినొందుమన్. 473

పట్టాభిరామాయణము, ఆ 2.

సీ. ఒకసుందరరదన చం♦పకమును వీక్షించి, మునుముక్కువ నెరోప♦మునుపహించె
నొకపద్మనేత్రి వే♦డుకకుందములు డాసి, పటపటపటనాని♦పండ్లు గొఱికె
నొకరాజనిభముఖి♦వికసితాంబుజములఁ, గనుఁగొని వినుపక♦కాలు ద్రివ్వె
నొకమత్తగజయాన♦యుత్ఫుల్లసుమశాఖ, పాళిని దిలకించి♦బార సాఁచెఁ
గీ. సరసభాషిణియొక్కతె♦చక్కనైన, లేమలపాకులతీవ మొ♦త్తంబుఁ జూచి
విడనిరోసంబుచే నోళ్లు♦విఱువసాగె, సహజవైరంబుఁ బూని య♦చ్చట్టుఁగరంబు.

కవిజనచకోరచంద్రోదయము, ఆ 3.

సీ. పడిఁబొన్నఁ బిరిఁగోసి♦యొడిఁబెట్టెనొక్కతె, పొక్కిలితో సరి♦పోల్చుకరణి
వెసఁగోసి సంపంగి♦విరినిమూర్కొనె నోర్తు, ముక్కుతోడను సరి♦పోల్చుకరణి
చిగురుఁజొంపము ద్రుంచి♦చేతఁ దాల్చె నొకర్తు, పాణిఁ గేలితో సరి♦పోల్చుకరణి
మొగలిరేకులు గోట♦ముట్టిగిల్లె నొకర్తు, మొగిగోళ్లతో సరి♦పోల్చుకరణి
గీ. దొండపండును గొఱికె నా♦తుకయొకర్తు, పొసఁగఁగెమ్మోవితో సరి♦పోల్చుకరణి
తీవె మొయినంటఁ జేయెత్తి♦తిగిచె నొకతె, పూనినెమ్మేనితో సరి♦పోల్చుకరణి. 475

రసికజనమనోరంజనము, ఆ 3 పద్య 26.

మలయమారుతము.



సీ. ఘనసారకస్తూరి♦కాగంధము లనన్య, గంధబంధంబులు♦గలపి కలపి
కుసుమితవల్లికా♦లసితవీథులఁ జొచ్చి, గని సరోగృహముల♦మునిఁగి మునిఁగి
సమధికాహార్యంగ♦సంగీతములతోన, కన్నెతీగల కాట♦కలపి కలపి
కుముదకుట్మలకుటీ♦కోరకంబులు దూఱి, యలిదంపతుల నిద్రఁ♦దెలిపి తెలిపి
ఆ. ఘుమదినమ్మ్ర నష్ట♦రాంతికమ్మున గట్టు, వాలువోలె విప్ర♦వరుఁడు వోలె

నట్టువోలెఁ దాను♦నచ్చినచెలివోలె, మలయుచుండు మంద♦మారుతంబు. 476

విజయసేనము.

ఉ. గంధపుఁగొండనెత్తముల ♦ కందువనేలకితీపయిండ్లలోఁ
గొందలిరాకుఁబాన్పుల సు♦ఖించి నితాంతరతిశ్రమంబులన్
జెందినచెంచుగుబ్బెతల ♦ చెక్కులఁ జిమ్ము జవాదివాసనల్
విందులుసేయుచు న్మెలఁగె ♦ వేమఱుఁ గోమల గంధవాహముల్. 477

శ్రీరంగమాహాత్మ్యము, భైర. క. ఆ 2 పద్య 258.

చ. సురనదిఁదోఁగినీరజర♦జోభసితంబు ధరించి రాలుక్రొ
వ్విరుల శివార్చనల్ సలిపి♦వెంబడివచ్చు మధువ్రతాళి ఝుం
కరణము చేతఁబాడి లతి♦కాభుజముల్ కదలంగ నాడెడున్
బరిసరపుష్పితోపవన♦బంధురమంథరగంధవాహముల్. 478

ప్రబోధచంద్రోదయము, ఆ 4 పద్య 43.

సీ. విరహచింతాగ్ని యి♦వ్విధిఁగెరల్పుదునన్న, పగిదిఁ బద్మపరాగ♦మెగయఁ గొట్టి
కామునిపడవాలు ♦ గానఁ బౌజులుసేయు, గతిమధుపంబులఁ ♦ గదలఁ దోలి
తీవెలేమలచేత ♦ నీవిధిఁగలయంపి, చల్లించుక్రియఁ దేనె ♦ సడలనుడిసి
తనపగసాధింపఁ ♦ గని మెచ్చి బుజ్జగిం, చినరీతి శిఖులపిం♦చెములు నిమిరి
గీ. తెరువునడచినదాహంబు ♦ దీర గిరిఝ, రాంబువులుగ్రోలుకరణిర♦తాంతతాంత
వనితలకుచాగ్రముల ఘర్మ♦వారిపూర, మడఁగవిహరింపఁదొడఁగెమం♦దానిలంబు.

వరాహపురాణము, నంది. మ. ఆ 3 పద్య 75.

సీ. మదగంధతారత♦మ్యము యామ్యకరికిఁ ద, త్కరులకుం గనబలెఁ♦గటములొఱసి
సురతశ్రమజమాటఁ ♦ జూపోపకయొబలెఁ, గామినీమృదుగండ ♦ ఘర్మ ముడిపి
పరిమళనాహేచ్ఛఁ ♦ బ్రాణమీబలెఁజించు, మృగనాభిచర్మభ♦స్త్రికలుదూఱి
యహితపన్నగభేదు♦లనిబలె గృహవిటం, కపుఁగలాఁపులనొయ్య♦ గఱులు నిమిరి
గీ. వీటిసామగ్రిఁగనుఁగొన ♦ వేగ పడక, నడవఁ దనదిక్కు పుష్పదం♦తద్విపంబు
నెక్కెనో యనజడగతి ♦ నెపుడుఁబోలయు, నందుఁజందనశిఖరిమం♦దానిలుండు.

ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 29.

సీ. ప్రణయవాదములు దం♦పతులందు నుదయించి, రంజిల్లుమానాంకు♦రములు మేసి
సురతాంతవిశ్రాంత ♦ సుందరీజనముల, వక్షోజతటఘర్మ ♦ వారిఁ గ్రోలి
వనములు మధుగర్భ♦వతులుగాఁ బూమొగ్గ, మొదవులకౌమార♦ములు హరించి
విషయానుభవకథా♦విముఖవిరక్తుల, పటుతరధైర్యవ♦ప్రములుగూల్చి

గీ. గంధలోభానుబంధిపు♦ష్పంధయముల, ఝుంకృతులచే ఘణిల్లన ♦ అంకె లిడుచు
విషమశరుపేర జన్నియ♦విడిచి రసఁగఁ, గ్రొవ్విచరియించునవ్వీటఁ♦గోడెగాడ్పు.
కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 25.

ఉ. చెన్నగునన్నదీపులిన ♦ సీమల డాఁగిలి మూఁతలాడుచున్
వెన్నెలరేలు కప్పురపు ♦ విప్పటనంటులనీడనీఁగు రా
కన్నెలరోయునన్నులకుఁ ♦ గన్నులుమూయుఁ దదీయవాసనల్
మన్ననఁగాంచి కపిప్రభు చు♦మారము రేఁచు సమీర డింభముల్. 482
వసుచరిత్రము, ఆ 1 పద్య 112.

చ. తెలతెలవాఱనొయ్యనరు♦ణించినిశాంతరతాంతతాంతలో
చెలువలకింపుగా మెలఁగి♦చెక్కులఁ గూరిన చూర్ణకుంతలా
వళి సరళింపఁగాజడిసి♦వాడినసెజ్జలమీఁదిపాత్రివిరుల్
దొలఁగఁ బ్రసారదవాయువులు♦దోఁచుఁబురిం బరిచారికాకృతిన్. 483
పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 119.

ఉ. బింకపుగబ్బిగుబ్బెతలబిత్తరిచూపులు మేనితావులున్
గొంకకగాంచి లీల మెలఁ♦గున్ మలయానిలుఁ డవ్వనిన్ నిరా
తంకమరందసారణుల♦దాఁటుచుఁ దన్నెద మీఱిచన్నయా
జింకపడావుమావిచటఁ♦జిక్కెదుగాయని చూచు కైవడిన్. 484
లక్ష్మీవిలాసము, ఆ 3 పద్య 57.

ఉ. సోరణగండ్లకన్నముల♦చొప్పుల నొయ్యనఁదూఱి తావిచొ
క్కారసి చల్లి తత్పురిని♦యామినులన్ సురతాంతతాంతకాం
తారుచిరాంగఘర్మకణ♦నవ్యవిచిత్రమణుల్ హరించుచుం
జోరులకైవడి న్మెలఁగుఁ♦జోద్యముగా మలయానిలౌఘముల్. 485
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 31.

సీ. గంధసారమహీజ♦ బంధురోరగరాజ, భుక్తముక్తంబులై♦పొదలి పొదలి
భూసారజలపూర♦కాసారకుముదార, విందబృందంబులై♦విడిచి విడిచి
కోమలమాకంద♦కుసుమగుచ్ఛమరంద, కణగణంబులసొంపు♦గమిచి కమిచి
భామినీసురతాంత♦భవఘర్మజలతాంత, గండమండలముల♦గదిసి కదిసి
గీ. చిన్నివెన్నెలతేఁగొనల్♦చిదిమిచిదిమి, పరువుమరువంపుతావుల♦బలసి బలసి
మునులతనువునకింపుగా♦మొనసి మొనసి, మందమందానిలముపీచె♦ మలసి మలసి.
వరాహపురాణము, హరిభట్టు.

మ. వలపుంగొజ్జఁగినీటి శీతలహరి♦వార్బిందువుల్ చిమ్ముచుం
గలయం గప్పురపుం దుమారము మెయిన్ ♦ గాటంబుగా గప్పుచుం
బలవద్దర్పక బాణపంక్తులకిప్రియన్ ♦ బైపై విరుల్గుప్పుచుం
జెలఁగెన్ మందసమీరణుండు దితిజ ♦ శ్రీప్రాగ్గిరిభాగంబునన్. 487

సింహశైలమాహాత్మ్యము, ఆ 2.

సీ. లలితచందనలేప ♦ కలితసుందరవల్లీ, సౌపానములజంగఁ♦ జాఁపి యెక్కు
ఘనతారహారను♦ స్తనభారగిరినితం, బములపై జీరుకు ♦ బండ లాడు
నసమానవీటికా ♦ రసమానితాధరా, మృతదీర్ఘికలను జే♦యీఁత లీఁదు
హేలారచితపుష్ప ♦ మాలానిచితకేశ, భృంగమల్లములతోఁ ♦ బెనఁగు లాడు
గీ. సురతనాట్యకళాంశుకీ♦కరణకామ, కమలజాతావసరలీవి ♦ గాఢకేళి
భవపరిశ్రమలాలస ♦ పౌరయువతి, జాలతనుసీమల సమీర ♦ బాలకుండు. 488

కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. సవిధోపవనమంజు♦లవిశాలసాలంబు, లుత్కటలీలతో ♦ నొరసి యొరసి
సంఫుల్లకమలకా♦సారనీరంబుల, లాలితక్రీడలన్ ♦ దేలి తేలి
పల్లీమతల్లికా ♦ స్వచ్ఛగుచ్ఛములొయ్య, నొయ్యన రజముల ♦ నూఁచి యూఁచి
విపణివిన్యస్తార ♦ విందకుందాదికా, మ్లానమాల్యంబులు ♦ మట్టి మట్టి
గీ. ప్రణయకలహాపరాఙ్ముఖ♦ప్రమదహృదయ, కూలములు పెల్లగిల్లంగఁ♦ గ్రుమ్మిక్రుమ్మి
మలయు నప్పురవీథుల ♦ మందమంద, గతుల మలయాచలానిల ♦ గంధగజము.

ద్రౌపదీపరిణయము.

చ. పురనికటాంచితోపవన ♦ పుష్పితసాలములం గదల్చుచున్
సరసులఁ దేలుచున్ సుమర♦జఃపటలంబులఁ జల్లులాడుచున్
సురచిరకుంజపుంజములఁ ♦ జొచ్చి నటించుచు మందగాములై
కరులవలెంజరించుఁ జలి♦గాడ్పులు షట్పదశృంఖలల్ దగన్. 490

కవిజనరంజనము, ఆ 1 పద్య 16.

సీ. తొలుతదక్షిణదిగ్వ♦ధూటికిజనియించి, రహిలతాసతుల గా♦రాము వడసి
కుసుమరసంపుటు♦గ్గులు ద్రాగి వర్ధిల్లి, తలిరాకుపాన్పుల ♦ నెలమి నుండి
తేఁటిబోటులజోల♦పాటలచేఁ జొక్కి, లీలఁ బూఁదీవయు♦య్యాల లూఁగి
మురిపెంపునడకల ♦ ముద్దులు చూపించి, యెల్లతావుల విల♦సిల్లి మెలఁగి
గీ. సరణిఁ బెనుఁగాఁగిలించుభూజ♦నులఁ బొదలి, కొలఁకులనుఁ దోఁగి క్రొవ్విరి♦కొసలరక్షి

మల్లులఁ జెనంగి విరహులఁ♦మడమడంచి, మరునితోడయి పదపడ♦మారుఁ డెనఁగె.
జాహ్నవీమాహాత్మ్యము, ఆ 2 పద్య 110.

గీ. చిలుక తేజీలపౌఁజులఁ ♦ జిగురుతిండి, పులుఁగుఁ జేనుంగులను తేఁటి ♦ బోటుబంట్ల
బలముగాఁ జేసి మరునకు♦ నలువయి డిన, తేరులనఁ బొల్చె మలయాద్రి♦మారుతములు.
రామవిలాసము, ఆ 1.

ద్విపద. కలయంపిచల్లిన ♦ గందంపునీటి, చలువనెత్తావు లె♦చ్చట హెచ్చియుండి
మలయజామోదంబు ♦ మచ్చికఁ దాల్చి, అలరునెత్తావుల ♦ నంగీకరించి
చల్లఁగాఁ గొలఁకులఁ ♦ జాడలువట్టి, మెల్ల మెల్లనవచ్చి ♦ మీనలోచనల
యుల్లంబు జల్లన ♦ నొరయుచుఁ బైఁట, ల్లనఁదొలఁగించి ♦ యలకలల్లార్చి
యెల్లతావులముట్టి ♦ యింపుఁ బుట్టించి, పల్లవులీలనా ♦ పట్టనంబంచు
సల్లలితోత్సాహ ♦ సంపద మెరసి, మల్లడిఁ గొనుచుండు ♦ మలయమారుతము.
ప్రభులింగలీల, పిడు. బ. ఆ 1 గతి 3.

ఉ. ఆనసగతుల్ సుఖైకరతు ♦ లంగభవోద్ధరణప్రచారముల్
మలయజసౌరభంబులు సు♦మప్రవగంధము పక్షిణాగతుల్
దొడరెడు పద్మినీపరిచి♦తుల్వితతభ్రమణంబు లొప్పఁగా
మా[illegible]సమీరణంబు [illegible]♦మాడ్కిఁ బరి న్విహరించు నిచ్చలున్. 494
భరతాభ్యుదయము, ఆ 1 పద్య 55.

రాజవర్ణనము.

సీ. తేజంబుగలఁడు సా♦ధించు శత్రులనాజ్ఞ, నెండినింపకఁ జాల ♦ వెఱచుఁ గాని
యరి నొవ్వఁ గొనఁడు త♦ప్పరయు ధర్మరతుండు, భృత్యులం జెఱపఁడు♦సత్యవాది
కలకయుబ్బుటభీతి ♦ కలుష మేమఱుట మొ, క్కలము వెఱఁగుపాటు♦చలము లేదు
కామినీలోలుండు ♦ గాఁడు సేవకు చేఁత, మఱవఁ డిచ్చినయీఁగి♦మగుడఁ గొనఁడు

ఆ. క్రౌర్యలోభజాడ్య ♦ కపటవ్యసనముల, పొంతఁ బోవఁ డాయ♦మునువ్యయంబు
తెలుఁగ నాఁడు పాఁటి ♦ కింద్రియవశ్యుఁడు, గాక సుజనవినుతి♦కలితుఁ డయ్యె.
[illegible]ము, ఆ 4 పద్య 200.

సీ. తపనీయదండైక ♦ ధవళాతపత్త్రితో, ద్దండతేజఃకీర్తి ♦ మండలుండు
నిర్మలనిజకథా ♦ నిమిషకల్లోలినీ, క్షాళితాఖిలజగ♦త్కల్మషుండు
వితతనవద్వాయ ♦ ద్వీపనానాజయ, శ్రీసధూటీసమా♦శ్లిష్టభుజుఁడు
నిఖిలవిద్యానటీ ♦ నృత్యరంగస్థలా, యతనాయమానజి♦హ్వాంచలుండు
గీ. పరిస్తుతింపంగఁదగు సము♦ద్భటకఠోర, చటులగుణటంక్రియాఘన♦స్తనితఘోష
చాప నీరదభవశరా♦సారశమిత, బలవదహిత తేజోదవా♦నలుఁడు నలుఁడు. 496

శృంగారనైషధము, ఆ 1 పద్య 46.

సీ. శివునికై వడిమహా ♦ సేనానియాత్ముండు, బలభేదిపగిది న♦పవ్యపాయుఁ
డరవిందహితులీల ♦ నధిగతాభ్యుదయుండు, బుధునిక్రియనజహా♦త్పుష్కరుండు
గంగాప్రవాహంబు♦కరణిఁ బావనమూర్తి, భుజగాధిపునిభంగి ♦ భోగశాలి
యేనుంగుచందాన ♦ దానధారాశోభి, శౌరిలాగున శంఖ ♦ చక్రపాణి
గీ. కర్తయాశ్చర్యములకు నా♦కరము నీతి, నఖిలవిద్యాగమములకు ♦ నాస్పదంబు
బగఱకుత్పాతహేతువు ♦బంధుకోటి, కమరలోకద్రుమంబు హే♦మాంగదుండు.
గీ. ఆనృపాలుండు నీతివి♦ద్యానిరూఢిఁ, జారదృష్టియొఁగాని వి♦చారదృష్టి
సమధికైశ్వర్యవైభవో♦జ్జ్వలతనాతఁ, డష్టమూర్తియొఁగాని య♦నష్టమూర్తి. 498

శివరాత్రిమాహాత్మ్యము, ఆ 2 పద్య 13, 14.

సీ. తలపోయ బ్రహ్మవి♦ద్యానిష్ఠజనముల, కనయంబుఁ గింకరుం ♦ డైనవాఁడు
నఖిలశరీరగుఁ ♦ డాప్తసుహృజ్జన, తానంపకరుఁడన ♦ నలరువాఁడు
సంసారఘనకర్మ ♦ సంగహీనులయందు, సంగసంప్రీతుఁడై ♦ జరగువాఁడు
దుర్మార్గ మనుజసం♦దోహంబునకు నుగ్ర, దండధరుండనఁ ♦ దనరువాఁడు
గీ. బ్రకృతిపురుషకావేశుఁడై♦పరగువాఁడు,భగవదంశాంకయుక్తుఁడై♦ నెగడువాఁడు
నగుచు వర్తించుసమ్రాడ ♦ మతిశయిల్లఁ, [illegible] మూర్తి యీరాజ♦ చక్రవర్తి.

భాగవతము, స్కం 4 పద్య 458.

సీ. విశ్వసన్నుతశౌర్య♦వైశ్వర్యపర్యాయ, కుటిలకుండలిరాజ ♦ కుండలుండు
దిగిభశుండాకాండ ♦ దీర్ఘబాహాదండ, మానితాఖిలమహీ ♦ మండలుండు
జనసన్నుతానన్య ♦ సామ్రాజ్యవైభవ, శ్లాఘాకలితపాక ♦ శాసనుండు
కులశిలోచ్చయసాను♦కోణస్థలన్యస్త, శస్త్రవిక్రమజయ ♦ శాసనుండు
గీ. భాసమానమనీషాంబు♦జాసనుండు, సకలదేశావనీపాల ♦ మకుట నూత్న
రత్నరాజద్వ్యదంఘ్రినీ♦రజయుగుండు, శంబరారాతినిభుఁడు దు♦ష్యంతవిభుఁడు.

శకుంతలాపరిణయము, పి. వీ. ఆ 1.

సీ. చర్చింప రెండవ ♦ చంద్రుండు మూఁడవ, యశ్విని నాలవ ♦ యగ్నిదేవుఁ
డైదవ లోకపా ♦ లాఖ్యుఁ డాఱవపాండు, సంతాన మేడవ ♦ చక్రవర్తి
యెనిమిదవమహర్షి ♦ జనసత్త్ముఁడు తొమ్మి, దవ భోగిపతి పది ♦ యవవిరించి
పదునొకండవ చక్రి ♦ పాణి పండ్రెండవ, శూలి పదుమూఁడవ ♦ సూర్యుఁ డనఁగఁ
ఆ. దనరుఁ గాంతిరూప ♦ మునఁ బ్రతాపమున స, త్యమున ధర్మచరిత ♦ నాజ్ఞ శుచిని
భూరిసత్త్వమునఁ బ్రి ♦ బుద్ధతఁగలిమిని, భూతిఁ దేజమునను ♦ భోజవిభుఁడు. 501

భోజరాజీయము, ఆ 7 పద్య 244.

సీ. ద్విద్వయోపాయధీ ♦ విద్వద్వతంసంబు, షాడ్గుణ్యచాతురీ ♦ చక్రవర్తి
క్రీడాచలీకృత ♦ శ్రీఖండగిరిరాజు, కనకాద్రిముద్రిత ♦ గ్రంథకర్త
యందూనిబద్ధాబ్ధి ♦ బృందవేదండాళి, వసనిధిస్తంభనా ♦ ధునికరఘువు
తామ్రపర్ణ్యమలపా ♦ థఃకేళిహంసంబు, అంకేశమైత్రీప్రి ♦ యంకరుండు
గీ. స్వస్తికృద్వాప్తవస్తుత్య ♦ గస్తిమఘుష, మకుటమాటనకతకోటి ♦ మంత్రిభృత్య
భూతభూతాత్తకాంభబి ♦ భూమికుండు, దత్పురం బేలుఁ బాండ్యమ ♦ త్స్యధ్వజుండు.
సీ. పాటీరగిరిపవ ♦ వాటీఁ గ్రీడించియు, నహిభయం బెఱుఁగ దా ♦ ద్యంతమైన
నత్యంతమితభాష ♦ నవికత్థనుండయ్యుఁ, బరులఁ గేరడమున ♦ భంగపఱుచుఁ
బీరితిఁ బాఁ దామ్రప ♦ ర్ణికి నాథుఁడయ్యును, సద్గోష్ఠి చే నసం ♦ జనత మెలఁగు
మహనీయమహిమఁ బా ♦ మరురాస్పదుండయ్యు, లావణ్యకలన ను ♦ ల్లాసమొందు
గీ. విషధిలహరిభిదోత్పత ♦ త్పృషతజటిల, వలదురుకృమితిమినర ♦ వాలపతన
తులితపరబలకరిశిర ♦ స్థ్సలసముత్థ, బహుళముక్తావిముక్తాసి ♦ పాఱుఁడతఁడు. 503

ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 30, 32.

మ. సుకృతుల్ దుష్టియు మంత్రిపాలవిజయా ♦ శోకుల్ జయంతార్థసా
ధక సిద్ధార్థసుమంత్రులాత్మసచివా ♦ ధ్యక్షుల్ నిజాంగంబుఁ బా
యక కొల్వంబగి యష్టమూర్తియుతుఁడో ♦ నాఁ గంభుఁడో నాఁగ న
వ్యకళాధుర్యుఁడు మించుఁ బంక్తిరథుఁ డై ♦ శ్వర్యం బవార్యంబుగన్. 504

రామాభ్యుదయము, ఆ 1 పద్య 155.

సీ. వక్రీభావమధిజ్య ♦ వరధన్వమునఁగాని, తననెమ్మనమ్మునఁ ♦ దగుల నీక
నిశితస్వభావంబు ♦ నిజఖడ్గమునఁగాని, తనవర్తనంబునఁ ♦ దగుల నీక
విశదభావముకీర్తి ♦ విలసనంబునఁగాని, తనమంతనంబునఁ ♦ దగుల నీక
దీర్ఘభావము శత్రు ♦ దీనత్వమునఁగాని, తనదుకోపంబునఁ ♦ దగుల నీక
గీ. యుంబుధులు కేళికుళులు, కు ♦ లాచలములు, మేడ, లలచక్రగిరి చుట్టు ♦ గోడ గాఁగ

నవనిఁబాలించె శుద్ధాంత ♦ భవనమట్లు, కీర్తిలక్ష్మీకళత్రుఁ డా♦క్షితివరుండు. 505

కవికర్ణరసాయనము, ఆ 2 పద్య 57.

సీ. తనకీర్తిసంతాన♦మునకుఁ దారానాథ, నక్షత్రముల్ ప్రసూ♦నములుగాఁగ
తనప్రతాపధనంజ♦యునకు నీరజబంధు, కరములు విస్ఫులిం♦గములుగాఁగ
తనవినిర్మలబోధ ♦ ఘనసుధాసరసికి, సజ్జనుల్ రాజహం♦సములుగాఁగ
తనబాహుజయరమా ♦ వనితకు బ్రహ్మాండ, భాండముల్ కాంచనా♦బ్జములుగాఁగ
గీ. వెలయు వలయాద్రిమధ్యమో♦ర్వీబుధాళి, దానవేళానితాంతహ♦స్తతలవిగళ
దంబు ముదితాబ్ధినిస్వన ♦ వ్యాజమహిత, వితతనుతిపాళి యల రఘు♦క్షితిపమౌళి.

ఇందుమతీపరిణయము, కుమారధూ. ఆ 1 పద్య 159.

ఉ. సారవిభూతి రెండవ వృ♦షధ్వజుఁ డాకృతిచేఁ దృతీయబ్బం
దారకనైద్యుఁ డిద్ధశుచి♦తా గుణమందుఁ జతుర్థపావకుం
డారయ భూమిమోచుటకు ♦ నైదవదిక్పతి దానరేఖచే
నాఱవకల్పవృక్షమన ♦ నన్నరపాలుఁడు మించెఁ గీర్తులన్. 507

తపతీసంవరణోపాఖ్యానము, ఆ 1 పద్య 70.

సీ. గాంభీర్యభవకీర్తి ♦ కలశపాథోరాశి, వాచాలతాకీర్తి ♦ వాగ్వధూటి
భూమిభరణకీర్తి ♦ భోగిలోకస్వామి, సాహసార్జితకీర్తి ♦ శంకరుండు
సంగీతజవికీర్తి ♦ జలజాతభవసూతి, దాతృత్వకీర్తి సం♦తానశాఖి
ధైర్యధారాకీర్తి ♦ తారాచలేంద్రింబు, వదనప్రభాకీర్తి ♦ వనజవైరి
గీ. గాఁగ విహరించు నిఖిలభూ♦కాంతమౌళి, పటహభాంకారకారణ ♦ ప్రళయకాల
భైరవారావశంకాని ♦ బద్ధబుద్ధి, విద్విషద్వీరుఁ డెల్లప్పృ♦థ్వీవరుండు. 508

కకుత్స్థవిజయము, పీఠికపద్య 84.

సీ. తనభవ్యధామంబు ♦ తనభవ్యధామంబు, కరణిమిత్రోన్నేప ♦ కరముగాఁగఁ
దనధర్మగుణములు ♦ దనధర్మగుణముల, ట్లతులితశ్రుతిమార్గ ♦ గతుల నెసఁగఁ
దనమహోహవదీక్ష ♦ దనమహోహవదీక్ష, పగిదినానావనీ ♦ పకులఁ బెంపఁ
దనయంబకంబులు ♦ దినయంబుకములట్ల, పరభీరువిముఖతఁ ♦ బరిఢవిల్లఁ
గీ. బరఁగుఁగతినాదిరాజఁ డలుక♦జ్జరరకమఠ, కూపకిటి గూఢచరణది♦క్కోటికరటి
కుటిలతాసహభూసౌఖ్య ♦ ఘటనభూరి, భుజబలవిహారి యార్వేటి ♦ బుక్కశౌరి.
సీ. ఏరాజు భూరితే♦జోరుణాలోకంబు, లోకంబుతమము ని♦రాకరించు
నేధన్యుబాహాధ♦రాధరాభోగంబు, భోగింబ సవరించు ♦ భూమిసతికి
నేపుణ్యునభిరూప ♦ [illegible], [illegible] ♦ భామినులకు

నేభవ్యూహభకీర్తి ♦ శోభాఽహారంబు, హారంబు దశదిశా ♦ యోషలమున
గీ. కతఁడు మతిమంతుఁ డతిశాంతుఁ ♦ డరికృతాంతుఁ, డనుపమస్వాంతుఁడాశ్రిత♦ వనవసంతు
డనఘుతరకందళోలి ♦ మహాపురీని, శాంతుఁడగు రామ మేదినీ ♦ కాంతుఁడలరు.
వసుచరిత్రము, ఆ 1 పద్య 28, 30.

సీ. వైరిప్రతాపంబు ♦ వడిఁగట్టినట్టిచం, దాన నెవ్వానిశో♦ణధ్వజంబు
కమలసాయకుసోయ♦గము మూర్తిగైకొన్న, కరణి నెవ్వాని యా♦కారమహిమ
భుజభుజంగమనాథ ♦ భోగనారాయణ, చ్ఛాయ నెవ్వానికా♦శ్లేయకంబు
అకలంకనళినగే♦హకు ద్వితీయగృహంబు, కైవడి నెవ్వాని ♦ కన్నుఁదోయి
గీ. బరఁగునాతండు నిఖిలభూ♦పాలజాల, నిరుపమాద్భుతరసహేతు ♦ నిజనిటాల
వర్ణితానూనసౌభాగ్య ♦ వర్ణశాలి, రమ్యగుణపాళి ఖండోజి ♦ రాజమౌళి. 511
ఘటికాచలమాహాత్మ్యము, పీఠిక పద్య 10.

సీ. ప్రౌఢిసదాదేశ ♦ పదవిభక్తులెఱింగి, సంధివిగ్రహముల ♦ సరణిఁ దెలిసి
వివిధాగమాంగముల్ ♦ వేడ్కఁబ్రతిష్ఠించి, పరరూపవినిపాత ♦ భంగు లరసి
యనురక్తిగుణవృద్ధు ♦ లలరంగఁబోషించి, ప్రకృతిప్రత్యయలీల ♦ బయలుపఱచి
ఘనసూత్రవృత్తులు ♦ గణకసంజ్ఞలునేర్చి, యవ్యయభవ్యవా♦క్యములు వలికి [మ
గీ. ప్రకృతభావంబుపూర్వరూ♦పమునుగాంచి,యుర్వియేలుచునుండున♦భ్యుదయమహి
మానవేంద్రులలోన న♦హీనరాజ, శబ్దవిస్ఫూర్తి నాహరి♦శ్చంద్రనృపతి. 512
ఎట్చక్రవర్తిచరిత్రము, ఆ 1 పద్య 38.

సీ. ఏకముఖంబుగా ♦ నిలనాజ్ఞనిలుపుచుఁ, బ్రజలందునుపయోక♦ర్మముల నరసి
శక్తిత్రయంబునఁ ♦ జాలఁబ్రసిద్ధుఁడై, చతురుపాయంబులఁ ♦ జతురుఁ డగుచుఁ
బంచాగయుతనయ ♦ ప్రాగల్భ్యమునమించి, షడ్గుణక్రమవిశే♦షములఁ దెలిసి
సప్తాంగరక్షావి♦చక్షణత్వోన్నతుఁగన్గి, యష్టభోగసమృద్ధి ♦ నతిశయిల్లి
గీ. నవవిధంబైన హరిభక్తి ♦ నలవుమెఱసి, దశదిశలఁగీర్తి విస్ఫూర్తి ♦ దళముకొలిపి
యవనిచక్రంబుఁబాలించు ♦ నట్టినృపతి, కలిమి జనులకు నధికభా♦గ్యంబుగాదె.
పరమయోగివిలాసము, ఆ 3 పద్య 34.

సీ. కురియించునొకవేళ ♦ శరదమై యసవృష్టి, ధరణికనావృష్టిఁ ♦ బరిహరింపఁ
గాయు నెండలు భాను♦కరణి విర్వోరివేళ, నీడుచేఁ బ్రజనొప్పి ♦ నెనయనీక
విసరుఁజల్లనిగాడ్పు ♦ లసమానపవమాన, శాబమై యెండువే♦సవులయందు
పండింపసస్యసం♦పదలోషధీశుఁడై, తృణలతాంకురా ♦ మృతమునించి

గీ. చేరనీయఁడు రుజలందుఁ♦జెనకనీఁడు, మృత్యువును భూమిజనులధా♦త్రిఁ గవఁబతండు
యోగిబలమునదివిజుల♦యాగడములు,సాగఁగానీయఁడొక్కొక్క♦సమయములను.
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 7.

చ. దుపదుఁడురాజు తత్పురికిఁ♦మండలభృత్యధరేంద్రతామర
ద్రుపదుఁడు నమ్రకుక్ష్మద ఓ♦రోధిశిరోధిమణీఘృణిస్ఫుర
ద్విపదుఁడు చక్రవాళపరి♦వేష్టితభూభవనార్ధిసైంధవ 515
ద్విపదుఁడు శాశ్వతాత్మశమ♦భిద్విపదుండు నృపాలమాత్రుఁడే.
పాంచాలీపరిణయము, ఆ 1.

గీ. అబ్దదానత, శుద్ధప♦శ్చాత్తి, విమల, శాసనస్థితి, నడవడి♦మహితకీర్తి
పరిచయంబున నాత్మభూ♦భరణశక్తి,రాజు నపప్రభావంబు♦రమణఁగాంచు.516
రాజవాహనవిజయము, ఆ 1 పద్య 66.

సీ కువలయంబునకార్తిఁ♦గూర్పఁ యినుఁడు చ, క్రావళినొంచక♦యలరురాజు
గోత్రవైరముఁగూర్పఁ♦కొనని యింద్రుఁడు పుణ్య, జనులఁగాఁటింపని♦చక్రవర్తి
పక్షపాతములేక♦పఱఁగుచుండువిరాట్టు, పాడిదప్పని ప్రజా♦పరివృఢుండు
కుజనులపొందు చే♦కొననిధరాధిపుఁ, డుగ్రుఁడై ప్రజదుంప♦కుండునీశుఁ
గీ. డౌరయితఁడనిబుధజను♦లభినుతింప, వఱలెఁ దేజఃకళావైభ♦వప్రభావ
జవవచస్ఫూర్తి ధృతిమహై♦శ్వర్యములను,విపులగుణపాళియమ్మహా♦నృపతిమౌళి.
రసికజనమనోభిరామము, ఆ 1. పద్య 56.

సీ. కువలయావనకళా♦కుశలుఁ డింతియకాని, వివరింపఁ జక్రవి♦ద్వేషిగాఁడు
సతతసన్మార్గసం♦చారి యింతియకాని, రూపింపవోపాక♦రుండుగాఁడు
బుధజనప్రియకరా♦భ్యుదయుఁ డింతియకాని, శోధింప గురువిప♦క్షుండుగాఁడు
వర్తితపరిశుద్ధ♦వర్ణుఁడింతియకాని, గణుతింపమలినల♦క్షణుఁడుగాఁడు
గీ. భళిరయీతఁడురాజుగా♦కిలనొకండు, రాజగుటకెట్లుదగునని♦రహినినుకవి
రాజులును రాజులును బుధ♦రాజులెన్న, రాజిలెడుశివినాథర్మ♦రాజుదనరు. 518
సుభద్రాపరిణయము, ఆ 1 పద్య 46.

సీ. కర్ణునిత్యాగంబు♦గవ్వడిశౌర్యంబు, భీమునిబలిమి శ్రీ♦రాముకరుణ
చంద్రునిప్రభ హరి♦శ్చంద్రునిసత్యంబు, మేరువుధైర్యంబు♦శౌరిలీల
హరునిసర్వజ్ఞత♦మరునిసౌందర్యంబు, వనధిగాంభీర్యంబు♦వజ్రికీవి
భరతునిన్యాయంబు♦బలిమహోదారత, తరణితేజము ఫణి♦వరునిమేధ
గీ. తనకె కలుగంగ సకలవి♦ద్వన్వితాన, సంతతోద్గీయమానని♦స్తంద్రకీర్తి

యగుచు నగణితలీలల♦నలరె వంశ, పావనుండైన మాధవ♦దేవనృపుఁడు. 519

సోమదేవరాజీయము.

సీ. సకలభూతహితప్ర♦చారుఁడయ్యు నికృత్త, మత్తారిరాజన్య♦మండలుండు
జనముఖస్తుతులీయ♦కొనని వాఁడయ్యును, పారనిజాంకపరి♦బంధనేత
యవిదితభావచే♦ష్టాన్వితుండయ్యును, విదితపరాకూత♦విక్రియుండు
తతగుణస్థితినను♦ద్ధతుఁడయ్యుఁ ద్రిజగదు, ద్ధతవిహారమహాప్ర♦తాపసూర్యుఁ
ఆ. డఖిలభువనభవన♦హారికీర్తిస్వర్ధు, నీతరంగఫేన♦భూతతారుఁ
డతఁడు రాజమాత్రుఁ♦డగునె ధీరోదాత్త, నాయకుండు బలిమి♦నాయకుండు.

మిత్రవిందాపరిణయము, కుం. వెం. ఆ 1 పద్య 32.

సీ. తనకీర్తిచంద్రికా♦తతినిండి కృష్ణప, క్షంబులు శుక్లప♦క్షములు సేయఁ
దనదురాజత్వమిం♦పున సార్వకాలంబు, నందును గువలయా♦నంద మొసఁగఁ
దనకరంబులు జడ♦త్వమునను భువనశ్రీ, జానురాగంబులు♦నై వెలుంగఁ
దనవర్తనంబు మి♦త్రసమాగమంబున, సంపూర్ణకళలచేఁ♦బెంపు వడయఁ
గీ. దనవిలాసంబఖండసౌం♦దర్యమహిమ, నిష్కళంకస్వభావమై♦నివ్వటిలఁగ
జంద్రునకుఁ జంద్రుఁడనఁదగు♦సద్గుణముల, చేతననిరుద్ధుఁడు జగత్ప్ర♦సిద్ధుఁడయ్యె.

అనిరుద్ధచరిత్రము, ఆ 5 పద్య 105.

సీ. పటుభుజాస్తంభాగ్ర♦ఘటితవిశ్వంభరా, భరలాఘవితమహా♦ఫణిఫణుండు
నవకీర్తినర్తకీ♦నాట్యరంగావధీ, కృతచక్రవాళ ధా♦త్రీధరుండు
సంతతౌదార్య సి♦ద్ధాంతార్థపూర్వప, క్షీభవత్కల్పక♦ప్రాభవుండు
బిరుదాంకరచితగం♦భీరగీతప్రసం, గాళాపసంజీవ♦నాంతకుండు
గీ. నిశితనిరుపమనిజకర♦నీరజాత, నిహితనిస్త్రింశనిర్భిన్న♦నిష్ఠురారి
పలలనైవేద్యతృప్తశుం♦భత్ప్రతాప, ఘోరతరభైరవుండు పు♦రూరవుండు. 522

కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. పుణ్యజనప్రియ♦మునమించు నేరాజు, ప్రబలు నేరాజవి♦పక్షగుప్తి
నైకసహస్రాక్ష్య♦వాప్తకుండేరాజు, సకలాశలేరాజు♦చక్కఁ బ్రోచు
బహువజ్రభూషల♦భాసిల్లు నేరాజు, దనరు నేరాజు స♦త్కవిహితాత్మఁ
బరదేవహరణచా♦తురినొప్పు నేరాజు, బలయుక్తి నేరాజు♦పరిఢవిల్లుఁ
గీ. జెలఁగు నేరాజు నిచ్చయ♦శృంఖలైక, లక్ష్మలొప్పారఁ దనుఘను♦ల్భక్తిఁ గొలువ
నహహ యారాజు దనరు ది♦వ్యప్రణుత్య, మానితగుణాంశ పరిజితా♦మత్స్యరాజు.

చంద్రికాపరిణయము, ఆ 1 పద్య 116.

సీ. శత్రునుంచఁడుగదా ♦ క్షమలోన క్షమలోన, విడువనొల్లఁడుగదా ♦ వేల్పైనఁ
బలికిబొంకఁడుగదా ♦ కల్లైనఁ గల్లైన, వెన్నుఁజూపఁడుగదా ♦ యెన్నఁడైన
మాయఁజేయఁడుగదా ♦ మద్దైన మద్దైనఁ, గోపముంచఁడుగదా ♦ కుమతు లరసి
కాలుఁదప్పఁడుగదా ♦ కరమెత్తి కరమెత్తి, యీఁగిమానఁడుగదా ♦ యెట్టియెడల
గీ. నీ ధరాపాలుఁడని లోకు ♦ లెన్నుచుండ, బాల్యముననుండి కీర్తిచేఁ ♦ బ్రబలె నార
ఖ్యాతచరితుండురంగభూ ♦ కాంతసుతుఁడు, భావజనిభుండునీలాద్రి ♦ భూవిభుండు.
వాసవదత్తాపరిణయము, వక్క. వీ. ఆ 1 పద్య 86.

సీ. తనపృథుకీర్తి ము ♦ క్తాచ్ఛత్రమునకు స్వ, ర్ణధరంబు కనకదం ♦ డంబుగాఁగఁ
దనప్రతాపసమగ్ర ♦ దావాగ్నిశిఖకు వ్యో, మంబు తదగ్రధూ ♦ మంబుగాఁగఁ
దననిరర్గళదాన ♦ ధారాంబులహరికిఁ గైలాసశిఖరి సై ♦ కతముగాఁగఁ
దనకటాక్షస్యంది ♦ ఘనకృపారసవృష్టి, కఖిలార్థికోటి స ♦ స్యంబుగాఁగ
గీ. మహిని జెలువొందె మత్తారి ♦ మండలేశ, మకుటమణిగణశరణాయ ♦ మానచరణ
నఖరపాళి నిజాశ్రిత ♦ నళినహేళి, చారుకీర్తి హరిశ్చంద్ర ♦ చక్రవర్తి. 525
కవిజనరంజనము, ఆ 1 పద్య 28.

సీ. బలశాతపరిపంథి ♦ బలశాసనుండన, స్ఫురణభీషణహేతి ♦ ధరుఁడనంగఁ
ధర్మనిర్మాహార్థ ♦ దండధారియనంగఁ, బుణ్యజనాన్వయ ♦ పోషకుఁడన
బహువాహినీశ్వర ♦ పరిపాలకుండన, ఘనజగత్ప్రాణవి ♦ ఖ్యాతి యనఁగ
రాజరాజాహ్వయా ♦ ర్థసమన్వితుండనఁ, జారుసర్వజ్ఞతా ♦ శాలి యనఁగ
గీ. బ్రస్తుతికినెక్కె సకలది ♦ క్పాలకాంశ, జనిత శుభమూర్తి శేషాహి ♦ సదృశబాహు
దండ పరిరంభసంభృత ♦ ధరణియువతి, సమ్మదస్ఫూర్తి దశరథ ♦ చక్రవర్తి.
రామవిలాసము, ఆ 1.

సీ. తనయాజిభావంబు ♦ గనుపించె సకలస, న్నుతసత్కళా ప్రవీ ♦ ణత వహించి
తనగభీరతనూపెఁ ♦ దటినీమనోహర, పరిఖ్యాత సఖ్యసం ♦ పదలఁ జెలఁగి
తనప్రభావముఁదెల్పెఁ ♦ దపననందనగర్వ, నిర్గంధనక్రియా ♦ నిరతిఁ దనరి
తనతేజ మెఱిఁగించె ♦ ననిమిషేశ్వరవజ్ర, దుస్సాధ్యదైత్యపం ♦ క్తుల వధించి
గీ. రాజమాత్రుఁడె యష్టది ♦ గ్రాజవినుత, రాజితయశఃప్రతాపని ♦ ర్గళితరాజ
హేళి రిపురాజభయదాజి ♦ కేళి రాజ, రాజధనశాలి దశరథ ♦ రాజమౌళి. 527
ఉత్తరరామాయణము, ఆ 1 పద్య 76.

సీ. తనకలాపస్ఫూర్తి ♦ తనకలాపస్ఫూర్తి, కరణి దివ్యాంబకా ♦ కరముగాఁగఁ
దనసత్త్రిసంఘంబు ♦ దినసత్త్రిసంఘమ, ట్లఖిలద్విజాన్వితం ♦ బై చెలంగ

దనదానవీభవంబు ♦ వనదానవిభవంబు, గతి సరసాళి స♦న్నుతివహింపఁ
దనపురాకారంబు ♦ దనపురాకారంబు, పగిది బలోత్కృష్ట ♦ పటిమఁబూనఁ
గీ. దనదు దోర్దండమండితో♦ద్దండమండ, లాగ్రిఖండిత చండాహి♦తావనీశ
దళితమార్తాండమండలాం♦తరుఁ డమోఘ, సాయకుండాదిలీపభూ♦నాయకుండు.

దిలీపచరిత్రము, ఆ 1 పద్య 85.

సీ. కారుణ్యసుప్రభా♦కలిత విద్యావాప్తిఁ, గమలాక్షు గమలాప్త ♦ కమలభవుల
వరభోగసౌందర్య ♦ వాగ్విశేషంబుల, జిష్ణుజిష్ణుకుమార ♦ జిష్ణుగురుల
భూతిప్రతాపసం♦పూర్ణవైభవముల, భర్గ భర్గాత్మజ ♦ భర్గసఖుల
ఘనబుద్ధిసత్కళా ♦ గాంభీర్యగుణములఁ, జంద్రనందన చంద్ర ♦ చంద్రగురుల
గీ. నపహసించునటంచు ది♦గంతరముల, సకలజనములు వినుతింప ♦ సమ్మదమున
రాష్ట్రమేలుచునుండె సు♦రక్షితముగఁ, జిత్రవర్ముండు పార్థివ♦శ్రేష్ఠుఁడగుచు.

బ్రహ్మోత్తరఖండము, ఆ 3.

సీ. మొలపట్టుకాసెలో♦పల పసిండిమొలాము, చికిలిగూర్చినబాకు♦ చెన్ను మెఱయఁ
దళతళలాడు కుం♦డనపుపోషక్కుహో, యల్మేనిచాయతో ♦ నంటి మెఱయఁ
బలుహారంగలర చెం♦గులు జాఱవిడిచి క, ట్టిన బురుసారుమా♦ల్రైవ మెఱయ
భానుకోటిప్రభా♦భాస దివ్యకిరీట, ముత్తమాంగంబున ♦ హత్తి మెఱయ
గీ. నింపు చిఱునవ్వు నూఁగు మీ♦సంపు రేక, కౌముదీలక్షణంబుల♦కరణి వదన
రాజమండలమునఁగూడి ♦ రాజిలంగ, రాజమండలమునఁగూడి ♦ రాజవిభుఁడు.

శకుంతలాపరిణయము, ఫ. వేం. ఆ 1.

సీ. తనమహోవనత ప్ర♦త్యక్షమౌనట్లు నూ, తనమహోవనములు ♦ దనరఁ జేసి
తనరసాళయతఁ బ్ర♦త్యక్షమౌనట్లు నూ, తనరసాళయములు ♦ దనరఁ జేసి
తనసదావృత్తి ప్ర♦త్యక్షమౌనట్లు నూ, తనసదావృత్తులు ♦ దనరఁ జేసి
తనయశంబవనిఁ బ్ర♦త్యక్షమౌనట్లాత్మ, తనయశంబమితమై ♦ దనరఁజేసి
గీ. తనప్రజానురాగోన్నతి ♦ గనుపడంగఁ, దనప్రజానురాగోన్నతిఁ ♦ దనరఁ జేసి
తనకుసములధికులు లేని ♦ ఘనత గలిగి, తనరిన కుమారవిభు నెన్నఁ♦దర మెతరుణి.

రాధాకృష్ణసంవాదము, ఆ 4 పద్య 92.

సీ. ప్రజలఁగన్నను గన్న♦ప్రజలకన్నను మిన్న, గాఁగావఁగాఁజూచు♦కారుణికుఁడు
వసుమతి నేర్పుమై ♦ వసుమతియగునట్లు, పరిపాలనమొనర్చు ♦ పార్థివుండు
బంధులఁ బ్రేమాను ♦ బంధులఁగావించి, మన్ననఁ బచరించు ♦ మానఘనుఁడు
భటసమూహము సము♦ద్భటసముత్సాహమై, తనరఁ బోషించు ప్ర♦తాపశాలి

గీ. కలఁడె యీదృశసాద్గుణ్య ♦ గణ్యుఁడైన, నృపశిఖామణియంచు ప♦ర్ణింపనెనఁగి
రావువేంకటనీలాద్రి♦రాయవిభుని, సూర్యరాయేంద్రుఁడలరె ని♦స్తులనిరూఢి.
రామరాయవిలాసము, ఆ 1 పద్య 83.

సీ. మన్యుశీలునిఁగాని ♦ మదినమ్మఁ డీమహీపతి, యలుగనురక్షింపఁ ♦ దలఁపఁ డెపుడు
దానపాత్రుని పైన ♦ కాని తత్కోశప్రవ, పాదదృష్టులు చక్క ♦ సాగ వెపుడు
పటులక్షదేశసం♦ప్రాప్తి గల్గియెకాని, శరముయాచకతతి ♦ మరల దెపుడు
ప్రత్యర్థిభామినీ♦ల్బహుశోకమోదాశ్రు, లురులుకన్నులఁగాని ♦ యుండ రెపుడు
గీ. కలుగుఁగలుగ దనీతియా♦ఘునిపుడమిఁ, దలఁపులోఁబరసత్వాప్తి♦నిలుపునిలుపఁ
డాత్మగోపాయనంబన్యు♦నడుగునడుగఁ, డతనువిభవుండుశంతను♦క్షితిధవుండు.
శంతనూపాఖ్యానము, ఆ 1 పద్య 33.

సీ. తనదుమన్మథవసం♦తసమానసౌందర్య, మతులితనాసంత♦ఋతువుఁ జేయఁ
దన శౌర్యతపనని♦స్తంద్రతైక్ష్ణ్యంబు, సతతంబునుం గ్రీష్మ♦ఋతువుఁ జేయఁ
దన దానవారిన♦దనదీప్రవాహముల్, వితతహావార్షిక♦ఋతువుఁ జేయఁ
దనయశఃపరిశుభ్ర♦ఘనఘనపటలంబు, సతతంబునున్ శర♦దృతువుఁజేయఁ
గీ. దనదుపరిపంథికర్మకో♦దార్తికంప, మతులితంబైన హేమంత♦ఋతువుఁ జేయఁ
దనదుశీతలహృదయవి♦స్తారమహిమ, తతసఖాళికిశిశిరర్తు♦ధాటిఁ జేయ. 534
సావిత్రీపరిణయము, ఆ 1 పద్య 129.

సీ. దానమానవనా♦వాసభూమీరుహ, సంతుష్టికృతికి వ♦సంతవేళ
యాచకజనచకో♦రాచితాశాపూర్తి, కారకరాకాని♦శారమణుఁడు
పండితజనసుర♦మండలీకృతసభా, మండనాయితమహా♦ఖండలుండు
పరిపంథితృణగణో♦పరినుముత్క్షేపణ, చణవగ్ధకాలజం♦ఝానిలంబు
గీ. జ్ఞానిజనతార్తివిపినద♦వానలంబు, కవిజనామరపోషణ♦కల్పకంబు
రసికజనహృద్యనవరసా♦లంబనంబు, రాజమాత్రుండె శ్రీరామ♦రాయవిభుడు.
వాసవదత్తాపరిణయము, య. ల.

ద్విపద. రతిరాజురూపున♦రమ్యభోగమున, సురరాజుకళిమిభా♦సురరాజరాజు
కురురాజుమానస♦ధ్రుఃముననీగి, ధరనంగరాజని♦తనుఁబ్రస్తుతింప
గరిమతోనారాజ♦కంఠీరవుండు, శాతహేతినికృత్త♦శత్రురాజన్య
జాతినిర్భిన్నభా♦స్వన్మండలుండు 535
ప్రభులింగలీల. పి. సో. గతి 3.

రాజసభ.

—:o:—

సీ. త్రైలోక్యవిజయాభి♦ధం బైన సౌధంబు, చంద్రశాలాప్రదే♦శంబునందు
సచివసైన్యాధీశ♦సామంతనృపవర, సీమంతినీజన♦శ్రేణి గొలువ
శాస్త్రమీమాంసయు♦సాహిత్యగోష్ఠియు, విద్వత్కవీంద్రులు♦విస్తరింపఁ
గర్పూరకస్తూరి♦కాసంకుమదగంధ, సారసౌరభము ది♦క్పూరితముగ
గీ. నిజభుజావిక్రమంబున♦నిఖిలదిశలు, గెలిచి తను రాజ్యపీఠమె♦క్కించినట్టి
యన్నసోమేశ్వరునియంక♦మాశ్రయించి,నిండుకొలువుండెఁగన్నుల♦పండువుగను.

కాశీఖండము, పీఠిక. పద్య 10.

సీ. మొగిసలాములొనర్చి♦ముదముతో దవ్వుగ, భయముతోడవజీర్లు♦బాఱుదీఱ
సాష్టాంగముగ మ్రొక్కి♦సామంతనృపకోటి, కోటీరమణిఘృణి♦గుమ్మరింప
మన్నీలుబాంధవుల్♦మన్ననల్ గలవార, లొకదండ సంతోష♦యుక్తినుండఁ
గానుకల్గొనివచ్చి♦గౌరవంబలరంగ, బాళెంపుదొరగుంపు♦ప్రస్తుతింప
గీ. దండిభవభూతినిభులైన♦దండికవులు, సరసవిద్వత్కవుల్ దన♦సరసవెలయ
వనితలిరుగడఁబైఁడిపా♦వడలువీవఁ, బ్రమదమలరంగఁ బేరోల♦గముననుండె. 538

కృష్ణరాయవిజయము, ఆ 1 పద్య 61.

సీ. చెవిదండఁజేరి ని♦ల్చినవ్రాయసమువారి, ముదలకమ్మలకొప్ప♦ములు లిఖించి
దిక్కులనుండి యే♦తెంచుమన్నీల మం, త్రులతోడ నుచితంపుఁ♦బలుకు పలికి
సమయోచితముగ హా♦స్యములొనర్చువిదూష,కులదిక్కు మొలకన♦వ్వొలుకఁజూచి
యవసరంబుల వార♦లవధారనుచుఁదెల్పఁ, బొడఁగనివారికెం♦పులు వెలార్చి
గీ. సత్కవీంద్రులురచియించి♦చదువుపద్య, సమితియం దొరపారలు♦చక్కదిద్ది
ప్రౌఢిఁగనిపింపఁజేయు భూ♦పాలుకొలువు, ప్రజలకవ్వేళఁగన్నుల♦పండువయ్యె.

కువలయాశ్వచరిత్రము, ఆ 2 పద్య 9.

సీ. వందిజనస్తుతి♦వ్యాహారములను బ్రా, సంగికుల్ సేయు ప్ర♦సంగములను
సచివశేఖరుల వా♦క్చాతుర్యములను బ్రా, బంధికుల్ జదువు ప్ర♦బంధములను
సాటిబాంధవులాడు♦సల్లాపములను జో, రాణికుల్ సెప్పు పు♦రాణకధల
గాయకగళసముద్గ♦తగానరసములఁ, బరిహాసకులవక్ర♦భాషణముల
గీ. వేదవేదాంతవిద్యావి♦నోదములను, మోదమునుజెంది ఝల్లరీ♦నాదవిదిత
భోజనావసరుండయి♦భూవిభుండు, మరల నభ్యంతరంబున♦కరిగెనపుడు. 540

దిలీపచరిత్రము, ఆ 1 పద్య 152.

సీ. లెక్కింపనొకమిత్రుఁ♦డొక్కఁడైవాత్రృకుం,డొక్కఁడు భ్రాతనయుండు♦నొక్కఁడె సౌమ్యుఁ
డొక గురుం డొకకవి♦యొక్కసూర్యాత్మజుం, డొక్కకేతువు గల్గి♦నిక్కనిక్క
మిన్నందె నుడులోక♦మెన్ననిట్టిదెకదా, తమముగ్రిమ్మెడువారి♦క్రమ మటంచు
గోసి యసంఖ్యమి♦త్రులసంఖ్యజైవాత్రృ, కులసంఖ్యభూతన♦యులునసంఖ్య
గీ. సౌమ్యులు నసంఖ్యగురులు న♦సంఖ్యకవుల,సంఖ్యసూర్యాత్మజాతుల♦సంఖ్య కేతు
వులును వెలయఁ దమోహర♦కలనగలిగి, డంబు మీఱెడు కొలువుకూ♦టంబుఁజేరి.

రాధాకృష్ణసంవాదము, ఆ 2 పద్య 5.

సీ. కనకాచలోత్తుంగ♦ఘనమత్తమాతంగ, తతు లొక్కదెసబృంహి♦తములు సేయ
పాథోధినుతరంగ♦పంక్తిఁబోలుతురంగ, మములొక్కకడ హేషి♦తములొనర్ప
నతిమనోరథముల♦హరియించురథములొ, క్కెడఘుష్టరథ్యను♦లడలు కొలుప
చటులమైదిక్తటీ♦పటలము ల్వ్రేటలగా, భటులొక్కయిక్కనా♦ర్భటులుసల్పఁ
గీ. బ్రికటసామంతధీమంత♦నికటరత్న, రుచిరసింహాసనస్థుఁడై♦సుచరఖచర
ప్రచురవిభవుండువరబుభు♦ప్రభునిభుండు,వెలయుసభనుండుదశరథో♦ర్వీవిభుండు.

రఘురామచరిత్రము, ఆ 1 పద్య 51.

సీ. ఒకవంకనుతులధీ♦యుతభూసురానీక, మొగివేదఘోషము♦లొనరఁ జేయ
నొకచాయభుజవిక్ర♦మోద్ధూతరిపురాజ, బంధువుల్రాజస♦మొంది మెఱయ
నొకదారివరభట♦నికరముల్తనకీర్తి, సంతోషహృదయులై♦సాగి పొగడ
నొకచోటభరతశా♦స్త్రోక్తక్రమంబునఁ, జెలఁగి వేశ్యలునాట్య♦ములనొనర్ప
గీ. రాజశేఖరుఁడతులవి♦భ్రాజమాన, మౌక్తికాహారకాంచన♦మయ వినిర్మ
లాభరణజాలభూషితుం♦డరుగుదెంచి, యరిది కూర్చుండె రత్నసిం♦హాసనమున.

ధీరజనమనోవిరాజితము, ఆ 1 పద్య 31.

సీ. చెలువంబుగానాడు♦వెలయాండ్రిబంగారు, చిఱుగజ్జియలమ్రోఁత♦చెవులఁదనుప
విరిబోఁడులిరుగ్రేవ♦వింజామరలు వేయ, వెడలుచల్లనిగాలి♦విందుగొలుప
రహిమీఱఁదాల్చిన♦రతనంపుఁబనిసొంపు, తొడవుల తళతళల్♦కడలనిండఁ
బగడాలకంబాల♦పజ్జముద్దినునుల, కెంబట్టుపఱపులు♦డంబుసూపఁ
గీ.గొలువనేతెంచుదొరలెల్ల♦గుములుగూడి,యదనొదవుదాఁకనంపంప♦యొదిగియుండి
యడుగుదోయికి మ్రొక్కుచు♦నవలనిలువఁ, బసిఁడిగద్దియఁగొలువుండె♦బలియుఁ
డతఁడు.544

కుస్వాంధ్రోత్తరరామాయణము, ఆ 1 పద్య 12.

ఆస్థానమండపము.

సీ. సంచితమణిమయ♦స్తంభాభిరామంబు, బహువిచిత్రవితాన♦భాసురంబు
ఘనసముత్తేజిత♦కనకవేదికమును, సామ్రపల్లవహేమ♦క్రముకుంభ
ముపకంఠగతమద♦ద్విపసంకులంబును, పుణ్యాంగనాగేయ♦పూరితంబు
మంగళతూర్యాది♦సంగీతముఖరంబు, వందిమాగధజనా♦నందితంబు
ఆ. నైమనోజ్ఞమైన♦యాస్థానమండపం, బమర నందు రత్న♦హైమతుంగ
భవ్య సింహయుక్త♦భద్రపీఠంబున, నునిచెదానవేంద్రు♦నుత్సహించి. 545

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 2270.

సీ. పగడంపుగుండ్రకం♦బములు మేలికడాని, దూలముల్ జాబిలీ♦డాలమెట్లు
పులుఁగు డాపచ్చబో♦దెలు తప్కుమగమాని, కంపుగోడలుతమ్మి♦కెంపు వెడఁద
తలుపులు పటికంపు♦ద్వారబంధంబులు, తెఱగంటిరాచరా♦తిన్నియలును
వైడూర్యవలభిక♦ల్వాటంపు గోమేధి, కిపుజలయంత్రముల్♦కడిఁదిముత్తి
గీ. యంపు నేఁతలుపుష్యరా♦గంపుజాల, కములు రవికాంతమణివలీ♦కములు రజిత
ఫలకములుగల్గినాడెంపుఁ♦బనులబల్ హొ, రంగులననారతంబుఁజె♦లంగిమఱియు.

సీ. జాలవల్లికలుప♦చ్చలగద్దెపీఁటహొం, బట్టుతివాసీలు♦పట్టెవేళ్ళ
సురటీలు మేల్పైఁడి♦కురిచీలుసెత్తంపు, పలకనిద్దాజర♦బాజుజీబు
చందువాముత్యాల♦జాలీలుచికిలికొ్రి, మ్మ్రుంచుటద్దములెన♦మించుతగటు
బాలీసురతనంపు♦కీలుబొమ్మలుచిటె, చాపలువెడఁదవిం♦జామరములు
గీ. తమ్మ్రపడిగలు మంచిగం♦దంపుఁగోళ్ళ, చిఱుతముక్కాలిపీఁట రా♦చిలుకపంజ
రములు చిత్రింపుదివ్వెగం♦బములు గిలిగి, జాళుదులకించు కొల్వుహా♦జారమునను.

రసికజనమనోభిరామము, 1 పద్య 60, 61.

సీ. ఖిఞా చుకంబుల♦బినరుపూఁబోడుల, కంకణఝుణఝుణ♦త్కారరవము
మురువుగానుతిగూడి♦మొరయించువైణిక, వల్లకీనిక్వణ♦క్వణరవంబు
కడుసొంపుగానాడు♦కర్ణాటనాటకీ, కనకమంజీరఘల్♦ఘల్రవంబు
పరిణతపార్థివశికః♦స్రగ్గంధలోలితఁ దిరుగుతుమ్మెదల ఝుం♦కరణరవము
గీ. మిళితమగుచునుధారస♦గళిత మగుచు, లలితమగుచు మనోరథ♦ఫలితమగుచు
నానినాదం బపూర్వమో♦హనవిలాస,మహిమఁజెన్నొందెఁదత్సభా♦మంటపమున.

కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. పగడంపుఁ బనులఁ బెం♦పగుగుం(డగంబము, లచ్ఛంపుపచ్చరా♦గచ్చుమెట్లు
జేజేవజీరరా♦జిగికిటికీతనా, బీలతల్పులుసెల♦రాలుగూర్చి
న హారంగుద్వారబం♦ధములునై డూర్యము, ల్దాపినపసిఁడి దూ♦లములు పుష్య
రాగముల్చెక్కిన♦రాణించుజాళువా, తీనియ ల్మరకత♦దీప్తకుడ్య
గీ. జాలములు మానికములచేఁ♦జాలనలరు, జాలకములు గోమేధిక♦స్థగితసలిల
యంత్రములు చిత్తరువుప్రాత♦లాదియైన,గడిఁదిసొంపగుపెంపులు♦గలిగిమఱియు.

శకుంతలాపరిణయము, శ్రీ. వేం. ఆ 1.

సీ. మితిలేనిరతనముల్♦జతఁగూర్చినకడాని, సింగంపుఁబీఁటహా♦సంగుతగటు
హాంబట్టుచందువా♦డంబునూరతజాతి, ముత్యాలజాలీల♦ముద్దుగుల్కు
మొకమాలుబాలీసు♦మురువుతివాసీలు, దంతపుఁగురిచీలు♦తపసుపనుల
నిద్దంపుజిగినిల్వు♦టద్దమువింజామ, రలు గుబ్బగొడుగు మేల్♦వలపుగులుకు
గీ. చిన్నిపన్నీటియత్తరు♦గిన్నియలును, బచ్చకెక్కలపులుఁగుల♦పంజరములు
గలిగిగరితంపుసెరిసొంపు♦వెలయుబెంపు,మహిమచెలువొందునాస్థాన♦మండపమున.

„ „ „ ఆ 1.

రాచనగరు.

సీ. మానినీమంజుల ♦ మంజీరకరరవ, కేళీసరోహంస ♦ కీలితంబు
కామినీకాముక ♦ కలహప్రసాదన, పండితశారికా ♦ భాసురంబు
సరసకథాలాప ♦ సంగీతసాహిత్య, చతురశుకస్తోమ ♦ సంచితంబు
అంగనాగండూష ♦ హాలాలసద్గంధ, వకుళపుష్పావళీ ♦ ప్రకటితంబు
ఆ. విలసదగరుగంధ ♦ విస్ఫుటతరగంధ, మైన వివిధమంది♦రాంగణంబు
చూచి సెమ్మనమున ♦ సుడివడ నానంద, మంత కంత కుబ్బ ♦ నచ్యుతుండు.
సీ. గళితమదోదక ♦ గండస్థలీసంగి, మధుపఝుంకారాత్త ♦ మత్తగజము
హేషారవోద్ధతి ♦ పోషితనిస్సాణ, పటహభేరీధ్వాన ♦ బహుళహయము
ప్రాకారచితరత్న ♦ బహువిధతరధామ, లిప్తసౌధసమూహ ♦ దీప్తతలము
ఫాలస్థలీకృత ♦ ప్రకటితాంజలిపుట, పరిచారికావళీ ♦ భాసురంబు
ఆ. ద్వారఖచితరత్న ♦ తోరణోపాంతౌవ, లంబిమౌక్తికోప ♦ లసితమైన
నగరి చొచ్చె శౌరి ♦ నానావిధానూన, వినుతిలసితహృద్వి♦వేకుఁ డగుచు. 552

ఉత్తరహరివంశము, ఆ 6 పద్య 266, 269.

కీర్తి.

శా. లాటీచందనచర్చ, చోళమహిళా ♦ లావణ్యసామగ్రి, క
ర్ణాటీగీతకలాసరస్వతి, కళిం♦గాంతఃపురీమల్లికా
వాటీమంజరి, గౌడవామనయనా ♦ వక్షోజహారాలియై
పాటింపందగు నీదుకీర్తి రథినీ ♦ పాలాగ్రణీ సాహిణీ. 553

భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 826.

చ. స్థిరజయుఁడైన కోననర♦దేవు యశోవనరాశి యా సుధా
కరునకు బొమ్మబంటి కఱ♦కంఠుని కుత్తుకబంటి నాకరా
ద్విరదము చెక్కుబంటి ఫణి♦దేవునికన్నులబంటి శారదాం
బురుహ విశాలనేత్రతల ♦ మున్కలునై విహరించు మించుగన్. 554

కకుత్స్థవిజయము, పీఠిక పద్య 70.

సీ. చెక్కునొక్కెదయంచు ♦ దిక్కరిగ్రామణి, యక్కుఁజేరెదయంచు♦రిక్కరాయఁ
డలుతనోఁపదెయంచు ♦ హాలాహలాహారి, కంటికబ్బెదయంచు ♦ దంటచిలువ
యంకమొందెదయంచు♦యదుకులశ్రేష్ఠుండు,మోముఁజూడెదయంచు♦మొదటిగిబ్బ
యడుగుదొక్కెదయంచు♦నమృతంపుమున్నీరు, చాయనుండెదయంచు♦సౌరశాఖి
గీ. తనచెలిమి కాసపడనొచ్చె ♦ మునికివారిఁ, దెగడి యాత్మసవర్ణల♦ద్ధికిఁ జరాచ
రంబునఁ జరించుఁ దిరుమల♦రాయతనయ, ధీరవేంకటరాయ స♦త్కీర్తికన్య. 555

వసుచరిత్రము, పీఠిక పద్య 80.

సీ. అప్పుపాలైన శు♦భ్రాబ్జంబురుచియెంత, మాటమోచినయంచ ♦ తేట యెంత
నీళ్లుమోచిన భవా♦నీభర్తకలిమెంత, బిలముదూరిన శేషు ♦ బలిమి యెంత
తమ్ములతోఁ బోరు ♦ తారేశుకళయెంత, తృణమైనశరపుంజ ♦ దీప్తి యెంత
పండ్లిగిలించు క♦ల్పకశాఖిదళ మెంత, విరిసినమల్లెల ♦ వీఁక యెంత
గీ. యనుచుఁ దనకీర్తిధవళాబ్జ ♦ హంస మదన, మథనవరభోగివిధుశరా♦మర్త్యవిటపి
విశద విచికిల మాలికా♦వితతిఁ దెగడ, వసుధఁబాలించు నోబభూ♦వల్లభుండు.

నరసభూపాలీయము, ఆ 1 పద్య 67.

ఉ. వేడుకవీరసేనపృథి♦వీవరుకీర్తివధూలలామ యీ
రేడుజగంబులు న్మదికి ♦ నింపులొసంగెడు బొమ్మరిండ్లుగాఁ
జేసె నజాండఖాండములు ♦ దొంతులుగానిడి బాల్యప్రాయమం

దాఁడు నటన్నఁ బ్రోఁచెనఁగ ♦ నత్తఱి కచ్చెలి యెంత సేయునో. 557

నలచరిత్రము, ఆ 1 పద్య 208.

సీ. అనిదిండి జడదారి♦చినుకుపూసలకోరి, నగవాలువెన్నెల♦లొత్తిగలఁడు
గిబ్బడాల్దొరగుండు♦కబ్బంబుపోరియాలు, లబ్బిగుబ్బెతయబ్బ♦బొబ్బమేకము
వినుకేళాకూళి♦వేల్పులబోనము, తడవులవిడుపఁడు♦పుడుకుదొడుకు
తూఁడుమేపుడుపుల్గు♦దూర్పురాయనిజక్కి, చెల్లకొరివిఁవరియెత్తు♦టెల్లుపువ్వు
కే. నురువ్రులద్దంబుపాలుక♦ప్పరపుబూది, సంకు రిక్కలు తుంచు నీ♦రింకుమొగులు
దనయసంబునకెనగాక♦పెనుపుడింప, వెలసె నమ్మన్న తాలుపు♦వేల్పుఁడు.

అచ్చ తెలుఁగు రామాయణము, యుద్ధ. పద్య 590.

సీ. కాశకాశాధిపా♦కాశధునీహార, నీహారకలశవా♦ర్నిధులఁ దెగడి
సోమసోమామర♦సామజతారకా, తారకాదంబబృం♦దముల నవ్వి
చంద్రచంద్రాతప♦చందనశారద, శారదాంభోదచే♦సరుల నెన్ని
గోపగోపారదేం♦దూపలసంతాన, సంతానఫేనవ♦జ్రములఁ గేరి
గీ. మీఱి తనకీర్తి జగముల♦మెఱయ వలసె, నిఖిలభూధరగోపగ్ర♦నిజభుజాగ్రి
జాగ్రదుగ్రమహామండ♦లాగ్రదళిత, దుష్టదుర్విభుజుండు ఋ♦తుధ్వజుండు.

రసికజనమనోభిరామము, ఆ 1 పద్య 54.

చ. సుకరిచెడ్డ నొక్కి గజ♦సూదనుకంఠమునవ్వి రేవతీ
శ్వరుకటిరోసి రేవెలుఁగు♦వక్షముఁద్రొక్కి పయఃపయోధిలోఁ
గరముఁ గలంచి వాణిజడ♦గప్పి భుజంగమ రాట్ఫణాపరం
పరలనటించి దాసఘను♦భానురకీర్తి చెలంగె దిక్కులన్, 560

వేదాంతరసాయనము, అవతా. పద్య 49.

సీ. కుందమ్ములసితార♦బిందమ్ముల మృణాళి, బృందమ్ములను పయః♦స్స్యందములను
రంగమ్ముల సుధాత♦రంగమ్ముల నభస్థ, రంగమ్ముల సురసా♦రంగములను
హారమ్ముల శరద్వి♦హారమ్ములను గాంగ, పూరమ్ముల ఘనక♦ర్పూరములను
సూనమ్ములఁ గళావి♦తానమ్ముల నుడుప్రి, తానమ్ముల సురసం♦తానములను
గీ. సొగసుమగరాలనిగరాల♦నిగనిగలను, మిగులనలరారు నెలరాల♦తగువగలను
దెగడి పొగడొందు నెల్లెడ♦జగతి నతని, పరమహిమహృద్యశోభాప్ర♦భావగీతుల

అచలాత్మజాపరిణయము, ఆ 1.

సీ. త్రిపశాలయముఁ జొచ్చి♦తేఱెఁదృణగ్రాహి, హరికరమంటె గో♦త్రాంతకారి
నాకౌకసముఁబట్టెఁ♦గాత్యాయనీభర్త, ఘర్మతలంబంటెఁ గం♦జాతహాలి

ఘనతారకంబుల♦కరములానెఁగళించి, కొలనునీటసుముంచెఁ♦గుముదకోటి
హరిశిరస్స్పర్శ నిర♦గ్వరుఁడయ్యెఁ గరదుండు, పరిజనంబైనమిత్ర♦వర్ణస్వరూపి
గీ. యనుచు వారలఁ దప్పమా♦ఖ్యలజయించి, రూపసంపదలకు మును♦ప్రాపుగొన్న
సారసంగ్రహవైభవో♦దారలీల, వెలసె మదనాభిరామ భూ♦విభునికీర్తి. 562

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 1.

సీ. తారకాచలతార♦తారకాపంక్తుల, తారతమ్యముఁగట్టె♦తారసిల్లి
పారతరంగిణీ♦పూరామరాహార, వారిజవారముల్♦నీరసించి
హీరనీహార క♦ర్పూరడిండీరాబ్ధి, హారపటీరము♦లారఁ దోలి
నారద శారద♦నారద పారద, క్షీరదరంబుల♦దూరఁ బల్కి
గీ. శారదైరావతములను♦మీఱిమీఱి, క్షీరవారాశిపూరము♦ల్గేరికేరి
సారెసాగములయందున♦మీఱనంగ, మీఱె శ్రీరామరాణ్మణి♦చారుకీర్తి. 563

హాసపదత్తాపరిణయము, య. ల.

రాజ్యపాలనము.

సీ. పాదపంబులుపుష్ప♦ఫలసమృద్ధివహించె, నఖిలధేనువులుఁ జ♦న్నవిసిపిదికె
జగతీవధూటిగా♦జన్వతియైమించె, గలమయ్యె నెచటఁ ద♦స్కరభయంబు
కనరైరిపుత్త్రశో♦కముతల్లిదండ్రులు, బాలఁతులసైధవ్య♦ములుదొలంగెఁ
బ్రాణిజాతంబు ని♦రామయస్థితిఁబొల్చె, నెలమూఁడువానలు♦నిలిచికురిసెఁ
గీ. దేశతలవడఁబండెధా♦త్రీతలంబు, పాదలీధారణపోఁకకుఁ♦బుట్టెఁడయ్యె
నన్నివంకలదుర్భిక్ష♦మడఁగిపోయెఁ, బ్రస్తుతింపఁగఁదగురామ♦రాజ్యమునను.

జైమినిభారతము, ఆ 6 పద్య 9.

సీ. వానలుసరవితో♦వర్షించె సస్యముల్, వేళ్ళఁగొల్చిగ పిట్ట♦వీఁగిపండె
నారోగ్యపుత్త్రపౌ♦త్త్రైశ్వర్యవంతులై, బ్రదికిరినూఱేండ్లుఁ♦బంచజనులు
పూవుఁబోఁడులుపతి♦దేవతలై రగ్ని, భయతస్కరవ్యాధి♦భయములడఁగె
ఫలపయఃకుసుమాది♦బహుపదార్థంబులు, రసగంధసామగ్రి♦నెసకమెసఁగె
గీ. సత్యసదృశమృత్యురా♦హిత్యయుక్త, సస్యబ్రాహ్మణస్పర్ధైకా♦తంపమయ్యె

న్యాయపథమునస్వారోచి♦షాఖ్యమనువు,శ్రీలఁబెంపొందిపాలించు♦కాలమునను.
మనుచరిత్రము, ఆ 6 పద్య 120.

సీ. ఆరాజువిమలవి♦ఖ్యాతిచంద్రికనిచ్చ, రహిఁ జెక్కు జాఱె జా♦రప్రసంగ
మాఘనుదానధా♦రాప్రవర్షము, క్ష్మాఁబర్వ డిగియె న♦వగ్రహార్తి
యాలోకహితుచరిత్రా♦తపం బవిరతో, దయరూఢిఁ దగ నింకె♦దస్యుపంక
మాసద్గుణాబ్ధి చ♦రామృతంబెల్లెడ, దయివాఱఁ దెరలెనా♦మయవిభూతి
గీ. యమ్మహాశైలపమనురా♦జ్యముననిట్లు, ఫలములీనెడుచెట్లతోఁ♦బాలవెల్లి
కాన్పుపసితోనఖండభో♦గములతోడఁ, బ్రజలుగాంచిరిభూరివై♦భవసమృద్ధి. 566
వసుచరిత్రము, ఆ 6 పద్య 99.

సీ. ధర్మంబునాల్గు పా♦దంబులవర్తిల్లు, వాంఛించినప్పుడే♦వానకురియుఁ
దరువులేవేళను♦ద్ధతిమీఱ ఫలియించుఁ, బైరులు దున్నక♦పండుచుండు
సిరిపంబువిసరమే♦దిక్కుననొదవదు, మొదవులుపిదుకక♦మున్నెపిదుకు
వ్యాధులునఘములు♦వలసలైదూరించుఁ, జింతింపఁగోర్కులు♦సిద్ధినొందు
గీ. రాజపరమేశ్వరుఁడుదైత్య♦రాజహరుఁడు,రాజసింహుండుదశరథ♦రాజసుతుఁడు
రాజసదృశకళాంగుండు♦రాఘవుండు, ఘనత రాజ్యంబుఁబాలించు♦కాలమునను.
శతకంఠరామాయణము, ఆ 1 పద్య 16.

సీ. మంత్రులమనసుఁబ♦ల్కులు దేవి తెలిసి దు, ర్గాధినాథులమర్మ♦మరసిచూచి
మన్నీలభేదముల్♦పన్నిపాయఁగఁ బెట్టి, సాన్నిధ్యులకుగట్టు♦సనువులీక
కొనుటమానుటనిల్వ♦మనుమాట వివరించి, పాలుపత్తెమువాని♦తీరులెఱిఁగి
బలములనప్పట♦ప్పటికి నీక్షింపుచు, గ్రాసక్రమములడు♦గకయొసఁగుచు
గీ. లోకవార్తలుచూవల్ల♦లోనఁగొనుచు, ననుదినాయవ్యయంబులఁ♦గనుచుధర్మ
కేలినేర్పడ నీవు భూ♦పాలనంబు, సేయఁ బ్రజగొడవందునే♦క్షితివరేణ్య. 568
నలచరిత్రము, సి. ధ.

చ పరిజలకుమూఁడుపాళ్లొసఁగి♦భాగముతాఁగొని భూమిదేవతా
ప్రజమునకున్ సమస్తమున♦వారణగానిడి పూర్వకాలభూ
భుజులగతిన్ జతుశ్చరణ♦పూరితధర్మ పథానువర్తియై
నిజభుజశక్తినేలె ధర♦ణీవలయంబు జనుల్ సుఖింపగన్. 569
పద్మినీపరిణయము, ఆ 1 పద్య 81.

సీ. కలలోనఁగన్న జ♦గంబయ్యె రోగంబు, గొడ్రాలిచూలయ్యెఁ♦గుటిలవృత్తి
బ్రహ్మజన్యభయంబు♦శశవిషాణంబయ్యె, సలిలాక్షరంబయ్యె♦సస్యబాధ

ఉత్పాతచయముస♦హూచంద్రరుచియయ్యెఁ, గఱవు తారాపథ♦కమలమయ్యె
నపమృత్యుపీడషం♦డాంగనాస్పృహయయ్యెఁ, గిల్బిషమతిధూళి♦క్షీరమయ్యె
గీ. దారుణశరారుమృగఘణి♦మూరుతాగ్ని, తస్కరోపద్రవంబు స♦ప్తమపదార్థ
మయ్యెఁ గజ్జలకాఠిన్య♦మయ్యెలేమి, ధశరథస్వామిపాలించు♦ధరణియందు. 570
రామవిలాసము.

సీ. రాజకీయవిధాన♦యోజనోద్యోగంబు, లంచితస్థితివిమ♦ర్శించుకొనుచు
ననిశప్రజానుపా♦లనమార్గములయందు, విహితక్రమంబులు♦వెదకికొనుచు
గురువిప్రబాంధవో♦త్కరములపట్టున, ననువొందహితవృద్ధి♦నరసికొనుచు
ధర్మార్థసంగ్రహ♦తత్పరజ్ఞానంబు, తెఱఁగుప్రాజ్ఞులయందుఁ♦దెలిసికొనుచుఁ
గీ. దశయశశ్చంద్రికలుదిగం♦తములునిండ, నామ్రగాంకార్కముగనతం♦డాత్మవంశ
ముత్తరోత్తరవృద్ధిఁబెం♦పొందుచుండ, సొంపుదీపింప నవనిఁబా♦లింపుచుండె. 571
రంగరాయచరిత్రము, ఆ 3.

సీ. ఘనకేతువిస్ఫూర్తి♦ఘనకేతువిస్ఫూర్తి, పగిదిని బరరాజ♦పటిమఁగలఁప
వరధర్మగుణపాళి♦వరధర్మగుణపాళి, సరణిని బుధలోక♦సమితిఁబ్రోవ
గురువిభాకరలీల♦గురువిభాకరలీల, గతినిసారసరస♦హితముగాఁగ
నురుకళావిస్ఫూర్తి♦యురుకళావిస్ఫూర్తి, కరణినిజతురాస్య♦గరిమఁబెంప
గీ. వితతవిజయప్రశస్తదో♦ర్విపులశక్తి, నవనిఁ బాలించువిజయరా♦మాభిధాన
గజపతిక్ష్మాసతీమణి♦కాంతు శ్రీనృ, సింహగిరివాసికృపనుర♦క్షించుఁగాక. 572
కౌసల్యాపరిణయము, శ్రీ వేం. ఆ 1.

స్త్రీవర్ణనము.

సీ. పలుకులముద్దును♦గలికికాప్రిల్లన్నుల, తెలుపును వలుఁదచ♦న్నులబెడంగు
నలఘుకాంచీపద♦స్థలములయొప్పును, లలితాననేందుమం♦డలము రుచియు
నళినీలకుటిలకుం♦తలముల కాంతియు, నెలజవ్వనంబున♦విలసనమును
నలసభావంబును♦బొలుపును మెలుపును, గలుగునగ్గిరికన♦దలఁచి తలఁచి

\+ \+ \+ \+ \+ \+ \+

భారతము, ఆది. ఆ 3 పద్య 27.

సీ. అల్లఁదనంబున♦ యనువుమై కొనఁ జూచు, నడపుకాంతికి వింత♦ తోడుపు గాఁగ
వెడవెడ నూఁగారి♦ వింతలై యేర్పడుఁ, దేరని వళులలో♦ నారు నిగుడ
నిట్టలుద్రోచుచు♦ నిలవ్రులకల మేర, లెల్లను బిగియెక్కి♦ యేర్పడంగఁ
దెలుపున గప్పును♦ వెలయంగ మెఱుఁగెక్కి, తారకంబులఁ గెక్కి♦ తనము దొడరఁ
ఆ. చరణములును నడుముఁ♦...... గన్నులు, జవ్వనంబు చెన్ను♦ నివ్వటిల్లు
చునికిఁ దెలుపుచుండె♦ నుత్తరను దంచె, నలరుపలుతు పువ్వు♦ టమ్మిఁ బోలె. 574

,, ,, ,, ఉ. రా. ఆ 1 పద్య 245.

సీ. ఇయ్యింతి పాఁ్రపున♦ నయ్యనంగుఁడు పార్వ, తీశుఁడైనను దక్క♦ నేలకున్నె
యిన్నాతి చెలువంబుఁ♦ గన్న శచీప్రియుఁ, డైనను గనుకలి♦ నవయకున్నె
యిత్తన్వి కననేమి♦ కెదరి పన్నిదము భా, షాధిపుఁడైనఁ♦ జఱవ రాదె
యిత్తలోదరి జీర♦ తేఁకున కిందిరా, పతియైన మెచ్చక♦ పలుకఁ జనదె
గీ. కుసుమబాణుని బాణముల్♦ లోఁడ సైదు, గరఁగి నేరమి వాటించి♦ కరువు గట్టి
పోసి చేసి చైతన్యసం♦ పుటముఁడగ ఘటించిరో కాక యిట్టి చే♦డియలు గలరె.

,, ,, ,, ఉ. రా. ఆ 2 పద్య 37.

చ. మలఁపఁగ నున్న కల్పలత♦ మన్మథనారి నమర్పనున్నకో
మలశర పుష్పబాణ మహి♦మ ద్యుతిఁ జూడఁగ నున్న పద్మకు
ట్మళి మలరంగనున్న మధు♦ మంజరి నా మదజృంభితాంగదో
హలరుచి నొప్పె గౌరి నవ♦ యౌవనసంగమకేళిఁ డాయఁగాన్.
సీ. మధుసమాకలితమై♦ మవ్వ మారిన మారు, నవలత నా మేన♦ నవకమెక్కె
దరుణి చేసోఁకినఁ♦ దావి పొంపిరివోవు, తమ్మి నాఁ దగు నుగం♦ధంబు నుడిసె
మది శరత్సంగతి♦ మత్తిల్లి కాల్విల రా, యంచ నా మదమంద♦ యాన మమరెఁ
దాలిమి రసనేవ♦ సోలి ముద్దాడు రా, చిలుక నా వెడఁదొక్కు♦ బలుకు లొప్పె
గీ. మరుఁడు శృంగారలక్ష్మిఁ జి♦త్తరువు నెఱియ వ్రాసి తెమ్మెరలాయువు♦ వోసినట్లు
సుందరాకృతిఁ ద్రైలోక్య♦ శుభగ యయ్యె♦ శైలనందన యౌవన♦ సంగమమున.
సీ. శశిబింబమణి హేమ♦ సౌదామనీచయో, త్కర కాంతు లన్నియు♦ నరసి తెచ్చి
నవలతా పుష్పప♦ల్లవ బిసకోమల, విభవంబు లన్నియు♦ వెదకి తెచ్చి
కర్పూరచందన♦ కాశ్మీర మృగమదా, మోదంబు లన్నియు♦ మునిచి తెచ్చి
పరివాదినీ శుక♦ పరభృత మధుకరా, రావంబు లన్నియు♦ రాచి తెచ్చి

ఆ. హావభావరూపలావణ్యసారముల్, త్రిభువనముల నేర్చి ♦ తెచ్చి నేర్పు
చూపఁ దలఁచి యాఁడు♦రూపజుఁ డొనరించె, నని నుతింప నొప్పు ♦ నగతనూజ
కుమారసంభవము, ఆ 3, పద్య 283, 317, 321.

శా. ఆలీలాస్యసదృఙ్మరీచిదివిజా♦హారప్రవాహోరుక
ల్లోలాసికయపోలెఁ బొల్పెసఁగ నా♦లోలాతిరమ్యాసిక
భ్రూలీలాస్యాంచితమైనపార్వతి ముఖాం♦భోజంబు నేణాంకిత
ప్రాలేయద్యుతిమండలంబునుపమిం♦పంబోయిశంకించెడన్. 576
కుమారసంభవము, ఆ 8 పద్య 10.

సీ. మదనవశీకార♦మంత్రదేవతదృష్టి, గోచరమూర్తిగై♦కొనియె నొక్కొ
సితకరబింబని♦స్సృతసుధాధారని, తంబినీరూపంబుఁ♦దాల్చెనొక్కొ
విధికామినీచేష్ట♦విజ్ఞానపరసీమ, విధిగండరింపంగ♦వెలసె నొక్కొ
శృంగారనవరస♦శ్రీవిలాసోన్నతి, సుందరాకారంబు♦నొందె నొక్కొ
ఆ. కాక యొకవధూటి♦కడుపునఁ బుట్టిన, భామకేల నిట్టి♦రామణీయ
కంబు గలుగుననుచుఁ♦గన్నియపైమహీ, పాలసుతుఁడుదృష్టి♦పఱపె నర్థి. 577
విజయసేనము, ఆ 2.

సీ. లక్ష్మీహస్తములకు♦లాంఛనం బబ్జంబు, హస్తంబ యబ్జమీ♦యబ్జముఖికి
సిరి పురాతనుఁడైన ♦పురుషుని మును బొందెఁ, జెలువునిఁ బొందదీ♦చిగురుఁబోఁడి
జనులకు నిందిరా♦సతిపొడచూపదీ, పద్మాక్షి కన్నుల♦పండువయ్యె
నింతప్రియంబని♦యెఱుఁగము కమలకీ, నాతికి నెలజవ్వ♦నంబు మించెఁ
గీ. గాన నీలక్షణంబులు♦కమలనిలయ, లక్షణములకుఁ గడు నగ్గ♦లంబు లిట్టి
వనితకన్న మనంబు నె♦వ్వానిఁదగిలె, నతఁడెకాఁడె మన్మథునకు♦ననుగలంబు.
దశకుమారచరిత్రము, ఆ 10 పద్య 29.

—♦ ద్విపద. ♦—

మెఱుఁగుఁదీఁగెలువోలు♦ మేనులునలుపు, గిరికొన్నయలినీల♦కేశపాశములు
తరుణేందునుపమింపఁ♦దగు లలాటములుఁ, గరివంకబొమలును♦గ్రాలుకన్గవయు
సుధలొల్కుపల్కులు♦సుషమదంతములు, మధురాధరంబులు♦మందహాసములు
చంద్రబింబమునొప్పు♦నరకుఁగాఁగొనక, ...
తమ్మినెత్తావుల♦తలఁగింపఁజాలు, కమ్మనియూర్పులు♦కంబుకంఠములుఁ
బిసిఁడిమించులనొప్పు♦బాహుమూలములు, గిసలయంబులనప్పు♦కెంగేలుగవయుఁ

... ...

రంగనాథరామాయణము, కాండ. ఉత్తర.

సీ. చైతన్య మొందిన ♦ చక్కనిచిత్రంబు
చిఱునవ్వు మరగిన ♦ చిగురుబొమ్మ
నడపాడ నేర్చిన ♦ నవకంపుఁబసిఁడీగ
మురిపెంబుఁ బూనిన ♦ విరులగుత్తి
వంకవాఁడుఁగ బ్రాకిన ♦ పచ్చిక్రొవ్వెన్నెల
పలుక నభ్యసించిన ♦ పసిఁడిప్రతిమ
నిలుకడ వడసిన ♦ క్రొంగారుమెఱుఁగన్నెఁ
నైపెసితోఁచిన ♦ కామునలుఁగు
గీ. నాఁగ నభిరామమగు నెల ♦ నాఁగ యొకతె
మానవాంగనాసదృశలు గాని రూపు
మహిమ గలయది నానుక్తి ♦ నుండిరమున
కేకతమ వచ్చియుండఁగ ♦ నేనుగంటి.

కేయూరబాహుచరిత్రము, ఆ 4 పద్య 30.

ఉ. ఆమదిరాక్షి రూపవిభ ♦ వాతిశయంబుల దృష్టిసోఁకినన్
సోమునికైన వేఱయొక ♦ సోముఁడు నామనికైన వేఱయొ
క్కామని కమ్మతెమ్మెరగ ♦ లైనను వేఱొక కమ్మతెమ్మెరల్
కామునికైన వేఱయొక ♦ కాముఁడు నేచుదు రేమి చెప్పుదున్. 581
మ. వనితారత్నము నాసికాపదభుజ ♦ ద్వంద్వశ్రివోలంకృతుల్
వనజామోదపుటూర్పు లంచనడుపుల్ ♦ వాణీద్యుతుల్ శాతలో
చనసౌఖ్యంబులు దృష్టిదోషమున ర ♦ క్షల్ నాకుఁ జూడంగఁ ద
ద్ఘనముక్తావళి యందియల్ వలయముల్ ♦ కల్యాణతాటంకముల్. 582

,, ,, ఆ 4 పద్య 130, 131.

చ. పదములు చారుపద్మములు ♦ భాసురకంఠము లొప్పు శంఖముల్
రదములు కుందము ల్కుచభ ♦ రంబులు నీలము లట్లుగాన స
మ్మదమునఁ గాంతలై నిధులు ♦ మానుగనున్నవియైన నాపురిన్
సుదతుల తుచ్ఛమధ్యములఁ ♦ జొచ్చిన లేములు వాయ వెన్నఁడున్. 583

భాస్కరరామాయణము, బాల. పద్య 34.

సీ. విదియచందురుఁడైన ♦ వెలిఁగి నెమ్మోమునఁ, గపిసిన సంపూర్ణ ♦ కాంతినడరుఁ
వడగాలియైన న♦ప్పుడు తియ్య పల్కుల చెంతఁ, బరఁగిన మలయాద్రి ♦ పవనుఁ గోలె
నమవసయిదులైన ♦ నయ్యింతి చిఱునవ్వు, సొలపున వెన్నెల ♦ చెలువుఁ బూను
నలరి యేఋతువుల ♦ నెలమి నాపతి మేలి, పరిభంగమున్న వనములు ♦ పల్లవించు
గీ. ఒట్టుబడయులైన నాసిక ♦ పద్మనేత్రి, కన్నుఁగవతోడ నెనసి నొంప ♦ గడలుకొనిన
విమలకమలషండంబుల ♦ విధము నొందు, నెందు సరివోల్పఁగలరు యా ♦ యిందుముఖికి.

,, ఆరణ్యా. పద్య 278.

సీ. సరసిజసౌందర్య ♦ సదనంబు వదనంబు, చారుసుధారస ♦ ప్రాపి మోవి
పరిభూతబిసపద్మ ♦ భాతులు చేతులు, కదళీకాయుగళంబు ♦ గడలు తొడలు
ముహురుదంచితకాంతి ♦ ముచుములు ....., భూరిసువర్ణవి ♦ స్ఫూర్తి మూర్తి
చతురవిలోకనా ♦ సాధ్యంబు మధ్యంబు, తీపారుకందర్పు ♦ తూపు చూపు
గీ. లోలభావసూచనములు ♦ లోచనములు, ధర్మపతి మతి యభిమాన ♦ ధనము మానము
గాన యీసతి కెనయగు ♦ మానవతులు, సారిది మూఁడుజగంబులఁ ♦ జూడఁగలరె.

మంద. పద్య 153.

సీ. తొడవులూడ్చినదైనఁ ♦ దొయ్యలి రూపుతోఁ, జిన్నవోయినపట్ల ♦ చెన్ను మీఱు
విరులు పుచ్చినదైన ♦ వెలఁది పెన్నెఱి తావిఁ, బాయని జవ్వాది ♦ బయలు మెఱయుఁ
బూఁత రాల్చినదైనఁ ♦ బొలఁతుక మైచాయ, గప్పెనవచ్చిన ♦ క్రమము దెలుపు
మడుఁగుమాసినదైన ♦ మగువ పిఱుందు సో, యగము జూపఁ జిత్త ♦ మాఁకగొలుపు
గీ. మురిపముల నుజ్జగించిన ♦ ముగుద నడుపు, గలికిచూపుల పీడ్కొన్న ♦ కన్నుఁగవయుఁ
జిఱునగవు నోసరించిన ♦ చిగురుమోవి, నింతి మతిభీతి వెలువీడు ♦ నెఱుక సేయు.

ఉత్తరహరివంశము, ఆ 1 పద్య 57.

గీ. రాజబింబంబునందు సా ♦ రము హరించి, చేసినాఁడు విధాత యా ♦ చెలువ మోము.
పడిమిరంధ్రంబు నదెచుఁ గా ♦ నంగవచ్చు, ఖనికి నీలిమ యది నిద ♦ ర్శనము గాదె.
సీ. జగము లొక్కమ్మడి ♦ సాధింప నెత్తిన, రతిమన్మథుల విండ్ల ♦ రమణి బొమలు
కాంతి నిగ్గగ మీఁదు ♦ కామయౌవనముల, కుంభప్లవము లింతి ♦ ......
నడుమింత యని కేలఁ ♦ దొడికి పట్టిన ధాత, యంగుళిరేఖ ల ♦ బ్జాస్యవళులు
యువ మనో మృగరాజిఁ ♦ దపిలింపఁ దీర్చిన, మదనవాగురలిందు ♦ వదన కురులు
తే. బాల్యతారుణ్యసీమావి ♦ భాగమునకు, నజుఁడు వ్రాసిన రేఖ త ♦ న్వంగి యారు
గానవరమునఁ బడసిన ♦ పంకజముల, యపర జన్మంబు పూఁబోఁడి ♦ యడుగులధిప.

శృంగారనైషధము, ఆ 2 పద్య 13–15.

ఉ. పచ్చనివృత్తవాటికల ♦ పండుల భిక్ష భుజించి నిచ్చలున్
వచ్చి పఠింపఁబోలుఁ బ్రతి ♦ పాఠము గోయిల బ్రహ్మచారి పెం
పచ్చుపడంగ నీసరసి ♦ జాక్షి ముఖద్విజరాజునొద్ద వా
కిచ్చి లసత్ప్రసూనశర ♦ వేదరహస్యము లైనపల్కులన్.
గీ. కలువ సన్నంబుగా దీని ♦ నడుము గీసి, యానమునకు నిచ్చె నా ♦ యంశ మెల్ల
నదియుపాదానముగఁగదా ♦ యివిసృజించె, నున్నతములైనయీతత్ప ♦ యోధరములు.

,, ,, ,, ఆ 3 పద్య 177-191.

శా. పొచ్చెం బింతయు లేక హంసనడతోఁ ♦ బోల్పెందు లేనవ్వుతోఁ
ఇచ్చల్లాపినపల్కు ముద్దుగలతో ♦ బాగైనకెమ్మోవితో
నచ్చంబైనమునుంగుఁ బెట్టెచెలితో ♦ నామాటలే చెప్పుచున్
వచ్చెన్ బో............ ♦ వామాక్షి తా నీళ్ళకున్. 583

వీధినాటకము, పద్య 40.

సీ. పల్లవవైభవా ♦ స్పదములు పదములు, కనకరంభాతిర ♦ స్కారు లూరు
లరుణపద్మాభిమనో ♦ హరములు కరములు, కంబుసౌందర్యమం ♦ గళము గళము
మహితభావాభావ ♦ మధ్యంబు మధ్యంబు, చక్షురుత్సవదాయి ♦ ....
పరిహాసితార్థేందు ♦ పటలంబు నిటలంబు, జితమత్తమధుకర ♦ శ్రేణి వేణి
ఆ. భావజాశుగముల ♦ ప్రాపులు చూపులు, కుసుమశరుని వింటి ♦ కొమలు బొమలు
చిత్తతోషణములు ♦ చెలువభాషణములు, జలజనయనముఖము ♦ చంద్రసఖము. 590

భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 1711.

సీ. సాంద్రశరచ్చంద్ర ♦ చంద్రికాస్ఫూర్తిచే, రాజిల్లు పూర్ణిమా ♦ రజనివోలెఁ
బూర్ణేందుబింబావ ♦ తీర్ణమై యిలమీఁద, భాసిల్లుహరిణిడిం ♦ భంబువోలె
నులలితమేఘమం ♦ డలమును వెడఁబాసి, వసుధఁ గ్రుమ్మరు తటి ♦ ద్వల్లివోలె
మాణిక్యరచిత ప ♦ స్మృహితచైతన్యంబు, వొందిన పుత్తడి ♦ బొమ్మవోలె
గీ. లలిత విభ్రమరుచికళా ♦ లక్షణములఁ, బొసఁగ రూపైన శృంగార ♦ రసమువోలె
నర్థిఁ జరియించుచున్న ప ♦ ద్మాయతాక్షిఁ, బ్రకటసద్గుణభద్ర ను ♦ భద్రఁ జూచి.

,, ,, ,, స్కం 10 ఉత్తర పద్య 1173.

ఉ. పోములిఁ గోడు తెచ్చుకొని ♦ సుక్కుక చిల్కలు తేంట్లు గొల్వఁగాఁ
గాముఁడు విల్లు నమ్ములు న ♦ ఖండతఁ బట్టినయట్లు దోఁచు నా
భామమఖాబ్జరేఖయును ♦ బల్కును గొప్పును భ్రూవపాంగమున్

గాముని నీవు చంపు టది ♦ కల్లనిపించె శశాంకశేఖరా. 592

వీరభద్రవిజయము. ఆ 3 పద్య 64.

గీ. ఒప్పుగే యేతి నూలులే ♦ కుండ బ్రహ్మ, యంగకంబులు చేసెనఁ ♦ జాత్మ మెచ్చి
యపురువక్రిలుగనుఁగొను ♦ నట్టియిచ్చఁ, దరుణికన్నులు కలమట్ల ♦ పెరిగి పచ్చ. 594

విక్రమార్కచరిత్రము, ఆ 6 పద్య 48.

సీ. బంగారుతెలుపులు ♦ పాయంగ దట్టించి
లావణ్యవిత్త మే ♦ లావ్రియించె
లావణ్యవిత్త మే ♦ లావ్రియించును గాక
యతిమాత్ర మేలావ ♦ యాసపడియె
నతిమాత్రమాయాస ♦ మనుభవించును గాక
విటజనంబుల నేల ♦ వెడ్డు కొలిపె
విటజనంబులకాడ ♦ వేరంబు సేయఁగా
నేల నిర్మింపఁడో ♦ యెనయు మగని

గీ. సామ్యపోక మహాశ్రయ ♦ సమ్మరాక
ప్రజలబాధ నిరర్థకా ♦ రంభ ణంబు
లెలమి సిద్ధింప నేమిగాఁ ♦ దలఁచు నొక్క
సరసిజాసనుఁ డీతలో ♦ దరి సృజించి.

క్రీడాభిరామము, పద్య 287.

సీ. కవులమొక్కట నల్ల ♦ గల్వాలు రెంట భృం, గములు పెక్కింట శం ♦ ఖము నొకంట
బిసకాండములు రెంటఁ ♦ బసిఁడికుండలు రెంట, నొప్పారసృజియించె ♦ నొక్కసగము
ఘనరథాంగద్వంద్వ ♦ కంబునఁ గమనీయ, రంభాప్రముఖ స్తంభ ♦ రాజయుగ్మ
కమున మన్మథశర ♦ గౌరద్వయంబునఁ, బల్లవయుగమునఁ ♦ బరఁగఁ జేసె.

ఆ. నొక్కసగము రెండు ♦ నొగిఁ బొందుపడఁ గూర్చి, పిడికిలించిపట్టి ♦ నడుముఁ జేసె
నజుఁడు నాఁగ నింతి ♦ యవయవోత్పాదన. లీలఁ దెల్పు నవ్వ ♦ లిత్రియంబు 598

భోజరాజీయము, ఆ 7 పద్య 148.

ద్విపద.

మటి చూకరమ్మ యీ ♦ మానినీమణిని, దేవుచ్చ్వనర్గంబుఁ ♦ దెగ డెడుమోము
జాతిసేంపురంబు ♦ జడిపెంచు పసులు, లేఁతచందురుఁ బిసా ♦ రెంచు నెన్నుదురు

మదచకోరములతో ♦ మలయు నేత్రములు, గొనము నేర్పఱచు సిగ్గు ♦ గొలిపెడి మోవు
విరులవిండ్లు నమ్మ ♦ వేసిన బొమలు, సరసచంపకము మె ♦ చ్చని నాసికంబుఁ
దెలిమొల్లమొగ్గలఁ ♦ దెగడు పల్వరుస, పులకండ మొఱకెడు ♦ బొమ్మంచు మోవి
చీకటి విరియించు ♦ చిఱునవ్వు పసిఁడి, రేకులతో నెడ ♦ రించు చెక్కిళ్ళు

... ...

గెందామరల నేవ ♦ గించు పాదములు, సుందరి గాదది సొబగు రాయంచ
యంచ గాదది నడ ♦ పాటు కొప్పించు, మించు గాదది రా ♦ చ మెచ్చుల ప్రతిమ
ప్రతిమ గాదది పచ్చ ♦ పగడంపులతిక, లతిక గాదది నవ ♦ లావణ్యసరసి
సరసి గాదది పుష్ప ♦ చాపుని శరము, శరము గాదది రతి ♦ సవరించు చిలుక
చిలుక గాదది విక ♦ సించు చెంగల్వ, కలువ గాదది చంద్ర ♦ కళవంటి చెలువ. 599

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. భాగ. 2.

చ. కనుఁగవఁ దన్నుఁ గెల్వఁగమృ ♦ గం బల నూడున కిందుఁ జేతు నే,
నని రుచిదక్కఁ దత్పరిముళా ♦ ధ్యత లేమి నతండు గొంకఁ డా,
నిమషఁ జన న్భగం దగదు ♦ నెత్తుటఁ బొట్టిడుకొంటకాక వా,
సనక యన న్మృగం బమునఁ ♦ జాముకు ఫాలము పచ్చికస్తురిన్.

శా. నాసా చంపకత న్సుగంధ మపటన్ ♦ రా భృంగముల్ గ్రోల సం,
త్రాసం బందియుఁ బల్కుచో నలము వ ♦ క్త్రం బేల నా నేల యం,
దే సౌరభ్యము లేదు కుందములుగా ♦ వే దంతము గ్లానినాఁ,
డాసక్తిన్ బ్రతిబింబ దంభమున నే ♦ లా వ్రాలఁ దజ్జాతికిన్.

ఆముక్తమాల్యద, ఆ 5 పద్య 12, 16.

చ. కలితసుధారసంబు తొలఁ ♦ కన్ సరసప్రియభాషణంబులన్
బలికిన శీతకాలమగుఁ ♦ బల్లవపాదము లెత్తి లీలమై
మెలఁగ వసంతకాలమగు ♦ మించుగనుంగవఁ బాఱఁజూచినన్
దలకొను కాలుకాలమగుఁ ♦ దన్వివిలాసము చిత్ర మెన్నఁగన్. 600

రాజశేఖరచరిత్రము, ఆ 3 పద్య 72.

సీ అవనిపై నుండుగా ♦ నఁటికంబము లెట్లు, లనఁటికంబములపై ♦ నవని నిలచె
గగనంబు గిరులపైఁ ♦ గనుపట్టు గాకెట్లు, గగనంబుపైగిరు ♦ ల్గానవచ్చె
జలధరంబులమీఁద ♦ శశియుండుఁ గాకెట్లు, శశిమీఁదనున్నది ♦ జలధరంబు
నాళంబుపైఁగాక ♦ నలినకోశం బెట్లు, నళినకోశంబుపై ♦ నాళమున్న
గీ దనుచుఁ జూపరులకు విస్మ ♦ యంబుఁ గొలుపు, ...

లాననముగొప్పు నాభియు ♦ నారునలర, నలరెపిమలాంగి నవయౌవ♦నాగమమున.

కవికర్ణరసాయనము, ఆ 3 పద్య 27.

సీ. కొమ్మవాతెఱతో గుణమ్ముగైకొనవచ్చి, కఠినవిద్రుమము చే♦కట్టఁ బడియెఁ
గోమలియధరంబు♦తో మొనల్పచరించి, యరుచి బింబఫలంబు♦లవిసి పడిగొ
మృగనేత్రి పెదవితో♦సాగనుఁబూవఁగఁ డంగ, కెంపునీరసముఁ జె♦క్కించుకొనియె
సతి మోవితో తస♦స్థితులఁ జూపెనుగంధ, వికలబంధూకమూ♦రకయెనిఁకె
గీ. డాయుపగడంబునకుఁ బగ♦డంబు బింబ,మునకు బింబంబు మెఱయు కెం♦పునకుఁ గెంపు
బంధుజీవంబునకుఁ దాన♦బంధుజీవ, మౌర యీ కుందరదన ర♦దాంశుకంబు 612
ఉ. ఇంతిమృదూక్తిమాధురికి♦నిక్షురసం బెనవోలఁజాలకా
ద్యంతమునోడి మధ్యమగు♦ణాళ్రియుమై నెఱకాక నెన్నిజ
న్మాంతరముల్ వహించియుఁ దనంతనె ఖండములయ్యెఁ గాని యా
వంతయుఁ బూనదెంతవోడి ♦ యయ్యనఖండితదీయ సంపదన్. 613
శా. నానానూనవితానవాసనల నా♦నందించు సారంగమే
లా నన్నొల్లదటంచు గంధఫలి బల్♦కాఁకం దపం బంది యా
షానాసాకృతిఁ బూని సర్వసుమన♦స్సౌరభ్యసంవాసమై
పూనెం బేర్తిక్షణమాలికామధుకరీ ♦ పుంజంబు లిర్వంకలన్. 614
చ. అనయము నీలకంధరము♦నభ్రిమునన్నసమాఖ్యవారితో
నొనరియు నింత వేనలికి ♦ నోడియనిశ్చితరూపధేయమై
చనియె మొగుల్ నగావళికి♦శబ్దగుణంబులు నూపువారి నె
ట్టనఁబురివిచ్చువానిదరి♦డాయుజడాత్ముల కెవ్వ నిల్కడల్. 615

వసు, ఆ 2 పద్య 32—50.

ఉ. సౌవరమాధురీస్పృహప♦సం బికమో శుకమో తదీయజి
హ్వావిలసత్స్వరస్వతిను♦పాసనఁజేయుచు నగ్రిభూమి నిం
పావహిలంగనేర్చి యొకప♦హారము గానిడినట్టి పల్లవం
బో విమలంపుబింబఫల♦మోయన వాతెఱ యొప్పు నింతికిన్. 620
చ. సుకవులకిందుమీఁదగ ని♦చూడక యీడని యాడుకొన్న హా
టకకదళీశిలాస ముక♦టా విపరీతము గాక సాటియే
యకలుష రామణీయక స♦మంచితకోమలతద్వనూరుల
క్ష్మకి సరిగావ యెంతతల♦కిందయినన్ గరిరాజహస్తముల్. 621

వరిభాపతీపరిణయము, ఆ 2 పద్య 74, 80.

చ. కమలజుఁ డీవధూటి మొగ♦కం బటు చూచి మునిద్రుమప్రసూ
నము నొనరించి పోలదని♦నవ్వుచుఁ జెట్లునగట్టి క్రొన్నెలం
గ్రిమమునఁ జేసిన న్నపతు♦రామికిరోసి నవోడురాజునుం
దమకముతోడ నాకసము♦నన్విడిఁ బ్రాఁకఁగ వైచె నిగ్గునన్. 625

చిత్రభారతము, ఆ 3 పద్య 68.

సీ. కమలంబు లెమ్మోము♦గాకున్న వీక్షణ,భృంగపంక్తులు సారె♦పెనచు టెట్లు
ఘనఘనాఘనపాళి ♦ పెనుగొప్పు గాకున్న, శృంగారరసము వ♦ర్షించు టెట్లు
సౌదామినీలత ♦ మైదీవ గాకున్న, కనుఁగవ మిఱుమిట్లు ♦ గొనుట యెట్లు
సుధపిండి మీఁగడ ♦ యధరంబు గాకున్న, కోరినయప్పుడు నో♦రూరు టెట్లు
గీ. గగన మతిసూక్ష్మమైనది♦కలికికౌను, గాకయుండినఁ జూచినఁ ♦ గానరాదె
యింతి చెలువంబు చెలియంగ♦నింతయనుచు, వర్ణనలు సేయ నలువకు♦వశముగాదు.

చారుచంద్రోదయము.

ద్విపద. నీలంపురంగులో♦నికరంపుఁగప్పు, బాలేందులోపలి♦వస పట్టు నొసలు
వలరాజువింట్ల జే♦వాళేము ల్బొమలు, కలువలలోని చొ♦క్కములు నేత్రములు
మెఱుఁగుకెంపులలోని♦మిసిమి పల్వరుస, చిఱుతవెన్నెలలోని♦చిక్కని నవ్వు
పసిఁడిసంపంగిలో♦పలితావి నాస, ననముల చిగురుసా♦రమ్ము కెమ్మోవి
శ్రీకారములలోని ♦ చెల్వాలు వీను, లోకంజనమితి మో♦హనము నెమ్మోము
ఒపపరిపంకుస♦ముసురు కంఠంబు, పసిఁడితీవల మేలు♦పట్టు బాహువులు.

... ...

అష్టమహిషీకళ్యాణము, ఆ 5.

ఆ. నాఁడె కోలగాఁగ♦భాసిల్లు భూవల్లి, విల్లుగాఁగఁ దొడిగి♦వేసినట్టి
మదమరాళయాన♦నుదురు కందర్పుని, యర్ధచంద్రబాణ♦మనఁగఁ దనరె. 631

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 6 పద్య 72.

క. తరుణివిలాసంబెన్నం, దరమే పరమేష్ఠికైనఁ♦దలపఁగఁ♦నోహో
హరి మధ్యంబఁట బంధుర, కరి గమనంబఁట, విచిత్ర♦కరమిది గాదే. 632

ఉ. ఆనలినాక్షి చూడఁ దమి♦యై కనుపట్టు విభావరీకరుం
డాననబింబ మయ్యెఁ గురు♦లయ్యె నుగంధు సుధాధరాధర
శ్రీనిగిడించె మున్ను తనుఁ♦జెందినకెంపుకృశత్వమెల్ల నా
హానవుమయ్యె దానిదర♦హాసము వెన్నెల గాకయుండునే,

విప్రనారాయణచరిత్రము, ఆ 2 పద్య 39, 47.

సీ. గజయానకేలు సౌ♦గంధికాహరణంబు, శృంగారతిలకంబు ♦ చెలువనుదురు
కలకంఠి మైతావి ♦ కర్పూరమంజరి, కావ్యప్రకాశంబు ♦ కాంత పలుకు
మగువహాసంబు చ♦మత్కారచంద్రిక, సతిరూపలంకార ♦ సంగ్రహంబు
మీనలోచనకొప్పు♦ మేఘసందేశంబు, రసకళిక మనోజ్ఞ♦రదనమోవి
గీ. యువిదమోము ప్రబోధచం♦ద్రోదయంబు, గాంగజగములు చదువులు♦ గాగణింప
నేమి యాశ్చర్యమని లోకు♦ లెల్లఁ బొగడ, నలరు వేడుక నెప్పుడు న♦య్యలరుఁబోఁడి

భానుమతీపరిణయము, ఆ 2 పద్య 1[illegible].

సీ. కేకాసరసిలోఁ ♦ దేలియాడుటఁ జేసి, శైవాలలత కొంత ♦ సాటివచ్చుఁ
బుష్పమాలికలతోఁ ♦ బొందుసల్పుటఁ జేసి, యెలదేఁటిగమి కొంత ♦ యీడువచ్చుఁ
గంటికింపగు రేఖ ♦ గల్గియుండుటఁ జేసి, మినుకఁగాటుక కొంత ♦ దినుసువచ్చుఁ
బిగుగు నొయ్యారంబు ♦ మెఱయుచుండుటఁ జేసి, చమరివాల మొకింత ♦ సమమువచ్చుఁ
గీ. గాక నీలత్వమున సరి♦ గావు తెలియ, నెటిగలిగి యొక్క మొత్తమై నిడుదలై ద
ళమ్ములై మెత్తలై కారు ♦ క్రమ్ముచున్న, వికచకమలాక్షి నునుసోగ♦ వెండ్రుకలకు.

విజయవిలాసము, ఆ 1 పద్య 100.

గీ. భ్రమరకమనోహరం బౌటఁ♦ బద్మ మగును, తారకాహృద్య మగుట సు♦ధానిధి యగు
రెంటి జగడాలు మోమున♦ నంటియుంట, నబ్జముఖి యంటు రెన్నఁ బ్రా♦యలరుఁ బోఁడి

,, ,, ఆ 2 పద్య 1(5.

సీ. శ్రుత్యంతపరిచితి ♦ శోభిల్లె నేత్రంబు, లాగమాభ్యాసిక ♦ నమరెఁ ..
లనఘపురాణవా♦సనఁ జెందె మధ్యముల్, ఘనకల్పరీతులు♦ గాంచెఁ గురులు
ధర్మశాస్త్రస్థితిఁ ♦ దనరె భ్రూదృష్టులు, జ్యోతిషస్ఫూర్తితో ♦ నొనరె నఖము
లమరుపాటలవర్ణ ♦ మంకించె మోవులు, కవితాపటిస్ఫూర్తిఁ ♦ గనియె నడక
గీ. యలమహాహీనశయ్యాంకుఁ♦ డైనయట్టి, హరిసదాగూఢపదభూషుఁ♦ డైనహరుఁడు
సూనపాకతఁ జెలఁగువా♦గ్జానియట్టి, కమల, నయనలవర్ణింపఁ♦గల రెతలఁప. 642

చమత్కారమంజరి, ఆ 1 పద్య 61.

గీ. అరుణపల్లవములఁ బోలు ♦ నాపదంబు, లాపదంబులఁ బోలును ♦ నలకజాత
మలకజాతముఁ బోలు ని♦శ్యాముఖలీల, నిత్యముఖలీలఁ బోలు స♦న్నెలఁత నడుము.
మ. బిగువుం ... గాంచి మాను నలజం♦బీరంబు బీరంబు గ్రొం
జిగి మోముల్ గని సిగ్గునన్ సదలు రా♦జీవంబు జీవంబు విం
తగ భ్రూరేఖలు చూచి భీతి నిడుఁ గో♦దండంబు దండంబుఁ ద
ద్జగతీమోహను ప్రోలనున్న చెలులం♦ జర్చింపఁగా శక్యమే.

,, ,, ఆ 2 పద్య 43, 90.

క. ఒకయేటఁజిక్కె మీన, మ్మొక నెలకేచిక్కెఁ బద్మ ♦ మొకపగటికి తా
వికలతఁజిక్కెను గుముదము, సకి నయనసమంబులగునె ♦ జడగతు లెపుడున్. 645

మ. గతిమత్తేభము నాసచంపకమొగిం ♦ గైశ్యంబు కందంబు సం
గతవాక్యంబులు మత్తకోకిలలు దృ♦క్పాండిత్యమయ్యుత్పల
ద్యుతి మోమంబురుహంబు దేహరుచి వి♦ద్యున్మాలగా మానినీ
తతవృత్తస్థితు లెన్నఁగాఁ దరమె త♦ద్వ్యాఘ్రానివైనం దగన్. 646

గీ. కుంభ ..మీనలోచన ♦ గోనితంబ, యజ్జదామాస్య హరిమధ్య ♦ యళిశిరోజ
చాపసుభ్రూర్యుగళి సకర్కి♦జ ఘనయుతుల, కన్యసఁ సకిరియలరాశి♦గాదె జగతి.

ముకుందవిలాసము, ఆ 1 పద్య 212, 218, 219.

క. ఒసపరి మొలకై తళుకై, పసిమొగ్గై నిగ్గుపొడమి ♦ బటువై యటపై
గసపౌరభములు గననగు, గుసుమముపలెఁ దోఁచె నపుడు ♦ కోమలి కృష్ణా. 648

ఉ. భంబుగదే సఖవ్రజ మి♦భంబుగదే గమనోన్నతుల్ ద్విరే
భంబుగదే కచాళి కర♦భంబుగదే తొడబాగు పేమకుం
భంబుగదే ...... స♦భంబుగదే యల కౌను దర్పణా
భంబుగదే ముఖం బతికు♦భంబుగదే తగురీతి నాతికిన్. 651

క. ఒకహరినిలిచెన్ మోమున, నొక హరిమధ్యమున నొదిఁగె ♦ నొకహరి వాచా
వికరగతి నరిగెననఁగా, నిఁక నీహరి జిక్కుటరుదె ♦ యీచెలిచూడ్కిన్. 652

,, ఆ 2 పద్య 63, 187, 248.

చ. అతిమధురంబుగా పెదవి ♦ యభ్రిము గానెఱిఁగొప్పు జ్యోత్స్నగా
సతతము లేఁతనవ్వ ఘన♦సారముగా నును తేటమాట యం
చితదరదంబుగా గళము ♦ చిత్రము గానిలువబ్జనేత్రి స
వ్మృతిఁ గనుఁగొన్ రసజ్ఞునకు ♦ మందునకుం దగనందమందదే. 6:3

శాజహానవిజయము, ఆ 4 పద్య 12.

సీ. పెంపారుతననాభి ♦ పేరికుంతలములు, చారుసింగిణివింటి ♦ పేరిబొమలు
మీను టెక్కెము పేరి♦మెఱుఁగారునేత్రమ్ము. లలిత తూఁపుల పేరి♦యక్షియుగము
విజయశంఖము పేరి ♦ వినుతకంఠంబును, తేరివాహనముల ♦ పేరిపలుకు
[illegible] తూణంబుల ♦ పేరిజంఘలు, ము[illegible]ము పేరి♦ మఱియు నడుపు [illegible]యును

గీ. [illegible]

చూచె నాశ్వాలకిం దన♦సౌమ్యము గాఁగ, మించి వేడ్కలు దైవాఱఁ♦బంచశరుఁడు.

ధనాభిరామము, ఆ 2.

చ. కమలయుగంబుపై ననఁటి♦కంబము లాకదళీద్వయంబుపై
నమరిన సైకతంబు వెస♦నాపులినస్థలిపై ననంతిమా
యమరపథంబుపై నగము♦ లాకుధరంబులపై శశాంకుఁ డా
హిమకరుపై నలుల్ నిలిపి♦ యీసతిఁ జేయఁగఁబోలు ధాత తాన్. 658

నలచరిత్రము, సి. ధ. ఆ 4 పద్య 175.

ద్విపద అమరేంద్రమణియొప్పు♦ననఁదగుకొప్పు,కమలారిబింబంబు♦గదుపు నెమ్మొము
అరవిందపత్త్రము♦లట్లు నేత్రములు, మెఱుఁగుటద్దముజోడు♦ మించుచెక్కిళ్లు
కంతుశంఖంబుపొం♦కంబు కంఠంబు, ...
చిగురుటాకులబాగు ♦ చేతులలాగు, బిగియించు పాద్యంబు ♦ వేదమధ్యంబు
స్ఫుటసైకతనిభంబు ♦ శ్రోణితలంబు, పటుతరకదళికా ♦ ప్రభనొప్పు తొడలు
తలిరులచొప్పు పా♦దంబులయొప్పు. కలహంసనడలు చ♦క్కని నాతినడలు
నింగితఘుక్కన ♦ నెగయు మెఱుంగొ, బంగారుబొమ్మయో ♦ పగడంపులతికొ
కలికిరాచిలుకయో ♦ కాయజు శరమొ, యలరులబంతియో♦యాణిముత్తియమొ.

... ...

నలచరిత్రము, చ రా. చతు. భాగ.

సీ. దీపితకనకసం♦దేహంబు దేహంబు, పచ్చకర్పూరంపుఁ♦బలుకు పలుకు
పల్లవసంపదా♦స్పదములు పదములు, శోభితావర్త న♦నాభి నాభి
కుంఠితకలకంఠ♦కంఠంబు కంఠంబు. ముకురవిడంబాచి♦ముఖము ముఖము
సరసిజవైభవా♦కరములు కరములు, విజితనీలోరగ♦వేణి వేణి
గీ. నడుము లేఁకికి నెప్పుడు♦నట్టినడుము, లోచనములు కర్ణాంతరా♦లోచనములు
...., నట్టి రూపంబు రూపింప♦నరిది గాదె.

ద్వాత్రింశత్సాలభంజికాకథలు, ఆ 1.

ఉ. సారము ముద్దుఁబల్కు ఘన♦సారము నిద్దపుమేనితావి కా
సారము నాభిరంధ్రము ప్ర♦సారము తేట మిటారి చూపు శ్రీ
కారము కర్ణయుగ్మము చ♦కారము నవ్వు మొగంబు పప్పుదా
కరము కొప్పు సన్మధువి♦కారము మోవి పధూలలామకున్. 660

రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 2 పద్య 9.

సీ. తళుకులేమావి కొ♦త్త జవాది బలుకోవి, వలపులదీవి చెం♦గలువబావి
ముగుదలమేల్బంతి ♦ సొగసులదొంతి కొ♦మ్మ, బొగడపూబంతి యా♦బ్బురపుటింతి

మానికమ్ము మూట ♦ మరుని గెల్పులకోట, పండువెన్నెలతేట ♦ పసిఁడివేఁట
కప్పురంపుదిమ్మ చొ♦క్కపుఁదమ్మికీల్బొమ్మ, మొల్లంపుదానిమ్మ♦ ముద్దుగుమ్మ
గీ. తేజులకొటారు వలుదము♦త్తియపుఁబేరు, కడిఁదిజగరంగు తొలకరి♦కార్మెఱుంగు
ననుపికిలిచెండు పరువంపుఁ ♦ బనసపండు, నాఁగఁ దగు నెన్న నన్నయ♦నాతి
మిన్న. 662

అచ్చతెలుఁగురామాయణము, బాల—పద్య 135.

సీ. కలకంఠి జఘనంబు ♦ కాంచికాస్థానంబు, మధురామృతస్థలి ♦ మగువమోవి
యన్నులమిన్న పం♦దాగ్రింబు కూర్మంబు, పడఁతుక జిల్గుసె♦న్నడుము మాయ
నీలజీమూతంబు ♦ నెలఁతధమ్మిల్లంబు, రాకేందుముఖి రోమ♦రాజి కాళి
నలినలోచన నిమ్న♦నాభి కేసరంబు, ... శ్రీ♦సర్వతంబు
గీ. గాఁగ నృపనందనను క్షేత్ర♦గరిమ సెపుడు, జెలఁగుచున్నది దాని భ♦జింపఁగలుగు
పరమపురుషున కత్యంత♦భాసమాన, నిరుపమానందసంసిద్ధి ♦ దొరకకున్నె. 663

రసికజనమనోభిరామము, ఆ 2 పద్య 78.

క. నదమా పొక్కిలి జాంబూ, నదమా మెయిచాయ కోక♦నదమా పద మా
పదమా జడ నడుము వియ,త్పదమా నూఁగారు గూఢ♦పదమా చెలికిన్. 664

,, ,, ఆ 3 పద్య 68.

సీ. కనకకుంభము లెంత♦కాఁక చేఁ బెరిఁగిన, దరము లేతెఱఁగున♦మొరయుచున్నఁ
గరటికేలెంత వం♦కరగా మెలంగినఁ, గడుజక్కవలు ఎంత♦యుడుకుచున్న
భుజగంబు లేరీతిఁ ♦ బొరలాని పొరలిన, మృగకులాధిపుఁ డెంత♦యెగిరిపడిన
గలికితేంట్లెంత ఝుం♦కారంబు చూపిన, మీ లెంత పాలసెక్కి ♦ మిట్టిపడిన
గీ. నారయిక్కొమ్మ ...కంఠ♦గౌరుకర్ణ, రోమవల్లీవలగ్న శి♦రోజనయన
ముల నెదురొక్కని దొక్కింత ♦ గెలువఁగలవె, ముఖనితంబద్వములకి యా♦
య్యారడికలికి, 665

సర్వపురమాహాత్మ్యము, ఆ 2 పద్య 42.

గీ. కలికి పదియాఱువన్నెబం♦గరుసలాక, గావలయు సద్గురి యట్లు♦ గాక యున్న
నఖిలసంగపరిత్యాగు ♦ లైనయతుల, డెందముల కైన నాస పు♦ట్టింపఁగలఁడె 667

శివలీలావిలాసము, ఆ 1 పద్య 91.

ద్విపద. కలికివేనలి కెన♦గాక మొగిల్లు, వెలవెలఁబాఱుచు ♦ విడిమలల్ పట్టె
ముద్దియ నిద్దంపు♦ముద్దునెమ్మొగము, నుద్దివోలక మచ్చ ♦ యూనె జాబిల్లి
వనఁబోఁడి బొమల యం♦దము గనలేక, తునియలై మరువిండ్లు♦ ధూళి సడఁగె

కలికి బేడిస లింతి♦కన్నులు నూచి, కలఁగి రెప్పలు మోడ్పఁ♦ గానక యుండె
నాళీకదళ నేత్రి♦ నాసకు నోడి, పీలి సంపఁగిమొగ్గ♦ విప్పఁ దొడంగె
తోఁచకంటి చెక్కుల♦తోఁ దీటు గామి, రవళి నద్దములు ర♦ రాపులఁ బడియె
పడఁతి పీనుల చెల్వుఁ♦ బడ యుంగరామి, నుడుగ కెంతయు వేఁగ♦చుండె శష్కులులు
తేఁనమెఱుంగు వా♦తెఱ జోడుగాక, తలిరదప్పిచివురులెఁ♦తయు గాఁగువాఁడె
ముగుద క్రొంజిగి కంఠ♦ములకుఁ గ్రిందగుట, మగఱాలు తాఁప్రసంబు♦ మానక పూనె
నుడురాజముఖి యుర్తి♦ కుద్ది గాలేక, నుడిచడి మొఱ సేయఁ♦ జొచ్చె చిందంబు
అతివ బాహువ్రలకు♦ నఱ వేతులకును, బ్రితి గాక మడుప్రలం♦ బడె బిసాంబుజము

... ...

సారంగధరచరిత్రము, కూ తి. ఆ 1.

గీ. కమలమయ్యంతి ముద్దుమొ♦గంబుఁ దొడరె, గెలువఁజాలక రేకెత్తి♦ దళములెల్ల
విచ్చుటరయా నీరజంబయి♦ పిచ్చలించి, తరుణియడుగులు పట్టుక♦తరల కుండె.

సుభద్రాపరిణయము, ఆ 2 పద్య. 15.

సీ. కస్తూరి నెత్తావి♦ కలువపుష్పంబునించి, మెఱయుకల్వలను నె♦మ్మేనుజేసి
నిండుచందురుకాంతిఁ♦ బిండి తమ్మిని నించి, కమలంబుచేత మొ♦గంబుఁ జేసి

... ...

పగడాలడాలు కెం♦జిగురుటాకులనించి, తలిరుల చేతఁ బా♦దములఁ జేసి

గీ. హస్తకుశలత మెఱయ న♦బ్జభవుఁడు, బూనికావించె నేమొ యా♦పూర్వసృష్టి
కాక యుండిన నిటువంటి♦ కన్యగలదె, యలరువిలుతుని చికటూరి♦ యామిటారి.

కార్తికమాహాత్మ్యము, ఆ 3.

చ. కమలదళాక్షిహస్తములు♦ గన్గొనఁ బద్మిని కానుదీవెపా
ణిమిఁ బరికింప శంఖినియె♦ నెన్నడ హస్తిని యాఁ బరేంగిత
క్రమమరయంగఁ జిత్తినియె♦ కాఁటు పల్కులు వేయు నేటికిన్
బ్రమదమొసంగ సిక్కలికి♦ పద్మిని సర్వనజాతు లేర్పడున్. 673

సీ. ఇది మనోహరకాంతి♦ కింపైన బింబంబు, బింబంబుగాదిది♦ బెడగు కెంపు
కెంపుగాదిది తేఁటి♦ యింపనిమంకెన, మంకెనగాదివి♦ మంచి చిగురు
చిగురుగాదిది వింత♦జిగిహెచ్చు పగడంబు, పగడంబుగాదిది♦ పానకంబు
పానకంబిదిగాదు♦ పలుచని చెఱకుపాల్, చెఱకుపాలిది గాదు♦ కురుజు తేనె

గీ. కురుజు తేనెయు గాదిది♦ కుసుమరసము, కుసుమరసము నుగాదిది♦ గోసబుజొన్న

ఘనస్సుగా దిది చవిఁగుల్కు ♦ సుధలఁగీవి, మధలదీవియుఁ గాదిది ♦ సుదతిమోవి

తారాశశాంకవిజయము, ఆ 3 పద్య 38, 43.

ఉ. సింగము లెన్న వీరలకు ♦ సిద్ధముగా మొలబంటి మత్తమా
తంగశిరస్స్థలంబులు వ♦డంపడి బొమ్మలబంటి యంచు సా
రంగచయంబు లెల్లను స♦రాసరిగా నెదిరింపలేక మా
వంగడపుఁ బ్రవ్వధూమణుల ♦ వాకిక మాపులకున్ భయంపడున్. 676.

శకుంతలాపరిణయము, రే వేం. ఆ 1.

సీ. మగువ యానముఁ జూడ ♦ మత్తేభవిక్రీడ, సఖి నాసమహిమంబు ♦ చంపకంబు
కలికి కన్నులలీల ♦ తలఁప నుత్పలమాల, పొలఁతి సత్కటి వృద్ధి ♦ వొసఁగఁ బృథ్వి
జలజాక్షి కర్ణముల్ ♦ చెలఁగు శ్రీవృత్తముల్, కొమ్మకంఠము మత్త♦కోకిలంబు
చాన నూఁగారు భు♦జంగప్రయాతంబు, వనిత యొప్పులకుప్ప ♦ వనమయూర
గీ. మార యంగన సొంపుచే ♦ నలరు వృత్తి, పటిమఁ గాంచి మనోహర ♦ ప్రతిభమించె
సత్ప్రబంధముగతిని రా♦జ్యమునఁ జెలఁగెఁ, జిత్తజునిధాటి పరమనా♦చీవధాటి.
సీ. ధరణీవిలాసమై ♦ పాపిర్లు చెలువొందెఁ, గడుఁ బునర్వసురూఢిఁ ♦ గాంచె మేను
కనదపూర్వాషాఢ ♦ ఘనతఁ గాంచెఁ గచంబు, చిత్రిసత్కళలచేఁ ♦ జెలఁగె మోము
ధరణి జ్యేష్ఠాకృతిఁ ♦ దాల్చెను గటిసీమ, శ్రవణసంగతిని నే♦త్రములు ప్రబలె
నమృతార్ద్రవిఖ్యాతి ♦ నలరెను గెమ్మోవి, భాషితాశ్లేషయై ♦ భాష మెఱసె
గీ. శేషనక్షత్రములు నాభి♦జిత్సమ లయి, పద్మపత్రాక్షినఖము లై ♦ పరిఢవిల్లె
ననుచు సిద్ధాంతవేత్తలు ♦ వినుతి సేయఁ, జెలఁగె శుభనామ పరమనా♦చీలలామ.

ఒడయనంబివిలాసము, ఆ 1 పద్య 106, 109.

సీ. నలినాక్షి కొప్పు కృ♦ష్ణత్వంబుఁ బ్రాపించు, నెమ్మోము విధురీతి ♦ నివ్వటిల్లు
నబ్జాస్యకన్ను ల♦బ్జాక్షత వహించు, నధరంబు మాధవ♦ఖ్యాతి నమరు
నలివేణి ..... ♦ యచ్యుతత్వముఁ గాంచుఁ, జేయి పద్మాహిత♦స్థితి భజించుఁ
గరియాననూఁగారు ♦ హరిలీల భరియించుఁ, గౌ ననంతవిభూతి ♦ గరిమఁ దాల్చు
గీ. నాభి పురుషోత్తమాకృతిఁ ♦ బ్రాభవిల్లుఁ, దనువు హేమాంశుకస్ఫూర్తిఁ ♦ దనరు నిట్లు
భామ యవయవగతి విష్ణు♦భావ మొంది, వెలయుచుండు జనావళి ♦ వినుతి సేయ.

బిల్హణీయము, 1 పద్య 50.

సీ సారంగమదహారి ♦ సంపన్నత వహించు, ఘనసారసచ్ఛాయ ♦ కడు రహించు
సారంగమదహారి ♦ సంపన్నత వహించు, ఘనసారసచ్ఛాయ ♦ కడు రహించు
సారంగమదహారి ♦ సంపన్నత వహించు, ఘనసారసచ్ఛాయ ♦ కడు రహించు

సారంగమదకేసరి ♦ సంపన్నత వహించు, ఘనసారసచ్ఛాయ ♦ కడు రహించు

గీ. బాలికామణి తనుమధ్య ♦ నీలచికుర, చారుదీర్ఘవిలోచన ♦ సరసహాసన
తరుణమోహనమూర్తి సౌం ♦ దర్యవదన, నవ్యసౌరభసురుచిర ♦ నఖరలీల.

కవిరాజమనోరంజనము, ఆ 2.

సీ. ఉవిద నీకొప్పు నీ ♦ లోత్పలంబులగుంపు, భామ నీకన్నులు ♦ పంకజములు
లలన నీనాస తి ♦ లప్రసూనము మధు, కములు నీచెక్కు ♦ ళ్లు కమలగంధి
తెఱవ నీముద్దువా ♦ తెఱ పాటలము మల్లె, మొగ్గలు నీదంత ♦ ములు మృగాక్షి
వెలఁదినీ . ... .. ♦ సిరిచెండ్లు బంధూక, ములు నీకరంబులు ♦ ముద్దుగుమ్మ

గీ. నెలఁత నీమేను సంపెంగ ♦ నీపదములు, హల్లకము లింతి సుమనోఽ ♦ తాంగి నిన్ను
బుష్పమయకాండుచేత నిర్మించెఁ ♦ బో విధాత, ...

,, ,, ఆ 5.

సీ. క్రొమ్మించుతీవయో ♦ క్రొమ్మించుతీవకు, నిశ్చలాంగద్యుతి ♦ నెనయు టెట్లు
జాళువాబొమ్మయో ♦ జాళువాబొమ్మకు, మేనఁ జల్లనితావి ♦ మొలఁగు టెట్లు
మందారవల్లియో ♦ మందారవల్లికి, మందయానంబు పెం ♦ పొందు టెట్లు
మరుఁడెక్కు దంతియో ♦ మరుఁడెక్కుదంతికిఁ, బలువాక్యనైపుణం ♦ బ్బలుగు టెట్లు

గీ. ఔర యీనారి చారుశృం ♦ గారభంగి, బళిరె యీచాన సౌందర్య ♦ విలసనంబు
లహహ యీబోటి బిబ్బోక ♦ హావగరిమ, మనముఁ గొందఱు వర్ణించి ♦ రనుపమోక్తి.

చంద్రికాపరిణయము, ఆ 5 పద్య 37.

సీ. వర్షాభ్రలక్ష్మియో ♦ వనిత సముల్లస, త్తార పయోధరో ♦ దయముఁ జెందెఁ
గురురాజుబుద్ధియో ♦ కోమలీకర్ణగ, శ్రాంతదృగంతవి ♦ భ్రాంతి నలరె
వింధ్యభూమూర్తియో ♦ వెలఁది తుంగశ్యామ, ల... సౌభాగ్యలీ ♦ లలఁ జెలంగె
వానరసేనయో ♦ మానిని సుగ్రీవ, నీలాంగదాప్తి రా ♦ జించి యుండె

గీ. గురుకటిద్వయలోహితా ♦ ధరము వికచ, లోచనోత్పలములు జంద్ర ♦ రోచమాన
హాసమును మందగతిభాస్వ ♦ దంఘ్రియుగళి, సౌమ్యతయుఁ గాంచె గ్రహసమ ♦
స్థయయి లతాంగి.

వాసవదత్తాపరిణయము, వ. వీ ఆ 1 పద్య 295.

సీ. సవ్యాబ్జకళ లీను ♦ నఖలీల ముఖలీల, నఖలీలపై కొను ♦ చంద మలరు
నాగరాజముఁ గేరు ♦ నడతీరు జడతీరు, మెడతీరు చందంబు ♦ మేర మీఱుఁ
గమలజాలముఁ జూపుఁ ♦ గనుదోయి ...., నునుదోయి కేలించు ♦ లనుహసించుఁ
దొల్కకరకైమించుఁ ♦ దొడలింపు నొడలింపు, గడలింపుసేయు శృం ♦ గారరసము

గీ. భ్రిస్ఫుటితపద్మరాగంబు♦ పదము రదము, ధన్యఘనసారబింబంబు♦ తావి మోవి
కలితరసభంగములుదృగా♦వళులు వళులు, జితలలితకాంచనం బింతి♦ చెక్కుముక్కు.
రుక్మిణీపరిణయము, సత్య. భ ఆ 2 పద్య 19.

సీ. దుర్యోధనధ్వజ♦తులితవజ్రా కీల్జడ, కపికేతుశంఖమం♦గళము గళము
లలిఁ బాండురాజక♦లాసంబు హాసంబు, ఘనధార్తరాష్ట్రిసం♦గతులు గతులు
సురుతరగాంగేయ ♦ కుంభిసంభవకళా,సంఘాయి ....
కర్ణసన్నిధిగతే♦క్షణము లీక్షణములు, సౌసుదత్తి పద్భా♦పథము ముఖము
గీ ధర్మరాజక్రియంబు లా♦తరుణిబొమలు, ఉభయభారతియోధుల♦నొకటిసేయఁ
దలఁచి విధిసృజియింపఁగా♦వలయుఁజుమ్మ, గాకతక్కిన సౌందర్య♦గరిమకలదె.
పద్మినీపరిణయము, ఆ 3 పద్య 131.

సీ. మగతేఁటిగురులక♦ముగుదముంగురులకు, నేనాటినేస్తమో♦యెఱుఁగరాదు
యిలఁ జందురిగోమున ♦ కింతినెమ్మోమున కేమిదాంపత్యమో ♦ యెఱుఁగరాదు
కపురంపుఁదానికిఁ ♦ గలికికెమ్మోవికి, నేయనుకూలమో ♦ యెఱుఁగరాదు
బంగారుగింజ్లకుఁ ♦ ...., నేయనుబంధమో ♦ యెఱుఁగరాదు
గీ. కప్పుకుసుమగమీలు తెలిరాలు♦కనులడాలు, కాంతిజిగిమూపు మరుచేతి♦కలుషతూపు
నతివ మైమించుతళతళ♦యనెడు మించు, నొక్కచోటనె బుట్టవి♦దొకటికొదవ.
రాధికాసాంత్వనము, ఆ 3.

సీ. మేను మించులఁ జేసి ♦ వాని చాంచల్యంబు, వాలుఁగన్నులయందుఁ♦గీలుకొలిపి
శశి నెమ్మొగ మొనర్చి♦చందురినందలికప్పు, కుటిలాలకములందుఁ♦గుదురుపఱిచి
కెంపు వాతెఱఁ జేసి♦కెంపుకాఠిన్యంబు, ...
విరులు గోళ్లొనరించి ♦ విరులసౌరభ్యంబు, నిట్టూర్పుగాడ్పుల ♦ మట్టుకుఱిచి
గీ. నలువగావింపఁబోలు నీ♦చెలువనారి,యనఁగఁ జెలువొందె నాచాన♦హంసయాన
యమ్మహత్వంబావి యరివియం♦దములదీవి, యాణిముత్తెమ్మ వలరాజు♦నలరుటమ్మ
కవిజనరంజనము, ఆ 1 పద్య 70.

గీ. మిగుల శశికాంతమైననె♦మ్మొగము చేత, నతిమహానీలరుచులైన ♦ నెఱులచేత
జలజరాగములయిన హ♦స్తములచేత, రత్నమయమనఁ గామినీ♦రత్న మమరె. 698
భర్తృహరిసుభాషితము, ఏ. ల. శ్లోం. పద్య 16.

ఉ. వెన్నెల నవ్వుగాఁగఁ బయి♦విప్పు కళంకము కొప్పుకప్పుగాఁ
జెన్నలరన్ సుధారసవి♦శేష మశేషము తియ్యమోవి గా
నస్నుతచంద్రబింబగళ♦సారము తోరము గా గ్రహించి ప్రే

రెన్నిక సీతమోము రచి♦యించె విరించి సముంచితస్థితిన్ 700

రామవిలాసము, ఆ 3.

మ. కరయుగ్మంబులు పద్మరాగములు వ♦క్త్రింబుల్ మనోహారిచం
ద్రకాంతంబులు కుంతలంబులు మహా♦నీలంబులు న్గాఢనన్
వరుణల్ రత్నమయంపుబొమ్మలు ! సుమి♦త్రీధ్యంబుగా భోజతు
ల్యరసజ్ఞత్వమువిశ్రుతా సుగుణ♦ల్లా మానినీమన్మథా. 702

భర్తృహరిసుభాషితము, ఏ బా. శృం. పద్య 16.

ఉ. ఇమ్మెయిఁ జెట్టుచాయలవి♦యెన్నఁగ నేటికి నైజకాంతిచే
నిమ్మరిరాక్షిమోముసరి♦యిచ్చట నచ్చట లేదు చూడ నీ
వెమ్మది సంశయంబయిన♦నిక్కము చెప్పెద నిక్కడాస నా
తమ్ములమీఁదఁ బెట్టుకొనె♦దన్ ద్విజరాజుకుఁ జేయి సాఁచెదన్. 704

సునందాపరిణయము, ఆ 2

సీ. మించిదృష్టికి మిఱు♦మిట్లుగొల్పెడు నిది, తెలియఁగారు మెఱుంగుఁ♦దీగయేమొ
కార్మెఱుంగునకిట్టి♦కళ గలదే యిది, సొబగైన వెన్నెల♦సోగ యేమొ
వెన్నెలసోగకీ♦చిన్నె లున్నె యిది, మరుని రాచిల్కసాఁ♦బ్రాణి యేమొ
చిలుకసాంబ్రాణికిఁ♦జెలువంపునడలుండు, నా యిది కలికిరా♦యంచ యేమొ
గీ. కలికిరాయంచ కీసోయ♦గంబు గలదె, యిమ్మెగలదిది, జాళువా♦బొమ్మయేమొ
జాళువాబొమ్మకీవిలా♦సములు గలవె, మెచ్చ నగు నచ్చరవెలంది♦మిన్నయేమొ.

ఉత్తరరామాయణము, ఆ 4 పద్య 189.

సీ. పలుకారియంచ గా♦వలెఁ గాక యున్నచోఁ, వసరంబు చరణంబు♦లరుణమగునె.
కలికిరా చిలుక గా♦వలెఁ గాక యున్నచోఁ, ననవిల్తుని వహించు♦కొనఁగఁగలదె
కంబుకురత్నంబు గా♦వలెఁ గాకయున్నచోఁ, గన్నభూపతిరత్న♦గర్భ యగునె
తొలుకారుమెఱుఁగు గా♦వలెఁ గాకయున్నచోఁ, జంచలాలోకముల్♦సంఘటిలునె
గీ. కంతుబాణంబు గావలెఁ♦గాకయున్న, భువనమోహన శృంగార♦పూజ్య యగునె
యనుచుఁ బొగడంగ సకలలో♦కైకమాన్య, యయ్యనునమాన్యయై మించె♦నవనికన్య

దశావతారచరిత్రము, ఆ 7.

సీ. నెఱిగొప్పు మేఘసం♦దేశంబు కవుదోయి, యందమౌ కువలయా♦నంద మరయఁ
బొంకపు మోము ప్ర♦బోధచంద్రోదయం, బధరంబు మణిసార♦మార చూడఁ
జెలువంపుఁ జిఱునవ్వు♦సిద్ధాంతకౌముది, ... రసమం♦జరి నుతింపఁ
గరరుహంబుల కాంతి♦కావ్యప్రకాశిక, ఘననితంబము రసా♦యనము తలఁపఁ

గీ. సదలంకార మతనుశా♦స్త్రములు మాపు, లహహ మధ్యంబు నాటకం♦బవనిలోన
విద్యలకు నెల్ల మూల మీ♦వెలఁదిఁ గనిన, విద్యలు పఠింపఁగా నేల♦వేరె బుధులు.
హంసవింశతి, ఆ 2 పద్య 142.

సీ. బలితంపుఁ దాలినంపు♦వెలఁ బెంపుజఘనంబు, పోఁడిమెన్నఁగ నొక్క♦నాఁడు పట్టు
విరితమ్మిలను గ్రిమ్మ♦సిరిఁ జిమ్మవదనమ్ము, చెలువ మెంచుటకొక్క♦నెలయుఁ బట్టు
నిరుపేదయగు నడుము♦నెరికట్టు గలకొప్పు, సన్నుతింపఁగా మహా♦బ్దంబు పట్టు
జితజంభకరికుంభ♦తతిశిఁభ [illegible] ,యుగ మెన్నుటకు నొక్క♦యుగము పట్టుఁ
గీ. దొక్కటపుటీక్కుగమిలికల్మి♦దొప్పు జప్పు, నఖములను తింపఁగల్పకాం♦తంబు పట్టుఁ
గెంజిగురు సంజకెంజాయ♦పుంజిఁ దెగడు, పదము లెన్నంగ బ్రహ్మకల్పంబు పట్టు.
హంసవింశతి, ఆ 4 పద్య 74.

మ. సతి శృంగారరసప్రపంతియనఁ జం♦చద్వేణి శైవాలసం
తతి శ్రోణిపులినోన్నతి న్నయనమీ♦నక్రీడభంగసం
గతి నాభీసలిలభ్రమీ ప్రిగళశం♦ఖస్ఫూర్జ వక్త్రాబ్జ
ద్యుతి... ..రథాంగలీలఁ జెలువొం♦దుం జూడ్కికిన్ వేడ్కగన్. 710
శకుంతలాపరిణయము, పె నా. ఆ 2 పద్య 78.

సీ. పంకలగ్నత లేని♦పద్మినుల్ ప్రియునిస, ర్థాంగీకృతునిఁ జేయ♦నట్టి సతులు
మధుపానమత్తరా♦పధృతి నందనీ కొమ్మ, లమలీనస్వామున నిం♦పగు సురమణు
లకృతపల్లవరాగ♦లగు లతికూనలు, ద్విస్వభావత లేక♦వెలయు కన్య
లినుని తేజముఁ గ్రింగ♦నీయని యనసూయ, లేకళంకిని గూడ♦కెనయుచామ
గీ. లెంచ విటపాళిసంగతి♦యించుకయిన, లేని కలకంఠులు నురాగ♦మానుషక్తి
భావమున లేని భామలప్పట్టనమున, శీలవతు లుందురు గుణాను♦కూలవతులు. 711
అచలాత్మజాపరిణయము, ఆ 1 పద్య 16.

సీ. పడఁతిమేల్ నడతలా♦పరమహంసల కైన, సతినఖస్థితులు స♦ద్వ్రతతి కైన
వనితకన్నవకాంతి ♦ యనిమిషావళి కైనఁ, గన్నె పెన్నెఱిగుంపు ♦ ఘనుల కైన
వనజాక్షివదన మీ♦శ్వరశిఖామణి కైన, వెలఁదిపల్కులు శుకా♦దులకు నైన
హరిణాక్షి యిటిగౌను ♦ హరి కైనఁ బల్లవా, ధరయూరులు సగస♦తరుల కైనఁ
గీ. బట్టి వర్ణింప నలవిగా♦నట్టు లుండ, నతివ యూసొంపు లాపెంపు ♦ ఆనెరా యొ
య్యారములు ఓరములును శృం♦గారములును, దరమె లెక్కింపఁ దర్కింప ♦
నరుల కెపుడు. 714
,, ,, ఆ 2.

సీ. పడఁతి .... ♦ పద్మంపు మొగ్గలో, పసిఁడికుండలో వేఱ ♦ పలుపరాదు
బింబోష్ఠికన్నులో ♦ బేడిసమీనులో, కపురంబు తేకులో ♦ కనఁగరాదు
కమలాక్షి యూరులో ♦ కరటికరంబులో, యారఁటికంబంబులో ♦ యరయరాదు
పూఁబోఁడివదనమో ♦ పూర్ణేందుబింబమో, తళుకులద్దమొ మేలు ♦ దెలియరాదు
గీ. చెక్కుటొయ్యారియమ్మక్క ♦ చక్కఁదనము, మాయురే జాణయగునని ♦ చూచిచూచి
కిప్పుఁ దలఁపోసి మెచ్చిర ♦ య్యింతిసొబగు, రచ్చరచ్చలఁ గూర్చున్న ♦ రసికులెల్ల.
సురాభాండేశ్వరము, పద్య 39.

చ. మగువపదంబు కోకనద ♦ మా సదమూనదమా ప్రిణాభి వ
మ్మఁగనగురూపుభాగ్యకర ♦ మాకరమాకరమామృదూక్తు లెం
చఁగఁ గటిసీమ మోహకర ♦ సాదరసాదరసాధుకంఠలీ
లగళనివాద మెన్న పిక ♦ లాకికలాపికలాకచాళియున్. 719
చ. ఘనకబరీ......కృతులు ♦ కందరమై దగమై రమైక్యమై
చనుమదికంఠవక్త్రములు ♦ సాదరమా దరమా రమాకమా
తనునగవాక్సితాంగములు ♦ తేనెలతో నెలతో లతోక్తితో
నెనయగు వాశిజంఘగతి ♦ హేమకరిన్ మకరిన్ గరిన్నగున్. 720
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 2.

గీ. రమణిమధ్యనితంబదృ ♦ గ్గమనమహిమ, సగణిహరిభృగురామల ♦ క్ష్మణవిలాస
మమరి భారతభాగవ ♦ తాదికావ్య, మైనరామాయణపురాణ ♦ మాట మరుదె 721
సీ. శ్రీరంగధామ మీ ♦ చెలువముద్దుమొగంబు, తరళాక్షి నాభి కే ♦ దారగరిమ
మానినీమణిపల్కు ♦ మధురామృతముఁ జిల్కు, నతివ .....భ ♦ వాద్రిద్రిమహిమ
చంచలాక్షి పిఱుందు ♦ కాంచీప్రకాశంబు, వనితచన్ను పూఁగొను ♦ వారణాశి
గీ. గాఁగ నుక్షేత్రమహిమచే ♦ ఘనతమీఱి, వెలయు నీయింతిఁ ...... ♦ విమలపుణ్యు
పడుఁడు పరమచిదానంద ♦ వార్ధిఁ దేలి, బహుళసంసిద్ధ శుద్ధబ్ర ♦ హ్మంబు గాఁడె.
వేంకటేశ్వరవిలాసము, ఆ 2 పద్య 65, 66.

ఆ. తరుణి మోముఁ జూచి ♦ సరి గాను దానని, కమలవైరి చేర ♦ గగనసీమ
దర్పణంబు వోయి ♦ దాఁగెను గిరిమతో, నజ్జకాంతి శేయి ♦ నణఁగి యుండె.
గయోపాఖ్యానము, ఆ 1.

సీ. చంద్రమండలనిభా ♦ స్యంబు గల్గుటఁ జేసి, కమలాక్షి శ్రీలక్ష్మి ♦ కరణి వెలయుఁ
గాత్రిన్య...... ♦ గౌరవంబు సెలంగి, గిరిరాజపుత్త్రికా ♦ కృతి వహించుఁ
శాస్త్రోక్తిచాతుర్య ♦ పాటవంబులు గల్గి, వాగ్దేవిసాటియై ♦ వన్నె కెక్కు

లలిత సౌందర్య కళావిశేషముఁ గాంచి, యలరుణిల్లనిసతి యనఁగ బరఁగు
గీ. విశ్వకర్మకృతామూల్య విగ్రహరత్న, జాలనిర్మిత చిత్రపాంచాలి యనఁగ
వెలసె సంప్రాప్త తారుణ్యవిభవ యగుచు, నిఖిలగుణ పేటి సీమంతినీధాటి.

బ్రహ్మోత్తరఖండము, ఆ 3.

క. పద్మములంఘ్రులు పాణులి, పద్మాకర మక్షియుగము పద్మము కరముల్
పద్మము లాస్యము పద్మకు, పద్మాకృతి నమ్మ ప్రభవించె తలంపన్. 725

రామచంద్రోపాఖ్యానము, వా. శేం. ఆ 2 పద్య 78.

క. సరమా పొక్కిలి వాక్కున సరమా నాశి పాళి యళిని సరమా జడ పూ
సరమా బాహుయుగము కే, సరమా తనుకాంతి చూపు సరమా చెలికిన్. 726
క కమలాకారములైనే, త్రిము లానన పాదములు కరంబులు దనరన్
రమణీమణి వళులు త్రివి, క్రమిత వహించు నని దలఁపఁగా నేమిటికిన్. 727
ఉ. పందిరినుండలేక ధరఁ బైఁబడు బింబఫలంబు కానగం
బందుఁ దపించు లేఁజిగురుఁ గూసులు తావులు లేని కెంపు లిం
పొందెడు మార్దవాకృతి సమున్నతిఁ బొందనివిద్రుమంబు లా
చందనగంధిమోవిరుచి చందము లందము లంద నేర్చునే. 728
గీ ఆయుమాఁడైనతో మన్మథుఁ బ్రమిత మధుర, సుముఖరుమైన ద్విజరాజ విముఖముఖము
లయిన పంకేరుహంబుల నధివసించు, శ్రీలు కోమలి వీనుల చెలువుఁ గనునె. 729
క నగమా .... .ప, న్నగమా నూఁగారు పూగనగమా మెడ సో
యగ మాశుగమా చూపులు, మగమా నికమూ రదాళి మధురాధరికిన్. 731

మిత్రవిందాపరిణయము, రా. వృ. జ. రం ఆ 2.

మ. వరసారంగవిభాతి నేత్రజలజద్వంద్వంబు పున్నాగనుం
దరమై యానము మేఘరంజినిరుచిం దాల్చె నురుల్ శంకరా
భరణాభంబయి రోమరాజి ఘనరూపశ్రీధి కళ్యాణి భా
సురమై యుంటను రాగసంపద వహించు న్నాకారత్నమున్. 732

శకుంతలాపరిణయము, ఘ. వేం ఆ 2.

సీ. కర్ణనేత్రభ్రూయుగములు శ్రీకారాబ్జ, పత్రకందర్పచాపముల గెల్చెఁ
గాంతి సౌరభ నీలకుంతలంబులు హేమ, పాటలబంభరప్రభల నడఁచు
గమనభాషణవిరీక్షణములు గలహంస, కలకంఠమదనాస్త్రముల నదల్చు
కాంతి నుస్మితగాన పరమశీలాకారము, దీపికలను జాళి ధిక్కరించు

గీ. నహాహాయీ కాంతరూపంబు ♦ నవనియందు, హాటకము మెత్త గాదంచి ♦ యమృతరసము
ఘోసి మెచ్చి మహోత్కృష్టం ♦ బుగ నజుండు, నేను మెచ్చుట కై దిసి ♦ చిలిపె నేమొ.
వేంకటాచలమాహాత్మ్యము, ఆ 4 పద్య 258.

సీ. భూమీశేశములయందుఁ ♦ గృష్ణత్వమును నిల్పి, . గిరీశత్వ ♦ మును ఘటించి
ఘనచతురాస్యత్వ ♦ మును బలుకులఁ బెట్టి, వరమధ్యమున హరి ♦ త్వంబుఁ జొనిపి
గిరమాలకంబులఁ ♦ గాలత్వమును గూర్చి, వపువునఁగర్బుర ♦ త్వంబుఁ జేర్చి
యధరంబునందున ♦ నరుణత్వమును దార్చి, దరహాసమున శుచి ♦ త్వంబుఁ గొలిపి
గీ. పాలయు పాణులనబ్జత్వ ♦ మును బెనంచి, మోమునవిధుత్వమిడి బ్రహ్మ ♦ కామునకిల
గెలుపఁగా నెల్లదేవాంశ ♦ ములహరించి, పూని రచియించియిచ్చెఁ గాఁ ♦ బోలుఁదీని.
కవిజనచకోరచంద్రోదయము, ఆ 4 పద్య 163.

మ. తిలమున్ జంపక మింతినాసఁ గని మైత్రిం గోరి చాంపేయము
జ్జ్వలగంధాప్తిఁ గనం దిలంబు తదలాభవ్యాధిఁ గూల న్నితా
మలమా తత్ప్రియసేోషమున్ బొదివి హేమమ్మున్ బూన్చి నాసాప్తతం
దెలుపన్ స్నేహమునన్ స్వగంధము హితార్థి న్నించెఁ బ్రాజ్ఞాంతరుల్. 736
ఇందుమతీపరిణయము మ. నృసిం. ఆ 2 పద్య 121.

చ. చెలిమధురోక్తితోన పగ ♦ చేకొని నూనరసంబు గాంచె ని
చ్చలు రసభంగ కుందె వి ♦ పత్వము ఖండరసంబు చెందె ని
మ్మలత ఫలాసవంబు ముఖ ♦ భంగము నయ్యమృతంబు పూనె ని
మ్మలఁ దుదినోడె నిక్షురస ♦ ముం గడుఁ బల్చఁదనం బెనంగఁగన్. 737

గీ. పాణిపాదాధరములుప్ర ♦ వాళ మణులు, దళనవఖరము లమలము ♦ క్తాఫలములు
కచము నీలము తనువెల్లఁ ♦ గాంచనంబు, తరుణి కామ్యత్వకరిత ♦ లయదె నీకు.
" " " ఆ 3 పద్య 43.

మ. స్తుతతారామలమై తినే సమము శిచం ♦ ద్రుండొప్ప రోహాయత
స్థితి తారల్ చెలియం జనమ్ముల ను బొఁ ♦ దెన్ వాలినుగ్రీవసం
గతి తారామలమైత్రి మించుటలు వే ♦ డ్కం గాంచి యొందన్నద
మ్ములబొందౌనని దోషయోగులకు వ ♦ మ్మల్ గావె నద్యద్తనల్. 739
సుబ్రహ్మణ్యవిజయము, ఆ 1.

సీ. అబల మన్య మనంతక ♦ ల్యాణగుణక, మాపరిభ్రాజమానంబు ♦ రూపహీన

మగుట సవికల్ప నిర్వికల్పానువాద, ములకు నెప్పుడువిషయమై ♦ యలరుచుండు.
సుమనోమనోభిరంజనము, ఉల్లాస. 2 పద్య 88.

సీ. కలకంఠి శృంగార♦జలధి మధ్యంబున, ..మందరాద్రిగాఁ ♦ గుదురు కుఱచి
వెలఁదివెన్నునఁ దూగు♦వేణినిదరిత్రాడు, గాఁగరంబులఁ బట్టి♦కాంక్షు లూరఁ
దరచఁగా నమృతంబు ♦ తఱచుగా జన్మింప, నరవిందశరుఁడు తా♦నాక్రమించి
యందులో సగపాలు ♦ నతివమోవిని జేర్చి, నిలిచిన సగపాలు ♦ నేర్పుమెఱయ
గీ. నందముమరంగఁ దన ధను♦వందు నిలిపి, యవనిలోఁ దీయవిల్లుకాఁ♦డనఁగఁబరగె
ననుచు మగువలు వినుతింప ♦ నాత్మయందు, సంతసిల్లుచునొప్పెనా♦దంతిగమన.

క. చక్కని మౌక్తికహారం. బక్కజమగు రత్నపదక ♦ మమరిన యురమున్
జక్కరదిండివజీరుని, చొక్కపు సింహాసనంబు ♦ సొబగు వహించెన్. 743
శశిరేఖాపరిణయము, అప్పప్ప. ఆ 1.

ఆ. ఉవిద నేత్రసామ్య♦మొందఁగాఁ గడఁగిమీ,నొక్కయేటఁజిక్కి♦నొక్కనెలకె
పద్మ మోడె నొక్క♦పగటికే చెడెఁ గల్వ, సఫలమగునె కోర్కి ♦జడగతులకు.
గీ కు ఫ...మీనలోచన♦గోనితంబ, యాబ్జధామాస్య హరిమధ్య♦యాళిశిరోజ
చాపసుభ్రూయుగళనక్ర♦జంఘ యతుల, కన్యసత్క్రియలరాశి♦గాదె తలఁప.
మ గతిమత్తేభము నాసచంపక మొగిన్ ♦ గ్రైవ్యంబు కందంబు సం
గతవాక్యంబులు మత్తకోకిలలు దృ♦గ్వ్యాపార మయ్యుత్పల
ద్యుతి మోమంబురుహంబు దేహరుచి శ♦ద్యశ్యామల యీమానినీ
తతవృత్తస్థితు లెన్నఁగాఁ దరమె త♦త్స్వర్జానికైనన్ ధరన్. 747
భద్రాపరిణయము, ఆ 2 పద్య 107, 112, 113.

చ. వదనముగోముఁగాంచి మది♦వారిజమంచుఁ దలంచి తెక్కలన్
గదలిచి మేనువంచి దుము♦కం దమకించి మదించి ముందటన్
గుదురగు నాసికాకనక♦కుట్మలమున్ వెసఁగాంచి నిల్చె తు
మ్మెదలో యనంగ ముంగురులు ♦ మించె లతాంగి లలాటసీమపై. 740
పల్లవీపల్లవోల్లాసము, ఆ 2 పద్య 196.

క. కచజలదగాత్రి చంచలా♦కమ్రవదన, కంజశాత్రవ నఖతార♦కావ్రజముల
నింపు మీఱుచుఁ దనరారె ♦ నిందువదన, లలితమై యొప్పుగగనత♦లంబుకరణి.
రంభానలకూబరవిలాసము, ఆ 3.

మ. వరహేమాంగలతల్ మదాలసలు భా♦స్వత్కంజుఘోషల్ స్ఫుర
ద్ధరిణీనేత్రలు రత్నమంజరులు ప్రో♦ద్యద్ధాన్యమాలల్ సుమో

ముక్తాతరంభోయలు చిత్రరేఖ శశిరే♦ఖల్ కుందదంత లుర్వరీ
వరకాంతల్ సురకాంతలై వెలుఁగుట♦ల్వర్ణింపఁగా శక్యమే. 751

రఘురామచరిత్ర ఆ 1 పద్య 46.

సీ. తామరపూఁబోలు♦కామినీవదనంబు, పున్నమజాబిల్లి ♦ చెన్నుమించెఁ
గలువరేకులఁ బోలు ♦ కలికి కన్నుంగవ, బేడిసమీనుల♦న్వింపఁ దోఁచె
నొల్లమొగ్గలఁబోలు ♦ తెల్లని పలుగమి, రహిమించునట్టి వ♦జ్రముల మించె
బీరపూఁబోలు నా♦బిడగోము నెమ్మేను, సౌదామనీకాంతి ♦ సరణి మించె
గీ. ముద్దులో ముద్దు మోహన ♦ మోహనంబు, జోకలో జోక సొగసులో♦సోయగంబు
నీటులో నీటు లన్నిగ♦న్పింప నగుచు, రీవి వాటిల్లె సత్యభా♦మావధూటి. 752

సత్యభామాపరిణయము. ఆ 2 పద్య 28

క. ?డ కంచము నడకందము, కడుమందము చిందము న్న♦గందగు సొగసా
మెడ కుందము రదబృందము, నడుమన్ నడుమన్నసృష్టి ♦ నలువయె మఱచెన్.
గీ. కర్ణములఁ జూచి శ్రీశోభ♦గానుపించుఁ, గరములరయంగఁబద్మమై♦ఖరిగెసంగుఁ
గనులఁ దిలకింపఁగమలాభ♦దనరియుండు, లలనము మ్మాటికి నిజమ్ము♦లక్ష్మి సుమ్ము.
క. వనజాక్షి నడుము వైఖరిఁ, గన మందురు లేనిదైన♦కతమున భువిలో
జను లంద ఱంతకన్న న,వని పరలక్షణముఁ గని న♦భంబనుట దగున్. 755

రామరాయవిలాసము, ఆ 3 పద్య 34, 36, 37.

ఉ. పువ్వులఁబోలు నంగముల ♦ పోలికఁ జూడఁగ వెన్నఁబోలు తే
జవ్వని మారయంగ నెఱి♦చక్కని రూపము చుక్కఁబోలు నా
కిట్టిద మెల్ల నారయఁగ ♦ నెద్దియు నొండు కొంత గానరా
దివ్వనితాలలామ మిఫు ♦ డిచ్చట నుండఁగ హేతు వేమొకో. 756

కాళిందీపరిణయము, ఆ 2 పద్య 70.

చ. కమలజుఁ డాలతాంగి మృదు♦గాత్ర మొనర్చి కడానికిం బుగం
ధమునిడకున్న యాకొఱఁత ♦ దప్పఁగఁ జేసెను బుష్పవీవనన్
విమతిసముజ్జ్వలజ్జ్వలను ♦ వీచుటకై నియమించుచోఁ గ్రొ నా
కమలముఖీమణింబరువ♦కమ్మల పాలొనరించె నక్కటా. 767
చ. ఇలపయిఁబుట్టు టగ్రములు ♦ హెచ్చుగ నూర్ధ్వముఖ్యతోటఁ జెట్లకుం
గలయది గాదె పృథ్వియగు ♦ కాంతలసత్కటిసీమకిందటన్
మొలచి తమూరుకాండమిష♦నొంగ లగ్రోగ్రములౌచు జంఘల

న్వెలసితపద్మలంబులను ♦ వింతగఁ దాల్చె నిదెట్టి చిత్రమో. 696

శంతనూపాఖ్యానము, ఆ 2 పద్య 57, 62.

ద్విపద. నిండుచీకటి సేలు♦నీలంపుడాలు, గండుఁదుమ్మెదచాలుఁ♦గల్కి ముంగురులు
నూతన హేమంబు ♦ నును మెయితీరు, లేఁతచందురుఁబోలు♦లేమ నెన్నుదురు
ఇంద్రచాపాగ్రంబు♦యింతి కన్బొమలు, చందురునిప్రియసఖుల్ ♦చామ నేత్రములు
శ్రీకారముల నిర♦సించు కర్ణములు, ఆకల్కి నునుఁజెక్కు♦లరయ నద్దములు 697
... ...

సారంగధరచరిత్రము, బా. శం. ఆ 1.

శా. ఇన్నాయతాక్షి మెఱుంగునాసికముతో ♦ నీడౌదు మేమంచు నా
నువ్వుంబువ్వును జంపకంబు కడఁకన్ ♦ బోరాడ మధ్యస్థమై
నువ్వున్ సామ్యముచేసె చంపకముత♦న్నొవ్వడనాడంగ నో
డవ్వేపోవుట బంభరావళికి గం♦ధస్వాంతముం దెల్పుచున్. 698

విశ్వకర్మపురాణము, ఆ 5.

గీ. శశుతయయునుపీషి పూర్ణతఁ♦జెంది యైన, నెలఁతనిటలంబు కెనరాక♦నీరజారి
యష్టమీతిథి కష్టస♦మాశ్రయముగఁ, గొంకి పేరొందె బాలమృ♦గాంకుఁ డనఁగ.

ఉ. శ్రీకరకర్ణసంగతి ప♦రీక్షను నేత్రయుగంబు ధాళధ
ళ్యాకృతిమీనకేతనక♦ళంగొని యుజ్జ్వలించి గ్రహించి మ
ల్లోకమునందెనోయని వి♦లోలతఁజూచి విధాత మీఁదు రా
నీక లిఖించురేఖ లన♦నింతికి వింతగఁ దోఁచె భ్రూలతల్. 700

గంగాగౌరీవిలాసము,

గీ. సరసిజానన తొడలు బి♦త్తరము చేత, సమదకుంజరరాజహ♦స్తముల గెలిచె
నందుచేఁ గాదె యధికల♦జ్జాభరంబు, మించి వక్రింబు విడిమణి♦గించుకొనుట.

గీ. జలనిధితరంగములచెంత ♦ చిలువ లేని, పైఁబరుండిన కతివేల్పు♦పగిది దాని
వళులదరిఁ గుల్కు నూఁగారు ♦ పాము మీఁద, నిండువేడుకతోడఁబ♦రుండవలదె.

నీలకుంతలావిలాసము.

మ శశిపక్షక్షయ మెన్ని యక్షయకళా♦సంప్రాప్తికిన్ దాతృహృ
ద్వశుఁడై దీని సృజించుకాలమున వ♦క్త్రింబయ్యెనో తా మహా
ర్నిశయూర్ధ్వస్థితి నుంచు రోసి తొలఁగెన్♦రేఖేఁడఁటంచుం దదం
ఘ్రిశయాకాంతనఖాకృతిం బొలిచెనో♦కిం బెక్కచిత్తారకల్. 702

నృసింహవిలాసము, ఆ 3.

ఉ. ఆఁతనాలకుప్ప యమృ♦తాపగతెప్ప సుమాస్త్రుతోఁటలో
జాజెడిపూలకుప్ప సర♦సంబగు తేనెలతిప్ప ముత్తెపున్
వారపుఁజిప్ప మామిడుల♦చచ్చురసమ్ములగొప్ప నాఁగ నా
సారసగంధియొప్పు ముర♦శాసన నాకు వచింప శక్యమే. 703

భార్గవపురాణము, ఆ 4.

సీ. హరిమధ్యయగుట నో♦య్యనఁజూచి......, కుంభముల్ వయ్యోద♦కొంగు మాఱ
భోగేంద్రుపసమించు♦నూఁగారు గని ముఖ, చంద్రుండు కురులను♦చాటుకొనఁగ
గజహస్తములసొంపు♦గలయూరువులఁ గాంచి, చరణపద్మంబులు♦జడిమ నొందఁ
జంపకప్రసవదు♦ర్జయనాసికమునకు, నళికులాలకములు♦చలనమందఁ
గీ. గంచుమట్టెలుఁచిటితాళ♦గతులనెరసి, మించిమెఱుఁ మంగమురిపెంబు♦మిగులఁగమర
నించువిలుకాఁడు నేమించి♦పెంచుకొన్న, యంచగతిఁగొల్వఁజేరన♦య్యబలవచ్చె.

శివరాత్రిమాహాత్మ్యము, లో. సో ఆ 2.

సీ. యామినీ భామినీ♦కామినీమణులెన్న, సీమంతినీపాద♦సితనఖములు
ఇందిరా సుందరీ ♦ మందిరంబులుజూడఁ, జందిరానన విభా♦స్వాస్పదములు

... ...

నాళామృణాళాభి♦లీలాకరములౌ ప్ర,వాళారుణాధరి ♦ వరభుజములు
గీ. ఆహహ యీయింతి సొగసుమో♦హములదొంతి, కాముపట్టపుదంతి చెం♦గల్వబంతి
జిత్తచారిణియైన ♦ మత్తకాశినిమోవి, కన్నులనెఱసంజఁ♦గడలుకొలుప
సంకల్పగతయైన♦పంకజాననకాను, తానవంబంతకం♦తకునిగడప

* మూలమున నున్నట్లు వ్రాయఁబడియె.

గీ. మానసావాసయైనభూ♦జానిపుత్త్రి, పిలుఁదుకోర్కులకెంతయుఁ♦ బెంపుసెఱపఁ
బలవరించుచు నాచంద్ర♦భానుఁ డపుడు, నిలువరింపఁగలేక క♦న్నియఁదలంచి.

చంద్రభానుచరిత్రము, ఆ 4 పద్య 109.

సీ. నెలఁతుక మోవి తే♦నియలానఁగాఁగోర, నేచవియును నాల్క♦కెక్కుడయ్యెఁ
బడఁతుకమైతావి ♦ పసయెఱుంగఁగఁగోర, ముక్కునకే తావి ♦ సొక్కుడయ్యెఁ
జిలుకలకొల్కి ము♦ద్దుపలుకులువినఁగోర, వీనులకే పాట ♦ వెలయుడయ్యెఁ
గ్రాల్కంటి నెఱసోయ♦గముఁజూడఁగాఁగోర, నొం డేదికన్నుల ♦ కొప్పవయ్యెఁ
గీ. బలిరుఁబోఁడి నెమ్మెయి మెత్తఁ♦దనముఁగోర, నొడలికినిఁ దడయ్యె వే♦ఱొకటిసోఁక
నేమిచెప్పుదుఁ గవ్వడి♦యింతినొక్క, దానిఁ దక్కంగ మఱియున్న♦వానిమఱచె.

రసికజనమనోరంజనము, ఆ 2 పద్య 28.

కాసారము.

—:0:—

సీ. కమనీయకమలినీ♦కహ్లారదళశోభి, రాజితజలముల♦ నక్షయవిధియుఁ
దరళతరంగహ♦స్తములఁబాద్యంబును, న్మదచక్రసారస♦మధురహంస
రతులఁ బ్రియోక్తులు♦రుచిరవాస్తీకని, వేశనచ్ఛాయల ♦ విశ్రమంబు
మందసంచారిత♦మారుతంబుల నురు, తాపనోదనమును ♦ దగిలి యొప్పుడు
ఆ. నాచరించుచును స♦మంచితాతిథిజన, సేవనమునఁ దనదు ♦ జీవనంబు
ఫలము నొంద నొప్పు ♦ బంధానసరోవరం, బెదురఁ గాంచి రన్న♦రేంద్రసుతులు.

భారతము, అర, ఆ 6 పద్య 364.

శా. కాంచెన్ శక్త మహాగభీరముల స♦ద్గాఢస్వరోద్భాసిభృం
గాంచత్సంచలనంబు పక్షికలనా♦ద్యత్యంతసంతోషమున్
సంచారప్రియమీనకూర్మగరయుః♦క్సర్పాదిసద్వేశ్మమున్
పంచేషూన్నతజాంబూనదముల స♦న్మిళ్ళంగంబుఁ గాసారమున్. 888

హాడేశ్వరీవిలాసము, ఆ 3.

మహాస్రగ్ధర. అరుణాంభోజాతవస్త్రం ♦ బతిలసితపిభా♦సాంద్రం-గాపిసీలాం
[illegible]

కేరముల్ ముక్తాఫలానీ ◆ కములుగఁదగి వి ◆ ఖ్యాతమై భూరిరత్నా
కరమై నానొప్పు నబ్జా ◆ కరమధికజలౌ ◆ ఘప్రపూర్ణాభివృద్ధిన్. 889

సీ. లోలాంబుజాలముల్ ◆ నీలాలకములుగా, బాలమృణాళముల్ ◆ కేలుగాఁగ
దళితాంబుజాతంబు ◆ దెలిమోముగా నుత్ప, లములు విశాలనే ◆ త్రములు గాఁగ
జక్కవకవనిండుఁ ◆ జనుఁగవ గాఁబులి, నస్థల ముదజఘ ◆ నంబు గాఁగ
మొలచు లేఁదరఁగలు ◆ ముత్తరంగలు గాఁగ, శోభిల్లు సుడి నిమ్న ◆ నాభిగాఁగ
గీ. నబ్జవనలక్ష్మి శంభువీ ◆ ర్యమునఁ గొడుకుఁ, బడసి దివిజులకిఁబూని ◆ పావకునకు
నొలసి తనయూపు చూపున ◆ ట్లొప్పదోఁచె, శీకరంబగు నాకమ ◆ లాకరంబు. 890
కుమారసంభవము, నన్నె. ఆ 10 పద్య 390, 394.

సీ. కామినీకమనీయ ◆ గతి విభ్రమస్ఫూర్తి, రాజహంసీరాజి ◆ రాజితంబు
మానినీవక్షోజ ◆ మండలాసూయాఢ్య, వలమానచక్రవా ◆ కలసితంబు
లలనాజనభ్రూవి ◆ లాసాపహాసిత, రంగరంగదభంగ ◆ సంగతంబు
నారీవిలోచన ◆ నవకాంతితస్కర, వికసదుత్పలవన ◆ విలసితంబు
గీ. ఫుల్లకైరవ మకరంద ◆ పూరితంబు, వాలితాంబుజగతభృంగ ◆ మిథునయుగముఁ
గూలతరుపతితకుసుమ ◆ లాలితంబు, నగు సరోవర మల్లన ◆ నతఁడు ద్రెవోల. 891
భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 1644.

గీ. సజ్జనునిహృదయముఁ బోలి ◆ స్వచ్ఛమగుచు, హరిపదాకృతి దివిజవి ◆ హార మగుచు
ఘనునిసిరిభంగి సర్వజీ ◆ వనము నగుచు, మానవతివృత్తిగతిని ని ◆ మ్నంబు నగుచు.
గీ. శశికరంబులఁబోలె వి ◆ శదములగుచు, హరికథలఁ బోలి కల్మష ◆ హరము లగుచు
వహ్నులనుబోలె భువనపా ◆ వనములగుచుఁ, బొగడఁదగునీరములచేఁబ్రి ◆ పూర్ణమగుచు.
భాగవతము, స్కం 4 పద్య 690, 691.

మ. అటఁ గాంచెం గరిణీవిభుండు నవఫు ◆ ల్లాంభోజకహ్లారమున్
నటదిందీవరవారమున్ గమఠమీ ◆ నగ్రాహదుర్వారమున్
వటహింతాలరసాలసాల సుమనో ◆ వల్లీకుటీతీరమున్
జటులోద్ధూతమరాళచక్రబకసం ◆ చారంబుఁ గాసారమున్. 894
" " స్కం 8 పద్య 42.

ఉ. అరవిందాక్షులుఁ దాను నిట్లభిమత ◆ వ్యాపారముల్ సల్పుచున్
ధరణీశుం డొకచోటఁ గాంచె లఘుకీ ◆ తస్వచ్ఛవాఃపూరమున్
వరకీరవ్రజచంచుపాటితతట ◆ వ్యాకీర్ణమందార కే
సర మాకంద వినిస్సరత్ఫలరసా ◆ సారంబుఁ గాసారమున్. 895
మనుచరిత్రము, ఆ 6 పద్య 63.

మ. అలకాధీశసఖుండు గన్గొనియె నూ♦త్నాభ్యర్ణభాగోద్భిదా
మలకాశోకరసాలపాటలముఖ♦క్ష్మాజాగ్రశాఖాంచ
త్కలకంఠాసితకంఠపాండురగరు♦త్సంక్రీడనోరుసంచారసం
కలదుత్ఫుల్లలతాంతవారికణికా♦సారంబుఁ గాసారమున్. 898

బసవపురాణము, (పి. సో.) ఆ 4 పద్య 227.

సీ. కలహంసపక్షిసం♦గముతీరుగోవుల, మహనీయకనకచా♦మరలు గాఁగ(?)
పరికటోక్తిబహువిధ♦జకనినాదంబులు, వందిసంతానస్త♦వంబు గాఁగ
రతివియోగరథాంగ♦రావంబు లభిరామ, గాయకగీతికా♦కలన గాఁగఁ

... ...

గీ. ముకుళితాబ్జంబు లవనినా♦యకులు గాఁగ, సమితకవిపసపరిదుం♦ డైనరాజు
కొలువుప లెనున్నదొకమంచి♦కొలనుజూచి, మనమురంజిల్లఁగొంతసే♦పునకుఁదోఁచె.

సారంగధరాఖ్యానము, ఆ 5.

సీ. వనజవాసనఁ జిండిప్రి♦సనిచినముత్యంపు, సరిపెసుపాద్పునవంచ♦చాలు మెఱయ
జలదేవతాపుత్త్రి♦కలు పాల్పనిచ్చిన, గిలుకలక్రియను జెం♦డొవలు దనరఁ
గాసారపతిభుజాం♦గదవజ్రదిప్తుల, సరణి నూర్మ్యల జేడి♦సలు నటింప
సమధికసౌరభ్య♦సంపదఁ గాపాడు, నాశెసలఁగ భృం♦గాళి దిరుగఁ

గీ. బత్త్రఫలపుష్పకిసలయ♦భాగ్యరేఖ, నిండి పొంపిరివోవుచు ♦ నీడఁ జూచు
పగిదిఁదీరతరుశ్రేణి♦ప్రతిఫలింపఁ, బొలఁతుకలుచూచితమలోనఁ♦బొగడిపొగడి.

రాజశేఖరచరిత్రము, ఆ 2 పద్య 152.

గీ. హంససంసదభీష్టని♦వాసహేతు, నై పహానకపద్మాస్య యై ♦ యపరిశక్య
మగుమపద్వండ్వమైపంక♦జాకరంబు, వారిజాక్షియుంబు తెలుఁగునఁ♦బూర్ణమగుచు.

క. తమ్మలరజోవికారము, నమ్మిత్రుపాసనలు నఖము♦గా నెసఁగెడు కో
త్తమ్ములు నూత్నములఁ జెలఁగఁగఁ, నమ్మికొలను ధనముఁబోలెఁ♦బద్దయునొప్పెన్.

శ్రీకాళహస్తిమాహాత్మ్యము, ఆ 3 పద్య 195, 196.

చ. వనజముఖు ల్గనుంగొని ర♦వారితవారితరంగరంగన
త్తనసలిలభ్రమభ్రమణ♦దంగదఫేనగణాంగణాయముమున్
మనసిజహోమకుండనిభ♦మంజులకంజపరాగహోమమున్
ఘనఘనరోచిరోచిమసమ♦గ్రమమును నొక్కసరోలలామమున్. 901

వసు. చరి. ఆ 3 ప 153

సీ. ఘనసాంద్రశైవలయుక్త♦ఘనతరపద్మరాగప్రభాపటలి న♦ల్గడలఁ బర్వఁ
ఘనజీవనస్థితి ♦ మరియొకచని రాజహంసమండలము నె♦య్యమునఁ గొల్వఁ
ఘననిత్యమధురత్వ♦మునకుఁ జక్కనివారిఁ, జౌకసేయుచుఁ గవీ♦శ్వరులు పొగడఁ
ఘనకు నీడై సంత♦సంబును వికసించి, పుండరీకంబులు ♦ దండ మెఱయఁ
గీ. దన్నుఁ బాయని సిరిఁ జూచి ♦ తలఁగ లేక, వేడ్కఁ బ్రమదాసు లెల్లసే♦వింపుచుండ
సరసులకునెల్ల మేటియై ♦ సార్వభౌము, చందమున నల్లసిల్లి యా♦సరసి మెఱసె.

చిత్రభారతము, ఆ 3 పద్య 3.

ఉ. భూషితకంకణాపతుల♦లో పలమానమహోర్మికాంతలీ
లాపటలంబుతో సమప♦లంబితపుష్కరవిభ్రమంబుతోఁ
బై ప్రవహించు నేకనద♦కాంతులు చెంలల గొంతకంపఁగా
నాపుటభేదనంబుఁ గమ♦లాకరముల్ కమలాకరాకృతిన్. 903

లక్ష్మీవిలాసము, ఆ 3 పద్య 57.

చ. పొలుపు వహించె నాసరసి ♦ పుష్పాదులన్ మధుబిందుచంద్రికం
బుల నలతేంట్లఁ జెంగలువ ♦ పువ్వులఁ దమ్ములఁ జాలఁ జిత్రమై
యలరులవింటిజోదు ముద♦మారఁగఁ దాఁ గొలువుండు రత్నకం
బళియునుబోలె నాపికచ ♦ పంకజనేత్రలకింపొనర్చుచున్. 904

పరమయోగివిలాసము, ఆ 4 పద్య 102.

సీ. పుండరీకంబులు♦పొందు సేయుచునుండు, సతతంబు సారంగ♦సమితితోడ
శాశ్వతతుహినప♦క్షంబులఁ గ్రీడించు, నానందమునఁ జన ♦ నండజములు
లాలితపద్మజా♦లకరేణువులఁ గూడి, యలరుతావులఁ బోల్చు ♦ హరిచయంబు
శంబరమ్ములతోడ♦సన్మైత్రిఁ జరియించు, సంతోషమునకోక♦సముదయంబు
గీ. గలిగి యన్యోన్యవైరమొ♦క్కటను లేక, ప్రసవసంపదసురభిప్ర♦భావయుక్తి
మానివరునాశ్రమముఁబోలి ♦ కానుపించె, రుచిరతరలీల నట్టిస♦రోవరంబు. 905

నాగరఖండము, సంపుట 2 ఆ 5 పద్య 78.

ఉ. గాత్రము మోయలేని యువ♦కంబుల కోర్వకపడ్డమబ్బునాఁ
జైత్రిని పూవుఁ దేనెకణ♦జంబన శీతఘృణీస్ఫురన్మణీ
ధాత్రి జనించు దైవతప♦థప్రతిబింబ మనంగ వచ్చు లో
కత్రియభర్తకిద్ద జము♦కాణమనం గొలనొప్పె నెంతయున్. 906

బహులాశ్వచరిత్రము, ఆ 2 పద్య 52.

మ. కమలాబ్జస్ఫుటచక్రధారణమునన్ ♦ గాంభీర్యలీలాయతిన్
సుమనస్సత్యశిలీముఖోన్నతజన♦స్తోమాహిరాడ్వైభవ
క్రమరూఢిన్ ధరణీసురాభినుతసా♦కల్యానుభావంబునన్
గమనీయంబగు శార్ఙ్గపాణికరణిన్ ♦ గానారె విను ల్వేల్పుగాన్. 901

విష్ణుమాయావిలాసము.

సీ. సింధు తావుల సోలు♦మెండు తుమ్మెదపాలు, పిసులోపల మించు పు♦వ్వురులుగాఁగ
మించు వెన్నెలసౌరు♦నిండు మంచు పారు, త్రిప్పు పాదము ♦ తేఁటి గాఁగఁ
బసనివల్పులుగుప్ప♦పసిఁడిపుష్పలమొత్తె, పొలుపు చిగురుటా♦కులు మెఱుఁగు గాఁగ
నేఁపు మీఱఁగ బొంగు♦వెలిఁగల్వలెల్లను, బలుసంపదలుపూచు♦పలుకు గాఁగ
గీ. నొక్క కనుపట్టైనపుడు కా♦సారలక్ష్మి, యనుపమోత్సాహకన్యాపి♦హారకేళి
విందులై తన్నుఁగనఁగోరి♦వేడ్కవచ్చు, సుదతులకునార్తి నిడు చంద♦మైఁ జూపె నదియు.

నలచరిత్రము, ౨. ౫. ఆ 3 పద్య 244.

సీ. యతు నాయకునిభాం♦డాగారముపోలె, మకరకచ్ఛపపద♦మహితమగుచుఁ
గమలామనోహర♦కరతలంబునుబోలెఁ, బొలుపొందు శంఖ♦చక్రాఢ్యమగుచు
బృందారకాధీశు♦మందిరంబునుబోలె, ననిమిషవ్యాప్తప♦ర్యాప్తమగుచుఁ
గామనీయకతారి♦కాపథంబునుబోలె, సురరాజహంససం♦కలితమగుచు
గీ. భూరి దిఙ్మండలముఁబోలెఁ♦బుండరీక, కుముదపంక్తమగుచు ని♦క్షేపలీలఁ
జాల నొప్పారు సారకా♦సారమొకటి, గాంచి రచటఁ బ్రియచ్ఛాత్ర♦కమలముఖులు.

రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 66.

మ. వనితారత్నములారఁ జూడుఁడు పరి ♦ యంబు సరసా రంభమై
ఘనవిస్ఫారవిహారమై పరసము♦ద్రాంబుస్సు పుంప్రక్షణా
యనమై యాశ్రితహంసమండలము♦ప్రాణసంక్రాంతమై
గనుపట్టెన్ స్థగనాంతరాళమున ని♦ర్యాణాభిమంపాంపదన్. 903

మిత్రవిందాపరిణయము, కుం. వేం. ఆ 3 పద్య 4.

సీ. నాళీకనాళాళి♦నాళీకసమ్మోహి, పోలీకృతోన్మీలి♦ఫాలీకహిత
మంగీకృతాంభోజ♦భృంగీకృతాపంగ, సంగీతమానసీ♦సంగతంబు
శీతాలిలకిశోర♦పూతాంబుజపరాగ, జాతాన్యభాస్వద♦భ్రాలకంబు
తీరాభ్రమకదళిక♦స్థూరామలకముఖ్య, సారాగమవాటి ♦ సారఘంబు
గీ. చారుపరిశీతలాంఘ్రుక్ష♦ప్రాంతమనుచు, తానివాక్యపురగోపు♦రాకసంబు
గాంచ లోకానుకలకలా♦కంకణంబు, మరి నోకానొక కాసార♦మచటి చెలుపు.

విజయనందనవిలాసము, ఆ 2.

సీ. ఇందిందిరాలక♦బృందసంపదఁ జూపి, జేడిసత్పకచక♦స్ఫూర్తిఁ జూపి
చక్రివాకస్తన♦సౌభాగ్యములు చూపి, యరుణోత్పలాధర♦స్ఫురణఁ జూపి
మతులమృణాలబా♦హావిలాసముఁ జూపి, సౌగంధికాంగవా♦సనలు చూపి
లోలతరంగవ♦ళీవళీశతఁ జూపి, యరవిందచరణము♦దరతఁ జూపి
గీ. యింపుఁ బుట్టించుచున్నది♦హృదయమునకు, నిక్కులఁ కువింత చూచితి♦వేవయస్య.
కలితలావణ్యరూపరే♦ఖావిలాస, విభ్రమోదారయౌ ప్రౌఢ♦వేశ్యవోలె. 911
కవిరాజమనోరంజనము, ఆ 5.

సీ. కాదంబ కాదంబ♦కాదంబరుచిరంబు, ధీవర ధీవరా♦ధిష్ఠితంబు
భ్రమర పభ్రమరవి♦భ్రమరవిద్యాంకంబు, గురుసత్వ గురుసత్వ♦పరివృతంబు
సారస సారస♦సారసవ్వినుతంబు, చక్రాంగ చక్రాంగ♦సౌష్ఠవంబు
పానీయ పానీయ♦పానీయవిభవంబు, నవకోక నవకోక♦వదయుతంబు
గీ. రాజిలవాత్రికచ్ఛప♦రాజిలంబు, సమకరద్వంద్వవీచికా♦సమకరంబు
మధురకైరవనిస్సర♦న్మధురసంబు, సారమతు లెంచ నచటికా♦సారవరము. 912
వాసవదత్తాపరిణయము, (వ. వీ.) ఆ 3 పద్య 10.

సీ. తృణబిందుకర్దమ ♦ ధీవరపారీన, సహితమై తాపసా♦శ్రమము వోలె
దారుణబకకంక♦ధార్తరాష్ట్రవ్యాప్తి, నభినుతవ్యాసకా♦వ్యంబు వోలె
చిరకాలయుతమహా♦జీవనస్థితియందు, పనమంత్రసిద్ధదే♦వతయు వోలె
కచ్ఛపమకరశం♦ఖస్థూలపద్మవి,స్ఫూర్తుల ధననాథు♦పురము వోలె
గీ. పుష్కరోత్ఫుల్లహల్లక♦పుండరీక, భరితమకరందవిభ్రమ♦భ్రమరనికర
గాయకోత్తమ బంహిష్ఠ♦గానఘోష, రూఢిసుఖదంబు పుణ్యస♦రోవరంబు. 913
పర్వతపురాణము, ఆ 5.

గీ. భావభవకేతనాహ్వరా♦జీవజీవ, జీవనాలంకృతైకరా♦జీవజాల
జాలకామోదపూర్ణప్ర♦సాదసార, సారసాకర మచటికా♦సారచయము. 914
వేంకటేశ్వరవిలాసము, ఆ 1 పద్య 18.

క. సల్లలితకమలకైరవ, సుల్లకమకరందపరిమ♦ళాకీర్ణమిళ
త్కల్లోలమాలికాంచిత, ఫుల్లంబగు నొక్కసరసి ♦ పొలుపెసఁగంగన్. 915
మైరావణచరిత్రము, ఆ 2 పద్య 75.

క. కవిచక్రరాజహంసా, ళ్యవనములై సర్వమంగ♦ళాన్వితములై
శివుని తెఱంగునఁ దగుచై,రవఘవళములగు సరోవ♦రము లవ్విటన్. 916
మిత్రవిందాపరిణయము. (రా.జ. రం.) ఆ 1.

సీ. జిగినాఁచుఁదీగెలు ♦ చిగురుదర్భలుగాఁగ, పలినవాసము లింధ♦నములుగాఁగ
ఫుల్లరక్తాంబుజం♦బులు నిప్పుకలుగాఁగ, ఘనకేసరంబు ల♦క్షతలుగాఁగ
మధురసపూరంబు♦మధురాజ్యధారగా, మధుకరరాజి ధూ♦మంబుగాఁగఁ
దీరభూజములు ఋ♦త్విగ్జనంబులుగాఁగఁ, పక్షిగళ్వనులు మం♦త్రములుగాఁగఁ
గీ. దమ్మిమొగ్గలు జలయూప♦దారువులుగ, మన్మథాధ్వరి గావించు♦మానినీజ
నాతిమానాశ్వమేధమ♦హాధ్వరంపు, సెలవనుతలంపు నింపు న♦క్కొలనిపొంపు.

కృష్ణాభ్యుదయము, ఆ 1 పద్య 83.

సీ. విమలసన్మానసో♦పమథంబుగావున, రాజహంసవిహార♦రమ్య మగుచు
వరపద్మముఖ్యాపి♦న్యాకరంబుగావున, మృదులహారిశరీము♦ఖేష్ట మగుచు
సురధార్తరాష్ట్రశిఖి♦యుక్తంబుగావున, గురువిజాధం[illegible]♦గరిమ మగుచు
వర్ణితకమలాధి♦వాసంబుగావున, ఘనశంఖచక్రిసం♦కలిత మగుచు
గీ. నంబరమురీతి నలకాపు♦రంబుపొలుపు, నిషధపురితెఱంగు నచ్యుతా♦కృతిహరంగు
వరుసనిరవొందు నాక[illegible]♦ముఁ దాఁచెఁ బొంది తారామకీమన♦య్యాస్పమఖులు.

[illegible]ము, ఆ 3 పద్య 74.

ఉ. చారుసుగంధిపత్త్రిపిక♦సత్కుసుమోజ్జ్వలకైరవాళియు
న్భూరిసువర్ణపత్త్రికవి♦భూషితచక్రిమరాళపంక్తియు
న్వారివిహారతత్పరమ♦హానమదోత్కటభృంగరాజశ్రృం
గారసుధాభనారియును ♦ గల్గి చెలంగె సరస్సు లచ్చటన్. 919

కృష్ణజన్మఖండము, ఆ 2.

ద్విపద.


పగలురేయును బ్రహ్మ ♦ పంపించెననఁగఁ, దొగలుతోయజములం♦దువికాసమొందు
గమలాసపంబాని ♦ కడపబోలేక, భ్రమపడ్డగతిసందు♦భ్రమరముల్ దిరుగు
హంసపద్మములకు♦ననుబంధి యనఁగ, హంసలు గీడ్రించు♦నందునే ప్రొద్దు
నెలఁతల కుచముల ♦ నీటులుచూచి, జలమధ్యములసొచ్చె ♦ చక్రంబు లనఁగ
నోరంతపొద్దునం♦దుండుఁజక్కవలు, పారసనామంబు ♦ సహజంబుగాఁగ
లోలదుల్లోల♦కల్లోలడోలికలఁ, దేలుచు నందుండుఁ♦దిప్పుటెగ్గురులు. 920

ప్రభులింగలీల, పి. సో. ఆ 3.

గీ. పద్మినీయోగమతిమృదు♦భావయుతగ, జీవలేపపరికాశమ♦త్యంతమధుర
రసము లామోదములు గల్గి ♦ రసికు లెన్న, సరసులనఁ దగికన్పట్టు♦సరసులచట.

భ[illegible]భ్యుదయము, ఆ 1.

జలక్రీడ.



సీ. ఖచరాంగనల కుచ♦కాశ్మీరపంకంబు, వనజపరాగంబు ♦ నొనరితనర
సురకన్యకల కుచ♦సురదారుకుసుమముల్, రమణీయ హేమాంబు♦జములుఁ బెనఁగ
నాకకామినుల ముఖ♦పరిమళశ్వాసంబు, మెలుపారు కొలని తె♦మ్మెరలు నెనయ
వహినుంపరులకంఠ♦హారముల్ కరయంత్ర, గళితాంబుధారలుఁ♦గలసి వెలుఁగ
గీ. ఏమవిలాసముల్ జలదేవ♦తావిలాస, భాతితోఁగూడి పరభాగ♦పదవిఁగాంచ
శక్తి జలకేళి సలుపుచు♦రఖిలభువన, వరనితంబిను లాసరో♦వరము నందు. 922
కుమారసంభవము, ఆ 10 పద్య 384.

సీ. మినుకాంతి పోలఁ గెడు♦ఘనకుచయుగళంబు, లదరింగఁ జిలుకుల♦నాడి యాడి
మెఱుఁగులు దూగెడు ♦ మృదుకరవల్లిక, లల్లాడఁ జల్లుపో♦రాడి యాడి
జిగి తొలంకెనఁగెడు ♦ మొగమాలు నిక్కుచు, నడఁగుచుండిఁగనీఁదు♦లాడియాడి
మించెల్లదిక్కులు ♦ ముంచి చెల్లెడు మేను, లలసి క్రాలఁగ నోల♦లాడి యాడి
గీ. మోవి నిలుచుచుఁ గరములఁ♦దేలిచనుచు, మునిఁగిపోవుచు నోర్తోర్తు♦ముంచిపట్టి
లోఁతునకు నొయ్యఁ దిగుచుమ♦నీఁతలేని, యచట మిన్నకయీఁదుచు♦నాడి రర్థి.
నిర్వచనోత్తరరామాయణము, ఆ 8 పద్య 49.

సీ. కలయంగ నలఁదిన♦కస్తూరి పెల్లుగ, జలమున కెల్లను ♦ గలుగఁజేసి
కుచమండలంబుల ♦ కుంకుమచర్చల, నీరెల్ల జేవురు♦నీరు చేసి
తనులిప్తసురభిచం♦దనకర్దమంబున, వారి నెల్లఁ బునఁగు♦వండు చేసి
మాలల నవపుష్ప♦మాలికావితతుల, వనమెల్లఁ దెప్పువ♦గొనఁగఁ జేసి
ఆ. యలకలలికవీథి ♦ నంటఁ గస్తవలఁగెం, పెలయఁ గామచిహ్న♦ లెల్లఁ జెలయ
నెలరు నాతు లమర ♦ జలకేళి చాలిరచి, కొలను వెడలి రింతు ♦ లలసగతుల. 924
విక్రమసేనము.

ఉ. కేసలును వీచికావసులు ♦ వారిరుహంబులు వక్త్రపంక్తులున్
చెలువగు నాభులున్ సుడులుఁ ♦ జేతులు రక్తసరోరుహంబులున్
జలదలకంబులున్ మధుప♦జాలము నీడ్వడఁ గేలి సల్పి మిం
చులు గొను చూడ్కులన్ సతులు ♦ సూతురు విశ్వనృపాలమన్మథున్. 925
కావ్యాలంకారచూడామణి.

సీ. అపహసింపఁజుమ్ముఁ ♦ బ్రముక్కనోకాని, చిగురుటాకుల నింత ♦ చేరరావు
పులినంబులని చాల ♦ బుజ్జగించెనోకాని, మరుచక్రముల నింత ♦ మరఁగిరావు
చక్రవాకములని ♦ సవరించెనోకాని, కరికుంభముల నింత ♦ గదియ రావు
గండుమీలని చాల ♦ గౌరవించెనోకాని, పూవుఁదూపుల నింత ♦ పొంది రావు
గీ. తరఁగలాత్మీయధనముల ♦ దాయలైన, చరణములు నితంబములును ♦ జన్నుఁగవలుఁ
గన్నుఁగవలుఁ దోతేర శృం ♦ గారజలధి, తరఁగ లింతులు పైకొన్నఁ ♦ దలఁకినట్లు.

ఉత్తరహరివంశము, ఆ 5 పద్య 66.

సీ. ఒకరథాంగంబు కొం ♦ కకచంచుపుటి నొక్క, పూఁబోఁడివలిగుబ్బ ♦ వాడిచిపోయె
నొకచేడిస వికస్వ ♦ రోల్లాసగతి నొక్క, కలికికన్నులవెంట ♦ బెళుకుమనియె
నొకకచ్ఛపకిశోర ♦ మొరసి పెక్కులనొక్క, తొయ్యలిమీఁగాలు ♦ ద్రొక్కిపోయె
నొకమిండతుమ్మెద ♦ యొకతికి యుక్కుసనొక్క, తరుణిధమ్మిల్లంబు ♦ తన్నిపోయెఁ
గీ. పోవుఁగాకేమి యీసుల ♦ పొంతఁబోక, యెఱల మేమేమి పుట్టినో ♦ మఱియు ననక
విభుఁ బురికొల్పు ముక్కాని ♦ వెడలరైరి, మెలఁత లాకాక జలకేళి ♦ మీఁదిబాళి.

కకుత్స్థవిజయము, ఆ 2 పద్య 88.

శా. ఓలోలాంబక యొల్ల రొల్ల యన నో ♦ లోలంచు మేలంబునన్
లోలంబాలక పొత్తు గ్రుంకి పిసవ ♦ ల్లోల్ దున్ని తూఁటాడి కెం
గేలం బట్టి తటాలునన్ నెగసె న ♦ క్షీణాంబునాథాంబుజా
క్షీలోకంబు జయించి వారలయశః ♦ శ్రీఁ దెచ్చుచందంబునన్. 928

వసుచరిత్రము, ఆ 3 పద్య 162.

లయగ్రాహి.

నెమ్మొగములం గరత ♦ లమ్ములఁ గుచమ్ములఁ గ, చమ్ములను జూడ్కినయ ♦ నమ్ములఁ బరాభూ
తమ్ములను బోలె విరి ♦ తమ్ములను రక్తజల, జమ్ములను గోకమిథు ♦ నమ్ములను శైవా
లమ్ములను భృంగనిచ ♦ యమ్ములను మీననిక, రమ్ములుఁ గలంగెఁ జల ♦ దమ్ములు భజింపం
గొమ్మలపు డెంతయును ♦ సమ్మదకుతూహలభ, రమ్ములనొనర్చి రిక ♦ రమ్మ జలకేళిన్.

కళాపూర్ణోదయము, ఆ 6 పద్య 230.

గీ. అక్షిసమతాభిలాషని ♦ జాపరాధ, మోలిని సహింప మనుచుఁ గా ♦ బోలు సతుల
కాళ్ళపైఁ బడి పెనఁగు నా ♦ గండుమీలు, తప్పు గలవారి కది విహి ♦ తంబు గాదె.
గీ. వనజనేత్రలు జిలుఁగు పా ♦ వడలు నీటఁ, బడియ సర్వాంగములుఁ గానఁ ♦ బడుచునుండె
నల్పగుణములు గలవారి ♦ నంటు నట్టి, వారు బైటను బడకుండు ♦ వారె యెచట.

[illegible]చక్రవర్తిచరిత్రము, ఆ 8 పద్య 100, 101.

గీ. చెలువు కొందఱు తమమీఁద♦జలముఁ జల్ల, మగువ లొకకొందఱవి కేలు♦మగుడ నాని
జలజఘనాభిఘాతార్తి♦నరుగు దెంచు, సలిలముల కిచ్చి రభయహ♦స్తంబులనఁగ.
చంద్రభానుచరిత్రము, ఆ 4 పద్య 33.

లయవిభాతి.

మిసమిసని చన్నుఁగవ♦పసలుగని జక్కవలు, బిసబిసబిసప్రసవ♦వసతి డిగి పాఱన్
నొసలిపయి ముంగురుల♦మొసపరిసనంబువసు, భసలవిసరంబులును♦దెసలఁబరువెత్తన్
గుసుమవిశిఖాస్త్రములఁ♦గుసులకువడంచుకను, మిసిమి సిరి బేడిసల♦నిసువులనదల్పన్
గిసలయవిభాతిరుచి♦లసితపదముల్కమఱి, కసరి విసరన్నరసి♦మసలిరి కృశాంగుల్ 933
బహులాశ్వచరిత్రము, ఆ 2 పద్య 55.

చ. కలికియొకర్తు పెల్లుకిలఁ♦గాఁబడి యీఁదఁగ దాని గబ్బిగు
బ్బలు గడు రాయుచున్ గులుకు♦భావము గానఁగ నయ్యెఁ గమ్రపూ
విలుతుఁడు జైత్రుఁ డిద్దఱును♦వేడుకఁ బన్నిద మాడి పట్టి పై
కొలుపఁగ మత్సరంబుమదిఁ♦గూరుమఁ బోరెడు పిట్టలో యనన్. 934
నలచరిత్రము, సి. ధ. ఆ 3 పద్య 250.

చ. కరివరయానయోర్తు బిస♦కాండము చిమ్మనగ్రోవి చేసి య
బ్బురముగ నోర్తుమీఁదఁ దన♦పుక్కిటినీరముఁజల్లి నీటిలో
నరగ మునింగె దాని కచ♦సంతతి యంచును నాఁచుఁదీవ ని
బ్బరముగ లాగె నచ్చెలువ♦పైఁదలు లందఱు నవ్వ రొక్కటన్. 935
క. అప్పులఁబడి యొక చేడియ, తెప్పునఁ దేలంగ లేక♦తిరుగుడు పడుచోఁ
గొప్పొడిసి తిగిచె నొక చెలి, యప్పులఁ బడు వారి బ్రతుకు♦లట్టివ కావే. 936
రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 70, 76.

సీ. వాలభారములు శై♦వాలజాలము గాఁగ, సుందరాస్యము లర♦విందములుగఁ
బల్లవాధరములు♦పల్లకంబులు గాఁగ, వాలుఁగన్నులు మగ♦మీలు గాఁగఁ
జక్కని పాలిండ్లు♦జక్కవకవలుగా, నుతభుజంబులు బిస♦లతలు గాఁగ
లలితనాభులు సలి♦లభ్రమంబులు గాఁగ, వళులు నువీచికా♦వళులు గాఁగఁ
గీ. దతనితంబములు రుసైక♦తములు గాఁగఁ, జరణయుగములు తొగరు తా♦మరలు గాఁగ
సరసిజాతాయతాక్షులు♦సరసి కరణిఁ, జెలువుఁ దాల్చిరి జలకేళి♦సలుపునపుడు.
రామవిలాసము ఆ 1.

సీ. మొగములు గానరా♦నిగిడి కాముని లీలఁ, గొలనెల్లఁ జంద్రమం♦డలములయ్యెఁ
గుచములు గానరాఁ♦గొమ్మలీఁద సరోవరం బెల్లఁ గమలకో♦రకములయ్యెఁ

గోరిమ్ముకుల్ గానరాఁ♦గొమిరె లేఁడఁగఁడటా, కంజెల్లఁగాఁ గాంధ♦కారమయ్యెఁ
బిఱుఁదులు గానరా♦బిసరుహానన లేఁడ, దీర్ఘికాంతరమెల్ల ♦ దీవు లయ్యె
గీ. బాహువుల్గానరాఁబద్మ♦పాణి లేఁడ, సరసి యెల్లమృణాళైక♦సదన మయ్యె
నంగములు గానరాఁ గాంచ♦నాంగి లేఁడ, సారసాకరమెల్ల బం♦గార మయ్యెఁ.

ఉత్తరరామాయణము, ఆ 6 పద్య 82.

చ. అడుగుల నంటి యూరువుల♦నాని నితంబము లంటి నాభినిం
దుడికి వళుల్ స్పృశించి కుచ♦ముల్ వడిముట్టి వకోపశంసను
ప్పుడఁతులఁ గూర్చి కాలిసరె♦బంధురకంకణకర్ణికాసహిం
డపప్రుబు నిల్ప కైకొనియెఁ♦దమ్మయతండు గ్రితబంధనైపుణిన్. 939

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 2 పద్య 168.

ఉ. కలికి యొకర్తు నీట నొక♦గాలను నిల్చి తపంబుఁ జేసిన
ట్లలయిక నున్నఁ జూచి సఖి♦పాలి యొకర్తు పిలుంపనేఁగి పై
జలములు సల్లి తమ్మిగమి ♦ చాటున దాఁగిల దాని పేరుగాఁ
దలఁచి జలంబు సల్లె నొక♦తామరపైపయి నవ్వ రందఱున్. 940

క. బాలామణి యొక్కతె యొక, కేలను కస్తూరి యొక్క♦కేలను దస్త్ర
శ్రీలను జేపట్టుచు నం, గ్వాలక్ష్మికి సాటి యనుచుఁ ♦ దద్దయు మెఱసెన్. 941

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 3.

సీ. స్తనకుంభములసీఁదఁ♦దలఁచిరత్నాంబరమున, నుగుడయొక్కతె యమును♦మున్న మునిఁగెఁ
బ్లవమానలలనోరు ♦ లలితమోచలనూఁటెఁ, గొని దానితోడ నెఁ ♦ మునిఁగె నొకతె
నిజబాహులతలపై♦నిలిపివయస్యకుఁ, గరయుగ్మమున నీఁటెఁ ♦ గఱపె నొకతె
పూఁదెప్పనెఁదెకు ♦ పోలఁతిని గిలిగింతఁ, బోలిపియొక్కతె తేప♦గెలుబుకొనియెఁ
గీ. వలఁపుఁగుచంబులనగించి♦సఖియొకతె, యనఁటులొక్కతె కుసుమములఁ♦దెనచిపట్టి
బాహుప్రల గోష్ఠ తేఁగఁగ♦పై కురుకుచు, నీఁది రవ్వోళ నతివేల♦మోద మొదవ.

శంవనూపాఖ్యానము, ఆ 2 పద్య 27.

ఆ. చేతులెత్తి చల్ల ♦ జెదిరిన ఓంమపుల్, కుచము లెల్ల ముంచి ♦ కొన్నఁ గరులు
గుంభముల సమల్పు ♦ లోయకంబులు, కుంభములును బోలి ♦ పామరు మిగిలె.

విశ్వకర్మపురాణము, ఆ 4.

సీ. జలజంబులను ఎమ్మి ♦ చెలియోర్తు జడిపించె, మరుఁడసేననియొక్క♦వనసిజాక్షి
[illegible] ♦ [illegible] సనె, [illegible] ♦ [illegible]

తోఁ జ్యోలి యొప్పు కు♦త్తుకబంటి నుండి యే,కశిరంచు భ్రమయించె♦సకియనొగ్గు
ననయు శైవాలావృ♦తాంగియై యటఁ జేలి యేరాళువని దాని♦యేపణంచె

సీ. నువిదలందఱు నీరీతి ♦ నొత్తి నొత్తి, విపులవేషంబులను జడి♦పించు చుదక
మున మునుంగుచు నటఁదేలు♦చును సలీల, సలిలకేళి యొనర్చి రు♦త్సాహలీల. 944

నాచికేతూపాఖ్యానము, మిక్కి. మ. ఆ 2.

సీ. కప్పు కొప్పులనుండి♦కారు చుండెడు నీరు, చీఁకతమబ్బులవాన♦చినుకు లట్లు
గబ్బిగుబ్బలనుండి♦కారుచుండెడు నీరు, బలితంపు మలలపె♦న్వాఁక లట్లు
కమ్మమోముల నుండి♦కారుచుండెడు నీరు, సొగసుచందురుమంచు♦సోనయట్లు
కలికికన్నులనుండి♦కారుచుండెడు నీరు, నెత్తమ్మిపూవుఁదే♦నియల యట్లు

గీ. చాలెఱల నుండి తఱజారు♦వారునీరు, పలుచనగు దొండపండుల♦పాల యట్లు
వింతవింతలఁ దనరెఁ గ్రొ♦న్విందు గాఁగ, లేమ లటు నీటిలో మున్గి ♦ లేచు నపుడు.

రసికజనమనోరంజనము, ఆ 3 పద్య 36.

మధుపానము.

చ. సురుచిరపానపాత్రమున ♦ సుందరి యొక్కతె కేల నిండుచం
దురుఁడు ప్రకంపితాంగకము♦తోఁ దిలకించెఁ బదాననాంబుజ
స్ఫురితవికాసవైభవము♦సొంపు లడంకువ ముచ్చలింపఁ జె
చ్చెరఁ జనుదెంచిపట్టువడి♦చేద్పడి భీతి వడంకు చాడ్పునన్. 946

నృసింహపురాణము, ఆ 3 పద్య 97.

గీ. తొట్రుకొనునడుగులను వెడఁ♦ద్రొక్కుఁ బల్కు,లుల్లములసిగ్గెఱుంగమి♦యునుఘటించి
జవ్వనులకును మఱల శై♦శవముఁ దెచ్చె, వారుణియు నెట్టిసిద్ధౌష♦ధీరసంబొ.

సీ. కోపంబులేక భ్రూ♦కుటిఘటియించుఁ బో,లింపంగ లక్ష్యంబు♦లేక చూచుఁ
బిలువకుండఁగఁ బైనఁ♦బలుకునోహోయని,బయలూఁతగొనఁజూచుఁ♦బాఱఁజూచుఁ
గారణం బొండులే♦కయు నవ్వు వికవికఁ, గ్రాలెడు నీడపై♦ఁ బోలఁ జూచుఁ
జేరువ నెచ్చెలిఁ ♦ బేరెలుంగునఁ జీఱు, మనసు లేకయుఁ బాడు♦మానిమాని

గీ. పరిస్రుతము గాని నెడతొఱిక్కఁ ♦ బలుకు బలుకు, మోఱియు తేఁటులతోఁ గూడి ♦ ముచ్చటాడు
నుద్భి జాబిల్లిఁ బిలుచు రా♦ యున్న వలుగు, మగువ యొక్క తెమ్మను మనో♦ న్మత్తి యగుచు.
సీ. కలివిహారంబు దీర్ఘమై♦ సంభవించె, వికసితంబయ్యె గగనార♦విందమపుడు
మధురసాస్వాదనోన్మత్త♦ మత్తకాళి, సకలాంక్తి పరిసంగాభి♦నీతమగుచు. 950

కవికర్ణరసాయనము, ఆ 4 పద్య 160, 161, 162.

ఆ. అకసంపుఁ జిప్ప ♦ నజ్జమంపలి మను, కప్పురంపు లప్పఁ ♦ గలిపి యున్న
వింత మధు పటంచు ♦ వెన్నెలఁ గని యయు, లానఁ జొచ్చె నోర్తు ♦ మేను మఱచి.

సుదక్షిణాపరిణయము, ఆ 3 పద్య 102, 104.

సీ. తతతతామరసాక్షి ♦ తలపంత మానవు, బిబిబిబింబాకంఠి ♦ పిలఁ దెమ్ము
పపపపాటలగంధి ♦ పాట పాడు మొకింత, కుకుకుకుందస్మిత ♦ కుచులు ముదుప్ర
ససససారసహస్త ♦ సరిదానవా నీవు, ననననాతుకనాళి ♦ నవ్వ వేల
వవవవారిజముఖి ♦ వలదు నామలు చాలుఁ, గొకొకొకోమలి రేమెలఁ ♦ గోపవేగ
గీ. మనుచుఁ దపుదప్పు లాడుచు ♦ నతనిఁ గనికి, మదననిర్ముక్తమత్తార♦ మార్గణోగ్ర
హతుల నలసిరోయన ఖేచ♦ రాబ్జముఖులు, భర్తఁ దేల్చిరి మైరేయ♦ పానకేళి. 951
సీ. పవనంబునకు నైనఁ ♦ బాయఁ దట్టఁగరాని, పయ్యెద కప్పులు ♦ బయలు పడియె
నధరపల్లవకాంతు ♦ లక్షీపస్మము లందు, వేడ్కనో యొక్కింత ♦ విశ్రమించె
మాటాడ నేరని ♦ మౌర్ఖ్యంబు విడనాఁకి, ప్రౌఢిమ తనుదానె ♦ గాఢ మయ్యెఁ
బరమ యోగికినైన ♦ భావింపఁ గారాని, యానందసంపద ♦ యల్లుకొనియె
గీ. మఱపు ఘనమయ్యెఁ జేష్టలఁ ♦ దెఱఁగు వికృతిఁ, గనియెఁ దొలుతటి కోపమె ♦ క్కడకొ చనియెఁ
నాపిశాయనమదమత్త ♦ కరివరేణ్య, యానలకు నాథకేళిత ♦ ధ్యానలకును. 952

నారసింహపురాణము, ఆ 2 పద్య 159.

చ. వెడవిలుకాఁడ పోఁకముడి ♦ విప్పకు గుబ్బలు ముట్టరాకు క్రొ
మ్ముడి సడలింపఁ బోకు జిగి ♦ మోవియు నానకు మేలయారె రే
యొదయఁడు చూచుచుండె నిది ♦ యోజయె నీకని నిల్వరింపఁగాఁ
దొడఁగె నొకర్తు మైమఱచి ♦ తూరెకు మద్యమదంబు పెంపునన్. 953

రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 199.

సీ. అతులార్కమణిఖచి♦ తానర్ఘతరతల్ప, హాటకచషకాంత♦ రార్పితంబు
పానగోష్ఠీరత♦ మానినీతనులతా, పారికామ్యదత్తసౌ♦ రభగుణంబు

కలశపారావార ◆ గర్భసంభూత సు,ధారసదాయాద ◆ తానుతంబు
పుంభావరతికళా◆రంభజృంభితసుద,తీజనమన్మథో◆ద్దీపనంబు
గీ. నగుచుఁ జేరన్నికైన ది◆వ్యాసవంబు, సమయ మిది కొనుఁడనుచును◆సఖులు దెచ్చి
మదిని భయమును భక్తియుఁ◆గదుర నెదుర,నిడినఁజేకొని త్రావుచు◆నిందుముఖులు.

మ. ఇది కర్పూరసుగంధబంధురము భో◆గేచ్ఛానుకూలంబు సు
న్మదకాంతాపురుషాయితోల్లసనకృ◆న్మారపరితాపస్థిరా
ర్త్యుదయప్రాప్తఫలంబు సుమ్మనుచుఁ దా◆ముట్టాడుచుం గాంతునిం
గదియం జేరి యొసంగి రామదిర వే◆డ్కన్నెచ్చెలుల్ప్రోదఁగన్. 955

వాసవదత్తాపరిణయము, వ. వీ. ఆ 3 పద్య 73, 74.

చ. కుముదదళాక్షి యొక్కరితె ◆ గొంతున కానఁగఁ గ్రోలి మత్తుచే
తమహినిద్రాలుటొప్పె నమ◆ధార్మికుఁ డన్నెఱబొమ్మలాటవాఁ
డమరఁగ నాటకంబున హొ◆యల్ దగఁ ద్రిప్పి ముగించునప్డు వా
లెము నొకప్రక్క కీలు సడ◆లించిన జంత్రపు బొమ్మయో యనన్. 956

కవిజనచకోరచంద్రోదయము, ఆ 4.

ఉ. ఆజికి నేఁగు నత్తఱిన ◆ యంగజకేళినిఁగూడు నత్తఱిం
దేజము విక్రమంబు ధృతి ◆ ధీరతయుం గడు సాహసంబునుం
భ్రాజితమైన యౌవనముఁ◆బ్రాప్తము లౌటకు నై జగంబునం
దేజను లైనఁ జేసెద ర◆భీష్టము దీఱఁగ మద్యపానమున్. 957

సీ. అవ్వీటివిటులకు ◆ నవల నంతంతకుఁ, గ్రమముగా మద్యపా◆నములవలన
రయమొప్పఁ గన్నుల ◆ రక్తిమం బలరెను, వేడినిట్టూర్పు లా◆విర్భవించె
మఱి మఱి వాక్కుల ◆ మద్యంపువాసన, లప్పటప్పటికిని ◆ గుప్పఁ దొణఁగె
వింత సొలపు నావ్రా◆లింతలు హెచ్చె దే,హంబులఁ బులకాంకు◆రంబు లొదవె
గీ. భ్రమతలు జనించె సరససం◆భాషణములు, దొట్రువడసాగె మమత ని◆ద్దురలు గ్రమ్మె
శ్రమజలములూరెఁ గడునల◆సటలు దోఁచె, తనువులొక్కింత పరవశ◆త్వంబునొందె.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 3.

మన్మథోపాలంభనము.



ఉ. తోడఁబుట్టుఁబాటి పై కుటికి ♦ ధూర్జటికంటికడిందిమంటలోఁ
నడఁపొడగానరాక తెగ♦టారియుఁ గాలిన యట్టి వ్రాఁకకై
వడి రతిలోచనాంబువుల ♦ వాన నిగిర్చితె పాంథబాధకై
మడియ కనంగ! యవ్వేళఁది ♦ మంగళసూత్రిమహత్త్వమెట్టిదో. 959

మనుచరిత్రము, ఆ 3 పద్య 46.

శా. నీబాణంబులు రాల నీధనువు ఖం♦డీభూతమై పోవ నీ
జాబిల్లిన్ ఫణియంట నీబలము లా♦శాపీథిపాలై చనన్
నీబంట్రౌతుతనంబు స్త్రీలయెడనే ♦ నిన్నెవ్వరున్ నవ్వరే
మా బాలామణి నేఁచఁబోకు మకటా ♦ మర్యాద గాదాత్మజా. 960

ఇందుమతీపరిణయము, కు. భూ. ఆ 4 పద్య 53.

మ. అణుమధ్యాతతిమీఁద నంతవిరసం♦బౌ చాపమున్ సీధుపా
రణమత్తాఁగొని సోలునారి శిఖిమి♦త్రంబైన తేరున్ వనాం
గణలుంఠానుగతోటిఁబూని వెడలం♦గా నిట్టి పేదర్మ మే
గుణమే యెక్కుడిజేబలంబు మదనా ♦ కోదండదీక్షాగురున్. 961

మనుచరిత్రము, ఆ 4 పద్య 41.

సీ. భామానిరూఢి గ♦న్నపత మంటపాగ్రంబు, మెఱయించు మొగిటనే♦మేనమామ
కొమ్మలపైఁ బండ్లు ♦ కోలకి లారహల్ల, ఘోటికన్నించు నీ♦ఘోటకంబు
కాంతాళిపైఁ బరా♦గస్ఫూర్తిఁ జెన్నొంది, చెవకంగఁ జూచు నీ♦చికిలితూఁపు
నారులమ్రోఁతఁ బా♦లించి విలువెట్టఁ, గన్నులు దాల్చునీ♦కార్ముకంబు
గీ. బలిబలీ నీకు బాహైన♦తలిరుటాకు, లపుడు లపకూల లన్నఁబై♦నంటి నిలుచు
నీవు మామీఁద శౌర్యంబు ♦ నెఱపుటయిదె. మానిపెప్రాణగోష్ఠి♦మాకుమార.

కువలయాశ్వచరిత్రము, ఆ 4 పద్య 29.

ఉ. ఏయెడ నిల్లు నమ్ము లొక ♦ యించుక యేమఱకుంట పాంథులం
గూయఁగఁ బట్టి గొంతుకలు ♦ గోయుట యాశ్వయనంతవానిపై
సాయక మెక్కుఁ జేసి పగ ♦ సాధుకొనం దుది నూడు బ్రిష్టటన్

ప్రోయుడ నీకు సంతసముఁ ♦ బొందునె యెందును శంబరాంతకా. 963

బహుళాశ్వచరిత్రము, ఆ 3.

చ. మలినపరసంది నీగుణము ♦ మాలల పాలగు నీవిజాతిపూ
బలమును చెక్కుడయ్యడవి ♦ పాలగు నీడగు గంట్లధర్మమా
పెలుచకోనామొదల్ చెడియు(?) ♦ పిప్పికిఁబాలగు నీ జయాంక మా
పలుపఁ పాలుగాదె యిటు ♦ పాంథుల బాధ యొనర్ప దర్పకా. 964

ముకుందవిలాసము, ఆ 3 పద్య 67.

సీ. విషయలిప్తంబులై ♦ వెలయు నారాచంబు, లూరక మొఱయుచు ♦ నుండు నారి
యిలఁబడి నాఱాక్లు ♦ మొలచునబ్రిపువిల్లు, పెల్లార్చి పొదలెడు ♦ నల్లమూఁక
నీళ్ళలో జాడలు ♦ నెమకెడు పెక్కెంబు, కడు నగ్నిచాయల ♦ నడరు నురియ
యడవిఁగాచుక యుండు ♦ గడసరిసంగాతి, యాలవెట్టిన నొద్ద♦న్నాలు సచివుఁ

గీ. డొరులకేరికిఁ గనఁబడ ♦ కుండు రూపు, దనరఁ బాంథులచిత్త♦త్తముల దోఁచు
తస్కరుఁడ వీవు ముగుదలఁ♦దఱుముటరుదె,కుంరితామర్త్యనగచాప♦కుసుమచాప

రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 140.

ఉ. నారఁట తేఁటిజోకనలి ♦ నారఁట తేరఁటచిల్క సారభో
స్నారఁటవిల్లు పూపనయ ♦ గారఁట చుట్టము శైత్యపున్ సదా
చారఁట కమ్మగట్టి పరి ♦ చారఁట కోయిల కేతనీ భవ
ద్వారఁట యిట్టి నీకొదుగు ♦ వారఁట లోకు లదేమి చిత్రమో. 966

సీ. కుటిలోగ్ర నిటలదృ ♦ గ్ఘోరాగ్నినీకు ని, ర్బంధపంచత్వంబు ♦ ప్రాప్త మగుట
యాకారహీనుఁడ ♦ వై యుండియును గాలి, చందాన లోక సం♦చారి వగుట
వేళఁ గాచుకొని యా♦వేశించియింతులఁ బురుషులఁ బీడపా♦ల్పఱచుచుంట
నీవు సోఁకిన నెంత ♦ నీతిశాలికినైనఁ, బుణ్యపాపవివేక ♦ బుద్ధి చెడుట

గీ. యెంచి చూచిన భూతమ♦వీవు మదన, సంశయము లేదుశివుఁడుమో♦క్షప్రదాత
యతనిచేఁ దుంగియును ముక్తి ♦ నందలేక, గ్రహమవై తివి విరహుల♦కర్మవశత.

కవిరాజమనోరంజనము, ఆ 3.

ఆ. పొలఁతి పొలఁతితోడఁ ♦ పురుషుండు బురుషుతోఁ, బొందుసేయఁ దగును♦బోరఁ దగును
ప్రమదః డబలతోడఁ♦బోరాడ రాదండ్రు, రాకు మార యిందిరా కుమార. 968

రుక్మిణీపరిణయము, సర్వ. ఘ. ఆ 2 పద్య 304.

సీ. ఎత్తిన నీధ్వజం ♦ బేటిపాలైపోను, పాంథుల నేఁచకు ♦ పంచబాణ
అలరు నీవాహనం ♦ బడవిపాలైపోను, పథికుల నేఁచకు ♦ పంచబాణ
నీచేతి చెఱకువిల్లు ♦ నేలపాలైపోను, పడఁతుల నేఁచకు ♦ పంచబాణ
నీరూపవిభవంబు ♦ నెఱిభస్మమైపోను, బలముల విడువకు ♦ పంచబాణ
గీ. పతివియోగులఁ దాయకు ♦ పంచబాణ, బాల నని విన్నవించితి ♦ పంచబాణ
పాపమున కేల రోయవు ♦ పంచబాణ, పచ్చి బోయవు గదరోరి ♦ పంచబాణ.

పద్మినీపరిణయము, ఆ 4 పద్య 43.

క. బలుసాధనములు దాల్పక, నలువుం గైదువులు దాల్చు ♦ నట్టి మత మహో
తెలియఁబడె మాకు నుమకో, మలగాత్రిల నేఁచఁ గాదె ♦ మనసిజ నీకున్. 970

కవిజనరంజనము, ఆ 2 పద్య 37.

ఉ. ఉల్లము చల్లగాఁ గనిన ♦ యొప్పులకుప్పయిన్ సుమాస్త్రముల్
పెల్లుగ నేసినట్టి కడు ♦ పెద్దవు నీకొక లక్ష్యమా నవో
త్ఫుల్లసరోజలోచనల ♦ పొంక మడంచుట మన్మథా భరన్
తల్లికి ముక్కుఁ గోసి పిన ♦ తల్లికిఁ గమ్మ లొసంగ నేర్తువే. 971

మదనసాయకవిలాసము, ఆ 4.

సీ. తావకంబగు బాణ ♦ పావకంబును బట్టి, కన్నీటియేటిలోఁ ♦ గలపి వైతు
భవదీయ సాహాయ్య ♦ పటుమందపవనుని, వేణీభుజంగికి ♦ విందుఁ జేతు
నీశరాసనమును ♦ నిపుణత ఖండించి, రసనకుఁ బండువ ♦ న్వొసఁగ నొనర్తు
త్వత్సహకారి నూ ♦ త్నాంబుదంబుల దీర్ఘ, నిశ్వాసభరమున ♦ నిగ్రహింతు
గీ. చంద్రిబలమున్నదనుచు ను ♦ త్సాహమేల, దీప్తశోమాళి రాహువుం ♦ జెలియఁజాల
నబల యని నన్ను నెంచిపింతు ♦ వసమునయన, గోచరతనొందనెంచు జే ♦ గుణము మదన.

ఉషాకల్యాణము, ఆ 2 పద్య 84.

గీ. అతనుఁడవు నీవు పాంథుల ♦ నణఁపఁ దలఁప, నైనదోషాకరునిసహా ♦ యమునఁ జేసి
యేఁచెదవు దుష్టసహవాస ♦ మెట్టిదిష్టాఁ, జెఱుచు ననుమాట తప్పునె ♦ సరసిజాస్త్ర.

మిత్రవిందాపరిణయము, (రా. జ. రం.) ఆ 3.

చ. అరయఁగ నీకుఁ దీవు నన ♦ మాంబకు లౌదురు గాన వేగ నీ
యురుతరబాణలాఘవము ♦ నుగ్రనిశైఁ బ్రకటింప కిప్పుడో
సరసిజబాణ నన్నబల ♦ సాకెకు నేఁచఁగ నీకుఁ బాడియే
పరిణయము న్వివాహమును ♦ భాసిలుఁ దుల్యులకం చెఱుంగవే. 974

కాళిందీపరిణయము, ఆ 3 పద్య 75.

సీ. జననుతఁ బద్మాక్షుని ♦ వలన నుద్భవమౌట, ననలాక్షు పదహతి ♦ నంటఁ బడుట
పుటికిత త్యాగధారు♦నటుఁ జేరకుండుట, నతులిత నీలమే♦ఘాంగుఁడగుట
పక్షిరాజాస్పర్శ ♦ నాక్షేప మొందుటఁ, గాలాంతమున మతి♦కానఁ బడుట
సుమనోరసాస్తి భా♦మరధర్మగుణుఁడౌట, నేవేళ హింసల ♦ కియ్య కొనుట
గీ. హరికుమారక నీకు న♦య్యంతకునకు, భేదమింక నెద్ది ధర్మవి♦వాదలీల
మెఱసి జీవులబాధలు ♦ మఱచు వేళ, వలఁప నంతకుని వెయం♦తకుఁడ వైతి. 975
విశ్వకర్మపురాణము, ఆ 4.

క. సారసగర్భుఁడు మూకై, వ్యాసు నవలఁ జేయకుండ ♦ వలయునని మమున్
నారులఁ జేసిన వరికై, యేకీలిం దారసిలితి ♦ విష్ణుశరాసా. 976
భరతాభ్యుదయము, ఆ 2 పద్య 79.

క. మదనా, సదనాహతదో,ర్మదనానాకుసుమబాణ ♦ మండలినాపే
రెదనాటుటకదనాని, కదనాతిశయంబుఁజూప ♦ గమనింపకురా. 977
సర్వకామదాపరిణయము, ఆ 2.

క. కలువలదొర యల్లుఁడవై, కలువల తూఁపులుగఁ దాల్చి ♦ కర మలరెదునీ
కలుక మెయి నక్కటకటా, యెసఁ గొందిన కలువకంటి ♦ నలఁచుట తగునే. 978
రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 32.

చంద్రోపాలంభనము.

సీ. విరహిణీవధమహా ♦ దురితపంకకళంక, కలుషితాత్ముఁడైన ♦ ఖలుఁడు వీఁడె
గరళకూటకఠోర ♦ కల్పాంతవహ్నికిఁ, దోఁబుట్టువైన ఘా♦తుకుఁడు వీఁడె
చండదీధితికర♦జ్వాలమండలములోఁ, బ్రోదిఁబొందిన మహో♦గ్రుండు వీఁడె
బాడబంబునుదానుఁ ♦ బాథోధికుక్షిలో, సరిఁబొత్తుమన్నదు♦ర్జాతి వీఁడె
గీ. సైంహికేయనిశాతదం♦ష్ట్రావిటంక, విషరసప్రీతిపాకభా♦వితుఁడు వీఁడె
గగనమను రసభూమినే♦కతమతిరుగు, నదరులుమిసెడికో అవిద♦య్యంబు వీఁడె.
శృంగారనైషధము, ఆ 2 పద్య 122.

ఉ. కింపరి లోనురాగములు ♦ గాపు మనంబులు పెన్న యంతలో
సంపఱు పాకపత్యపద ♦ మందురు చల్లఁదనం బొకింత లే
దింమన శంకరాఘర ♦ మొల్లయి తీవ్ర శశాంక నీపదం
బుం దుది పంతశూన్యమనుఁ ♦ బో వివరింపఁగమాట లేఁటికిన్. 980

పంచతంత్రము, (వై. వేం.) ఆ 4 పద్య 160.

సీ. తొలుదొల్తఁ గమలమి ♦ త్రునిసంకహాళాలు, పక్షాద్వరధ్వంసి ♦ తమ్ముఁ గనుటఁ
రివేషచిహ్నముచఁ ♦ జారంబుఁ బాల్పుటఁ, గప్పుదేహమునందుఁ ♦ గానఁబడుటఁ
దాలవశ్యంబునఁ ♦ గారి తోఁపకయుంట, సతతనిష్ఠురగదా ♦ న్వితతఁ గనుటఁ
బూని పొందుకేత్రి ♦ మునఁ బ్రవర్తించుటఁ, బ్రికటానురాగతా ♦ రకుఁడగుటను

గీ. పంతరంపెద్ది యాత్మలో ♦ వరసి చూడ, రాజ నీకును నలధర్మ ♦ రాజునకును
బ్రాణిలోకంబు బాధలఁ ♦ బఱుచునప్పుడు, ధర్మపథమొక్కఁడేకుఁడా ♦ ధన్యవంద్య.

మనుచరిత్రము, ఆ 3 పద్య 37.

శా. రాజీవాక్షుల సేచుపాతకవి చం ♦ బారి రాజవా రీవ్ర నీ
రాజత్వంబునఁ జక్రిముల్కనియెనో ♦ రంజిల్లి సత్వంతతుల్
తేజంబండనొ డిందెనో యహింభయో ♦ ద్రేకంబు తాఁ జెల్లనో
రాజై పుట్టుట రక్షమాత్రఫలమే ♦ రాజోట వోసాక్షవే. 982

ఉ. ఇంతుల సేఁచు పాతకమ ♦ దెంతట పంతటఁబోదు పొంపలో
కాంతక యిన్ను ఘోరతమ ♦ మైథునమై యజహత్యశంక మై
వంతలఁ బెట్టియాలుపడి ♦ వక్రిక్కలు సేయక పూర్వపక్షపుం
గంతులకేమిచూ చెపప్ప ♦ గా చురనిజహూశాస్త్రి శేషముల్. 983

వసుచరిత్రము, ఆ 4 పద్య 27, 28.

సీ. శ్యామకంఠలలాప ♦ సాహిత్యపరితప్త,మానసంబులుగఁ గళల్ ♦ మార్చి మార్చి
సింధూపకాంతిస్సె ♦ మింధనజపహాన,లోగ్రకీలలదగ ♦ నూని యూని
ప్రత్యగ్నవాప్యసం ♦ భిదదర్కసంయోగ, కలితాధికోష్ణమఁ ♦ గ్రాఁగి క్రాఁగి
విభ్రమోగ్రోష్ణపాం ♦ థపాత్రపరిపాన, భూమజంబగు కాఁక ♦ బొంది పొంది

గీ. కాలకూటాహ్వయభ్రాంతి ♦ పాలుపట్టి, పుచ్చుకొనుదాహకత్వంబు ♦ పోచ్చిప్రోచి
యింత వేఁడిమి సాధించి ♦ తేమొ చంద్ర, నన్ను సేచుటకేప్రయ ♦ త్నంబుతోడ.

పారిజాతాపహరణము, ఆ 4 పద్య 153.

శా. తాప్పుల్లెక్కడు వేనితీనకుఁ బకే ♦ తాపంబుఁ గాపించుని
జీలంశీవమానో్గ్రాస్త్రి చుకటా ♦ కీలాఁకసా కామ శో

ఘ్రాపై రూవ్యమునన్ జనభ్రమదమా ♦ భస్మీకృతానంగతే
స్థాపై శ్వాసరవిస్ఫులింగము నుమీ ♦ చూడన్ దశానాయకా. 985

చారుచంద్రోదయము.

క. రాలునీరుగఁజేయు క♦రమ్ము నేర్పు, దనరు నీకెంత యింతి చి♦త్తముఁ గలంప
నబ్జ గుడిద్రిమింగ నేర్చిన ♦ యట్టివాని, కందులో లింగ మొక వడి♦యంబు గాదె.

నాగరఖండము, ఆ 5 పద్య 90.

సీ. మొదలవనగాగ్రిమ♦మున జన్మమొందుట, పాడయెమ్మె నెమ్మేనఁ♦గడలు కొనుట
పాంథసంఘములకు ♦ భయమింతచూపుట, గట్టిగా మృగి ననిఁ ♦ బట్టు కొనుట
పశుపతి శీర్షంబు♦పైఁ జొకళించుట, పక్షరపాదాహతి ♦ నాటుకొనుట
మునుపు సత్సంతాన♦మున వాసిలోఁ గొంట, పుండరీకవరాఖ్యఁ♦బూనుకొనుట
గీ. జెబ్బులికి నీకు నింతైన ♦ భేదమేది, పదరి కన్నుల ముందఱఁ ♦ బడ్డవాని
గాని చెనకనిగుణ ముండు♦దానియందు,నొకటికారుణ్యరహితయో♦యుత్పలహిత.

బహులాశ్వచరిత్రము, ఆ 3 పద్య 42.

ఉ. ఆగగనాంతరభ్రమణ♦మందుట నుత్పలసక్తిఁ జెందుటన్
యోగము భూతభర్తకడ ♦ నొందుట మైవటయుక్తిఁ బొందుటన్
హా గణియింపఁగా గ్రహము♦వౌట నిజంబగుటన్ నిశాట నీ
వేగతి పాంథవేధ ఘటి ♦ యింపక నుందువె యొంటిసిక్కినన్. 988

ముకుందవిలాసము, ఆ 3 పద్య 72.

శా. సాయంసంధ్యకు రావొకప్పుడది న♦ష్టంబైన మధ్యాహ్నసం
ధ్యాయోగం బొక యింత లేదె కద ప్రా♦తస్సంధ్యకున్ సింధువున్
డాయంబోయి మునింగి తైటఁగనుప♦ట్టంగానమేమీ తమీ
శా యీపన్నియమంబులేదు ద్విజరా♦జత్వంబు నీకర్హమే. 989

పాంచాలీపరిణయము, ఆ 3.

సీ. కువలయప్రియుఁడని ♦ కొనియాడుటకుఁ జాలఁ, జక్రాహితత్వంబు♦సలుపకున్న
బుధవత్సలుండని ♦ పొగడుట కెంతేని, గురువిరోధంబునఁ ♦ గొఱల కున్న
గోత్రాభ్యుదయుఁడను♦కొనుటకు నాత్మస,త్సంతతి నడఁగింపఁ ♦ దలఁప కున్న
మనుమార్గవర్తియం♦చు నుతించుటకు రాజ, కాంతావలుల బిట్టు♦కరఁప కున్న
గీ. రాజశబ్దంబునీకు సా♦ర్థముగఁ జెల్లు, గాక యూరకె లోకాప♦కారివగుచు
నెఱయు నీరాజశబ్దంబు ♦ నేతిబీర,కాయ చందంబుగాదె ప్రా♦లేయకిరణ. 990

రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 124.

సీ. శ్రీసహజోన్నతిఁ ♦ జెలువొందుటయె కాఁక, శ్రీసహజోన్నతిఁ ♦ జెలువుఁ గంటి
సత్కళానిధివై ప్రశ♦స్తిఁ గాంచుటగాఁక, సత్కళానిధివై ప్రశ♦స్తిఁ గంటి
కువలయహితవృత్తిఁ ♦ గొమరుమీఱుటగాఁక, కువలయహితవృత్తిఁ♦గొమరుఁ గంటి
హరిణలక్ష్మఖ్యాత ♦ నందియుండుటగాఁక, హరిణలక్ష్మఖ్యాత ♦ నందఁ గంటి
గీ. కదిసి విషమాంబకుని కాప్త♦గరిమ గనుట, గాఁక విషమాంబకుని కాప్త♦గరిమఁ గంటి
తవరెనీవింత నీవింత ♦ ఘనుఁడవయ్యుఁ, జందమా మాచెలినలంచఁ♦ జందమామ.
కవిరాజమనోరంజనము, ఆ 3.

సీ. దోషాకరసమాఖ్య ♦ తోనుండుటయ కాదు, సత్ప్రభాహరణంబు ♦ సలిపినావు
సత్ప్రభాహరణంబు ♦ సలుపుటయే కాదు, చెలియలింటికిఁ గీడు ♦ దలఁచినావు
చెలియలింటికిఁ గీడుఁ ♦ దలఁచుటయే కాదు, కుముదాశ్రయాకృతి ♦ నమరినావు
కుముదాశ్రయాకృతి ♦ నమరుటయే కాదు, రాకాసివై మిన్ను ♦ ప్రాఁకినావు
గీ. ఇంత రాజవు నిను మెచ్చ ♦ నెవరి తరము, విరహిణీమారణోద్యోగ ♦ విభవమెల్ల
నీకె చేకూడె మాదృశ ♦ లోకపూర్వ, జన్మదుష్కర్మవశమున ♦ శర్వరీశ. 992
వాసవదత్తాపరిణయము, (వ-వి) ఆ 3 పద్య 90.

గీ. కాలమహిషాధిరూఢతఁ ♦ గదలివచ్చి, కిరణపాశమ్ములను గూర్చి♦ విరహిజనుల
గాసిఁ జేసెదవిప్పుడు ♦ దోసకారి, రాజవా నీవు యమధర్మ ♦ రాజుగాని. 993
రాధికాసాంత్వనము, ఆ 2.

మ. తొలుతన్నిప్పులకుప్పచందమునఁ దో♦డ్తో నెంతయుం ఘోరకుం
డలితాహీంద్రముచాడ్పునన్ సహజచం♦డత్వంబు నీయూష మే
యిలపైఁ జెప్పకచెప్పెఁ బాంథతతికై ♦ యేతాదృశుం జంద్రు ని
న్నలరం బ్రోవుమటంచు వేఁడఁదగునా ♦ యస్మాదృశుల్ పేటుఁడుల్. 994
కవిజనరంజనము, ఆ 2 పద్య 45.

సీ. వనములో సతతంబు ♦ వాసంబుఁజేయు తమ్ముల సిరుల్ గొన్న దు♦ర్బుద్ధి వీవె
నిందకు నొడిగట్టి ♦ నిర్భయంబున గురు, రమణిఁ జేకొన్న దు♦ర్నయుఁడ వీవె
విబుధసేవితుఁడైన ♦ విశ్వేశ్వరుని మస్తకంబు ద్రొక్కినదురా ♦ గ్రహుఁడ వీవె
దినమొకరీతి యు♦ప్పొంగ బుచ్చ చక్రివ్రాతతతి నణఁచెడు దు♦ర్జనుఁడ వీవె
గీ. వసుధ రాజవటంచు దై♦వజ్ఞు లిచ్చ, కమున కహరిరుఁ డందురు ♦ గావునకు
గలదె యక్రూరవృత్తి నీ ♦ చెలిమి కలన, శశి జగద్వంద్యుఁడే క్రూర♦సంజ్ఞఁ దనరె.
దిలీపచరిత్రము, ఆ 4 పద్య 40.

సీ. సికరంబులపయి ♦ నిలిపిన కమలాక,రములైన మునుపటి ♦ క్రమముఁ దప్పె
నినుఁగన్నయంతన ♦ నీరధి జడగతి, యంతకంతకు భువి ♦ నతిశయిల్లె
నె ఘనాలోకంబు ♦ నెరయ నాకసమనం,తాఖ్యమయ్యెనుసాంత♦మగుచుఁదోఁచె
నిన్నంధఘాతకు♦నింజెంది రాతిరి, యవ్యయదోషాఖ్య ♦ నధిగమించె
గీ. నౌర నీ యుత్పలాశక్తి ♦ నధికమగుచు, రాత్రిచరభావ మెంతయ్యె♦రసిక జనులు
నిత్యపరిపూర్ణు లగుఁగాక ♦ నీకనింద్య, భావమేరీతిఁజొప్పడు ♦ బహులహైన్య.

సర్వకామదాపరిణయము, ఆ 2.

ఉ. కొంచక నీవు సత్కువల♦యం బెలివొందఁగఁ గౌముదిఁబ్రసా
దించితి వంచు మిన్నొగసి ♦ తెంపునముగ్ధులనంగఁ జంద్రబా
ధించెదు సంధిచేయుమని ♦ తీరి నభోమణి కర్తవచ్చినన్
గొంచెము కాఁకయుండుగద ♦ కోరి కళానిధి వాటఁ బూర్ణతన్. 997

విశ్వకర్మపురాణము, ఆ 4.

గీ. ఒకటి రెండు నాఁడులుచెల్లి♦యున్నవాఁడె,చూడరాదనినినుఁబెద్ద♦లాడుచుండఁ
బెద్దవాఁడవై మిన్నంది ♦ మెలఁగు నిన్నుఁ, జానలకుఁజూడవచ్చునే♦చందమామ.

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 38.

మలయానిలోపాలంభనము.

ఉ. అక్కట గంధవాహ తగ♦వా హరిణాంకునిఁ గూడి పాంథులం
బొక్కఁగఁ జేయఁ బావకుని ♦ పొందొనరించి జగమ్ము లేర్చు నీ
యక్కఱ గామిమానవది ♦ యట్టిద చుల్కనివృత్తి దుర్జనుం
డొక్కనిఁ జొచ్చి కిందుపడు ♦ నొండ్లకుఁ గీడొనరింపఁ గల్గినన్. 999

మనుచరిత్రము, ఆ 3 పద్య 50.

ఉ. కీలియు నీవుఁగూడి యుడి♦కింతురు లోక మటంచు నెప్పుడున్
మూలల నైచె మిమ్ము నలు♦మోముల వేల్పటు నైచినం జనం
జాలక హవ్యవాహనుని ♦ సంగతినుండి జగంబుఁ గాలుపం
గాలుపడంబుచేరితి పరి♦కంపన నీవనుకంప చాలమిన్. 1001

చ. వికచలతాంతబంధుమహ♦నీయ మహామహిజాతమైత్రి మైఁ
బ్రబలుకరైశ్చరుండ పతి♦పాంసుల నీవిఁక భీకరాకృతిం
గబళముఁ గొండుగాఁక తిరిజ♦గంబు వడంక బెడంక నిత్తువే
యఖలల జీవనానిలము ♦ లన్నియు నార్జువకేతుసంగతిన్. 1002

వసుచరిత్రము, ఆ 4 పద్య 46, 50.

సీ. అంతకాశాసమా♦యాతత్వ మరసినఁ, జలువకు నీకును ♦ జాల దవ్వు
రౌద్రిమూర్తిత్వవా♦ర్తలు విచారించినఁ, జలువకు నీకును ♦ జాల దవ్వు
దహనసారధ్యత♦త్పరత భావించినఁ, జలువకు నీకును ♦ జాల దవ్వు
శిఖిఖండవిషసరో♦చిష్టత యెంచినఁ, జలువకు నీకును ♦ జాల దవ్వు
గీ. పలుకు లేఁటికి నీయందు ♦ మలయపవన, చలువ గలదనువట్టి సం♦శయము దగదు
వసుధ నెండైనఁ జండాల♦వాటిలోన, బ్రాహ్మణగృహంబువెదకుట♦భ్రాంతిగాదె.

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 4 పద్య 160.

ఉ. పూనిపరిచేతుని న్మతియుఁ ♦ బుణ్యజనేశ్వరు జోడు గూడుటల్
మాని యమా నియుక్తి నస♦మానవిశాటకృశానుసంగతిన్
మానకనూవి మానినుల ♦ మానము నొంచితి పౌర దక్షిణా
శానిల మందవృత్తులకు ♦ నక్కటభూరివిచారమున్నదే. 1004

ముకుందవిలాసము, ఆ 3 పద్య 127.

సీ. మున్ను మహోబిలం♦బున సముద్భవ మొంది, శైలాగ్రమున నుండి ♦ బైలువెడలి
ఘన వనాంతరముల ♦ వనయంబు మెలఁగుచు, నమితనికుంజగు♦ల్మములఁదూటి
జంతుకోటికిఁ బ్రబ్భం♦జనలీలఁ జూపుచు, విస్ఫుటమృగచర♦వృత్తినలరి
పొంపొల గుండియ♦ల్వగులంగ నడఁచుచు, వితతమహాబలో♦ద్ధతి నెసంగి
గీ. చెలఁగి విహరించు గబ్బిపె♦బ్బులివి నీవు, దాడి మెఱయంగభీరులఁ♦దఱుముటరుచె
యజ్ఞులెల్ల జగత్ప్రాణుఁ♦డంద్రు గాని, కామినీమారణోత్సాహ ♦ గంధవాహ.

రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 148.

క. ఫణిరోమరేఖయగు న, గ్గణికాంగనమీఁదఁ బోవఁ♦గావెఱచి సమీ
రణ మమ్మ సేచఁ దగు గా,రణమేమి తలంగుసత్వ♦రత సద్బుద్ధిన్. 1006

చంద్రరేఖావిలాపము, ఆ 2.

చ. శమనుని దిక్కునంబొడమి ♦ సర్పముఖంబుల బైలువెళ్లి ని
త్యమును బలాశసంగతులు ♦ ఒప్పక త్రిమ్మరు నట్టి నాలిభూ

తేము పవమాన నీకుఁ గల♦దా మతిభూతదయార్ద్రబుద్ధి యు
క్తమకప నీకుఁ గొమ్మల న♦దల్చుట నీవడి మాలిపాలు గాన్. 1007

కవిజనరంజనము, ఆ 2 పద్య 47.

ఉ. ఘనులఁ దొలంగఁ జేయవె ప్ర♦కంపము సంభ్రగఁ జేయవే మహా
ఘనతరువుల్ సదాశుగత ♦ గైకొనవే హుతభుక్క్రియుండవై
త్రినయనమూర్తి భాజివయి ♦ రెండవభూతమవై ప్రభంజనా
నిను వినుతించినన్ విరహి♦ణీతతులన్ గరుణింప నేర్తువే. 1008

దిలీపచరిత్రము, ఆ 4 పద్య 61.

సీ. మానహీనప్రౌఢి ♦ మధుపసంగతిఁ గూడి, పుష్పాభ్యుదయవేళ ♦ భూరిలీల
సమరు గొమ్మలతోడ ♦ ననమాతనుక్రీడ, లానరింపుచును జాడ్య♦మునఁ గృశించి
ఘుమ్మను వాసనల్ ♦ గ్రమ్మ నీవిటు మెల్ల,మెల్లన వచ్చుచే ♦ మేలుసోఁకు
దయ్యము పట్టి యా♦ధరనున్న లతకూన, లెల్లను తలఁదిప్ప ♦ నేమిజెప్ప
గీ. మారుక్రియ సల్ప నెరవరీ♦మద్విధుండు,మంత్రమేమియుఁ జోఁచక♦మాన్ప్రఁడుండు
పంచమార్భటినిటుజాడు ♦ పైకములకు, నీకు సుఖమెందు లేదిటు♦రాకుపోము.

ఉషాకల్యాణము, ఆ 2 పద్య 91.

గీ. ఒడలు నడుపు నిల్కడ కనఁ♦బడుటలేని, జడునినినుగడుసులవిడి♦స్తవమునింద
పడఁతివడిఁజేసె మంచిదొ ♦ విడిఁది వెడలి, యడవినడుమనునడలిన♦కడిఁదిగాడ్పు.
ఆ. లేఁడివాహనంబు ♦ పేఁడివాఁ డొకపట్టి, వేఁడివాఁడునచివుఁ ♦ డాడి పాము
చేడెమనుమరాలు ♦ బోఁడినీవాడిని, న్గాడి యొగ్గులాడి ♦ వేఁడ నేల. 1011

గణోదయము, ఆ 2 పద్య 37, 38.

సీ. నీవెప్పటికి దుస్స్వ♦భావుండ వౌట నీ, సదనంబు దొలుతఁ బా♦షాణ మయ్యె
నతితరకూరుఁడ ♦ వౌటచేఁ గోమలం,బైన నీయౌవనం♦బడవిఁ గలసెఁ
బరులను బాధించు ♦ పాపకర్ముఁడ వౌట,తాఁచుపాములునిన్నుఁ ♦ దగిలికటచెఁ
గడుఁ బతివ్రతలను ♦ గౌఁగిలించుటఁ జేసి, మేయి లేకనిటువలె ♦ మెలఁగవలసె
గీ. నిన్ని శిక్షలఁ బొందితి ♦ వింక నైన, ధర్మపద్ధతి సమయోచి♦తంబెఱింగి
మెలఁగవలెఁ గానివిరహంపు♦చెలులతోటి,చలముసాధింపఫలమేమి♦మలయపవన.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 3.

గీ. గంధవహనీవు బద్ధకం♦కణుఁడవగుచు, యలక జీవనభంగము ♦ లాచరించి
దిమ్మరుట నేకడాయఁల♦తమ్మిఁ మాలి, యనిలునిగఁజేసె సత్లైన♦నణఁగవకట. 1012

సర్వకామదాపరిణయము, ఆ 2.

చ. జగమున కీవు కీడుఁ గడు◆నల్పుడు వంచును దమ్మిచూలి నా
వ్వగనిను నొక్కమూలఁ బడ◆వైచెను దాన నహంగకున్న నిన్
దగ నెనవంగఁ బాములకు ◆ నాల్కలు రెండొనరించి వానికిన్
జగమున వేయిరోఁడులు మ◆నన్ బ్రదుకిచ్చెను గాదె వయ్యారా. 1014

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 48.

భ్రమరోపాలంభనము.



ఉ. మిమ్ము జయించు మించుగల ◆ మేలినునువ్వెలిగొప్పుచంద్రికే
మమ్ము మనోభవపత్రికట ◆ మార్గణజాలము పాలు జేసి తాఁ
గిమ్మనకేఁగె దానిదరి ◆ కేఁగరు చంపకగంధియంచునో
తుమ్మెదలార మీరిచటఁ ◆ బ్రమత్ఫద రక్కట శౌర్యహీనులై. 1015

చంద్రరేఖావిలాసము. ఆ 2.

సీ. సారెకు ఝుమ్మని ◆ సంగీతములు సేయ, విభవమావలరాజ ◆ సభయుఁగాదు
చెలరేఁగి కదిసి ని ◆ శ్చింతతో వ్రాలంగ, మకరందయుక్తతా ◆ మరలు గావు
జాతివిరోధంబు ◆ సాధింపనుఱుకంగ, మదమెక్కియున్న తు ◆ మ్మెదలు గావు
కైవారములు సేసి ◆ గాల్ నిలుపంగను, వీచీసరస్సుల ◆ నాఁచు గాదు [డు
గీ॥ యాఁడువారలకూటము ◆ లాననములు, నక్షిచికురంబులును గొప్ప ◆ లరయుఁడిపు
డెలియఁజాలక మీరిందుఁ ◆ దిరుగఁదగునె, పదుఁడివేవేగమింక ష ◆ ట్పదములార.

బృందావనవిహారము ఆ 2.

గీ. గమనవిఘ్నమ్ము సేయు నా◆మము వహించి, మధువుఁ ద్రావుచుఁ బలుకపను ◆ మముల [యందు
నమరుచును రెండుమూళ్లపా ◆ దములు కల్గు, నీకు భృంగమ యేకీతి నెగడుఁగరుణ.

భార్గవపురాణము ఆ 6.

ఉ. నా స్నేహితము చేసితివి ♦ ...కతముండఁగ నీవ మాతలల్
ఏమ్ముల గ్రమ్మఁ నాసెవ ♦ తేటి ... వనాటవృత్తియో
తమ్ముల నమ్మ... ♦ ... మొక్కవ్వులఁ జూచినట్టి యే
కొమ్మలనైనఁ బట్టి ... ♦ ...ము ...హరింతువే కదా. 1018

కాళిందిపరిణయము ఆ 3 పద్య 65.

పికాద్యుపాలంభనము.

సీ. పద్మగంధి యటంచుఁ ♦ బదరకుమధుపంబ, చాంపేయనాస యీ ♦ చారుహాస
పల్లవాధరి యంచుఁ ♦ బదరఁబోకు పికంబ, పక్ష్మాబ్దవేణి యీ ♦ వనజపాణి
జ్యోత్స్నేక్షణ యటంచుఁ ♦ జొచ్చిరాకు చకోర, నిటలేనభూషయీ ♦ చటులభాష
తారేశముఖి యంచుఁ ♦ జేరకో హరిణంబ, హరిమధ్యలీల యీ ♦ యధిపబాల
గీ. భ్రమరకస్వర నేత్రద్వ ♦ గ్గాంధనముల, హితుల రటు గానఁ దెల్పితి ♦ మింతెమీరు
కూర్మివిన రేని తిరుగుట ♦ కూఁతలిడుట, ప్రక్కయుండుట యుడుగుట ♦ నుమ్మ
[ఫలము. 1019

ఇందుమతీపరిణయము కు. భూ ఆ 4; పద్య 58.

శా. ఆహా కోకిలలార మాధవుఁడు భా♦గ్యంబిచ్చుటల్ పాంథవీ
రాహంకారలతా ప్రవాళచయము♦క్రాంచదపిసానల్పలీ
లాహారంబులఁ బూనఁ గొమ్మల మనో♦ల్లాసంబునం జేరఁ గే
ళీహాన్ మావుల నెక్కఁగాక భువిలో♦ గేకుల్ (?)విజాత్యున్నతుల్. 1020

కవిరాజమనోరంజనము, ఆ 3.

సీ. మోముఁ జూపక యింత ♦ మోసపుచ్చెద వేర, సోమ శీతలకర♦స్తోమభీమ
మానసంబున నిల్చి ♦ మమ్మ నేఁచెద వేర, మార పుష్కరశరా♦ సారధార
జీవసంబంధన♦ద్భావంబు విడనాడి, వరుస వీచెద వేర ♦ వాయుదేవ
స్వానసఖత్వము మాని ♦ చిలుతసంగతిఁ బూని, వదరి యార్చెదవే మె♦పరభృతంబ

గీ. యనుచు శశిసుమశరానిల(?)ఖ♦గాదిగగన,చరుల నిందించి యావిద్య♦జలజగంధి
కడిమి రాజేంద్రనందను ♦ గవయఁ గోరి, మదనసంగ్రామకౌతుకో♦న్మత్తయగుచు.
చంద్రిదేవోపాఖ్యానము, ఆ 3.

సీ. ఒరులపంచలఁజేరి♦యున్నట్టికోయిలా, యెందుకునీకింత♦యెగిరిపాటు
నిలువఁ జోటునులేక♦నింగిఁ బ్రాకెదుచంద, మామ నీకేల దిరి♦మ్మరితనంబు
చచ్చి చావనివాని♦చాడ్పుననున్నట్టి, మరుఁడ నీకేటికీ♦మండిపాటు
కడిసి కొమ్మలపాల♦ బ్రదుకఁగాంచిన తుమ్మె, దా యేలనీకింత ♦ యదిరిపాటు
గీ. మీకుమునుబోలెనిప్డుమా♦మేలఁటలతోడి, యొక్కమాటనుంటయునుమో♦మోట [మియును
లోనినుబ్బటికయును♦జానుమీఁలు, చూపుపెకారమును గొంత♦చూడవలదె. 1022
రసికజనమనోరంజనము ఆ 4 పద్య 31.

శిశిరోపచారములు.

సీ. స్వర్ణకుంభములకు ♦ వర్ణలేపనముగఁ, జన్నులఁ గుంకుమం ♦ బలఁది యలఁది
వెడపల్లు నలుఁగులు ♦ వొడమయుటగాఁ గన్ను, లెడపక పన్నీటఁ♦దుడిచి తుడిచి
లేఁతతమ్మెదలకు ♦ మేఁతగా విరిదమ్మి, పుష్పాపిడిఁ గురులపైఁ ♦ బోసి పోసి
యనుఁగుఁజుట్టములతో ♦ నాలింగనంబుగాఁ, బదకరంబులఁజిగు♦ళ్లదిమి యదిమి
గీ. కర్పూరపుధూళి మేనిపైఁ ♦ గుప్పి కుప్పి, విపుల కదళీదళంబుల ♦ వీచి వీచి
విరహపరితాపవతియైన♦వెలఁదికపుడు, చెలులు శిశిరోపచారము♦ల్సేయఁజేయ.
కవికర్ణరసాయనము, ఆ 3 పద్య 123.

సీ. జనరాశి యడుసులఁ ♦ జివురాకులంటించి,పాలఁతియూరులనంటి♦పొరలఁబొదివి
కొమ్మచేవోయిచెం♦దమ్ముల హత్తించి, లేమబాహులుమృణా♦ళికలఁజెనఁచి
యతివ గుత్తపుగుబ్బ♦లలరుగుత్తులఁ గూర్చి, కాంత చెక్కులఁజంద్రి♦ఖండములఁచె
కలికి కేల్గిగన్నులు ♦ కలువరేకులఁ గప్పి, లలన పెన్నెఱులవా♦లంబు ముడిచి
గీ. నవనవసుగంధానుబంధసాం♦ద్రములైన, చలువ లెన్నేనిఁ గావించి♦చెలువ చెలులు
వెలఁతకీపనులాభంబు♦నించుమంచు, నిందుముఖిల్క్రనిమజలఁబ్రా♦ర్థించుటయును.
పనచరిత్రము, ఆ 3 పద్య 182.

సీ. కలికి చన్నులమీఁదఁ ♦ గర్పూర మిడుచు జం,బీరఫలభ్రాంతి ♦ బెదరె నొకతె
ప్రకచాళి కుసుమసం♦పెంగడంపెఁ జుట్టుచుఁ, జంచరీకభ్రాంతి ♦ జడిసె నొకతె
యింతికన్నులయందు ♦ హిమజలంబును బ్రమ,సికచాంబుజభ్రాంతి♦వెఱచె నొకతె
చెలి మోవి మధురాంగ♦వ లొసంగుచును మమ,సారపూర్ణభ్రాంతి♦జంకె నొకతె
గీ. యతివ కుచచారు మపనార♦మయ్యె ననుచుఁ, దాప మెచ్చు టకు లీకస♦ద్వ్యస్త్రఘటన
మాని రుపమేయములను ప♦మానములుగ,భ్రమసి ముగ్ధ నఖుల్ తదం♦గములయందు.

కవిరాజమనోరంజనము, ఆ 3.

సీ. మన్మథదైవత ♦ మంత్రోపదేశము లట్లు, నెమ్మేని మీఁదఁ బ♦న్నీరుఁ జిలికి
మరుమిన్నగన్నెల ♦ నెరిపూఁత బూసిన, గతికుచంబుల మంచి ♦ గంధ మలఁది
మనసిజాగ్నిని రవ్వ♦ల్కానఁజేయు చూడ్కి,వీనులలోనఁ గపురంపుఁ♦బలుకు లూఁది
వలరాని తమ్మిమొ♦గ్గ్కలు కొనలెత్తెనా, నడుగుఁదమ్ములఁ జిగు♦ళ్లుంటనొత్తి
గీ. రతిపతిధనుర్గుణాధి దే♦వతల కెల్ల, మొనఁగుపసగల యుపహార♦మొసఁగు లీలఁ
గురులపైఁ దమ్మిపుష్పాది♦విరియఁ జల్లి, విసరఁ దొణఁగిరు సీరస♦ద్వ్యజనములు. 1026

రుక్మిణీకల్యాణము, (జ. వేం.) ఆ 3.

సీ. పదములు పల్లవ♦చ్ఛదములఁ గదియించి, కనులగర్భములు పి♦క్కలను బొదివి
యూరువులఁ గదళికా♦దారువుల్ సోకించి, వీఁపున నరఁటాకు ♦ దాఁపు చేసి
కడుపున వటపత్త్రి♦కంబు నాచ్ఛాదించి, నవమృణాళములు బా♦హువులఁ దార్చి
కుచములు నీరజ♦కుట్మలంబులు చేర్చి, చెక్కుల నద్దముల్ ♦ చక్కఁ గూర్చి
గీ. యోష్ఠయుగమునఁ జిగురాకు ♦ లొగినమర్చి, కన్నులను గల్వరేకుల♦క్కలను బేర్చి
కుంతలస్థలి నాఁచుదా♦రొక్కన నొనర్చి, సిరిశిశిరోపచారముల్ ♦ చేసె నిట్లు 1027

బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 1.

సీ. చేడియ యడుగులఁ ♦ జిగురాకు లుంచిరి, యింతి చన్నులఁ బూవు♦బంతు లిడిరి
పొలఁతి తొడల నంటి ♦ పొరల నంటించిరి, ముగుదపొక్కిటఁ బొన్న♦పూవు నిడిరి
యువిద వాల్గన్నులఁ ♦ దొవరేకు లద్దిరి, చాన కెమ్మోవిఁ బూఁ♦దేనె యిడిరి
తొయ్యలి చేదోయిఁ ♦ దూండ్లను బెనఁచిరి, కొమ్మ కేల్గవ విరి♦దమ్మ లిడిరి
గీ. యతివయడుగులోనగువాని♦కవ్విసాటి,కావొసరియానొయనిచూచు♦కగణీశఁలున
చెలులు కావించి రొక్కటఁ♦జలువ పనులు, వానివానిని బోలిన ♦ వాని గూర్చి.

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 20.

వివాహము.

—:o:—

సీ. భక్తి ప్రదక్షిణ ♦ ప్రక్రియంబులఁ జేసి, రాజసుతుఁ డెకి న ♦ సనంబు
నంశుకగ్రంథిక ♦ ల్యాణక్రియాచారి, మాచరించిరి మంద ♦ హాస మెసఁగ
నజ్జైత్రి చూచిరి ♦ యాకాశమండలా, స్థానరత్నంబు నా ♦ త్రానహాదిఁ
త్రైలోక్యపతి దేవ ♦ తా ఫాలతిలకంబు, వివిరి యరుంధతీ ♦ దేవిఁ గనిరి
గీ. బ్రాహ్మణోత్తమపుణ్యాహ ♦ చంద్రవర్య, మంగళాశీర్వాదోయుక్త ♦ మహిమ శోభ
నాక్షతారోపణంబుల ♦ నాదరించి, రంబుజాక్షియు నిషధదే ♦ శాధిపతియు. 1029

శృంగారనైషధము ఆ 8: పద్య 101.

శా. కట్టెన్ శృంగళసూత్రిమున్ శరధిజం ♦ కీర్తిలకుం బోమ్మలం
గట్టెం జాలెడు కంఠపీఠినిఖిల ♦ దామ్యభక్త శ్రోణద్యుతుల్
దట్టంబై నఖకోరకోత్కరము త ♦ న్నైవేయహైమస్ఫుర
త్పట్టస్థాపిత పద్మరాగముల పం ♦ తంబుల్లోడంబింపఁగాన్. 1030

మనుచరిత్రము ఆ 5; పద్య 88.

ఉ. లేజవరాలి పాణియుగ ♦ శ్రీపరిరంభణహాటకోద్భవ
ల్లాజచయంబు భావినిఖి ♦ లక్రతుభుక్తి నిమంత్రణాక్షత
శ్రీజనకంబు గాఁగ ముని ♦ చెన్ శిఖి నా శిఖియుం బ్రసన్నుఁడై
యాజితచిత్తభూరతుల ♦ కారతులిచ్చెఁ బ్రదక్షిణార్చులన్. 1031
మ. జనకోత్సంగనివాసవాసననో రా ♦ జన్యాస్తహస్తాభిమ
ర్శనసౌఖ్యామృతపారవశ్యమున నో ♦ నైఁ జెన్ శిలారోహణం
బని సాధ్వీలోగమం బ్రియాంఘ్రిసనైక ♦ స్త్రిత్తించె భూజానిత
ద్ఘనభాగ్యంబు ఝుళంఝుళత్కటకర ♦ త్నంబుల్ ప్రశంసింపఁగన్. 1032
చ. సిరులు ఫలింపదంపతులు ♦ చెంతనరుంధతిఁ జూచుచోఁ బర
స్పరనయనాంచలముల్ గదియ ♦ బాలిక చూపులు పక్ష్మనిష్పత
త్పరమసతీజలాజ్ఞముల ♦ నై భవదీయసువాసినీత్వనై
ఖరిఁ గరుణింపుమంచు నర ♦ గిల్వలఁ బూజలు సల్పెనో యనన్. 1033

వసుచరిత్రము ఆ 6; పద్య 31, 32, 33.

ఉ. బంగరుపెండ్లిపీఁట మహి ♦ పాలశిఖామణి సంవసింప శే
షాంగదసన్నిభుండు సుర ♦ ఖాస్త్రపుఁ దాత్మనఘాటి సచ్చిరా

లం గరమొప్ప నిద్దపుఁ గ ♦ ళంతిజలంబులు వంప భక్తి లీ
లం గడిగెన్ దదంఘ్రియుగ ♦ ళంబు గళత్త్రమదాశ్రుపూరుఁడై. 1034

సుదక్షిణాపరిణయము ఆ 5 పద్య 153

ఉ. కాంతయుఁ గాంతుఁడుం గనక ♦ కంకణనిక్వణముల్ చెలంగ నే
త్రాంతముల న్నవీనవర ♦ హాసరుచుల్ నవలెత్త హర్షసం
క్రాంతమనఃప్రసక్తిఁ దలఁ ♦ బ్రాలుఁ బరస్పరమౌళివీథులం
గంతుని కీలుబొమ్మలనఁ ♦ గా ఘటియించిరి దోయిలింపుచున్. 1035

సుదక్షిణాపరిణయము ఆ 5 పద్య 160.

గీ. హైమచూర్ణమునిభభూ ♦ పాలుచూడ్కి, తారసిలిపెనఁగఁ దెరమ ♦ ధ్వస్తమగుచు
గడిసిపాయంగఁ ద్రోచె ని ♦ ష్కపటవృత్తి, వెలయుగుణశాలియున్నచోఁ ♦ గలహ
[మగునె. 1036

క. జనపతి భీమజకంఠం, బున మంగళసూత్రమపుడు ♦ పొందుగఁ గట్టెన్
మనసిజుని గెల్చి తత్పుర, మున నిల్పెడు తోరణంబు ♦ మురువుదలిర్పన్. 1037

క. వనజాక్షి వికచకచమునఁ, దనదోసిలిముత్తియములు ♦ ధరణీపుఁ డిడినం
గనుపట్టె నవియు జాఱుచు, ఘనగర్భమువలనవెడలు ♦ కరక లనంగన్. 1038

క దమయంతియుఁ బతిశిరమున, నమరఁగ నిడినట్టి ముత్తి ♦ యంబులు రాలెం
బ్రిమదమున నియతిరతియా, సుమశరుశిరమునను నిడిన ♦ సుమము లనంగన్.

షట్చక్రవర్తిచరిత్రము ఆ 5 పద్య 66, 67, 68, 69.

సీ. కులదేవతను దెచ్చి ♦ నిలిపిరి మాణిక్య, చకచకల్ గల పెండ్లి చవికె దండ
నైరేని గొనివచ్చి ♦ రైదువల్ పాటలు, పాడుచు శుభవేళ ♦ వేడుకలరఁ
బులుగడిగిన ముత్తె ♦ ములు బాసికంబులు, సరవిఁ గట్టిరి నేర్పు ♦ సంఘటిల్లఁ
దలఁబ్రాల కేర్చి ము ♦ క్తామణుల్ నించిరి, పసిఁడిపళ్ళెముల సం ♦ భ్రమము మీఱఁ
గీ. బణవశంఖభేరీమామికా ♦ పటహకాహ, ళారవంబులు నెఱపిరి ♦ భోరు కలఁగ
సకలవినియోగములజనుల్ ♦ సకులె గాఁగ, నంతిపురమున నుత్సవం ♦ బయ్యె నపుడు.

విజయవిలాసము ఆ 3 పద్య 94.

సీ. యుగములై చని పెద్ద ♦ లగుచుండి రెల్లరఁ, బ్రియవాక్యరచనచేఁ ♦ బిలుచువారు
హేమక్రియాసాధ ♦ నోచితద్రవ్యసం, పాదనవ్యగ్రతఁ ♦ బరగువారు
నస్థాన నుమపల్ల ♦ వాది తోరణములు, తీవి నెల్లెడలఁ గ ♦ ట్టించువారు
కన్యామణికి నలం ♦ కారంబునకు నెంత, యాలస్య మగునంచు ♦ నడుగువారు

గీ. నింక నెడలేదు సుముహూర్త ♦ మింపు మీఱెఁ, దనయఁ బిలిపింపుఁడని ధరా ♦ ధ
[వునితోడఁ
జతురత వచించువారలై ♦ సందడించిరి, కుశలరాజపురోహితు ♦ క్షోణిసురులు.

సీ. రత్నోపలఖచిత నీ ♦ రాజనపాత్రింబు, లాయితంబులు గాఁగఁ ♦ జేయువారు
కళ్యాణవేదిపై ♦ ఘనవృత్తిఁ గ్రొత్తము, త్రైపురంగవల్లికల్ ♦ దీర్చువారు
సరసమంగళగీత ♦ చాతురిఁ బ్రకటింపఁ, దలఁచి యన్యోన్యంబుఁ ♦ బిలుచువారు
రత్నభూషితయైన ♦ రాజేంద్రకన్యకఁ, గాంచి దీవనలఁ గా ♦ వించువారు

గీ. మంగళద్రవ్యపాణులై ♦ మసలువారు, పూర్ణకుంభంబులు ధరించి ♦ పొలుచువారు
నగుచు వేల్లితవిద్యుల్ల ♦ తాంకురముల, చెలువుఁ బూని సువాసినుల్ ♦ మెలఁగి రపుడు.

ఉ. క్షోణిసురుండు చెప్ప నృప ♦ సూనుఁడు మున్ను ననేకరూపక
ళ్యాణగుణాప్తిచే నలరు ♦ నంగనకింతమువన్ నవీనక
ల్యాణగుణంబుఁ గూర్ప మది ♦ నబ్బురపున్ బ్రమదంబు గాంచెఁ బూఁ
బోణి పిఱియోపలక్షము ల ♦ పూర్వవిలాసకళాసమగ్రముల్. 1043

సీమంతినీకల్యాణము ఆ 3.

సీ. భవ్యనీరాజన ♦ పాత్రసంగతలైన, సతు లుదంచితతటి ♦ ల్లతలు గాఁగ
లలనామనోజ్ఞమం ♦ గళగీతనాదముల్, బర్హికేకారవా ♦ ర్భటులు గాఁగ
సూతమాగధజన ♦ స్తుతిఘుమంఘుమలును, స్తనితవారిధరగ ♦ ర్జితములు గాఁగ
సర్వాంగనల్ వెద ♦ చల్లుపుష్పలజల్లు, సముదితాసారవ ♦ ర్షంబు గాఁగ

గీ. వర్ణనము సేయఁ దగు నవ్వి ♦ వాహవేళ, నవ్వు డపగతదుర్దినం ♦ బైనయట్టి
ఘనఘనాగమసమయంబు ♦ ననుకరించె, జూపజనులను బ్రేమోద ♦ స్ఫూర్తి యొదవ.

ధరాత్మజాపరిణయము. ఆ 4; పద్య 48.

ఉ. వచ్చి పసిండిజాళిగల ♦ వారి యొసఁగెన్ క్షోణీశురాణి లో
మెచ్చుచు నల్లుఁబాదములు ♦ మేలిమిపళ్లెమునం గడంగి దాఁ
గ్రచ్చఱ ధారఁబోసెఁ దన ♦ కన్నియ నొచ్చములేని వన్నియన్
నిచ్చలు హెచ్చువాద్యముల ♦ నింగి బోరంబోరి బూరటిల్లఁగాన్. 1045

గీ. వెలయ విధ్యుక్తముగ నొంగ ♦ శ్రేష్ఠకాంతల, నాఁకబలిపాన్పుకట్నముల్ ♦ నవ్యమిథున
వీటికలు సెమ్ముకమ్ములు ♦ ఒసఁగఁబోవ, నప్పగింతలు కట్నంబు ♦ లైనపిదప. 1046

ఓఘవతీపరిణయము ఆ 3 పద్య 236, 242.

సీ. లోలాళిసంవ్యాప్తి ♦ బాలాతపవ్యాప్తి, సత్ప్రమాపాదాంబు ♦ జములకిడిరి
తతమృగాంకవిభూతి ♦ నుతిచంద్రకాభాతి, వజపి రరుంధతీ ♦ వదనశశికి

విమలస్నానసక్తి ♦ నమలార్ఘ్యసంపత్తి, నడరించిరిసతీక ♦ రాక్షతలకు
కుసుమాంజలివ్యక్తి.♦ వసుమార్ఘ్యసంసక్తి, నడపిరి భగవంతు ♦ నను ధాత్రివునకు
గీ. మొక్కి కని వల్వ గట్టి కే♦ల్మోడ్చికచకి, రీటరుచిద్యుక్కవలపుండ♦రీకగోచి
ధవళవసనాంచలస్ఫుర ♦ దచ్ఛనిభ న, ఖాంగుళీయకదీధితి ♦ నతిప పతియు.
ఇందుమతీపరిణయము మ॥ నృ॥ ఆ 6 పద్య 56.

శా. దైవజ్ఞుల్ పరియంగఁ జొచ్చి సుముహూ♦ర్తం బిప్పుడే యంచు మే
ఘావైశద్యమెలర్పఁ దెల్పఁగఁ బురో♦ధశ్శ్రేణిలగ్నాష్టక
వ్యావృత్తిం గుడజీరకంబులు శిరో♦భాగాంతరన్యస్తముల్
గావించెన్ వెస నవ్వధూవరులచేఁ♦గళ్యాణసంసిద్ధిగన్. 1048
సీ. పౌఁదలపైనుంచి♦నప్పుడు జీమూత, జాతజాతఖ్యాతి♦సంగ్రహించి
వేణీధరమునుండి♦వెలువడుచున్నప్పు, డహిసంభవత్వంబు♦రహివహించి
కనుఁబెప్పలందుండి♦యనువొప్ప జాఱుచో, మత్స్యసంభూతసం♦పదవహించి
గళసమీపమునుండి♦గళితంబులగుతఱి, శంఖోద్భవఖ్యాతి♦సంతరించి
గీ. వరుఁడు దోయిళ్ళఁ గీలించి♦వడిగ నించు, సేసముత్తెంబు లత్తన్వి♦శిరము నందు
గ్రిమ మెలర్పఁగ జన్మదే♦శములనుండి, యప్పుడప్పుడు వెలువడు♦చొప్పుదోఁచె.
రామరాయవిలాసము ఆ 3 పద్య 166, 168.

సీ. ఒకచెంత భూమీసు♦ గోత్రమాశీరావ, మొకపొంత మంగళా♦ష్టకవిరావ
మొకయోర నర్తకీ♦నికరనాట్యార్భటి, యొకమేర శాస్త్రిశా♦స్త్రోదితంబు
లొకత్రోవ వివిధ నా♦టకకథావైభవం, బొకకేళివభవుకవా♦దకనినాద
మొకచోట వరయాచ♦నకయాచనాఘోష, మొకబాటఁబౌరోధగా♦యక సుగాన
గీ. మొక్కెడఁ గవీంద్రకవితాప్ర♦యోగగరిమ, మొక్కదెసవందిమాగధా♦ద్యుత్సవ
[నంబు
లటులవైవాహికోత్సవం♦బఖిలజనుల, కనుపమానందమునుగూర్చె♦నతిశయముగ.
భరతాభ్యుదయము ఆ 4; పద్య 113.

క. మదిలోపలఁగలకూరిమి, నిశ్శేఁ[illegible]చేయియగుదు♦నిదియేనగుదున్
వదలకకనుఁదనుక్రియ వా, రొదుఁగక తలఁబ్రాలుపోసి♦రొండొరులపయిన్. 1051
రసికజనమనోరంజనము ఆ 4; పద్య 97.

వివాహాలంకృతి

—:0:—

సీ. యావకద్రవమున♦నరుణాంఘ్రినఖపంక్తి, లక్ష్యక్తములు సేసె♦నతివ యోర్తు
నయకలవేళ్ళ మ♦ట్టియలుఁ బిల్లాండ్లిడి, పాయవట్టముఁ జుట్టెఁ♦ బైనొకర్తు
నెఱికపట్టె పసిండి♦నీటి వ్రాతచెఱంగు, వలిపట్టు రహిఁ గట్టె♦వెలది యోర్తు
కటిసీమఁ గనకమే♦ఖలఁ జేర్చె నారహా, రములు గీలించెఁ గం♦ఠమున నోర్తు
గీ. కటకములు హస్తసరములం♦గదములంగు, ళీయకములును బాహువ♦ల్లికల వేళ్ళ
నిలిపి తాటంకనాసామ♦ణుల నమర్చె, చౌనిపై సీమంతవీథిఁ జే♦ర్చెఁ గొక్కయోర్తు.

ఆముక్తమాల్యద ఆ 6; పద్య 128.

సీ. అంబరం బొకభామ♦యతివకుఁ గట్టె బ, యోధరాకారని♦రోధకముగ
నంజనం బొకలేమ♦ మంజువాణికిఁ దీర్చె, ఘనసువర్ణప్రభల్♦గనుపడంగఁ
దిలకంబు నొకయింతి♦ చెలికిఁ గస్తురి దిద్దెఁ, గనుగొన సుమనఃప్ర♦కార మమరఁ
గుంకుమగంధంబు♦ కొమ్మ యోర్తు ఘటించె,వనితకు హృదయరం♦జనముగాఁగఁ
గీ. గాంత యొకరామ కుచసీమ♦గంధసారిఁ, గలితగోరోచనాచిత్ర♦కములు నిలిపె
నొక సరోరుహగంధి యా♦యుత్పలాక్షి, చరణతలముల లాక్షార♦సంబు నించె.
ఆ. మెలఁత యోర్తు నేర్పు♦మెఱయంగ సంపెంగ,విరులు దఱిమి తరుణి♦కురులు ముడిచె
నప్పు డొప్పెఁ గొప్పు♦గొప్పదై తనలోన, మెఱుపులుంచుకొన్న♦మేఘమనఁగ.

విక్రమార్కచరిత్రము, ఆ 5 పద్య 37, 38.

సీ. మదనుని మోహినీ♦మానినీమణి యొకర్తె, జూడికొక్కతె వేడ్క♦సొంపు లెసఁగ
నాగగంధసౌరభ♦మొక్కరితె యలందె, యొసఁగెఁ గనకాంగి♦యొకతె దొడవు
పూఁబోఁడి యొకతె కొ♦ప్పునఁ జుట్టె యొకవధూ,తిలకంబు బలుమరు♦దిద్ది తీర్చె
యొక్కతె మాక్షికవంత♦యొరపు గాఁ దపిలించి,ముకురాస్య యొక్కతె♦ముందు నిలిపి
గీ. పెండ్లికూతును జేయు సం♦ప్రీతి దోఁప, గరిత యొకరితె నికొర్కె♦తరువు గొరత
పడని యొనగొని గొనకొని♦పల్లవించి,యిపుడు ఫలియించెనని పల్కె♦యింపుఁ గూర్చె.

ఓఘవతీపరిణయము, ఆ 3 పద్య 217.

———

వివాహగృహము.

సీ. హేమవేదండక◆ర్ణానిలస్ఫాలన, విలసితభ్రూవల్లి ◆ వెల్లనముగఁ
కోరకమాలికా◆హీరాంకురచ్ఛాయ, వెలఁది లేఁజిఱునవ్వు ◆ మొలక గాఁగఁ
బ్రోవి రంభాస్తంభ◆ముల పొనుటాకులు, లలిఁబచ్చపట్టుచే◆లంబుగాఁగ
వీతెంచు మృదువేణు ◆ వీణానినాదంబు, కలికి తియ్యనినున్న◆పలుకుగాఁగఁ
గీ. పేరఁటాండ్రురు హస్తకం◆కేరుహములఁ, బూఁచి యెత్తినకనకంపుఁ◆బూజగుండె
లున్నతస్తనములుగాఁగ◆నొప్పుమిగిలెఁ, దరుణియనుబోలె నృపగృహ◆ద్వారభూమి.

శృంగారనైషధము, ఆ 6 పద్య 82.

సీ. సకుతర్రిములతోడ ◆ నభమునుహాక్తికా, వలులతోఁ గొప్ప పం◆దిలి దనర్చఁ
దరణిచంద్రములు వి◆తానంబులై తగ, నరుణసితవితాన ◆ వరములొప్ప
భవమిత్రుఁ డంపెనో◆నవనిఘు అన ధన, వాత్రిమ్మృతో గృహ◆రాజి వెలయ
నంబుధిజేశద ◆ యాంకురములునాఁగ, పల్లవతోరణ ◆ వల్లులమర
గీ. భూతలస్వర్గవాద్యము◆ల్ఖాలిమీఱ, నొక్కచో మ్రోసె ననఁగను◆ఢక్కమురజ
భేరికాదులు మ్రోయఁగా◆భూరమణుఁడు, (దనర?) గావించెనంతట◆సురలు మెచ్చ.

భార్గవపురాణము, ఆ 4.

వివాహమండపము.

సీ. పల్లవతోర్వశ్లి ◆ పల్లవమిశ్రిల, చారుపల్లవరత్న◆తోరణంబు
అసదృశకుంకుమ◆రసలిప్తతలపరి, వశితముక్తారంగ ◆ వల్లికంబు
ఫలపుష్పసక్తి జ◆ప్రాలంబమాలికో, దారవిచిత్రవి◆తానకంబు
రమణీయమంగళ ◆ ద్రవ్యకాంచనపాత్రి, కాకారపుణ్యాంగ◆నాకరంబు
గీ. విశదవేదఘోషాపూర్ణ ◆ విప్రగణము, దీప్తమణికాంతికల్పిత ◆ దీపచయము
నగుచుఁ బరిణయమండప ◆ మమరి యుండ, రాజ్ఞిపను పున రాజును◆రాజనుతయు.

కేయూరబాహుచరిత్రము, ఆ 4 పద్య 183.

ఉద్వాహయాత్ర.

సీ. పట్టపుఁడు కొన్ని♦పాండురవస్త్రముల్, కటిక చీఁకటి నిండఁ♦గ్రమ్మ కొన్ని
వీవకుఁడు కొన్ని♦వింజామరలు వాత్య, లదరి యూత్రిసుసంత♦ రాయ మయ్యె
మఱిలింపుఁడీ కొన్ని ♦ తరుల సాంద్రీకృతా, నేకదానప్రకరంబు ♦ లీఁత లయ్యె
మాటునేయుఁడి కొన్ని♦మకరతాలంకృతుల్, తెరువెల్ల వవనం♦దేహమయ్యె
గీ. నంచుఁ గంచుకినిచయంబు ♦ లాడనాడ, గణన యిడరాని రాజన్య♦గణముగదలె
వింధ్యసేనవసుంధరా♦ధీశతనయ, పరిణయాలోకనైకత♦త్పరతఁ గాంచి. 1059
సీ. బిరుదుటెక్కెములు గ్రి♦క్కిఱిసి చుక్కలచాలు, రాలునో యంచు సం♦భ్రమముఁ గాంచి
పుణ్యాంగనాగీత♦ములచేవ నిల వోయ, మఱచునో ఘనీయంద♦మది దలంచి
బహుభారమొకవోటఁ ♦ బడఁగ భూతలమెల్ల, నొఱఁగునో యనియాత్మ♦నూహసేసి
నమితవాద్యముల నా♦శాంతదంతిశ్రేణి, కలఁగునో యంచుఁ బ♦క్కమువహించి
గీ. వందిబృందంబు నుతిపరా♦వంబుచేత, వజ్రభృచ్చిత్త మదరునో♦యంచు నెంచు
శ్రీకరచరిత్రుఁడగు వింధ్య♦సేన పుత్త్రి, పరిణయోత్సవమున కేఁగు♦బహుజనంబు.

సీమంతినీకళ్యాణము, ఆ 3.

సీ. రమ్యపయోరాశి ♦ రంగదుత్తుంగ తరంగముల్ పోలు తు♦రంగచయము
బలిమిగా టెక్కెలు♦గల నాఁటికొండల, తండముల్ పోలు వే♦దండతతులు
శారదసముదగ్ర♦సారనీరదమున, బృందంబుఁ బోలిన♦స్యందనములు
వెలివెల్లి విరిసిన ♦ బలుపాలవెల్లి నాఁ, బాండుపట్టాంబర ♦ భటగణంబు
గీ. వడువ చుక్కలు భూమిపైఁ ♦ గడలు కొనిన, భంగిఁ గరదీపికాకదం♦బంబు సెలఁగ
మేటి వారవిలాసినీ ♦ కోటు లమర, దశరథుఁడు పెండ్లి కవ్వేళఁ♦దరలి వచ్చె.

నరసభూపాలరాజీయము, ఆ 1.

కాంత.

సీ. హాసచంద్రికలతో ♦ నసఁగె వెన్నెలగోడు, దాళిందు ముత్యాల ♦ పాళ్ల తోడ
భూరికాఠిన్యవ♦త్కోరుహ ప్రతిభటు, కరినారికేళ ఫ♦లముల తోడ

జేజా సౌరభ్యంబు ♦ మోహరింపఁగఁ జాలు, బహువిధ పుష్పసం♦పదల తోడ
పసిఁడి నిబిడదరా♦పణ్యవిశేషంబు, రవణించు క్రముకఖం♦డముల తోడఁ
గీ. కెమ్ముగమి ధాళధళ్యంబు ♦ నుక్కలించు, లలితసితనాగవల్లీద♦ళముల తోడఁ
గ్రొంత ధరియించి శుభగాన♦కలకలంబు, లడరఁ గాంతలుచనుచుండి♦రగ్రభూమి.
సుదక్షిణాపరిణయము, ఆ 5 పద్య 148.

అరణము.

—:0:—

ఉ. సంకుమదంబుఁ గ♦స్తురియుఁ జాదుఁబటీరము గప్పురంబునుం
గుంకుమపువ్వునుం బునుఁగు ♦ గొజ్జఁగినీరు ననేక భారముల్
కంకణ కంఠికాకటక ♦ కాంచిముఖాభరణవ్రజంబుతోఁ
గొంకక తోడఁబుట్టువులు ♦ గూరిమి చెల్లెలి కిచ్చి రిద్దఱున్. 1063
సీ. కదళికావంచక♦క్రముకపాటలచూత, కంకేళివాటికా ♦ సంకులములు
అక్షీణబహుళపుం♦డ్రేక్షురాజాన్నాది, భూరిసస్యసమృద్ధి ♦ భూషణములు
కమలనీలాంభోజ ♦ కహ్లారకుముదాఢ్య, శుంభత్తటాకోప ♦ శోభితములు
వివిధాపణస్థలీ♦విన్యస్తరత్నాది, బహుపదార్థవ్రాత♦బంధురములు
గీ. గ్రామములునూఱుశ్రీదకై శి♦కంబులోనఁ, బసపుకిచ్చిరి భీమభూ♦పాలసుతులు
దండ్రియాజ్ఞసహోదర♦ధర్మమొప్ప,ననుఁగుసయిదోడుదమయంతి♦ననుపునపుడు.
శృంగారనైషధము, ఆ 7 పద్య 11, 12.
సీ. అరదముల్ ద్విరదముల్ ♦ హరులు గ్రామంబులు, భద్రపీఠంబులు ♦ పల్లకీలు
నాందోళికలును చి♦త్రాంబరంబులు మణి, పాదుక ల్సురటులు ♦ పట్టుదిండ్లు
పకిసెలపాన్పులు ♦ జవ్వాజి పిల్లులు, కస్తూరి మెకములు ♦ కప్పురంపుఁ
బన్నీటిచెంబులు ♦ బంగరు తంబురల్, సకలభూషణములు ♦ సర్వములును
గీ. దాసదాసీజనంబులు ♦ తక్కుఁగల్గు, వస్తువుల్ పుత్త్రికలకును ♦ వరుసతోడ
నరణముగ నిచ్చి సుఖముండుఁ♦డనుచు దక్షుఁ,డబ్జవీడ్కొని భార్యతో♦నరిగెనపుడు.
తారాశశాంకవిజయము, ఆ 5 పద్య 145.

కేళీగృహము.

—:o:—

సీ. బందీకృతాన్యరా♦డ్భవనలక్ష్మీపురం, బరలునిట్టూరుపుల్ ♦ వఱపు కరణిఁ
బుంజీకృతస్నేహ♦భూరిమోహనశక్తి, ననురాగకళికలఁ ♦ దెనఁచు కరణి
నంగీకృతాంగపై♦త్రాధిదేవతలాత్మ, సుమనోరుమచ్చంబు ♦ చూపు కరణిఁ
బ్రకటీకృతానంత ♦ రతిమూర్తులులతాంత, శరశాస్త్రసంచికల్ ♦ సాఁచు కరణి
గీ. యంత్రపాంచాలికలుగొన్ని♦యగురుధూప, వితతివెదలింపఁగొన్నిదీ♦వియలుదాల్పఁ
గొన్ని!విరిపీవనలువీవఁ♦గొన్ని పనిచి, తనరుఁ గేళాకులాననగసంస్థసము లెసఁగ.

వసుచరిత్రము, ఆ 6 పద్య 73.

సీ. పటుకీరశారికా ♦ పాఠ్యమానక,శాస్త్రసౌష్ఠవాలంకృతంబు
నాయాతియాతవా♦తాహతవల్లకీ, సంగీత భంగీత♦రంగితంబు
స్వర్ణకుడ్యవిచిత్ర ♦ చతురశీతివిభేద, బంధనిబంధన ♦ బంధురంబు
శుంభన్మణీమయ♦స్తంభసంభవభవ్య, దీప్తప్రదీప్తికా ♦ దీపితంబు
గీ. కలిత ఘనసార ఘనసార ♦ గంధసార, ఘుసృణ మృగమదపంకసం♦కుమదముఖ్య
సురత సముచిత వస్తుభా♦సురముసైన, కేళిగేహంబుఁ జేరె భూ♦పాల వరుఁడు.

ఏట్ప్రకప్రవర్తి చరిత్రము, ఆ 5 పద్య 98.

సీ. మరునిగెల్పులకథా ♦ మహిమంబు విలసిల్లు, నొఅపుజత్తరుకేవి ♦ నుల్లసిల్లు
వీనుల కమృతంపు ♦ సోనలై వర్తిల్లు, శారికాముఖసూక్తి ♦ సందడిల్లు
కస్తూరి కాదిసు♦వస్తులఁబ్రభవిల్లు, పరిమళమ్ములజోకఁ ♦ బరిఢవిల్లుఁ
జెప్పఁ జూపఁగ రాని ♦ సింగారము ఘటిల్లు, పెక్కు శయ్యలసొంపు♦పిక్కటిల్లు
గీ. వింత హరువుల పనులచే ♦ విస్తరిల్లు, దివ్య మాణిక్య కాంతులఁ ♦ దేజరిల్లు
నందములకెల్ల నందమై ♦ యతిశయిల్లు, పాపజవరాలి బంగారుఁ ♦ బడకటిల్లు.

విజయవిలాసము, ఆ 1 పద్య 187.

సీ. పవనసంగతిరాగ ♦ పద్ధతిఁదమితాను, యొగిఁబల్కు వీణె లొ♦క్కొక్కచోట
మలయానిలాంకురా ♦ వలులు పైకొని వీచు, సురవీజనంబు లొ♦క్కొక్కచోట
కరదీపికలఁ బూని ♦ కదిసి వెంబడిఁజాగె,యొప్పుకీల్ప్రతిమలొ♦క్కొక్కచోట
సంతతార్థవరత్న♦చయకీలితములైన, యున్నతాసనము లొ♦క్కొక్కచోటఁ!

గీ. నొక్కచోటఁ దోమతెరమంచ♦ మొక్కచోట, నారపుటుయ్యాలమంచము♦లొక్కచోట
ఏలుగుసకినలమంచముల్ ♦ గలిగితనరు, తద్విలాసంబుఁ గనిప్రమోదమునఁ బొంగె.
నలచరిత్రము, (సిరి-ధ) అ 5 పద్య 5.

సీ. కెలఁకుల గుజరాతి ♦ కెంపుజంత్రపుబొమ్మ,లలఁతిపాయించు మ♦ద్దెలలరవళి
కేరలి కుందనపుఁ బం♦జరము వెల్వడి చిల్క, లొయ్యన సూక్తాదు♦లుగ్గడింప
నెడనెడ గొరవంక ♦ లిపురుఁగైదువుజోదు, బిరుదుపక్కాణించి ♦ పేరువార
లయఁ దప్పకుండ మె♦ల్లనె సోగపురివిచ్చి, నెమ్మిబోదలు పేర♦ణమ్ముఁద్రొక్క
గీ. వానిఁ గనిమింట పెఱయంచ♦వదనముంచ, జానిజిగిజక్కవలుప్రమో♦దంబుగాంచె
నందులఁ జకోరి వెతఁబడి ♦ యుండ నవ్వు, తావహంబగు కేళిగృ♦హాంతరమున. 1070
చంద్రాంగదచరిత్రము, అ 6 పద్య 131.

సీ. ఘనతర స్తంభసం♦ఘటితమాణిక్యముల్, దీప్తదీపావళీ♦స్థితి వెలుంగ
వాతాయనాయాత ♦ వాతపోతంబులు, చామరవిక్షేప♦సౌఖ్య మొసఁగ
నపరంజి మెఱుఁగుని♦ద్దపుఁ గీలుబొమ్మలు, పరిచారికలరీతిఁ ♦ బనులు సేయ
ముత్యాలపంజరం♦బులఁ గీరశారికల్, శృంగారకథలు వ♦చింపు చుండ
గీ. వజ్రసోపాననీలక♦వాటచంద్రి, కాంతకుట్టిమమరకత♦ఖచితకుడ్య
పుష్యరాగవితర్దికా♦స్ఫూర్తినధిక, సుందరంబైన కేళికా♦మందిరమున. 1071
కవిరాజమనోరంజనము, ఆ 5.

సీ. రతిఁ జొక్కి కేళిని♦రమణిగుబ్బలమీఁద, వ్రాలిన వలరాచ♦వాని సొగసు
కినిసికీల్జడను గొ♦ట్టిన రోహిణికి మ్రొక్కి, మమతఁ జూపెడి చంద♦మామవలపు
పౌరుషంబున మించి ♦ పౌలోమి నెడ నుంచి, యలరెడు వేల్పురా♦యని విలాస
మధరంబుఁ గ్రోలని♦మ్మనిరంభచుబుకంబుఁ, బట్టివేఁడుధనేంద్రు♦పట్టిహాయలు
గీ. కలయ వ్రాసిన కళుకుగో♦డలమెఱుంగు, మేలుముత్యంపుఁదలుపులఁ♦బూలచందు
వాతెగలు ధూపధూమంబు♦వలపు లుదెరి, గిండ్లుమొదలుగఁగలకేళి♦గృహమునందు.
ఉత్తరరామాయణము, ఆ 6 పద్య 159.

సీ. వెలయుటాకులుదీర్చు ♦ నిలువుటద్దంబులు, జలతారుపనివింత ♦ చందువలను
వింతచిత్తరువుల ♦ విలసిల్లుసకినెల, నలరెడు తూఁగుటు♦య్యాలలహంస
తూలికాతల్పముల్ ♦ కీలుబటుతలాడ, లలకప్పుదుప్పటు ♦ లలరు తెరలు
కపురంపునురటులు ♦ గంధంపుఁ జిప్పలు పరిమళ పేటులు ♦ పైఁడిగద్దె
గీ. సొగసుటడపంబు ముత్యపు♦సున్నగుడుక, తమ్మపడిగంబుచేదివ్వె♦బొమ్మసలిల
కళసములుపాదుకలు గల్గి ♦ వెలయుకేళి,మందిరంబులుమఱియును♦బొందుపఱచి.
కిరాతార్జునీయము, ఆ 3 పద్య 148.

సీ. పగడాలకంబాల ♦ పసిఁడిబోదెలభిత్తుల, సఘనసౌదామనీ♦సౌరు జేరఁ
జవుకట్లు దీర్చిన ప్రముఖ♦చ్ఛాయరత్ననిబద్ధ, ధరధర్మపాత్రీపుం♦దగతి గదురఁ
గెంపులపలకల♦స్ఫురదిందు ఘాపలవేది, వెండిపళ్ళెపుదివ్వె ♦ విధము దోఁప
మరకతద్వారోప్త ♦ మకరాలతలుపుల, నిలువుటద్దపుజపా♦పాలుపుఁ దెలుఁప
గీ. నలినరాగపుబొమిడికం♦బుల మెఱుంగు, లలితవైడూర్యసోపాన♦ముల మహాస
రోంబురక్తాబ్జముకుళపు♦హరువు నెఱప,హావణిఁబెంపొందుశయ్యాగృ♦హంబునందు.
రామచంద్రోపాఖ్యానము, (వా. వేం.) ఆ 4 పద్య 114.


సీ. మంజులస్తంభాగ్రి♦రంజితమాణిక్య, కాంతులు దీపాధి♦కత భజింప
శృంగారమైన మె♦ఱుంగుబంగరుకీలు, బొమ్మలు కొమ్మల ♦ పోల్కిఁ దనర
సోరణగండ్లను ♦ సోఁకెడు తెమ్మెరల్, చామరవిక్షేప ♦ సరణి వెలయఁ
బోలుపొందపంజర♦ములఁజిల్క పల్కులు, శృంగారగాథలై♦చెన్ను మీఱఁ
గీ. బద్మరాగపరివాళ సో♦పానసీల, మణికవాట ప్రథితవజ్రి ♦ మహితకుడ్య
మరకతాంచితవేదికా♦స్ఫురణ నమరు, చారుతరమైన కేళికా ♦ సౌధమునను.
వల్లవీవల్లవోల్లాసము, ఆ 3 పద్య 187.

సీ. పగడంపుఁగోడుల ♦ పంజిరిపట్టెమం,చము దోమతెర పేము ♦ చక్కిపలక
తాంబూలసామగ్రి ♦ తమచేతిపళ్ళెరం,బుల నిడు రతనంపు ♦ బొమ్మలఁగని
హంసతూలపుశయ్య ♦ యందిమరిచినగ,లీబులూడిచినబా♦లీసులొద్దు
అత్తరుబన్నీరు ♦ లానినగండీలు, పటములద్దంబులు ♦ వాలుసేడ్లు
గీ. చిత్రకంబళములు తివా♦సీలబరుపు, కీలు బొమ్మలువేయుపం♦కాలగాడ్పు
పీకిదాను పొందానులుఁ ♦ బిన్నచాప, చందనపుఁజందుగులును ద♦శావతారి. 1076

క. బంగరపు నొలును లుయ్యాల, శృంగారపు బొత్తములును ♦ సిరిసొగటాలున్
రంగుచతురంగపాళిక, లుం గని ఘనసౌధమందు ♦ లోలతనిలిచెన్. 1077
సావిత్రీపరిణయము, ఆ 4 పద్య 163, 164.

సీ. కమ్మతావులుగ్రమ్మ ♦ కపురంపు విడెములు, పసిఁడిపళ్లెరములఁ♦బొసఁగనుంచి
కస్తురి జవ్వాజి ♦ గంధంబుఁ బన్నీరు, రతనంపుగిండుల ♦ రమణనుంచి
పటికంపుగోడల ♦ పజ్జనిగ్గుంకల, నిలువుటద్దంబులు ♦ నెలవు కొలిపి
పగడంపుమనుఁగోళ్ళ ♦ పచ్చలపీఁటపై, వట్టివేళ్ళనురఁటి ♦ పెట్టియుంచి
గీ. వెండి తబుకులఁబండ్లు పే♦ర్పోఱపెట్టి, గొప్పరతనంపుదివ్వెలు ♦ కుదురుపఱిచి
మేలిచొక్కపు బంగారు ♦ మేడలోని, వింతగదిని సింగారించి ♦ రింతులంత.
రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 102.

సఖీజనహితోపదేశము.



మ. పొదిగొ నాళ్కలు దాఁకగాఁ బురము లిం♦పుల్ మీఱఁగాఁ జేయుచుం
గదిపెంజేర్చికొమాళ్ళఁగూఁతులఁదగం ♦ గన్నట్టి యిల్లాండ్రకున్
మది లజ్జాదులు లేవె నీకు బళి స♦న్మానంబుతోఁ జక్క వ
చ్చెదో యేమేఁ గలదేయటంచుఁ దిగిచెం ♦ జేపట్టి యాయంగనన్. 1079

కళాపూర్ణోదయము, ఆ 7 పద్య 119.

సీ. మా యిందుముఖి సర్వ♦మంగళ నీశరీ,రంబుగాఁ జూడుమీ ♦ రాజమౌళి
మా యింతి శ్రీకాంత ♦ మన్నించి యక్కునఁ, జక్కఁగాఁ జేర్చుమీ♦చక్రవర్తి
మా భామ యంజన♦మంజులోచన సర,సముగఁ జేపట్టుమీ ♦ సార్వభౌమ
మా పతి మృదువాణి ♦ నీ సముఖము గల్గ,నేలుమీ లీల లో♦ కేశభర్త
గీ. యనుచు ననుచుఁ దమమది♦ననుచు మండ,నెనరుదొరలినదొరలును♦వినయమొనర
నప్పగించిరి నిషధదే♦శాధిపతికి, నంతికంబునఁ జను దమ♦యంతిఁ జూపి. 1080
క. దమయంతిఁ బలికె రయ్యెడఁ, దమయంతికసీమఁ జెలులు ♦ దారొక్కని కేలీ
సమయముల విద్య చూపెదు, సమయములను సిగ్గువడఁగఁ ♦ జనునె లతాంగీ.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 5 పద్య 80, 119.

సీ. ప్రియముతో రమ్మని ♦ పిలిచిన జేరఁబో,యెదవుగా కూరకుం♦డెదవు సుమ్మ
చెంతఁ గూర్చుండఁగఁ ♦ జేఁజూపఁ గూర్చుచుం,డెదవుగా కూరకుం♦డెదవు సుమ్మ
విడెము చేతి కొసంగ♦వినయంబుతోడ్వనం,డెదవుగా కూరకుం♦డెదవు సుమ్మ
మధురోక్తి వినఁ గోరి మాటాడ మాటువ,ల్కెదవుగా కూరకుం♦డెదవు సుమ్మ
గీ. కాక విభుఁ డైనఁ గొంతసి♦గ్గరితనంబు,గడలుకొనియున్నఁ గ్రక్కునఁ♦గడకురాక
చక్కఁగ నొకింత సేపటు♦సమ్ముఖమున, నిలువుమీరత్నపాంచాలి♦చెలువుమీఱ.
సీ. చిలుక నీచేఁగాక ♦ చెలిచేత నుండదే, నిమిరి యిప్పుడె మాట♦ నేర్పవలెనె
యెదుటఁ గాసెన వేయ ♦ కిడినారు దెమ్మని, వీణ యిప్పుడె మేళ♦వింపవలెనె
పటముగానుకఁ దెచ్చి♦పట్టిన నిప్పుడే, చిత్తరువ్వనకు వార్వ్వ ♦ చెప్పవలెనె
మంచిమాటలు దోఁచె♦నంచును బలకలో, నిప్పుడె కవిత వ్రా♦యింపవలెనె
గీ. గంట సెప్పిన వారిఁగ్రేఁ♦గంట గనెదు, లెండు పోదమటన్న స♦టుండుమనెదు
వడిగ రావమ్మ కంచియే♦పడుకటిల్లు, కన్నియలఁగంటిమిటులెందుఁ♦గానసుమ్మ.

విజయవిలాసము, ఆ 3 పద్య 197 198.

సీ. మనసు చూడినయట్టిమానినీగర్భంబు, మనసిచూడకె చూపు మేనల నీవు
మనసు పట్టినయట్టి మగనితోఁ బలుమారు, పలుకకే నెయ్యపుఁ బలుకు నీవు
[illegible] చుట్టి మగఁడు పిల్వక మున్న, చేరకే యతనిపూజ్యత కీవు
[illegible] నయాపి మగఁడు జేసినఁగాని, సేయకే ... ... చెయ్యి లీవు
[illegible] వేవేలరోయ్యల మలయుచున్న, నాన వెలిగానఁగాఁ జేసి మానవతులు
పరుల వలపింపకున్న నో పద్మగంధి, పంచశరుతూపు లెందాఁక బలము చూపు.
గీ. అంతరంగంబు లోకటిరై నంతదాఁక, నంగనకు లజ భూషణం బగుచునుండు
నంతరంగంబు లొకటియై నంతమీఁద, మిగులఁ బ్రౌఢిమ భూషణం బగుచునుండు.
సీ. ఒకమాటచెప్పి వేడుకపరాకు ఘటించి, యొకచంద్రిసాలచేరిక కుదార్చి
యొకచిత్తరుపుమీఁద నుత్సాహ మొదవించి, యొకయంచనడఁ జూపు టకుఁ దెరల్చి
యొకపద్యమున కర్థ మూహించు మని పల్కి, యొకముద్దుఁజిల్కఁ జెంతకును దెచ్చి
యొకమంతనముఁ జెప్ప నోజనన్న యొనర్చి, యొకవిరిగుత్తియం దుకొనఁ జేర్చి
గీ. మఱియుఁ నీరీతి నాయాయిమాయ పన్ని, కన్నియ భ్రమించు ప్రౌఢలోకంజముఖులు
జనవరకుమారకేలికా చంద్రిశాల, సన్నిధికిఁ దెర నంతవా సన్న యొఱఁగి. 1086
ఆ. నవశిరీషమునకు ననమానమగు నింతి, మేనిమార్దవంబు మెచ్చుచోట
మరుఁడు నిర్దయుండు మదిరాక్షి కొలిమీ, కరుణతోడ నీవు సరసవర్య. 1087
సీమంతినీకళ్యాణము, ఆ 2.

మ. విలసద్రూపము విద్యయున్ ధనము దోర్వీర్యంబు తారుణ్యముం
గల ప్రాణేశుఁడు గల్గినట్టిసతి భాగ్యంబె యమేయం బికన్
దలమే నీసుకృతంబు దెల్పుటకు సీతా! వృద్ధునైశ్వర్యసం
కలితున్ శ్రీరఘునాథు సంతతము వేడ్కం గూడి క్రీడింపఁగన్. 1088
రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 2 పద్య 186.

సీ. విభుఁడుదండనె యిది విమచున్న వాఁ డెంత, గబ్బివే యిదిలజ్జ క్రమమె యనియు
పలుఁ డిది సరకునే యమిగ భావించిన, సవు దేమి యగుకు వీవబల యనియు
చసి శేఖరుఁడు సర్వజ్ఞుఁడు ప్రియుఁడు నీ, కొలఁదిన నడుచు భీతిలకు మనియు
సర్వోప్య మీకుభా వాప్తి దేనికి నింత, తడయు టొప్పమి యెట్లు దలఁప వనియు
తియుం గొన్నియు బిసిబిసి మాటలమరఁ, బ్రియము చెప్పి యునదరవైచియు హి
తామృవృత్తిఁ దెలిపియు నొకకొంత మెత్తఁబడఁగఁ జేసి కేల్పట్టి తిగిచె నాచె
లువఁ గదల. 1089
భర్తృహరిసుభాషితము, ఏ. ల. ఆ 5 పద్య 27.

క. ఏమనెనప్పి మా నెలంతుక, పను లేమియును నెఱుఁగి దెలమిఁ ♦ బాదుకొనంగాఁ
దాఁపచ్చి దినదినంబును, గొనబు మెఱయ నిసెఁ దిద్దు♦కొనవలయుఁ జుమీ. 1090

కవిచకోరచంద్రోదయము, ఆ 4.

సీ. ఫల్గుఁడు తిర్యక్తిలింగ ♦ పర్వేఁగెపడ్డ నమ్మ, భీమత్వమింతుల ♦ తీరటంచు
పరిహాస్తు లాడఁగ ♦ నయముంచెదు నమ్మ, మితభాషణముడగు♦మెలఁతకనుచుఁ
జేఁపక మరుచేతఁ ♦ చేయుకుందెదు నమ్మ, మార్దవంబుచితంబు ♦ మగువకనుచుఁ
జెలరేఁగి పైఁ బక్కఁ ♦ జేరఁ గొంకెదు నమ్మ, వ్రీడ యలంకృతి ♦ వెలఁది కనుచు
గీ. నరిఁడు వ్యామకేలుఁజొచ్చని♦నలయఁజేయఁ, దటులఁగాకున్న నమ్మపు♦నందు గాక
నమ్మనుమి నేర్పు మీఱఁ గ♦రమ్ము బట్టి, బుజ్జగించుచు మెల్లన ♦ సెజ్జఁ జేర్చి.

శంతనూపాఖ్యానము, ఆ 3 పద్య 175.

—♦ సఖీజననిర్గమనము. ♦—

సీ. అదె యెవ్వరే పిలి♦చెని రిదిదేమొకో, యనసి వచ్చెద నంచు ♦ నరిగె నొకతె
చిలుకయాఁకలిని దీ♦ర్పింప రైతిరెయదె, కూయుచున్నది యంచుఁ♦బోయె నొకతె
మనజాలవల్లిక ♦ మఱచి వచ్చితిఁగొంచుఁ, జనుదెంతు నదె యంచు♦జాఱె నొకతె
యదివోయి యెంతసే♦పర్యేఁజూచితె తోడు,కొనివత్తు నేనంచుఁ♦జనియె నొకతె

× × × × × ×

కళాపూర్ణోదయము, ఆ 7 పద్య 48

సీ. మృగనాభి నేఁ దెత్తు ♦ మృగరాజ మధ్యమ, పుష్పాలు నేఁ దెత్తుఁ ♦ బుష్పబోణి
గంధంబు నేఁ దెత్తు ♦ గంధవారణయాన,కంబులు, నేఁ దెత్తుఁ ♦ గంబుకంఠి
తారహారముఁ దెత్తుఁ ♦ దారకానిభ దేహ,ముకురంబు నేఁ దెత్తు ♦ ముకురవదన
ఘనసార మేఁ దెత్తు ♦ ఘనసారతరకచ, కంజములో నేఁ దెత్తుఁ ♦ గంజనయన
గీ. యనుచు జను లెల్లఁ బనిలేని♦పనులు పలికి, వెనుక ముందరఁగిరించి♦వెనుక వెనుక
జాతి రందఱు వచ్చిన ♦ జాడ పట్టి, ధ్యానరంబునఁ బల్లనా♦థరను డించి. 1093

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 5 పద్య 124.

చ. కలయఁగ మంచిలగ్న మిది ♦ గట్టిగ నేగదె వెన్నియయ్యెనో
తెలిసెద నంచు నోర్తుఁ జను♦ దేగ ద చేమని యోర్తు నెచ్చెలిం
బిలిచెద నంచు నోర్తు నొక ♦ ప్పె రిడి వా రిటు లేఁగి రంద ఱ
చ్చెలిని నలవెంట నే నగను ♦ స్సిరిగెన్ దరుణీలలామకున్. 1091

విజయవిలాసము, ఆ 3 పద్య 218.

సీ. నాగస్త్రీజనా♦గాయనము గావింతు,నని బయి లెక్కె నొ♦క్కయ్యారి గోకతె
చిలుకల కాపా♦ము ల సంగతులెవని, యరిగె మెల్లన నీల♦జాక్షి యొక తె
వన్నెల పిలిచితె♦ నలినాక్షి యిదె వచ్చె,బదపదమనియేగె♦బడతి యొక తె
తన కొక్క పని గల♦దని విన్నవించినే,ర్పునజా తె నెలమితో♦బోలతి యొక తె
ఆ. నర్మసఖులు దమ మ♦నమ్మున లజ్జాభ,రమ్ము తేటపడఁగ♦ రభసగతిని
జరిగి రట్లు వికచ♦సరసీరుహాక్షి ల,జ్జాసనాథ యయ్యెఁ♦ జకితగతిని. 1092
వాసవదత్తాపరిణయము, వ. వి. ఆ 5 పద్య 102.
క. అని బోధించి తటాలున, వనితం గను మొఱఁగి చెలులు♦వచనకుఁ బతి గాఁ
గను గీడ్పి యొక్క రొక్కరె, చనినం దలవంచి నాన♦సతి యుండంగన్. 1093
రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 2 పద్య 187.

నూతనవధూవరులు.

సీ. అంబుజాంబకుపూన్కి♦నతి నిర్మలస్వాంతు,వన మించు వావార్థి♦తను వసంగ
మోహనాగ్రణియత్న♦మునఁగోఁచిమగుడెంగం,బముఁ జేరుజంత్రపుఁ♦బ్రతిమయనఁగ
సహకార తరు పరి♦గ్రహమునఁ దగి యుప,ఘ్నవాప్తి యెడలని♦తీవ యనఁగ
మావంతు ప్రాగ్భవా♦మహిమ నాలానంబు, దరలి వచ్చు మనోజ♦ దంతి యనఁగ
గీ. నట్టి రమణుండు దివియ న♦హార్యతనయ, విధు మణిస్తంభమున నర♦విడలిబయట
పడిపెనంగుచుమఱలికం♦బమొక కేల,నూనియూఁతయుఁదక్కఁ బో♦న్పొయ్యెఁ జెరె.
క. పరికృతిజ్ఞయు హితనిర్వా,హకయు నగుట నల్లనల్ల♦ నేనుఁగుఁ గంబా
వకుఁ దగిచి నట్లు యత్నా,ధికతం జెలి తెచ్చె నా స♦తిం బతికడకున్. 1094
క. ఆనయము చేరకయగుతితి. నని వార్యపీడభయాభ♦రాకులగతియై
తనువెనుక నొదుగ నొదుగఁగ, వనితామణిఁ దేర్చి తేర్చి♦ వల్లభుఁ జేర్చెన్.
ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 5 పద్య 29, 31.
ఉ. లేవఁ బెనంగ వేఁడియును♦ లేమ విభూషలు మోయఁ దోడనే
యీవిధి వెఱ్ఱిత లైన శర♦దిందుముఖీ వినువారు నిన్ను వీ
డావతి యండె యుంచుఁ దను♦ డాయఁగ హస్తము పట్టికొంచు గో
త్రావిభుఁ డొయ్యఁ బల్కెఁ జెలి♦యంధఁ జెనంగఁ దలంక నింతయున్. 1096
చ. కదలఁగ రా దొకించుకయు♦ ఘుల్లున మ్రోయఁగ నంచు నందియల్
పొదలుగఁ గొంతసొమ్ము పుడు♦ ముద్దియ యొయ్యన కీ లెడల్చి వే
లొడవఁగ మాడ్చి వల్లభుఁడు♦ నోసతి యాయితిపాటు లెస్స యం
చు నుయితోఁ గపోలములు♦ పోఁకఁగ నంతిన మాడె నవ్వుచున్. 1097

ఉ. ఏకతమం జెలిం బొడఁగి • నీక నెనంగుచు మోము దవ్వగాఁ
బాప్రమఁ దోఁపు లాడుసతి • పాణితలంబుల వేళనంబు ను
ర్వీపతి కిందభోగసటు • వేడ్క నొనర్ప ముఖాబ్జముం గడుం
జూపఁగ నాలకించుటయె • బ్రహ్మసుఖోదయ మయ్యె నయ్యెడన్. 1098

కళాపూర్ణోదయము, ఆ 7 పద్య 149, 170, 152.

గీ. మగని వీక్షించి దేహార్థ • మధ్యసీమఁ, దప్పయు వెనుకకుఁ బేర్మి ముం • డటికిఁ దిగువ
భామ గనుపట్టె నాలీఢ • పాదయుగము, మదనితోఁ బోరనిలుచు న్న • మహిమ మెఱయ.

పట్ట్యకవిర్త్రిచరిత్రము, ఆ 5 పద్య 114.

ఉ. తారిమిఁ గుర్రింగఁ దొక్కి యాదిఁ • దత్తరమున్ దమి పొందున్ భయంబు హే
రాళము గాఁగ మైఁ జెమట • గ్రమ్మఁగఁ గొంకుచు మెల్ల మెల్లనే
బాలిక యేఁగుదెంచె విభు • పాలికిఁ బ్రాణసఖుల్ ప్రేమల్పఁగా
యేలిక మోహలకున్ మనవి • కే మునయ్యభిమానిపోలికన్. 1100

ఉ. చంచలనేత్రి రాఁగలుగ • సంభ్రమ మే మనవచ్చు వాకిల్
ముంచుకొనెన్ సమస్తగృహ • ముల్ మిణుమిట్లు గొంచు నడ్డల్
ముంచుకొనెం దనూరుచులు • ముంగిటి కించుక రాక తొల్తనే
ముంచుకొనెన్ నృపాలునకు • మోహముఁ గోర్కులు నెమ్మనంబునన్. 1101

విజయవిలాసము, ఆ 3 పద్య 128, 129.

గీ. కరితెఱంగున భారమై • దరులు మీఱు, ఝరి తెఱంగున నడ్డమై • సముదమైన
కరితెఱంగున నెదిరిభీ • కరము గాఁగ, సిగ్గుమది నగ్గలింప నా • చిగురుబోణి. 1102

గీ. మాటుకొనియును వెనుచిక్కు • మరలిచనియుఁ, గూడి కేల్వట్టితిగిచిన • నీడిగిలియు
వలిగి బొమముడి చూపియు • నానలిడియుఁ, జాలదరలతఁగనియరాఁ • జాలకున్న.

సీమంతినీకళ్యాణము, ఆ 3.

సీ. కనకపంజరశారి • కల ముద్దుగుల్కు పల్కులు విను నెపమునఁ • గొంతసేపు
నంచబోదల నడల్ • గాంచి సంతోషించు, కొను విధం బేర్పడఁ • గొంతసేపు
నీలవేదులనాట • నెఱపు నెమ్మలఁ జూడఁ, గోరు జాడ దగ్గఁ • గొంతసేపు
హంసశాబక విలో • లాయతేక్షణముల, నింతలుగనురీతిఁ • గొంతసేపు

గీ. గాలయాపన సేయుచుఁ • గాముఁడప్రుడు, ముందటికిలజ్జ వెనుకకు • మొనసితిగియుఁ
జెంపకత్తియ లిరుపంకఁ • జేరి కొలువ, వచ్చె విభుఁడున్న యోవరి • పల్లవకటి ప.

గీ. పలుకరించినఁ బలుకక • బలిమి నలుము, కొనినఁ జిక్కక ప్రతికూల • తను నటించు
నంబుజానన ఘన కళ • త్యంత కామ, దోహద సుఖం బొసంగెను సం • తోషమున వ.

చ. కినుక యొకింతపూని గిరికాంతలు మాని నిశేశ్వరుండు వం
చనఁ గనుమాయురో నిద నిజంబగునో యిఁకఁ బల్కరింతునో
యని కనుసన్నచేఁ జూచు సభుఁడంత నెఱింగి దరస్మితంబుతోఁ
గనుఁగొనఁ గన్నుమూయుఁ గలకంఠి తటిచ్చలనంబుకై వడిన్. 1105

వాసవదత్తాపరిణయము, వ. వీ. ఆ 5 పద్య 99, 105, 106.

గీ. సఖులు ప్రార్థించు తఱిని లజ్జాస్రవంతి, బన్నగంధికి పొంకాల బంటి యయ్యెఁ
బడకయిలు సేరుతఱి మోలబంటి యయ్యెఁ, బతిని డాయంగఁ జుక్కలబంటి యయ్యె

గీ. సఖులు ముందరి జనకు లజ్జావసూతి, వెనుక వెనకును ద్రోయ నవ్వేళ యందుఁ
గలికి నవరత్నమయ దేహళికయును బోలి, భూతలాధిపు చిత్తమున్ జొచ్చెఁ దలఁచె.

సీ. ఆస్యేందురుచిని శశాంకాశ్మనిష్యందముల్, గరఁగు నందున నెమ్మొగంబు వంచె
మహితలజ్జాపరిస్నగ్న యగుట నేము, నరుని మాటకు మాఱు వలుక దయ్యె
భావినఖక్షత భయము గీల్కొనుటనో, కలకంఠి నెమ్మేనఁ గంప మందెఁ
గ్రొవ్వాఁడిచూపుముల్కుల కోర్వఁజాలకో, సుందరి పతిఁ దేఱి చూడదయ్యె

గీ. భూవసంతసంపర్కమున లతాంగి, యంగజుత కోరకిత మయ్యెననఁగఁ జూడఁ
బటుతరస్వేదకణములు పర్వె మేన, సారసాయతనేత్రికా సమయమందు.

క. పిలిచిన పోఁ బోదని, తిలకోత్తమి తేఱిచూడఁ దలపోయని ముం
గల నయ్యెడు జలజానన, పోలయలుకల పొలుపుఁ దెలిపె భూపతి మదికిన్. 1109

కళాజనరంజనము, ఆ 3.

సీ. నమడించి మీఁదెందు సనియొదరిపుడంచు, గుసిసిపల్క్యపకొంగు లెస పట్టు
వలపగ్గలంబుగా నొలసె నెమ్మది గ్రిమ్మఁ, గాంతునిమొగుల క్రేఁగంటఁ జూచు
నిటు జాగుసేయుదు వేటియారమఁ బలికిన, యన్ను మిన్నలకను సన్న దిట్టుఁ
జెలిమి మైనడుగుఁ దమ్ములఁ బెనంగొనెడు రా, యంచ బోదలనడలించి పెంచు

గీ. బలితమైదోఁచుకినుక నెప్పేలలవెనుక, కరుగఁ దలంచు నెమ్మది వరుని నెంచు
తలిరుఁబోఁడికి వలపు ముంచవతికిసిస్తు, వెనుక కునుఁదీయనోయ్యన వెంపుమాలి 1110

కవిచకోరచంద్రోదయము, ఆ 4.

గీ. చెలువ లజ్జాభరం బను శృంఖలంబు, దవులుకొనియుంటఁ బదముగ దల్పదయ్యె
మేటి వల పను ముప్పిరి తాడిటఁ బట్టి, ముంగలికి లాగఁ దోడఁ గెనసుఁ డంత.

రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 2 పద్య 181.

సీ. తొవుల నుండాక భావంబు ♦ వెనుక కీడ్వఁ, దవనిపై గలకూర్మి ముం♦దతికిలాగఁ
(గొక్కులాడుచు నున్న ద♦మూటిమనము, లీల బంగారుడోలిక ♦ పోలి కర్యె.

సీ. కేళికావాసమునకు నే.♦గెద నటంచు, ముందటికి రెండు మూడంజ♦లందినడుచు
లజ్జ పెనఁగొన్న యడుగు ల♦ప్పుడ్డఁ జేసి, నిలుతునోయంచు వెనుకకుఁ♦దొలఁగినడుచు.

ఉ. చందనగంధి యెంతట వెే♦సం జనుదెంచునో యంచు నున్నచో
నందెలసందడు ల్వినఁగ ♦ నై చెలి రామి తోఁపాగుణంబు గా
డెందమునం దలంచి గడు♦సిసి దటిర్వఁగ మ్రోల కేఁగిన
స్సుందరి నాన నాననముఁ ♦ జూపక వయ్యెడ చెంగు మాటిడన్. 1114

శకుంతలాపరిణయము. ప. వేం. ఆ 3.

చ. ఎదుట మహీశుఁ గాంచి త్వ♦రేతణ మేను చెమర్ప నమ్మదం
బొదవియు సిగ్గు పెంపునఁ బ♦యోజదళాక్షుల వంపుఁజూపుముం
దుదల నదల్చివైచి కర♦తోయజకేళిసరోరుహంబునన్
బదరుచుఁ దిప్పివైచె విభు♦పార్శ్వగతం బగు రత్నదీపమున్. 1115

ఆ బాలకేలు గేలఁ ♦ గీలింప నెదుటికి, మీఁగ వెనుక కతిన ♦ మీఁగుటలరుఁ
బూఁచి యున్నవాల ♦ భూపాలుఁగని లోఁగి, మగిడిమన్మథుండు♦దిగిచె ననఁగ.

గీ అధికగంభీరమైనయ♦య్యవనినాథు, నలఁపు బలోక్ల పద్మకన్మోత్రి♦గెలిచివారి యూ
భూరివిజయాంకమాలిక♦ల్పోలెఁ జరణ. నఖముఖంబుల ధరి వ్రాసె♦నలిననయన.

చ. కురు లనునీలరత్నముల♦గుంపు కపోలవిలోలకుమ్మళీ
కరనవమౌక్తికాళి......♦కాంచనకుంభయుగంబు నబ్బినం
దిరుగక రాజుకేలు నుద♦తీమణికాంచి హరించునాస న
య్యురవున కేఁగి పట్టువడి♦యెంగడి దేరని చోరుఁడుం బలెన్. 1118

సుదక్షిణాపరిణయము, ఆ 5 పద్య 182, 184, 186, 190.

క. పొడమిన లజ్జాభరమున, నడు గామడ యైనముగుద ♦ యప్ప డీడిగెలం
బడి వడకయిల్లు సొరక,ప్పడఁతుల వెనఁ గనరి యిట్లు ♦ పలికెం గలఁకన్. 1119

ఉ. అక్కట ! నన్ను మీర లిపు♦డందఱు నాఅడివెట్టి మాయలం
జిక్కఁగఁజేసి కన్మొఱఁగి ♦ చెచ్చెర నేగఁ దలంచినార ల
మ్మక్కలరో ! మీవివేకముల♦హో ! తెలిసెన్ మిముఁ బాసియొంటిమై
నొక్కనిమేషమున్ మెలఁగ♦నొల్లఁజుఁడీ వెనువెంట వచ్చెదన్. 1120

ఉ. పానుపు నొంద కప్పుడు త్రి♦పాభయసంచలితాంతరంగయై
మానిని మోహసంభ్రమస♦మగ్రితమైపులకింప ఘర్మసాం

దానినమై కనుంగవ మం♦దస్మితులు గ్రమ్మ విశేష్ఫూర్తమును
బూనుచు నిల్చె దివ్యమణి♦పుత్త్రిక కైవడి శౌరి యుంచటన్. 1121

భద్రాపరిణయము, ఆ 4 పద్య 88, 89, 95.

గీ. చెలిమికత్తెలు ముందుకు, ♦ సిగ్గు కొంత, వెనుకకును ద్రోయ మెల్లన ♦ వెలఁది నడిచి
పడకయిలు చేరఁ తత్ మొల♦బంటి సిగ్గు, మంచిజాలు వాఁడు సుదల♦ ముంగ యాయె.

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 100.

— సఖీజనపరిహాసవాక్యములు. —

సీ. పలుగర సేయక ♦ పనుపును సలిపెంచు, కొనక మొగంబు మ♦జ్జనము లేక
పరిశుద్ధవస్త్రంబు ♦ ధరియింపక కచంబు, లాగింజిక్కుఁ బుచ్చి కొ♦ప్పు గముడువక
పత్త్రగ్రతిలకధా♦రణ మొనర్పక నఖ,నములఁ గాటుక లోచ♦నముల నిడక
తగునట్టి సొమ్ములు♦ దాల్పక దినముఖ,నియమపుణ్యంబు లె♦న్నియుఁ జలుపక
గీ. నీవు తడయుట చోద్యమో ♦ నీరజాక్షి, ఘనముగాఁ బోలు శ్రీమల్లె♦గాక...
చిన్నెలింపునఁ జూపుకొం♦చున్న దాన, వేమొ పిన్నమై నచ్చితి♦ మెఱుఁగ కేము.

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 5 పద్య 66.

క. రావే ముద్దులగుమ్మా, రావే బంగారుబొమ్మ ♦ రావే కొమ్మా
నీవిభుఁ డిచ్చినవస్తువు, లేవే యా ..చి దాదు ♦ లింపుగఁ బలుకన్. 1124

సీ. అర్ధచంద్రునిమీఁద ♦ నమరి యున్నవి తేఁటు, లలివేణి యిది విస్మ♦యంబు గాదె
యలమోడ్చి వాడిన ♦ పంబుజంబులు పగ,లంగిన యిదియె చో♦ద్యంబు గాదె
బింబంబుపైఁ గెంపు ♦ డంబుగా నుదయించెఁ, దరుణీరో యిది విచి♦త్రంబు గాదె
కరికుంభములమీఁదఁ ♦ గనుపట్టె నెలవంక, తరలాక్షి యిది యద్భు♦తంబు గాదె
గీ. యనుచుఁ జెలువలలోఁ బో♦ష్యమైనయట్టి, భామకనుగీటి తనతోడి♦ పడఁతితోడ
వాయికను మాపి కేళిచి♦హ్నములు కొన్ని, బయలుపడకుండ ధ్వని యొప్పఁ♦ బలికెనపుడు.

క. ఇవి యేమి చిత్రమే చెలి, కువలయములు కెంపు మీఱు ♦ కొనియుండంగా
వివరింప విది విచిత్రిం, బవ్వనా యని యటులఁ బల్కె ♦ నదియున్ మగుడన్.

సీ. పూఁదీవె యేటి కిం♦పు ద్రోలంగి వాడెనో, వాడదే యినకర♦పీడనమునఁ
గరికుంభముల కేల ♦ గాయము ల్గలిగెనో, కలుగవే యతనుసం♦గరము వెలయఁ
బత్త్రింబు లేటికిఁ ♦ బస దప్పి సడలెనో, సడలవే యతిశయ♦స్పర్శనమున
చక్కవకవ కేల ♦ సత్కాంతి వాసెనో, పాయదే రాజవి♦భ్రమము మెఱయ

సీ. నను మం(క జెలువలు కదుం(క జెలువమగు మిగుల, నగుచుపల్లాపములుచాల నగుమనసన సరసగతులను నెఱపిన యీరసములుగ(, దల(చె నాయిక మర్మభేదములుగాఁగ.

పఞ్చ(శిన(స్త్రచరిత్ర), ఆ 5 పద్య 155—160.

శయనపద్ధతి.

ఆ. కుక్క పడిన మిగుల(గొంగోడు పోయిన(, గుఱుచ యైన విఱిగికొంచె మైన మలిన మైన నేఁత పలచ నైనను నల్లులున్న మల్కమంచ మెక్క చం(ద్రుడు. 1128

గీ. పట్టెమంచంబు దలగడపఱుపు దెరయు, మేలుకట్టును బొడవైన మేడమీఁదఁ జల్లగాలియు ధూపవాసనలు నున్న, యట్టిశయ్యకుఁ జని నిద్ర నంద వలయు.

గీ. తూర్పు దక్షిణములలోన దొరకినట్టి, దిక్కు తలగడగాఁగ నిద్రించె నేని మేలు తక్కిన దిక్కులు మేదినీశ, యధిక రోగంబుఁ గావించు ననిరి బుధులు.

విష్ణుపురాణము, ఆ 4.

సురతపద్ధతి.

క. పగలును సంధ్యలఁ బర్వము, లగుదినములనిశలు నుడిగి యర్థ్రాపురాతురిల్ మిగులఁగ రమకము సేయక, తగు నప్పైర్వదినము లెఱిఁగి తరుణులఁ గవయన్.

సీ. వనితలు సంభోగమున వర్జనీయలు, తెగఁ దన్ను నేలునాకనిపురంధి బంధువునిల్లాలు బాహ్మణోత్తముభార్య, చెలికానిపడఁతి వీరలఁ దలంప మాతృసమానలు మనువు దప్పినయింతి, కన్నియ ముదిసినకాంత రూప శీలగుణమ్ముల చేత నిందిత యైన, మగువయుఁ దనజాతి మాత్రికం బె

గీ. నతిశయంబగువర్ణంబు నతివ బొగ్గు, చాయ మేనిది కడుఁబల్ల చాయపడఁతి సెద్దవఁలది కడురోగి తద్దబడుగు, గేడి గుజ్జనఁబడు వీరిఁగూడఁ జనదు.

చ. నలికపుఁగోను చారుజఘనంబును వటుృవల్ల......లున్ బలుచనినీలదీర్ఘకచభారముఁ జెన్నుమొగంబు వాలుఁగ న్నులు మెఱుఁగారిసన్నపుయినున్నగు చామనచాయగాత్రమున్. బళితపుసిగ్గుగల్గు నెలబాగ్యపుసుందరిఁబొంద మేలగున్.

గీ. మెలఁగువప్పుడుమ్రోక్కారు మెఱుఁగుఁబోలి, (పాంబొమునెన్నినప్పుడు పతిమఁ బోలి, యురమునను జేర్చినప్పుడు నిరులదండఁ, బోలతి...కామినిఁ బొంద మేలు

ఆ. లలన నీఘుచెయ్వు◆లలసంబు లయ్యె ల,తాంగి నీఘు మంద◆యానలీల
జడను దాల్చె గర్భ◆సంపదకలిమినీ,యందుఁ దేఁటపడియె ◆ విందువదన.

నిర్వచనోత్తరరామాయణము, ఆ 8 పద్య 86.

మ. నిలిపెన్ జెవ్వల బృందిమన్ విశదిమన్ ◆ నేత్రంబులం జాఘరిం
బుల నాకాళిమ మేఖలం ద్రఢిమ నె◆మ్మోము మారఁగాఁ బాండిమ
న్నళిమిం జన్నుల శ్రోణిపాళి గరిమ◆న్మధ్యంబునన్ గ్రంహిమ
న్లలితాత్మన్ లఘిమన్ మహామహిమ మే◆నన్ గర్భదుర్వారయై.

భాగవతము, స్కం. 8, పద్య 496.

మ. పలుచం బాఱుటఁ గోమలస్మితరుచుల్ ◆ పైఁబోఁ చెనా గౌరకాం
తులగండద్వితయంబు పాల్చెఁ బ్రిమదా◆ర్ణోరాశిఖేలన్నవో
త్కలికాభంగపరంపరోపరిసము ◆ ద్యత్పాండుడిండీరపం
క్తులు నాఁ జిట్టుము లుల్లసిల్లెఁ దఱుచై ◆ తోఁడ్తోఁ గురంగాక్షికిన్. 1133

మనుచరిత్రము, ఆ 3 పద్య 120.

సీ. కాను దోడ్తతనంబుఁ ◆ గని చింత పడుగతిఁ, గుచముఖంబులు నీల◆రుచి వహించె
మందస్మితంబున ◆ మఱఁగిరాజిన ముత్తుఁ, బలుచని చెక్కులు ◆ పలకఁ బాఱె
ఫలరసంబుల కెవ్వ ◆ ప్రీతి ఱమి నొల్లదో,యన జిహ్వకన్నిట ◆ నరుచి పుట్టె
గర్భస్థుఁడగు బాలుఁ ◆ కమనీయగుణధార, మహిమ నా నడలతి ◆ మంద మయ్యెఁ

గీ. గలికి బేడిసమీలతోఁ ◆ గెలవ మాదు
వాలుఁజూపుల దాఁటులు ◆ కీలుపడియె
మంటికమ్మని రాశిపై ◆ మనసు పాఱె
నాఁడు నాఁటికి బాలికా◆నళినముఖికి.

రాజశేఖరచరిత్రము, ఆ 1 పద్య 86.

గీ. తెల్లనగు మేను కుసుమిత ◆ వల్లి గాఁగ
గురుకుచంబులు పుష్పమం◆జరులు గాఁగ
నందునుం జెడి నలుపు నిం◆దిందిరములు
గాఁగఁ జెలువొందె వార్ధి◆గర్భమహిమ.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 2 పద్య 80.

ఉ. బాలికపొంగలోచనకుఁ ♦ బాటిలు మోహనునాభిమండలా
భ్యాసమువం జనించి పరు♦వంబున మీఁదికిఁ బ్రాఁకు రోమరా
జీవనుద్ధవిల్లి విల♦సిల్లు కుచస్తబకద్వయంబునన్
వ్రాలిన గండుతేఁటుల న♦పంక్తులఁ జూచుకమేచకప్రభల్. 1136

రామాభ్యుదయము, ఆ 3 పద్య 83.

సీ. ఎలకుందేలకు రెంటి ♦ కెక్కుడఁ గన్నెనో, నీలకిరీటముల్ ♦ నీలవేణి
మూసిపెట్టి చిదేమొ ♦ ముకురంబు లోకరెండు, తెలిజిల్గుపావడఁ ♦ గలువకంటి
చిగురులు రెంటికి ♦ తగవ్రనఁ బోడమెనో, యండంపుఁదోటుఁ బ్రిపా♦టిందువదన
నిడుకుచంబులుఁ జేసి చ్చె♦ నెత్తమ్ము లోకరెండు, తెఱఁగినియెట్లొకో ♦ మెఱుఁగుఁబోఁడి
గీ. యనుమానించుచున్నఁగనకప్పు♦ మొనలు గండ,పాంసుమునపాడిములనడ♦బడలికయును
వెల్లఁబడు నెయ్యుఁగనుదోయి♦ నెలయు సేర్చు, సేరుపున నెచ్చరింతుర♦ న్నెలఁతనగఁగ.

కకుల్ప్రవిజయము, ఆ 4 పద్య 30.

మ. కడుఁ గోరింపుఁ బయోధరంబులమొనల్ ♦ గప్పారుచుం బర్వన
ప్పుడు లప్పక్తిసుధాంశుబింబమనయం♦బుంబాండురశ్రీగనం
బడియెన్ గాత్తికపూర్ణిమాతిథి బలెన్ ♦ భావించి చూడంగ నె
య్యోడమున్ స్థానగుణంబునం గలుగవే ♦ యేమేమియుం జిత్రముల్. 1138

కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 124.

క. తొలిచూలు తేఁటిపాలిండ్లు, నెలప్రాయపుదీఁగయించు ♦ కించుక గదలెన్
జలజలరాలెడు పువ్వులు, బలెఁ జిట్టుము లుప్పతిల్లెఁ ♦ బంకజముఖికిన్. 1139
గీ. లేమి నెడబాయుటే కాదు♦ సోమ్మృగాక్షి, కౌనుబలిబంధనస్ఫూర్తిఁ♦ గాంచెఁ బూర్తి
వింత గోరంత యైన య♦ వ్విష్ణుపదము, మీఁది పొడవులఁబడి నాక్ర♦మించుజాడ.

సుదక్షిణాపరిణయము, ఆ 2 పద్య 95, 97.

శా. మించెం బోరచికోరికల్ గడువిజృం♦భించెం దనుగ్లాని గా
న్పించె న్మేచకకాంతి చూచుకములన్ ♦ జెక్కుల్ తగన్ దెల్పరె
ట్టించెన్ గోర్కులు సందడించె నడచం♦డించెన్ మృదామోదమున్
గాంచె న్వాతెఱ యోసరించెఁ ద్రివళుల్ ♦ నానాఁటికిన్ బోటికిన్. 1140

సారంగధరచరిత్రము, (చే. వేం.) ఆ 1 పద్య 35.

ద్విపద. పరిపూర్ణ సోముని ♦ బడలించు మోము, దొరకొని వేగుచం♦ద్రునిరీతినుం
ననవిల్తుపూచెండ్ల ♦ నందగు చనుల, మొనల నల్లని వర్ణ♦ములు గానిపించె
మృదుబింబముల పస్న ♦ మెచ్చని మోవి, కదిసినమలినంబు ♦ గప్పినట్లుండె

జఘనికల్ మేచకం బర్వె నందంద, నడుమమంపింబాయె ♦ నాభి గన్పడియె
నవరనికల్లపూ♦సల వేయఁ బోలె, వలిగళంబగుచు నూఁ♦గారుఁ జూపట్టెఁ
గలికిచూపులచందని♦కల్ పర్వె నపఁగఁ, బలుకఁజూలెను గండ♦పాళికాయుగళ
ములివేణి ముఖచంద్రుఁ♦డమృతంపుపసను, బిలుకుచఁదంబునఁ♦జిట్టుములెసఁగె
గగనభాగంబుసా♦కారమైయుప్పఁ, దగెడిఁ గాఁడిఁగ చూ♦ట్టె నానాఁట. 1141

నలచరిత్రము. (చ. రా.) ఆ 3.

ఆ. చన్నులురియఁ బొదలె ♦ జఘనంబు ఘనమయ్యె, పలకనెన్నడనరె♦నలుపుపుట్టె
రాజ్యయోగ్యమైన ♦ రత్నంబు దాఁచిన, పసిఁడిపెట్టెయనఁగ♦నెసఁగెఁగడుపు.

ద్వాత్రింశత్సాలభంజికాకథలు, ఆ 3.

ఆ. కాంత గర్భభరముఁ ♦ గాంచి కాంచి వలంచె, నంగదేశమెల్ల♦నలపు నొందె
మధ్యసీమ యలరె ♦ మంజులలాటంబు, చెంత వారిసెనసెఁ ♦ గుంతలంబు. 1143

రుక్మిణీపరిణయము, (స. ధ.) ఆ 4 పద్య 128.

సీ. మేరుశృంగములపై ♦ మేఘముల్ దిగుకీతి, నాతి చూచుకములు ♦ నల్ల నయ్యె
సౌహృదశ్రీనిల్చి ♦ ధవళాంబుజము పోల్కిఁ, దెలిగంటి నెమ్మోము♦ దెల్లనయ్యె
గృశపైత్యజాతివ♦క్త్రిలు నిటు లను రీతిఁ, గలకంఠి లేఁగౌను ♦ బలిత మయ్యె
గర్భగార్భకతనూ♦కాంతి పైలగు లీల, విమలాంగి నూఁగారు ♦ విపుల మయ్యె
గీ. నలరుఁబోఁడికి నొకయడు♦గామ డయ్యెఁ, గీరవాణికిఁ జిట్టుముల్ ♦ దోరమయ్యె
నబ్జపాణికి మంటిపై♦నాస యయ్యె, సైకతశ్రోణికిఁ బ్రసూతి♦సమయమయ్యె.

ఉత్తరరామాయణము, ఆ 2 పద్య 137.

శా. తప్పన్ వీడ్కొన భూధరేంద్రముల సౌ♦కర్మ్యంబున న్మించుచోఁ
దప్పె న్గాంతపయోధరమ్ములు కన♦త్కారావతాంమ్ములై
నుప్పొంగెం జెలువారు నిర్మలవ సం♦క్షోమధ్యభాగంబునం
దొప్పెన్ హంసగతుల్ ప్రియంకరశర♦ద్యోగంబు రా నంతలోన్. 1145

అచలాత్మజాపరిణయము, ఆ 2.

సీ. తరుణోత్పలాక్షి నే♦త్రద్వయద్యుతు లాని, పుండరీకచ్ఛాయ ♦ మెండుకొనఁగ
ఘనముకురాస్యవ♦దనరుచిప్రౌఢిమ, మహిమరీచిఖ్యాతి ♦ నెసఁగుచుండ
శైవలరోమాళి ♦ చారుతనూరుహ,స్థితి నారదన్మూర్తి ♦ నతిశయిల్ల
వరగుచ్ఛకుచచారు ♦ వక్షోజయుగళంబు, పర్వతోన్నతిమించి ♦ పరిఢవిల్ల
గీ. సారమృదువాణివాక్సుధా♦సారభూతి, యల శుకావాప్తి నలర నా♦హస్తియాన
యాన మొగిరాజసాంసవి♦ధానమైన, నమరె మునివృత్తిగర్భభ♦రమున సతికి. 1146

ఓఘవతీపరిణయము, ఆ 4 పద్య 57.

సీ. అరుచులు చెన్నారె ♦ నన్నాదిభోజ్యచ,యమ్మునందు వళిత్రి ♦ యమ్మునందు
నతులితగతిమహో ♦ న్నతివిరాజిల్లెవక్ష,ణమ్ములందాభర♦ణమ్ములందు
పెంచఁగావలెనన్న ♦ ప్రేమలుజనియించె, హితులయందతిశతా ♦ హితులయందు
రాజమణిస్పృహ♦రాజి రాజిల్లె లోచ, నమ్ములందగ్రస్త♦నమ్ములందు
గీ. మరుచిరాచ్యుత తేజోతి♦శోభిగర్భ, పృథుకసంయుక్తిమై ప్రతి♦బింబితేందు
బింబగంగాఘనోర్మివి♦డంబనంబు, లోకులకుఁ దెల్పు నాచలా♦లోకనలకు. 1147

రాఘవపాండవయాదవీయము ఆ 1.

సీ. గతితోఁ గళస్వరో♦న్నతి సౌమ్యము భజించె, జఘనంబుతోఁ గొను♦సవతు గొనియె
నెమ్మోము చెక్కుట♦స్సమ్ముల కెనయయ్యెఁ, జవిమేలుకలలనే ♦ స్తము వహించె
జడిమతో నిదురహ♦స్తవసఖిత్వముఁ బూనె, నోపిక మేనుతో ♦ నుపముఁ జెందె
లలితహాసము దృగ్వి♦లాసంబు సరియయ్యె, వలయాళివలులతోఁ ♦ దులకుఁ బ్రాకె
గీ. మందమయి ఘనమయి పాండి ♦ మప్రకాశ, మయి సముదితము నయి సాంద్ర ♦ మయి కృశంబు
నై రహితమై చ్యుతంబునై ♦ యనుదినంబు, మహిళ ఘనగర్భ ముపచేళి♦మత నెసంగ.

ఇందుమతీపరిణయము, (జ. నృ.) ఆ 1 పద్య 47.

సీ. గగనమధ్యము మూర్తి ♦ గనుఁగొనఁ గప్పచే, నొప్పారె పృథులప♦యోధరములు
వరకంకణోర్మికా♦వళులు జాఱఁగఁ జారు, వేణి విశదగర్భ ♦ వృద్ధి నెరసె
గురుమీఱి చెలువాఱు ♦ కువలయావళిహాల, హాలికసంపూర్ణ♦మై ♦ నలుపుకెక్కె
భ్రమరకాకీర్ణమై ♦ సుముఖినీరజపాళి, వెలవెలనై రూప ♦ కలన దఱిగె
గీ. వర్షఋతుశంకఁ గల్పించు ♦ వనరుహాక్షి, గర్భగౌరవ మీలాగు ♦ గరిమఁ గాంచ
నిండెఁ దొమ్మిది నెలలును ♦ నిఖిలభువన, గర్భగౌరవవత్కీర్తి ♦ కాంతఁ బోల.

సుబ్రహ్మణ్యవిజయము, ఆ 1.

మ. నవగర్భోదయవేళయన్ దొలుకరి♦న్మందంబులై హంసయా
నవిశేషఁబులు వొల్చె నూత్నగముల♦వ్యాజంబునన్ దూర్పుగా
డ్పువెనస్మించెఁ బయోధరంబులాగి ను♦ప్పొంగెన్ వినీలాంతతన్
నవకంబేర్పడెమించెఁ జిట్టుములు సో♦నల్గాఁ గురంగాక్షికిన్. 1150.

భద్రాపరిణయము, ఆ 2 పద్య 26.

చ. ధవుఁడిఁక ముట్టరాదనుచు ♦ దర్పకుఁ డప్పుడు మచ్చకంటిచ
న్నవపయిముద్రఁ జేసెనిటు ♦ కజ్జలయుక్తి ననంగఁ జూచుక

చ్ఛవినలు పెక్కు శాపినుల ♦ నర్వసమస్కృతయౌనటన్నకీ
ర్తి వెలసివక్త్రిసీమపయిఁ ♦ దేలెననందెలు పెక్కుఁదస్యుతుల్. 1151

సర్వకామదాపరిణయము, ఆ 1.

చ. నడుమిది పేప సుందరికల♦నం బచలోన్నతి మావిధంబునం
బడనెనెయుంచుఁ దన్ను నగు♦పక్త్రిముఁ జుసవెంఁబొం న
ల్పడ రెడువేూములం దనర ♦ నయ్యెడ నందఱు వేడ్కఁ జూడఁ జా
లెడు నభివృద్ధిఁ గాంచె నిల♦లేములు కాఁపురముష్టటించు నే. 1152

మహేంద్రవిజయము, ఆ 4 పద్య 109.

క. చేడియ మేనుకృశత్వము, తోడం గూడికొనెఁ గాను ♦ తోరపులీలన్
బోఁడిమిఁ గనె నపు డౌకనో, నోడల బంట్లగును బంట్లు ♦ నోడ లగుఁగడా.

క. అతి సూక్ష్మమైన నెన్నడు, మతిపకు నపురంపకంత♦కభివృద్ధిఁ గనెన్.
క్షితిలో నరునకు భాగ్యోన్నతియోగపరాగమంబు♦నం బ్రిబలు గతిన్. 1154

వసునోల్లాసము, ఆ 1 పద్య 79, 80.

మ. వనజాస్త్రిం డిపు డింతి నై ఐడవిహా♦రం పైకముఁ గట్టి స్వం
పనమార్గంబునమంబుఁ జేసి రహిఁ జెం♦పం బస్తిమున్ సాఁచి కం
పెన పెట్టించెనొ బండిగుడ్డ నరఁగాఁ♦దిజెన్ వశీభంగిముల్
ఘనరోమావళి సాగెఁ జూచుకములం♦గన్పట్టె నైల్యం బొగిన్. 1155

శంతనూపాఖ్యానము, ఆ 1 పద్య 104.

క. అతిసూక్ష్మమధ్యదేశము, తతమై విలసిల్లె సతికి ♦ లతకుచకటిసం
గతిచే నవ వృక్షలసం,గతి స్వల్పుల కైన వృద్ధి ♦ కరమున్ గాదే. 1156

సావిత్రిపరిణయము, ఆ 2 పద్య 37.

బాలెంత.

—:o:—

సీ. పాలుబ్బుబిగువుగు♦బ్బల నెమ్మొనలతీవి, పపపంటుపయ్యెద♦పై నటింపఁ
గాయంపు ముద్దల♦కారంపుఁదావులా,స్యనిసర్గవాసన♦లలమి కొనఁగ
నడుమున దిటముగా♦వడిఁజుట్టి కట్టిన, బంగారుమైజారు ♦ కొంగు దనర
మల్లెపూసల పేరు♦హురుమంజిసుత్యాల, కుతికంటుదాఁపునఁ ♦ గొమరు మిగులఁ

సీ. పరిపక్వశాలిసస్యశ్రేణి ♦ పండిన యుక్కు, యంగకములనొక్కొ కఁ జేసె ♦ హాంత మొలఁగఁ
జూడఁ దని యుండె నవ్వనా ♦ సుపతి యందు, లాలితంబైన బాలింత ♦ రాలితనము.

కవిరాజమనోరంజనము, ఆ 2.

సీ. తారహారములతోఁ ♦ బోరాడు చెన్నొప్ప, ఘనసారములు కంఠ ♦ మునఁ జెలంగఁ
బద్మరాగంబుల ♦ పగిదిఁ జొక్కపువీడి, యములతో నెనసి దం ♦ తములు మెఱయ
ధగధగ వెలుఁగు ని ♦ ద్దపుఁజెక్కుటద్దము, పొంతఁ గాటుకయుక్క ♦ బొట్టు వెలుఁగ
ముఖచంద్రముమీఁద ♦ మొనసిన కార్మబ్బు, గతి నీలి వాసెన ♦ కట్టు మెఱయ
గీ. వింత వయ్యారి పచ్చిబా ♦ లింతసొబగు, భువనమోహనమగు వేష ♦ మునఁ బొసంగఁ
బరువు నెన్నను పృథ్వీ ♦ పరిస్కారి, మునఁ బురిటివైభవముసేయు ♦ వెనుక వెనుక.

వాసవదత్తాపరిణయము. వ. పీ. ఆ 2 పద్య 58.

చ. వడఁకెడు కాసరంగు తల ♦ వాసెనఁ గట్టిన కొంగు పుక్కిటన్
విడియపుఁ జొంగు ♦ మైలగొని ♦ వేరులెడు చేలచెఱంగు పాలచే
పుడుచఁవోయి పొంగు వస ♦ పూసల వింతదెడంగు నూనెకొ
మ్ముడిరుచి చుక్కబొట్టమరు ♦ ముద్దియ యొప్పెను బిడ్డకాన్పునన్. 1159

హంసవింశతి. ఆ 2 పద్య 95.

సీ. సెఱుఁగాపు దనరారు ♦ కురులజాలుముడితోఁ, బాల పెల్లుబ్బు గు ♦ బ్బకవ తోడ
వదనారవిందశోభ ♦ వస్తుసౌభగముతోఁ, గాటుక కనుదోయి ♦ నీటు తోడ
నలుపు మెదాళికిఁ ♦ బగు ఘాతికేళులోఁ, దాంబూలరాగాధ ♦ రంబు తోడ
నునుఁ జైటవిగియఁ జు ♦ ట్టిన చేఁచీడుముతోఁ, బసపుఁజిక్కిడిన మై ♦ మిసిమి తోడ
గీ. ఘుమఘుమలఁ బర్వు సాంబ్రాణి ♦ పొగల తోడ, జటిశిఖామణినిజపద్మ ♦ సదనసీమ
నరఁగెఁ గాచ్చిన రంగడ ♦ పాంగబడికె, చలితబాలకరంగియా ♦ చంచ లాంగి.

వైకుంఠపరిణయము. పి. నా. ఆ 3 పద్య 90.

శిశిర ఋతువు.

సీ. సకుటుంబముగ వీఁగి ♦ చరమశైలముఁ జేరు, తుహినాంశుదము దూరు ♦ కొర యనంగ
జాసీర మైవచ్చు ♦ నలినబాంధవు డెక్కియుంబుపై దీపించు ♦ నప్పమనఁగ

వరుణాగ్రనిబిడవా♦ద్యములలోఁ గనుపట్టు, సమయశాంఖికుచేతి ♦ శంఖ మనఁగ
నినుఁ దప్పఁడఁజుఁడౌట♦మునుమున్న పడివారె,కొనివచ్చు రాయంచ ♦ కొదమయనఁగ
గీ. నుదయగిరిమీఁదఁ గోపురం♦బుండ నిగుడు, నహితరవిరశ్మిచే బద్ధుఁ♦డగుచుఁ దోడి
బలఁగమైనట్టిచుక్కల ♦ పలనత్రోవఁ,జూపనే తెంచెననవేగుఁ♦జుక్క వొడిచె.
మనుచరిత్రము. ఆ3 పద్య 54.

మ. అమృతాంశుండు నిశాసతిం గలసి శీ♦ర్యచ్చంద్రికాగంధశి
ల్పముతోఁ బుష్కరశయ్యఁ బాసిచనవే♦గా మూతి తత్కాలసం
భ్రమసంశ్లిష్టతరోడుహారమణివా♦రం బేరి తానొక్కచో
గుమిగాఁ బోసెనొ నా మినుక్కురను వే♦గుంజుక్కఁ గంటే చెలీ. 1163
వసుచరిత్రము, ఆ 4 పద్య 128.

గీ. తన పగతుఁడెంతదూరంబు♦జనియెనొక్కొ, యనుచునిక్కుచుఁగనుధవ♦శౌరవింప
మనఁగమినువాఁకనంతర♦త్యంతశాంత,ఔటులునిద్రాపటిమఁజొక్క♦వేగుఁజుక్క.
రాజవాహనవిజయము, ఆ 3 పద్య 24.

గీ. చక్రదంపతిసుకృతభూ♦జంబుమొక్క, జారకాంతల మతులందుఁ♦జేరు వెక్క
సిరిఁ దనరు పూర్వదిక్కాంత♦చేరుచుక్క,విమలగతిఁ దంతెఁగననయ్యె♦వేగుఁజుక్క.
సీమంతినీకళ్యాణము, ఆ 3.

గీ. కాలమనుసింహమాకాశ ♦ గంధగజముఁ, జేరి తత్కుంభమధ్యంబుఁ ♦ జింపనందుఁ
దెలివిఁ గన్పడు గొప్ప ము♦త్తియమనంగఁ,జొక్కమగునట్టివేగురుఁ♦జుక్క వొడిచె.
శతకంఠరామాయణము, ఆ 1 పద్య 164.

క. చలివెలుఁగు గలియుచో రే,వెలఁదుక నెఱిగొప్పునలన ♦ బిన జాఱిన చెం
గలువపూరి నాఁగఁ దగి చు, క్కల తెరుపునవేగుఁజుక్క ♦ గనుఁగొనవయ్యెన్. 1166
అచ్చతెలుఁగురామాయణము, అయోధ్య, పద్య 37.

గీ. చక్రిపరిపాలనమొనర్ప ♦ జగమువిందు, దరలి వచ్చెను నీవింక ♦ నరుగు మంచు
సురలు శశికంపమేలిబం♦గరపుఁగమ్మ, మట్టనఁగనభ్రమునవేగుఁ♦జుక్క వొడిచె.
రసికజనమనోభిరామము, ఆ 5 పద్య 103.

గీ. చక్రవిద్వేషినైన రు♦క్మనుఁడ వీవు, రాజనాయిందునిలువంగ♦రాదు తలఁగు
మనుచుఁజంద్రునకెఱిఁగింప♦నినుఁడు పంచు,దూతయనవేగుఁజుక్క ప్రా♦ముర్ఖవించె.
సుభద్రాపరిణయము, ఆ 5 పద్య 122.

ఉ. తను నెడఁబాయ లేక బహు♦తాపముఁ బొందుచు నున్న పద్మినీ
వనితల దుఃఖముల్ దునుమ ♦ వచ్చెద నంచు నినుండు బూని వే

[illegible] ♦ [illegible] సానవాలుగాఁ
[illegible] ♦ [illegible] వేగుఁజుక్క భాసిలెన్. 1169

మిత్రవిందాపరిణయము, (రా-జ.) ఆ 4.

[illegible] ♦ [illegible], పూర్వదిశాప్రాంగణ ♦ నూరడింప
[illegible] ♦ [illegible], వేగమువయించెఁడమిచిక్క ♦ వేగుఁజుక్క.

రుక్మిణీపరిణయము, (స-భ.) ఆ 2 పద్య 259.

[illegible] ♦ [illegible], భువనజాతార్తి మాన్పఁ ♦ మూర్తి నొప్పఁగ.
[illegible] ♦ [illegible], వేగుఁజుక్క మింటను వలర్చె.

వెంకటేశ్వరవిలాసము, ఆ 2 పద్య 110.

[illegible] మాలించి ♦ [illegible], [illegible] జక్రంబులనుసుందఁ ♦ జేసి రంచుఁ
[illegible] ♦ [illegible] పుదారసరహి వేగుఁ ♦ జుక్క వొడమె.

కృష్ణార్జునసంవాదము.

మ. లలితాహ్లాదవిధాయి [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] జుక్క దోఁచెన్నభిన్. 1173

సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. అరుణకిరణుఁడు పద్మి[illegible] ♦ [illegible] గాల మనియెడు ♦ బాణకారి
తారకామండలము సేయఁ ♦ [illegible], జక్కఁగాఁదూర్పునను వేగు ♦ జుక్క వొడమెం.

వల్లీపరిణయవిలాసము, 2 పద్య 113.

సీ. [illegible] ♦ [illegible] వెడలఁబోయెడుతతిని రే ♦ వెలఁదివిప్పు
కొప్పునందుండి [illegible] ♦ [illegible], విరులబంతి నాఁదోచెం చె ♦ వేగుఁజుక్క.

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 114.

కోడికూత.

——:o:——

ద్విపద. తొలుకోడి కనువిచ్చి ♦ నిలిచి మై వెంచి, జలజల రెక్కలు ♦ సడలించి నీల్గి
[illegible] ♦ కంఠంబు విచ్చి, ముక్కున నీకెలు ♦ జక్కొల్పి కడు[illegible]

వెక్కించి మెడసాఁచి ♦ నిక్కి మిన్చూచి, కుక్కుటో కట్టని ♦ కూయక మున్న
ప్రబ్బతనాథ ప్ర♦బ్బతనాథ యనుచు, నుబ్బినీరోక్కుళ్లు కూ♦యుడుగక మున్నె.

పండితారాధ్యచరిత్రము, పు-రా. ప్రక.

ఉ. కోమలతామ్రచూళికల ♦ క్రొవ్విఁజసంజకుఁ బోరిదిపెట్టి ని
స్సీమకఠోరతారమతిఁ ♦ జెట్టుపలార్చుచునట్టులెత్తి వి
శ్రామముపోలెఁ గూసె విల♦సచ్చరమాచలకూటపక్కణ
గ్రామటికాకుటీరశిఖ♦రంబులఁగుక్కుటచక్రవాళముల్. 1177

శృంగారనైషధము, ఆ 8 పద్య 153.

మ. సకలాశాగతి నర్మకోపవిరతి ♦ శౌరిలక్రియారంభజా
త్మకపక్షత్రయికిన్ మదుచ్చరిలశ♦బ్దజ్ఞానమేమూల మిం
తకుఁబోలన్ వినుఁడంచుఁ దెల్పుగతిఁ జెం♦తం గొండపైఁ బల్లెలం
గృకవాకుల్ మొరసెన్ గృహోపరిఁదిరిభం♦గిన్ ఘుగ్ఘకంఠధ్వనిన్. 1178

మనుచరిత్రము, ఆ 3 పద్య 55.

క. ఇక్కువగతి పతిపాలికి, జక్కవజవరాలు చేర ♦ సంకేతపదం
బొక్కటియొసంగెనోయనఁ, గుక్కుటములు పక్కణములఁ ♦ గోంకృతిసలిపెన్.

రామాభ్యుదయము, ఆ 2 పద్య 103.

మ. సమయాభిజ్ఞతఁగుక్కుటంబు "వివిధ♦చ్ఛందస్క్రియామంతురం
తిమయామోభగవాన్వృషిః కుసుమధ♦న్వాదేవతామానినీ
గమనాయాంవినియోగ"మంచు నిజియా♦రంభించెఁగాఁబోలునా
నమరెం జ్ఞ్వాని మానినుల్ రతికిఁ దా♦మై నాథులం జైకొనన్. 1180

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 5 పద్య 56.

గీ. కోడితపలిప లెక్కలుఁ ♦ గొట్టుకొనుచు, నాయుక్రమమొప్పమీ లెవే♦కువనదుని యెడ
కనమగట్టినధూమాన ♦ ఘనముఁదోఁచు, నసమశరుఁడుచెప్పటఁ గొట్టి♦యాం ్చననఁగ.

కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 24.

మ. కమలాప్తుండిట బ్రహ్మయై యఖిలముం ♦ గల్పింపఁగా నిమ్మహా
స్త్రముబ్రాహ్మంబనఁ బొల్చు నేతదనుసం♦ధానంబు నించున్ప్రశాం
స్థములంచున్ జనకోటికిం దెలుపుచం♦దంబొప్ప ఘోషించెఁ ద
త్సమయారాధనజాతినాట్యమహిమమిం ♦ చం ద్రామ్రచూడౌఘముల్. 1182

చంద్రభానుచరిత్రము, ఆ 4 పద్య 139.

గీ. చక్రదీప్రదగు రాజశాసనమువలన, నెంచి మారుండు పాంథులఁ జేయఁ జాగెఁ
గావ రావే యటంచుజగంబువిందుఁ, గూర్చి మొఱ చేసెననఁగఁ గుక్కుటములఱచె.
రసికజనమనోభిరామము, ఆ 5 పద్య 104.

గీ. విరహిణీపాంథజనులపై వేఁట లాడి, గెల్పుఁ గొని యేఁగుచో మీనకేతనుండు
హాళిఁ బుట్టించువీరకాహళియనంగఁ, గుక్కుటముగూసెఁ గుక్కురోకోయటంచు.
సుభద్రాపరిణయము, ఆ 5 పద్య 121.

చ. తనువు సుఖేంద్రియార్తిఁ జగు తామసరాజసపాత్త్వికాఖ్య నే
మనుజున కైనఁ దోఁచగ దుష్కృమ సత్తమ(?) రీతి నొప్పు నీ
మనుపులనార్వణ్గొమునకు మత్సరనైజరి నిట్టులంచు వే
గునిసి త్రిభంగియుక్తముగ గూసెను సప్పుడు కుక్కుటోఘముల్. 1185
ఉత్తరరామచరిత్రోపాఖ్యానము, ఆ 1 పద్య 47.

క. రెక్కలు విప్పి లిచియూఁకెలు, ముక్కునఁ జక్కంగదిద్ది ముందటికి మెడల్
నిక్కించిమిన్నుఁ జూచుచుఁ, గొక్కురొకో యనుచుఁ గూసె గొల్లనకోళ్లుల్.
సురాభాండేశ్వరము, ఆ 1 పద్య 115.

ఉ. నాయెద వేలు సేయకిఁక నాయెడ డగ్గఱ జేరి నన్ను ర
మ్మా యనుసట్లు పిల్లులరయంగని చక్కటిలాగలాఁగపై
కోయుమఁ గాచె నా మనవిరోధుల కిమ్మగు వేళ కొక్కురో
కోయనినట్లు పెల్లఱచె గూటను గుక్కుటకోటి వేకువన్. 1187
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

గీ. చక్రపరిపాలనముసేయుసంభ్రమమునఁ, దరలిచనుదెంచులోకబాంధవుని బిరుదు
కాహళులనంగఁ జారులకళలుగ్రుంగ, గూట వేఁకువ నెందుఁ గుక్కుటము లఱచె.
వేంకటేశ్వరవిలాసము, ఆ 2 పద్య 116.

క. రెక్కలు విదలించుచుఁ దన, ముక్కున చరణములు దీటి పొలుపుగగనముల్
మక్కువ ముందఱఁ జూచియు, గొక్కురొకోయనుచుఁ గోడిగుంపులు గూసెన్.
గయోపాఖ్యానము, ఆ 1.

క. కాలజ్ఞానముదెలియని, దేలీలన్ నరులు సేఁత లెఱుఁగ రనుచు వే
మేలుకొలిపినట్టులన, క్కాలంబునఁ గుక్కుటములు గడు వడిఁ గూసెన్. 1190
శశిపతీపరిణయము, ఆ 3 పద్య 130.

మ. తమిసంకేతగృహంబులన్ విటుల మోదంబొప్పఁగాఁ గూడి కా
సుమబాణాసనకేళిఁ దేలు కులటాస్తోమంబుతో నయ్యెనా

గను మా...ల్పు... దెంచె నింక నిలువం ♦ ...గాడంచు ... నా
రిపి ముమ్మ్యటికిఁ ... నలరా♦రెంబాపు...మాశన్వయుణ్. 1193
సుముకోమనోల్లేరంజనము, (ఉల్లా) 5 పద్య 74,

ప్ర భా త ము.

—:0:—

గీ. రాలియున్న పుష్పపంక్తి♦రము విదిర్చి, చెన్నుగా నున్న చేసిన ♦ కొజ్జ యనఁగ
వేఁగుటయుఁజుక్కలన్నియు♦విరిసివిశద, భాతిఁజెలువొందెఁ జాపనం♦బరతలంబు.
భారతము, (విరా) ఆ 2పద్య 239.

సీ. లెక్కింపఁ జాలకనై ♦ చుక్కలాకసమునఁ, బ్రాఁతముత్తియముల ♦ పగిది నుండ
నొచవెడు కెంజాయ ♦ నుదయాచలముమీఁద, మాణిక్యవేదితో ♦ మచ్చరింప
నాకాశనదికేగ్రి ♦ నమృతభానుఁడు మేని,మించుఁ గొల్పడి ముదిఁయంచఁబోలఁ
జలిగాలిసోఁకునఁ ♦ దెలిసికొండొకవడి, కవలెల్లజక్కవ ♦ కవలఁ బెరయ
గీ. వెలరువాఱుచు గృహదీప ♦ వితతి యొప్ప, విరులపైనళుల్ గోరంట♦విరులదొరయ
నళినములుకుముదములనవ్వ(?)♦నలుదెసలను, జాలబెరయంగఁప్రత్యూష♦వేళయయ్యె.
కేయూరబాహుచరిత్రము, ఆ 4 పద్య 26.

ఉ. అళికుల మల్లనల్ల నవ♦హల్లక మొల్లక కేసరోల్లస
ద్దళవనవిందమందిరవి♦తానము చేర నగాథదీర్ఘికా
జలజనవీనగంధములు ♦ చల్లుచుఁ జల్లనిగాడ్పు లిమ్ముల
న్బొలయ గృహాంగ్రిదీపములు ♦ పోఁడిమిఁ దూలఁ బ్రభాతమొప్పినన్. 1194
భాస్కరరామాయణము, (అయో) పద్య 25.

సీ. కుముదంబులొప్పు♦మ్మ మొగంబు మొగిడ్చె, నద్ధమద్ధంబు తో♦యజము విరిసె
స్యందనాంగంబింత ♦ నంతనుంజరియించె, నింతనింతఁ జకోర♦మీక విరిసె
విధుకాంతశిలవెడ ♦ వెడనీరిగిరితీసె, వెడసూర్యకాంతంబు ♦ వెచ్చనయ్యె
నిసియించుకించుక♦దెసల యంచుల నిల్చె, నించుకంచుకదివం♦బీరికెత్తెఁ దియును
గీ. దొలఁగిపోయెడు కుముదబం ♦ ధుద్యుతియును, వోఁచుచున్న సరోజబం♦ధుద్యు
తిఁ జిళ్ళమై శ్వేతరక్తముల్ ♦ సంక్రమించె,సకలదిశలను ప్రత్యూష♦సమయమునను.
శశాంకచంద్రికాపరిణయము, (పి. పీ.) ఆ 3.

ఉ. అరికెము నక్షసంపదలకి • నాత్మధనంబిడి పేదవడ్డదా
పను గడువంగఁ జాలదు గదా ధర నక్షలు కొంచె మీగినన్
జెనుకొని వస్తురంచు శశి • జెన్నెలప్రుల్లల నవ్వినట్లు ప్రి
న్నన నునుఁజాయవెన్నెల దంతర్చెఁ బ్రభాతమురాక చేయవన్. 1196

తారకబ్రహ్మరాజము, ఆ 2.

చ. దలమతిపోవు వెన్నెల వితంబది రక్తపటీరచర్చగాఁ
జలకని తారకావళి వినూత్రితహారమణిప్రజంబుగా
నలుతొలుసంజకెంపుపడ • యావకచిహ్నలు గాఁగ నంబర
స్థలియలరారెవేకువని • శాశశిభుక్తవిముక్తశయ్యనాన్. 1197

కవికర్ణరసాయనము, ఆ 4 పద్య 184.

సీ. మునువిలాసంబైన • దినపాదపము మొదల్, మగుడఁజిగిర్చిన • చిగురనంగ
గతనిద్రశక్రిభ•కర్ణతాళానిలే,రితకుంభసిందూర • రేణు వనఁగ
ధ్వాంతజాలమువీఁద • దండెత్తుభానుమం,తుని వెలిగొల్లెన • తోఁపనంగ
మార్తాండపథరోధి•మందేహబలపదో, ద్ధతపూర్వనగధాతు • ధూళి యనఁగ

గీ. పనజరంగస్థలినినాట్య•మునకు వచ్చు, సిరికిఁబట్టిన కెంబట్టు • తెర యనంగఁ
బ్రాగ్దిశాలి ప్రసన్నాంగ•రాగ మనఁగ, మెఱసెనరుణోదయప్రదీప్తి•మింటికెలన.

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 5 పద్య 58.

గీ. ద్విజకులమ్ముల కూఁతలు • దెసల నెగసె, నింకె నక్షత్రతేజముల్ • పంకజాత
మటు విజృంభించెఁ గువలయం•బట్టిటు వడె,నట్టులగుఁగాయరాజకం•బైనయెడల.

సారంగధరచరిత్రము, (చే. వేం.) ఆ 2 పద్య 187.

చ. చిరతరపుణ్యశీలలన • జీవిత నాథుఁడు వచ్చు భానుఁ డం
చరయఁగఁ బ్రాగ్దిశారమణి • యంబుజరాగమణీసమంచితా
భరణము లెల్ల యానులయు • భాసిలు దజ్జనితప్రభానము
త్కరమట నిండఁ బర్వె నన • గా నరుణోదయమయ్యె నెంతయున్. 1200

నలచరిత్రము, (సి. ధ) ఆ 4 పద్య 7.

సీ. భూరితిమిర- సంకాశ నాగిని తొలికొండ, పుట్టపై నిడిన నిర్మోక మనఁగఁ
బ్రత్యూషపక్షిసం•త్రస్తనాంధకారా బ్ధి, రహిఁ దోఁచునవసుధా•లహరియనఁగఁ
బద్మినీమిత్రుఁడు • బ్రహ్మవేషముఁ దాల్చ, తతీనిఁ బట్టిన వెల్ల • తెరయనంగఁ
గమనపంబులకుఁ గల • క్రొవ్వను గుర్తెల,పొడి యుంచుదీపంబు • పుటిక యనఁగ

గీ. వెలయ వేసవిఁ జుక్కలు ♦ వెన్నముద్ద, చెంతఁ జూపట్టుకాసువ♦స్త్రగయవంగ
మ్రుచ్చువేడుకకత్తెల ♦ మోము లెల్ల, వెలవెలనుబోవఁదూర్పునఁ ♦ దెలుపు దోఁచె.

తారాశశాంకవిజయము, ఆ 4 పద్య 125.

సీ. వనవాటికలయందు ♦ వరవిహంగవిహంగసమాజకూజిత ♦ కలరవంబు
పారిజాదములయందుఁ ♦ బాఠకోద్గీతభూపాళాదిగీతికా ♦ బహుళరవము
గోస్థానములయందు ♦ గోపకాహ్వానోత్సుకారంభసురభికాం ♦ భారవంబు
నళినాకరములందు ♦ నవనవోత్ఫుల్లార,విందబృందచలన్మి♦ళిందరవము
గీ. స్నానఘట్టంబులందు మ♦జ్జనవిధాన, నిరతవిశ్వంభరామర♦నికరపఠిత
సుపరిశుద్ధసామధ్వని♦ సూక్తరవము శ్రావ్యమైయొప్పె నయ్యుష♦స్సమయమునను.

కవిరాజమనోరంజనము, ఆ 5.

సీ. పౌండరీకసమృద్ధిఁ ♦ బాపఁగా శశికీర్తి,మలఁగెనా వెన్నెలల్ ♦ కలఁకఁ బాఱెఁ
జతివివక్షతనుద్రిక్త ♦ సతులకన్నులపోల్క, రాజు చెన్నఁజెఱఁజకో♦రములు బడలెఁ
బద్మినుల్ వెతఁజెందఁ ♦ బరిహసించినదోష,మున నాఁగఁ గుముదినుల్ ♦ మురువు దొఱఁగె
శాంధసంవాహపా♦పమున మూర్ఛిలె మారుఁ,డన రతికుచముల ♦ నలసి తూఁగె
గీ. నిదుర లుడిగి పున్నాగతి ♦ కెడల వ్రాలు, వాలుగంటులయాణిము♦త్యాలసరుల
శైత్యమున నుక్కడడె రభ♦సమున లేచు, లత్పతుల నవ్వె దీపికల్ ♦ ధవళరుచుల.

ఉత్తరరామాయణము, ఆ 4 పద్య 242.

సీ. తురగరింఖాముఖో♦త్థాతరేణువులీలఁ, గలయంగ నుదయరా♦గంబు పర్వె
మేదురమాగధ ♦ నాదంబుగతిఁ బద్మ,నిర్గతసారంగ ♦ నినదమలర
సకలవాద్యములఘో♦షములీల నెల్లెడ, విహగారవంబులు ♦ వెలయుచుండ
మణీయకాహళా♦రావంబుగతిఁ దామ్ర,చూడధ్వనులు మిన్ను ♦ సోడుముట్ట
గీ. బలసి తనుఁ గ్రమ్మ నడతెంచు♦ బలములీలఁ, గిరణనిచయంబు నిగుడుచుఁ♦ గిలిగొనంగ
నపరి దినరాజు రేరాజు ♦ వంటఁ దఱుము, కరణి నెంతయు నుదయాద్రి♦ మెఱసెనపుడు.

కిరాతార్జునీయము, ఆ 3 పద్య 159.

సీ. సారసశ్రేణిక ♦ సత్కాంతిఁ జెన్నొందెఁ, గైరవంబుల కెల్లఁ ♦ గలిగె దిగులు
చక్రవాకంబులు ♦ సంతోష మందెను, భయమున్నను జకోర ♦ పటలి కెల్ల
భానుతేజంబు న♦ పరిహార మయ్యెను, పలుచనై చుక్కలు ♦ జలనె మింట
మిన్నకలనుసాకు ♦ మేనెల్ల నిండెను, పక్షులరవములు ♦ ప్రబల మయ్యె

సీ. [illegible] మంచాల మస్తాద్రి♦యందు నిలిపి, దానవారాతికీర్తనల్ ♦ తఱచుగాను
[illegible]చేసిన ఫక్కిల ♦ పరిపన ఖన, దిశలు తెలుపెక్కె సంతటఁ ♦ జెల్లవాఱె.
గయోపాఖ్యానము, ఆ 1.

మ. దివి నంతంతకు దారకల్ వడఁజెఁ బ్రా♦గ్దిగ్భాగరాగవ్రజం
బవియం జొచ్చెను దీపకాంతులు మహా♦బారంగులన్ దేలె యా
పవనుం జల్లనఁ జల్లగాలి విసరెన్ ♦ బ్రాంతంబుగాఁ జంద్రుఁడున్
రవి తేజంబుపు జంకి క్రుంకె ననఁగా ♦ రాత్రియంతమై యొప్పినన్. 1205
బృందావనవిహారము, ఆ 3.

చ. తెలపల నైన చీఁకటి ప్ర♦భాపరిహీణత దోఁచు తారలున్
గలఁగు పిటీపిటోత్కరముఁ ♦ గందినచంద్రుఁడు మూతివిచ్చుతో
కులవిలసిల్లు తామరలు ♦ గూళ్లను మేల్కొను పక్షులున్ రుచుల్
వలిసిన చెందొవల్ గరగి ♦ వేకువ దాఁ బొడసూపె నంతటన్. 1206
ఉద్భటారాధ్యచరిత్రము, ఆ 1 పద్య 46.

ఉ. పిట్టలు గూసెఁ జీకటుల ♦ పెంపెడఁ బాసె మెఱుంగురిక్కచాల్
ఓట్టిగ మాసె జక్కవలు ♦ వేడుక నొండొరు డాసెఁ గల్వలె
ప్పట్టునఁ దెవ్వ వాసె వెత♦వాసిన తమ్ములు పొంగి తేంట్లకున్
బెట్టిన విందు చేసె పిలు ♦ నేర్పనమూసె మరుండు వేకువన్. 1207
రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 50.

సూర్యోదయము.



సీ. నీరజాకరములు ♦ నిష్టమైఁ జేసిన, భవ్యావపంబుల ♦ ఫల మనంగ
దివసముఖాభినం♦దితచక్రయుగ్మకం, బుల యనురాగంపుఁ♦బోవసంగ
[illegible]హాగబ్రిహ్మమ♦హానుభావంబులో, క్కటి గాఁగఁ గరఁగిన ♦ గట్టి యనఁగ
[illegible]నేత్రయా ♦ లతికాచయము పెను, పొందఁ బట్టెడు మూల ♦ కంద మనఁగ

గీ. నఖిలజగముల కన్నులై ♦ యొసఁగుచు జనస, మాజకరప్రతటహృదయస♦రోజములకు
ముకుళనంబును బ్రోక్షణంబు ♦ గాను నొనర్చి, భానుబింబంబు ప్రాగ్దిగ్ద్రి♦పైవెలింగె.
భారతము, (విరా.) ఆ 2 పద్య 241.

ఆ. అంత నుదయశైల ♦ మున నర్కదుర్గము, సమితియందుఁ గాంతి ♦ చారుభంగి
నెఱయ నిరిసి తోలుత ♦ నెగసిన యుజ్జ్వల, స్తబకమనఁగఁ బద్మ♦సఖుఁడు వొడిచె.
భారతము, (ఉద్యో) ఆ 2 పద్య 11౦.

సీ. ప్రాచీనశైలాగ్రభాగస్థమగు నశో,కంబునఁ జిగురుటాం♦కంబు లనఁగ
నష్టాధిపతియని♦వాసప్రఁ గొలుచఁ జే,రినయింద్రగోపక♦శ్రేణి యనఁగ
నురుతరప్రాచ్యభూ♦ధరమునె త్తంబునఁ, బోఁడుమ గైరికగండ ♦ శిల యనంగఁ
గాశ్మీరపటమునఁ ♦ గావించి సురపతి, విడియ మాడెడు పూలుఁ♦బడెఁగయనఁగ
గీ. నరుణకిరణుండు దోతెంచె ♦ నంబుజాత, నర్మసచివస్మితాపాది ♦ నంబునంబుఁ
జతురుఁడై యుష్ణకరములఁ♦జక్రవాక, తాప ముడుపుటనాశ్చర్య♦భాముఁడగుచు.
దశకుమారచరిత్రము, ఆ 5 పద్య 128.

మ. తనతేజంబున నన్యతేజముల వి♦ధ్వంసంబునొందించి యెం
తును సన్మార్గము సుప్రకాశనగతి♦ద్యోషంబుగాఁ జూపియ
త్యనురక్తోజ్జ్వలమండలుం డగుచుఁ బూ♦ర్వాదీంద్రధరాసనం
బున నొప్పెన్ గ్రహరాజు విశ్వముకరిం♦బుల్ మోడ్చి సేవింపఁగన్. 1211
హరివంశము, (ఉత్తరభాగ.) ఆ 3.

చ. అనితరకాంతిఁ బద్మినిఁ బ్రి♦యాతిలకంబు మెఱంగిపోయి తే
రొనసినవేడ్కఁ గొండుపద♦ముగ్ధమెయిన్విహరించి మేనఁ జం
టినవరాగలీల జిగి♦కెక్కఁగ నాడి యొదింగి యొయ్యనొ
య్యనఁ జూపుచూపెనా నుదయ♦మయ్యెఁ బతంగుఁడు ప్రాగ్ముఖంబునన్. 1212
నృసింహపురాణము, ఆ 3 పద్య 116.

మ కమలామోదమెలర్ప నేత్రసుఖదా♦కారంబు రంజిల్ల ను
త్తమవందారుకిసంకరర్వ మెసఁగన్ ♦ ధర్మార్థకామక్రియా
దిమమూలంబన నొప్ప నెత్రుఁ డుదయో♦త్సేకప్రభావంబుచే
సమఁ డద్దేవున కిందువంశజుఁడు త♦చ్చందర్గుణశ్రేణులన్. 1213
కావ్యాలంకారచూడామణి. (ఉల్లాస.) 3 పద్య 114.

సీ. ధరణీధరములందు ♦ ధాతుపాషాణంబు, పాదపంబులయందుఁ ♦ బల్లవంబు
పాథోనిధులయందుఁ ♦ బవడంపుఁ లేఁదీగ, కాలాభ్రములయందుఁ ♦ గోలమెఱుపు

హరిపంతసాగంబు♦లందు సింధూరంబు, భూమిధ్రొదలియందు ♦ హేమభూ ష
యాకాశవీథియం♦దవతంసరత్నంబు, నబ్జజాండగృహంబు ♦ నందు దివియ
గీ. యగుచు బాలాతపముజగం♦బాక్రమింప, నంధకారము దిక్కుల ♦ నస్తమింప
భానుబింబము వొడిచెఁ బ్ర♦భాతలక్ష్మి, కబరిభారంబుమీఁది చెం♦గలువకచ్చు.
కాశీఖండము, ఆ3 పద్య 238.

సీ. పౌలోమిదనబాలు ♦ బాన్పుపైఁ గనుపట్టెఁ, బన్నినబవడంపు ♦ బంతి యనఁగ
నాయురర్థములవ్య♦యంబు లొత్తిలి చాటు, కాలజాంఘికుచేతి ♦ ఘంట యనఁగ
ఘనజంతుజీవిత ♦ కాలరానులవిధి, కొలువ నెత్తినహేమ ♦ కుంభ మనఁగఁ
బశ్చిమదిక్కాంత ♦ పరగఁ గైసేయుచో, ముందట నిడుకొన్న ♦ ముకురమనఁగఁ
గీ. గోకతాపోపశమదివ్య ♦ ఘుటిక యనఁగఁ, బద్మినీకాంతనోముల ♦ ఫల మనంగ
మూఁడుమూర్తులసారంపు♦ముద్దయనఁగ,మిహిరమండలముదయాద్రి♦మీఁదనొప్పె.
భాగవతము, స్కం 10 పూర్వ, పద్య 1302.

సీ నలినదళంబుల ♦ కలకొని వెలయించి, కువలయదళముల ♦ కొ్రవ్వణంచి
కుసుమబాణుని పెంపు ♦ కొంత విచారించి, విరహులఁ బట్టిన ♦ వెట్టఁ దెలిపి
యంధకారము నెల్ల ♦ హతమును గావించి, చుక్కలతేజంబు ♦ చక్కఁ జెట్టి
మదచకోరంబుల ♦ మదములు విడిపించి, నిఖిలజగంబుల ♦ నిద్ర మాన్చి
ఆ. వెండిదీప్తి దిశల ♦ వెనచల్లి మునులును, నమరసంఘములును ♦ నర్ఘ్యజలము
లొసఁగఁ బూర్వశైల♦దెస నభిరమ్యుమై, తామ్రకిరణుఁడైన ♦ తరణి వొడిచె.
వీరభద్రవిజయము, ఆ 3 పద్య 122.

సీ. మొగుడుతమ్ములఁజిక్కు ♦ మగతేఁటియలుఁగులు, సడలిపోఁజేయు వి♦శల్యకరణి
కాలవశంబునఁ ♦ గడచన్నవాసర, శ్రీఁగ్రమ్మఱించుసం♦జీవకరణి
రేయనువాలునఁ ♦ బాయులైనరథాంగ,తతుల హత్తించు సం♦ధానకరణి
తిమిరంబుచే సొంపు ♦ సమసినదిశలకు, వన్నియనొసఁగు సౌ♦వర్ణకరణి
గీ. మించు బీరెండ నగ్నిఁ బు♦ట్టించు నరణి, కలుషఘోరపయోరాశిఁ ♦ గడపు తరణి
తోఁచెఁ బ్రాచీమహీధరో♦త్తుంగసరణి, పాఁజదువుమానికంబుల ♦ బరణి తరణి.
పారిజాతాపహరణము, ఆ 4 పద్య 49.

సీ. తనుఁబాసిశశిదవ్వు ♦ చనినవెవ్వగఁబోలెఁ, దొలిదిక్కుజవరాలు♦వెలుకఁబాఱెఁ
బ్రథమాద్రి సభయందుఁ ♦ బఱచిన కెంబట్టు, జముకాణ మనఁగ రా♦గము జనించె
ధవుఁగూర్మి కొసరుచు♦న్నవివోలెముఖరాళి, వనరుహాస్యములఁబ♦ద్మినులు తెఱచె
భానూప్మభీతిము♦న్పడిన చుక్కలభంగి, దొరలె వేకువ గాలి ♦ దరులమంచు

గీ. కాలగుణయుక్తి మించిచ♦క్కటికి నెగయ,వాసవునిపట్టిపాడుపుగా ♦ వైచియాడు
గచ్చుచమరినదారుచ♦క్రంపుబిళ్ల, వోలె నొయ్యన(బ్రాచిలే(♦ బొద్దు వొడిచె.
మనుచరిత్రము, ఆ 5 పద్య 40.

ఉ. ఏ(గలలోన నొండెఱు(గ ♦ నీవెవిభుండవు నందియంబునా
పై(గలదేని చూడుమని ♦ పార్థిశ గౌతమదార జారునిన్
దా(గడు నమ్ము(జేయుటకు(♦ దార్గ(గ నెత్తెడు నట్టి యెఱ్ఱ(గా(
గా(గిన మడ్డుచందమెస♦గం గనుపట్టె నినుండు నుష్ణతన్. 1219
ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 5 పద్య 60.

సీ. మిళితభూగగనాంత♦ముల సందువిచ్చిన(, గాన్పించుబ్రహ్మాండ ♦ కాంతి యనగ
దిశలెన్నుచిదిపూర్వ ♦ దిశయని బ్రహ్మని,ల్పినయట్టి మొదలిటి ♦ లెక్క యనగ
నుదయాచలాధీశు ♦ నుత్తమాంగంబున, భాసిల్లు హోంబట్టు ♦ పాగ యనగ
గగనాఖ్యపనసవృ♦క్షపరికాండోపరి, భ్రాజితంబగు పక్వ ♦ ఫల మనంగ
గీ. దారకాభర్తచంద్రికా♦క్షీరభోజ,నాంతమున(బూర్వసంధ్యయు♦న్కాంత వెలిచి
లీల(జేర్చిన పసిడి ప♦ళ్లెర మనంగ(, దరణిబింబంబు గాన్పించె ♦ వరుసతోడ.
కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 34.

చ. పదలకపద్మరాగమణి ♦ వట్రువబ్రాల(గ(బట్టి నేర్పుపెం
పొదవగ(దూర్పుకొండపయి ♦ కొప్పుగ(దెచ్చి జగద్గురుండు దా(
ద్రిదశవరేణ్యుకట్టెదుర(♦ దేకువ నిల్పిన దర్పణంబునా
నుదయమునొందె భానుడు స♦ముజ్జ్వలకోకనదప్రదీప్తులన్. 1221
మొల్లరామాయణము, అయో. పద్య 23.

ద్విపద. తెలిరుబో(డులమాన♦ఘనముల(దివియు, నలినాస్త్రుచోరక♦న్నపుగత్తి యనగ
సామీనసతిదాల్చు ♦ నట్టి ఉపంక, నామమోయన(దోచె ♦ నలినారియపుడు.
అష్టమహిషీకళ్యాణము, ఆ 2

ఆ. తప్పలేకరాజు ♦ తనుడించియపర(జెం, దుటయు(దాను మిగుల ♦ దోషయగుట(
బ్రాచిలోకమెఱు(గ(♦బాల(బుట్టెడువాని, పోల్కి నెఱ్ఱనగుచు(♦బ్రొద్దువొడిచె.
కవికర్ణరసాయనము, ఆ 4 పద్య 196.

ఉ. వనరుహవైరి పద్మినిని ♦ వావి దలంపకపాదతాడనం
బున నదరింప(గార్శ్యమును ♦ బొందుచు రక్తములోననుంచిరో

వ్యానఁ బలపంచెఁ దన్నువల♦యంబుహసింపఁగ నంచుఁ గుక్కుట
ధ్వనియనుమాత పల్కు విని♦ వచ్చెననన్ రవి దోఁచెఁ దూర్పునన్ 1224

పట్చక్రవర్తిచరిత్రము, ఆ 3 పద్య 74.

ఉ. శంకఁ దొలంగి చంద్రుఁడను♦ జాజులపొట్లము వైవఁ బూర్వది
క్పంకజగంధి తత్ప్రతికిఁ♦ బైనివసంతమునల్లఁ దెచ్చెనాఁ
గుంకుమగంధసారరస♦ గుంభితచర్మవిశేషభస్త్రినాఁ
బంకజబాంధవుం డలరెఁ♦ బ్రాగ్గిరికూటశిఖాతటంబునన్. 1225

భానుమతీపరిణయము, ఆ 3 పద్య 87.

చ. క్రమమున మిత్రమండల మ♦ఖండితపండితధామభూమచేఁ
గొమరు వహించెఁ బూర్వగిరి♦కూటముమహోన్నతపీఠవాసియై
యమరకులాధినాథసము♦దంచితపట్టనసౌధపాళిపై
నమరెడు కుందనంపుగడి♦యారపుగంట యనంగ నెంతయున్. 1226

చమత్కారమంజరి, ఆ 3 పద్య 40.

సీ. తిమిరకుంచివిదార♦ణమునకు నుదయాద్రి, దరినిర్గమించు కే♦సరి యనంగ
శీతాంశుకిరణమూ♦ర్ఛితపద్మలక్ష్మికి, సముచితజీవనౌ♦షధము నంగ
యామినీవిరహివి♦హంగదంపతులకు, సాంగత్యమొనరించు♦ సఖుఁ డనంగ
భువనాంతరక్షేత్ర♦మున నంశుబీజముల్, వెదవెట్టుకర్షక♦ విభుఁ డనంగఁ
గీ. బరమ మునిపుణ్య పరిపాక♦ ఫల మనంగఁ, బ్రాక్సతీపద్మరాగద♦ర్పణమనంగ
జంభరిపుసౌధకాంచన♦కుంభ మనఁగ, సూర్యుఁ డుదయించె నభినంది♦తార్యుఁ డగుచు.

వరాహపురాణము, హరిభట్టు.

క. ఘనతిమిరోరగకబళిత, వనజాసననిర్మితాండ♦ వర్ణితసంజీ
వన మిది యన నుదయించెను, దినకరుఁడు సురాధినాథ♦ దిగ్భాగమునన్. 1228

మత్స్యపురాణము, ఆ 4 పద్య 80.

సీ. తరణివచ్చునటంచు♦ గురుతమోవారాశి, మగ్నులందఱును స♦మ్మదము పూన
హంససమాగమం♦బయ్యె నంచుఁ బ్రబోధ, కాము లెంతయుఁ గౌతు♦కము వహింప
మిత్రసంగతి నైన♦ మేలు గల్గె నటంచు, నతిబాధ గనువార♦లాదరింప
నినుఁడు గల్గెనటంచు♦ఘన తస్కరాదిక, భీతిఁ జెందినవారు♦ ప్రేమ పూన
గీ. గగనమణి యబ్బె ననుచు శ్రీ♦కాంతుఁ గన్న, మనుజులందఱు నానంద♦మనుభవింప
నిఖిలభువనప్రకాశకో♦న్నిద్రలీల, భానుఁ డుదయించె నా తామ్ర♦భానుఁ డగుచు.

సీమంతినీకళ్యాణము, ఆ 3.

ఉ. ఆవనజాప్తుఁ డద్రిపయి♦నంబుధి స్వప్రతిబింబముం దగన్
గేవలమైన యద్భుతము ♦ గీల్కొను చక్రయుగంబుగా మయూ
ఖావళినూత్రసంహతియుఁ♦గా భువిఁ బాంథులమేలుతూరుపన్
జావిలిఁదెల్పు ఢక్క యను♦చాడ్పున నొప్పె విచిత్రభంగిరై. 1230

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 121.

మ. బిసినీకాంతవియోగసంజనితగ♦ర్భీభూతతాపజ్వరో
ల్లసదార్తిం గృశియించుచున్నయెడఁ గ♦ల్యప్రాజ్ఞవైద్యుండు చే
ర్పెసఁగన్ దత్ప్రబలోపతాపముడుపన్ ♦ హేలాగతిం దెచ్చు బల్
రససిందూరపుటుండయో యనఁగ మా♦ర్తాండుండు దోఁచెన్ దివిన్. 1231

రసికజనమనోభిరామము, ఆ 5 పద్య 114.

చ. సమయవినోదిమిన్ననెడి ♦ చక్కని రంగమునందు సర్వది
గ్రమణులు చూడఁ గారడము ♦ రక్తిని జూప విధుండనెండున
గ్దము నొక కర్ణమం దునిచి ♦ దాపలికర్ణమునందు హేమచ
క్రము వెడలంగఁ దీసెననఁ♦గా రవి దోఁచెఁ బ్రభాప్రభావుఁడై. 1232

బిల్హణీయము, ఆ 3 పద్య 187.

మ. తమముం బాయఁగఁ జేసి రాగగుణముం ♦ దప్పించి సన్మార్గవ
ర్తిమతంబొప్పఁ దపంబుపెంపుననువ♦ర్ణిష్ణుత్వముం గాంచి లో
కము లెల్లంగనుఁగొంచు సజ్జన నమ♦స్కారార్ఘ్యదానంబులం
బ్రమదంబొంది వెలింగె యోగికరణిం ♦ బ్రద్యోతనుం డయ్యెడన్. 1233

అనిరుద్ధచరిత్రము, ఆ 3 పద్య 89.

చ. తొలుతటిదిక్కుదీవులట ♦ తోడనె భూధవునాజ్ఞ చేకొన
న్కలయకనిల్చుతద్ధవళి ♦ మంబను తెల్లనిశానిచేరువన్
వెలిఁగెడు పద్మరాగయుత ♦ విశ్రుతకాంచనకుంభమో యనన్
జలరుహబాంధవుం డుదయ ♦ శైలముపై గనుపట్టె వయ్యెడన్. 1234

ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము, ఆ 1 పద్య 53.

ఉ. వాసెదవాని గువ్వలర♦వంబులవెంతయు మూర్గిమూర్గి గో
త్రానురమంత్రితాంబువులు ♦ త్రావి సమీపదిశన్ నిశాచర
గ్రాసముగా ననూరరుచి ♦ రక్తజలాన్నము లెత్తిచల్లఁ బ్రా
చీసతిగాంచెఁ బుత్త్రి నతి♦చిత్రచరిత్రుఁ బవిత్రమిత్రునిన్. 1235

రుక్మిణీపరిణయము, స. భ. ఆ 2 పద్య 288.

ఉ. కాలము దా విభుత్వమును ♦ గన్నది గాన నభఃప్రదేశమా
లీలను దోఁప మైత్రికిని ♦ బ్రేమయొసంగిన పద్మరాగమో
యేలికరాకఁ గాంచ మది ♦ హెచ్చివెలింబడు పద్మరాగమో
నారవియుం దదాభగఁ గ ♦ నంబడెఁ దూర్పున మింట నయ్యెడన్. 1236

పార్వతీపరిణయము, ఆ 5.

చ. కలువలసొంపుదాఱె భుజ♦గంబులు పుట్టలఁ దూఱెఁ దారకా
వళి రుచిజాఱె జక్కవల ♦ వంతలు దీఱెఁ జకోరకవ్రజం
బులసుఖమాఱెఁ దమ్ములకు ♦ మోదము లూరె నిశాకరద్యుతుల్
వెలవెలఁబాఱెఁ దూర్పుదెస ♦ వెల్లడిగాఁ దెలవాఱె నయ్యెడన్. 1237

భల్లాణచరిత్రము, పో॥ వీ॥ ఆ 1.

సీ. హరిదిగధ్ధికరగ్ర♦హణవేది గౌరోద,యము నిశాభవ్యాప్తి♦రము వళక్షు
ఖమ్మరతోల్లాభ ♦ కాయమానముఖగ, పంక్తిసత్తోరణ ♦ ప్రతతినీల
కంఠధ్వనులు వీర♦కాహాళరావముల్, తతపక్షినినదవా♦ద్యములుభృంగ
సంభావనాద్విజుల్ ♦ చక్రివివాహప,తులుకాశ్యపిపురో♦హితుండు గాఁగఁ
గీ. గల్యబాలవరుని దివా♦కన్యఁ గూర్చి, హారతులొసంగఁజన్నలా♦స్యాకరదళ
శతమణీదీపవర్తికాం♦చనసుపాత్ర, యన సహస్రకరుం డొప్పె ♦ నంబరమున.

గణోదయము, ఆ 2 పద్య 45.

చ. అలయక బాలసూర్యుఁ డుద♦యాద్రిశిఖాంగణమందు నాడుచున్
జెలువుగఁ జారుపద్మినుల♦చే ససరోరుహవక్త్రహాసమున్
గలుఁగగ వీక్షితుండగుచుఁ ♦ గమ్రఖగధ్వనిఁ జేరఁ బిల్చిన
ట్లలరు నభోంకమందునిహి♦తాగ్రకరుండయి యొప్పె లీలతోన్. 1239

శిశుపాలవధ, ఆ 8 పద్య 36.

సీ. ఆకాశవాణినో♦య్యనఁదాల్చు తమ్మికెం,పుల గొప్పనింబోలి ♦ పూస యనఁగ
వేలుపుదొరకొమ్మ ♦ మేలి ముత్తెపు పేర్గ,నొగి కొల్కిబెట్టిన ♦ పగడ మనఁగ
విమలరంభాలలా♦టమున చుక్కతెఱంగు, సమకూర్చినట్టి కుం♦కుమ మనంగ
సముచిసూదనునిక్రొ♦న్ననతోఁటలోఁబూను,గొరలు దాలిమ్మపూ♦గుత్తియనఁగఁ
గీ. బూర్వదిగ్భామినీమణి ♦ పువ్వుఁబోండ్లఁ, గూడి యాడెడు తెరిమూల♦నూడి పడిన
రాజి తారుణవికచ స♦రోజ మనఁగఁ,బ్రాక్శిఖరిఁదోఁచెనంభోజ♦బాంధవుండు.

నీలకుంతలావిలాసము.


ద్విపద. తనయుని పెండ్లికి ♦ ధరణీధరారి, ఘనతఁ గట్టిన మేలు♦కట్టో యనంగ
నిందీవరాక్షితో ♦ నెలమిజయంతుఁ, డుంది వసంతంబు ♦ లాడెనో యనఁగ
నిల ధరేంద్రములతో ♦ నింద్రుండు పోరి, జలజల రక్తంబు ♦ సల్లెనో యనఁగ
నరుణోదయంబయ్యె ♦ నంతలోపలను, వరవైభవంబున ♦ వాసవుఁడిడిన
కొలువులో జగజంపు♦గొడుగోయనంగఁ, జెలువొప్పుపూర్వాద్రి♦శిఖరంబుమీఁదఁ
జలమున హరివేయు ♦ చక్రమో యనఁగ, జలరాశిపుట్టంబు ♦ సతిధరియించు
పాలుపొందు పావట ♦ బొట్టో యనంగ, బలభేది మెడనున్న ♦ పతకమో యనఁగ
నటనతో నింద్రుని ♦ నాతిపై నున్న, పటువైన చెంగల్వ ♦ బంతియోయనఁగ
భానుఁడప్పుడు తూర్పు♦పర్వతంబునకు, మానుగాఁజనుదెంచె♦మహియెల్లఁబొగడ.

నలచరిత్రము, చ. రా. ప్రథ. భాగ.

ఆ. వెచ్చకాండ్రమదుల ♦ వేడుక డిందంగ, పాటు లలరి పగటి ♦ పనుల కడర
వడిగఁ గాఁపువారు♦పనిపాటలకుఁ బోవ, తూర్పుకొండమీఁదఁ♦దోఁచెఁ బ్రొద్దు.

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 51.


మధ్యాహ్నము.



సీ. పద్మినీపద్మాత ♦ పత్రంబు శిథిలమై, తాగ్రమై రాయంచ ♦ యాశ్రయించెఁ
బాలుప్రవర్తన ♦ జాలంబుతో ఘోణి, పంచలరొంపిగ ♦ లంచియాడె
దూరోద్గమద్దావ ♦ ధూమమంబుదబుద్ధి, నెమ్మి లోపాదనూండి ♦ నిక్కి చూచె
జవరస్థజలము నా♦సానాళమునఁ బీల్చి, సామజంబిరుపక్క ♦ జల్లుకొనియె
గీ. సరసిపైనీరు సలసల ♦ దెరలె విపిన, సకలవీథులు నిర్మృగో♦చ్ఛయము లయ్యె
మట్టిమధ్యాహ్నమిది సుధా♦మధురవాణి, యగ్గమిచ్చోఁ బథశ్రమ♦మపనయింప.

పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 136.

సంధ్యారాగము.



ఉ. సురుచిరతారకాకుసుమ♦శోభి నభోంగణభూమిఁ గాలమ
న్గురువపుమాత్రధారి జత♦నంబున దిక్పతికోటిముందటన్
సరసముగా నటింపఁగ ని♦శాపతి కెత్తిన క్రొత్తతోఁపుఁ జెం
దిరయన నొప్పె సాంధ్యనవ♦దీధితి పశ్చిమదిక్తటంబునన్. 1244

నృసింహపురాణము, ఆ 3 పద్య 78.

గీ. వామనానేకపముచక్ర♦వాళకుధర, ధాతుతటముగోరాడుచో♦ దరులువిఱిగి
కూలుటయు మింటికెగసిన♦ధూళి వోలెఁ, బర్వె నెఱసంజవడమరఁ♦బట్టుకొనుచు.

విక్రమసేనము.

చ. తరువులయందుఁ బల్లవప♦దస్థితి నద్రులయందు ధాతుబం
ధురగతి నంగనాజనవ♦క్షస్తనమండలిఁ గుంకుమంబునై
పరఁగుచు సాంధ్యశోణిమవి♦భాసురమై జలనాదదిక్తట
ద్విరదము కుంభసంభవవ♦వీనగళద్రుధిరంబునాఁ దగెన్. 1246

భాస్కరరామాయణము, యుద్ధ, పద్య 2633.

ఉ. ప్రమదమదాదిరేకమునఁ♦బ్రాసివిలాసవతీకదంబకం
బుమిసిన తమ్ములంపుఁగఱ♦యో యన నింగిలికంబుఛాయచేఁ
గమిసిన దాసనంపుఁబువు♦కాంతికి డాసిన కూర్మిచుట్టమో
కొమరున సంజ యంబరము♦కొంగునమాన్చెఁ గుసుంభరాగమున్. 1247

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 29.

క. సుందరసాయంసంధ్యా, వందనవిప్రార్ఘ్యతోయ♦వజ్రిహతోద్య
న్మందేహాసురరక్త, స్యందముక్రియఁ గెంపుసొంపె♦సఁగెనపరదిశన్. 1248

భాగవతము, స్కం 10 పూర్వ, పద్య 1289.

చ. తనువున నంధకారపుమ♦దం బలమి న్ననుభద్రదంతికిన్
న్మొనసినఁ జిందరేఁగి తప♦నుండనుమావుతుఁ గ్రుంకుమెట్టులో
యి మరులవైచినన్నొగిలి♦యచ్చట నెత్తురు గ్రక్కెనో యనన్
గనుఁగవగోరగింపఁ బొడ♦కట్టె సముజ్జ్వలసాంధ్యరాగముల్. 1249

పారిజాతాపహరణము, ఆ2 పద్య 32.

సీ. రవిబింబపతనదీ♦ర్ణపయోధిగర్భని,ర్గతశేషఫణిఫణా♦రత్నరుచియొ
దివసావసానసం♦దీప్తాస్తగిరిశిఖా, జ్యోతిర్లతాగ్రప్రతా♦నాతపంబొ
తపనధూర్దండని♦ర్గళితదిక్తటదృశ్య, కమలజాండకటాహ♦కనకఘృణియొ
చండీశతాండవో♦త్సవసంభృతతపా, హస్తాగ్రదీపక♦భస్తిచయమొ
గీ. దాగ్నిదాహచ్ఛిదాలిని♦దాగ్రిణమదప, దంజనాలానమూలశ♦య్యావిధాన
వారుణాధోరణాకల్పి♦తోరుశోణ, మృత్తికారాశియో యన♦మెఱసె సంధ్య.
మనుచరిత్రము, ఆ3 పద్య 17.

క. తొట్టుకొని సంజకెంప, ప్పట్టున రవిఁబాసి సితగ♦భస్తినెదురుకో
నట్టై సిరివచ్చుటకు నై, పట్టిన కెంబట్టుదిడ్డి♦పాలకిఁబోలెన్. 1251
రామాభ్యుదయము, ఆ2 పద్య 92.

సీ. వనజాలయమమూసి♦యినుజూడఁ దిలకించు, లలితాబ్జినీరాగ♦లక్ష్మియనఁగ
ఘనపదాయసపట్టి♦కఁదమోంజనముపట్ట,నపరాశయిడిన దీ♦పార్చి యనఁగఁ
గప్పుచూపుచుఁ బాంథ♦గణము నేఁచుపద్రోవ,కరిమేనిధాతుశృం♦గార మనఁగ
ద్విజనూక్తిఁ బతిరాక♦దెలిసి మోమెత్తిరా,త్రినహించుకాశ్మీర♦తిలక మనఁగ
గీ.సమయమృగహృతరవిరఘూత్తమునిసతిఁబ్రి,ఖామయిఁదమోనిశాటుండు♦పరవకుండ
వనలదామంబులోడాఁచి♦యమరులిడిన,పంచనాగౌరగాత్రినా♦పఱలె సంధ్య.
వసుచరిత్రము, ఆ 4 పద్య 7.

మ. ఇనుఁ డత్యుత్కటతేజుఁడై మెలఁగి భూ♦యిష్ఠానురాగంబునన్
దనుఁ జేరం జనుదేరఁగా నపరది♦క్సన్వీశిరోరత్నమె
త్తినసీరాజనమో యనం దదనుష♦క్తింబుట్టురాగంబుత
త్కనదాశాసతి మేనఁ బర్విరిసెనాఁ♦గన్పట్టె సాంధ్యద్యుతుల్. 1253
ఘటికాచలమాహాత్మ్యము, ఆ 2 పద్య 106.

సీ. పాటలంబులవన్నె♦తేటమంకెనలబిం,కము............విద్రు♦మములసొబగు
పద్మరాగంబుల♦పసపిరియంగుచ్ఛాయ, కుసుమమొప్పిదముకుం♦కుమముచెలువు
లత్తుకచెన్ను పల్లవసముల్లాసంబు, కాశ్మీరజాంగరా♦గంబుపూఁత
చక్కఁదనంబుహం♦సములచంచుస్ఫూర్తి. పటుపలాశద్రుమ♦ప్రసవకాంతి
గీ. బింబఫలవిభవము చంది♦రంబుఠీవి, యాదిగాఁగలరక్త(పదా)ర్థసమితి
నలుపకేళికినొకచోట♦నలమికూ(ర్చి), ననఁగఁజెలఁపొందె సెఱసంజ♦యపరదిశను.
ఉద్భటారాధ్యచరిత్రము, ఆ 1 పద్య 35.

సీ. తపనుఁడప్పన నేయఁ♦దివ్యనుగ్రహణార్థ,మటుదోఁచుఁచటులార్ఘ్య♦టార్చియనఁగ
నప్పుండు విష్ణుఁడై♦యరుగుతోడనఁ జను, పతగశేఖరుగరు♦త్ప్రతతి యనఁగ

లోకబంధునకు ర♦త్నాకరుం డెదురేఁగి, బడినివైచినమణి♦ప్రరుచి యనఁగ
నినునిరాకకు దిగం♦గనపాంగ వెలిఁజిమ్మ, తదనురాగరసాంబు♦ధార యనఁగఁ
గీ. అరుణతారాతికన్యాను ♦ సరణకరణ, సమయకాముకసముచిత ♦ క్రమవిరచిత
జవమనఃప్రీతసపదిసా♦క్షాత్కృతారు, ణావయవదివ్యశక్తి నా ♦ నలరె సంధ్య.
లక్ష్మీవిలాసము, ఆ4 పద్య 38.

గీ. అబ్జబాంధవఘీరటూభ♦రార్తమైన, జలధివల్లభదిశయను ♦ చంద్రముఖికి
నపుడొనర్చినకిసలశ♦య్యాయును బోలె, గుంజపుంజారుణశ్రీల ♦ సంజ దనరె. 1256
పరమయోగివిలాసము, ఆ 3 పద్య 227.

చ. తిమిరపుదాడికాఁడు చను♦దేరఁదొడంగెను నాకెదుర్పఁగా
సమయముగాదు గూఢతర ♦ చర్యనువర్తిలి వేగవచ్చెదన్
రమణఁదమోనుదాశ్రియము ♦ నన్నిలుమంచును నైజతేజమున్
గమలహితుండునిల్పెనన♦గాఁ బొడకట్టెను సాంధ్యరాగముల్. 1257
విప్రనారాయణచరిత్రము, ఆ 3 పద్య 23.

చ. సమయభిషగ్వరుండపర♦శైలపుఁగుప్పె దినేంద్రుఁడన్ రసేం
ద్రము నిడి పైఁదమూర్ధ్వకర♦తామ్రశలాకఘటించి వహ్నియో
గము నొనరింప సిందురము♦గాఁ బయికిం బ్రసరించెనాఁగరం
బమరెను సాంధ్యరాగము న♦భోంతరదంతురితాంశుభాగమై. 1258
ముకుందవిలాసము, ఆ 3 పద్య 41.

గీ. రాజు కువలయ మలరింప ♦ రాఁదలంచు, టెంచి సమయాధికారి గ♦ట్టించినట్టి
భవ్యకల్హారతోరణ ♦ పంక్తి యనఁగ, సాంధ్యరాగమువిలసిల్లె ♦ సాంద్రముగను.
రాజశేఖరవిలాసము, ఆ 1 పద్య 127.

సీ. చరమాద్రిశిఖరసం♦చరదభ్రచరవధూ, శ్రేణిగట్టినతోఁపుఁ ♦ జీర లనఁగ
నంబరారణ్యభా♦గంబునఁ దవుకొత్తు, గుజ్జుతేమావిచి♦గుళ్లనంగ
నంబుధీశ్వరురాణి ♦ హర్మ్యాగ్రభిత్తిపైఁ బొలుపారుజేగురు ♦ పూఁతలనఁగ
దిక్సతీమణులుమ♦త్తిలిచల్లులాడెడు, గడితంపుబగ్గుండి ♦ పొడు లనంగఁ
గీ. దిమిరమత్తేభరాజము♦ద్వృత్తి బయలు, వెడలుచో మేనఁ గనుపట్టు ♦ వితతగైరి
కప్రభాచ్ఛటలనఁగన♦ఖండలీల, సంజకెంజాయలలరె ది♦శాముఖముల. 1260
రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 94,

గీ. సవిధలబ్ధదినేశ్వరో♦గ్రప్రతప్త, వితతనిష్యందపశ్చిమో♦ర్వీధరస్థి
తప్రభాకరకాంతతా♦మ్రప్రదీప్తి, మెండుకొనెనో యనన్ ధాత్రి♦మెఱసె సంధ్య.
రామచంద్రోపాఖ్యానము, వా॥ వేం॥ ఆ 4 పద్య 107.

చ. దినకరుచెంగట న్వరుణ ♦ దిగ్గణికామణిరూపవైఖరుల్
గొనబుగఁ జూపి యంత రవి♦హూరిమి మెచ్చికుసుంభచేలమి
చ్చిన నది మేల్కొనుం గిడుచుఁ ♦ జెన్నువహింప బహిర్గతంబులై
యొనరు తదీయశోణరుచు♦లోయనఁ గన్పడె సాంధ్యరాగముల్. 1262
కృష్ణార్జునచరిత్రము, ఆ 1 పద్య 145.

మ. అపరాద్రీభవిభుండురాకతతిచా♦యానక్రసంగ్రస్తదే
హపరార్థుండగుచున్ విరావయుతుఁడౌ♦టాలించి హేలెంచి కా
లపయోజాతుఁడు లీలఁ దప్తహిమ దూ♦లన్ సూర్యచక్రంబుపై
చి పడంగొట్టఁగ జిమ్ము రక్తమన మిం♦చెన్ సాంధ్యరాగం బొగిన్. 1263
కృష్ణాభ్యుదయము, ఆ 1 పద్య 75.

ఆ. ఇనసమాగమమున ♦ కెంతయు రాగిల్లి, వరుణదిగ్వధూటి ♦ వస్నెమీఱఁ
గటితటంబునందుఁ ♦ గట్టిన కౌసుంభ, వస్త్రమో యనంగ ♦ వఱలె సంధ్య. 1264
గోపీనాథరామాయణము, యుద్ధ.

ఉ. వారిజసంభవాఖ్యవన♦పాలకనిర్మితమౌ వియత్తల
స్ఫారతరాటవీస్థలిని ♦ బశ్చిమదిక్కను పేర నొప్పి పెం
పారెడు చూతజాతము ది♦నాంతవసంతపువేళఁ దోఁప సం
ధ్యారుచిజాలకైతవము♦నం జిగురించి తనర్చె మెండుగన్. 1265
నయనోల్లాసము, ఆ 3 పద. 100.

చ. భువిఁగలవీరులండఱు న♦భోమణియుంజనఁ జూచి తాళిమిం
బవిసితొఱంగి వాద్ధిఁజొర♦బాఱువిధంబునఁ గ్రుంకుభానుపై
గవిసినరక్తధారలనఁ♦గా జరతాతపముల్ చెలంగుచున్
భువనము లెల్లనిండెఁ గుల♦భూధరగైరికమండలద్యుతిన్. 1266
విశ్వకర్మపురాణము, ఆ 5.

గీ. లేవనపుడునిశానర్త♦కీవధూటి, నాట్యమొనరింపఁదలఁచిమం♦దరనుతోఁపు
చెరయమర్చెంచెనోనాఁబ్రి♦దీప్తమగుచు, సాంధ్యరాగంబుప్రాగ్దిశా♦సరణిఁబర్వె.
ద్రౌపదీపరిణయము.

సీ. పాటలంబుల వన్నె ♦ తేటమం కెనలబింకము.........విద్రు♦మములసొబగు
పద్మరాగంబుల ♦ పసపిప్రియంగుచ్ఛాయ, కుసుమ మొప్పిదముకుం♦కుమముచెలువు
లక్తుకచెన్ను ప♦ల్లవసముల్లాసంబు, కాశ్మీరజాంగరా♦గంబుపూఁత
చక్కఁదనంబుహం♦సవ్రలచంచుస్ఫూర్తి, పటుపలాశద్రుమ ♦ ప్రసవకాంతి
గీ. బింబఫలవిభవంబుచం♦దిరముఠీవి, యాదిగాఁగల రక్తప♦దార్థసమితి
నలువకేలికినొకచోట ♦ నలమికూర్చె,ననఁగఁ జెలువొందెనెఱసంజ ♦ యపరదిశను.

ఉద్భటారాధ్యచరిత్రము, ఆ 1 పద్య 35.

క. హరివర్యకరగ్రహణ, స్ఫురితయనుపరాగఁగని వి♦బుధసంతతియం
బరముఁ బసంతములనిం, చిరనానసంధ్యప్రభావి♦శేషమువొలిచెన్. 1269

సర్వకామదాపరిణయము, ఆ 3.

సూర్యాస్తమయము.

ద్విపద. అంచితకరినపుం♦ఖాస్త్రాంశుతతుల, ముంచి రావణానిత♦మోగుణం బణఁప
భీమప్రతాపసం♦స్ఫీతుఁడై యున్న, రాముఁడేచాలుదు♦ర్వారుఁడన్మాడ్కి-
ఘనతరంబగుతన ♦ కరములు ముడిచి, వనజాప్తుఁడపరది♦గ్వనధిలోమునిఁగె. 1270

రంగనాథరామాయణము, రంగ యుద్ధ.

గీ. కమలినీకాంతయెంతయుఁ ♦ గందివంద, వారుణీసక్తుఁడై వసు♦వ్యయము చేసి
యరిగినట్లు సరాగిమై ♦ యంబరంబు, దొఱఁగి పశ్చిమజలధిలో ♦ నుఱికెఁ దరణి.

విక్రమసేనము.

గీ. విపులతరమైనకమలినీ ♦ విరహ మంది, పల్లవారుణభాసుర ♦ పటలమమర
నంగజాగ్నికి నోర్వని ♦ యట్లపోలె, వనజినీపతివారాశి ♦ మునిఁగె నంత. 1272

భాస్కరరామాయణము, యుద్ధ, పద్య 2634.

సీ. కడపంగరాకున్న ♦ కాలఖడ్గముచేతఁ, బగిలింటితలనేలఁ ♦ బడినయట్లు
సాయంతనంబను ♦ జారిరిజలధిలోఁ, బచరింప వలడిగఁ ♦ బ్రాతినట్లు

పొడవైనయాకాశ ♦ భూరుహంబున సంధ్యఁ,గొనయంగ గొలదెప్ప్వ ♦ కూలినట్లు
చరమదిగ్భేతాళ♦కరమునవరుణుండు, గడివెట్టఁ బొలపొట్ట ♦ నడఁగినట్లు
గీ. క్రుంకుగుబ్బలిపొరకి ♦ కొప్పరించి, పట్టఁజాలక వైచిన ♦ బ్రద్దపరికిఁ
బాటియగుచు ముగురపొత్తు ♦ పళ్లెరంబు, భానుమండలమంతఁ జా♦పట్టదయ్యె.

ఉత్తరహరివంశము, ఆ 4 పద్య 271.

గీ. గగన యానవేగంబునఁ ♦ గలమరించి, కడుపునిండంగఁ గ్రోలిన ♦ కమలమధువు
గ్రక్కనోనాఁగ గగనమా♦ర్గంబునందు, భానుబింబంబురక్తాత♦పంబుఁ గాసె.

శివరాత్రిమాహాత్మ్యము, ఆ 8 పద్య 92.

మ. గగనారణ్యచరాంధకారగజమున్ ♦ గాలాహ్వాయవ్యాధుఁడ
ట్ప్పగఁ బట్టం గమకించి మచ్చిడుటకై ♦ చూతాంకురశ్రేణిచే
నొగిఁ గల్పించినకందుకంబనఁగ సూ♦ర్యుండంత వీక్షింపగాఁ
దగె మందప్రభతోడఁ బశ్చిమమహా ♦ ధాత్రీధరేంద్రంబునన్. 1275

భాగవతము, స్కం 10 పూర్వ. పద్య 1286.

చ. ఉదయమునం దలిచ్చదిశ ♦ నొల్లక తన్వనుహీమఁజేయుచుం
గదిసిప్రీతిచిఁజెంచె దిన♦నాథుఁడు భూరమణుండు సంతతా
భ్యుదయముఁ గోరుచున్నపతి ♦ నొల్లక తన్వనుహీనుఁ జేయఁగా
మదిఁ దలపోయు వారసతి ♦ మక్కువఁ జెందిన లీల నత్తఱిన్. 1276

విక్రమార్కచరిత్రము, ఆ 6 పద్య 108.

ద్విపద. భవచండతాండవ ♦ భ్రమణవేగమున, దివినుండి పడినయం♦దియయనఁబోలి
కిరణజాలంబుల ♦ కెంపుసొంపెసఁగ, నరుణబింబము పశ్చి♦మాంబుధిఁ గ్రుంకె.

హరిశ్చంద్రోపాఖ్యానము, (గౌరన) భాగ 1.

శా. శ్రేణుల్ గట్టి నభోంతరాళమునఁ బా♦లెంబత్తులుష్ణాంశుపా
షాణవ్రాతము కోష్ణ మయ్యె మృగతృ♦ష్ణావార్ధు లింకెం జపా
శోణంబయ్యెఁ బతంగబింబము దిశా♦స్తోమంబుశోభాదరి
ద్రాణం బయ్యె సరోజషండములు ని♦ద్రాణంబు లయ్యెం గడున్. 1278

మనుచరిత్రము, ఆ 3 పద్య 12.

మ. వికసిల్లంబ్రజ చక్రపాలనము గా♦వించెం గరవ్యాపృతిం
కకుబంతంబుల నాక్రమించెఁ బొసఁగం ♦ గానేర్చె వర్ణాళిఁ గాం

తికిఁ బాపెం బేఱరాజకోటిఁదుది శాం ♦ తిం బొందె దైవంబునేఁ
తకుఁ దాపం బిఁక నేలనంగ నిమఁడ ♦ స్తప్రాప్తుఁడయ్యెం గడున్ 1279

„ „ ఆ 5 పద్య 32.

గీ. కలువచెలిదొంగరాయిడి ♦ గలుగు నింక, ననుచు మునుమున్న పద్మిని ♦ దనవికాస
ధనమునిచినీటనిడురాగి ♦ తార్పపోలెఁ, బడియెఁబడమటికడలిలోఁ ♦ బద్మహితుఁడు.

రామాభ్యుదయము. ఆ 2 పద్య 91

(ఉ). అంబుధిలోని కంతటను ♦ హంసుఁడు డిగ్గె దినాంతమజ్జనా
ర్థంబునుబోలె నట్టియెడఁ ♦ దత్తటినాఱఁగఁ గట్టినట్టి ర
క్తాంబరమో యనంగఁ దన ♦ రారెఁ గడుం గడసంజరేఖ యం
తం బొడనూపెఁ దారకలు ♦ తత్పదనోద్గతబిందులోయనన్. 1281

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 4 పద్య 117.

గీ. సరగ మిన్ననుకమ్మరి ♦ పంజకోలిమి, జెట్టుగాఁ గాల్చి బంగారు ♦ చుట్టువాలు
పదునుపెట్టఁగఁ గొనిపోయి ♦ పట్టలేక, విడిచె ననఁ బొద్దుపడమటి ♦ కడలిఁ మునిఁగె.

యయాతిచరిత్రము, ఆ 2.

క. కమలినిఁ బొమ్మని కరముల, నిమురుటఁ దన్గదియువారు ♦ నీపరిచయదో
షమునకు రవి ప్రాయశ్చిత్తమొనర్చుకొనె నన నపర ♦ ధరమునఁ బడియెన్. 1283

చిత్రభారతము, ఆ 6 పద్య 103.

గీ. అపరదిగ్వారసతి రవి ♦ యనెడు విటుని, రాగయుతుఁడైననేకాంబ ♦ రంబుచిక్క
నిర్వనునిఁ జేసి కడురశ్మి ♦ పర్వ రాజు, వేగ రాఁదెల్పి తనయిల్లు ♦ వెడలఁద్రోచె.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 3 పద్య 41.

చ. ఉదయధరాధరంబుపయి ♦ నుండి హుటాహుటి నేఁగుదెంచుచో
నొదవినదప్పిఁ బశ్చిమమ ♦ హోదధితోయముఁ జూచి శీఘ్రుతన్
గదియఁగనీడ్చె నేమొ తుర ♦ గంబులుతద్రథమంచు భూజనుల్
మదిఁ దలపోయ వ్రాలె రవి ♦ మండలమజ్జలధీశుదిక్కునన్. 1285

పరమయోగివిలాసము. ఆ 3 పద్య 225.

(చ) తరుణవయస్కుఁడైనహిమ ♦ ధాముని మీఁద మనంబు నిల్పి యం
బరసతిదన్నువృద్ధనుచు ♦ మానఁదలంచినఁ జాల సిగ్గునన్
ద్వరితగతిన్మునింగినవి ♦ ధంబునఁ బశ్చిమవార్ధిఁ గ్రుంకె భా
స్కరుఁడు గుముద్వతీతతి న ♦ గంగ వికాసకళామిషంబునన్. 1286

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక ఆ 1 పద్య 221.

గీ. ప్రామినుకుమానికమ్ములు ♦ భారమైనఁ, గరణిశరనిధిమునుఁగఁగా ♦ సరగఁ దిగిచి
వేయఁబోల్ పైపనుతతి నా♦రాయణుండు, కాకది కృపీటజాతాప్తిఁ♦గాంచనేమి.

సారంగధరచరిత్రము, చే॥ వేం॥ ఆ 3 పద్య 24.

క. దోషాకరముఖదర్శన, దోషమునకు భీతి నొంది ♦ తొలఁగినమాడ్కిన్
బ్రోషితుఁడై యఖిలజగ, ద్భూషణుఁ డర్కుండు గ్రుంకెఁ ♦ దోయధిలోనన్.

మత్స్యపురాణము, ఆ 4 పద్య 89.

మ. సరసీజోద్భవరుక్మకారకుఁడు ఘ♦సద్రిస్త్రీమణిం బ్రేమతో
గర మింపొంప నలంకరించుటకు వే♦గం గాచి తానీటిలో
బరగన్ ముంచినయట్టి మేల్మియగుబ♦ల్బంగారపుంబూదెయ
న్కరణిన్ భానుఁడు పశ్చిమాంబునిధిఁజ♦క్కం గ్రుంకె నొక్కుమ్మడిన్. 1289

రాజశేఖరవిలాసము, ఆ 1 పద్య 126.

చ. సమయభటుండుపూర్వనగ♦సానుతటంబునకొత్తశంబునన్
బ్రమదమువీఁగనిల్చి యల ♦ పాపపుఁజీకటిసోఁకుమాఁకపై
నమరవడిన్నిగుడ్చిన వి♦యన్మయమైనపిసంగిగుండు నాన్
గమలహితుం డఖండగతిఁ ♦ గ్రక్కునఁ బశ్చిమవార్ధిఁ గ్రుంకినన్. 1290

విష్ణుమాయావిలాసము, ఆ 1 పద్య 190.

మ. స్ఫురితాంభోరుహజాతభావముదయం ♦ బున్ జోకలన్ దెల్పి యు
ర్వర కొక్కుమ్మడిఁ బిట్టు పట్టపగలు♦గ్రిస్ఫూర్తి నూచించి సా
గరశాయిత్వము వాసరాంతమున వే♦డ్కం జూపఁ జింతించియో
యరవిందాప్తుఁడు వేగఁ జేర్చెఁ దన మే♦నంభోధిమధ్యంబునన్. 1291

చంద్రాంగదచరిత్రము, ఆ 5 పద్య 45.

మ. అపరాహ్ణాంబువర్ణకారుఁడు ప్రతీ♦చ్యంభోజపత్రాక్షి క
చ్చుపడన్ జందురుకావియంబుదపట♦స్తోమంబున న్నించఁగా
నపరాబ్ధిస్థలి నుంచు కుంకుమరస ♦ వ్యాకీర్ణకుంభంబునాఁ
దపనుండ స్తవసుంధరాధరము చెం♦తన్నిల్చి గ్రుంకె న్వడిన్. 1292

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 58.

గీ. రిక్కరాయఁడు దమివిరాజు♦ రేవెలందిఁ, బెండ్లి యగునని కడయను♦ పేరఁటాలు
మొనసి యైరేణినీటికై♦ ముంచు పసిఁడి, కుండ యనఁ బ్రొద్దు మున్నుటం♦ గ్రుంకెనంత.

అచ్చతెలుఁగురామాయణము, అయో. పద్య 16.

చ. చరమనగాగ్రశృంగపటు ♦ సంకషణక్రియలన్ లసద్వసూ
త్కరములు చిందగా వెడక ♦ తత్ఫలభూములడిగ్గెనోయనన్
ఖరసిరుచిప్తమండలము ♦ జాఱెనుకోష్ణపదంబువీడి యొ
వ్వరికిఁదరంబు? కాలకృతవంచన ♦ కున్ వెలిగా మెలంగగన్. 1294

కార్తికమాహాత్మ్యము, ఆ 4.

మ. స్వకవిద్యోతవసువ్రజంబడరస ♦ ర్వంబుఁ బరత్రోణిభృ
న్నికటోద్యత్కటకంబుఁ జెందియు ఘనా ♦ నీకానురాగాదియై
సకలోర్వీజనసేవ్యుఁడయ్యె నినుఁ డెం ♦ చం భూరితేజుండు శ
త్రుకులాంతస్థితుఁడయ్యెఁ బూజ్యుఁడె కదా ♦ రూపింప నెవ్వారికిన్. 1295

భోజసుతాపరిణయము, ఆ 5 పద్య 4.

మ. ధరణీభీమతమంబుమాపి కుముదా ♦ ధారప్రభల్వాపి దు
స్తరభీచక్రము లేపి పద్మినికిఁ బాం ♦ చాలత్వముం జూపి భా
స్వరలీలన్ వనురా జనందగి సదా ♦ సన్మార్గవృత్తి న్మహో
పరతిం బూని యినుండు సేరెఁ దుదఁ బృ ♦ థ్వీభృద్వరావాసమున్. 1296

రుక్మిణీపరిణయము, స. భ. అ 2 పద్య 235.

చ. సరసిజబాంధవుం డపుడు ♦ చక్రధరత్వముఁ బూని వేగమే
శరనిధిచెంతఁ జేరఁజని ♦ చాఁగిలి మ్రొక్కి గృహస్థుగా ననున్
గరుణను బ్రోవుమం చని డొ ♦ కారము చొచ్చెనొ నాఁగ మెల్లఁ ద
త్పరిసరభూముల న్వెలిఁగి ♦ తజ్జరమ్మునఁ గ్రుంకె గొబ్బునన్. 1297

పార్వతీపరిణయము, ఆ 5.

చ. అపికిరణాభిముఖ్య మపు ♦ డండక నూఱును వేయు నైకరం
బు వెలయకుండునట్టి దశ ♦ ముల్ గలయాశరజాతముల్ చెడం
గువలయ మంతలోఁ దెలివిఁ ♦ గూడెను రాజమహోదయార్థివ
న్నువునకు మేలుగాదె మఱి ♦ సొంపఱిపంకజనుల్ కృశించుటల్. 1298

లంకావిజయము, ఆ 2 పద్య 126.

గీ. అరసి మాడ రజోరుణా ♦ వరణదీని, నంటగాఁగూడదనక లో ♦ లాత్మఁ దగుచు
పగలు పద్మినిగూడిన ♦ పాతకంబు, దివసమణికప్రకాశతఁ ♦ దేకయున్నె. 1299

రంగారాయచరిత్రము, ఆ 3.

చ. సమయమహేంద్రజాలకుఁడు ♦ సారసమిత్రుఁడ నేటిపద్మరా
గము వెస మాయఁజేసి కుతు♦కంబున వాయని నీలపంక్తులన్
భ్రమపడఁజూచి ఝాయనుచుఁ ♦ బల్కినపాణులఁజేసి చూపెఁ జి
త్రమనఁగ బొద్దుగ్రుంకెఁ దిమి♦రం బెసఁగెన్ దివినొప్పెఁ దారకల్. 1300

హంసవింశతి, ఆ 2 పద్య 173.

ఉ. వారిజమిత్రసింహము ది♦వస్పతిదిక్కరి నిర్గమించి దై
త్యారిపదాటవీస్థలిది♦సాఖ్యమదేభము వెంటనంటి త
త్సాగమదం బెసంజరమ ♦ శైలతటంబునఁ జెంది సక్తర
క్తారుణదేహుఁడై యరిగె ♦ నగ్గిరిమాటునకున్ రయంబునన్. 1301

చెన్నబసవపురాణము, ఆ 2 పద్య 258.

క. వనజరుచిఁ గొనఁగ సమయం, బనుచోరుఁడు రోదసీగృ♦హముఁ జొచ్చి భయం
బునఁ బఱవ నడచుదీపం,బును బోల్పంబడుచుఁబ్రొద్దు♦పోటుకునఁ గ్రుంకెన్.

శుకసప్తతి, ఆ 2.

చ. కరమనురక్తుఁడై పరుష ♦ కాంతి వహింపక భర్తచల్లనౌ
కరముల బుజ్జగింప వినఁ♦గానక పద్మిని మోమువాంచెనో
కరమనురక్తుఁడై పరుష ♦ కాంతి వహింపకభర్తచల్లనౌ
కరముల బుజ్జగింప వినఁ ♦ గానక పద్మిని మోమువాంచు నే. 1303

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 2 పద్య 188.

చ. అదనను లోహకారుఁ డస♦మాంబకధారికి పుష్కరాగ్రిసం
పదలిడుచక్రఘోరశిఖి♦పాక మొనర్చి మయూఖదంశికా
స్పదకలనంబునంగమిచి ♦ పట్టిపయోధిమహోగ్రధారలో
పడనిడఁ గూర్చెనో యనఁగ ♦ భానుఁడు గ్రుంకెఁ గ్రమక్రమంబునన్. 1304

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 4.

గీ. సరసతరపద్మినీదివా ♦ సంగమంబు, సేసి తద్దోషపరిహార ♦ సిద్ధి కొఱకు
స్నానమొనరింపఁగాఁబోవు♦చందమునను,బశ్చిమాంబుధిలోఁగ్రుంకె♦భానుఁడపుడు.

బ్రహ్మోత్తరఖండము, ఆ 2.

సీ. అబ్జబాంధవుఁ డిట్టు♦లపరాద్రిఁ గ్రుంకఁగ, నవు డహిగిరినుండి ♦ నట్టి లక్ష్మి
పొందలైన సతులను ♦ ముచ్చటగాఁజూడ, హేమాంబరము ధరి♦యించిపద్మ

[illegible] భూషణములు ♦ రక్తచందనమును, బనుపుఁగుంకుమఁ దాల్చి♦భక్తిమెఱయఁ
ప్రాక్సామాశాకాంత ♦ పయనమై వచ్చెనో, యనఁగ సంధ్యారాగ ♦ మతిశయిల్లె
గీ. సమముచేఁ బార్వతీప్రియ♦ఖాబ్జముఖుల, మణులభూషణములరక్తి♦మములుమించెఁ
బక్షులారత్నములఁజూచి♦ఫలములనుచు, మెక్కుటకుఁబొంచుగతిచెట్ల♦మీఁదవ్రాలె.

వేంకటాచలమాహాత్మ్యము, ఆ 5.

చ. కుముదిని యందమెల్లఁ జెడఁ♦గొట్టె నితండని తన్నెఱింగినన్
గుముదహితుండు రాజగుటఁ ♦ గొట్టునొ తిట్టునొ యంచు భీతిఁ బ
శ్చిమగిరిచాటుఁజేరె సర♦సీజహితుం డిల నున్నవేకదా
కుమతులు రాజభీతులయి ♦ కొండలఁ గోనల డాఁగియుండుటల్. 1307

కృష్ణార్జునచరిత్రము, ఆ 1 పద్య 144.

సీ. కాలమాంత్రికుఁ డస్త♦శైలపీఠంబున, రవిబింబశక్తియం♦త్రంబునిల్పి
శుకపికహితద్విజరవా♦కృతిమంత్రము లెసంగ, క్ష్మారుహచ్ఛాయని♦ర్మాల్యముడిపి
హరిమరందధా♦రానందబాష్పముల్, దొఱఁగఁ దామరకన్ను♦లఱముడించి
కుసుమసంధ్యారాగ♦కుంకుమాంజలినిచ్చి, తిమిరోడుధూపదీ♦పము లొసంగి
గీ. చంద్రుఁడనువెండిగిన్నెతోఁ♦జంద్రిక యను, పాయసంబు నివేదించి♦భ్రమరగాన
మమర కల్హారమంత్రపు♦ష్పము ఘటించి, శివునపుడుగొల్చునరపతి♦చెల్వుఁగాంచె.

రాధాకృష్ణసంవాదము, ఆ 2 పద్య 130.

ఆ. వృద్ధి నొంది రాజు ♦ పెనుకొని చనువేర, నులికి గ్లానిఁ జెంది♦యున్నయినుఁడు
యాత్మతేజమెడలి♦యపరభూభృన్మణి, మఱుగుఁ జొచ్చె నది క్ర♦మంబుగాదె.

గోపీనాథరామాయణము, యుద్ధ.

మ. అనుజస్నేహితుడైన కౌముదులకా♦హ్లాదంబు లేకున్కి నె
మ్మనమం దుందలపోసిరోసి నిజధ♦ర్మక్షేత్రనిస్తంద్రసం
జనితోద్యత్కిరణాళిశాంతముగఁ దాఁ♦జర్చించికోపంబుతోఁ
జనె నస్తాద్రికనంగ భానుఁ డరిగెన్ ♦ సారస్యముల్ గుందఁగన్. 1310

కృష్ణార్జునసంవాదము.

చ. మొదలఁ బురందరాశఁ డగ ♦ ముట్టితి రాగముతోడఁ బద్మినిన్
విడచఁ జమత్కరించితివి ♦ వేడ్కఁగరంబులు సాఁచి యింకనన్
బొదువకు మంచు దూఱుచు న♦పూర్వదిశాంగనకాలఁ దాఁచినన్
పెదవికయాపకడ్రిమఁ ♦ దాల్చెను సాని నుఁ దొప్పె రక్తిమన్. 1311

చ. ఉదయమునొందెసానులకు ♦ నొద్దికఁ బద్మినిఁ జేర్చి తద్గృహం
బడవదనేసెఁ దత్కువల♦యప్రభఁ దూలిచె నట్టె వారుణిం
దుదిఁ గనె నంచుఁ దన్ జనులు ♦ దూలఁగనాడిన నింద యోర్వకో
గొదగొని పశ్చిమాంబునిధిఁ ♦ గ్రుంకె సరోరుహమిత్రుఁ డత్తఱిన్. 1312

ఉద్భటారాధ్యచరిత్రము, ఆ 1 పద్య 33, 34.

ఉ. వేఁటతమిన్మహాసమయ ♦ వీరుఁడు వెల్వడి సంతసంబు బల్
పాటిలచండనంబునల ♦ పశ్చిమదిగ్నభసామజంబునుం
వ్రేటిడ దాని ప్రిక్క దిగి ♦ వీడనిచాయల మందుగుం డనం
దేటతనంబుతోఁ జరమ♦దిక్కునకున్ రవి సేరె నప్పుడున్. 1313

కవిజనచకోరచంద్రోదయము, ఆ 4.

ద్విపద. ఆకాశలక్ష్మికర్ణావతంసంబు, ప్రాకటంబుగ జాఱి♦పడినచందమున
నరుణమౌ కిరణంబు ♦ లల్పంబులగుచు, తరణిపశ్చిమపర్వ♦తంబున కరిగె. 1314


నలచరిత్రము, చ. రా. ఆ 1.

క. పడమటిమల కడగుహలో, నడఁగిన యిరులను గడంక ♦ నవలికిఁ దఱుమన్
వెడలెడి పడువున నడిచెను, బడమటి కొండకును బ్రొద్దు♦వడిఁ గెం పడరన్.

చ. అదనదితప్పి వేఁడివెలుఁ ♦ గత్తమిలన్ దడమెత్తుపాముగా
ముదొరవిసంపుమంటలనఁ ♦ బొల్పగుఁ బద్మరసంజకావి, పైఁ
గుదిరినసందెచీకటి త♦గుంబొగయట్లు, చెలంగు నల్లఁ ద్రాఁ
చుదడములట్ల చీకటులు, ♦ చుక్కలొగిం దలమానికంబులై. 1316

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 3, 4.

తమోవర్ణనము.



చ. ఇనుఁ డొడఁగూడి రాకకుద♦ధీశుదిగంగనరాగమొందెనో
యన నెఱసంజపర్వె నమ♦రాధిపదిక్సతి దానిఁ జూచి వర
దినఁదనుకాంతిమాసెననఁ ♦ దెల్పఱఁ జీకటి గప్పె నంబుజా
సనహరివిశ్వరూపయుఁగ ♦సంగమకేళి నభంబు వొల్పగాన్. 1317

కుమారసంభవము, నన్నె. ఆ 8 పద్య 90.

ద్విపద. ఖలుఁడైన యస్తశై♦లకంఠుని చేటు, దెలుపుటకై నిశీ♦థిని కచభరము
విశదమై యొప్పల్లన ♦ విరిసెనో యనఁగఁ, బరపొంది చీకటి ♦ ప్రబలమై పర్వె. 1318
రంగనాథరామాయణము, రంగనా. యుద్ధ.

చ. తనకరయుంగఁ బంప్రదియగు ♦ తామరసప్రియుఁ డంతరించినన్
మనమున శోకవేగమది ♦ మానుపఁజాలక ఖిన్నమూర్తియై
వెనుకనవచ్చు సయ్యమున ♦ వీచులఁ బోలు తమంబు లెల్లచో
మునుకొని నిండఁబర్వె నతి♦మోహతరస్థితిభాసమానమై. 1319
భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 2639.

ఉ. కాలకిరాతపాదతల ♦ ఘట్టనఁజేసి వియద్వనీమహా
కాలఫలంబు భాస్కరుఁడు ♦ గ్రక్కున నస్తమహామహీధర
స్థూలశిలాస్థలింబడియెఁ ♦ దోరములైన తదీయబీజముల్
నీలరుచుల్ వడిన్ జెదరె ♦ నింగినవచ్ఛతమశ్ఛలంబునన్. 1320
శృంగారనైషధము, ఆ 8 పద్య 164.

సీ. అభ్రితాపింఛవ♦న్యాఘూణిరోదసి, కాపాలికమషీవి ♦ లేపనంబు
దివసాబ్జముకుళనో♦ద్ధితభృంగతతివారు, ణీపరిప్రాప్తసూ♦ర్యాపకీర్తి
చక్రిదాంపత్యవి♦షమురజన్యభిసారి, కాతను మేచక ♦ కంచుకంబు
కాలగోపాలక ♦ కంబళంబు రమాకు,మారనాసీరధా♦టీరజంబు
గీ. నిఖిల దిక్కుందరాముఖ ♦ నిర్గతప్రమత్తకరిఘటానటనభ్ర♦మప్రదోష
నీలకంఠకలాపంబు ♦ నిండఁ బర్వెఁ, గౌశికప్రియతమమైన ♦ గాఢతమము. 1321
వరాహపురాణము, నం. మ. ఆ 4 పద్య 141.

సీ. దినవారిరాశిమా ♦ పనుమాని గ్రోలంగ, నడుగునఁగనువట్టు ♦ నస లనంగ
గ్రుంకు మెట్టఁడవిగా ♦ ల్కానినసంధ్యావహ్నిఁ, బొడమినదట్టంపుఁ♦బొగ యనంగ
దనమణివడిపోవ ♦ ధరణీతలంబున, నెమకంగవచ్చిన ♦ నింగి యనఁగ
నలచుక్కలనిరొడి ♦ వలరాజుగెలుపువ్రా,త్రైలియఁ బూసినమషీ ♦ లేప మనఁగ
గీ. వృద్ధవారవిలాసినీ♦విసరమునకు, నఫలితంకరణౌషధం♦బనఁగ జార
నలినముఖులకదృశ్యాంజ♦నంబనంగ, నంధకారంబు జగమెల్ల ♦ నాక్రమించె. 1322
పారిజాతాపహరణము, ఆ 2 పద్య 34.

క. బహుళజలప్లవమాన, ద్రుహిణాండము చెమ్మయుటికి ♦ రూత్కార్కవిభా
రహితతఁ గాటుకపట్టైను, రహి చెడియున నంధతమస♦రాసులు బెరసెన్. 1323
మనుచరిత్రము, ఆ 3 పద్య 18.

ఉ. కాలసమాఖ్యచేనలరు ♦ కంచరవాఁడొక తామ్రపాత్రము
ద్వేలసుధారుచిందనరు ♦ వెన్నెలసీసముఁ జేతు నంచుఁ బ్రా
ల్మాలక తోమఁగా వెడలు♦మష్టన సర్వదిశాంతరంబులన్
మూలతమస్సమూహములు ♦ ముంచుకొనెన్ మఱియు న్సమగ్రతన్. 1324

సానందోపాఖ్యానము, ఆ 5.

కం. కలయికలెడసినజక్కవ, చెలువల కన్నీటిపడను♦చే నెల్లెడలన్
మొలచెననఁగ నలుగడలన్, బలిసి తమోలతలుబయలు ♦ పందిరిఁ బ్రాఁకెన్. 1325

రామాభ్యుదయము, ఆ 2 పద్య 93.

సీ. కలయిండ్లకరిగెడు ♦ కన్నపుదొంగల, నీలికాసెలదీప్తి ♦ నిండెఁ గాక
గద్దించిచనుదుండ♦గపువేడ్కకత్తెల, మైలచీరలచాయ ♦ మలసెఁ గాక
ముకుళితవికసితాం♦బురుహోత్పలములకు, నెడయాడునళికాంతు ♦ లెసఁగెఁగాక
విటులకై మెండాడు ♦ వీథులజంతల, పెనుఁగాటుకలకప్పు ♦ బెరసెఁ గాక
గీ. వాఁడఁబాఱెడు విరహిణీ ♦ వదనసమితి, కందుపొందుననగునల్పు ♦ గలసెఁగాక
కాని నాడింత దట్టమీఁ♦గలదెమొదల, ననఁగఁ జీకటియంతంత ♦ కగ్గలించె.

కపికర్ణరసాయనము, ఆ 4 పద్య 90.

సీ. తమినహల్యాజార♦తారతాళయుఁడైన, జంభారికిదిరత్న♦జాల మయ్యె
వల్లవీతతిఁగూడి ♦ మల్లాడు మాయగొ,ల్లనికిది చూడ క♦లాపమయ్యె
దారుకాపనమౌని ♦ దారకాముకుఁడైన, పశుపతికిది గళా♦భరణ మయ్యెఁ
దారాభిసారసా♦దరతఁ ద్రివిక్రమరివ త,మ్ముల దాయకిది యురో♦ముద్ర యయ్యె
గీ. నభిమతనవీనవరనిధా♦నాప్తిహేతు, దివ్యసిద్ధాంజనంబైన ♦ దీనివంటి
యనుఁగుఁగనుఁగవనెత్తుచే♦యరుదటంచుఁ,గులటలునుతింపఁదిమిరంపు♦గుంపులెసఁగె.

వసుచరిత్రము, ఆ 4 పద్య 13.

కం. ఇనుఁ డెత్తిపట్టఁబోలుం, దనకరముల మున్ను మిన్ను ♦ దానికి గుఱు తా
యన చన్న నదియా నిదిగో, ననయము వ్రాలె ననఁ దిమిర ♦ మడరె న్నిగులన్.

పరమయోగివిలాసము, ఆ 3 పద్య 228.

చ. తఱియను లోహకారకుఁ డు ♦ దగ్రితఁ బశ్చిమశైలశృంగమున్
గుఱిగొని వేలుపుందెరువు ♦ గొప్పపిరంగునఁ జాయమందులో
గొఱలెడు విన్నుమానికపు♦గుండు ఘటించి యగాదు చేసినం
దఱచుగఁ గ్రిమ్మ కొ్రంబొగల ♦ నంగ జగంబునఁ బర్వెఁ జీఁకటుల్. 1329

రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 95.

సీ. శేరాయనికిఁబొక్కు ♦ తారావధూమణి, కటిచాయనునుఁబట్టు ♦ గా ధరింప
వేయుకన్నులవాని ♦ దాయ సెంచు నహల్య, నీలాలసరులంచుఁ ♦ బాళిఁ దాల్ప
దహను నాత్మఁ దలంచు ♦ తపసిరాయిల్లాండు్రి, కప్పుకుప్పసములు♦గా ఘటింప
శివునిమరుల్కొన్న ♦ వివిధతాపసకాంత, లిందీవరములుగా♦సెంచి ముడువ
గీ. నిగిడె జగములఁ గలకంఠ ♦ నీలకంఠ, కంఠకాదంబకరదంభ ♦ ఖంజనాభ
కజ్జలద్యుతిహారినీల ♦ ఘనతమాల, ఘోరరుచిపూరమగు నంధ♦కార మపుడు. 1330

భోజనుతాపరిణయము, ఆ 5 పద్య 19.

క. ఇనుఁ డరిగె ననుచు సమయాం,గన నీలపటంబుఁ దాల్చి ♦ గలయాశలమే
కొనియెడుజారిణికై వడి, ననఁజీకటి పుడమిఁ జెలఁగె ♦ నతిబహుళంబై. 1331

బిల్హణీయము, ఆ 2 పద్య 22.

చ. దళితతమాలజాలముల ♦ దాయ నిశాచరకోటిమేలు క
జ్జలరుచితోడు ధూమవిధు ♦ సారథి రేయొలనాఁగచూర్ణకుం
తలతతి రాజునొల్లక వె♦తంబడు పద్మిని శాపమూర్తి ది
క్కులఁ బచరించెఁ జీకటి య♦కుంఠితలీల నిలాతంబునన్. 1332

వాసవదత్తాపరిణయము, వ. వీ. ఆ 3 పద్య 62.

సీ. యమునాపయఃపూర♦మనఁగ నిమ్నోన్నత,స్థలములనెల్లెడ ♦ సమము పఱచి
గంధాంధసింధుర ♦ ఘటయననిశ్శంకఁ, బంకజాతమ్ముల ♦ పొంక మడఁచి
యసితాంబుదకదంబ♦మనఁ గారుకొంచును, విరహిణీబాష్పాంబు♦వృష్టి గురిసి
యనుపమాంజనపుంజ ♦ మన నభిసారికా, జనముకన్నులఁ గప్పి♦కొనఁ దనర్చి
గీ. స్వచ్ఛశిఖిపింఛతాపింఛ ♦ గుచ్ఛభాను, రచ్ఛవిచ్ఛటఁ దెగడు నీ♦రంధ్ర వృత్తి
నఖిలదిక్కుహారంబుల ♦ నాక్రమించి, కానిపించెను గటికిచీ♦కటులగుంపు. 1333

కవిజనరంజనము, ఆ 3 పద్య 67.

మ. తమిసాయాహ్నవిరోధిహేళిపయి సం♦ధ్యారాగరక్తప్రవా
హముగాఁ బోరుచు పట్టి హస్తగిరిదు♦ర్గాంతంబునన్ వైవ త
త్క్రిమమాలించి వియోగచింత నతి కా♦ర్శ్యం బొందుచున్ బద్మినీ
రమణీరత్నము నించు నూర్పు లనఁగా ♦ రాజిల్లెఁ గ్రొంజీకటుల్. 1334

రంగారాయచరిత్రము, ఆ 3

క. రవియనెడు కాలచక్రము, దివసాంతప్రళయవేళ ♦ దీపాగ్నులచే
దివిఁ గాల్చి యడఁగ నమ్మషి, నివహంబనఘోరతమము ♦ నిండె న్వెలుచన్. 1335

హంసవింశతి, ఆ 2 పద్య 131.

సీ. కకుబబ్జముఖులకుఁ ♦ గస్తూరిపూఁతలై, భూభృదోఘముల కం♦బుదము లయ్యె
భూరిఘోరారణ్య♦ములకు గజంబులై, యారామములకుఁ బి♦కాళు లయ్యె
హర్మ్యపంక్తులకు ని♦ర్యద్ధూమరేఖలై, వరనదంబులకు శై♦వలము లయ్యె
భవనంబులకు నీలి ♦ పట్టుమేల్కట్టులై, కోలఁకుల కెలదేఁటి ♦ గుంపు లయ్యె
గీ. ననఁగ సకలజగద్భీష♦ణాయమాన,లీల వన్నియలను నొక్క♦ నీలిమ్రింగ
ననుటనిజమైయశేష వ♦ర్ణాంతరములఁ, గప్పుకొని యొప్పుచిమ్మ చీ♦కటులు నెఱసె.
శుకసప్తతి, ఆ 1.

ఆ. గగన మెల్లఁ గప్పి ♦ ఘననీలరుచి నొప్పి,శీతభానుకరవి♦ ధూతమాన
పూర్వమగుచుఁ దమము ♦ వొల్చె శంకరకరో,చ్చ్యానవాగచర్మ♦ శోభగలిగి. 1337
కిరాతార్జునీయము, ఆ 3 పద్య 130.

సీ. అరుణప్రభాపాళి ♦ కామ్లానకైరవ, శ్రీమహోభోగసం♦జీవకరణి
సమయావలోకనా♦నక్తమానసనాయి, కానాయకాబ్ధిసం♦ధానకరణి
ప్రత్యూసానూష్కార్త్యసం♦భవహేతుయుక్తిని,ర్వారణఖద్యోతశా♦వర్ణకరణి
విప్రార్ఘ్యబాణవి♦చ్ఛిన్నమందేహశై, ఢిల్యకల్యాణవి♦శల్యకరణి
గీ. సకలభూతప్రపంచవి♦శ్రమవితరణి, జారచోరచకోరసం♦చారసరణి
తరణిజాకారరేఖాని♦థావధరణి, ధరణిఁ జరియించెదమితిర♦స్ఫురణికరణి. 1338
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 4.

గీ. మిత్రుఁడవనుత్వమునన స్త♦మింప నపుడు, సరసులప్రఫుల్లజీవన ♦ జాతములు ర
జోవిహీనతసత్త్వసం♦శూన్యతఁ గడు, విన్ననై యుండ నావిర్భ♦వించెఁ దమము.
రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 4 పద్య 108.

ఆ. భానుదీప్తియనెడు ♦ పరతత్త్వవిజ్ఞాన, మంతరించుసమయ ♦ మాత్మ నెఱిఁగి
యావరించినట్టి ♦ యజ్ఞాన మనఁగ లో,కంబునందు నంధ♦కారమడరె. 1340
కృష్ణార్జునచరిత్రము, ఆ 1 పద్య 166.

సీ. తాతాంబునిధిపత ♦ నాతతఖేదత్వ, రాపతద్యమునాల ♦ హరియనంగ
గ్రహసమారోహణ ♦ కంపితాకాశ జం,బూలతావిగలత్ఫ♦లాళి యనఁగ
జైత్రయాత్రాక్రియా♦సంభ్రమన్మథన సే,వాయాద్ధ్వనవప్రి♦యచయమనఁగ
స్వవిరోధ్యదర్శన ♦ సమ్మ్రదావనిచర, న్మందేహదేహరు♦గ్బృందమనఁగ
గీ. నిజనిలయ సలిలరుహాళి ♦ నియతభంగ, కారిసంధ్యాసమయపరా♦క్రమవిధాన
కలితమతినిర్యదళివరా♦ఘుంబనంగఁ, దిమిరసంతతిజగదంత♦రమునఁ జెలఁగె. 1341
సర్వకామదాపరిణయము, ఆ 2.

క. ఇరు లెసఁగె విభుని రాకడ, నెరసి నిశీథిని జలంబు◆లాడి వెసన్ముం
గురు లార్పఁగ వేసినబం,భురమగు సాంబ్రాణిధూప ◆ ధూమమనంగన్. 1342
నయనోల్లాసము, ఆ 3 పద్య 101.

సీ. గగనవధూటిసో◆యగపుఁబిఱుందన, రంజిల్లు నీలాంబ◆రంబనంగ
నెఱిజగత్కారిమీఁది ◆ నీలంపుజాలీల, పసమించు మిన్కుటం◆బారి యనఁగ
సంతసమొప్ప వ◆సంతుండు గాడిఖ,డాయించు గప్పుడెం◆డాయనంగ
నంగజరవీకా◆హానులపైఁ బన్నిన, లలినీలిపట్టుజా◆లారనంగ
గీ. నమృతకరునకు రజనీను◆ఖాధరికిని, పరిణయంబని సర్వది◆క్సరసిజాస్య
లుడుగరలొసంగుకస్తూరి◆బొడులనంగ,తటుకుననుగ్రమ్ముకొనెఁదమః◆పటలమపుడు.
నీలకుంతలావిలాసము.

గీ. గొండ్లి సలిపెడి యూరవడి ◆ గుబ్బలల్లు, జడలగుంపులు వీడి యా◆పుడమి నెల్ల
నలముకొనియొ ననంగను ◆ నలుపుమిగిలి, కటికిచీకటి యెల్లెడఁ◆గ్రిమ్ముకొనియె.
రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 5.

నక్షత్రములు.

:o:

ద్విపద. కృతకృత్యుఁడగు రాము ◆ కీర్తిపుష్పములు, చతురతమై వెద◆చల్లిన యట్లు
కిరమొప్పఁ జుక్కలు◆కాన్పించె నంత, ,, ,, ,, 1345
రంగనాథరామాయణము, యుద్ధ.

ఆ. సురతనాటకంబు◆చొరఁకొన రాతిరి, కరపుటమునఁ జల్లు◆విరు లనంగ
నెఱసె నరబరమున ◆ నెఱేఁదారకలువియ, జ్జలధిఁ బెరుఁగు ఫేన◆సమితియనఁగ.
భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 2836.

మ. నభమెల్లం గలయంగనిండఁ బొడిచె◆న్సంధ్యావశేషాదృతా
రభటీడంబరతాండవభ్రమరికా◆రంభంబున న్స్వాంభవీ
పరిభుపాదాహతి మీఁదికి న్నెగయుచున్ ◆ బ్రహ్మాండగోళంబుతో
నభిసంబద్ధములయ్యెనో రజతశై◆లాశ్మంబు లన్నట్లుడుల్. 1347
శృంగారనైషధము, ఆ 8 పద్య 160.

ఆ. భూమి నిండి మింటఁ ♦ బూర్ణమై కర్కట, మకరమీనరాశి ♦ మహిత మైన
హరియశస్సుధాబ్ధి♦యందలి తుంపురు, లనఁగఁ జుక్క లొప్పె ♦ నాకసమున.
భాగవతము, స్కం. 10 పూర్వ, పద్య 1281.

ద్విపద. కొమరారు నభమను ♦ కొలనిలో విరియు,
కుముదజాలంబు బో♦గునఁ జుక్క లెసఁగె. 1349
హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. భాగ. 1.

సీ. కారుకొన్న కటికిచీఁ♦కటి మొగుల్ మొత్తంబు, గురిసినవడగండ్ల ♦ గుంపు లనఁగఁ
గవజక్కవలువాయఁ♦గరనాళ్ములఁజిందు, రుండూఁదుపటికంపు♦టుండ లనఁగ
నెల్లెడమిన్నేటి♦యిసుమునసచ్చర, కొమలిడ్డ వెన్నెల ♦ కుప్ప లనఁగఁ
డెలిబివెన్నెలవెండి♦తీగలు నిగిడించు, చదలుకమ్మచ్చు బె♦జ్జములనంగ
గీ. జగము గెల్వంగ దండెత్తు♦మగనిమీఁద, లీల రతిచల్లు దీవనఁ♦బ్రాలనంగ
వేఁడివెలుఁగెండఁగ్రాఁగిన♦విన్ను మేన, నెక్కొనుచెమటబొట్లునాఁ♦జుక్కలమరె.
పారిజాతాపహరణము, ఆ 2 పద్య 36.

క. తలచూపె నప్పు డఖిలాశల దట్టపుటిరులుచిలువ ♦ జవరాలు సభా
స్థలమండపకోపరిసీమల నిడిన సితాండపటలి♦మాడ్కిం జుక్కల్. 1351
మనుచరిత్రము, ఆ 5 పద్య 34.

చ. సురపథమాదిమార్గమునఁ♦జొప్పడి పండిన భానుఁడన్ ఫలం
బరుదుగఁ బశ్చిమాద్రి శిఖ♦రాగ్రమునంబడి పెక్కు వ్రక్కలై
యురువడిఁ జిట్లపై నెగయు♦నుజ్జ్వలబీజములో యనంగ బం
ధురతరభంగివల్గదేలఁ♦దోఁచె నభోదితసాంధ్య తారకల్. 1352
సానందోపాఖ్యానము, ఆ 5.

సీ. నటదీశహాసవి♦స్ఫుటితవేధోండరే,ఖలఁ దోఁచు వరణాంబు♦కణిక లనఁగఁ
బెల్లుబ్బునిర్ణపె♦న్వెల్లినెల్లపదార్థ, ములుమున్గఁబొడమబు♦ద్బుదము లనఁగ
రవికిమందేహని♦ర్మథనసాధనములై, వచ్చిన ద్విజమంత్ర♦వర్ణము లన
హరిపదంబునునీశు♦శిరముసైన నభంబు,న నభోగతులునించు ♦ నన లనంగఁ
గీ. జనమగిరియను మరకొడు ♦ జలధి సరణిఁ, దరణిడించిన నతఁడు త♦త్సలిలమగ్న
విమలముక్తాఫలంబులు ♦ వెలికిఁజొరిపె, ననఁగ నవతారకానికా♦యంబు లడరె.
వసుచరిత్రము, ఆ 4 పద్య 15.

ద్విపద. కడిఁదిమున్నమృతంబు ♦ గరుడుండు గొనుచుఁ, గడువడిఁ జనఁగఁద♦త్కల
శంబు తొలఁకి

చెపిరి యాకసమునఁ♦జెంది చూపట్టు, తుదలేని యమృతంపుఁ♦గుంపురు లనఁగ
వికసించుచేమంతి♦విరులచందమునఁ, బ్రకటంబులై కను♦పట్టెఁ దారకలు. 1354
అష్టమహిషీకళ్యాణము, ఆ 5.

క. అలరెను దారలు సంధ్యో,జ్జ్వలనశిఖాదహ్యమాన♦చరమాద్రివనా
ఘులఁ బేటిలు వంశపటలం,బుల నెగసిన గొప్ప వెలఁది ♦ ముత్తెము లనఁగాన్.
పరమయోగివిలాసము, ఆ 3 పద్య 229.

చ. దిన మనుగ్రీష్మ మేఁగ జగ♦తిన్ నిశ నాఁగ ఘనాగమంబు దా
ర్కొనఁ గొనసాంధ్యరాగపుమె♦ఱుంగు మెఱుంగుగ మబ్బు మబ్బు గాఁ
దనరఁ దదంబుదాంతరగ♦తస్ఫుటమౌక్తికముల్ గ్రహించి య
య్యనిమిషరాశి రాలి నిడి♦ రా దివి నాఁదనరారెఁ దారకల్. 1356
ముకుందవిలాసము, ఆ 3 పద్య 44.

సీ. రాజు నమదెంచు నని నిశా♦రమణి యప్పు,డింద్రనీలపుమణిపాత్ర ♦ నిడినసోబ
నంపుటారతి తెలిముత్తి♦యంపుగుంపు, లనఁగ నభమునఁ దారక♦లతిశయిల్లె.1357
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, ఆ 1 పద్య 82.

సీ. రవళిఁ గువలయహితుఁడగు ♦ రాజు స్వారి, వచ్చునెడల విభావరీ ♦ వనరుహాక్షి
చెలఁగి చల్లిన ముత్తెంపు♦సేసఁబ్రా ల,నంగఁ జుక్కలు దట్టమై♦ నింగిఁ బర్వె.
రసికజనమనోభిరామము, ఆ 4 పద్య 96.

క. కుదురుగఁ జుక్కలు మిక్కిలి, పొదలెం డటు యానెడుకాఁపు ♦ పొరిఁబోరినివియ
త్పదకేదారాంతరమున, వెదచల్లిన తెల్లజొన్న ♦ విత్తు లనంగన్. 1359
సుభద్రాపరిణయము, ఆ 5 పద్య 66.

చ. శరనిధి సాంధ్యరాగమను ♦ చక్కనిజచ్చినయోడ నెక్కి దు
స్తరతరరశ్మిబద్ధరవి ♦ జాలికు నీటను ముంచి మౌక్తిక
స్ఫురదురుశుక్తికల్గొని న♦భోధరణిన్ నమయంపు బేరి ని
బ్బరముగఁ గొట్టి రాలుచును♦పొలుపున న్విలసిల్లెఁ దారకల్. 1360
మిత్రవిందాపరిణయము, కుం. వేం. ఆ 5 పద్య 11.

మ. ప్రతిజన్మంబునుమంగళీత్వగరిమన్ ♦ బ్రాపింప నింద్రాణిను
వ్రతచర్యన్వరుణానికిన్ రవిహరి♦ద్రాచూర్ణరాశిన్నభ
స్థితకూర్పంబున వాయనంబొసఁగఁ బ్ర♦త్యక్సింధువీచీపటా
వృతియొప్పన్గొనిచల్లునక్షతలు నాఁ ♦ మెంపొందెఁదారౌఘముల్. 1361
[illegible], ఆ 4 పద్య 110.

చ. అపరవధూటికామణికి♦నై యతిమోహముఁ జెంది డాయు నా
కపురిసిరిగల్గుమంత్రపుటి♦కాతతివిచ్చిన పూలు గొన్ని యం
డపుఁగపురింపుఁబూసలు ము♦దంబున వశ్యముఁగాఁగఁ బంచెనా
నపుడు సరోజజాండమున ♦ నంతట బారులు దీరెఁ దారకల్. 1362

ఓష్ఠణీయము, ఆ 2 పద్య 23.

గీ. అర్కకరతప్తకమలభ♦వాండనిష్ప్ర,తదగ్రపత్స్వర్ణబిందుసం♦తాన మనఁగ
విరహిణఖదాంతఘర్మాం♦శగము లనఁగ, ముందు వెన్నెలఁదారల♦ప్పుడు చెలంగె.

పార్వతీపరిణయము, ఆ 5.

చ. అనుపగమిన్నునంగడిత♦పాళితవంబునఁ గట్టిపెట్టు శో
భనతరచంద్రదీధితుల♦పంక్తి జమాఖరుచుల్ గణించి యిం
తనుకొని కాలమన్ గణకుఁ ♦ డప్పుడు తీర్చి లిఖించినట్టి యా
దినవహి రేఖపాళిలనఁగఁ ♦ దెల్వొగఁ జుక్కలు పర్వె నత్తఱిన్. 1364

హంసవింశతి, ఆ 1 పద్య 142.

గీ. విపులనీలాంబరమునిండ ♦ విమలమౌక్తి,కములఁ గుమిఁగూర్చి శోభన♦గంబుపైని
గట్టినటువంటి చందువా♦కరణిఁ దార,కంబు లంతంతకునభంబుఁ♦గ్రాలెనపుడు.

వేంకటేశ్వరమాహాత్మ్యము, ఆ 5 పద్య 170.

ఉ. తారకరాజిరాజిలె ని♦తాంతపరిస్ఫుటదీప్తి దద్ద సాం
పార నిజప్రియాగమన ♦ హర్షతయామవతీవిలాసినీ
స్ఫారవినీలకమ్రకచ ♦ భారవిచిత్రవరీతసాంద్రశృం
గారితమల్లికాసుమని♦కాయ మనంగ విహాయసంబునన్. 1366

రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 4 పద్య 109.

సీ. తిమిరమన్మథుఁడురా♦త్రిమహిళ జాబిలి, నంటుకై యేయుబా♦ణమ్ము లనఁగ
పుష్కరాయనమహాం♦బుధికళానిధికోసఁ,గంగనెత్తినమౌక్తి♦కంబులనఁగ
నటనోచ్ఛలన్మహా♦నటజటాచ్ఛటదేవ, తటినించుకుభ్రాక్షు♦తమ్ములనఁగ
చంద్రికాసంగాఢ♦సంతుష్టలగు దిశా,సతుల యానంద బా♦ష్పంబులనఁగ
గీ. రాజమార్గంబునఁ జకోర♦రాజియొల్ల, కమలఁదీర్చి యొనర్చిన ♦ కాంతిసెడని
పృథులతరసురరత్నదీ♦పికలనంగ, గ్రహసమేతంబుగాఁదార ♦ కలుదనర్చె. 1367

సత్యాకామదాపరిణయము, ఆ 2.

గీ. అంబరంబను కాయమా♦నంబు నందు, నల్లుకొన్న తమంబను♦మల్లెతీఁగ
యపమకుసుమాభిరామమై♦యొసఁగెననఁగఁ, జొక్కముగఁ జుక్కలెల్లెడఁ♦జిక్కటిల్లె.

నయనోల్లాసము, ఆ 3 పద్య 102.

ఉ. అల్లన కాలవర్తకుఁడు ♦ నర్యోడఁ గెంపును ముత్తియంబులున్
మెల్లనఁ దూస్కి చూచుటకు ♦ మేలిమితాప్రినుఁ బెట్టి తూఁచఁగా
ఝల్లని వ్రాలు ముత్తెముల♦చాడ్పునఁ గాలు తాప్రిను బిల్లజా
బిల్లియనంగ మించె మణి♦పేటిసూర్యుఁడు గ్రుంకుచుండఁగన్. 1362

విశ్వకర్మపురాణము, ఆ 5.

చంద్రోదయము.



సీ. నలువ చెందొవల తే♦కులకు నన్నువ్రవెట్టె, గోరి కావించిన ♦ గుళిక యనఁగ
నఖిలద్విజశ్రేష్ఠ♦మగు చకోరచయంబు, తపముసముల్లస♦త్ఫల మనంగఁ
జిగురుజొంపము నను♦జిగియొప్పనుదయాద్రిఁ, బొలుపారునసకల్ప♦భూజమనఁగఁ
బూర్వపయోరాశి♦పొంతఁ గెంజాయచె, న్నొదవినపవడంపుఁ ♦ బొదయనంగఁ
గీ. నరుణరుచిఁ దనమండల♦మతిశయిల్లఁ, బొడిచి దివిఁ బ్రాఁకి దీధితు ♦ లడరఁ జేసి
యంతకంతకు నెక్కుచు ♦ సంతమసము, గ్రాలుకొననీక చంద్రుండు♦గ్రాలెనధిప.

భారతము, ద్రోణ. ఆ 5 పద్య 275.

సీ. ఘనతమిస్రోద్యత♦కరిరక్తజలములఁ, జెలువారఁ దోఁగిన ♦ సింహ మనఁగఁ
బూర్వపయోరాశి♦పొందున నుండక, వచ్చు బాడబమహా ♦ వహ్ని యనఁగఁ
బ్రథమాద్రిశృంగంబు♦పైఁదెచ్చిపెట్టిన, ఘనపదరాగైక ♦ కలశ మనఁగఁ
బ్రాచీవధూకర ♦ పల్లవతిలమునఁ, గొమరారు విద్రుమ ♦ గుచ్ఛ మనఁగ
గీ. భానుఁ డుదయించె రాఘవ ♦ మానవాధి,పతి మనోరథపరిపక్వ ♦ ఫల మనంగ.
భూరితేజంబు వెలుగంగ ♦ భువనభువన, తిమిరహతిఁ జేయఁ జాలిన,దీప మనఁగ.

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 1809.

ద్విపద. ... ., చిరకాలములసీమ ♦ శిశువులమామ,
పాలుపొందుకలువల ♦ పోరానివిందు, కలసినజక్కవ♦కవఁ బాపు మందు
పాలవెల్లిని దరిచ్చి♦పడసినవెన్న, శూలియౌఁదలపువ్వు♦చుక్కలనవ్వు
నెరిచకోరములకు ♦ నెలనెలపంట, యురవేదివిరహుల♦నుడికించుమంట
గగనంబుతోడవు దోం♦గల గుండెదిగులు, నొగినబ్ధిఁ బొంగించు ♦ నూఁటపట్టి
హరిహరబ్రహ్మల ♦ యానందదృష్టి, సరసిజరిపుఁడైన ♦ చంద్రుండు వొడిచె.

రంగనాథరామాయణము, ౭౦౯. యుద్ధ.

ఉ. వెన్నెలవెల్లపచ్చడము ♦ విచ్చినయంబరశయ్యమీఁదఁ జే
రన్నననుండిదిగ్వనిత♦లాదటఁ జుట్టును గొల్వ రాత్రియన్
కన్నియఁగూర్మిచిక్కఁ దన♦కౌఁగిటఁజేర్చి సుఖించు నాఁడసన్
జెన్నువహించెఁ జందురుఁడు ♦ శ్రీకమనీయకళంకరేఖతోన్. 1373

నృసింహపురాణము, ఆ 3 పద్య 89.

సీ. ధరవియోగులనెల్లఁ ♦ బరిమార్పఁబూని హృ,ద్భవుఁడు గట్టిన వీర♦పట్ట మనఁగ
విరహులపైదండు ♦ వెడలుచో మదనున, కెత్తినకెంజిఘ్ర♦రెళ్ళియనఁగ
నలిఁ బోషితులమీఁద ♦ గొలిపెడుమరుకరి, ఘుసృణపంకాంకిత♦కుంభ మనఁగఁ
జొత్తిల్లిపథికుల♦నెత్తుటఁదోఁగిన, శంబరద్విషుచేతి ♦ చక్ర మనఁగఁ
ఆ. దూర్పుకొండతుట్ట♦తుదిమీఁకుననుఁ బ్రేలుఁ, గొమ్మ్రవలుదపూవు ♦ గొలకపోలెఁ
గందుబెరసిరాగ ♦ కాంతిదలిర్పంగ, మన్వమొప్పఁ జంద♦మామ వొడిచె. 1374

విక్రమసేనము.

చ. అవిరళతారకానిబిడ♦హారము లోలి ధరించి చంద్రికా
ధవళవినూతనాంబరము ♦ దట్టముగాఁగ మునుంగు వెట్టి కై
రవధుధురస్మితంబమర ♦ రాత్రివిలాసిని యొప్పె శీతరు
క్ప్రవిమలరత్నదీపములు ♦ గల్గునజాండనికేతనంబునన్. 1375

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 456.

మ. అదె రౌద్రాకృతిఁ జూచెఁ జంద్రుఁడు మయూ♦ఖాటోపమేపారె న
ల్లదె, మున్నాడెఁ జకోరసంఘమదె జ్యో♦త్స్నాపానసంక్రీడకై
యదయుండంగజుఁ డెట్లుగాఁ గలఁడో! నీ♦యాలోకనేందీవరా
క్షిదఁదూలించెదు చంద్రవంశజుని నో♦ప్పం జూతు రమ్మా సఖీ. 1376

కావ్యాలంకారచూడామణి, ఉల్లాస 3 పద్య 110.

గీ. శుద్ధకాంచనపిండంబు♦సూర్యుఁ డిగిచి, ప్రాక్శశిపూఁత బంగారు♦బూదెనొసఁగి
సాయమనుధూర్తపంచించె♦జగము నెల్లఁ, దెల్లఁబాఱెడునదె చూడు♦ తెలవకేఁడు.
శృంగారనైషధము, ఆ 8 పద్య 167.

గీ. అర్ధమండలముదయించు♦నమృతభానుఁ, డుదయరాగంబుతోఁ గూడ♦నొప్పమిగిలెఁ
బ్రకటతాంబూలరాగసం♦రక్తమైన, ప్రాగ్దిశాకాంతబింబాధ♦రంబు వోలె. 1378
భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 40.

సీ. మఱచినవిరహుల ♦ మానంబులపహరించి, యిరనైఁజీఁకటి ♦ యింష్టకనిపి
మఱిఁ గోకములనెల్ల ♦ మఱువులు గాఁ దోలి, నీలోత్పలంబుల ♦ మేలుకొలిపి
వెలయఁ జకోరకా♦వలికివిందులు వెట్టి, నీరజాతంబుల ♦ నిద్రవుచ్చి
వనధులనుబ్బించి ♦ వలరాజు నెగయించి, మందమారుతము కా♦నంద మొసఁగి
ఆ. తనదు తెలుపుచేతఁ ♦ దలకొని నిఖిలంబు, తెలుపు గాఁగఁ దూర్పు♦దిక్కునందు
జల్లఁదనముఁ జూపి ♦ జగములొండొరులకు, మామయనఁగఁ జంద♦మామ వొడిచె.
వీరభద్రవిజయము, ఆ 3 పద్య 120.

సీ. పాంథలోచనవారిఁ♦బడనీనమర్చిన, సంతప్తపరశువు ♦ కంతునకును
ప్రాచీదిశాపతి♦పావడంబనిచిన, మవ్వంపుఁజిగురెల్లి ♦ మన్మథునకు
నాత్మప్రతాపాగ్ని♦నవతారమొందంగ, నంగారఖండమ♦నంగునకును
గౌముదీజలధివే♦డ్కకునిండఁ దెచ్చిన, పవడంపుఁగుంభంబు ♦ భావజునకు
గీ. ననెడు విచికిత్స జనులకు ♦ నావహిల్లఁ, జక్రవాకము లెడఁబాయ ♦ జారసతులు
డాయ నబ్జవిలాసంబు ♦ డాఁపరీఁడు, ప్రాచి కొనరించెఁ గుసుమపూ♦బంతి చెలువు.
శకుంతలాపరిణయము, పి. వీ. ఆ 3.

ద్విపద. సురుచిరలీలమై ♦ సురరాజు దేవి, ధరియించుకర్పూర ♦ తాటంక మనఁగ
మెల్లన నవలొత్తు ♦ మించులఁ బొదలి, చల్లనై వట్రువ ♦ చంద్రుండు వొడిచె.
హరిశ్చంద్రోపాఖ్యానము, (గౌర) భాగ 1.

చ. దినపరిణామలక్ష్మికిఁ బ్ర♦తీచిదగంగయి సేయు వేడుక
న్వరుహమిత్రబింబమను ♦ వర్తులలాక్షికపట్టికం బయో
ధినడుమఁ దోఁచి సాంధ్యనవ ♦ దీప్తిరసంబు హరించి పాఱవై
చినవెలిదూదియో యనఁగ ♦ శీతకరుండుదయించె నత్తఱిన్. 1382
పారిజాతాపహరణము, ఆ 2 పద్య 44.

శా. ఆరూఢస్థితిఁ జంద్రికాధవళితా ♦ జాండంబులోఁ జంద్రుఁ డొ
ప్పారెం గాలభిషగర్వ్యండవిరతం♦బై కాముకశ్రేణికిన్

మారోత్సాహము నిల్వఁ బాదరసమున్ ♦ బంధించి గ్రాసార్థమై
క్షీరస్థాలికఁ బెట్టినట్టిగుటికా♦సిద్ధౌషధంబో యనన్. 1383

మనుచరిత్రము, ఆ 3 పద్య 25.

మ. జలజాతాహితమాంత్రికాగ్రణి కళా ♦ జాలార్ఘ్యుఁడై దీపికా
కలికాభీలవిషానలావిలతమః ♦ కాలాహిమూర్ఛ్ఛా వియ
ల్లలనాదేహము తారకానికర తా ♦ లాబిందువై యుండ వె 1384
న్నెలమందుల్ పయిఁ బూసి తేర్చె ననఁ గా♦న్పించెన్ బ్రసన్నద్యుతిన్.

రాజశేఖరచరిత్రము, ఆ 3 పద్య 141.

సీ. వామాంగభామినీ♦శ్యామధామాళియుఁ, గంఠహాలాహల ♦ కాళిమంబు
నాకాశకేశపా♦శాసితచ్ఛాయయుఁ, జాళికాసింధువై♦వాలరుచియు
గరకృష్ణసారాగ్ని ♦ ఘనధూమనీలిమ, శేషభూషణఫణా♦సీమసలుపుఁ
గటితటకీలిత♦కరటిచర్మద్యుతి, మేచకశూలశో♦భాచయంబు
గీ. భువనలోచనుపైనెత్తి ♦ పోవునంధ, కారబృందంబునకుఁ దోడు♦గాఁగఁ గూర్చి
వెనుకనే తెంచుభూతేశు♦విధము దనరఁ, జందురుఁడుదయాద్రిపైనొప్పె♦సాంద్రలీల.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 4 పద్య 40.

మ. హరిదంభోరుహలోచనల్ గగనరం♦గాభోగరంగత్తమో
భరనేపథ్యము నొయ్య నొయ్య సడలిం♦పన్ రాత్రిశైలూషికిన్
వరుసన్ మౌక్తికపట్టమున్ నిటలమున్ ♦ వక్త్రింబునుం దోఁచె నా
హరిణాంకాకృతి వొల్చె రేకయి సగం♦బై బింబమై తూర్పునన్. 1386

మనుచరిత్రము, ఆ 4 పద్య 17.

చ. కళలకు నిమ్ము ; సొమ్ము సెగ♦కంటికి ; మింటికిఁ జెన్ను ; వెన్నుతో
య్యాలిసయిదోడు ; కూడు దివి♦జాళికి ; హేళికి జంట ; తుంటవిల్
గలదొరవిందు ; పొందు విరి♦గల్వకుఁ ; జల్వకు నిక్కు ; రిక్కరే
వెలఁదుల నీవి ; బావి రుచి♦వీచికిఁ ; బ్రాచికి వచ్చె జెచ్చెరన్. 1387

హరిశ్చంద్రనలోపాఖ్యానము, ఆ 4 పద్య 16.

చ. పనుపడ వేణునాళములఁ ♦ బగ్గములంబలెఁ గ్రిందబర్వ శో
భనకిరణప్రకాండముల ♦ భాసిలఁ జందురుఁ డొప్పె నెంతయున్
మనసిజుఁ డెల్లప్రాణుల మ♦నంబులు చేలుగ రాగబీజముల్
పెనుజతనంబుతోడ వెదఁ♦బెట్టెడు కౌప్యపుజడ్డిగంబనన్. 1388

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 4 పద్య 124.

ఉ. భానుసహస్రసత్కిరణ ♦ పంక్తులనుద్భటమైనయాకృతిన్
ధ్యానునిచెట్టఁ బెల్లుడుకఁ ♦ బట్టసుధాంబుధివీఁది మీఁగడల్
పూనిసమీరుచేఁ జెదరి ♦ పూర్వదిశంగనుపట్టె దానిపై
ఫేనమనంగనొప్పె శశి♦బింబము తూరుపుఁగొండపైఁడగన్. 1389

మొల్లరామాయణము, అయో. పద్య 13.

సీ. నలువయనుకాఁపు గగనంబు♦నల్లనేలఁ, దారకావాసమనుమేలి ♦ పైరు నించి
నింగిచెగుపాలుటయుఁజూచి♦నించుపృష్టి,కుండయనుబోలెఁబూర్ణెందు♦మండలంబు.

సుదక్షిణాపరిణయము, ఆ 4 పద్య 139.

గీ. వీణె యుక్కున హత్తించి♦పిన్నునాఁగ, పజిలు వెన్నునిగొలువంగ♦వచ్చు చివ్వ
కూటిపబిసియుఁబలెఁ గందు ♦ గొనబుమీఱఁ, జందురుం డల్లనల్లన♦చదలఁద్రొఁకె.

యయాతిచరిత్రము, ఆ 2.

సీ. తనభానుసంతతి ♦ ధరమీఁదవెలయింప, భువిగాధిపతిగురు♦స్ఫురణఁబెంప
రహిఁబాదమహిమచే ♦ జాతినాతినొనర్ప, నభవోగ్రధర్మ మొ♦ప్పారఁజేయ
మానితధరణిజా♦తానందమొనరింపఁ, బాంధరామాత్మద♦ర్పంబులడఁప
వనభూరికమలవ♦ర్గస్ఫూర్తి మాయింపఁ, దారేశరూఢివ♦ర్ధన మొనర్పఁ
గీ. దేనెరాయని గర్వంబు ♦ గానుపింప, సమధికపలాశపరచక్ర ♦ సమితినొంప
నమితకువలయపరిపాల♦నమునమెలఁగఁ, దూర్పుదెసరామచంద్రుఁడు♦తోఁచెనపుడు.

కువలయాశ్వచరిత్రము, ఆ 4 పద్య 16.

మ. ఉదయంబందుచు నంబుజాసనతచే ♦ నొప్పెన్ సువర్ణద్యుతిన్
బిదపన్ సోముఁడు గాన శోభనరుచుల్ ♦ పెంపొందె నామీఁదటన్
దుదిగట్టంది సితేతరాంగుఁ డగుచున్ ♦ దోఁచెన్ విధుండౌటఁ ద
ప్పదుమూర్తిత్రితయాఖ్యుఁ డౌనన దగెం ♦ బద్మారి ప్రత్యగ్దిశన్. 1393

లక్ష్మీవిలాసము, ఆ 4 పద్య 18.1

చ. ఇనుఁడపరాంతదేశమున ♦ కేఁగినఁ దద్గతిఁ దాల్చి రాగియై
ఘనుఁడగు రాజు పద్మినిని ♦ గైకొనఁ గోరి కరంబు లాఁశఁ జా
చిననది మోము మోడ్చుటయుఁ ♦ జెంతఁగుముద్వతి బిగ్గనవ్వినం
గనుఁగొని తెల్లబాఱెఁ ననఁ ♦ గైరవబాంధవుఁ డొప్పెఁ దూర్పునన్. 1394

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 3 పద్య 44.

చ. నలినభవాండకోటరము ♦ నం గనుపట్టినయంతరిక్షమం
డల ము జనం చె నామమగు♦టన్ బ్రికటాంకము నీలరేఖగాఁ

గళలు కరాళజిహ్వికలు♦గాఁగ మహోద్ధతి నెత్తునట్టి పు
జ్వలితమహాగ్నిగుండ మనఁగఁ♦ జంద్రుఁడు తూర్పునఁ దోఁచె నంతయున్. 1395

భానుమతీపరిణయము, ఆ 3 పద్య 14.

చ. కమలవిరోధి కామజయ♦కారి కరద్యుతికీర్తనీయుఁడున్
కుముదహితుండు కూటమృగ♦గోత్రకృతాంకుఁడు క్షత్రసత్కళా
కరిముఁడును నిశావతీక్షణము♦ కైరవణీశుఁడు కోకభేదనా
గమనుఁడు కౌముదీకరుఁడు♦ కంధిభవుం డుదయించెఁ దూర్పునన్. 1396

గీ. తారకారాజివాలంబు♦ తారకిరణ, దామ మంకాచ్యుతప్రతి♦మా మహితము
కలువ తేఁడెనువటుపివ♦ గాలిపటము, సమయశిశువభ్రిమధ్యత♦ల్పమున నాడె.

రాజవాహనవిజయము, ఆ 3 పద్య 18.

క. ఖగఖరకిరణస్ఫురణన్, బరితప్తంబైనజగము♦పైవీవఁగ నం
దరరజనీకరమునఁదగు, నురటి యనన్ జందురుఁ డలరెఁ♦జూపఱ కిమ్మై. 1398

విష్ణుమాయావిలాసము, ఆ 1 పద్య 203.

గీ. సరసమై వసుగంధని♦స్తంద్రి మగుచు, నురుతరంబుగ ఘనమార్గ♦యుక్తమగుచుఁ
దోరమైసకలామయ♦హారియగుచు, నొనరె నంతయూఁ బూర్ణచం♦ద్రోదయంబు.

రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 3 పద్య 83.

చ. కలువలనిద్రలేపి రతి♦కాంతుని మాంద్యము వాపి పుష్కర
స్థలిఁ దిమిరంబుఁ జోపి రతి♦చాలని బాలల నూఁపి దేవతా
వలి కమృతంబుఁ జేపి యల♦వాసవదిక్సతికుండలంబు నై
కలువతేనిమండలము♦ కాంతిలుచున్నది తూర్పుకొండపై. 1400

బిల్హణీయము, ఆ 2 పద్య 52.

సీ. భూనభోంతరములఁ♦ బూర్ణిభవించుతమంబుల నుచ్చాట♦నంబు చేసె
వసతులఁ మెలఁగుజీ♦వంజీవవిహగక, దంబంబునాకర్ష♦ణంబు చేసెఁ
గవగూడి చెలఁగు జ♦క్కవలక్రీడావిలా,సంబులు సంస్తంభ♦నంబు చేసె
సలిలమధ్యంబులఁ♦ జెలువొందు కైరవా,రావంబులవశీక♦రంబు చేసె

గీ. నలినపంక్తిని విద్వేష♦ణంబు చేసెఁ, దమ్మిచేరాశకలమార♦ణమ్ము చేసెఁ
బొసఁగ వెన్నెలమంత్రివి♦భూతిఁ జల్లి, మహిమఁజూపినుధాకర♦మాంత్రికుండు.

అనిరుద్ధచరిత్రము, ఆ 3 పద్య 18.

మ. ఉదయోర్వీధరవన్యశైనవకరీ♦ఘోషుంబునం గూర్చి యం
దు దిశాంతంబున నిద్దవర్యుఁడు నిజ♦ద్యోతాగ్నినారాఁజించి నె

ప్పుడగన్పినప్రబిళ్ళ వెండిగఁ గొనన్ చాదొక్కమందాకుచే
పడసంబొందుచు నెత్తిమీటుగతి సారంగాంకుఁ డొప్పెన్ పడిన్. 1402

పార్వతీపరిణయము, ఆ 5.

చ. తదవసరంబునందు బాధదారకుఁ డా రజనీచరుండు సొం
పొదవఁగ మింటనుండి తనయున్నతిఁ జూపఁగ నేమి చెప్ప నం
గదనల మైంపవాతి నసుఖప్రముఖాక్షహరవ్రజంబు మే
లుదనరఁ గాంచ రామిఁ దనలోఁ జనమాలి మునింగె నెంతయున్. 1403

లంకావిజయము, ఆ 2 పద్య 282.

ఉ. ఖ్యాతమహేంద్రసంగతపవాగ్న్యుల నిచ్చెనదీపముల్ చకో
రీతతిచేరఁ టోండ్రు దివి చెక్కులు నీలపుపాత్రసేపఁజాప్రి
లాతతరాత్రియన్ సరసిజాక్షివరింప గజాధిరోహణం
బై తనరారె వాఁగ నుదయాద్రిపయిన్ శశిదోఁచె వింతగన్. 1404

చెన్నబసవపురాణము.

సీ. ఉదయించుచుండెడు నుడురాజబింబంబు, గళితాంశుకానన క్రమతఁ దనర
నిండారుతత్కాంతి నెమ్మేననలఁదిన, కుంకుమగందఁబు కొమరు దెలుపఁ
గలయంగ నించు చుక్కలునిక్కు కీల్కొప్ప, చిక్కుముత్తియముల చెలువుమీఱ
నంతకంతకుజాఱు నంధతమిస్రంబు, వీడెడు నునుసిగ్గు విధము గాఁగ
గీ. రజనిగనుపట్టెనతితృప్తిఁ బ్రిజలుచూడ, పొసఁగనిడినట్టియామేలు ముసుఁగుజాతి
మోముగనుపట్టె నొకవింత గోము మీఱ, సిగ్గుచేఁ గొంకు నూతనస్త్రీవిధమున.

కిరాతార్జునీయము, ఆ 2 పద్య 135.

సీ. జలధినుప్పొంగించి జలరుహపంక్తుల, నీక్షించి నోళ్లు మూయించి మించి
కుముదసంతతులను బ్రమదంబు నొందించి, తొలఁగక శుభ్రకాంతులను బెంచి
విరహులనలయించి విరసముల్గలిగించి, చక్రవాకులవేడ్క లాక్రమించి
చీఁకటి గబళించి చిగురుటాకులదీప, ములఁ గూడ్కి వెల్గించి మొనసి యొంచి
గీ. చలువచీరెలు పానుదేశముల నిండఁ, బఱచినటువలె వెన్నెలఁ బ్రబలఁ జేసి
పూర్వదిక్కాంత నిక్షింపఁ బొసఁగుకరణి, సరగవచ్చుచునుండెనా చంద్రుఁడంత.

వేంకటేశ్వరమాహాత్మ్యము, ఆ 5 పద్య 171.

ఉ. గౌరవకాంతిరైయె సమయ కాంచనకారుఁడు వాసవాశ్లఁ ద
న్నారికిఁ గొత్త పొమ్ముల నొనర్పఁగ నిచ్చు వదాఱువన్నెబం

గాటపుమచ్చపూడియనఁ♦గాఁ బరిపూర్ణకళాభిరాముఁడై
కైరవబాంధవుండు వెలు♦గంగఁ దొడంగెను దూర్పుకొండపై. 1407

కృష్ణార్జునచరిత్రము, ఆ 1 పద్య 169.

క. ఉదయాచలవల్మీకా,భ్యుదితసముదయభోగిభోగ♦మో యనఁ జంద్రుం
డు దనర్చెఁ దత్కళంకము, మృదురుచియగుకృష్ణపాద♦మే కాదుగదా. 1408

కృష్ణాభ్యుదయము, ఆ 1 పద్య 169.

మ. పరతారాంబుకణాళివర్వఁగ నభో♦వారాశిఁ దర్పంగ శ్రీ
కరలీలాయతిఁ బట్టి పాత్రికిరతతరం♦గస్తోమమున్ బాయు నుం
పరలక్ష్మీమణిపట్టుపాలముఖముల్ ♦ దళ్కొందుచున్ దోఁచె నా
హరిణాంకుం డుదయించె రేకయి సగం♦బై బింబమై తూర్పునన్. 1409

సుబ్రహ్మణ్యవిజయము, ఆ 5.

గీ. గగన మొప్పారె నీలోద♦కంబు కరణిఁ, దారకాప్రకరంబులు ♦ కైరవముల
పగిది విలసిల్లెఁ జంద్రుండు ♦ భాసమానుఁ,డగుచు హంసవిధంబున ♦ నలరెనపుడు.

గోపీనాథరామాయణము, సుందర.

గీ. గగనరమ లీలఁ దాల్చు న♦క్షత్రమాల, కతరునాయకవిస్ఫూర్తి♦యని సువర్ణ
కారకత్వముఁ గాంచి య♦క్కాలమట్లొ,నర్చె నన నట యోషధీ♦నాథుఁ డమరె.

సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. నూఱు రేకులననల్ ♦నోరు లెత్తఁగనోడె, నోలిఁ జెందొగచాన♦వాలిఁ గూడె
అంకులాఁడికి నెద♦జంతు నిండుగఁ దాఁకె, జేజేలకాఁకలి ♦ సిలుగు దీఱె
నెడకాండ్రు తెగగ్రచ్చ♦బెడలంగ నొచ్చెజో,ళ్లెవయుదిట్టలదాఁటు♦లడలఁజొచ్చెఁ
గొలఁది రేయెండ యె♦క్కలదారిచొక్కెఁ దే,రికలు టెక్కలదారి♦యొకట గ్రుక్కె
గీ. నేచి తెఱగంటియేనుఁగు ♦ నేలు సాఉ, జిక్కెఁ దెగడుచునత్తాత♦చానకూన
దీటితిగకంటినాతని ♦ తేరుసూరు, నెనయుఁ దళ్కులఁ జందురుం♦డొనరుటయును.

శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రము, ఆ 3 పద్య 8.

ఉ. వేఁడిని వీడువాఁడు విను♦వీథిఁ జరించెడువాఁడు గల్వలే
చేడియ మేలువాఁడు సర♦సీరుహగేహకుఁ దోడువాఁడు మున్
వాడనివాఁడు వాఁడికిని ♦ వాడనివాఁడు మనోజువాఁడికిన్
గూడెడివాఁడు వేల్పులకుఁ ♦ గూడగువాఁడు జనించెఁ దూర్పునన్. 1412

సావిత్రీపరిణయము, ఆ 4 పద్య 140.

మ. హరిణచ్ఛాయుఁడు తొగలందలఁచి సు♦ధ్యామోహనమ్మోదముల్
ఒరగం దానుదయాచలం బనెడు క్రీ♦డాశైలప్రస్థాలన్
వపనం దప్పక యెక్కుచుండె నన బిం♦బంత్తిన్ జూపటెన్
బరకై పాతికరమై సగం బఖిలమై ♦ ప్రాగ్దిఙ్ముఖంబం బొగిన్. 1413

భరతాభ్యుదయము, ఆ 2 పద్య 65.

ద్విపద. సురరాజు దేవిభా♦సురలీలతోను, ధరియించు కర్పూర♦తాటంక మనఁగ
గలువలునవ్వ జ♦క్కవలు చింతింపఁ, దలఁచుచు విరహులు ♦ తల్లడం బంద
ఘనతతోఁ బూర్వది♦గ్వామాక్షినొందఁ, జనుదెంచెనోయనఁ♦జంద్రుండువొడిచె.

నలచరిత్రము, చ. రా. ఆ 1.

ఉ. చుక్కలఱేఁడు చీకటుల ♦ సూడు వెలుంగులఱేని జోడు బల్
జక్కవపుల్గుమొత్తముల ♦ సారెకు నేఁచెడువాఁడు చక్కనౌ
మిక్కిలి కంటి దేవరకు ♦ మేల్నగయై తగువాఁడు కల్వలన్
మక్కువఁ బ్రోచుఱేఁడు మరు♦మామ కనంబడెఁ దూర్పుకొండపై. 1415

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 9.

వెన్నెల.



సీ. గంగాప్రవాహంబు ♦ గాఁబోలునని వశిష్ఠాదు లనుష్ఠాన ♦ మాచరింప
నమృతంబువెల్లువ♦యని నిలింపాదులు, మునుకొని దోసిళ్ళ♦ముంచి క్రోల
దుగ్ధాంబునిధియని♦తోయజాక్షుఁడు శేష, పర్యంక మిడుకొని ♦ పవ్వళింపఁ
బరమేశు విశ్వరూ♦పంబని బ్రహ్మాదు, లమర వందనప్రణా♦మములు సేయఁ,
గీ. దలఁప భూనభోంతరముల♦కొలఁది దెలిసి, పెరసి యెన్మిదిదిక్కులఁ♦బొరలిపొగలి
దట్టముగ నంతకంతకుఁ ♦ దనరి తనరి, యిట్టలంబుగ వెన్నెల♦నిట్ట వొడిచె. 1416

విక్రమార్కచరిత్రము, ఆ 6 పద్య 69.

ద్విపద. మనసిజుండనియెడు ♦ మటుమాయదొంగ, జనులపై మంత్రించి♦చల్లినయట్టి
మోహనభస్మంబు ♦ మురువున విరహి, దాహకమైపర్వెఁ ♦ దళ్కువెన్నెలలు,

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన, ఆ 1.

సీ. తళుకుసుపాణిము♦త్యాలమించుల మించి, మొలయుచుక్కల మేని♦మెఱుఁగుఁజేసి
కలికిరాయంచ కెఱ♦క్కలరేఁక గెలువఁజేసి, విరిమల్లెగుత్తుల ♦ మురువుఁ దెగడి
చదువుతొయ్యలి మేని♦చాయనుల్లస మాడి, వెలిదమ్మిమొగడల ♦ తెలివి గెలిచి
జిగిమీఱుతొగ తెక్క ♦ సిరులకునసమిచ్చి, పాపరాయనివన్నె♦ కేపు చూపి
గీ. పాలమున్నీటి తెరఁగల ♦ పసల నంది, కొండయల్లుని మైతెల్వు ♦ కొంచెపఱచి
కుప్పతిలుచుట్టుగొండపైఁ ♦ గొనలు సాఁగి, వెలఁదివెన్నెలలెల్లెడ♦వెల్లివిరిసె. 1418
శ్రీరంగమహాత్మ్యము, భైర. క. ఆ 2 పద్య 255.
చ. అమృతరసంబుచేతసమ♦యంబనుసంయమి పూర్ణచంద్రబిం
బమను వినిర్మలస్ఫటిక♦పాత్రములోనఁ గణంక బాణలిం
గమునభిషేకముల్ సలుపఁ♦గాఁ బ్రవహించెననంగ నిండబ
ర్వ మహీ నభోంతరాళమున ♦ వెన్నెల వెన్నెల నెల్లఁ గప్పుచున్. 1419
వరాహపురాణము, నం. మ. ఆ 4 పద్య 149.
మ. అమృతాఖ్యాసవసంగరాగ ముదయో♦ద్యత్కాంతి చేలంబుఁచి
హ్నమునుంగా శశి రేవతీరమణుఁ డు♦న్మాదంబువీఱం దమో
యమున స్భంగము నొంది పాఱఁగరసీ♦రాలోడితంజేయవ
చ్చె మరుద్వాహిని దానిఁజేర్చనన మిం♦చెంజంద్రికాపూరముల్. 1420
గీ. తారకాధీశుకిరణక♦దంబకంబు, చిలికెఁ బలుచని పలివంపు ♦ జిలుఁగుమంచు
గైరవశ్రీవధూకర ♦ గ్రహణవేళ, వెలికిఁ గ్రిమ్మిన సాత్త్వికస్వేద మనఁగ. 1421
పారిజాతాపహరణము, ఆ 2 పద్య 47, 48.
సీ. కలయవెల్లువగట్టి ♦ జలజలఁ బ్రవహించు, శశికాంతవాంతని♦ర్ఝరముజలము
మలయానిలము చే ము♦మారంబు శేఁగుసౌ,గంధికంబురజంబు ♦ కఱకుదుమ్ము
నిండారవిరిసిన ♦ బొండుమల్లెలనుండి, పడియు మరందంబు ♦ గుడెరసంబు
తోలఁకి మింటికిఁ బొంగు♦దుగ్ధపాథోరాశి, కరడులమీఁది మీ♦గడలమెఱుఁగు
గీ. తనకు రసవర్గములుగా సు♦ధాకరుండు, సారెసారెకుఁ గరములు ♦ సాఁచిచాఁచి
యచ్చదెలుపుగ నెపుడు బ్ర♦హ్మాండమండ,పంబు వెన్నెల సున్న సు♦న్నంబు సేసె.
మనుచరిత్రము, ఆ 5 పద్య 38.
సీ. మిత్రాధికారంబు ♦ మీఱరాదనికాక, వెసఁ బట్టపగలుగా♦వింపలేదె
క్రమ్మఁకులకింది సో♦మరులెంతయనికాక, మలిని నీడలరూపు ♦ మాపలేదె
బాడబాక్షేపపా♦పమున కోపకకాక, యౌర్వాగ్ని నైనఁ జ♦ల్లార్పలేదె
కాలకూటాకృతి ♦ ప్రతిసర్గమనికాక, శిలిలెల్లపరనము♦ల్సేయలేదె

గీ. జగతినిదియనిజగములు♦వొగడనెగడె, హరునితలయెక్కి వెలిపమ్మి♦నహహ గ్రొక్కి
కలశవారాశినెమ్మెనఁ♦గలయఁ బ్రాఁకి, కుముదరుచినేలెఁ గౌముదీ♦సముదయంబు.

వసుచరిత్రము, ఆ 4 పద్య 22.

చ. నెలయను వెండికుండఁగడు ♦ నించి నిశాఖ్యచకోరనేత్రి యిం
పలరఁగ నంబరాహ్వయమ♦హానటమూర్తి మహాభిషేకమున్
జలుపఁగ నెల్లదిక్కులవె♦సం బ్రవహించెడు పాలవెల్లినాఁ
బొలిచె సమస్తముం జలువఁ ♦ బొంద నమందతసాంద్రచంద్రికల్. 1424

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 4 పద్య 125.

క. అతనుఁ డనుదొంగ విరహుల, యతులితనిజమానధనము ♦ హరియించుటకై
క్షితిపైఁ జల్లిన మంత్రా, క్షతభూతిప్రభ లనంగ ♦ వెన్నెల లెసఁగెన్. 1425

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 3 పద్య 70.

సీ. బలిధామమెనసినఁ♦బట్టిబంధింపదే, చీకటిదళమేది ♦ చెదరెఁ గాక
యడవులుబలసిన ♦ నడఁపదే నీడ ప్రకంపనాకులవృత్తిఁ ♦ గాంచెఁ గాక
రాజు చేరినఁ గావ♦రము మాన్పదే యంక, మవినిశ్చితాకృతి ♦ యయ్యెఁ గాక
దుర్నీతుఁ డంటినఁ ♦ దునుమదే యలకప్పు, మదమేదికదలక ♦ యొదిగెఁ గాక
గీ. కోవసీపూర్ణవిధుపాద♦గోచమాన, విమలధారావిశేషమై ♦ వెలయుదీని
మహిమచేఁ దూలవెయ శేప ♦ మలినగుణము, లనఁగ వెన్నెలజగ మెల్ల♦నాక్రమించె.

చంద్రభానుచరిత్రము, ఆ 4 పద్య 78.

క. సురలకిడి ధరణిసురలకు, వెరవున నిడకున్నఁ బ్రజలు ♦ ద్విజరాజికొగిం
బరుఁ డనఁ గని ద్విజులకు సుధ, విరివెన్నెల గురిసె ననఁగ ♦ వెన్నెల బర్వెన్.

రాజవాహనవిజయము. ఆ 4 పద్య 43.

చ. శమనుని దుంతఁబట్టుకొనె ♦ శకుంతుఁడు దా వెలియేనుఁ గంచు వే
గమునఁ బురారినందియని ♦ గాడుపువెచ్చెలి మేఁకపోతుపైఁ
దమకముమీఱనెక్కె నల♦ధాతి కుమారుని నెమ్మిఁ గాంచి శాం
సముగఁ దలంచె సాంద్రతర ♦ చంద్రికలోకము లెల్లఁ గప్పటన్. 1428

రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 3 పద్య 88.

క. ఇందీవరబంధుండా, నందము డెందమున నెనయ ♦ నవ్వుచు రజనీ
సుందరిమేన నలందిన, చందనగంధం బనంగఁ ♦ జంద్రిక మెఱసెన్. 1429

సుభద్రాపరిణయము, ఆ 5 పద్య 70.

గీ. సమయగోపాలకాగ్రణి ♦ చదలుఁ జేరి, సురభిజాబిల్లిపాదుపుఁ♦గరమెసంగ
విమలచంద్రికాదుగ్ధపూ♦రములు పిదికి, ఘనతరచకోరవత్ససం♦ఘముల మనిచె.

శకుంతలాపరిణయము, పె. నా. ఆ 2 పద్య 190.

గీ. చంద్రతారాకపాలభూ ♦ షణములమరు, హరుని శిరముననుండి సా♦గరము చేరు
నల్లగంగాప్రవాహతో♦యములపగిదిఁ, బండువెన్నెల దివినుండి ♦ నిండె జగము.

వేంకటేశ్వరవిలాసము, ఆ 2 పద్య 65.

సీ. కొమ్మలకై మేలి ♦ సొమ్ములకై పోవు, జారచోరులకిది ♦ మాఱుతల్లి
తముఁబాసి పతులన్య♦తరుణులఁ జెందినఁ, గనలొందుసతులకుఁ ♦ గన్నమాత
జారిణీజారులఁ ♦ గూరుప మదిఁ గోరి, మెలఁగు దూతికలకు ♦ మృత్యురాత్రి
యిక్కల నెక్కుడు ♦ రొక్కము గలిగిన, పెనుధనికాళికిఁ ♦ వెంట్రిపేర
గీ. పణ్యరమణీజనవిమనో ♦ భయవిధాయి, పనులఁజరియించువారికి ♦ భాగ్యదాత్రి
హీనదీపాలయులకు ల♦క్ష్మీనిధాన, మగుచు జాబిల్లివెలుఁగప్పు♦డతిశయిల్లె. 1432

గణోదయము, ఆ 2 పద్య 14.

సీ. ఇవిగదా సొబగుల ♦ నెసగించునట్టుచిం,దమ్ముల కర్పూ♦రమ్ము లయ్యె
నివిగదా గబ్బిపా♦లిండ్లగుబ్బలులకు, గంధసారస్నాన♦కంబు లయ్యె
నివిగదా కెంజాయ♦లీనెడునడుగుఁద,మ్ములకుహీరాశ్మనూ♦పురము లయ్యె
నివిగదా పొంజిగి♦నింపులుపచరించు, మైదీవియలకు క్షౌ♦మంబు లయ్యె
గీ. నివిగదా నీలిఢాలుచే ♦ నిరులు కొలుపు, కొప్పుమొయిలకుమల్లికా♦కుసుమములయ్యె
ననుచు జ్యోత్స్నాభిసారికల్ ♦వినుతిఁజేయఁ,బండువెన్నెలతఁరగలు♦నిండెదిశల.

సుమనోమనోరంజనము, ఉల్లాస 5 పద్య 50.

గీ. కటికచీకటులనుభూత♦గణముమీఁద, జందురుండనుమాంత్రిక ♦ సాహసుండు
జల్లు వీభూతియనఁ బ్రజ♦లుల్ల మలరఁ, బండువెన్నెలదిశలెల్ల ♦ నిండుకొనియె.

సౌగంధికప్రసూనసంగ్రహము, ఆ 1.

గీ. పూర్వభూధరశిల్పియ♦ఖర్వకర్పు, రాండసౌధదిశాకుడ్య ♦ కాండమున సు
ధాకరఘటంబుచేఁబూని♦యందులోఁ ద,నర్చు వెన్నెల పాలను♦న్నంబొనర్చె.

సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. వనజారియుదయించు♦టనుబొంగిపొరలిజా,ల్గొనుపాలకడలివె♦ల్లువ యనంగ
విధుమండలంబను ♦ విరిగుత్తినుండి వె,ల్వడి కర్పూరపుఁదుప్పొ♦ప్పొడి యనంగ
యామినీకాంతపై ♦ సోముండుచల్లిన, పటవాసధూళికా ♦ పటల మనఁగ
హరిదబ్జముఖులు ప్రోఁ♦పలరఁ దాల్చినమంచి, చలువమడుంగుల ♦ చెలువ మనఁగ

గీ. హారసీహారహీరమం♦దారకుంద, శరశరత్సాంద్రచంద్రికాసుం♦దరత వెలయఁ
బండువెన్నెలజగమెల్ల ♦ నిండి పిండి, యారఁబోసినకరణి నిం♦పారుచుండె.

నయనోల్లాసము, ఆ 3 పద్య 105.

గీ. అపుడు ద్విజకోటిసస్తుండె ♦ ననుచు నాత్మ, నెంచితదధీశ్వరుండు చే♦యించి భూన
భోంతకటముసఁ బోయించి ♦ నట్టికుసుమ,బియ్యపుఁబ్రసాదమో యన♦ వెన్నెలలరె.

భరతాభ్యుదయము, ఆ 2 పద్య 190.

సీ. నెఱతావులు చెలంగ ♦ నిండారవిరిసిన, మల్లెపూవులతోడ ♦ వెల్లి కురిసి
కప్పురంపుటనంటి ♦ విప్పుఁబొరలరాలు, కపురింపుఁబొడితోడ ♦ గలసి మెలసి
కమ్మవిల్తునిదాయ ♦ కాఁపురంబైతగు, వెలిమల జిగితోడ ♦ వియ్యమంది
కలువేల్పునిల్లా♦లిఁగని పెంపుఁ గాంచిన, పాలమున్నీటితో ♦ మేలమాడి
గీ. నిండికొనియుండె భువినిండ ♦ వెండికొండ, కొండపండులఁ జెండెడు♦ పండువాత్తి
పిండికలకండ వెలిఁదమ్మి ♦ దండదగడి, పంచుకేయొండదండులు ♦ నిండుజిగిని.

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 13.

వసంతర్తువు.

—:0:—

లయగ్రాహి. కమ్మనిలతాంతముల♦కుమ్మొనసివచ్చు మధు,పమ్ములను గీతనిన♦ దమ్ము లెసఁగంజే
తమ్ముల లసత్క్రసల♦యమ్ములసుగంధివకు,ళమ్ములను నానుచుము♦దమ్మొనరపాచా
లమ్ములగు కోకిలకు♦లమ్ములరవమ్ము మధు,రమ్మగుచు వీచె నని♦శమ్ము సుమనోభా
రమ్మునశోకనిక♦రమ్ములనుజంపకచ,యమ్ములనుగింశుకవ♦నమ్ములనునొప్పెన్.

భారతము, ఆది. ఆ 5 పద్య 138.

సీ. కమనీయకమలినీ♦కల్లోలవీథులఁ, గదలురాయంచల ♦ గతులదొప్పు
బహుపుష్పపల్లవ♦పరికరచిత్రితములై, తనరారు తరులతా ♦ తరులసొంపు
మకరందరసపాన ♦ మదవిలోలంబులై, క్రాలెడియెలఁదేఁటి ♦ గములయొలివుఁ
బరిపక్వమంజుల♦ఫలరసాస్వాదలములై, పలుకుపంచిలుకల ♦ పటుదనంబుఁ

ఆ. ప్రియుఁడు వేఱువేఱ ◆ బ్రీతిమైఁ జూపుచుఁ, జెప్పుచునుజనంగఁ◆జిగురుఁబోఁడి
కనుచు వినుచు నిర్వి◆కారసల్లాపంబు, లార నతని తెఱఁగు ◆ నరయు చుండె.
భారతము. ఆర. ఆ 7 పద్య 212.

ఉ. పల్లవపుష్పసంపదలఁ ◆ బంచి వసంతుఁడు కాఁపురాకకై
యెల్లవనంబు సంకటము ◆ లేదఁగఁ దారొడికంబుమీఱ న
ల్లల్లనఁగ్రోలిక్రొలిమల◆యానిలుఁడందుఁ బురాణపత్త్రముల్
డుల్లఁగఁజేసె సత్క్రియఁ బ◆టుత్వము కాముఁడు పిచ్చలింపఁగన్. 1441
విజయసేనము.

చ. చిలుకలపిండునొప్పిడము ◆ చిత్రనురాయుధలీల యేపునం
జెలఁగు మధువ్రతావలుల ◆ చిక్కనిమ్రోఁతను గర్జ లుల్లస
త్ఫలరసపూరముం దెరలఁ ◆ బర్వుట సౌదులు గాక మేఘపం
క్తులక్రియనొప్పుభూరుహత◆తుల్ మధువేళఁ బయోదవేళలన్. 1442
నృసింహపురాణము, ఆ 2 పద్య 72.

చ. వననివహంబులెల్ల మృదు◆వల్లుల నామృదువల్లు లెల్ల లే
గొనలఁ దనర్చులేఁగొనలు ◆ గుత్తుల గుత్తులు లేఁజిగుళ్ళఁ బెం
పొనరుచిగుళ్ళఁ గ్రొవ్విరులఁ ◆ బొందగుఁ గ్రొవ్విరులెల్లఁ దేఁటులన్
మునుకొను తేఁటులెల్ల నను◆మ్రోఁతల నెంతయు నొప్పె నామనిన్. 1443
కేయూరబాహుచరిత్రము, ఆ 4 పద్య 47.

సీ. కామినీగండూష ◆ కాదంబరీధారఁ, బులకించెనారామ ◆ భూమిఁ బొగడ
చివురాకుచవిచూచి ◆ చవిచూచియెలుఁగించెఁ, బంచమస్వరమునఁ◆బరభృతంబు
సంఫుల్లకోరక◆స్తబకోచితంబైన, కొరవిపై భ్రమయించెఁ ◆ గొదమతేఁటి
పరిపక్వసహకార ◆ ఫలరసాస్వాదన, ముదమునం గీరంబు ◆ చదువఁ దొణఁగె
గీ. విటవిటీసముదయములు ◆ వివిధవిధుల, నుపవనక్రీడసల్పిరి ◆ యుబ్బు మిగిలి
యఖిలజనులకు సంతోష ◆ మావహించె, నూపరములైన మధుమాస◆వాసరములు.
శివరాత్రిమాహాత్మ్యము, శ్రీనాథ. ఆ 3 పద్య 118.

సీ. ముక్తపత్త్రవ్యాజ◆మునఁ జీరసడలించి, కళికలన్పులకలఁ ◆ గలుగఁజేసి
పాలిపోనితావులఁ ◆ బూలదండలఁ జుట్టి, కడలేనిమధుసాత్త్వి◆కమునఁ దేల్చి
రఁవదళిఝుంకార◆మణితముల్ ఘటియించి, దీపిచక్కొరలూను ◆ మోవి యాని
పరవిమన్నతఫల◆స్తనములఁ గబళించి, కళ దేజుతనుపల్లిఁ ◆ గౌగిలించి

గీ. కెంకిరాచిల్కపల్కుప♦ల్కుల నలర్చి, మకరికస్తూరికజములు ♦ సొంపొసఁగ
కలితవనలక్ష్మిఁ గూడి రా♦గము వహించె, మాధవుఁడు హృష్టనిఖిలజ♦మాధవుండు.

పంచతంత్రము, దై. వేం. ఆ 3.

చ. ప్రియపరిరంభసాంద్రతమ ♦ మెప్పిఁకఁ జైత్రుఁడు వచ్చి చేయుఁ గా
వ్యయమని సీతునందచెలు♦వల్పపడ్డటఁ సంగవచ్చెఁ దా
రయమునఁ బెక్కు యీముకు ప్ర♦రాఁ జలివిచ్చితొ అంగిరయ్యవ
స్థ యుచితవేకదా విపది♦ధైర్యమనం జనుమాట యింతికున్. 1446

ఉ. పుష్పసముల్లపల్ప రిజ్జ♦గుబ్బలనొత్తిలి హత్తి వేఁగుజా
మిప్ప లలరు గాడ్పుల క♦శీఘ్రఁ గ్రమంబున షుర్మశంక మై
నుప్పతిలంగ దోమతెర ♦ లుప్పరమెత్తిరి దక్కిరూపమ్రము
త్తైప్పర మైనలోహశక♦శీప్రకటీకరణంబుఁ గామినుల్. 1447

ఉ. నైపుణిఁ జండనాద్రిగహ♦నద్రుమసౌరభవీచిఁ దామ్రప
ర్ణీపరిలబ్ధమౌక్తికమ♦ణిప్రకరంబులు గోఁచి దక్షిణా
శాపవనుండు సల్లుబెద♦జల్ల జనించెన కాక వీనికే
లాపొడమంగనప్పొలప ♦ మప్పుడు నా వనిఁ దోఁచెఁ గ్రొన్ననల్. 1448

ఆముక్తమాల్యద, ఆ 5 పద్య 99, 104, 114.

సీ. సానదేఱిపోటమరించి నెఱివాసినయట్టి, యాకురాలుపుగండ్ల♦యంచు పొఱఁగి
యతిబాలకీరచ్ఛ ♦ దాంకురాకృతిఁ బోల్చి, కరవీరకోరక♦గతిఁ గ్రమమున
నరుణంపు మొగ్గలై ♦ యరవిచ్చిపికిలియౌఁ, గలదండలట్లుగుం♦పులయి పిదప
రేఖలేర్పడఁగ వ♦ర్ధిల్లి వెడలై ప్రేమ్మ, పసరువాఱుచు నిక్కఁ ♦ బసరుకప్పు
గీ. పూఁటపూఁటకు నెక్కఁగ♦ప్పునకుఁ దగిన, మొఱుఁగు నానాఁటికిని మీఁద♦గిజికొనంగ
సోగలైయాకువాలంగ♦జొంపమగుచుఁ, జిగురుఁదళుకొత్తెఁ దరులతా♦శ్రేణులందు.

మనుచరిత్రము, ఆ 6 పద్య 27.

చ. ధవునిసమాగమంబున ను♦దారతదిష్టవశాప్తిఁ బూని చి
త్రవితతభూషణాళులను ♦ దాల్చె వెసం జిగిరించె నట్లు మా
ధవునిసమాగమంబున ను♦దారతదిష్టవశాప్తిఁ బూని చి
త్రవితతభూషణాళులను ♦ దాల్చి వెసం జిగిరించె వృక్షముల్. 1450

మాధవుశాసనంబునను ♦ మాద్విజముఖ్యఫలప్రదాత్రియై
తాధరణిం జెలంగుగతిఁ ♦ పద్ద వనీరమయొప్పె యప్పుడా

మాధవునాజ్ఞ నద్విజసమాజమునందు ఫలప్రదాత్రియై
తాధరణింజెలంగెను సుధారసనత్ఫలవృక్షరాజియై. 1451
సకలకథాసారసంగ్రహము, ఆ 3.

సీ. తరుణారుణాంశుబంధురరసాలకిసాల, పటలీవక్షఃకౌస్తుభంబుగాఁగ
సౌవర్ణవర్ణ ఘాస్వత్కర్ణికారాభ, రమణీయహేమాంబరమ్ముగాఁగ
వికసజ్జపానవీనకనద్ద్యుతిస్ఫూర్తి, కురువిందకోటీరగరిమగాఁగ
నతికోమలశ్యామలాంచత్తమాలవ, న్యారుచినెమ్మేనిసొరుగాఁగ
గీ. సంతతశ్రీసమాయుక్తసహజలీల, మదనజనకత్వనిజమహామహిమ వెలయ
సర్వదిక్పూర్ణసువిలాససరణి మెఱయ, మాధవస్ఫూర్తి చూపట్టెమహినిరహిని.
ఇందుమతీపరిణయము, కు. ధూ. ఆ 2 పద్య 42.

సీ. లలనాజనాపాంగవలనావసదనంగ, తులనాభికాభంగదోశ్శ్రవసంగ
మలసానిలవిలోలదళసాసవరసాల, ఫలసాదరశుకాలపనవిశాల
మలినీగరుదనీకమలినీకృతధునీక, మలినీసుఖితకోకకులవధూక
మతికాంతనలతాంతలతికాంతరనితాంత, రతికాంతరణతాంతనుతనుకాంత
గీ. మకృతకామోదకురవకావికలవకుల, ముకులసకలవనాంతప్రమోదచలిత
కలితకలకంఠకులకంఠకాకలీవి, భాసురము వొల్చు మధుమాసవాసరంబు. 1453
వసుచరిత్రము, ఆ 1 పద్య 126.

సీ. చైత్రికుండైరాగసామగ్రి నెఱపి త, పస్యాంతమైఫలప్రాప్తి నడరి
మధువై నవామోదమహిమఁ జూర్కొనికాల, గురువై యశేషాధ్వగులఁ గలంచి
సుమనఃప్రసూతియైశుకలీలఁ దనరిమా, ధవుఁడై పలాశభేదన మొనర్చి
యామినియై భూజనైకదుర్గతిఁ జాపి, సురభియై హరిహయస్ఫురణ మెలఁగి
గీ. సారసవనప్రియోక్తయైసకలవిప్ర, వరశుభప్రదినానాసవముల నెసఁగి
యపని సలచె వసంతమత్యంతమధుర, పంచమస్వరపూర్ణతాభవ్య మగుచు.1454
హరిశ్చంద్రనలోపాఖ్యానము, ఆ 1 పద్య 86.

సీ. అలమింటఁ జెలఁగురాచిలుకలచాలుపుల్, వేలుపుమన్నినివిండ్లుగాఁగ
బూఁదేనియలఁజాలఁబొడలు తేఁటులమ్రోఁత, రహిమించునుఱుములరవళిగాఁగ
మూఁకలై పొడసైనచీఁకటిమ్రాఁకుల, చాళ్ళు గార్కొన్నమొగుళ్ళుగాఁగ
తలితురీయకఁజాఱువిరిదేనియలసోన, పసలకపసిలియు బెన్వానగాఁగ

గీ. వేడుకలుమీఱఁ దోఁటల◆నాడు కొమరు,వెలఁగుకెమ్మోవి మెఱుఁగుఁబోఁడి◆పిడుకలుగాఁగ
గ్రమ్మి యుప్పొంగుచునుబోలె◆కారువోలె,వలపు నెఱపుచునామని◆పొలుపుమీఱె.
యయాతిచరిత్రము, ఆ 4.

చ. జలజముపాదుసేటఁ బము◆సంతతముస్ మనుపఁచ్చుకున్నయ
ప్పలకయి యర్థిగింప ఫల◆ప్రసూనము లయ్యెడలేమి లేమివా
టిలి గతిలేక పత్త్రిముల్◆డెన్ తరుకోటియనంగ సంతతా
విలహతిపండుటాకుగమి ◆ నిండెనభోంగణసీమ నామనిన్. 1458
చారుచంద్రోదయము.

సీ. అచ్చంపుఁలేఁజిగు◆రాకుజొంపముకెంపు, మేలిచెందిరపుఁగెం◆ధూళిగాఁగ
నుల్లిచ్చినట్లుగఁ జాఁదు◆కొన్న మొగ్గలగుంపు, సరికటపాటలబిందు ◆ పాళిగాఁగ
విచ్చినపరువంపు ◆ విరులతండముపెంపు, శోభితఘంటికం◆ఛోళిగాఁగ
నిశ్చలంబైన తే◆నియవానజడిసొంపు, లాలితదానధా◆రాళిగాఁగ
గీ. సుమపరాగముత్కోళిపా◆నుపులుగాఁగ, భ్రమరపంక్తులు పైసర◆పణులుగాఁగఁ
బుడమి నెల్లెడ వాహ్యాళి ◆ వెడలుమదను, మదపుటేనుఁగుఁబోలె సా◆మనిదనర్చె!
రాఘవపాండవీయము, ఆ 2 పద్య 5.

సీ. చిలుకబాపనకొలం◆బులబందుగులకెల్లఁ, గలితామ్రఫలకోటి◆గ్రాసమొసఁగు
నెలదేఁటిరాచగుం◆పులమట్టములకెల్లఁ, బలుకుదేనియపల్లె ◆ బట్టిలొసఁగుఁ
జలిగాడ్పుకోమటి ◆ చాలుసజాతీయ,ములకుఁ దావులసంచి ◆ మొదలొసంగుఁ
గోయిలనాలవ◆కొలముదాయాదుల, కోలుకోఁ జిగురాకు◆నేల యొసఁగు
సీ. కొమ్మలునెలర్చు సాలజా◆లమ్ములోనఁ, జిలుకసాంబ్రాణిలేఁజీవ◆జీరుఁ దనుప
దానమున్న వసంతుని ◆ రాణు లెల్లఁ, గన్నుగుట్టైడు కడుపుంజి◆గనుటకతన.
కువలయాశ్వచరిత్రము, ఆ 3 పద్య 98.

గీ. బలుగుబ్బగుత్తుల◆పైరజంబులురాలఁ, జిలికినకస్తూరి ◆ చెలువుమీఱ
మెఱుఁగారుకోదమతు◆మ్మెదరొదల్ విగుడంగ, నసతేనెచెమటసో◆నలుచెలంగఁ
గమ్మనియూర్పులేఁ ◆ దెమ్మెరల్ వెడలంగ, వికసితనవపత్త్రి ◆ విధము లెసఁగ
లలిరత్నకనకావ◆ళులు పెనఁగొనియుండఁ, బారావతధ్వని ◆ పంతమెఱయఁ
గీ. దళుకుఁగెమ్మోవిపంటరే◆ఖలు దలిర్ప, భుజలతాలింగనంబునఁ ◆ బొసఁగమదన
కేళిసల్పును వనదేవ◆తాలతాంగి, శుభమెలర్పవసంతవ◆ల్లభునిఁగూడి. 1459
భానుమతీపరిణయము, ఆ 2 పద్య 36.

గీ. పరగవిటపాళిఁగూడియు ♦ బహుపలాశ, మయ్యు నెంతయు బహుకోశ ♦ హారియయ్యు
భూజసంఘంబు సుమనోవి ♦ భూత్వమొందె, నహహ మాధవసేవని ♦ ష్ఠ మగునె. 1460

చమత్కారమంజరి, ఆ 1 పద్య 46.

శా. శ్యామాళుల్ పురుషవ్రజంబు సుమనో ♦ వ్యాప్తిన్ ఫలశ్రీలచే
నామోదింపఁగ నమ్మహావనివిభుం ♦ డై మాధవుం డొప్పె నా
శ్యామాళుల్ పురుషవ్రజంబు సుమనో ♦ వాప్తిన్ ఫలశ్రీలచే
నామోదింపఁగ నమ్మహావనివిభుం ♦ డై మాధవుం డొప్పఁడే. 1461

ముకుందవిలాసము, ఆ 1.

ఉ. తోవులవెంబడిం గదలి ♦ తారొకఁ డేఁటులు తేఁటికొక్కులన్
బోకకసాలెఁ బుప్పొడియుఁ ♦ బుప్పొడితోఁ దగెఁ బూవుసోనయూ
పూవులసోనతో మిగులఁ ♦ బొల్చెను గల్పతరుప్రసూనమా
ధ్వీవిసరంబు నావెనుక ♦ వీచెను జల్లని కమ్మతెమ్మెరల్. 1462

సత్యభామాసాంత్వనము, ఆ 2.

సీ. నవజాతవివిధప ♦ ల్లవజాతరుచివిలా, సము పల్లజపలకెం ♦ జాయగాఁగ
మదనభ్రమత్పుంభ్ర ♦ మరమరీచిచయంబు, గళహాలహాలకాంతి ♦ కలనగాఁగ
ప్రత్యగ్రవిలసిత ♦ ప్రసవోచ్చలచ్ఛాయ, మహితవిగ్రహపాండి ♦ మంబుగాఁగ
నమితమరందపూ ♦ రములయా సారంబు, పటుదయాపరుషవి ♦ భ్రమముగాఁగ
గీ. నంచితారామలక్ష్మిని ♦ త్యానపాయి, భూమిధరరాట్కుమారీల ♦ లామగాఁగ
సకలభువనజనానంద ♦ జనకుఁడైన, మాధవుఁడు మాధవునిపోల్కి ♦ మహిమఁ దనరె.

సీమంతినీకళ్యాణము, ఆ 2.

చ. చిగురులచాలు డాలు పెను ♦ చిచ్చులకన్నుగఁ బుష్పరాశియ
త్తొగ చెలికానిబాగులుగఁ ♦ దోరపుఁదీవెలు పాపపేరులై
తగ నెలఁ దేఁటిపిండు మెడఁ ♦ దాల్చినకప్పుగ నీశుపోల్కిఁ జెం
పగుపనరాశిమాధవన ♦ మాగమలీలవహించె భూస్థలిన్. 1464

నలచరిత్రము, సి. ధ. ఆ 3 పద్య 196.

సీ. ధళి పాండుపత్త్రౌఘ ♦ ములు నేలకుఁ దొఱంగ, ఘనవనప్రియలీల ♦ కడు వెలుంగ
జాగురే జేమాలి ♦ శరములు వికసింపఁ, గువలయంబోకవింత ♦ కొమరుఁ గాంచ
బాపురే యొండయే ♦ ర్పడ లోకమొలపొంద, వనిసారసవనంబు ♦ పెనుపుఁ జెంద
శయ్యారె పథికసం ♦ హతివహంకఁ దొడంగ, నిలఁ దోఁపుఁబచ్చనం ♦ బులు చెలంగ

గీ. గనపమితజాతివిస్ఫూర్తి ♦ కిమకటాయ, బావమిఁగనుపట్టి మిగులన♦ద్భుతమొనర్చెఁ
జారుతరమూర్తి సకలర్తు♦చక్రవర్తి, మధుఁడు తనయందు సకలర్తు♦మయతఁదోఁప.
చంద్రాంగదచరిత్రము, ఆ 4 పద్య 72.

గీ. సవనదుశ్శాసనుఁడు వసి♦షాంపవేయ, లలనజీర్ణచ్ఛదాంశుకం♦బులుహరింపఁ
గలికిశుకసూక్తిఁజీరఁగి♦సలయ హేతు, మయపటములీఁడెయామ్యోడ♦మాధవుండు.

సీ. శుకనాదములుద్విజ♦శ్రుతిఘోషములుగాఁగఁ, గనకకోరకముల♦క్షతలుగాఁగఁ
దేఁటిపాటలుపురం♦ధ్రిగీతములుగాఁగఁ, గిసలయమ్ల తోరణ♦విసరములుగఁ
బలుకప్పరంపుఁదె♦ప్పలువితర్దులుగాఁగఁ, బుప్పొడుల్వాలిగంధ♦పొడులుగాఁగఁ
జెలిమొల్లమొగ్గచా♦ల్బులుతలఁబ్రాలుగాఁగ, విరితీగెపొదలుపం♦దిరులుగాఁగఁ

గీ. బుష్పితపలాశనికురుంబ♦ములనివాళి, పళ్ళెములుగాఁగ నిర్ఝర♦పవనచలిత
తరురవంబులుభద్రవా♦ద్యములుగాఁగ, వనపధూమణిఁ జైత్రుఁడు♦ద్వాహమయ్యె.
రసికజనమనోభిరామము, ఆ 2 పద్య 10, 14.

సీ. గున్నలేమామిడి♦గుంపులచిగురాకు, గాసంపుగమికి తన్♦ఖా లాసంగి
పూఁబొదల్ విరిదేనె ♦ పొట్లజీతంబుల, నల్లమూఁకకు మొకా♦బిల్లచేసి
పరుపంపుదాడింబ♦తరువులఫలలాభ, కారిశూరులకుజా♦గీరు లొసఁగి
పూపుపుప్పొడిదిన్నె ♦ తావులెల్లను సదా, గతివేగరులకు ఖి♦ల్లతులుజేసి

గీ. యొక్కమొగిఁ దసపోజులు ♦ పిక్కటిల్ల, క్రొత్తపూగుత్తికత్తిచే ♦ హత్తివిరహి
చిత్తవృత్తులదంప దం♦డెత్తివెడలె, కంతుఁడుద్వేలలీలవ♦సంతవేళ. 1468
తాలాంకనందనీపరిణయము.

సీ. కుంజఘుసాఘన ♦ కోకిడగళతోర్కర, కనికాయపటుకర ♦ కానికరము
తరునుమాగ్రివనీప♦తన్మధూళితవర్ష, కలికాతసుమరజః♦కర్దమంబు
అరుణకిసాలశం♦పాలోకననికృత్త, విరహిణీచిత్త ద♦ర్వీకరంబు
నానాప్రసవకూలి♦కానగారిశరాస, రటదళిరమమయూ♦రస్వరంబు

గీ. కోకిలకుహూగ్రవజ్రని♦ర్ఘోషదళిత, మాలతీస్వచ్ఛతరుగుచ్ఛ ♦ మత్తహంస
కంబయినెలంగెవర్గర్తు♦కరణిబుుతుల, మీసరంబగువాసంత♦వాసరంబు. 1469
మిత్రవిందాపరిణయము, కుం. వెం. ఆ 2 పద్య 75.

సీ. శిశిరర్తుగెలిచి ని♦క్షిప్తతద్ధనమెత్తెఁ, గనుపట్టు పద్మరా♦గంబులనఁగఁ
దద్బలంబులఁగొట్టి ♦ తఱిమి మేనులుడుల్చి, కైకొన్నబంగారు ♦ రూకలనఁగ
తనభుజాభుజగతం♦తన్యమానంబులై, గ్రాలుప్రతాపాగ్ని ♦ కీలలనఁగ
తనమీఁద వనదేవ♦తలుజల్లనెల్లెడఁ, జగుకుంకుమవసంత ♦ ధారలనఁగ

గీ. పిరహీనెత్తుట(ద్రొత్తిల్లు ♦ శిరసులన(గ, నరుణతరుణపరివాళంబు ♦ లచటనచట(
గ్రిమ్మబుతురాజునిండోలగంబు(జేసె, మదనసేనాధిపత్యసం♦పదలువొదలి.

గీ. ధగములనున్నప్రపచ్చరా♦తట్టులందు, మొగ్గముత్యపుస్వస్తికం♦బులుఘటించి
తలిరుజోతు లమర్చి మా♦ధవుని(గూర్చి, తీగయెలనా(గ లారతుల్ ♦ద్రిప్పిరపుడు.
కార్తికమాహాత్మ్యము, ఆ 4.

శా. అంత న్బాలింతవనాంతరాంతరకృతాం♦తాశాంతవాతాంకురా
హంతాక్రాంతనితాంతతాంతమృదువృం♦తానంతసంతానశా
ఖాంతర్దంతురకాంతపల్లవలతాం♦తాలోకచింతాకన
త్కాంతాస్వాంతము వింతవింతగ వసం♦తంబెంతయుం బొల్చెనన్. 1472
యాదవరాఘవపాండవీయము, ఆ 2 పద్య 7.

ము. కమలామోదముసంఘటించి శుకవా♦క్యంబర్థినాలించి యా
సుమనఃకాండము లెల్ల బోధము(గనన్ ♦ శోభిల్ల(గా(జేసి ని
త్యమహోభూతి(బలాశభేదనకళా♦వ్యాపారియై మాధవుం
డు మహిం గౌరవజాతిసేపడ(బియుం♦డున్ సద్విజు ల్మెచ్చ(గన్. 1473
బిల్హణీయము, ఆ 2 పద్య 6.

గీ. సద్విజాళిపరిసంగంబు ♦ సరసతరము, పరిణపవిస్ఫూర్జితముబీజ♦బంధురంబు
పల్లవాలంకృతము ♦ ఫలప్రదముసైన, యాగమస్థితి నొప్పె స♦ర్వాగమములు.
అనిరుద్ధచరిత్రము, ఆ 2 పద్య 40.

ఉ. ఆర్తమ(జిత్తజాతవిజ♦యాంబుజమందిర కాటపట్టునా(
గొత్తమెఱుంగు(గ్రొన్ననల ♦ గుంపుల చక్కిలిగింతనాకుభా
యత్తతనొప్పె(బుష్పసమ♦యంబు సమంచితచంచరీకలో
కోత్తరవిత్తమై వనస♦ముజ్జ్వలపైకవధూసముక్తమై. 1475

చ. ననవిలుపాదుసొవను పు♦నన్ మధు(డెన్నరులస్కరద్విజా
లను పెనుగుత్తదారులవ♦నాంతరసీమలలో మరుత్కళం
గొని చివురాకునెత్తురులు ♦ గుప్ప(గ(జైకము(గూర్చుదా(క పెం
త్తినముయిపట్టలెత్తి నగ♦తిన్ దెరవైవగుడాకులత్తతిన్. 1476
సూర్యతనయాపరిణయము, ఆ 2.

సీ. పరిబలకుంజపరిజ♦పటమంటపములొప్ప, సుమనోమనోవితా♦నములు మెఱయ
మలయపనీరారడిం♦భకుల యాడిగము సేయ, నవ్యకాంచనభూష♦ణములు వెల్య(గ(

పరభృతమాధవ♦ప్రీతతులుగొనియాడ, లతికాంగనలనాట్య ♦ గతులు మెలఁగ
దతభృంగగాయక♦ప్రీతతి గానముసేయ, శుకశారికాదిసై♦నికులు గొలువ
గీ. వనధరాస్థానమునమాధ♦వప్రభుండు, నిగ్రహానుగ్రహక్రియా ♦ నిపుణుఁడగుచు
మధుపమాలిన్యజాతుల ♦ మదమడంచి, యధికఫలములకుఁ బచ్చడా♦లపుడు ...
వాసవదత్తాపరిణయము, వ. పీ. ఆ 2 పద్య 67.

సీ. పథికనిశ్వాసదం♦భమునవేడిమిఁ జూపి, సవినయస్ఫూర్తి వే♦సవిభజింప
గళదురుమరస♦చ్ఛలమునజడిఁజూపి, వారకసేవింప♦వర్షఋతువు
వ్యాకోచనుమకైత♦వమునవసితాభ్రసై, భవముఁజూపిశరదృ♦తువుగొలువఁగ
బాటీరగిరిశీత♦పవనమిషమునశైత్యముఁజూపిహేమంత ♦ మనుసరింప
గీ. శుకపికగరున్మరుద్ధూత ♦ శభ్రపుష్ప, రజముపేర హిమానిఁదో♦రముగఁ జూపి
యవిరతంబుగ శిశిరఋతు ♦ వాశ్రయింప, సకలఋతురాజమయిన వ♦సంత మలరె.
కవిజనరంజనము, ఆ 2 పద్య 12.

గీ. సరసనహకారకుసుమకే♦సరసమూహ, సురతరామోదమయదిగం♦తరముమధుర
మధువిధురమధుపముమధు♦మాసనమయ, మెవ్వనికివేడ్కవాటింప♦దిజ్జగమున.
భర్తృహరిసుభాషితము, ఏ. ల శృం. పద్య 86.

క. కమనీయవసంతప్రియ, సమాగమప్రభవహర్ష ♦ సముదికపులకో
ద్గమకలనఁ బూనె లతికా, సముదయమన నూత్నముకుళ ♦ జాలము లెసఁగెన్.
జాహ్నవీమాహాత్మ్యము, ఆ 2 పద్య 108.

చ. తలిరులు సంజ కోకిలవి♦తానము చీకటి పూలబారు చు
క్కలుగమి యేచిపూచినచ♦కారపుమల్లెలచాయ లెన్న వె
న్నెలలుగ మాలతీవిరహి♦ణీవదనాబ్జసుషుప్తికారియై
నెలకొనియెన్ వసంతరజ♦నీసమయంబు సుఖోన్నతస్థితిన్. 1'81
రామవిలాసము, ఆ 1.

క. తమజరఁ బొరిగొని తరుణత్వము క్రిమ్మఱ నొసఁగుమనుచు ♦ ధరణీదేవున్
గ్రమమునఁ బూజించినగతి, యమరఁగఁ దరులెల్లఁ బండు♦టాకులురాల్చెన్.
సునందాపరిణయము, ఆ 4.

సీ. కలకంఠనాదంబు♦కాహళధ్వనిగాఁగ, దగుమరందమువసం♦తంబుగాఁగ
చిలుకపల్కులుద్విజా♦శీర్వాదములుగాఁగ, బ్రాలుపూవులుదలఁ♦బ్రాలుఁగాఁగ
దుమ్మెదల్ హోమాగ్ని ♦ ధూమరేఖలుగాఁగ, లతలుపుణ్యాంగనా♦తతులుగాఁగ
తెలియులేఁజిగురుటా♦కులు నివాసులుగాఁగ, సుమమరబంధుభ♦స్తండిగాఁగ

గీ. స్థలసరోజాతతతులు గంధచపకములు, గాఁగ మీనధ్వజుఁడు యాష్టికత వహించి
కడిమిమీఱఁగఁ గావించె ఘనవివాహ, విధులు మాధవవనరమా మిథునమునకు.
దిలీపచరిత్రము, ఆ 3 పద్య 6.

శా. కంతుం డన్నపజీరుఁడా గ్రహాసమగ్రస్ఫూర్తి లోకత్రయీ
కాంతాకాంతమనోధనప్రతతిఁ దాఁగైకోఁ దలంపూని దు
ర్దాంతప్రక్రియ దండయాత్ర చనుమార్గంబంటఁ జైత్రిస్ఫుర
త్ప్రాంతారామ ఘురక్తవస్త్రగృహశోభం జేసి చెన్నారెడున్. 1484
నాగ్నజితీపరిణయము, ఆ 2.

సీ. నలువంకఁ దగు కాంచనములపూమొగ్గలు, ప్రజ్వలత్స్తంభదీపములు గాఁగ
పొన్నక్రొన్ననకమ్మ పుప్పొడి వెన్నియ, డంబు మీఱిన దాడిమంబు గాఁగఁ
ఒప్పు కుంగెండలి రుటాకులగుంపులందంద, చలుచు హరిద్రహస్తములు గాఁగఁ
కలకలకంఠికా కలకలధ్వానంబు, లల్లనేరెడిపాట యనువుఁ జూపఁ
గీ. ప్రేమ మీఱంగ లతకూన పేరఁటాండ్రు, కోమరెక్రొవ్విరిపండిపళ్ళెములఁ దేఁటి
యలతిఁ జిమ్ముల్లి హాయనమంగుకొనఁగఁ, బ్రథమఋతువయ్యె వనలక్ష్మి ప్రాభవమున.
దశావతారచరిత్రము, ఆ 9.

చ. ఘనతరులాశ్రితద్విజనికాయహృదిష్టఫలప్రదాతృతా
తనుసుమనశ్చటారుచి వితానము పేరుసుకీర్తిలాభముం
గనుఁగొని రాగసంపదనవంతపదంబు భజించి యెంతయున్
మనుటయుఁ బాత్రిదానమహిమంబడియట్టిదకా గణింపఁగన్. 1486
శకుంతలాపరిణయము, పె. నా. ఆ 2 పద్య 15.

సీ. కలకంఠములు నోరు కాయకవడిగుయ్య, పమ్మినయళులమీఁద తెమ్మెరయ్య
పరిమళీసుమఫలభరము చేఁ దరులొప్పఁ, దేఁటుదాఁటులమోతఁ జెలఁగ ప్పఁ
గుసుమాయుధుఁడు పుష్పకోదండము ధరింప, వలిగాడ్పు పుప్పొడి వసుధ నింప
శారికాశుకహంససంచారములు మీఱ, పూఁదేనెసోనలు పొంగి జాఱ
గీ. జాతిగతుఁ గుందఁ బాంసులు భీతినొంద, జీర్ణపర్ణాళి రాల శేఁ జిగురుగ్రాల
మించు తెఱవీడ శృంగారమహిమతో డ, జగతిఁ దగె కాంతవాసంత సమయమంత.
చెన్నబసవపురాణము, ఆ 4 పద్య 16.

సీ. కమనీయశాకాధికతరులకుసరాగ, పల్లవయోగంబు ప్రాప్తమయ్యె
మృదులపత్త్రగుచ్ఛైక పదనుఘనసోరంజి, తోద్భాసనవరజో యుక్తిఁ జెందెఁ

పంచమసహితమై ♦ పరభృతద్విజకోటి, పాంథపీడనకు ను♦పక్రమించె
సకలరసజ్ఞాళి ♦ సముదయం బతిమాత్రి, మధుపానవశముచే ♦ మదముఁ జెందె
గీ. జాతికి విరోధి యగుచు వ♦సంతనాముఁ, డైన యన్యాయనృపతిప♦నాంతభూమి
యావరింపఁగ నిటు లకృ♦త్యములు సాఁగెఁ, బ్రిజలు రాజానువర్తన♦పరులుగారె.
ధరాత్మజాపరిణయము, ఆ 3 పద్య 2.

ఉ. చిత్రితరప్రసూనమధు♦సేవనలుబ్ధమనోజ్ఞచంచరీ
కత్రము పల్లవగ్రసన♦కామపికాళివిషాదవల్లికా
దాత్రము కామినీజనవి♦తానమనోగతమానధీరతా
జైత్రము చైత్ర మొప్పెసుమ♦సాయకకేళిరసైకపాత్రమై. 1489
కృష్ణజన్మఖండము, ఆ 3.

ఉ. అందముగానిజీర్ణదళ♦నాంబరమున్విడనాడి వేడుకన్
గెందలిరాకువల్వఁ దుల♦కింప ధరించి మిళిందచోళమున్
బొందుగఁ దాల్చి మాధవుని ♦ పొందున వాసకసజ్జలీల నా
నందమెసంగ వన్యకమ ♦ నవ్యరుచిం దనరారె నర్తకిన్. 1490

చ. కనదళిపాళిచూచుకవి ♦ కస్వరగుచ్ఛకుచప్రకాశతన్
ఘనశుకరాజవాక్పటిమఁ ♦ గాంతఫలావళిభూషణంబులన్
దినపరిరాగగంధమును ♦ దాల్చివనావనికాంత యావసం
తున కనురాగమొప్పఁగను ♦ దోఁచెను దత్సమయాగమంబునన్. 1491
వల్లవీపల్లవోల్లాసము, ఆ 1 పద్య 110, 111.

మ. వనవీథిం బవనాహితుండికుఁడు శా♦ర్వ్యం బైనభృంగావళీ
స్వనతుంబీరవ మొప్పగుచ్ఛపణయు♦గ్వల్లీభుజంగాళి వా
మనిమ్రోలన్నటియింపఁజేయ నిడె శుం♦భద్ద్రుమశ్రేణికం
దనకుంగల్గినవెల్ల నిచ్చునుగదా ♦ త్యాగాభిరక్తుండిలన్. 1492
నయనోల్లాసము, ఆ 3 పద్య 91.

సీ. వికచగుచ్ఛప్రసే♦వకసముద్ధరమైన, పువ్వుఁగొమ్మప్రవాళ♦ముగఁ దనర్చి
ధవళపుష్పంబులన్ ♦ దంతప్రమెట్లపైఁ, దతచంచరీకాళి ♦ తంత్రు లమర
వల్లికాబాహుమ♦తల్లికాగ్రంబునఁ, జెలఁగుకెంజిగురుటం♦గుళులఁ జేర్చి
పవనలేపనమునఁ ♦ బల్కులు మీటుచుఁ, గలకంఠరవ ముపాం♦గంబుగాఁగ

గీ. సాగనిగరిమమాపని♦సరిసరిధని, మగనిగనిమానినీపగ♦మాయటంచు
మించిమధులక్ష్మివీణవా♦యించసాగెఁ, బ్రియకుపితలమననువి♦హ్వాలతనొందఁ.

శంతనూపాఖ్యానము, ఆ 2 పద్య 9.

సీ. ఎనలేనిరంగుల ♦ ననలగుత్తులఁదగు, నీరాలుసొగసైన ♦ యిండ్లుగాఁగ
గాలితాఁకుడులచేఁ♦గడునూఁగుడీగియ, లాడిగాలొనరించు ♦ జేడియలుగఁ
గొలకొలనంచలు ♦ గోరింక లొనరించు, రొదలులగ్గులొసంగు ♦ రొదలుగాఁగ
సరిదేఁటిజంతులు ♦ చక్కనిగాణీల, తందనాలనెసంగు ♦ క్రందుగాఁగఁ
గీ. దేటుగలకోయిలలు గాణ♦తెగలుగాఁగఁ, జిలుకదాఁటులు నేలజే♦జేలుగాఁగ
వాళిగొనినసకారము♦నేల యేఁడు, గానసిరిచేయిఁజేకొని ♦ కడుఁదనర్చె. 1494

శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రము, ఆ 2 పద్య 34.

ఉ. విటపిలతల్ వసంతశుభ♦వేళను మున్నుగఁ బండుటాకులన్
పటుకునరాల్చి పల్లవవి♦తానముదాల్చెను బచ్చిమొగ్గలన్
ఒటశిరమందుఁగాలఁగ ము♦దంబునజీర్ణపటాలివిప్పి క్రొం
బటమూలఁ దాల్చి యక్షతలు ♦ పైనిడఁగాలుపధూపరల్ గతిన్. 1495

సావిత్రీపరిణయము, ఆ 3 పద్య 5.

మ. తమకుంబోల్చియొనర్చుభూతరుణి ప్రీ♦తింజాలఁదత్త్వికిం
విమలంబౌపరిధానభూషణములే ♦ వేలొందఁగాఁజేసినే
మముగైకొందుమటంచుఁబాదపములన్ ♦ భాసిల్లవల్లీసమే
తములైపుష్పితమయ్యెసాంగముగ ని♦త్యానందసంశీలతన్. 1496

పట్టాభిరామాయణము, ఆ 2.

మ. కలయంగాడ్పునఁ దూలుపుష్పాడి దివిం♦గప్పారుమారుండుపే
ర్మ్యాలనారామరమాపసంతులఁగపం♦కంబెండ్లిసేయించుచో
వెలయంబట్టినయుల్లభంబుపగిదిన్ ♦ వేమాఱుఁదద్భూమిపైఁ
జెలువొందించుచు రాలుఁ బుష్పవితతుల్ ♦ చేసన్నఁబ్రాలోయనన్. 1497

ప్రద్యుమ్నచరిత్రము.

సీ. చిలుకగోర్వంకకో♦యిలలముత్తపుముద్దు, లోడిపెడునుడులుప్రా♦నుడులుగాఁగ
వికసించినట్టివా♦లికనునుసంపంగి, తుటుమజన్నంపుఁద♦మ్మటులుగాఁగ
గాలిచేనటునిటుఁ ♦ గదలితూడెడుపత్త్రి, సముదాయములుధవ♦ళ్రతములుగాఁగ
శాఖలురాలిన ♦ ప్రసూనములు పసుపును, బంశింపనిడిన యూ♦పములుగాఁగ

గీ. వనటిమార్గములక్రిందరా♦లినకపురపుఁ, దిప్పలువెలుంగుయజ్ఞవే♦దికలుగాఁగ
హారుఁ డనియెడుసోమాసి♦మఖముఁజేసి, హంఘులనియెడుపశువ్రలఁ♦బట్టెనాగె.

కవిజనచకోరచంద్రోదయము, ఆ 2.

సీ. సకలనరసాతిశయకీర్తి ♦ సంఘటింపఁ, బాలుపడియును శుకపిక♦పరికరయుక్తిఁ,
పక్షపాతానుషక్తిఁగాఁ♦బ్రబలె ననఁగ, నమరిచెవసంతుఁడిలమన్మ♦థాతిశయము,

సీ. తుమ్మెదలకునోగి♦రమ్ముగానలరుల, కమ్మఁదేనియలెల్లఁ ♦ గుమ్మరించెఁ
గీరవారంబుల♦కారివేరంబుగా, ఫలజాలముల నేల ♦ పాలుచేసె
దొరలునంటునఁ జాజు ♦ తరులనంటి పెనంగు. నలలతకూనలఁ ♦ గౌలఁ [illegible]
వని నిచ్చఁ దమయిచ్చ♦వచ్చిల్లుఖగముల,కన్నులపైఁ బరా♦గములుసల్లె

గీ. విరహిజనమానసము నేర్చు ♦ విధము నేర్చు, భావభవ కేళికౌక[illegible]♦యాపహించె
గాలియావేళ దాక్షిణ్య♦శాలియయ్యెఁ,జంచలాత్ములఁదగవిశ్వ♦సింపఁదగ వె.1500

గాఙ్గేయోపాఖ్యానము.

సీ. సల్లలితామోద ♦ సల్లలితారుణ, పటుకుటీరమ్ముల ♦ భ్రమరనాద
గీతంబురంజిల్లఁ♦గీరపికాదుల, రవముమృదంగాది ♦ రవముగాఁగ
మందానిలుండుపి♦ఉుండవసించెడి, గాయకుండుగ లతా♦కాంతలెల్లఁ
జివురుచేతులఁదిప్పి ♦ చెలఁగి నాట్యము సేయఁ, బూవింటిపాదుషా♦పువ్వుపీఠి

గీ. వఱలఁజేసి వసంతభూ♦వరుఁడు పుష్ప, రజముమకరందమునుగంధ♦రజముఘనవ
సంతమునుగా నమర్చి ల♦తాంతహోం, సంతతిరొసంగెననఁగ వ♦సంతమలరె.1501

భార్గవపురాణము, ఆ 6.

సీ. పొన్నగున్నలచాలు ♦ పొంబట్టువలువతో,రమ్యమైనపటకుటీ♦రములుగాఁగ
నవరసాలచ్ఛటా♦నవపల్లవావ్రాత, మమితమంగళతోర♦ణములుగాఁగ
పికపికీపంచమ ♦ ప్రకటనిస్వానముల్, వేణువీణాగాన ♦ విధులుగాఁగ
కేకికేకలుశత్రు♦లోకభీకరతా ప్ర,దమ్మైనజయకాహ♦ళములుగాఁగ

గీ. భ్రమరగానంబు శుకముల♦భరతవిద్య, వరకపోతమృదంగని♦స్వనముచెలఁగ
గణికలునటింపఁ జూచితే ♦ కమలనయన, కొలువుఁ దీర్చెవసంతభూ♦తలవిభుండు.

సీ. కుసుమబృందములపై ♦ మసరి గుంపులుగట్టు, భ్రమరపంక్తులు మేఘ♦సమితిగాఁగ
మహిఁబొటపాటవాస్రీలు♦మకరందబిందువుల్, వర్షాగమోత్కృష్ట♦హర్షమొసఁగ
మలయానిలోద్ధూత♦మహీరుట్ప్రతత్పవ్రిమా,నములుప్రాలినకర♦కములుగాఁగ
దెసలుగ్రమ్ముచు వాస్రీలు♦ తేనెవాకలచాలు, ఘనములౌ సెలయేళ్ళ♦గములుగాఁగ

గీ. బుష్పాదులతోడ మిళితమా ♦ పుష్పరసము, పంకసంకలితము లైన ♦ పదము గాఁగఁ
యీవసంతర్తు వీక్షించి ♦ తేవధూటి, నేఁడు వర్షర్తుధర్మముల్ ♦ నెరపె నహహ. 1503

కుబ్జాకృష్ణవిలాసము.

సీ. మదనునియాస్థాన ♦ మంటపంబు లనంగఁ, జాతపోతంబులు ♦ సొంపుమీఱె
నంగజరాజసిం ♦ హాసనస్థలులనఁ, బున్నాగములచాలు ♦ పొలుపుమిగిలె
ననవిల్తుశృంగార ♦ నాట్యశాల లనంగ, వకుళంబు లెంతయు ♦ వన్నెచూపె
నతనునిక్రీడాగృ ♦ హంబులోయన నొప్పె, మాధవీనివహంబు ♦ మహిమఁ దనరె
శంబరారాతిపటుశస్త్ర ♦ శాల లనఁగ, లీలఁ గన్పట్టెజాతిమ ♦ ల్లీనికుంజ
పుంజములు మించె మంజుల ♦ పుష్పలతల, శ్రీకరంబును సకలసౌ ♦ ఖ్యాకరంబు,
నగుచు విలసిల్లె నంత చై ♦ త్రాగమంబు. 1504

ధనాభిరామము.

గీ. మాధవవరప్రసాదసా ♦ మగ్రివలన, యామ్యదిక్కాంతనికటప ♦ నాగజీర్ణ
పర్ణచిత్రపరిష్కార ♦ పటలి పడలి, యనిలడింభకగర్భిణి ♦ యగుటఁ దెలిపె. 1505

క. తలఁప నుదాహరణాకృతిఁ, గలకల రంజిల్లసరస ♦ కపికావ్యమునం
బలె నెడలమత్తకోకిల, కలయన్మధుపేశవని ♦ కాయం బలరున్. 1506

రామాభ్యుదయము, ఆ 1 పద్య 160, 170.

క. భ్రమరకమలుముఖసంగతి, నమరమధుస్వేదయుక్త ♦ యైవనలక్ష్మి
కమలాననయుపరతిచే, తమాధవునిఁ గూడినట్లు ♦ దగునవ్వేళన్. 1507

సర్వకామదాపరిణయము, ఆ 2.

గ్రీష్మర్తువు.

—:0:—

మ. హరి యంభోనిధి సొచ్చె శంభుఁడు తుషా ♦ రాద్రిప్రభుం బ్రాఁకె వా
గ్వరుఁ డున్నమ్రకరందదుర్దినపము ♦ గ్రంబైన యుత్ఫుల్లపం
కరుహంబున్ భజియించె దీనిమునుగ ♦ ల్గంగాంచి యేకాక యె
వ్వరి నింకేల సహించు గ్రీష్మ మనఁగా ♦ వర్ధిల్లెఁ దాపోద్ధతుల్. 1508

హరివంశము, పూర్వభాగ. ఆ 6.

ఉ. మలయజవారిసేకముల ♦ మౌక్తికనూతనహారలీలలన్
వలిపెపుసన్నకావ్రలను ♦ వారిరుహాక్షులపేఁగుఁజన్నులన్
గలిగినచల్వరింట్రజనికెఁ ♦ గాకజనావలియిట్టివేసవిన్
గలదెశరణ్యమన్య మనఁ ♦ గాఁగడుఁ జేర్చె నిదాఘదాహముల్. 1509

నృసింహపురాణము, ఆ 3 పద్య 68.

చ. పరిమెయిమెట్టితోత్తబహు ♦ భంగులఁ గ్రాలెడు మిత్రు జైత్రునిం
బురిగొనవచ్చె గ్రీష్మ మను ♦ పొచ్చపుఁజేరఁబురారిఫాలభా
సురపటువహ్నియంచువెఱఁ ♦ జొచ్చిన మన్మథుఁ గాంచె నత్తఱిన్
సరసశిరీషకేసరల ♦ సన్మహిళా మృదులాలకాగ్రిముల్. 1510

నృసింహపురాణము, ఆ 3 పద్య 98, 72.

శా. ధారామండితసాలభంజికలచే ♦ తన్ జిత్రయంత్రోద్గళ
త్సారామోదతుషారపూరములు వి ♦ స్తారంబులై పర్వఁగాం
తారూఢేక్షణదీప్తితోడనచషు ♦ క్యాధీశుపైఁ జంద్రివం
శారాధ్యుండని చంద్రికారసమునిం ♦ పైకాలుచందంబునన్. 1511

కావ్యాలంకారచూడామణి, ఉల్లాస. 3 పద్య 100.

ఆ. వాఁడిరుచులుగల్గు ♦ వానివేఁడిమిగ్రీష్మ, కాలమందు జగము ♦ గలయఁ బడియె
బ్రహ్మ జనులకొఱకు ♦ బ్రహ్మాండఘటమున, నుష్ణరసముఁ దెచ్చి ♦ యునిచెననఁగ.

భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 716.

సీ. నిర్ఝరప్రభలవే ♦ ణికలింకఁజటాళిఁ, జేరిన ప్రాచిపె ♦ న్బిట తెగసె
నెఱుకులుపడియనీ ♦ శివురగువ్వలఁబట్టఁ, బోయునీరాడాడఁ ♦ బొలము నెఱసె
నురగాలిదవదగ్ధ ♦ తరుఘర్ణతతిరేఁపఁ, బావురాలనిడేఁగ ♦ పదుపుదూఱె
నిద్రితద్రుచ్ఛాయ ♦ నిలువక జరుగ వెం, బడిగ నధ్వగపంక్తి ♦ పాడలువెట్టె
గీ. క్షేత్రపాలునికుదికిన ♦ చీరలాఱు, చాకిరేవులగములయ్యె ♦ సకలదిశలు
దెలుపులుగఁదోఁచె నెండమా ♦ వులబయఃప్స్య, గంచెనివియెండననడిజ్ఝుం ♦ ఖములు రాఁజె.
గీ. ఎసఁగుకట్టావిక్రియ నావి ♦ రెగయఁబగటి, యెండయుడుకారకుండ భూ ♦ మండలమునఁ
బొలిచె మాపటిపండువె ♦ న్నెల చకోర, పోతవితతికిఁ జాపట్టు ♦ వోసినట్లు. 1514

ఆముక్తమాల్యద, ఆ 2 పద్య 37, 51.

ఉ. ఎండఁగొలంకులెల్లనుమ ♦ హీధరముల్ దవవహ్నికీలలన్
మండె ధరాతలంబినుప ♦ మంగలమున్నలెనుండెఁ గాలి యా

ఖండలనేమి సెప్పఁ బర♦మేశ్వర యావరణాంబురాశి తే
కుండిననాఁడె పొక్కిపడ♦కుండునె పద్మభవాండభాండముల్. 1515

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 1 పద్య 123.

మ. ఓలని శ్చేష్టజరద్భుజంగముత దా♦భీలాతిఫూత్కారకా
రళఘోరానలభావదాయకదవ♦వ్రాతంబుఁ దచ్ఛాంతివీ
క్ష్యలసచ్ఛైవలినీభవిష్ణుమృగతృ♦ష్ణాలీలమై నుర్వగం
గలయుం బర్వె నిదాఘకాలమునసమ♦గ్రక్లాంతదిగ్జాలమై. 1516

కువలయాశ్వచరిత్రము, ఆ 1 పద్య 94.

సీ. చండభానుఁడుకక్క♦సముఁజేసి మున్ను దా, మహికిచ్చునప్పులు ♦ మరలఁగొనియొ
వారిపూర్ణములైన ♦ వసుధారకలశముల్, శివలింగమూర్తుల ♦ శిరము లెక్క
నృపమందిరములఁబా♦నీయకుంభంబులు, వెసనుట్టిఁగట్టుక ♦ వ్రేలఁదొణఁగె
భువినెల్ల జనులద♦ప్పులుమాన్పతక్రంబుఁ, దాదప్పిఁగొనినీప్సు♦ద్రావఁ జొచ్చె.

గీ. హరుఁడు కైలాసకుధరనా♦ధాగ్రవసతి, విడిచి వటమూలతలమున♦విశ్రమించె
సతతనిజదీర్ఘతాతనూ♦కృతినిశాప్రి, హారములగునట్టిగ్రీష్మవా♦సరములందు. 1517

వైజయంతీవిలాసము, ఆ 1 పద్య 57.

సీ. అధ్వన్యభిజ్ఞశ్రీ♦మాధ్వన్యసంఘంబు, ప్రతిపద్ధతిప్రపా♦పరికరంబు
పల్వలోదవ్యయం♦పచ్యమానఝుషంబు, బహుభిదేళిమశిరః♦పటలరురుక
ముస్తముస్తావిహా♦స్తస్తబ్ధరోమంబు, కీచకనికషణో♦ద్దీర్ణరవము
పరితోవిభిన్నభూ♦పదదృష్టపాతాళ, మానాభిగళనీర ♦ సాచ్ఛభల్ల

గీ. ముదరఖాగప్రపూరణో♦ద్యోగవిముఖ, వమధువిరహోన్నమత్కార♦వ్యక్తవిటప
కించిదాతపహృద్వనీ♦సంచరిష్ణు, మదగజేంద్రంబు వేసవి ♦ యెదురుకొనియె. 1518

విప్రనారాయణచరిత్రము, ఆ 2 పద్య 49.

గీ. అట్టివేసవిబెడిదంపు♦వెట్టకతన, నేలనందందపగిలిన ♦ నెఱియలందు
ధరణిపాదంబు లెడనెడఁ ♦ దవుల మెల్లఁ, దివిచికొనిపోవ దివసంబు♦దీర్ఘమయ్యె.

వాల్మీకిచరిత్రము, ఆ 2.

గీ. ఏమిచెప్పెదనయ్యెండఁ♦దామరసభ, వాండభాండమ్ములెల్లను♦ద్దండసాల
జాలకప్రాశనకరాళి♦కీలఁగ్రాల, గుమ్మరావమ్ముకరణిజ♦గమ్ము దొరసె. 1520

రాజవాహనవిజయము, ఆ 5 పద్య 99.

ఉ. ఉడుగని బాడబాగ్ని సెగ♦నోర్చియునోర్వఁగలేక వేసవిన్
జడమయుఁడయ్యె నయ్యపర♦సాగరుఁ డుస్సున నూర్పువేఁడిమిన్
బడమటి గాడ్పు లుప్పతిలెఁ♦ బోరము గాక నిదాఘవేళలన్
గడుసెగచేత మేహమయ♦గాత్రిజనుల్ తపియింప కుందురే. 1521

కవిరాజమనోరంజనము, ఆ 4.

శా. మాయాసంస్కృతిసత్యసంస్కృతిజని♦పంజేసి పేరాసలం
గాయక్లేశమునొంది లోకులుతలం♦కన్ మించు కాంతేక్షణా
చ్ఛాయం బోలినజాలినాఁగమృగతృ♦ష్ణం జూచి సారంగముల్
తోయభ్రాంతిఁ దపించె సంగిఫలమెం♦దుం దప్పు దెవ్వారికిన్. 1522

ఉ. రేదొరసొంపొసంగి పవ♦రించినకల్వల జీవనోన్నతిం
బోర్దియొకప్పెనం చలుక♦పుట్టి కొలంకుల నింకఁజేసెఁ గా
కాదెసఁ బద్మినుల్ గనుల♦యంబుగ నండినుఁ దెట్టి బంధువుల్
ఖేదిలినన్ విరోధు సద♦లించకమానరుగా మహాప్రభుల్. 1523

సమీరకుమారవిజయము, ఆ 2 పద్య 90, 92.

ఆ. క్రమముతోనగాధ♦విమలోదకమహాహ్రి, దమ్ము లింకెఁ దపన♦తాపమునను
బోరినసంక్షీణకోశ♦పూర్ణగేహములు దుఃశ్శీలనృపునిచే న♦శించుభంగి. 1524

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 2 పద్య 124.

చ. పవలనువర్తకాగ్రణి స♦భక్ష్యలసాగరమధ్యమంబులో
రవియను నోడమీఁద నప♦రక్షితిభృత్పురిఁజేరరా మరు
జ్జవగతినుత్తఁ బెట్టె నది♦సాగక చిక్కినమాడ్కి నూర్యుఁ డ
య్యవసరమందు మందగతు♦లానిన దీర్ఘములయ్యె ఘస్రముల్. 1525

హంసవింశతి, ఆ 2 పద్య 155.

మ. తురగాస్యోత్క్రమకృష్ణవర్త్మోద్గతమహా♦ధూమాంబువాహంబు వే
చరమాశాగతమైన గాలికెదురై ♦ సౌరోజ్జ్వలస్యందనం
బురహింగ్రాలఁ గుమారుగాలిపటముం♦బోలెం దివి న్మెల్లనై
తిరగంగా నిటులయ్యెనాఁగ దినముల్ ♦ దీర్ఘంబులయ్యెం గడున్. 1526

చ. పడమటిగాలిపెట్టనొక♦పారియుఁ గ్రోలమి నీరసంబులై
జడిసిన సిల్వగుంపు నొక♦పారియు గ్రమ్మంగమి సొమ్మసిల్లి గ్రా
స్పడినగుటాల నొల్లని థ♦ణాయునికిం దనవాహనంబులం
బడిబడి యుంపెనో యమర♦భర్త యటం దగ దావధూమముల్. 1527

మ. జలజాప్తోగ్రమయూఖపుంజకుముకిన్ ♦ సప్తాశ్వకాంతోపల
మ్ములు సోకించి తదుద్గతాగ్నిలవముం♦బోధించివాత్యానసా
నిలవేగమ్మునఁ గాలుకొల్పిపతకా ♦ నీకంబుఁ బాకంబుగా
నలరించె న్సమయాఖ్యపాచకుఁడు భూ♦తాహారసంప్రాప్తికిన్. 1528

శుకసప్తతి, ఆ 3.

ఆ. పగలువిస్తరించి♦మిగులవేఁడిమినూఁపు, తపనుఁజొరకచాయ♦తరులనీఁగెఁ
బరమసాధ్వియయ్యు ♦ భర్తవెన్నాడె నే, తగనిశిక్షసేయఁ♦దగదు పతికి. 1529
గీ. సూర్యుఁడునిజప్రతాపంబు♦నూపసూర్య, కాంతములుశేఁగినిప్పులు♦గ్రక్కఁదొడఁగె
నినుఁడు కోపింపఁ బరివార♦మినుమడించి, కడిమి నూపుటధరణిని♦క్క్రాంబకాదె.

శకుంతలాపరిణయము, కృష్ణ, ఆ 1 పద్య 33, 34.

సీ. మృదుతరచ్ఛాయాప్తి ♦ మీఁజియుండుటెకాని,మృదుతరచ్ఛాయాప్తి♦మీఁజదయ్యె
భువనబంధుప్రీతిఁ ♦ బూనియుండుటెకాని, భువనబంధుప్రీతిఁ♦బూనదయ్యె
మిథునసంగతిగల్గి ♦ మించియుండుటెకాని, మిథునసంగతిగల్గి ♦ మించదయ్యె
సుమనోవికాసంబుఁ♦జూపనోపుటెకాని, సుమనోవికాసంబుఁ ♦ జూపదయ్యె
గీ. నెయ్యొడలనంచుజనులెంచు♦టెరవుగాంచు,సొమ్మసిలమించుటుడుకులు♦గ్రుమ్మరించు
బడలికలునించు భోగుల♦పసలడంచు, నెండలలరించువేసవి ♦ దండఁగాంచు.1531

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 3.

క. బాడబవహ్నిజ్వాలల, వేఁడిమిచేజడతనొంది ♦ వేసవితఱినిన్
దాడివి(న?-వాడిన?)యుపరపయోనిధి, వీడిననిట్టూర్పులనఁగ♦వెలసెన్ గాడ్పుల్.

వల్లవీపల్లవోల్లాసము, ఆ 2 పద్య 162.

గీ. ఇనునిసత్కృపవనలక్ష్మి ♦ హెచ్చుటరసి,నిశలునాసాఁటభృశకృశ♦దశలఁగాంచె
నొరులసిరులకుఁ జూపోవ♦కున్నఁదనదు, పెంపుదఱుఁగుటగాక న్యూ♦వృద్ధినెడునె.
గీ. ఇచ్చఘనులుండిఁని యప్పు♦లిచ్చపడసి, పొంగి పొరలిన సరసుల♦పొలుపుదఱిఁగె
మున్నుగలకీర్తిసారముల్ ♦ పోవ నప్పు, డప్పులనుజొప్పడినయొప్పు♦ముప్పుగాదె.

మహేంద్రవిజయము, ఆ 2 పద్య 68.

క. ఇనతీక్ష్ణపాతహతయై, నను భూసతిరక్తయయ్యె♦ననుటకునరుదా
వినుఁడదిక్షమయేకాదే, యినపదతాడనముసతికి ♦ నెగ్గేతలఁపన్. 1535

సావిత్రీపరిణయము, ఆ 2 పద్య 19.

వర్షర్తువు.

—:o:—

క. ఘనతరనైశతమంబో కో, యనఁగ ఘనాఘనతమిస్ర♦మవిరళమై క
ప్పిన జనులకు వస్తువిభా, వన మొక్కొకమాటు గలిగె ♦ వైద్యుతరుచులన్. 1536

చ. సలిలఁచినకంపితక ♦ దంబకదంబక కేతకీరజో
మిళితసుగంధబంధురస♦మీరణుఁడన్ సఖుఁ డూఁచుచుండఁగా
నురియుచు మొల్లగుత్తులను ♦ నుయ్యాలలొప్పఁగ నెక్కియాఁగెను
గ్గలపిళికీకులంబు మృదు♦లధ్వనిగీతము విస్తరించుచున్. 1537

క. సురచాపచిత్రగగన, స్ఫురణంబు రహించునట్లు ♦ భూవనితనిరం
తరచిత్రితయై యొప్పెను, సురుచిరనవతృణశిలీంధ్ర ♦ సురగోపములన్. 1538

భారతము, అర. ఆ 4 పద్య 136, 138, 139.

ఆ. దిశలఁ బొలయ మెఱుఁగు♦దృష్టులు ఘుర్ఘుర, గర్జనంబు లలియ గజపగతుల
ఘనపయోధరములు ♦ దనరంగ జవ్వని, పోలె వచ్చె వాన♦కాల మర్థి. 1539

శా. ఆక్రీక్కారసురాజు ద్రోల నిజరా♦వానంతగేయాభ్రనా
దైకాతోద్యముఁ గూర్చి ద్రోయ సురగో♦పాంభోదరాగత్విషా
నీశోద్యద్దరిదశ్మకస్థలలస♦న్నృత్యోర్యురంగస్థలిన్
గేకీపాత్రము లాడె భావముగను♦క్షిప్తాగ్రిపింఛంబులై. 1540

కుమారసంభవము, ఆ 6 పద్య 752, 760.

సీ. ఉదధిసమేలపే♦తోద్వాంతబాడబ, జ్వాలయితోగ్రశం♦పాలతంబు
నిర్ఘాతరవసరం♦ధ్రీకృతాజాండబ, హిర్ధలభిదుదధా♦రోర్జితంబు
నిర్హ్రాద్యగర్జిత♦స్ఫూర్జిఘూర్జర్జిత, పరిశయ భైరవరట♦త్పటహరవము
ఝంఝాప్రభంజన♦జాతసంఘట్టన, పరిగళితాకారక♦త్కారకగణము

గీ. నగుచు ఘనఘనాఘనసంఘ♦మబ్ధిమునఁ, బూనిహోరున జడిదంప్ర♦వానగురియఁ
గరము భూనభోంతరముచీ♦కట్లుగొనియె, నఖిలలోకంబు నేకమ♦యత్వమొందె.

కళాపూర్ణోదయము, ఆ 4 పద్య 88.

మ. యమునస్సంగము కృష్ణభూమధిల మ♦జ్జాక్షున్మనుష్యాంబు నీ
లమహార్ధ్రిన్నిశిలాచలావళిత మా♦లస్ఫ్భాజ మిందీవర

త్కృమదశ్రేణీ ఏకగ్రీవంగము దమ♦స్తోమస్ఫురిహారికృపస్ఫిఖా
సముదాయంబగుచుండె లోక మలఘు♦శ్యామాభ్రమ ల్వర్వనన్. 1542

భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 382.

మ. చపలాలోకములున్ బయోధరగరి♦ష్ఠశ్రీయు నవోల్లస
ద్విపులానందము నంబరాభరణస♦ద్వేషంబునుం గంకణ
స్ఫుటారావము సొంపుమీఱఁదగువ♦ర్షావేళ విశ్వేశ్వరా
ధిపుసేవించుప్రగల్భకామినిగతిన్ ♦ దీపంపు భావింపఁగన్. 1543

కావ్యాలంకారచూడామణి, ఉల్లాస. 3 పద్య 102.

క. వర్షాకాలభుజంగుఁడు, హర్షముతో నిడినపవన♦ఖాంకములని యు
త్కర్షింపభూమిసతిపైఁ, గర్షకహలరేఖ లమరె ♦ గహనాంతములన్. 1544

క. చెలువుఁడు ప్రావృట్కాలుఁడు, పొలసినఁ బులకించుభూమి ♦ పులకము లనఁగా
మొలచి తలలెత్తి నిక్కుచు, సలలితగతిఁ జాలువాఱె ♦ సస్యములధిపా. 1545

భాగవతము, స్కం. 10, పూర్వ, పద్య 753, 754.

శా. ధారాళాంబుదబృందనిర్భరనిరో♦ధవ్యాప్తి నాశాంతముల్
భూరిధ్వాంతమయంబులైనజనులే♦ప్రొద్దున్ రవిం గానమిం
దారూహించుచు నుందు రాఁకొనుట మ♦ధ్యాహ్నంబునుద్దాఘని
ప్రారంభంబునరాత్రిటంబగుటబో♦ధావాప్తిఁ బ్రత్యూషమున్. 1546

శ్రీరంగమాహాత్మ్యము, భై. క. ఆ 2 పద్య 256.

సీ. ఎలగోలుజల్లుమున్ ♦ పెళపెళ నేటవ్రాల్పడి గాలినట్టింప్లఁ♦దడిపి చనఁగ
నట్టితో వడగండ్ల ♦ కట్టావులూదుమార, మావులు రేచిరెం♦డవదియుఁజన
మటిమూఁడవదినిల్చి ♦ మొఱసిబిట్టుటిమిళీ,కరవారిస్పృష్టిఁజీఁ♦కటిగనలమ
నుయ్యేలచేరుల ♦ యోఁజఁ బైపైవెండి, జల్లుపైజల్లుపె♦ల్లల్లుకొనఁగ

గీ. భూభిదాపాదిమర్భరాం♦భోభరంపు, వడిమయు ఝంఝఁ దెరలక♦కడపవంచి
నట్లు హోరని ధారౌఘ♦మైక్య మొంది, విన్నుమన్నును నొకటిగా♦సృష్టిబలసె.

ఉ. అలపర్జన్యుఁడు కేకిపాత్రములగుం♦పాడించువో మేఘమం
డలపున్ మద్దెలఁగ్రుంగలేవనుమరు♦న్మార్దంగికుండర్థి నె
త్తలలిన్నేలకుఁ బ్రాలుచున్నెగయుచుం♦దారాడునత్తెల్లజ
ల్లులుఁ గెంగుల్పులునయ్యెధారలును♦ల్లోలేంద్రగోపంబులున్. 1548

సీ. కపిఁజూచి కసరుచు మా♦కలకును గృకలాస,ములకును దృష్టి పె♦న్నులకై నినె
సింధ్యాక్షు క్షుద్రాయిన్ని♦గ శ్రేణి కిలునేసు, మొదవులకును భ్రాంతి♦మది జనించె
హాలజీవిసందోహ♦ములకు బలాకికా, విసరింబులకుమంచి ♦ వెడలువారకె
నెలమిఁ బొల్పగు యూథ♦కలకు సంరలకూట,ములకును మాజీపచ్చ♦ మొగ్గలాడవె
గీ. నతిథిసంఘంబునకు నీని♦వట్టియొసువ, కదుపులేఁగలగమికివా♦కట్టు లెసఁగె
మంటిపిడ్డలవారికి ♦ మరుపనులకు, నెలఁతపాసినవారికి ♦ నిదుర చెడియె. 1549
ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 91, 92, 123. (చేత

గీ. మెఱుఁగుతతిఁ త్రాడు పెనఁకువ♦మించు మొగులు, చాలుకవ్వపు మలమథ♦చ్చయము ఘ
ఘర్మమణమొందించి నూత్నవశా ♦ నమృతపు రుచి, నినుకడలిఁ గప్పెఁ జేనెఁ బ్రా♦వృణ్మురారి.
గీ. సాగరపథంబుఁ గ్రోలి ధూ♦ర్జటియుఁ బోలె, నాత్రివిక్రమగతి దివి♦నాక్రమించి
విధియు బలెనా దిసృష్టి కా♦పించికారు, మొగులు దలఁచెం చెనపుద్రి♦మూర్తి మహిమ.
శా. ధారాశుద్ధిఁ బ్రసిద్ధిఁ గాంచి ఘనశ♦బ్దస్ఫూర్తి వర్తిల్లఁగాఁ
గోరంబైన రసస్థితిన్ దరళవి♦ద్యున్మాలికాలక్ష్మితో
దారంబై కవిసేవ్యమై వనమయూ♦రాహ్లాదిఁ బ్రాపించి వ
ర్షారంభంబు ప్రబంధమట్లు ఘలప♦ద్యాకారింతమయ్యెం దగన్. 1552
సీ. హరిహయాయుధరేఖ♦లను గడల్ వేయించి, యలముధారారజ్జు♦వులబిగించి
జలదంబులను నీలి♦వలలెత్తి వలనిల్పి, వివిధగర్జావాద్య♦రవము గొల్పి
రేవమీఱఁ దటిన్న♦టీపంక్తిఁ ద్రేరించి, కోఁపుగా మెఱుములఁ♦గొనఁగ జేసి
సరసులకొకసొంపు ♦ సంధిల్లఁ గావించి, పెక్కుచక్కులవారిఁ ♦ బెంపుఁజేసి
గీ, యలరెఁ దొలకరితటి పేరి♦యాటవాఁడు, మిఁటువాటిల్లవలరాచ♦ మెచ్చువడసి
పథికజనమానధనము ల♦పారలీలఁ, గొల్లలాడెను భువనంబు♦లుల్లసిల్ల. 1553
రామాభ్యుదయము, ఆ 6 పద్య 6, 8, 13, 18.

క. కుంభీనసములు ప్రవేశిస, గుంభనమునఁ గుంభిహస్త ♦ గురుతరధారా
రంభమున రేయుఁబగలున్, గుంభద్రోణములవట్టి ♦ కురిసె న్వానల్. 1554
కవికర్ణరసాయనము, ఆ 6 పద్య 23.

చ. కరములు చాఁపి వడ్డిడుట♦కై బుధశుక్రులసాక్షి వెట్టి య
య్యరుణుఁడు భూమిచేతఁ దగ♦నప్పులు గైకొని యియ్యకున్నచో
ధర తనమూలవృక్షులకుఁ♦దక్కక సాగినవారిఁ గూర్చి య
క్కఱ గుడి వ్రాసియీఁగెననఁ♦గాఁ బరివేషము పుట్టె నత్తఱిన్. 1555
చిత్రభారతము, ఆ 2 పద్య 16.

సీ. బ్రహ్మాండమగలంగఁ ♦ బటుపటధ్వానములతో, నుఱుములంతంతకు ♦ నుఱుము మించఁ
గడు భయంకరము గా ♦ వడి మోగు మ్రోఁతలఁ, బిడుగులాడాడను ♦ భిల్లుమనఁగఁ
గ్రముకంబులం తేసి ♦ కణములతోఁ గూడఁ, గరడు గట్టినవడ ♦ గండ్లు రాలఁ
గొఱవిదయ్యంబుల ♦ వెలయించు తెఱఁగున, విద్యుత్ప్రకాశమ్ము ♦ విస్తరిల్ల
గీ. ముసుఁగు వేసినచందాన ♦ మొగులు గప్పి, మీఱినలు పెక్కు చీకట్లు ♦ కాఱుకొనఁగ
మించి కడవల నుడకంబు ♦ ముంచి తెచ్చి, కుమ్మరించినగతి వాన ♦ కురిసె నపుడు.

మొల్లరామాయణము, కిష్కింధ. పద్య 9.

ద్విపద. కడలిపైఁ బొరలెడు ♦ కరడులో యనఁగ, నుడువీథిఁ బకపంక్తు ♦ లురుగతి నడఁచెఁ
గలిగినపక్షిసం ♦ ఘములతో నెల్ల, దలయెత్తి చూచెఁ జా ♦ తకనికాయంబు
తిరుపుగట్టెడు మర ♦ క్రీలకాసియల, మురువున శితికంఠ ♦ ములు పురుల్విచ్చె
నలసస్యగర్భయౌ ♦ నచలపాలిండ్ల, చెలువున నీలాగ్ర ♦ శిఖరులు వెలసెఁ
గాలాభ్రభూతముల్ ♦ కళపెళ నార్చె, పోలికి గర్జితం ♦ బులు మింటఁ బొదలెఁ
బొలుపున వెల్లువల్ ♦ పొదలె నంతటను, బలసి కుంభద్రోణ ♦ పాతంబు గాఁగఁ
గాఱుకమ్ముచు నేర్లు ♦ కాలువ లెసఁగె, ధారాధరోదార ♦ ధారలు నిగిడె
నిలకును మింటికి ♦ నేకసూత్రములు, గలిగినట్లుండెఁ ద ♦ ద్ఘనధారలపుడు
జలజాస్త్రహతకామి ♦ జనమానసఖండ, కులములో యన నింద్ర ♦ గోపంబు లమరె
ధారుణీకుచహార ♦ తతులో యనంగఁ, జారుశైలాగ్రని ♦ ర్ఝరము లింపొందెఁ
బచ్చసూర్యపుటంబు ♦ పగిది నల్దెసలఁ, బచ్చికల్మొలచి చూ ♦ పట్టె నంతటను. 1557

అష్టమహిషీకల్యాణము, ఆ 2.

ఉ. భోరున నభ్రమాత్రజల ♦ పూరనిరర్గళధారలుర్వికిన్
భారముగాఁగ ముంచి జడ ♦ వట్టినముద్వెలివెల్లిరీతిఁ గా
వేరిదరుల్ వహించుకొని ♦ వెల్లువఁ జాఁపఁగ నోడికుండలన్
నీరెడలించినట్టి కర ♦ ణిం జలదంబులు జేరె నో యనన్. 1558

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 4.

ఉ. అంచలు పాఱెఁ గేకులకు ♦ నాటలు గేరె ఘనంబులార్చె గ్రో
మ్మించులు గూరె శీతలస ♦ మీరము పారె మదుండు చేరిము
న్మించుగ జాతిబాణతతి ♦ నూఱె నటం బధికాళి ధైర్యముల్
త్రుంచుకజాఱెఁ నూఱె నల ♦ గ్రీష్మము మీఱె జలాగమంబిలన్. 1559

అధ్యాత్మరామాయణము, కిష్కింధ.

సీ. హాలధరహృదయశ్రీ♦యాపహాసంధరం, బాకాంతవిపినాంత♦హాస్యసహాయ
కాంబరాడంబర♦స్ఫురాజ్జహితబింబ, మచిరాంశురుచిదీపి♦తాంబరంబు
సనవారచితార్జు♦నవికాసగరిమంబు, ధార్తరాష్ట్రనిరాస♦దాయకంబు
శితికంఠబాంధవ♦ప్రతిపాదనోచితం, బాయతశక్రగో♦పావనంబు
గీ. వితతఘనఘోషఘోషణం♦బతిశయోద, యాశ్రితకదంబమార్తిమ♦హావనాగ్ర
జాతికమునై తనర్చి వ♦ర్షాదినంబు, దేవకీనందనునికీవిఁ♦దెలిపె నపుడు. 1560
చంపూరామాయణము, ఆ 6 పద్య 51.

ఉ. నాకసరిద్భ్రమబ్బుదుబు♦దక్క మెఱుంగు మెఱుంగుపట్టునం
జోకబలాకికాసమితి ♦ చుక్కలనామపురేక నెమ్మి
ర్వ్యేకసరోజభేకముల ♦ కీడును వేలును దెల్పుకూడగా
జోకఘనాఘనంబు రహిఁ ♦ జొచ్చె మహిన్ దుబుదక్క వాడనన్. 1561
చంద్రాంగదచరిత్రము, ఆ 4 పద్య 6.

సీ. ధూళిపర్వఁగవడిఁ♦దూర్పుపాటెడుగాడ్పు, సారతురంగపఙ్క్తి♦సార మనఁగ
సంపూర్ణజలమద♦శ్యామలాకృతులైన, యంబుదంబులు కుంజ♦రంబు లనఁగ
భూరిగర్జితములు♦భేరీరవములన, మెఱుపులాయుధముల ♦ మెఱుఁగు లనఁగఁ
కేకినాదములు మ♦హాకాహళములనఁ, జాతకంబులు భృత్య ♦ సంఘమనఁగఁ
గీ. చక్రవాకమువిజయధ్వ♦జంబనంగ, నొప్పి భూగోళహితజీవ♦నోదయమున
నవనినాయక నీదువా♦హ్యాళిఁ బోలె, ననుసరింపుచుఁ దోఁచె వ♦ర్షాగమంబు. 1562
ద్వాత్రింశత్సాలభంజికాకథలు, ఆ 3.

గీ. మెఱయఁ బ్రావృట్సమయలక్ష్మి♦మేఘములను, నీలమయచాలనులను ము♦త్యాలు నించి
పట్టిజల్లింపరాలిన ♦ బటువులైన, ముత్యములనంగఁ జినుకులు♦మొదట దొరఁగె.
సీ. ఆకాశనీలవా♦ర్యాత్మ్యకారముగనిష్ఠ, కాష్ఠనాఁగనువాన ♦ కాష్ఠపాదమ
ఘనఘనాఘనమత్త ♦ కరికరాగ్రవిధూత, జంశీకరములనా♦జల్లునిగుడె
తపనృపోపరికాల ♦ ధన్విముక్తాశుగా, సారంబులనమహా♦ధార లడఁగ
స్తనితనిర్భిన్నాజ్జ♦జాండసద్వద్బహి, ష్ఠహారులోయనఁగఁ బూ♦రములుపోల
గీ. పల్లమిది మిట్టయిది మెట్ట♦పట్టులివియ, టంచుఁ దోఁచఁగనీక ని♦ట్టట్టు చుట్టి
కొట్టి పిడుగులు రాల్చుచు ♦ గుట్టలకును, బట్టెనలజడులపుడు చూ♦పట్టెజడులు
మిత్రవిందాపరిణయము, కుం. వెం. ఆ 1 పద్య 82, 83.

వ. శక్రచాపోన్నతిసంప్రాప్తాంబరమణి♦చ్ఛాయాప్రకాశంబునన్
హరిసారంగచయప్రచారవిదిత♦ఖ్యాతిన్ మహాసారస
స్థైరతన్ శంబరభంగరమ్యతనుభా♦తిన్ మీఱుసారస్వత
స్ఫురణంగాంచెను సార్వభౌమవిభవం♦బున్ వానకాలం బిలన్. 1565

కవిరాజమనోరంజనము, ఆ 4.

క. బహువర్ణోపేతంబై, యాహాహా కృతియుగముకీతి ♦ నలరుచు మిగులన్
రహినింద్రచాపయుతమై, మహియొప్పె న్విష్ణుదేవు ♦ మందిరలీలన్. 1566

పద్మినీపరిణయము, ఆ 1 పద్య 83, 89.

గీ. సమయమనునాట్యకారక♦జనుఁడు మేఘ,యవనికాంతర్ధిఁజపలామృ♦గాక్షిలాస్య
మునకు ననురూపముగనొన♦ర్చినమృదంగ, శబ్దములరీతి గర్జిత♦స్వనము లొప్పె.

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 4.

చ. జలదము నీలిచల్లడము ♦ శక్రశరాసన మొప్పుకాశధా
రలు తెలిజల్లు వేగుజుక♦రాజి వహించిన బూజిపూఁతల
గ్గలపుమెఱుంగు లాయుధపుఁ ♦ గాంతులు గర్జితగర్జ లొప్పఁగాఁ
దొలుకరివీరముష్టికుఁడు ♦ ద్రొక్కె నభశ్ఛలపణ్యపీఠికన్. 1568

మ. తగఁ దేజంబనుబల్ఫిరంగిజలభృ♦త్సంగంబుమందుంచి పొం
దుగ శంఖంబనుగుండువేసి పటుశ♦ద్యద్వహ్ని చేభ్రాప్తి మం
టఁగఁ గాలంబను యంత్రకారకుఁడుసరాఁ♦డన్ మ్రోయునామ్రోఁతలై
జగము ల్కంపమునొంద మ్రోసె ఘనము♦ల్సంభీషణాహంకృతిన్. 1569

సీ. గగనమండలభద్ర♦కాయమానంబున, ఘనపంక్తులను మేలు ♦ కట్లుగట్టి
ధరణివేదికమీఁదఁ♦గరకానికాయమూ, క్తికములరంగవ♦ల్లికలు దీర్చి
ఘనఘోరభేరికా♦ధ్వనులుబర్హిణగణ, క్కాభకాసాళినినా♦దములు మ్రోయఁ
దెగనిమెఱుంగుల ♦ దివ్వటీలు చెలంగ, ద్విజరాజమంత్రము♦ల్వ్యాప్తిఁదిల్ల

గీ. వృష్టిగజరాజగామినీ♦విభుఁడు సమయ, పురుషుఁడర్యోడ నిమ్నగా♦పుత్రికలను
గాంచి పెంచిప్రమోదంబు♦గడలుకొనఁగఁ, బరిణయమొనర్చె శరధికి♦భవశరధికి.

హంసవింశతి, ఆ 5 పద్య 55, 57 62.

మ. అలపాథోనిధిజీవనంబు నెడకాఁ♦ గైతెచ్చి మేఘుండు ని
ర్గళితంతస్సగభీరభావగసమై ♦ కన్పట్టుకల్గోళినీ

జలజాతాక్షుల కెచ్చు ప్రాణవిభునిన్ ◆ సర్వాంకపూర్ణప్రౌఢి నుక్
గలయం జేసె ఘనుల్ పరోపకృతికిన్ ◆ ఖ్యాతప్రశంసుల్ గదా. 1571

శకుంతలాపరిణయము, పె. నా. ఆ 3 పద్య 44.

క. వళిమయ్యె వర్ష మాంబుధిఁ, దలకిందుగఁ బట్టినట్లు ◆ ధారాశ్రేణీ
ఝుళిఝుళిలు న్మెఱుపులఁబల్ధళధళలున్ స్తనితఘళఘళ ◆ లిర్విలసిల్లన్. 1572

శుకసప్తతి, ఆ 3.

శా. అన్యాయంబున హెచ్చి గ్రీష్మబుతురా ◆ జశ్రాంతమున్ భోజనో
దన్యాతాపము నేర్పరింపఁగ నిక్రో ◆ ధస్ఫూర్తి గర్జిల్లి వ
ర్జన్యుం డభ్రరథస్థితిన్ మణిగణ ◆ చ్ఛాయల్ దలిర్పన్ మహా
జన్యస్థేమము సూపెనో యనఁ శరా ◆ సారంబు పర్వెన్ వడిన్. 1573

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 1 పద్య 142.

గీ. నవరసాన్వితమగుచును ◆ దరమనోజ్ఞ, తరళ జలధరలక్షణో ◆ దారవృత్త
మై ప్రబంధలీల ఘనశ ◆ బ్దప్రియుక్తి, మహిమ నలరారె వర్షాగ ◆ మంబు మహిని.

రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 4 పద్య 58.

సీ. కలమాంకురారోప ◆ కరశాలిపాలికా, శ్రీపాళికి పరస్వ ◆ తీప్రసన్న
మాత్రక్షితికృషికి ◆ యార్థవృద్ధనియుక్త, హాలికబాలురకన ◆ ధ్యయానపర్వ
మన్యసంపసథప్రి ◆ యాణప్రయోజన, ప్రివణప్రిజలకెల్ల ◆ గ్రహణశూల
యార్క్యసందర్శనా ◆ నంతరాఘ్ర్యవహార, శిలురకేకాద ◆ శీవ్రతంబు
గీ. నిజనివాసగృహోన్యను ◆ దిగయియాను, ఖగసమూహంబులకు నెల్లఁ ◆ జిగురుఁగండె
నిఖిలపశుయూథములకెల్ల ◆ నిగళబంధ, మెడ తెగనివానజడివప్పు ◆ డెసఁగె ముసురు.

మహేంద్రవిజయము, ఆ 2 పద్య 88.

చ. కమలభవాండగేహమునఁ ◆ గంధకభాండగళజ్జలంబు చేఁ
గ్రిముమునన్ గ్రియల్ గ్రకర ◆ కాకులమాక్తి కరంగవల్లికల్
క్రిమముగఁ దీర్చి తీర్చి చప ◆ లాఘటలీఘనదీపజాలముల్
విమలతఁ బెట్టి పెట్టి నెడ ◆ లెన్ ఘనకాలపులక్ష్మి యెంతయున్. 1576

సావిత్రీపరిణయము, ఆ 2 పద్య 7.

సీ. నీలమేఘుంబను ◆ నీలాంబరముఁ గట్టి, పూర్వాస్తగిరులను ◆ బూర్ణకుచము
లందునమించు లే ◆ హంసమిషపిక గాఁ, బొందుగా గూర్చి సం ◆ క్రంపనఘను

రాధికాణంబులు ♦ శోభిల్లవృష్టి కాలత్రివిక్రమునిఁగూడి ♦ లలితగగన
లక్ష్మి నాలాశ్మజాలస్ఫురన్మౌక్తికములు రాలగర్జితములను మణిత
గీ. ములువిరాజిల్లఁ గ్రీడించి ♦ మోదజాశ్రు, జలము లిలకును బాలంగఁ ♦ జల్లెఁడినను
గాఁగ సకలతివిరోధంబు ♦ గాకయుండఁ, జెలఁగెనన దంబు మీ జెవాష్టికరివంబు.
భార్గవపురాణము, ఆ 6.

శరదృతువు.

—:0:—

ఉ. భూసతికిం బ్రివంబునకుఁ ♦ బొల్పెసఁగంగ శరత్సమాగమం
బాసకలప్రమోదకర ♦ మైవిలసిల్లె మహర్షి మండలో
పాసితరాజహంసగతి ♦ భాసిప్రసన్న సరస్వతీకమ
ల్లాసనశోభితం జగము ♦ నబ్జజుయానముతో సమానమై. 1578

ఉ. శారదరాత్రు లుజ్జ్వలలసత్తరతారకహారపంక్తులం
జారుతరంబులయ్యె వికసన్నవకైరవగంధబంధురో
దారసమీరసౌరభముఁ ♦ దాల్చి సుధాంశువికీర్యమాణక
ర్పూరపరాగపాండురుచి ♦ పూరములం బరిపూరితంబులై. 1579

చ. స్ఫురదరుణాంశురాగరుచిఁ ♦ బొంపిరివోయి నిరస్తనీరదా
వరణములై దిశల్ కమల ♦ వైభవజృంభణ ముల్లసిల్లఁ ను
ద్ధురతరహంససారసము ♦ ఖప్రతనిస్వనముల్ చెలంగఁ గాఁ
గరము వెలింగె వాసరము ♦ లంబులు శారదవేళఁ జూడఁగన్. 1580

శా. దానాంభఃపటలంబునం బ్రసృతపయో ♦ ధారావలిం దాల్చి గ
ర్జానిర్ఘోషము బృంహితచ్ఛలనఁ బ్ర ♦ చ్ఛాదించి పాప్రివృట్పయో
దానీకంబు శరద్భయంబుననిగూ ♦ ఢాకారతన్ డిగ్గనాఁ
గా నొప్పారె మదోత్కటద్విరదసం ♦ ఘంబు ల్వనాంతంబునన్. 1581
భారతము, అర. ఆ 4 పద్య 141, 142, 143, 144.

మ. మునుపర్షోదకధారలన్ మునమతో ♦ మూర్ధాభిషేకంబుఁగై
కొని శుభ్రాభ్రకిరీటశోభియయి సం ♦ క్షుభ్యన్మరాళావళుల్

ప్రసవాలఙ్కారంబులై మెఱయఁగాఁ ♦ గాంతేందుబింబాతప
త్రాభియోథిన్ శరదంబరంబు మను ♦ వ్యద్రాజచిహ్నంబులన్. 1582
హరివంశము. పూర్వ. ఆ 7.

శా. సోమస్ఫూర్తికరంబునిర్మలరుచి♦స్తోమప్రవాహంబు ని
ష్కామూతిసంబు నిరస్తకర్దమధరి♦త్రీకంబు శుభ్రీకృత
వ్యోమానాశాంతము ఫుల్లకాశముదుపా♦రోత్కారియుక్మీలితో
ద్దామాంభోజనసరోవికాసము శర♦త్కాలంబు గానంబడెన్. 1583
భాస్కరరామాయణము, కిష్కింధ, పద్య 404.

శా. సోమశ్రీలకునన్నెవెట్టును ఘన♦స్తోమంబునంబర్యసా
శామాలిన్యము నొలఁ బ్రోచు సవరా♦జద్రాజహంసావళిన్
బ్రేమంబుం బచరించు మానసమునం♦జెంపై శరద్విభ్రమం
బామోదప్రదమైనవిశ్వవిభుస♦వ్యత్కీర్తికిన్ సాటియై. 1584
కావ్యాలంకారచూడామణి, ఉల్లాస. 3 పద్య 104.

ఆ. నీరదములులేక ♦ నిర్మలాకారమై, యాకసంబుచూడ ♦ నతిశయిల్లె
విగ్రహంబులెల్ల ♦ విడిచి సౌమ్యజ్ఞాన, యుక్తుఁడైనదివ్య♦యోగిఁబోలె. 1585

ఆ. తొల్లివిడిచియున్న♦తోయజాకరముల, యంచు మఱలఁ జేరె ♦ నరచపిండు
పూర్వసంచితార్థ♦ములకుయోగజ్ఞాను, లండనుపడనిల్చు♦నర్థమున. 1586
విష్ణుపురాణము, ఆ 7 పద్య 220, 223.

ఉ. రాజమరాళలబ్ధగిరి ♦ రంధ్రము శాలివనీశరావలీ
నైజవినంబుయాజ్యహుత♦వాజహుతాశముభాస్వదిందిరాం
భోజనమాగిమం బుదిత♦బోధభుజంగశయోపచారనీ
రాజనఫుల్లహల్లకస♦రంబుపయించె శరద్దినంబులన్. 1587

చ. అళిగరుదంచలామలత♦ఎంతరవింబితయయ్యెఁ జాకని
ద్దళితమహోఘలౌఘుబారి♦తచ్ఛదకర్కరికావనాలిసాఁ
గలమవనభ్రముచ్చుకని♦కాయములోపలసాంధ్యరక్తిమం
బలఁతిగఁదాల్చి మింటఁ గన♦నయ్యోవిపాండుపయోదఖండముల్. 1588
ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 137, 141.

సీ. జగతీస్థలముపట్టు♦చాలమి పరికించి, చాలించులీలప♦ర్జ్షములువెలిసెఁ
దైకొన్నవిరెల్లఁ♦గగ్రిక్కించిదవినాక, విడుచులీల మెయిల్లు♦విరియఁ బాఱె

బ్రాహ్మస్పష్టపనితోడఁ ♦ బాసికబిష్టలై, పెంపేది నదులుశో♦షింపఁ దొణ్య
రాజులపంచయా♦త్రిలఁ బొరిక్కుడగుభీతి, నిలఁజొచ్చెనసరొంపు♦ప్రబాలె
ఆ. జలముకలఁకదేఱె ♦ సస్యముల్పక్వంబు,లగుచువచ్చెఁ దెల్ల♦నయ్యెఁ జెసలు
తెల్లపూచె నంచ♦లెల్లెడఁ గొలఁకుల, నుల్లసిల్లె శార♦దోదయమున. 1589
కవికర్ణరసాయనము, ఆ 2 పద్య 60.

గీ. కలితగాంగేయమహిమంబు♦కలశజోడ, యాప్రభాసముపాండుప♦క్షాధికతయు
ధార్తరాష్ట్రాభివృద్ధియుఁ♦దనరి జగతి, శరదృతువు నించె భారత♦సమితిగాంచి.
ఇందుమతీపరిణయము. కు. భూ. ఆ 3 పద్య 114.

ద్విపద. కాలతోయములోని♦కరివ్రమీలకును, గాలంబుగతి శర♦త్కాల మేతేరఁ
కమల్హాకరంబులు ♦ కడుతేట లయ్యెఁ, గమలాకరశ్రీలు♦కడు విస్తరించె
రసములువింటసా♦రసపునారసము, పొసఁగించి విరహులఁ♦బొంచె మన్మథుఁడు
విరిసె దిక్తటుల కా♦విరివిరివొదలె,సరసవాసనలతోఁ♦జల్లనై యలరె. 1591
అష్టమహిషీకళ్యాణము, ఆ 2.

సీ. దుష్కవియనుబోలె♦దుహీననిపాతమై, ఖరులన్నిదిక్కులఁ ♦ గలయనుంచి
కుటిలభూపతిబలెఁ♦గువలయకమలాక్షి, వృద్ధిదుర్వ్యాపార♦విధినణంచి
యాతతాయివలెనె♦యతులితదోషాతి, శయములోక మెఱుంగ♦సంతరించి
కాకోదరుఁడుబలె♦ఘనకంచుకంబులు, లలినచ్చుటచ్చుట ♦ వెలయనించి
గీ. బహుళపానీయశాలలు ♦ పాడుచేసి, తాళవృంతకదంబముల్ ♦ మూలకదిమి
యుల్లములు తల్లడిల్లంగ♦నుల్లసద్ఘ,నాంతికంబగుచెంత హే♦మంతమెదిరె.(?) 1592
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 7 పద్య 9.

సీ. కార్తికచంద్రవి♦స్ఫూర్తివస్త్రముతోడఁ, జంద్రికామందహా♦సంబుతోడ
హరిదంతరచ్ఛవి♦స్ఫూర్జదంబరముతోడ, విమలకల్హారనే♦త్రములతోడఁ
తారావళీస్వచ్ఛ♦హారావళులతోడ, నతులరాజమరాళ♦గతులతోడ
నభ్రవిభ్రమకళా♦దభ్రమధ్యముతోడఁ, గమలకోమలపదా♦బ్జములతోడ
గీ. వితతసత్కాశచామర♦ప్రతతితోడ, సకలకవిరాజసంస్తుత్య♦వికలుషైక
జీవనస్థితి నొరగ నా♦నాపనీత, లముల శారదసమయవి♦లాసలక్ష్మి. 1593
వైజయంతీవిలాసము, ఆ 3 పద్య 78.

సీ. ఆదినములనువ♦ర్షాస్యమోచితముగా, దలమైనవానలు ♦ వెలుచునంతఁ
దెల్లవాటినయట్టి ♦ తెలుఁగునవావేళ, దకీనఁ(?) తెల్లు ♦ జనులుపొగడ

హంసనాదములు గా♦హళ్యులు గాఁ దత్పక్షు, లక్షుచాలనములు తా♦ళములు గాఁగ
ముదమునఁ గ్రాలు తు♦మ్మెదలఝుంకారంబు, లమరినీ వీణాస్వ♦రములు గాఁగ
ఆ. యోగనిద్రఁ జెంది♦యున్న విష్ణుని మేలు. కొలుపఁ గడఁగు గాయ♦కుండనంగ
బంధుజీవహర్ష ♦ పదమాచుఁ దద్రిగ, మయము గా శరత్స♦మయము నయ్యె. 1594

ద్వాత్రింశత్సాలభంజికాకథలు, ఆ 7.

శా. అంతన్ భ్రాంతసరస్సమగ్రబిసనా♦శాహారలీలాపరి
భ్రాంతానంతమరాళికానిచయను♦శాత్రివ్యస్వనాకర్ణనా
శాంతాత్యంతకుతూహలోల్లసితభా♦స్వచ్ఛాళిపాళీజన
స్వాంతంబై శరదాగమంబు దనరెన్ ♦ సర్వంసహామండలిన్. 1595

సర్పపురమాహాత్మ్యము, ఆ 2 పద్య 22.

సీ. మదహంసగమనసం♦పదలందివిలసిల్లి, కాశచ్ఛవిచ్ఛటా♦కలన మెఱసి
చంద్రముఖస్మేర♦చంద్రికల్వెదచల్లి, నక్షత్రమాలికో♦న్నతిఁ జెలంగి
స్వచ్ఛాంబరద్యుతి♦చాకచక్యము నొంది, భువనపంకములింకి ♦ పోఁ జేసి
యజ్ఞోద్భవప్రభా♦వాప్తిఁ బ్రకాశించి, బహువర్ణశోభిరూ♦పంబుఁ దాల్చి
గీ. లోకవితతులు నిజకుక్షి♦లో భరించి, సితపయోధరకళలచే ♦ సతిశయిల్లి
విలసితోత్పలమాలికా♦వృత్తిఁ గని, యలరె శారదవలె శా♦రదాగమంబు. 1596

మిత్రవిందాపరిణయము, కుం. వేం. ఆ 1 పద్య 88.

క. సముదితకలశజరుచికత, కమధితనిష్కల్మషోద ♦ కవిజృంభితశా
లిమనోజ్ఞక్షేత్రవిశా, లమగుశరత్కాలముజ్జ్వ♦లంబై తోఁచెన్. 1597

సీ. అలమహానీలఘ♦నానీకమడరెన, నంతమందుననల♦రారె శ్వేత
తార్క్ష్యపతినుక♦రోరుద్యుతుల్ పృథు, నలకుముదస్ఫుట ♦ విలసనములు
పటుచక్రిమేఘపు♦ష్పగవయస్వనములు, సుముఖగజర్షభ ♦ ప్రమదలీల
లున్మనోహరశర♦భోన్మేషలుదధిము, ఖార్కగవాక్షవి♦హారకృతులు
గీ. పనసనవ్యశోభారంభ♦భవ్యగతులు, ప్రబలె నాసత్యధర్మజ♦ రాజరాజ
తనుభవసుబాహువిజయయా♦త్రలుదనర్చె, నాశరద్యోగమతిభీష్మ♦యంబు మెఱయ.

లంకావిజయము, ఆ 2 పద్య 29, 31.

గీ. రాజు మిత్రులఁ బ్రసన్నుఁడై♦ తేజరిల్ల, వాహినులుచాలనిర్మల♦త్వమువహించె
క్షితినిధర్మంబు రాజాను♦గత మటంచు, నార్యు లాడిన మాట య♦థార్థమనయ.

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 4.

సీ. రాజహంసలకును ♦ రాజహంసలకును, ధారాధరావరో ♦ ధంబు గాంగ
సన్మార్గసీమల ♦ సన్మార్గసీమల, నత్యంతనైర్మల్య ♦ మధిగమించె
శరకలాపములందు ♦ శరకలాపములందు, గణనమీఱినరుచుల్ ♦ గాననయ్యె
భూదేవమణులకు ♦ భూదేవమణులకు, సాంద్రమహామహో ♦ త్సవము పుట్టె
గీ. ధరణిఁ గాంతారములును గాం ♦ తారములును, సరసభావంబుఁ గాంచి ప్ర ♦ శస్తికెక్కెఁ
గోవిదారప్రసూనప్ర ♦ భావిభాస, మానమైనశరత్కాల ♦ మహిమవలన. 1600

దిలీపచరిత్రము, ఆ 1 పద్య 97.

ఉ. కాశదుకూలమింపెసఁగఁ ♦ గట్టి విధుండను మోముభాసిలం
గా శతపత్త్రిముల్ వెడఁద ♦ కన్నులుగా నలహంసముల్ గతుల్
గా శతపత్త్రికోశములు ♦ కమ్రకుచంబులునై కడుందగం
గా శరనాథ(?)సైకతవి ♦ కాసనితంబముతోడ రాజిలెన్. 1601

భాస్కరపురాణము, ఆ 6.

క. పులినములు మెల్లమెల్లన, పొలుపునఁ గాన్పించె నదులఁ ♦ బొలఁతులు మరుచే
షులఁ బ్రియులఁ గూడి సిగ్గున, నలరఁగ జఘనములకరణి ♦ నా సమయమునన్. 1602

వల్లీపల్లవోల్లాసము, ఆ 3 పద్య 28.

హేమంతఋతువు.

మ. తరుణీయౌవనగర్వజృంభితకుచో ♦ దగ్రోష్మగంధంబులన్
ఘనకాశ్మీరససాంకవాగురురస ♦ వ్యాసక్తులం బట్టి కాం
బరమాంజిష్ఠపటాదులన్ హిమగతిం ♦ బాపింపరీవిశ్వభూ
వరు మెచ్చించినసత్కవీంద్రులతులా ♦ వాసంబులందిమ్ములన్. 1603

కావ్యాలంకారచూడామణి, ఉల్లా. 3 పద్య 106.

క. కలవింక కలకలాకుల, వలభీగర్భములు సౌధ ♦ వాటములు పురం
బులయందుఁ దుహినవేళలఁ, జలి గులగులకూయునట్టి ♦ చందం బొందెన్. 1604

శివరాత్రిమాహాత్మ్యము, శ్రీనా. ఆ 4 పద్య 21.

క. అన్నులచన్నులదండను, బన్నులు గాకెల్లవారు ♦ బ్రాదికిరి గాకీ
చన్నులుమీఱినవలినా, పన్నులుగాకుండఁదరమె ♦ బ్రహ్మాదులకున్. 1605

ఆ. పొడుపుఁగొండమీఁదఁ ♦ బొడుచుట మొదలుగాఁ, బడువువెట్టియినుఁడు ♦ పశ్చిమాద్రి
మఱుఁగుఁజొచ్చెఁ గాక ♦ మసలినఁ జలిచేతఁ, జిక్కఁజిక్కనగు ♦ జిక్కకున్నె.

భాగవతము, స్కం. 10 పూర్వ పద్య 800, 801,

సీ. నేలయంతంతయు ♦ నెఱిఁజంద్రికాంతపు, టాలఁగట్టించిన ♦ లీల మెఱసె
నింగియంతంతయుఁ ♦ బొంగిదుగ్ధాంభోధి, నిట్టదొట్టినమాడ్కి ♦ దట్టమయ్యె
సకలజీవులమీఁదఁ ♦ బ్రకటమై హరికీర్తి, కలయఁబర్విన మాడ్కి ♦ దెలుపుచూపె
నక్కజంబుగ నెల్ల ♦ దిక్కులునొక్కటఁ, దెరచీర లెత్తిన ♦ కరణిఁ దోఁచె

గీ. నగములెల్లను నీహార ♦ నగము లయ్యెఁ, దరువులెల్లను ఘనసార ♦ తరువు లయ్యెఁ
బక్షులెల్లను రాయంచ ♦ పదువు లయ్యె, గురుతరంబగు పెనుమంచు ♦ కురియుకతన.

పద్మపురాణము, ఆ 1 పద్య 76.

ఉ. పక్కలువంచు వంచి ముని ♦ పండ్లును బండ్లును రాచు రాచి ము
మ్మక్కలఁ జేయఁ జేసి తల ♦ యల్లనఁ గాళులసందు సందిలో
జక్కిలినొక్క నొక్కి యిరు ♦ చంకల గుమ్మడివాటఁ గట్టి పై
పెక్కు దువాళిచేసి చలి ♦ యిక్కడ నక్కడఁ బెట్టు వేకువన్. 1608

క్రీడాభిరామము, పద్య 46.

గీ. హిమము చేనంబరం బెల్ల ♦ నిమురుగొనఁగ, నుష్ణకరుఁడును గరములో ♦ యొయ్యయొయ్యఁ జాఁచి
తానునసలాంశధరియింపఁ ♦ బూనెనఁగ, నెంతయునవచ్చునింక హే ♦ మంతమహిమ.

శ్రీరంగమాహాత్మ్యము, భై. క. ఆ 2 పద్య 241.

క. చెప్పనశక్యంబగుచలి, యుప్పతిలం బాలవృద్ధ ♦ యౌవజనములకుం
దప్పకశరణము లయ్యెం, గుప్పనములు మున్మరములు ♦ గుచకుంభములున్. 1611

కవికర్ణరసాయనము, ఆ 6 పద్య 30.

చ. అలనిజభూరిసారములో ♦ యారముతో మధుపాళికిచ్చి యో
రల ద్విజరాజు మెల్లనక ♦ రంబులు సాఁచిన మోముగందియా
కులతఁ జెలంగు పద్మినుల ♦ కున్ సిరు లెంతయు దూరమయ్యె భూ
స్థలిని నపాత్రదాతలకు ♦ శాశ్వత మేరమణీయసంపదల్. 1612

క. చెలువగు జనహస్తంబులు, వెలఁపడియొక కోటఁ దాళ ♦ వృంతము లుండెన్
బలువడి నుడిగము చేసిన, యలయిక నుశీనిద్రలందు ♦ నంసము మీఱన్. 1613

చమత్కారమంజరి, ఆ 1 పద్య 39, 41.

గీ. చలికి వెగడొంది మేరువు♦ చాటుజొచ్చి, యెట్టకేలకుఁగాని రాఁ♦డినుఁడు వెడలి
వెడలి పరువెత్తి యపరాద్రి♦వెనుక కేఁగు, నితరజనముల శీతార్తి ♦ యెన్న నేల. 1614
కవిరాజమనోరంజనము, ఆ 4.

సీ. దినముఁ బ్రాతస్స్నాన♦మొనరించు ద్విజులకు, నగు కర్మలోపభ♦యంబు కంటెఁ
బాఁచిపనుల్ సేయ♦లేచు కోడండ్రకౌ,నత్తలవలని భ♦యంబు కంటె
గడువులో దూర మేఁ♦గఁగనున్న చరులకు, నధిపు చేనొదవు భ♦యంబు కంటెఁ
గర్షణం బొనరింపఁ ♦ గడఁగు కాఁపులకార, యమిఁ బైరు చెడునన్ భ♦యంబు కంటెఁ
ఆ. గడిఁదియయ్యె సీతు♦ ఖగమృగపశునర, ప్రముఖజంతువులకు ♦ భావములను
జాల మించె మిథున♦సంపర్కసౌఖ్యంబు, శిశిరమహిమ వినుతి ♦ సేయవశమె.
ఉత్తరరామాయణము, ఆ 5 పద్య 283.

గీ. హైమకంకణభూషిత♦లైనఁగాని, సరసులను గూడి ముఖసార♦సములయందు
దేజరిల్లువు శీతఁబ♦డ్మినులు(?)యుక్త, మినకరస్పర్శనము లేమి ♦ యేమినుతము. 1616
సావిత్రీపరిణయము, ఆ 2 పద్య 13.

శిశిరఋతువు.

—:0:—

చ. వెరవున నాత్మవంశ్యుఁడగు ♦ విశ్వవరేశ్వరు మీఁది ప్రీతిఁ జం
దురుఁడు తుషారసంహతుల ♦ దొడ్డుగఁ బంచిన వచ్చి యచ్చటన్
జరిగొనఁ బోలునంచుఁ జెడి ♦ పాటిన వైరులు భీతిఁ గానలోఁ
దిరముగ నిల్వ నేరరొక♦దే యని చూతురు పంద లాత్మలన్. 1617
కావ్యాలంకారచూడామణి, ఉల్లాస. 3 పద్య 108.

క. పన్నిటిజడికి నామని, వెన్నెల కంభోదవేళ ♦ వీడ్కోలు పుపమో
జొన్నతికి ధాన్యలక్ష్మి ప్రసన్నంబగు వెళవు శిశిర ♦ సమయము దోఁచెన్. 1618
కవిరాజమనోరంజనము.

సీ. ఫాలభాగంబునఁ ♦ బ్రాలేయకరమాళి, శీతభీతి, వహించె ♦ వీతిహోత్రుఁ
డాన్యవక్త్రఁ గాఢించె ♦ జలభేది సతతంబు, చలిమిరి భయమున ♦ శ్వసనసఖుని

గర్భదేశమునందుఁ ♦ గల్గు శీతాహతిఁ, జలికుళ్ళిబడఁ బోగిఁ ♦ దలఁచుకొనియె
సాయంపరిభాతానల♦సరములఁ గాంచి, ప్రజ్వరిల్లఁగఁజేయు♦యజ్వ జ్వాలను
గీ. నాకెయిటులుండిరిం కెడ ♦ వలసటంచుఁ, బ్రహతధూమాంచదంగార♦సహితప్రహుహా
సంతికాయంత్రిసేవకా♦సక్తచిత్తు, లైరి ప్రజలెల్ల నాశిశి♦రాగమమునఁ. 1619
రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 3 పద్య 118.

సీ. హరిలోకసంచార♦నిరతాఖిలాషపూ,రుషచయాభీష్టద♦రుచిరపథము
తరుణతాతిగదశా♦పరిపూర్ణశాలీత్తు, సారానుభవమోది ♦ సర్వజనము
దినదినానూనసం♦దీప్యత్త్విషాంపతి, సుప్రభాపటలాతి ♦ శోభితంబు
పటుతరభూమిరు♦ట్పర్ణవదంకుర, త్పాండువర్ణద్యుతి ♦ భాసితంబు
గీ. ననుదినవివర్ధమానస ♦ వనసముదయ, మూలకారణవిస్ఫూర్తి♦లాలితంబు
నగుచుఁదనరారెఁజాడన♦య్యవసరమున, భానురంబగుశైశిర♦వాసరంబు. 1620
కౌసల్యాపరిణయము, ఆ 2.

గీ. కొన్ని హేమంతచిహ్నముల్ ♦ గొనలుప్రాఁకఁ, గొన్ని వాసంతచిహ్నముల్గుదురుచెంద
శైశిరంబొప్పెననుయాయి♦సమభియాయి, బంధుసమసేవ్యమానార్య♦వర్యుపగిది.

సీ. వాసంతపంచక♦వాసరంబులకెల్ల, నగ్రగణ్యతఁగాంచి ♦ యలరుచెద్ది
పరిణయోపనయన♦ప్రిముఖశుభక్రియో,త్సవరత్నములకుని♦ధానమెద్ది
రవిదీప్తియుక్కింత♦రాణించిప్రబలఁగా, నాత్మప్రకృతశాణ♦మైనదెద్ది
శైవలింగాంకురం♦బావిర్భవమునొందె, పెరుఁగంగఁదొల్కరి♦వేళయెద్ది
గీ. యుభయసంధ్యాసమానము♦హూర్తమెద్ది, యద్ది గనుపట్టుబుతువుల♦కనుఁగుఁదమ్మఁ
దగుచునాత్యుష్ణదివసమై♦నాతిశీత, రజనియైధాత్రిపైశైశి♦రంబుమిగుల. 1622

ఉ. పచ్చికపైరులుంబెరుఁగ♦బండినధాన్యపునార్పుకళ్ళముల్
పొచ్చెములేనియిక్షువులఁ♦బూనికఁబొవకమాడుగానుఁగల్
హెచ్చుగనొప్పుచప్పరము♦లెల్లెడఁ జల్లనినీటికాలువల్
ముచ్చటదీరఁగన్నుఁదను♦పున్ శిశిరర్తువునందుఁజేలలోన్. 1623

సీ. బలితంపుటాకుఁదో♦టలకుని కొత్తనే,తముఁదోడుజనులగా♦నముల సొబగుఁ
బోలిహెచ్చిశోలకురాఁ♦గొలుచుకళ్ళమునూర్చు, కాఁపుబిడ్డలగీతి♦కస్వనంబుఁ
బండిన చేరెత్తుఁ ♦ బసరుపైరెదుఁగా,నలియున్న చెలులగీ♦తులరసంబుఁ
జెలుకుగానుఁగుకెల్లెఁ♦జాఱుకుగానడిపించు, సైనికులాసర్పు♦పాటనుతివ్రఁ

గీ. గాఢశింజచలీనిస్సుర ♦ వీడలేని, పాంథజనములమేలు ... ♦ దైవములకు
హెచ్చరికఁజేయు గ్రామబం♦హిద్విత్ర్రి, కాతతులనుండిమాగధ ♦ గీతులగుచు 1624
రామరాయవిలాసము, ఆ 3 పద్య 113, 114, 120, 122.

అరణ్యము.

—:o:—

సీ. కకుభాశ్వకర్ణతిం♦దుకబిల్వఖదిరమ, ఘూకపాటలసాల ♦ దుర్గమంబు
కంకఝిల్లీబక♦క్రౌంచఘూకానేక, కాకకులస్వన ♦ కలకలంబు
సూకరిహర్యక్ష♦ఖండాలశార్దూల,శరభాదిమృగకుల ♦ సంకులంబు
నాయతబహుతరు♦చ్ఛాయానిరస్తస,మస్తతీవ్రాంశుగ♦భస్తిచయము
గీ. నంధకారీకృతాశాంత♦రాంతరంబు, దుర్నిరీక్ష్యంబుజనలోక ♦ దురవగాహ
మఖిలవనమృగగణశర♦ణ్యంబునీయ,రణ్య మారయ నెవరియ♦రణ్యమనిన. 1625
భాస్కరరామాయణము, బాల. పద్య 230.

సీ. అనఘులోకవిలోచ♦నాలోకమహిమాభి, వృద్ధిరోధికుజన్మ♦విటపపటలి
యప్రతీపాశ్రియా♦నల్పకల్పితకన,త్కమనీయఘనధూప♦గంధపేటి
బహువిధజంతుసం♦బంధపరస్పరా, తనుసంగకక్రియా♦స్థానభూమి
యుస్మత్తరూపవ♦యోవిశేషోద్ధూత, నాదమంజులతాక♦నద్గృహాళి
గీ. నర్మదాస్పదమగు పాంగ♦నావినోద, గీతలోలభుజంగసం♦కీర్ణమగుచు
వేశ్యవాటికపరితివోల్పు♦వెలసినట్టి, కాన వీక్షించె ధారుణీ♦కాంతుఁ డెలమి.1626
పట్చక్రవర్తిచరిత్రము, ఆ 2 పద్య 94.

గీ. కనిమహీశుండుకంటిరే ♦ వనవిలాస, మధికసత్వసమృద్ధిస♦మాశ్రితేందిరి
మానిఖచరావనస్థితి ♦ మదనజనక, మగుచు హరివోలె నిదిచాల♦నబ్రిమొసగె.
నలచరిత్రము, సి. ధ. ఆ 3 పద్య 28.

సీ. కరులు మేఘములుక♦కరకదంబము వాన, కీచకధ్వనులు ఘో♦కీరవములు
చెంచుముద్దియలవే♦సిరులు మెఱుంగులు, మణిఘృణాల్ హరిధను♦ర్మంజురుచులు

చమరికావాలసం♦చలనముల్ పవనముల్, మృదులసాంకవమృగీ♦మదములరద
కపురంబులురవుసిం♦గపుబొబ్బలులుములు, హిమజాలపూరమిం♦పెసఁగువలద

గీ. హరిశఖరదారితోన్మద♦ద్విరదకుంభ, గణితముక్తావళుల్ వడ♦గండ్లగములు
గాఁగవర్షాగమంబుపై♦ఖరిని దనరు, నవ్వనస్థలిదాఁటియ♦త్త్యాశుగతిని. 1628

రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 4 పద్య 7.

సీ. శక్రరంభాపారి♦జాతకైరావత,ఖ్యాతమై నాకలో♦కంబుకరణి
గాలవశాండిల్య♦కౌశికకపిలాది, వాసమై ధాతృని♦వాసమట్లు
వృషకుమారకశివా♦ప్రియశివాపరికలి,తంబయిరజతభూ♦ధరముమాడ్కి
మదనసువర్ణక♦మాధవలక్ష్మీస,నాథమైవైకుంఠ ♦ నగరిగరిమ

గీ. సంతతానందనాగేంద్ర♦సహిత మగుచు, విలసితంబగు నలరసా♦తలముపోల్కి
నెసఁగు నక్కాననంబుమ♦హితలేశ,కుంజరునకాత్మఁబ్రమదంబుఁ♦గూర్చెనపుడు.

రసికజనమనోభిరామము, ఆ 1 పద్య 100.

సీ. హారీతశుకశారి♦కారవాక్రాంతంబు, పరభృతకూజిత ♦ భ్రాజితంబు
సరసగానకళాని♦ శభ్రమద్భ్రమరంబు, ప్రమదనృత్యన్మత్త♦బర్హిణంబు
నికటసరోహంస♦నిస్వనాకీర్ణంబు, సాంద్రపుష్పపరాగ ♦ సంకులంబు
ఫలభారకుసుమస్త ♦ బకలసద్భూజంబు, మృదులమరందఝ♦రీపరీత

గీ. మతితరామోదమేదురా♦త్యంతశీత, లానిలకిశోరవారస♦మాదృతంబు
నైనయక్కాననంబుభూ♦జానికప్పుడు, మోదమునఁగూర్చెగడితంపు ♦ సేదఁదీర్చి.

సర్వపురమాహాత్మ్యము, ఆ 2 పద్య 32.

సీ. పాగ్రద్రితటభాగ♦భాగహారవరాగ, రాగదూతఘనాఘ♦నాగకులము
దారితాభ్రశతౌర♦తౌరదంష్ట్రిచార, చారయూథగ్యూఢదార♦దారకంబు
మాలూరహింతాల♦తాలతూలరసాల, సాలకేసరసాల ♦ సాలయుతము
శబరయోషాచండ♦చండరుక్కరకాండ, కాండఖండితగండ ♦ గండకంబు

గీ. పిండితాజాండగండభే♦రుండనినద, సంశ్రవణమాత్రవిత్రస్త ♦ శరభసరభ
సాగమనదర్శనోద్భ్రాంత♦హరివరేణ్య,మవుమహారణ్యమొకటిరా♦ఘవుఁడుగనియె.

ఉత్తరరామాయణము, ఆ 7 పద్య 221.

సీ. ఘననిషాదస్వనం♦బెనయబోధిద్రుమ,చ్ఛదములుగబళించు♦మదగజములు
నటలుపైఁగ్రమ్మను♦ద్భటవృత్తిచంగున, నవనికిదాఁటుసిం♦హవ్రజంబు
సెలవులఁబ్రోవులై♦వలనొప్పనురుగులు, గ్రక్కెడుఘనభల్లు♦కప్రతతులు
శృంగసంఘట్టన♦న్నిఖిలరాజంబుల, నరిమిగోరాడువా♦హద్విపములు

గీ. చటులగరళజ్వాలనఘన♦జ్వాలలోలయు, చందనద్రుమకోటర♦స్థలులఁగ్రమ్మ
ఫణిగణంబుల ఫూత్కృతో♦ద్భటులుఁగలిగి,ప్రబలునక్కాననముఖల♦భరితమగుచు.
సీ. మల్లికార్జునఘన♦మహిమంబునఁ జెలంగి, శుకవాక్యరచనచే♦శోభితమయి
గంధర్వరాజసం♦కలితమై ప్రభఁజెంది, పుండరీకప్రాప్తిఁ ♦ బొలుపుమీఱి
గాలవశాండిల్య ♦ కౌశికయుక్తమై, నీలకంఠస్ఫూర్తి ♦ నివ్వటిల్లి
యైరావతస్థాన♦మనఁగఁ బ్రకాశించి, హరిబలిమిళితమై ♦ ధరణిమించి
గీ. శ్రీగిరియుభాగవతమును♦శ్రీదుపురము, నగ్నిదిశయమునిపదంబు♦హరుఁడుదివియు
ద్వారకయుననియెన్నఁగా♦వరుసతోఁడఁ,దోరముగనుండునచటికాం♦తారవనము.
కవిచకోరచంద్రోదయము, ఆ 2.

ఆటవికులు.

మ. అగరుస్మారుహకాష్ఠఖండముల స♦ర్వాంగంబులం జేసి మై
మృగనాభిన్మసిఁబూసి చామరము ధ♦మ్మిల్లంబుగాఁజుట్టి యే
నుఁగుకుంభమ్ములలోనిముత్యములఁ గ♦న్గ్రుడ్లుల్వినిర్మించి భి
ల్లగజేంద్రు ల్వెలబొమ్మలందవిడచే♦లం జేయుదుర్గాపుగన్. 1634
క. ఏనుఁగులతలలు కొమ్ములతో నారబములకుదృష్టి ♦ దోపమువాయం
గా నెత్తుదు రెఱుకులు తమ,చేనికి బసరంబుతెలల ♦ చెలువం బెసఁగన్. 1635
క. కొండలలోఁజేసిన తమ, పండినచేలకు వరాహ♦పంక్తులు చొరరా
కుండం దెల్లనిచామర, ఖండంబులు ప్రోఁగుదాళ్ళఁ♦గట్టుదు రెఱుకుల్. 1636
కాళహస్తిమాహాత్మ్యము, ఆ 3 పద్య 7, 8, 9.
సీ. చిలుకంపపొదికిఁ దా♦ర్చిన నెమ్మిపురిజల్లి,చేనెక్కుడిన చేగ♦సెలనువిల్లు
గట్టిగాదట్టిగాఁ ♦ గట్టినపులితోలుఁ, గుడినంకదోఁపిన ♦ కుఱుచపిడెముఁ
జేరెదఁజేర్చిన ♦ పికిలిపూవులచేరుఁ, గుడిసందిగురిగింజ ♦ కట్టుదండ
జుంజుఱుసికమీఁదఁ♦జుట్టినతలముళ్లు, దట్టిలోపలనణ♦పెట్టుచుట్ట
గీ. కోరమీసలు ఖండిగ్రుడ్లు♦గునుకుసడుపు, బెదరుఁజూపులుఁగతిమేనఁ♦గదురుకంపు
పలుదయోరచ్ఛులునుగల్గి♦పచ్చెసెఱుకు,పాళెగాఁడొక్కఁడాచంద్ర♦భానుకడకు.
చంద్రభానుచరిత్రము, ఆ 2 పద్య 2.

సీ. గొఱకయీఁటెలు మేటి ♦ కఱకునారసములు, వంకకత్తులు పెద ♦ పంకవిండ్లు
నమసెత్తి సికలుగీ♦ర్వాణంబులెకువారు, మెట్టెలుకొ్రివ్వాడి ♦ మెఱుఁగునుసెలు
కావిలాఁగులు సిలి♦కానెలు వాగురుల్, గుజ్జుకస్తులు వల్ల♦గొంగడీలు
నలుపుమీఱినకారు♦ములుచయొడస్థ జుం,జురగడ్డములు బలు♦కుఱుచదుప్రిస్స
గీ. వలుపసాఱకాయదిప్పలు ♦ తులసిపేస్క, గండ్రిగొడ్డండ్లుచిక్కుము♦ల్దండికోఱ
మీసముల్గగ్రికొండలు ♦ మృగయులెదుటఁ, జేరిపొడఁగనిమిగులజో♦హారులొనఁగి.

రసికజనమనోభిరామము, ఆ 1 పద్య 83.


సీ. కోగ్రిధరసంబుపే♦రుగుణానవీనిలోఁ, గాఱెనాజేవ్రురు ♦ కన్నులమర
నానసంబునవేగ్రిలు ♦ నఘువంశగుల్మంపు, మూలమ్ము లన గడ్డ♦ములు జెలంగ
హాత్యలనెస్నెన్ని ♦ యనిగీచినవితాన, ముండ్లజీరలు దేహ♦మున జెలంగఁ
బల్కుటంగనఁ దమ♦వల్లెనేనిలనీని, పాచిదేఱినకప్పు ♦ పండ్లతోడఁ
గీ. బందిబల్లెలుతలయుంట ♦ పాటికొయ్య, లలసితడవిండ్లు గోటితో♦నంపపొదులు
నీలిదట్లును జెక్కిన ♦ నిడుదనూరు, నడర నగభిల్లులొకకొండ♦ఱరుగుదెంచి. 1639

పార్వతీపరిణయము, ఆ 6.

ఉ. క్రొవ్వుమెఱుంగుగబ్బొలయు ♦ గుజ్జగుమేనులతోడ నోరఁగా
దువ్విసిగల్ తలల్ ముడిచి ♦ దొడ్డగు నిత్తడిపోగులం జెవుల్
గవ్వలపేరులన్ నుదురు♦గప్పఁగ వంకరబొట్టుదిద్ది పై
గువ్వల వన్నెచేలమిడి ♦ కొందఱు చెంచులు వచ్చి ముందటన్. 1640

చిత్రసీమ, షళ 3 పద్య 78.

ఆటవికస్త్రీలు.



సీ. స్తబ్ధరోమవిషాణ♦లబ్ధమౌక్తికములఁ, బాటింపుదురు రేఁగు♦పండ్లపాటి
ముక్తకంచుకమస్త ♦ ముక్తాఫలంబుల, మందలింతురు కురు♦విందలట్లు
సమదసామజకుంభ♦జములైన ముత్తియం,బులఁజాతు రుసిరికా♦యలవిధమున
వేణుజాతములైన ♦ యాణిపూసలనెంతు, రూడుగపండ్లకు ♦ నీడుగాఁగ
గీ. గంధసారాగురుద్రుమ♦కాష్ఠఖండ, చయము దమయింటివంటక♦ట్టియలుగాఁగఁ
జేయుదురు కాపురంబులు ♦ సేయునపుడు, చెంచెతలు చెంచులనుగూడి♦చిత్రలీల.

ఉ. సంకుమదంబునుం బునుఁగుఁ♦జాఁదును గస్తురియుం ఘటంబులం
బంకముఁ జేసి యిండ్లలికి ♦ ప్రత్యహము న్వలివైవ మార్గకూ
లంకష గోమయప్రితతు♦లం బురిడించుచునుండు గుప్పలై
యింకఁ దదీయభూతినిద♦మిత్థమటంచు నుతింప శక్యమే. 1641

సీ. పట్టుచీరలఁగట్ట ♦ భాగ్యంబు గల్గియుఁ, బారుటాకులఁగట్ట ♦ భార మనరు
రాజాన్నభోజన ♦ ప్రాభవశ్రీగల్గి,యును వన్యధాన్యంబు ♦ నొల్ల మనరు
మాణిక్యభూషణ♦మాజంబుగల్గియు, నెఱ్ఱనికురువింద♦లేటి కనరు
మంచిమెచ్చులతూఁగు ♦ మంచముల్గల్గియుఁ, జాలుఁబూఁదీగ యుఁ♦య్యాల లనరు
గీ. ఎంతసంపదగల్గియు ♦ నెట్టివారుఁ, దమకులాగతధర్మక♦ర్మములు విడువఁ
జాల రటుగానఁ దత్పురీ♦శబరసతులు, మహిమగలిగియు మానరు♦సహజవృత్తి.

సీ. కలికుజాంజాలు వెండ్రు♦కలకొప్పు గాఢత,రంబుగా నెమలిపిం♦ఛంబుఁ జుట్టి
తట్టుపున్గునవస్త్రె♦ పెట్టినట్టిలలాట, పట్టికజేగురు♦బొట్టు వెట్టి
కురువిందపేర్లకుం♦దెరవీనిపాలింట్లఁ, బారుటాకులుసూర్చి ♦ పైఁటఁదీర్చి
జమలిదొడ్డాణంబు♦సందున నిఱియంగ, బర్హాంబరముఁగటిఁ ♦ బదిలపఱిచి
గీ. వీఁకఁగలకుఱుగనుపుల ♦ వెదురువింటఁ, జాఁగిపురిఁదాల్చి నారిగా♦సంతరించి
గసికకోలలుగొనిభిల్ల♦బిసరుహాక్షు, లడవిఁదిరుగుదు రాత్మనా♦యకులఁగూడి. 1643

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 3 పద్య 4, 5, 6, 15.

చ. కుదురుగజంగసాఁచి చను♦గుబ్బలుమీటుగఁ బాఱుటాకుఁబ
య్యెదపొదలంగనెన్నడుమ♦కింత చెమర్పఁగ మేచకాళి నే
ర్పుదొరలఁ బాడిచందనపు♦రోలున నేనుఁగుగొమ్ము రోకటన్
బిడిదిలెడుకొప్పుతో వెదురు ♦ బియ్యముదుప్పునిజప్రియాంగనన్. 1644

వాల్మీకిచరిత్రము, ఆ 2.

ఆటవికవస్తువులు.



సీ. నివ్వరిపాలు తే♦నియపాలపండులు, కారెనుములపెర్గు ♦ చాఱపప్పు
పునుఁగుచట్టంబులు ♦ పునుఁగుకఱ్ఱజవాజి, కమ్మకస్తురిపచ్చ♦కప్పురంబు

యేకలంబులకోఱ ♦ లేనుంగుకొమ్ములు, పురుదుజింకలు పెను ♦ పులులగోళ్ళు
వారిచయీకలు నెమ్మి ♦ పురిజొంపములు తెల్ల, సవరముల్ జల్లులు ♦ జాగిలములు
గీ. ఓకిలిపిట్టలు డేగలు ♦ బెట్టుదుతలు, పట్టుజిట్టలు ఫణిఫణా ♦ భద్రకుంభి
కుంభపరదంష్ట్రిదంష్ట్రికా ♦ కోటిగళిత, కలితముక్తాఫలంబులు ♦ కానుకఁ జేసి. 1645

శుకసప్తతి, ఆ 1.

సీ. అట్టులవీరభ ♦ టావలుల్ దనివోక, వేడుక లెసమీఱ ♦ వేఁటలాడి
కరిదంతములునగ ♦ స్తూరిపిసియల్ పంది, కొమ్ము ముత్తియములు ♦ నెమ్మికుత్తు
కలు పున్గుఁబిల్లులు ♦ పునుఁజామరంబులు, పులిగోళ్లు మేటిరా ♦ చిలుకపిల్ల
లింపగుమంచిగం ♦ ధంపుఁదున్కలు పచ్చ, కప్రంపుపలుకులు ♦ గందవొడులు
గీ. చక్కెరల్ దియ్యతేనెలు ♦ చాఱపప్పు, లోనుగల మేలివస్తువుల్ ♦ పూని తెచ్చి
హెచ్చి మెచ్చులు గాధరి ♦ త్రీశ్వరునకు, నర్పణ మొనర్చిరెంతయు ♦ నేర్పుమీఱ.

కవిచకోరచంద్రోదయము, ఆ 2.

ఆటవికపల్లి.

———:0:———

సీ. అలరుకస్తూరితీనె ♦ లలికి వాకిళ్ళు చెం, తలవైచిపోయిన ♦ తట్టుపునుఁగు
గోడలు పూయంగ ♦ గుమ్మిగందంబున, మేదించినట్టిజ ♦ వ్వాదియడును
నాడాడసరిబేను ♦ లాడిపోవిడిచిన, మూదురువెదుళ్ళలో ♦ ముత్తియములు
బలుపులేనికకొమ్ము ♦ టలవలపైఁద్రోవఁ, దవిలించికట్టిన ♦ సవరములును
గీ. వంటకట్టెలకని తెచ్చి ♦ వాములిడిన, యగరుమ్రాఁకులపైనిండ ♦ వాఱఁబెట్టు
కప్పురంపుటనంటులు ♦ గలిగి మెఱయు, నెలుకుపల్లియలోకకొన్ని ♦ యెదుటఁగాంచి.

యయాతిచరిత్రము, ఆ 1.

సీ. తోరణంబులుగ వీ ♦ ఘులనారఁగట్టిన, యుప్పుఁగండలకునొం ♦ డొండదినుగు
పులుగుల లెక్కగా ♦ ద్దులఁజాల నెగసెదు, పసరంపుఁబొలకంపు ♦ మునురుకొనఁగఁ
బసివట్టినలుగడఁ ♦ బఱచిన మెకముల, పచ్చితోళ్ళనుబండ్లఁ ♦ గుచ్చిపెటుకు
బలుజాగిలంబుల ♦ ఘాఘారవంబులఁ, గొంకిపంకములోన ♦ ఘుర్ఘురించి

గీ. పరువులిడుసూరెఁబందుల ♦ మునికిగవ్వలు, చేఁపలట్టెలఁగదరుతోఁ ♦ జెనసిచుట్టఁ
గూఁతవెట్టినజనులవా ♦ కొలుపఁజేయ, భయముఁగొల్పెడునొకబోయ ♦ పల్లెఁగాంచి.

వాల్మీకిచరిత్రము, ఆ 2.

సీ. పొసఁగఁగొప్పులవాస ♦ పోయంగ మిగిలిన, దంతంపువండల ♦ దొంతరలును
దఁచకొత్తుగుప్పి నేఁ ♦ తలు నేసివిడిసిన, జల్లులవాముల ♦ మొల్లములును
గుమ్మి ముద్దలుచేసి ♦ గోడలవేయంగ, సున్నకస్తురిగొప్ప ♦ తిన్నియలును
జిగివారసున్నము ♦ ల్చేసిడించినకొమ్మ, ముత్యాలప్రోవుల ♦ మొత్తములును
గీ. జలికినెగడులువేయంగ ♦ నిలిచినట్టి, మంచిగంధంపు మ్రాఁకులఁ ♦ మంచెలగరు
మ్రాఁకుమంచెలుగలిగివి ♦ స్మయముగొలుపు, చెంచుపల్లియలొకకొన్ని ♦ గాంచెనృపతి.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 2 పద్య 85.

తపోవనము.

—:0:—

సీ. శ్రవణసుఖంబుగా ♦ సామగానంబులు, సదివెడు శుకముల ♦ చదువుదగిలి
కదలకవినుచుండు ♦ కరులును గరికర, శీతలచ్ఛాయఁద ♦ చ్ఛీకరాంబు
కణములుచల్లని ♦ గాఢాప్తపడివానిఁ, జెందిసుఖంబున్న ♦ సింహములును
భూసురప్రవరులు ♦ భూతబలుల్దెచ్చి, పెట్టు నీవారాన్న ♦ పిండతతులు
గీ. గడఁగిభక్షింపనొక్కటఁ ♦ గలసియాడుచున్న యెలుకలుబిల్లులు ♦ నొందుసహజ
వైరివర్గంబులయు సహ ♦ వాసమపుడు, సూచి మునిశక్తి కెంతయుఁ ♦ జోద్యమంది.

భారతము, ఆది. ఆ 4 పద్య 23.

సీ. ఆవులునాకఁగ ♦ న్నరమోడ్చు పులులును, బాలుల చన్గుడువంగ ♦ బోవు లేళ్ళు
లేళ్ళపెల్లాట రం ♦ జిల్లెడుహరులును, హరులుగోళ్ళనుగోఁక ♦ నలరుకరులు
కరులకటాళినై ♦ ఖరినాడు పాములు, పాముల లాలించు ♦ బభ్రుతతులు
బభ్రుతతులపక్కఁ ♦ బాయనియెలుకలు, నెలుకలఁబెంచుపి ♦ ల్లులునుగలిగి
గీ. యపుడు వెలుఁగొనరించె నా ♦ యంగనలకు, గీరభాషితపోషితా ♦ ఖిలతపస్వి
పటలతారకబ్రహ్మ ♦ భావనంబు, భాషితశుభావనంబు త ♦ పోవనంబు. 1651

కళాపూర్ణోదయము, ఆ 3 పద్య 10.

సీ. వల్లకీవలమాన ♦ ఝల్లకీఝుంకార, వల్లకీకలనాద ♦ జేల్లితంబు
పరకుహూకంఠీర ♦ వస్ఫారకంఠీర, పత్త్రస్థపక్షిశోభ ♦ వలయితంబు
శుకశారికాలాప ♦ సుకుచిరఖ్రీతితర్కు, మూలవచోయుక్తి ♦ ముఖరితంబు
శింజానమంజీర ♦ మంజుగుంజితహంస, సారసోత్సుకసార ♦ సారసంబు
గీ. హాత్రిజ్యమంత్రిస్వరయుతదీ♦ప్రాజ్యహోమ, ధూమధూసరకేసర♦ద్రుమవిభాగ
మాహుతీరితశిఖిశిఖా♦వ్యాకులంబు, నైన యాశ్రమమండల ♦ మదిపవర్చె. 1652
భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 1625.

సీ. నాచంయమోత్సంగ ♦ వత్సలసారంగ, మురుచషాలస్థూల ♦ యూపశతము
ప్రాగ్వంశబంధుర ♦ బహుగంధసామ్నాయ్య,మాగ్నీధ్రముఖ్యర్త్వి♦గాశ్రయంబు
నుత్రాముసఖయాయ♦జూకసామాజికం,బాతిథేయమయోట ♦ జాజిరంబు
పటుధవిత్రిపవిత్రి♦పవనోజ్జ్వలత్రేత, మఘుమర్షణజ్ఞశౌ♦కాంచితంబు
గీ. సంతతబ్రహ్మవర్చస♦స్నాతకంబు, పరమయోగినిరాకృత ♦ పాతకంబు
హాస్తికైతిహ్యసహ్యపం♦చాననంబు, బదరికాకాననంబుచూ♦పట్టెనెదుర. 1653

సీ. పవనవేగవిశీర్ణ♦పాదపాగ్రింబుల, జడియకుండఁగఁబట్టు ♦ సామజములు
పూజార్థనియమిత ♦ పుష్పవాటికలపై, మధుకరంబులఁజోపు♦మర్కటములు
నవభృథస్నానప♦ర్యంతనిర్మలతకై, కాసారములఁగాచు ♦ కాసరములు
నిజనిజోటజభాగ ♦ నీవారసీమలు, సారక కావలీయుండు ♦ సూకరములు
ఆ. గళిగి కంసవైరి ♦ కన్నులపండువై, చెలువుమిగిలెఁ బూర్ణ♦కలశవిగళ
దంలవాలవారి ♦ హారితస్మనిదారి, కాశ్రమంబుబదరి ♦ కాశ్రమంబు. 1654
ఉత్తరహరివంశము, ఆ 2 పద్య 108, 109.

ఉ. సమ్మదలీలతోఁజదువు♦సామము లేదును గండుఁగోయిలల్
తుమ్మెదలాలపించుఁబరి♦తోషమునంబ్రిణవాక్షరంబులన్
సమ్మతిఁ బ్రస్తవించు శుక♦శారికలాగమభాషితంబులన్
నెమ్మదిఁజెప్పశాస్త్రములు ♦ నీలగళంబులుతద్వనంబునన్. 1655
హరవిలాసము, ఆ 5 పద్య 31.

సీ. కదలుపాదపములు ♦ కల్లోలములు గాఁగ, విరులమంజరులు పె♦న్నురువు గాఁగ
హోమధూమంబులు♦జీమూతములు గాఁగ, ధవళాక్షతములు ము♦త్యములు గాఁగ
దేవపూజావిత♦ర్దికలుదీవులు గాఁగ, గ్రితుహవ్యవాహమా♦ర్వంబు గాఁగఁ
బర్ణశాలలుగూఢ♦పర్వతంబులు గాఁగఁ, జదువులు సహజఘో♦షములు గాఁగ

గీ. తూలఁబట్టినసీర్కాఖి♦ధోవతులు ప్రవాళలతికలు గాఁగ గై♦వల్యలక్ష్మి
పుట్టినిల్లై సుధాంభోధి♦పోలెనిత్య, మహిమములమించుపుణ్యాశ్ర♦మంబుఁగనియె.

వరాహపురాణము, నం. మ. ఆ 4 పద్య 90.

సీ. ఉచ్చరించు మయూర ♦ ముపనిషద్వాక్యంబు, పారావతంబు శ♦బ్దంబు నొడువు
శారికతర్కశా♦స్త్రంబు వక్కాణించుఁ, గలకంఠములు షడం♦గముల నెఱుఁగు
హంసంబు లుభయమీ♦మాంసలు పరికించు, రాచిల్కశ్రౌతమా♦ర్గములు దెలుపు
నలఘు పురాణార్థ♦ములకుఁజొక్కుఁగురంగి, సామగానము విను ♦ సామజంబు
గీ. ఖంజరీటంబు వైశేషి♦కమువిధించుఁ, గ్రౌంచమిథునంబు యోగ్యవై♦ఖరిభజించుఁ
దరమె కొనియాడ ఘటజన్మ♦తాపసాగ్రి, గణ్యపుణ్యాతమాశ్రియా♦రణ్యభూమి.

రామాభ్యుదయము, ఆ 6 పద్య 113.

సీ. మును లిష్టసల్లాప♦మునసున్నఁ జెంగటఁ, జంచరీకము ఝుంక♦రించవెఱచుఁ
దపసుల పైరంచుఁ♦దలపొలంబునఁబోవు, మెకము నీవరిచేను ♦ మేయ వెఱచు
వ్రితులు కాషాయవ♦స్త్రములారఁగట్టినఁ, బ్లవగపోతము చెట్టు ♦ పాఁకవెఱచు
మానులమణులువో♦దీనసున్న వియంచు, నంచ తామరకాయ ♦ చించవెఱచు
గీ. నేమనఁగవచ్చుఁ గొనియాడ ♦ నెవ్వఁడెఱుఁగు, నజభవాదులకైనన♦త్యద్భుతంబు
బదరికాశ్రమవాస్తవ్య ♦ పారికాంక్షి, వివిధనియమోపచితతపో♦విభవమహిమ.

కకుత్స్థవిజయము, ఆ 1 పద్య 157.

సీ. మొకరి తేఁటులుమూతి ♦ ముట్టవు తేనియల్, శ్రీమధుశాసి క♦ర్పించికాని
కోకిలమ్ములు చివు♦రాకులు గొఱుకవు, శ్రీవనమాలి క♦ర్పించికాని
లేఁబచ్చికల్ గబ♦ళింపవు హరిణముల్, శ్రీనీలమూర్తి క♦ర్పించికాని
ఫలభుజికిృయలకుఁ ♦ జిలువలు దలఁపవు, శ్రీమాధవునకు న♦ర్పించికాని
గీ. యితరజంతువులునుహరి♦మతిఁదలంచి, కాని యేవర్తనములకుఁ ♦ బూనవనిన
నాతపోవనమాహాత్మ్య♦మభినుతింప, నలవియే వేయుమొగంబుల ♦ చిలువకైన. 1659

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 1 పద్య 13.

సీ. చెలఁగిహరేర్నకిం♦చిద్వ్యతిరిక్తమస్తి యటంచుఁబల్కు రా♦చిల్కగములు
పరుసమై వాసుదే♦వస్సర్వమితియని, సతతంబుఁబలవించు ♦ శారికలును
వచనచ నారాయ♦ణోత్పరంమంత్రంబ, నిసరవిమోృయునిం♦దిందిరములు
మోదముతో నమో♦వేదాంతవేదినేయనియొత్తింగించు పి♦కావళియును

గీ. తాపసులు సర్వవేదశా◆స్త్రములు చదువ, నపుడు గవుఘులు పోయిన◆యట్టి సొదలఁ
దీర్చి చదివించునట్టి స◆ద్ద్విజకులంబు, గలిగి విలసిల్లు నప్పుణ్య◆కాననంబు. 1660

చిత్రభారతము, ఆ 1 పద్య 68.

సీ. ఎదురింద్లుపలుసాల◆లెనసి వర్ణించుచుం జాలిన మేలిపక్షి శా◆రికలు కొన్ని
యాగమాంతంబుల◆యంచితయర్థముల్, ప్రకటించు కీరశా◆రికలు కొన్ని
హవిరన్నసంభ్రమ◆ద్ద్విజకోలాహలాంకములైన యాగవా◆టములు కొన్ని
దున్ని విత్తక పుట్టి◆యున్నలఁ వేఁగున, వ్రాలు నివ్వరిపాల◆ చేలు కొన్ని (కొన్ని
గీ. తోఁపులొక కొన్ని తెలినీటి◆దొనలు కొన్ని, కొలఁకులొక కొన్ని పెంపు మ◆పులులు
మొదవులొక కొన్ని చేమంతి◆పొదలు కొన్ని, బెరయఁగఁ దపోవనంబుఁ గ◆ల్పించి యపుడు 1661

కువలయాశ్వచరిత్రము, ఆ 4 పద్య 77.

సీ. మలినత యాగధూ◆మములయందునె కాని, మునిచరిత్రములపై◆ మొనయదెపుడు
రాగంబు వీరవ◆క్త్రములయందునె కాని, ఋషులలోచనముల◆ నెనయదెపుడు
చలనత చలదళ◆దళములందునె కాని, మానిచిత్తములపై◆ మలయదెపుడు
భ్రమణంబు నిత్యకృ◆త్యములయందునె కాని, వ్రతులబుద్ధులయందు◆ వ్రాలదెపుడు
గీ. జాడ్య మింతయు శ్రీగంధ◆సారతరుల, యందె కాని, యతీంద్రులఁ◆ జెందదెపుడు
నౌర యయ్యాశ్రమస్థల◆ మరయ దాని, మహిమ వర్ణింపఁ నలపితా◆మహునివశమె.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 2 పద్య 121.

చ. గురుతరహోమధూమము మె◆గుల్లగఁ గెంజిగురుల్ మొలుంగులై
పరగఁగ నాజ్యమాహుతుల◆ పంక్తులు పుష్పఫలంబులై తగన్
కరటిఘటాదిబృంహితము◆ గర్జగఁ గ్రొవ్విరి తేనెసోనలై
గురియఁగ నొప్పు నవ్వనము◆ క్రొత్తఘనాఘనవేళ యౌననన్. 1663

నాగరఖండము, సంపుట 1 ఆ 1 పద్య 67.

సీ. కర్మసాక్షికి మున్న◆ గాము నిండ్రిలను దెల్పుటదోఁచులు బ్ధకా◆ర్భటరవములు
జవదార్ల గ్రుంకని◆ప్ప డెవత్తురని దెల్పు, నడ్లేఁగు కొలఁకుల◆ కంచపిండు
హరిపదార్చితులు మీ◆కై వత్తురని తెల్పు, గతి సుమంబుల నుభృం◆గములు చేరు
సురముఖ్యులను హవి◆స్సులకు రమ్మని పిల్చు, నడ్లేఁగు దివికి వి◆హంగవిభుడు
గీ. నవ్యదర్భాంకురములకై◆ సంయమీంద్రు, లరుగుదెంచెద రెలుఁగులు◆ గ అప్పుర్కొ జాతుఁ
జనెననఁగ నేఁగు మృగముల◆చ్చటి గిరులకు, విఘులోన ర్పంగ వాసర◆ప్రథమమందు.

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 1.

పర్వతము.

—:0:—

చ. సురవరవాహినీధరుఁడు ♦ శుభ్రశరీరవిభాసి నీలకం
ధరపరిశోభితుండు గుణ♦ధాముఁడు దుంగతనుండు భూధరా
ధిరణుఁ డుమాసమాన్వితుఁడ ♦ పారవిభూతిసమేతుఁడై మహే
శ్వరుఁడును బోలె నొప్పు హిమ♦వంతుఁ డనంతమహత్త్వసంపదన్. 1665

సీ. ఉరుతమఃపటలంబు ♦ నుక్కుపట్టిదియని, నెఱినిగ్గుగొనునింద్ర ♦ నీలరుచులు
పున్నమవెన్నెల♦ప్రోదిపట్టిదియని, కాంతంబులగుశశి♦కాంతరుచులు
వెలుఁగొందు రేయెండ♦వీడుఁబట్టిదియని, రాజితంబగుపద్మ♦రాగరుచులు
క్రొక్కారు మెఱుఁగుల ♦ యిక్కపట్టిదియని, తారముక్తాహార ♦ తరలరుచులు
గీ. ప్రచురమాధవోద్యానంబు ♦ పసిమికెల్ల, నాటపట్టిదియని గరు♦డాండరుచులు
మెచ్చిచూచుచు వేమఱుఁ♦బిచ్చలింతు, రమరకన్యకలతులహి♦మాచలమున. 1666

కుమారసంభవము, నన్నె. ఆ 3 పద్య 247, 261.

మ. చెలువారున్ నవరత్నపాదకటక♦శ్రీచేతగంధర్వమం
గళనాదంబులతోడనొప్పగునభం♦గస్థైర్యవృత్తిన్ మహా
బలులైనంబ్రహసించు భూభరణశో♦భం దాల్చిమిన్నందుచున్
గులశైలంబుల పెంపువిశ్వవిభుతోఁ ♦ గూర్పందగున్ ధీరతన్. 1667

కావ్యాలంకారచూడామణి, ఉల్లాస, 3 పద్య 99.

చ. కదిసితి మంత దంతపరి♦ఖద్విపఖండితదేవదారువున్
మదనవినోదకందళిత ♦ మానసమానసవాసభీరువుం
బ్రదరపదాచ్యుతక్రకచ ♦ పాటితలస్తకదేశచారువున్
ముదితచమూరువున్ ఫలిత♦మాలినమేరువు నా సుమేరువున్. 1668

ఉత్తరహరివంశము, ఆ 2 పద్య 38.

చ. అటసని కాంచె భూమిసురుఁ♦డంబరచుంబిశిరస్సరజ్ఝరీ
పటలముహుర్ముహుర్లుఠద♦భంగతరంగమృదంగనిస్వన
స్ఫుటనటనానురూపపరి♦ఫుల్లకలాపకలాపిజాలముం
గటకచరత్కరేణుకర ♦ కంపితసాలముశీతశైలమున్. 1669

మనుచరిత్రము, ఆ 2 పద్య 3.

సీ. జరఠకచ్ఛపరాజు♦చరమాంగగృహమేధి, భోగివేష్టనరేఖఁ ♦ బొలుచుజాణ
కులములోఁ బరికింపఁ♦గలిగి మించినమేటి, మైనాకుఁ గేరిసిన ♦ మానటీఁడు
తొలువేలుపులవేలు♦పులపనుల్ గొనుజోదు, కదళికాయలలోఁతు ♦ గన్నగబ్బి
సురరాజునకుఁ బాండు♦కరిఁ జేర్చు మగకాఁడు, కల్పకంబులపంట ♦ కమ్మతీఁడు
గీ. కంబుమథితసుధాధౌత♦కటకజాత, చంపకవనప్రకంపనా♦కంపవిసర
దక్షిరముఖరవమధుకర♦ముఖరశిఖర, నందనసమంచితంబగు ♦ మందరంబు. 1670

మనుచరిత్రము, ఆ 5 పద్య 47.

చ. సురగణసేవ్యమజ్జపురి ♦ చుంబితశేఖరముల్లసద్గగం
బరమసితేతరద్యుతివి ♦ భాసురమాశ్రితసర్వమంగళం
బురుచిరభద్రనాగపరి♦పూజితభూరముమై నిజేశ్వరుం
బురహరుఁ బోలుచున్ రజిత♦భూధర మీధరఁ జెప్ప నొప్పగున్. 1671

బసవపురాణము, పి. సో. ఆ 1 పద్య 3.

సీ. మునిమనోమోహన♦ముక్తినటీనాట్య, రంగంబులగుహేమ♦శృంగములును
గనకాబ్జకైరవ♦కల్హారసౌరభో, ద్గారంబులగు జలా♦ధారములును
క్రీడారతిశ్రాంత♦కిన్నరీపరిచిత, స్నేహంబులగుగుహా ♦ గేహములును
గుంజన్మదాలినీ♦మంజులమంజరీ, పుంజంబులగులతా ♦ కుంజములును
గీ. నలరి పెంపొందుఁ బూర్వాప♦రాంబునిధులు, నడుమధరణికిమానదం♦డంబువోలె
దేవతాత్మధరాధీశ♦దివ్యభూష, పుణ్యనిలయంబునీహార♦భూధరంబు. 1672

శకుంతలాపరిణయము, పి. వీ. ఆ 2.

ఉ. హేలమెయి న్మహీరమణుఁ ♦ డెక్కెను నిశ్చలనమ్రదేవతా
సాలముఁ గంధరస్థసుర ♦ చారణదంపతిగానవీచివా
చాలముఁ దుంగశృంగతట♦సక్తమణీపునరుక్తతారకా
జాలముఁ బారిజాతవన ♦ సంస్థితిమూలము హేమశైలమున్. 1673

కవికర్ణరసాయనము, ఆ 2 పద్య 230.

చ. పొలుపగుతారకాప్రసవ ♦ పుంజములన్ సిగఁజుట్టి ధాతురే
ఖల ఘుసృణం బలంది కట♦కంబుల మేఖలల న్వహించి త
జ్జలధరనూత్నచిత్రపట♦సంగతి సానులతోడికూటముల్
గలిగి తనర్చు నగ్గిరి యొ♦కానొక కాముకురేఖ చూపుచున్. 1674

సుదక్షిణాపరిణయము, ఆ 1 పద్య 125.

ఉ. ప్రీతియొనర్ప నగ్గిరి ని♦రీక్షయొనర్ప దరీసరత్ప్రపం
తీతటజాతరూపధర♦ణీరమణీయమణీసమగ్రమై
స్ఫీతసుధాంబుపూరసర♦సీరుహశీకరశీతలానిలా
న్వీతవిహారదేవతరు♦ణీహరిణీకరిణీసమూహమై. 1675

సీ. ఈదాపునీలంబు♦లెల్లఁ దమ్మెదలు గాఁ, గెంపులఁజిగురాకు ♦ గుంపు గాఁగఁ
గ్రిమ్మనమగమాని♦కమ్ములువిరులు గాఁ, జంద్రకాంతములు గు♦చ్ఛములు గాఁగ
నలరుగోమేధికం♦బులు తేనియలు గాఁగ, శృంగముల్ కొమ్మల♦చెలువు గాఁగ
నపగైరికాదిధా♦తువులు పుప్పొడి గాఁగ. గిరిజగంధము పువ్వు♦పరిమళముగఁ
గీ. కిన్నరస్త్రీలపలుకులు♦కీరభాషణములు గా నిచ్ఛభక్త♦జనములకమృత
ఫలము లొసగుచు మహితక♦ల్పకమురీతి, భాసురంబుగనుండు న♦ప్పర్వతంబు.

నాగరఖండము, సంపుట 1. ఆ 1 పద్య 91, 92.

సీ. అలరుఁదీవియలఁజా♦యకమించుకొంగేఁటె, జోటిమ్రోత లొయారి♦పాటగాఁగ
స్థలకంజనీకంజ♦ములగాడ్పుదారిఁదైఁ, బర్హిపుప్పొడిపచ్చ♦పావడలుగఁ
గనకశృంగాగ్రపం♦గతపాండుకాండదా, నీకముల్ నవపుండ♦రీకములుగ
నతిచలచ్ఛదయుక్తి♦నలరురంభాస్తంభ, జాలంబుజయపతా♦కాళిగాఁగ
గీ. భోగవతికావతంసముల్ ♦ పుణ్యతరులు, రాజశార్దూలసంఘముల్ ♦ ప్రాంతవీథిఁ
గొలువఁ బేరోలగంబున్న♦ చెలువుఁబూనె, నీధరాభృద్వరునిఁగంటె♦భూధరేంద్ర.

చంద్రికాపరిణయము, ఆ 2 పద్య 17.

క. గంగోత్తమాంగమై సా, రంగధరంబయి పతంగ♦రాజాస్పదమై
రంగుగ గిరిగనవొప్పెను, గంగాధరుభంగి నీల♦కంఠయుతంబై. 1678

రామచంద్రోపాఖ్యానము, మి. మ. సుందర. ఆ 5.

సీ. తతసరిజ్ఝరచర♦త్సితగరుద్వరగరు, ద్భవమరుత్పదసర♦ద్ద్విజవార
మతిలసద్వదనస♦న్మతిమిషత్ప్రహస, త్ప్రతివసద్రతిహస♦త్సుతనుజాత
మఖిలలద్దరదల♦త్సుభవలత్సుమగల, న్మధుమిలజ్ఝరఫల♦న్మహిజజాల
మమలహృత్ప్రకగహ♦ద్ద్రుమబృహత్కనుమభృ, త్కలుషహృద్ధరణిభృ♦త్కలితసిద్ధ
గీ. మవ్యయానందగాయక♦శ్రావ్యగాన, భవ్యసౌధాగ్రనిర్మిత♦నవ్యకాంతి
దివ్యదింద్రశిలాగార♦దివ్యభీరు, సేవ్యజనమాజగన్నాథ ♦ సీమఁ గాంచి. 1679

సర్వకామదాపరిణయము, ఆ 2. 1

వేఁట.

క. వరుణుఁడుదుస్సయధరణీ, వరునాజ్ఞకువెఱచిమృగని ♦ వారణమునకున్
బరికొలిపి శరస్థులెత్తిన, తెరలనఁ జెరలెత్తి రఖిల♦దిగ్భాగములన్. 1680

క. పీర్లిలనివల లొడ్డిరి షేహ, రాళముగా లోకపాల♦రమణులు మృగయా
శీ[illegible]ఁడేసిన, జాలకజాలములు గలది♦శాఖిత్తులనన్. 1681

వరాహపురాణము, నం॥ మ॥ ఆ 4 పద్య 77, 78.

సీ. ఒకనాఁడు తెరవేఁట♦నుగ్రసత్త్వంబులఁ, బడమిపైఁబడగా[illegible]♦పడవధించి
యొకనారి సారిమే♦మోష్ఠతినుద్ధుర, స్త్సైరోమంబుల ♦ సంహరించి
యొకమరి దీమంబు♦లొడ్డి పాములు దీర్చి, బహువిహంగంబులఁ ♦ బట్టితెచ్చి
యొకవేళ డేగవేఁ♦టకుఁజని యెగఁజోఁపి, నానాండజములప్రా♦ణములు గడపి
గీ. ముంగివేఁ షోఁదువేఁట సి♦వంగివేఁట, యిఱ్ఱివేఁటయు గంటవేఁ♦టెద్దువేఁట
మొదలుగాఁగలవేఁటల♦యదనెఱింగి, తిన్నఁడొక్కొక్కతూకున♦ద్రింపఁబోడఁగె.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 3 పద్య 47.

సీ. ఓపముల్ దర్శింపించి♦యురులొడ్డ నియమించి, యివ్వలవ్వలవల♦లిడఁగఁ[illegible]ంచి
యడుగులెత్తించి చో♦ప్పడ జాడ వేయించి, యాయాయి పెంకిప♦ట్లరయఁజంచి
పోగువారించి గో♦ప్పనఁజోఁపు వెట్టించి, కొండలేఁజిగురాకు♦గూండ్లనించి
యక్కడక్కడఁడోప్రివ♦లరికట్టఁ జెప్పించి, వాకట్టుగట్టించి♦నైపు లెంచి
గీ. యెచ్చరికమించి తెరవేఁట♦యెద్దువేఁట, గంటవేఁటయు మొదలుగాఁ♦గలుగువేఁట
లెన్నిగలవన్నియుఘటించి♦యన్న రేంద్రుఁ, డుగ్రమృగభంజనక్రియో♦ద్యుక్తుఁడయ్యె.

రామాభ్యుదయము, ఆ 2 పద్య 29.

సీ. ఒకచేత నెలుఁగొంట ♦ నొకకొండ గొరియఁగా, నొకఁడు త్రిప్పెదుత్రిప్ప ♦ డో
అపు గొలిపె
నొకచేతఁ బులినొంట ♦ నొకచేత లేడిగా, నొకఁడెత్తునెత్తి కో♦లాఅపునిలిపె
నొకచేతసలుగొంట ♦ నొకదుప్పికొదమగా, నొక్కఁడుఁచూఁచినయూఁపు♦లుప్పతిల్లె
నొకచేతఁ బోతొంట♦నొకమన్నుఁబెంటిగా, నొక్కఁడాగ్నిసమాల♦లొప్పిచెల్లె
ఆ. నొకఁడు నొకటఁ దెగక♦యొకటికిఁ దెగకొక్కఁ, [illegible]♦కొకఁడచాలి
వలలఁగలమెకాల♦వలకేలుడాకేలు, బిరుదుగిరుమఁ బంచి♦పెట్టుకొనఁగ. 1684

కకుత్స్థవిజయము, ఆ 4 పద్య 93.

సీ. సారంగదానముల్ ♦ సలుపుధీరుఁడుగాన, సారంగదానముల్ ♦ చాల సలిపె
హరిదానముసృజించు ♦ హరివంశమణిగాన, హరిదానగతులసం♦ఖ్యలుసృజించె
ఖడ్గదానమొనర్చు ♦ ఘనపుణ్యనిధిగాన, ఖడ్గదానము లనే♦కము లొనర్చె
భూదారదానమిం♦పుగఁ జేయుపతిగాన, భూదారదానము ♦ ల్బారిచేసె
గీ. నిజపురోహిత సంకల్ప ♦ నీతివెలయ, సాంగములుగాద్విజాళి యు♦ప్పాంగనృపతి
వేఁటలోపలధర్మంబు♦విడువఁ డయ్యె, క్షత్రియుఁడుగావనిజకులా♦చారమరసి.
ఆ. భల్లములనుబూని ♦ భల్లముల నణంచె, ఖడ్గముల హరించె ♦ ఖడ్గములను
బోరిలోని తెఱఁగె ♦ పొసఁగించె వేఁటలోఁ, బ్రభువుధర్మయుద్ధ♦పరుఁడుగాన.
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 2 పద్య 104, 105.

చ. బలువిలుకాండ్రు మెచ్చ నర♦పాలుఁడు డేసిన యాశుగం బన
ర్గళమదనాగకేసరిని♦గాడి రసాస్థలిఁదూఱఁబాఱెనా
వలఁ దనపేరుఁదాలిచిన ♦ వాయువుఁగ్రోలుటయొల్లుభోగిరా
ట్కులమని నాగలోకమున♦కున్ బగదీర్పఁగఁబోవుకైవడిన్. 1687
సారంగధరచరిత్రము, చే. వేం. ఆ 1 పద్య 97.

గీ. హరియవిశ్వాసమునుభవ్య♦తరులవంచ,నయిమధుపమైత్రిగలిగిసాం♦ద్రతరమదము
కలిమిమేనులెఱుంగని ♦ కరటులనువ,ధించెఁ బతి యది రాజవృత్తియ తలంప.
శకుంతలాపరిణయము, పె. నా. ఆ 1 పద్య 135.

సీ. పాఱుచు వీరముల్ ♦దూఱుచు నొండొరున్, జీఱుచు మగటిమి♦నీల్గువారు
దాఁటుచు నొరుని క♦ల్గెఁటుచు కూనల, మాటుచు జింకల ♦ మీటువారుఁ
ద్రుంచుచు బలులమై ♦ నొంచుచు నొర్వరలు, జించుచు పెంపున♦మించువారు
వేయుచుం జెలిగ్రొవ్వ ♦ గోయుచు నేపులం,దూయుచునురముగాఁ♦జేయువారు
గీ. సింగములడుంగమత్తమా♦తంగములకు, రంగములభల్లుకంబుల♦నంగములను
నిసితసాయకజాలము♦ల్నించిత్రుంచు, వారునై వేఁటసల్పిరి♦వీరభటులు. 1689
కవిచకోరచంద్రోదయము, ఆ 2.

గీ. జివురుగండెలు నురులను♦దవులఁజేసి, పక్షిజాతస్వరమ్ములఁ ♦ బలికిపలికి
చేరవచ్చెడిపులుఁగుల♦జెలఁగిపట్టి, చిక్కములఁబెట్టిరొకకొంద♦ఱక్కజముగ. 1690
గీ. గుంజుపిట్టలుకాఁజుపు♦ల్గులును డేగ, పక్కితుటుములుపూరేండ్లఁ ♦ బట్టి నైజ
పద్ధతులవేఁటలాడించి ♦ పలుతెఱఁగుల, నోలి మైఁ బట్టుకొనిరి ని♦షాదోద్భవముల.
శకుంతలాపరిణయము, ఫ. వేం. ఆ 1.

శా. చెంతన్నిల్చినపట్వహారియినను ని♦శ్చేష్టంబునైనవ్వడిన్
గ్రొంతుల్గొట్టినదృష్టికన్నమును ల♦క్ష్యంబుఁ జూపూ విభాసన
[illegible] ♦వ్యాసక్తముం జూచి క
[illegible] ♦ [illegible] బసన్. 1892

శంతనూపాఖ్యానము, ఆ 1 పద్య 53.

వేటకాండము.

సీ. విండ్లుగోలలను జ♦ద్దాండ్లుబళ్ళెములు కే,లనుబూని మొనలుగాఁ♦జనెడివారు
గదులుచేకత్తులు ♦ గండ్రగొడ్డండ్లు స,య్యానఁబూని యెడలేక ♦ యరుగువారు
చిక్కములు వ్రేలఁను ♦ జివురుగండెలు నురుల్, బోనులుగొనివడి ♦ బోవువారు
కాఁజుపిట్టలుజలా♦గండెలు పూరేండ్లు, డేగలు గైకొని ♦ యేఁగువారు
గీ. పటకుటీరంబులకు రుచి♦పాకములకు, పలయువస్తువులెల్లఁ గొ♦పడవలఁబండ్ల
నెడ్లతలమోపులనుపీఁక♦నెత్తి యొత్తి, మించువేడ్కలవడినడి♦పించువారు. 1893

సీ. తుండముల్పట్టివే♦దండరాజంబుల, నేనుకకుఁబడఁగ్రోల్తు ♦ మనెడివారు
చెంగునదాఁటి చె♦లంగుసింగములతోఁ,జనె దాఁటిపడఁగూల్తు♦మనెడివారు
పలుతెఱంగుల బెబ్బు♦లులతోఁ బెనఁగికత్తు,లను కుత్తుకలుగోతు ♦ మనెడివారు
శరములేఁటికి ధను♦ష్టంకారముల వరా,హములు గూలఁగఁజేతు ♦ మనెడివారు
గీ. లేస్పతోడేస్ప మతియుఁ గుం♦డేళ్ళసంగ, నెంత పదములరా వ్రునఁ♦గంతుగొనుచ
టంచుఁ బలికెడువారలు ♦ నగుచుఁబెక్కు,నరులు కొందఱు నడిచిరి ♦ వరుస మెఱసి.

శకుంతలాపరిణయము, ఫ. వేం. ఆ 1.

సీ. గాలిబం టెగుఁబోతు♦కాటరి పసిగాఁడు,నను జాగిలములతో ♦ నరుగువారు
దీముపెంట్లదనులు♦దీర్చినడేగలు, వడిఁబట్టుకొనిపర్వ ♦ లిడెడువారు
వివిధవివధములు ♦ వేషపుప్టికలును, బడిబడిఁ బట్టుచుఁ ♦ బోవువారు
„ „ „ „

గీ. రండు రండనువారలు ♦ రాజునెదుటఁ, బదుఁడుపదుఁడనువారలు ♦ గడియువారు
గృహము వెల్వడువారలు ♦ గేరలువారు, నగుచు నడచిరి వేగమ♦య్యాధిపుభటులు.
శంతనూపాఖ్యానము, ఆ 1 పద్య 42.

సీ. డాసియేనుఁగులతొం♦డము మీఁదనుండియు, వ్యాలలూఁగనీ చిన్ని♦యొలుకవాడు
లేఁడీగఁ బులికిఁ గ♦ళ్ళెముఁ బెట్టి వయ్యాళి, దోలుఁ గాఱడవి నీ♦దుండగీడు
కరిఁ జంపిపోవు సిం♦గము వెంటఁ జని గోళ్ళ, ముత్యముల్ దెచ్చు నీ♦ముగుదశిశువు
గండభేరుండంబు ♦ రెండుతలల్ రెండు, చేతులనించు నీ ♦ చిన్నివాఁడు
గీ. వేఁడుకలఁ జేరియారకాల♦వీడఁదన్ను, నడవిపందుల కోఱ లీ♦పడుచువాఁడు
తక్కునెలుఁగులగిలుగుల ♦ లెక్కసేయ, నేఁటికిఁక నీవె చూచెదు♦వేఁటలందు. 1696
ఉత్తరరామాయణము, ఆ 7 పద్య 39.

వేఁటసాధనములు.

ద్విపద. బోనులు నురులును♦బులులుఁ బందులును, కుక్కలు ముంగులు♦కుందేటివలలు
చిక్కంబులును తెర♦చీరలు జింక, లెద్దు లిఱ్ఱులు బడి♦యేనుఁగుల్ పెద్ద
గిద్దులు డేగలు♦గేరిజంబులును, మున్నైనసన్నాహ♦ముల్ వెంటరాఁగ. 1697
పరిభులింగలీల, పి. సో. గతి. 20.

సీ. పలలకోవళ్లు చి♦వ్వంగులబండులు, తిరుచుట్టుబోంగుకా♦లురులు చీరె
తెరలునుగ్గంబులు♦దీమము ల్మారము, ల్మైకదారికత్తులు ♦ మొకముబోను
లాటపైనగోడ్డండ్లు♦మెఱుఁగుఁబళ్ళెంబులు, తిట్టగొమ్ములు పులి♦చెట్టుమందు
బలువింట్లఁ బొట్టగో♦లలు తోలుమోకులు, గోరకత్తెళుమ్ములు ♦ కరకణీలు
గీ. సాదిగా వేఁటలకుయోగ్య♦మైతనర్చు, సాధనంబులు సవరించి ♦ సరభసమున
నాటవికసైన్యమే తెంచి ♦ యధిపుఁ గాంచి, దండములు పెట్టి నిలిచె ప్ర♦తాపములర.
రుక్మాంగదచరిత్రము, ఆ 3 పద్య 70.

సీ. పంకులుగుదియలు ♦ వలత్రాళ్ళు మోకులు, బిసలు మాఱమ్ములు♦పెద్దవిండ్లు
కుచ్చుకత్తులగుదుల్ ♦ బలుతుపాకులు నెద్దు, లేనుంగులు సివంగు ♦ లిఱ్ఱిపోతు

పసుపుకుంపటులు లాకుచ♦పడికలు పోర్కుగ్రాహ్యాఁడిగొడ్డండ్లు మ♦వ్వాంపుటురులు
వాఁడిగుప్పలు వెరాటు♦ ..కలుపోటులుఁ,జాలఁ జుక్కములు నురు♦ల్జాగిలములు
గీ. జనరంగరంగెలు గాలిప్రఁ ♦ జవ్వసెపుము. బాసిసును సాధనంబులు ♦ నలంకరించు
గొనివాహావాటికవల్లపోఁ♦పనుఁగుపెన్నఁగొనసిననసమయముప్పర్రెగా♦కాంతునలుత.
పటసప్తతి, ఆ 1.

వేఁటకుక్కలు.

—:0:—

మ. పెగుపట్టెక్కనురించి వేఁటకు భటుల్ ♦ పేర్వేర నంకించి ము
గ్గురుగఁటిల్వన్ మురియున్ బయల్ పసిగొనున్ ♦ దూఁటున్ దెసల్చిక్కి నీ
లిగి కాల్ప్రిప్ప నెలుంగిడున్ జెపికవల్ ♦ జిక్కించు మైప్రాఁకుఁ బో
ల్పుగడెంగ్కల్పుచుఁబోవు దిన్నములవే♦ల్పుందత్తడుల్ మొత్తమై. 1700
రామాభ్యుదయము, ఆ 2 పద్య 21.

సీ. అలమున్నమెక్కిరిం♦తలవెక్కిరింతలా,డెమరీతి నాలుక♦ల్వ్రేడలఁజాఁచు
నిక్కిగుబ్బపుకౌఁతు ♦ నెక్కసక్కెములాడు, గతివాలివిక్షేప♦కలనఁదాల్చు
దోషరికొంపలసెత్తి♦యడవఁబూనెడుమాడ్కిఁ, బడరిచెవ్వ్వనఁబూర్వ♦పదము లెత్తు
గర్జరంబులసారె♦భర్జించుకైవడి, మొఱుఁగు నాస్ఫోటము గా ♦ మోరలెత్తి
గీ. బలిమికలిమినిజవముసం♦పదను దిట్టి, తనము పెంపున దారుణ♦ధ్వనినిరూఢి
జాగిలంబులుమృగయుల♦చ్చంపుఁబసిఁడి, పట్టెడలఁబట్టివెడలించు♦నట్టియెడను.
సీ. ధర నల్పునకుఁబ్రభు♦త్వంబువచ్చిన మను,ష్యుల వికారపుఁజూడ్కిఁ♦జూచినట్లు
పల్లవుల్ తుదిలేమి♦పడి యింటిచాయరం,మొగిలం జెతల్లులు ♦ మూల్గినట్లు
పరదేశి యతిలోభ♦పరునియింటికిఁబోవఁ, దెగికోఁతివలెనుగ♦ర్జించినట్లు
వంతువాసికిహీన♦వైశ్యులు దమలోన, నేకంబుగాఁ గల♦హించునట్లు (తటెసి
గీ. తెరలియొరుఁడొక్కటెనిరూక్ష♦దృష్టిఁజూచు, గొలగొలనుమూల్గు గర్జించు♦వజీని
కవిసికలహించి ఘాంకృతి♦కలకలముగ, జాగిలమ్ములు రోషభీ♦షణములగుచు. 1702
కవిరాజమనోరంజనము, ఆ 2.

వేఁటకుక్కల పేళ్ళు.

చ. పులియడఁచు బూచిగాఁ డసుర♦పోతులరాజనుమంతిగాఁడు చెం
గలువ సివంగి భైరవుఁడు ♦ గత్తెర సంపఁగి వెండిగుండు మ
ల్లెలగుది వాయువేగి చిటి♦లింగఁడు సాళ్వుఁడు వత్సనాభి యే
కలములమిత్తి గబ్బియనఁ♦గాఁ గలవాని గ్రహించి యుద్ధతిన్. 1703

మనుచరిత్రము, ఆ 4 పద్య 32.

చ. పొలంపరివేఁటమానికము ♦ పోతులరాజు తుపాకిబైరి బె
బ్బులి నుడిగాలి చల్పిడుగు ♦ బోదఁడు నాఁడగు పెక్కునామము
ల్గలిగిన జాగిలంబులను ♦ గావలివాండ్రు పసిండిపేరుఁకపుం
గొలుసులఁబట్టి తెచ్చిరి య♦కుంఠితభౌంకృతు లుల్లసిల్లఁగన్. 1704

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 2 పద్య 62.

వేఁటధర్మములు.

సీ. మృగయుఁ డడు మృగముల♦నోగిఁ బొంచివెనఁ జంపుఁ, గొనకుండేఁ గఁ జంపుఁ ♦ గడఁకఁ జంపు
విముఖంబులైయుండే ♦ వేచంపు మఱిసమ్మ, ఖంబునమరడఁగ ♦ గడఁగిచంపు
వలబోనులాదిగాఁ ♦ బలుయంత్రములఁ జంపు, వడిమీఱుశునకాళి ♦ విడిచిచంపు
మఱియొక్కమృగముతో♦మలసిపోరఁగఁ జంపు, దీపంబునకుఁ జేర్చి♦ తెగువఁ జంపు

గీ. నెన్నిభంగులనయిన మాం♦సేచ్ఛమృగము, నరులు చంపుదు రిల దాన♦దురితమొంద
రఖిలధర్మార్థకోవిదు♦లైనరాజ, వరులు మృగయాభిరతులైన ♦ వారుకారె. 1705

భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 256.

యుద్ధవర్ణనము.

:0:

ఉ. అతులరణాంతరంబున శి♦రంబెరమత్పటుబాణదారితో
చ్ఛ్రితదనుజాంగనిర్గళద♦సృగ్జలధారలునూడనొప్పెనా
తతగిరిశృంగసంగదళి♦తప్రచలజ్జలవాహజాలసం
తతగళదంబుధారలవి♦ధంబుననంబరమెల్లఁ గప్పుచున్. 1706

భారతము, ఆర, ఆ 4 పద్య 65.

శా. గీర్వాణప్రవిముఖ్యబాణపటల♦క్రీడావిలీనంబులై
గర్వోన్నద్ధసురారిశిక్షములుపేఁ♦కన్ డొల్లెఁ గల్పచ్ఛిదా
నిర్వాక్తాంబుదమండలోద్గతమహా♦నిర్ఘాతపాతాపఘా
తోర్వీభృద్ఘనగండశైలములతో ♦ మాహింపఁదుల్యంబులై 1707

,, ,, ,, ఆర. ఆ 5 పద్య 276.

శా. దేహోత్సేకమెలర్ప నుద్ధతమదాం♦ధీభూతులై యాహవో
త్సాహవ్యగ్రులు విగ్రహంబుమిగులన్ ♦ సంరంభశుంభద్గతిన్
బాహాబాహులఁ బోరునప్పు డమరెం ♦ ప్రౌఢద్విపద్వంద్వహే
లాహస్తద్వయగాఢకర్షణరణో♦ల్లాసంబువిస్పష్టమై. 1708

,, ,, ఆర. ఆ 6 పద్య 384.

సీ. కరులఁ దురించెడువేళ♦గిరులఁదున్మాడుసం,క్రందనుకైవడిఁ ♦ గానవచ్చ
నరదముల్ దెరలించు♦నప్పుడుపఱమొగుల్,విరియించుబలుగాడ్పు♦విధము మెఱయు
హయములఁజెండాడ♦నరుగుచోట్లనుశేశ్ప, గమిగిట్టుకోల్పులి♦కరణియొలయు
భటులకునరుగుచో♦బలువేసవినిగాన, దరికొనుచిచ్చుచం♦దంబుగలుగఁ
గీ. గసిమసంగినయంతకు ♦ కరణి యంత్య, కాలరుద్రునిదర్పమ♦కాండమృత్యు
ముఖమునుగ్రభావముపోఁచు♦ మొనయువీర, సమితిఁదెగటార్చునప్పుడా♦శల్యునందు.

,, ,, ,, శల్య. ఆ 1 పద్య 232.

శా. రౌద్రోల్లాసముమూర్తిసంకలనఘో♦రంబై పొరింబేర్చెనా
నుదిక్తంబగునూత్నరక్తమునమ♦గ్నోన్మగ్నతంబొల్చిత
ర్జదూప్రోగ్రగదాయుగంబువిసర♦త్సంధ్యాంబుదద్వంద్వభా
స్వద్దేఖాలలితంబు చెన్నువడసెన్ ♦ వారిద్దఱుంబోరఁగన్. 1710

,, ,, ,, శల్య. ఆ 1 పద్య 233.

సీ. గజగానసాదపంచల♦ఘటితాయుధాస్త్రముల్, దోలఁగుసంధులకిమ్ము ♦ మొలలుగాఁగ
బలుకడిమైగట్టి ♦ పాశముల్ దెగిపాయ, నంగములకుఁగట్టి♦నై పెనంగ
నెసకంబుతోఁదాఁకు♦నీటెలుఁగుమిసిన, పలువోటులకుఁజల్లు♦నలలుగాఁగఁ
జెడులుగంటులఁదూలు♦భిండివాలంబులు, గ్రమమునవిడునాప♦ధములుగాఁగ
ఆ. నలవులెన్నిగొనిన ♦ నప్పటికప్పటి, కలస్రబలముఁ జలము♦నగ్గలింప
నుభయబలములందు♦సుభటోత్తములుసోరి, రాహవమునవిజయ♦దోహలమున. 1711

సీ. ఉరుపాశములు మృదు♦కరపాశములుగాఁగఁ, జక్రముల్ పృథుకటి♦చక్రములుగ
బాణముల్ సుతదృష్టి♦బాణంబులుగఁ గార్ముకమ్ములు భ్రూకార్ముకములుగాఁగ
మండలాగ్రములాస్య♦మండలమ్ముగఁ గుంభి, కుంభముల్ గురుకుచ♦కుంభములుగ
వజ్రముల్ సితదంత♦వజ్రములుగఁ దత్ప్రఘట్టనఁబటురతి ♦ ఘట్టనముగ
ఆ. విక్షతములు బహు న♦ఖక్షతములుగాఁగ, రక్తరసమువోడము♦రాగరసము
గాఁగ సుభటవరులఁ♦గలిపిరణాంగన, ప్రౌఢిమెఱసిచేసెఁ ♦ బరవశులుగ. 1712

కుమారసంభవము, నన్నె. ఆ 11 పద్య 692, 749.

సీ. కమనీయమణిచిత్ర♦కాంచనచాపముల్, శక్రచాపంబుల ♦ చాడ్పుగాఁగ
సారెసారెకులీల ♦ సారించుమార్వ్యాలు, పటుతటిల్లతికల ♦ పగిదిగాఁగ
భీషణతరవాజి♦హేషాగ్రఘోషంబు, లురుగర్జితంబుల♦కరణిగాఁగ
మేనులనిగిడెడు ♦ మేచకరోచులు, దిక్కులఁజీకట్ల ♦ తెఱఁగుగాఁగ
గీ. భూనభోంతరమద్రువంగ♦సేనతోడ, మేఘసన్నిభాకారముల్ ♦ మెఱయఁదటిమి
విపులగిరికల్పుఁడగుకపి ♦ వీరుమీఁదఁ, బరుషసాయకవర్షము♦ల్గురిసిరపుడు. 1713

భాస్కరరామాయణము, సుంద. పద్య 369.

సీ. ఇరువాఁగుబేరయాంగి♦నెగయుపెంధూళులు, తఱుచుమేఘంపుమొ♦త్తముల తెఱఁగు
సారథులిలఁగూల♦సరిఁ బాఱుతేరుల, మోఁతలుపెన్నుఱు♦ములవిధంబు
నమ్మ్రలేదినరథ♦లంకించివడివైచు, చక్రిదులుజ్జ్వలా♦శనులపోలుపు
శుంబాలములనుంచి ♦ జోదులుతోరఁగించు, వాలంపజాలంబు♦వానవడుపు
గీ. క్షిప్తరోచులు మెఱుఁగుల♦గతియుకుంభ, కలితమౌక్తికములువడ♦గండ్లచాడ్పు
నెత్తురవఱదలేర్లపగిది♦ నెఱయ మెఱయ, ననిపయోధరసమయంబు♦ననుకరించె.

" " " యుద్ధ. పద్య 525.

మ. ఘనశస్త్రాస్త్రమహాతివర్షమునోగిన్న♦ర్జామహాడంబర
ధ్వనిసంగీతఘనాఘనౌఘనిపత♦ద్ధార్గాళధారామహా

శనివర్షంబులప్వంప్వ మొంపడయినై ◆ సంరంభసంభ్రమస్థితిన్
వనధుల్ ఘూర్ణిలపెట్టుచున్ గిరియు◆గ్రాకారుండై నాకమ్మునొడిసెన్. 1715

హరివిలాసము, ఆ 7 పద్య 159.

సీ. చెఱకుపన్నిడమాడు ◆ తెఱఁగున నొత్తంగ్ల, పడుములు రెండుగా ◆ నఱికినఱికి
యంత్రమాడెడుభంగి ◆ నట్టులుడలలును, వడిసినధారల ◆ వ్రేసివ్రేసి
కఱకుట్లుగ్రుచ్చునం◆గతినల్వురేప్రర, గుదులుగాఁ గొరికల ◆ గ్రుచ్చిగ్రుచ్చి
దొంతులకుఱుకురీ◆తులనొడ్డణములతో, శిరములఁ గొడలఁ ◆ జిదిపిచిదిపి
ఆ. ప్రల్లదమునఁ బల్కు◆పంతంబు నొకఁడు గాఁ, బోటుగఱుపఁగన్న ◆ పోల్కిఁ జూపు
శివము లెత్తినట్లు ◆ చేతులఁ ద్రిప్పఁ, బోరి రింగు నందు ◆ పోరుభటులు. 1716

కవికర్ణరసాయనము, ఆ 2 పద్య 169.

సీ. కరికరస్థూలర◆క్తసవాంబుధారలు, బలసి జోరున జడి ◆ పట్టిగురియఁ
దరుణమేదఃఖండ◆కరికానికాయముల్, జేతాకభక్ష్యంబు ◆ లైతొఱంగ
ముఖహుంకరణశేష◆ముఖరమస్తకములు, పిడుగులై పలుకొండ◆లడరఁ బడఁగ
నలఘుబాహార్గళజం◆ఘులు వెల్లిపాముల, బలగమై చెలువఁ◆ గప్పలు గరాల
గీ. నద్భుతావహమైనవ◆ర్షాగమంబు, భూభువనమెల్ల నెఱుఁగంగఁ ◆ బాటై సయ్యె
నరసురోరగహితముగా ◆ ధరణిపభుఁడు, గగనమునఁ జూపు సంగ్రామ◆కౌశలమున.

కకుత్స్థవిజయము, ఆ 2 పద్య 108.

చ. ధనువులు మ్రోఁత మేఘనిన◆దంబులుగా శరదీప్తిజాలముల్
ఘనతరచంచలావళులు◆గా మణిమౌక్తికదీప్తిధాత్రిమీఁ
దనువడగండ్లుగా క్షతజ◆ధారలు సంతతవర్షధారగా
ననయముఁ జెప్పనొప్పె విపు◆లాహవ మప్పుడు వానకాలమై. 1718

మొల్లరామాయణము, యుద్ధ. ఆ 3 పద్య 62.

సీ. దుష్టచిత్తులఁ గేవ ◆ దుదిధర్మములు గుంచి, కృతుల ట్లగుణములు◆శుక్తులఁ జేర్చి
జలధరంబులమాడ్కి ◆ శరములు సంధించి, సత్కవులనఁగఁ బ్రా◆సములు గూర్చి
జనపాలకులలీల◆శక్తు లేర్పతిపించి, విధములకరణిఁ జ◆క్రములఁ దనరి
శరనిధుల్ బలె బహు ◆ తరవారులు ధరించి, వైద్యులగతి గదా ◆ వళులు గాంచి
గీ. ప్రబలమత్స్యారగర్వాఢ్యం◆భత్పరితాప, దరులు గంధర్వవరులు మాం◆ధాతృసుతుని
జుట్టిముట్టాడి రనికి ఖిఁ◆స్ఫురణ మలర, ఘనతుషారంబులలవిభా◆కరుని బోలి. 1719

షట్చక్రవర్తిచరిత్రము ఆ, 6 పద్య 81.

గీ. విల్లు దెఱఁగంటి విల్లాఁగ♦ వింటి మ్రోఁత, లుఱుములుగఁ గల్గు మెఱుఁగులు♦ మెఱుఁగుదీవి
యలుగ నెఱరాచతోలిమబ్బు♦ పొలను దిండి, కొండపై నంపజడివాన♦ గురియుచుండె.
అచ్చతెలుఁగురామాయణము, యుద్ధ. పద్య 518.

సీ. నరసింహయమళంబు♦ శరనిధిద్వంద్వంబు, కనకాద్రియుగము ది♦క్కరియమంబు
తలపడు వీఁకను♦ ద్దండకాండప్రకాం, డగతులు వారించి ♦ డగ్గఱంగఁ
జఱచుచు సవ్యాప♦సవ్యవిక్రాంతుల, వలయితగతులను ♦ వలను మీఱి
తెగి దివ్యకాండముల్ ♦ నిగుడించి కొట్టుచుఁ, దనువులు రక్తసి♦క్తములు గాఁగ
గీ. సమరవరఘనపత్త్రిర♦ఘాతిగతుల, డాసి, చెఱుచుచుఁ జేరియు♦ద్ధతి నినొంచి
మించి బడవేసి మూర్ఛలు♦ ముంచఁ దేఱఁ, బోరి రొక్కటనిద్ద ఱ ♦ పూర్వలీల. 1721
యాదవరాఘవపాండవీయము, ఆ 4 పద్య 87.

సీ. నగములై క్రూరప♦న్నగములై హాలహా, లగరములై ప్రళయసా♦గరము లగుచు
ధరములై కాలాంబు♦ధరములై యసిపత్త్రి, వనములై జంఝూప♦వనము లగుచు
ఖరములై ద్విరదశే♦ఖరములై పటుపాద, రసములై కఱకువా♦రసము లగుచు
జలములై రక్తపిం♦జరములై, దుర్వార, తమములై సైంధవో♦త్తమము లగుచు
గీ. వెఱపుఁ బుట్టించి పోసీక♦ వెంబడించి, కహకహార్భటి చాలది♦క్తటుల నించి
వేగ నానావిధాయుధ ♦ వృష్టి ముంచి, కదన మొనరించి రిట్టుల♦గ్గలిక మించి. 1722
తారాశశాంకవిజయము, ఆ 5 పద్య 42.

సీ. తతతురంగమపవో♦ద్ధతి చేత జనియించి, తామ్రపరాగంబు మే♦ఘ మనఁ దనరె
తామ్రపరాగంబు మే♦ఘచ్ఛాయఁ దనరారఁ, బ్రబలమై బాణవ♦ర్షంబు గురిసెఁ
బ్రబలమై బాణవ♦ర్షము విరాజిల్లిన, గలహాభుక్చాతక ♦ క్షామ మెడలెఁ
గలహాభుక్చాతక♦క్షామంబు దీఱిన, సమరకాంతావివా♦హంబు లయ్యె
గీ. నట్లయద్భుత మొదవ వాజియూ♦థాధిపతులు, పరశుపట్టిసముద్గర♦ప్రాసచక్ర
భల్లకరవాలఫలకవి♦భ్రాజమాన, హస్తులై డాసి చెలఁగి పో♦రాడునపుడు. 1723
వాసవదత్తాపరిణయము, వ. వీ. ఆ 4 పద్య 91.

సీ. ప్రళయకాలోద్వేల♦జలధిసప్తకతరం, గావళీఘుమఘుమా♦రావ మనఁగఁ
బుష్కలావర్తకో♦ద్భూతజంఝూవాత, ఝాంకృతిఘోషణ♦జాత మనఁగఁ
గల్పవైశ్వానరా♦నల్పలీలాజాల, భవమహాచటచటా♦రవ మనంగ
సంవర్తకాంభోద♦సందోహభీషణా, శనిపాత పెళపెళ♦స్వన మనంగ

గీ. సంగరాంగణరంగమ్ము ♦ దంగమున్న, దోఁ ద్యనినదంబు గజబృంహి ♦ తములు వీర
సింహనాదముల్ జగములు ♦ చెవుడుపడఁగ, నొక్క పెట్టుగ చురమున ♦ కుదయ మొందె.

రాఘవపాండవయాదవీయము, ఆ ౩.

ఉ. ఆతతజృంభమాణనిజ ♦ తార్క్ష్యటిజన్యము చెల్లుచుండఁగాఁ
భీతి యొకింతలేక యరి ♦ భీషణబృంహితముల్ చెలంగ వి
ఖ్యాతనగాభవారణచ ♦ యంబు బృహత్కటిసీమనుండి దా
నాతులవర్షముల్ గురిసె ♦ నద్రులఁ గిన్ సెలయేఱులం బలెన్. 1725

శిశుపాలవధ, ఆ ౪ పద్య 131.

ఉ. హెచ్చగుకోపముల్ దుర ♦ నిర్వ్వరు గాటపుఁ గార్ముకంబులన్
జిచ్చఱములు లోకములు మొగిఁ ♦ జిమ్మఁగఁ సాగిరటంచుఁ జెప్పఁగా
వచ్చునొ చిచ్చుబుడ్డులను ♦ వారక చేకొని రంజకంబులన్
జిచ్చులమర్చి పట్టిరని ♦ చెప్పఁగవచ్చునొ సందియంబగున్. 1726

చిత్రసీమ, దళ, ౩ పద్య 58.

యుద్ధరంగము.

సీ. తఱుచుగాఁ దెగిపడ్డ ♦ ధవళచామరములు, డిండీరమాలలొప్పఁ ♦ బుండరీక
ములు మరాళంబుల ♦ పోలుపును గరవాలములు విమానభంగినొప్పఁ ♦ దలలు శిలల
చాడ్పును గేశముల్ ♦ శైవాలరేఖయు, మాంసంబు పంకస ♦ మానతయును
దాల్ప భటాశ్వమా ♦ తంగాంగభగ్నరథములు తిట్టలు సైక ♦ తములుగాఁగ
గీ. రుధిరవాఃకోటి దొరిగిన ♦ వీరతతికి, సంభ్రమము పుట్టసంభృతో ♦ త్సాహలీల
నుబ్బి భూతబేతాళంబు ♦ లోలలాడ, నిట్టలంబగు నెత్తురు ♦ టేఱు వఱపె. 1727

భారతము, ద్రోణ. ఆ 1 పద్య 146.

ద్విపద. సురుచిరామృతవార్ధి ♦ సుతయును బోలె, హరియుక్తమైన ని ♦ జాంగంబు గలిగి
చారువసంతమా ♦ సంబును బోలె, నారక్తఫుల్లప ♦ లాశాళి గలిగి
వరదానశీలుని ♦ వాసంబుఁ బోలెఁ, గరమొప్ప నధికమా ♦ ర్గణకోటి గలిగి

దీపించు నేరేడు ♦ దీవియుఁబోలె, రూపింప నవఖండ ♦ రూపంబు గలిగి
వలచినపతియొద్ది ♦ వనితయుఁబోలె, సలలితరాగ ర♦సంబులు గలిగి
కడిఁదియై చొరరాని ♦ కానయుఁబోలెఁ, గడునొప్పుపుండరీ♦కంబులుగలిగి
సడలనిమృడునివా♦సంబునుబోలెఁ, గడఁగియాడెడుభూత ♦ గణములుగలిగి
కమలాప్తరుచినొప్పు♦గగనంబుఁబోలెఁ, గ్రిమముదప్పినతార♦కంబులుగలిగి
సరభసంబైనవే♦సవియునుబోలెఁ, సురుచిరాంబరమణి♦స్ఫురణంబుగలిగి
కలిసినశివుఁడును♦గౌరియుఁబోలెఁ, దలపోయఁగాసర్వ♦తనువులుగలిగి
పెక్కుచందంబులఁ♦బెంపుసొంపడరి, యక్కజంబయ్యె ర♦ణావనిస్థలము. 1728

రంగనాథరామాయణము, యుద్ధ.

సీ. రథయానపాత్రంబు♦పృథుచక్రికమఠంబు, శవమకరంబును ♦ శయభుజంగ
మురుతరచామరో♦త్కరఫేనవితతియు,రంగతరంగంబు ♦ రాజదస్త్ర
బడబాగ్నిదుర్గంబు♦బహురత్నసహితంబు, సంభ్రమావర్తంబు ♦ సామజాద్రి
కలితంబుడాకినీ♦గణహాసఘోషంబు, సాంద్రశోణితపూర♦సలిలమయము
ఆ. నగుచు నబ్ధిఁబోలె ♦ నతిదుస్తరంబు న,గాధతరము దుర్వి♦గాహమంత
రహితపారముదిత♦రసవాహినీకంబు, దుర్నిరీక్ష్యగతిను♦దీర్ణమయ్యె. 1729

భాస్కరరామాయణము, యుద్ధ. 11 పద్య 1964.

సీ. ఖండితశుండాల♦గండముల్ నక్రముల్, భూరితుండంబులు ♦ భుజగసమితి
పదతలంబులుకచ్ఛ♦పంబులు దంతముల్, శుక్తులుకుంభని♦ర్ముక్తమౌక్తి
కములు రత్నములువా♦లములుజలూకముల్, మెదలు భేకంబులు♦ మెదడురొంపి
కేశ్రివ్రులుపవడంపుఁ♦దీవులునరములు, నాఁచుమజ్జంబుఫే♦నంబులస్థి
ఆ. సైకతములురక్త♦చయముతోయంబులు, నొఱఁగునెడలనొరలు ♦ మొఱలుఘనత
రంగరవముగామ♦తంగజాయోధన, స్థలముజలధిఁబోల్పఁ♦దగె నరేంద్ర. 1730

భాగవతము, స్కం. 10 ఉత్తర. పద్య 884.

సీ. కొండలవలెనేలఁ ♦ గూలినమదగజ, ఘనకదంబములు మే♦ఘములుగాఁగ
మోఁకాలిబంటితో♦నేకమైయాడాడఁ, గనుపట్టుమెదడుపం♦కంబుగాఁగ
నలుగులతోఁకున♦నిలఁబడు మాంసఖండములు దామింద్రగో♦పములుగాఁగ
బలువిడినెడనెడఁ♦బాఱెడిరక్తంబు,లంబుప్లుతప్రవా♦హంబుగాఁగ
గీ. వాహినులగుంపుశరముల♦వానగాఁగ, మొనలహుంకృతులవియుఱు♦ములునుగాఁగ
వర్షకాలంబుచాడ్పున♦వారికన్నుఁ, గవలకునుదోఁచెనప్పుడ♦క్కజము గాను. 1731

శతకంఠరామాయణము, ఆ 4 పద్య 108.

సీ. చెలఁగి శివాచమం♦డలి కపాలములతోఁ, గొనివేడ్క రక్తంబుఁ ♦ గ్రోలుచుండ
ఘుకా [illegible] ♦ [illegible] లు పీఁకి ♦ సైచుచుండ
ఘూ [illegible] డ కాండంబులు, చింపుజపండజ ♦ సేయుచుండ
నీఁగలెత్తియ♦లేకమై మెదడుపై, ముసరొనిజుమ్మన ♦ ముసరుచుండ
గీ. గుట్టలై యున్నశవములఁ ♦ గుప్పిమూఁగి, గప్పగప్పనమిగులదు♦ర్గంధములను
చల్లుచును గుప్పచుండఁ జూ♦పఱులకెల్ల, రణమహీస్థలి భీభత్స♦రసము దోఁచె.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 1.

యుద్ధసేన.

—:0:—

ఉ. రయవిచలత్తురంగమత♦రంగములన్ మదనాగనక్రసం
చయములఁ జంచలచ్ఛటుల ♦ సైనికమత్స్యములన్ మహోన్నతరం
బయి కురురాజచంద్రునుద♦యంబునఁ దద్దయుఁ బొంగెఁ బ్రస్ఫుర
ద్భయదమనోహరప్రకట♦భంగులఁ దద్భటవార్ధియుద్ధతిన్. 1783

భారతము, అర. ఆ 6 పద్య 58.

గీ. అమరుతోడవులవజ్రాంశు♦లంచపిండు, కరణి హరినీలములఁ బేర్చు♦కాంతియఖిల
పగిది మాణిక్యరుచిపద్మ♦భంగి మెఱయఁ, గురుబలంబు గెంపౌ మరా♦కొలనిఁ బోలె.

" " " భీష్మ. ఆ 1 పద్య 98.

క. అరదములు దీవులున్నతే♦కరులు గిరులు హరులు వీచి♦కలు సుభటసమ
త్కారముగ ్రసత్త్వములుగా, శరనిధిగలిఁ బాండుపుత్త్రి♦సైన్యంబొప్పెన్. 1785

" " " భీష్మపర్వము, ఆ 1 పద్య 131.

సీ. పక్షులాంకుశంబుల♦బీసువ్రలుడించినఁ, గొంకక జాడించు ♦ కుంజరములు
కింకిణుల్మ్రోయఁ రయలం♦కియలకోడక మెండు, కొనుచుఁ గరాళించు ♦ ఘోటకములు
హస్తులగదురున ♦ కడరి నిల్వక శ్రీఘ్ర, సమవాయంబులమణి♦స్యందనములు
తేరకిఁ గరికిఁ బోఁ♦ జెరువిక హేవాక, కలితులై కేరలు మొ♦కక్క విక్రమభటులు

ఆ. నురవ్రులుఁరలనెడఁద♦నోళ్ళతోఁడుత మోర, లెత్తికొనుచుపేఁదు♦లెత్తినట్టి
లుబ్బరేఁగియున్న ♦ యుష్ట్రములును సేన, కుగ్రలీలఁజేయు♦చుండఁగడఁగి. 1736
భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 517.

సీ. కరటిఘటాకోటి ♦ కటనిర్గళన్మదా, సారంబుదోలుకారుఁ ♦ జేరఁబిలువ
రథనేమినిర్భిన్న♦పృథివీపరాగంబు, నీహారసమయంబు ♦ నేర్పుఁదెగడ
సుభటభుజోద్భట♦క్షురికాపరిభ్రాజి, మందువేసవితోడ ♦ మాటలాడఁ
దురగఘట్టఖలీన♦మతఫేనతారకా, వళిశరత్కాలంబు ♦ వరుసఁజూపఁ
గీ. బవనచంచలధ్వజపట♦పల్లవములు, నవవసంతంబుఁదెలుప స♦న్నాహతరళ
ఖడ్గలతికలఁశిశిరంపుఁ ♦ గడఁకనెఱప, హంసడిభకులసేన యేఁ♦తెనఁగ నడిచె.1737
ఉత్తరహరివంశము, ఆ 4 పద్య 223.

సీ. ఎడనెడవడిఁగూడి ♦ సుడికొతిఁదిరుగుచుఁ, జలపడిదర్పంబుఁ ♦ జెలుపునవియు
వెనువెన్కకొక్కింత ♦ చనియొక్కటొక్కటి, యంతముల్ ఛేదిల్లఁ♦దాఁకునవియు
వెడవాయనీకబ♦ల్విడినంటఁగదుముచు, నట్టిట్టువడిఁద్రోపు♦లాడునవియు
మావంతులనోన్య♦మథితులైకూలినఁ, బూఁపుదప్పకయల్కఁ♦బోరునవియు
గీ. నగుచు నపుడగ్గజేంద్రంబు♦లతిశయిల్లె, దంతఘట్టననిష్ఠుర♦ధ్వానములను
జటులఘంటాఘణంఘణ♦శబ్దములను, గరినఘీంకారములసుది♦క్తటములదర. 1738
కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 79.

సీ. మదచండవేదండ♦మండలుల్గొండలు, ఘోటకచ్ఛటలూర్మి ♦ ఝూటకములు
దరదమ్ములైయొప్ప ♦ నరదముల్ దీవులు, పడవాళ్లకడిమిగ♦న్పడుమొసళ్లు
కరవాలచయము భీ♦కరవాలమీనముల్, చక్రిసంహాతితోయ ♦ చక్రవితతి
చండాగ్రచండాంక ♦ చర్మముల్ కూర్మము, లాయుధద్యుతిజాల♦మౌర్వకీల
గీ. లగుచుఁ గనుపట్టుదైత్యసే♦నార్ణవంబు, భూరిచందోద్రయంబునఁ ♦ బొంగిపొరలి
కెరలి శరలీలవఱలంగఁ ♦ దరలివచ్చె, నమరవాహినితోముదం♦బమరఁగవిసె.1739
తారాశశాంకవిజయము, ఆ 5 పద్య పద్య 18.

సీ. కోటపేరిటిశక్తి♦గుల్లెల్ల గావింపఁ, బొరిఁబొతిరాలుని♦వ్వలో యనంగ
శణదుర్గమీఁదనీ♦రంధ్రంబుగాఁజల్ల, రాజిల్లునాదాచ♦లాజ లనఁగ
గడిదుర్గమనియెడి ♦ కాలాహిఁగక్కిన, క్రొవ్వేఁడివిషపు ♦ గుళిక లనఁగ
శంగరాయాక్షమా♦రమణాభ్రమునఁబుట్టి, తోఁటఁగడుపిడుగుకప్పు ♦ తునుక లనఁగ

గీ. లెక్కకెక్కుడుగాఁదూఁకు ♦ లేకలాలు, గుంటికొప్పులు జబరుజం♦గులునీరంగు
లొక్కమొగి గాతుఁ గావింప♦నుక్కుమెఱసి, గుంపుగుంపులు జడివాన♦గురిసినట్లు.
రంగారాయచరిత్రము, ఆ 3 పద్య 56.

యుద్ధయానము.

:0:

సీ. సమదసింధురకదం♦బములు గావివి నిష్ఠురచిరచరద్బాధ♦కములు గాని
రంగదుత్తుంగత♦రంగముల్ గావివి, కనుపట్టుజవనాశు♦గములు గాని
కమనీయమణిశతాం♦గములు గావివి సముత్కటరత్నమయపుష్ప♦కములు గాని
పటుసముద్భటభట♦ప్రతతులు గావివి, యతులితసింహాసం♦హాతులు గాని
గీ. ఘనచమూడంబరములివి ♦ గావు నాయు, చలితచతురర్ణవప్రఘో♦షములు గాని
యనుచుఁ జూపఱులద్భుతం♦బందుచుండ, దండిఁబురుకుత్సనృపమౌళి♦దండు వెడలె.
షట్చక్రవర్తిచరిత్రము, ఆ 6 పద్య 8.

సీ. ఖేలాభవాభీల ♦ కోలాహలము జలో, ద్వేలారవార్భటిఁ♦ లీల లీన
హేలాగతాలోల ♦ వాలావళీగతుల్, కీలాలఘణులతో ♦ మేల మాడ
కేళీఘుతాలీన ♦ శాలీనరదకాంతి, జాలీభవత్ఫేన ♦ పాళిఁ దెగడ
వ్యాళేశ్వరాళీక ♦ రాళీకృతకరంబు, లాలీఢగగనోర్మ్ర♦లోలి గాఁగ
గీ. శాత్రవద్వీపములు ముంచఁ ♦ జనెడు కల్ప, సమయఘుమఘుమరవదిగ్గ♦జలధి యనఁగ
వని మెరక కొండ పల్లమే♦ర్పఱచకుండ, నుదుటు మీఱంగ గజసైన్య♦మెదుట నడచె.
రాఘవపాండవయాదవీయము, ఆ 3.

సీ. నురగజంబుల మీఱు ♦ సొగసు గుల్కెడు మత్త, మాతంగవరములు ♦ మలసి నడువ
రవిహయోత్కటవేగ♦మవలీల నిరసించు, హయములెల్లెడఁ జర్వి ♦ హొయలు గులుక
మేరుమందరశైల ♦ సారము వ్విదళించు, నందమౌ రథములు ♦ సందడింప
విచ్చుకత్తులచేత ♦ విఱ్ఱవీగుచు వేగ, బయలుదేఱెడు వీర♦భటులు సెలఁగ
గీ. వీరశృంగారములతోడఁ ♦ బేరు లొలయ, మంత్రిపుంగవుతోఁ గూడి♦మత్సరమునఁ
దండ్రిమీఁదికి దండెత్తి♦తనయుఁ డపుడు, వెడలెఁ గరవాలహస్తుఁడై♦వినయముడిఁగి.
ధీరజనమనోవిరాజితము, ఆ 1 పద్య 80.

సీ. చతురంగబలవేగ♦సన్నాహపదసము,ద్ధితరజః పటలంబు ♦ దిశలఁ గప్పె
గంధసింధురఘటా♦కర్ణతాళోద్ధూత, ప్రవహాంబుతడిరజః ♦ పటలి వడుప
బహువిధస్తంభశుం♦భద్రత్నకేతుకాం,తులునభంబునఁ జీక♦టులుగఁ జేయ
యురుఖడ్గసంఘర్ష♦ణోద్ధూతవిస్ఫులిం,గములుదిక్కులకుఁ బ్ర♦కాశ మొసఁగ
గీ. ఘోటకాటోపహేషిత ♦ కుంజరోగ్ర, మహితఘీంకారఘోష భీ♦మప్రతాప
కార్ముకజ్యారవంబులో♦క్కటఁ జెలంగ, సిరులఁ బెంపొందయారాజ♦సేననడిచె,

వైశ్యపురాణము, ఆ 6.

సీ. భేరీమృదంగఢ♦క్కారావమొలయంగ, జయదుందుభిధ్వాన ♦ సంకులముగ
రాజవేషముఁ బూని ♦ రమణ సహస్రబా,హామండితంబయి ♦ హారముకుట
కటకకేయూరకం♦కణధారియై ఘోర, దంష్ట్రికలాప్స్వర ♦ దహనసదృశ
తేజంబుతో బహు♦వాజిసంఘటితమా, తుంగశతాంగమం♦దున వసించి
గీ. తూర్పుదిశకేఁగెఁ బూర్వమం♦దుశఁ దదీయ,సైన్యకోలాహలంబుచేఁ ♦ జకితజగము
దళితనభము విశీర్ణగో♦త్రంబుభీత, భూతజాతంబు నయ్యెఁబ్ర♦భూతముగను.1745

వేంకటాచలమాహాత్మ్యము, దా. చిన. వేం, ఆ 3 పద్య 30.

యుద్ధభేరి.

—:0:—

సీ. రోదసీకుహరంబు ♦ మేదురంబైయుండఁ, దిగ్గజశ్రేణియుం ♦ మొగ్గతిలఁగ
ధారుణీచక్రంబు ♦ తల్లడమందఁగఁ, బృథుగోత్రశైలము♦ల్పెల్లగిల్ల
సప్తార్ణవంబులు ♦ సరవితో ఘూర్ణిల్ల, దినమణిగతిదప్పి ♦ తిరుగఁ బడఁగ
గొనకొనిసురకోటి ♦ గుండెలంపగులంగ, శేషాహివీనులు♦చెవుడుపడఁగఁ (నఁగఁ
గీ. బరగబ్రహ్మాండభాండంబు♦పగిలెననఁగఁ, బ్రళయరుద్రుండువాయించు♦పటహమ
భిద్భుగులొక్కటవడిమ్రోయు ♦ పెల్లుదోఁప, భీషణంబుగఁబ్రస్థాన♦భేరిమ్రోసె.

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 1932.

ద్వంద్వయుద్ధము.

:0:

ఉ. నింగియు నేలయుం బగుల ♦ నిష్ఠురభంగిఁ జెలంగి యార్చుచుం
బొంగి పయోగ్రశిఘట్టనల ♦ భూమి చలింపఁగఁ బాలు తెంచుమం
జంగమభూరిశైలముల ♦ చాడ్పునఁ జేరుచు ఘోరమత్తమా
తంగయుగక్రమంబుల మ♦పంబున నొండొరు వీఁకఁ దాఁకుచున్. 1748

భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 179.

సీ. పంచాస్యయుగళంబుఁ ♦ బాథోధియుగ్మంబు, ఘనగిరిద్వంద్వంబు ♦ గగనయుగము
భాస్కరద్వయమును ♦ పావకద్వికమును, గవిసి పోరుచునున్న ♦ [illegible]
సామజభేరుండ ♦ శరభోరగంబులు, నప్రతిభటములై ♦ యనికిఁ గినఁగి
వృత్రేంద్రులును ఫాల ♦ నేత్రగజాసురుల్, చలుల తారాహవ ♦ సంగ్రమంబు
గీ. పల్వునట్లుగ నిరువురుఁ ♦ జలము బలము, మెఱయ నన్యోన్యజయకాంక్ష ♦ మిగులుచుండ
రఘుకులాంబుధిచంద్రుండు ♦ రావణుండు, నొరసి పోర్మిడిఁ దలపడి ♦ యుక్కుమిగిలి.

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 2017.



మల్లయుద్ధము.

:0:

సీ. చెయ్యెచ్చి యొకకొంత ♦ సేపు నేర్పున బల్మి, నినుమడింపఁగఁ జోర ♦ నీకమలసి
యొకతెఱంగునఁ జొచ్చి ♦ యొండొండఁ గాసెలు, దొడికి పట్టుక కొంత ♦ తడవు పోరి
యదిమాని కొంతపొ ♦ ద్దవని నూఁదిన కాళ్ళ, పెకలించి పడవైవఁ ♦ జెనఁగి పెనఁగి
మఱికొంతపడి మెడ ♦ విరియ భుజమ్ములఁ, జిక్కించి యక్కున ♦ నొక్కి నొక్కి
గీ. నడుములనొడిసి కబళించి ♦ పుడమిమీఁద, సమముగా వాలిబలపరా ♦ క్రమములెసఁగ
హెచ్చుఁ గుందేమి యెవ్వారలేక ♦ యీశ్వరుండు, హరిహయసుతుండు మల్లసం ♦ గరమొనర్చె.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 4 పద్య 191.

తరల. చెనఁగికొట్టుమురెలమిఁజేతురు ♦ జేయిచేయియు వీడ్వడన్
బెనచి పట్టుదురుదరఁ ద్రోతురు ♦ భీమహుంకృతు లొప్పఁగన్
మొనసిపాయుదు రంటితిగుతురు ♦ ముష్టిముష్టియు మీఱఁగన్
గినిసి తాఁకుదు రొండొరున్ రణ♦కేళిచిత్రిమ దోఁపఁగన్. 1750

మైరావణచరిత్రము, ఆ 2 పద్య 85.

స్త్రీయుద్ధనైపుణ్యము.

సీ. తంత్రీవినోదంబు ♦ తడవుసైపనివ్రేళ్ళు, గొనయంబు తెగలపైఁ ♦ గోరికనుట
యద్దంబుపిడిముట్ట ♦ వలయుపాణితలంబు, లస్త్రకంఠీజయించు ♦ లావుకలిమి
చెలికత్తెనొత్తిలి ♦ చీఱలేనియెలుంగు, సింహనాదంబుచేఁ ♦ జెదరకునికి
ప్రమదనర్తనకేళిఁ ♦ బంతవింపనిపదం, బైదురాణంబుల ♦ నలఁతఁబడమి
గీ. పోయగపుఁజిత్రరూపంబుఁ ♦ జూచువోట, వేసరు విలోచనంబులు ♦ వికృతదైత్య
లక్ష్యమీక్షించుటలు మొక్క ♦ లంపుగెలుపుఁ, గైకొనియె సత్యభామసం ♦ గ్రామసీమ.

మ. అరిఁజూచున్ హరిఁజూచుఁ జూచుకములం ♦ దందందమందారకే
సరమాలామకరందబిందు సలిల ♦ స్యందంబులందంబులై
తొరఁగం బయ్యెదకొంగొకింతదొలఁగన్ ♦ దోడ్తో శరాసారముం
దరహాసామృతపూరముం గురియుచుం ♦ దన్వంగి కేళీగతిన్. 1752

ఉత్తరహరివంశము, ఆ 1 పద్య 161, 162.

సీ. సౌవర్ణకంకణ ♦ ఝణఝణనినదంబు, శింజినీరవముతోఁ ♦ జెలిమి సేయఁ
దాటంకమణిగణ ♦ ధగధగదీప్తులు, గండమండలరుచిఁ ♦ గప్పికొనఁగ
ధవళతరాపాంగ ♦ ధళధళరోచులు, బాణజాలప్రభా ♦ పటలినడఁప
శరపాత ఘుమఘుమ ♦ శబ్దంబుపరిపంథి, సైనికకలకల ♦ స్వనమునుడుప
గీ. వీరశృంగారభయరౌద్ర ♦ విస్మయములు, గలసిభామినియయ్యెనో ♦ కాకయనఁగ
నిషువుఁదొడుగుటదివుచుట ♦ యేయుటెల్ల, నెఱుఁగరాకుండ ననిచేసె ♦ నిందువదన.

మ. పరఁజూచున్ వెఱఁ జూచు నొంప నలరింపన్ గోపరాగోద్ధతా
విరతభ్రూకుటిమందహాసములతో వీరంబు శృంగారమున్
జరగన్ గన్నులఁ గెంపు సొంపుఁ బరగన్ జండాస్త్రసందోహమున్
సరసాలోకసమూహముల్ నెఱపుచున్ జంపాస్త్రహేళాగతిన్. 1754

భాగవతము, స్కం. 10 ఉత్తర. పద్య 177, 178.

సీ. నెలవంకబొమలకుఁ దలఁకక మొక్కుచునున్న, పగిదినా నమితచాపములు మెఱయఁ
గలికిచూపులకు భీతిల్లి డాఁగె నిలిచిన, కైవడిఁ బోదుల మార్గణము లమరఁ
బచపచఁడలములఁ గన్గొని భయంబందెను, రితిఁ జక్రములు పరిభ్రమింప
నలువొందు గోమావపలుకఁ గాకవడంపు, కరణిఁ బల్లటంబులు గంపమొంద

గీ. వీరశృంగారములు మేళవించినట్టి, చెలువమున నింపుముఖులు తేజీల నెక్కి
వచ్చి రాహవ మొనరింప వారిలోనఁ, బరఁతి యొక్కతె మున్నాడి పాఱుతెంచి.

జైమినిభారతము, ఆ 5 పద్య 111.



యుద్ధధర్మము.

—:0:—

క. ఉరుతరబలదర్పంబునఁ, బరిపంథిరణంబు సేయఁ బైకొని పిలుపన్
బిరుదజితొలఁగుటకంటెను, మరణం బెంతయును మేలు మగవారలకున్. 1757

భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 214.

క. దూతకు వధ కంటెఁగశా, ఘాతము ముండనమునంగ కర్తనమంకం
బౌతతదండము లెందును, దూత యవధ్యుండని చెప్పుదురు ధర్మవిదుల్. 1758

,, ,, ,, సుంద. పద్య 453.

ఉ. వెఱచినవాని దైన్యమున వేఁదుఱునొందినవాని నిద్రమై
మఱచినవాని సౌఖ్యమున మద్యముఁ ద్రావినవాని భగ్నుఁడై
పఱచినవాని సాధుజడభావమువానిని గావుమంచు వా
డఱచినవానిఁ గామినుల జంపుట ధర్మము గాదు ఫల్గునా. 1759

భాగవతము, స్కం. 1 పద్య 155.

క. హీనునితోఁ జగు రణము స, మానునితోఁజేయఁదగు స◆మాధానము సం
ధానరణంబులుదగవ స,మానునితోఁ దొలఁగి కొలిచి ◆ మనుటయొప్పున్. 1759
ఉత్తరరామాయణము, ఆ 2 పద్య 8.

సముద్రము.

క. శరనిధి రత్నంబులఁ దివి, కరిగెనొ యని తారకముల ◆ నతులోర్మికరో
త్కరములఁ దెమల్చి తెచ్చిన, పరుసుననవవిపులఫేన ◆ పంక్తులు వెలుఁగున్.
గీ. వననిధి నీరెల్లఁగొనిపోవఁ◆గని సహింప, కజ్జతతిఁగట్టి చుట్టిన ◆ నరుగనోప
కొలిదొంతులుగొనిపడి◆యున్నకారు, మొగుళులనఁజూచితటభూమి◆మొగుళులమరె.
కుమారసంభవము, ఆ 1 పద్య 117, 120.

మ. అతిగాంభీర్యముగోత్రగోపనముస◆త్త్వాటోపమాహాత్మ్యమున్
హితలక్ష్మీసదనత్వమున్ సతతవృ◆ద్ధిత్రప్రభావంబు ను
న్నతసర్వోత్తరజీవనోదయము నా◆నావాహినీసౌఖ్య శా
లితయుం జేర్చుఁ జళుక్యనాథునకుఁబో◆లెన్ జూడనంభోధికిన్. 1762
కావ్యాలంకారచూడామణి, ఉల్లాస. 8 పద్య 96.

మహాస్రగ్ధర. కనియెన్ గల్లోలమాలో◆త్కరజనితతటా◆క్రాంతడిండీరపూరజం
బును ముక్తావజ్రనీలాం◆బుజమరకతసం◆స్ఫూర్తిసంశోభితంబున్
వనకోలక్రూరదంతా◆వళిమకరఝులీ◆వ్యాళిమైనాకయుక్తం
బును గృష్ణాజహ్నుకన్యా◆ముఖఘనతటినీ◆మూర్తిభద్రున్ సముద్రున్. 1763
రుక్మాంగదచరిత్రము, ఆ 4 పద్య 127.

సీ. రంగదుత్తుంగత◆రంగసంఘంబులు, సరసాభినయకరా◆బ్జములుగాఁగ
బహువిధప్రచలన◆పాఠీనపంక్తులు, ధవళవిలోలనే◆త్రములుగాఁగ
సురుచిరస్నిగ్ధహం◆డీరఫేనపటలంబు, చారుతరాట్టహా◆సంబుగాఁగ
లాలితభూషాశిఖా◆లప్రవాళంబులు, విరిసిన ఘనజటా◆భరముగాఁగ

గీ. ఘుమఘుమధ్వనివాద్యఘోషములు గాఁగఁ, జండతాండవాడంబరశంభుమూర్తిఁ
బోలునని తన్ను జనములు పొగడునట్టి, పన్నగకునెక్కియొప్పు మహార్ణవంబు.

పంచతంత్రము, గా. నా. ఆ 4 పద్య 5.

చ. కనియె నగస్త్యుఁడమ్మునిని కాయముతోఁ బునరుక్తపానసం
జనితకుతూహలాగమన సంభ్రమవిభ్రమవన్నిశావలో
కనతరళోర్మిహస్తధృత కమ్రకణప్రసవావళీసమ
ర్చననియమైకధీనిధి దిశావలయావధి నమ్మహోదధిన్. 1765

తారకబ్రహ్మరాజము.

సీ. దరిఁదన్ని తిరిగెడు తరఁగలు చనుదెంచు, తరఁగలు నొండొంటిఁ దాఁకురవము
గుములుగూడుకకంధరముల కాకసము డిగ్గి, నీరంబుఁ గ్రోలెడు నిబిడరవము
మబ్బునఁగసరెత్తి యుబ్బియంతంతకుఁ, బొరలరఁగఁబడిరొదఁ భూరిరవము
ననుదినపూర్వాపరాష్టావేళలఁ బోటు, పొడిచివిచ్చినసీటి భోరురవము
గీ. దశదిశాభాగములఁ బ్రతిధ్వనులనీన, వలయశైలాదిగిరిగుహావాససింహ
శరభశార్దూలహృదయభీకరము లగుచుఁ, దనకు నైజంబులుగ మించు వనధిరాజు.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 4 పద్య 80.

సీ. పరితఃప్రకీర్ణమై పఱచినట్లున్నదై, వాలజాలము నీలి జాలుగాఁగఁ
బ్రబలి పైఁబ్రాఁకిన పగడంపు లతలింపు, దగనైచినపసిండి తాళ్లుగాఁగ
బ్రహ్మాండపాటనోద్భటములై మిసుముట్టు, ఘోరఘోషములు ఘీంకారములుగ
వేలాగహనపక్షికోలాహలము లెల్ల, నారిగట్టినపౌఁజు నదలుపులుగ
గీ. నెగసి ప్రాలెడుజలజంతు లెక్కనెక్కఁ, గూలవిసరిన బటుమావటీలు గాఁగ
నూర్మిరేఖాకరంబు దిట్టూఁచికొనుచు, గంధగజలీలఁ గ్రాలుసాగరముఁ గాంచి.

రామాభ్యుదయము, ఆ 7 పద్య 38.

సీ. అంజనగిర్యధిత్యకశాద్వలస్థలి, పచ్చరాకొణిగెలోఁ బారువంబు
బలుకుంగ ముడువులోఁ బలికరేణువుపట, చ్ఛదములోని నునుపైన శౌరిమూర్తి
దానవారియురంబులో నిశ్రీవత్సంబు, భానుజాంతరపద్మపత్రసమితి
కాదంబవనిఁ దోఁచు వాదిమశ్యామిక, మింటనంటిననీల మేఘరేఖ
గీ. యనఁగ విజమధ్యమున ధాత్రి దనర మెఱయు, బహులవాతూల జవముహూ ర్మ్రహురుదగ్ర
లహరికాజాలడోలికావిహారదంబు, నరవితానంబు జలనిధానంబుఁ గనిరి. 1766

చంపూరామాయణము, ఆ 6 పద్య 88.

సీ. మిన్నందఁ జెరిఁగియు ♦ మేరఁ దప్పక పెక్కు, భంగముల్గల్గియుఁ ♦ బాఱలేక
నున్నతిన్ గలిగిన ♦ నుజ్జనత్రుక్కక, యనువయ్యుఁ బరులకు ♦ నలవుగాక
సరివారిలోపల ♦ నురువులఁ గ్రమ్మక, నేలపైఁ బొరలియు ♦ బేలగాక
తనలోన బడబాగ్ని ♦ దరికొనియుండియు, పడగాలివిూలపై ♦ నుడియనీక
గీ. బయలుపడియును దనలోఁతు ♦ బయలుగాక, దిగులుపటిచియు నొండెడ ♦ దిగులులేక
యునుకకంటెను గుణమణు ♦ లెసక మెసఁగ, నసమరసమయమైన సె ♦ క్కసము వాసి.
ద్వాత్రింశత్సాలభంజికాకథలు. ఆ 2.

సీ. గోత్రాధిపఖ్యాతిఁ ♦ గొమరారియుండుట, సురశైలరాజభూ ♦ సురులఁ బోలి
మకరాంకసంవర్త ♦ మహిమఁ జెన్నొందుట, గగనకిన్నరవరాం ♦ గజులఁ బోలి
ఘనరసాలంకృతుల్ ♦ గనుపట్టియుండుట, హరజటాసిద్ధకా ♦ వ్యములఁ బోలి
హరిచరణప్రభూ ♦ తాభిముఖ్యంబొంటు, బలిదానవనినాక ♦ ములను బోలి
గీ. రంగదుత్తుంగఘటులత ♦ రంగనటన, భంగకల్లోలజాలసం ♦ భ్రమనినాద
పూరితాశాంతరాళమై ♦ పొల్చుచున్న, పశ్చిమాంబుధిఁ గనియె గో ♦ పప్రభుండు.
అనిరుద్ధచరిత్రము, ఆ 5 పద్య. 51.

ఉ. ఊరకమ్రోయుచుం జెసల ♦ నుద్ధతిఁ దుంగతరంగహస్తముల్
బారలు చాఁపుచున్ నురుగుఁ ♦ బైపయిఁ జూపుచు దుంపురల్ పడం
బాఱుచుఁ బొంగుచున్ బయలు ♦ ప్రాఁకుచు గట్టులు దాఁటుచున్ సుధా
నీరధిమించెఁ జూడ తరు ♦ ణీజనభావము మానదెయ్యెడన్. 1771
సమీరకుమారవిజయము.

సీ. ధరణీధరాధిప ♦ తనయాభిరామమై, తారాద్రికై వడిఁ ♦ దనరుదాని
మకరకులీరాది ♦ మహితమై నీరగా, యనము చందంబున ♦ నలరుదానిఁ
బ్రబలానిమేషప ♦ రంపరాభరితమై, విబుధలోకము రీతి ♦ వెలయుదాని
సర్వతోముఖమహా ♦ సంపత్సమృద్ధమై, యలకాపురము పోల్కిఁ ♦ జెలఁగుదానిఁ
గీ. బ్రస్ఫురత్కంకణోర్మికా ♦ భాసమాన, మగుచు లక్ష్మీకరంబట్ల ♦ తగినదాని
వారిరాశిని జూచి భూ ♦ పరునితోడ, నలరుచును సర్మసచివుఁ డి ♦ ట్లనియె నపుడు.
దిలీపచరిత్రము, ఆ 2 పద్య 45.

సీ. జగములు మురాపంగ ♦ సమకొన్నకైవడి, నుద్వేలముగ నుబ్బు ♦ చున్నదానిఁ
బాతాళనాగము ♦ లైవ్రేఁదేలియాకాశ, గంగలో విహరింపఁ ♦ గడఁగుదాని
నింగిమ్రింగెడు భంగి ♦ నెరయుసముత్తుంగ, భంగసంఘంబులఁ ♦ బరగుదానిఁ
ఫణాలంకపాటోప ♦ కుటిలతరగ్రాహ, బడబాగ్నిఘోరమై ♦ ప్రబలుదాని

గీ. ఘుమఘుమధ్వనినుడుగక ♦ మెఱయుదాని, నాతతావర్తభీకర♦మైనదాని
నిబిడవర్షధారాపూర్ణ ♦ నిఖిలసింధు, భూరిజలసముత్సేధినం♦భోధిఁ జేరి. 1773

భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 760.

ఉ. శ్రీకరబృందమెంతయు న♦శీతమరీచిమరీచిజాలమై
తీవ్రీకృతధాళధళ్యమయి ♦ తేజరిలన్ నిజధర్మమైన ర
త్నాకరభావమీజలధి♦యంబుజలోచన చూచితే కడుం
బ్రాకటమై తనర్పఁ దన♦బాహ్యవిభాగమునందుఁ జూపెడున్. 1774

ఉ. ఓలలితాంగిచూడుకడు♦నొప్పెడునీరమునిండుగాఁగఁదాఁ
గ్రోలి తిమిప్రకాండము శి♦రోవివరంబున వెల్వరించును
ద్వేలపుటూర్ధ్వధారయల♦వేలుపుఱేఁటిపయిం గుతూహల
శ్రీలమరన్నదీవిభుఁడు ♦ చిమ్మెడుచిమ్మనఁగ్రోవినీరవన్. 1775

కళాపూర్ణోదయము, ఆ 4 పద్య 193, 194.

సీ. ఈతనిగాంభీర్య ♦ మెట్టిదో కవ్వమై, తిరిగినమందర♦గిరియెఱుంగు
నీతనియౌదార్య ♦ మెట్టిదో యజరామ, రత్వంబుఁగనుసుర♦ప్రతతియెఱుఁగు
నీతనిసంపత్తి ♦ యెట్టిదో సిరిఁగూడి, యిల్లఱికమున్న స♦ర్వేశుఁడెఱుఁగు
నీతనిప్రాభవం♦బెట్టిదో వజ్రిని, గణనసేయని నగౌ♦ఘంబెఱుంగుఁ
గీ. గాక యీతని నోరులశ♦క్యంబె తెలియ, నప్పలెక్కువ భంగము♦ల్చెప్పఁదఱుచు,
లోనిచిచ్చార్పఁగానోప♦లేనివాఁడు, నిక్కమని కొంచ ఱాడినఁ ♦ దక్కువగునె.

వాసవదత్తాపరిణయము, వ. వీ. ఆ 4 పద్య 45.

సీ. అమృతస్వరూపత్వ♦మమరియుండియుఁదన్ను, భంగజీవనుఁడంచుఁ♦బల్కుకొదవ
ఘనసారసత్వసం♦కలితుఁడై వెలసియు, జడవృత్తినలజడిఁ♦బడుకొఱంత
సర్వతోముఖవికా♦సస్ఫూర్తి పొగడొంది, యనుగబంధత్వమొం♦దినతెఱంగు
భువనోన్నతఖ్యాతిఁ ♦ బొంది లచ్చికిఁబుట్టు, చోటయ్యునుడివడు♦చుండువిధము
గీ. మదిని దలపోసి తలపోసి♦మాటిమాటి, కట్టైనిట్టూర్పునిగుడించు♦నటులచటుల
తరతరంగంబులెడనెడఁ ♦ దనరనొనరు, వారినిధిఁగాంచిరప్పుడ♦వ్వారలెదుట.

రఘురామచరిత్రము, పద్య 221.

నదీవర్ణనము.

మహాస్రగ్ధర. ఘనులా రాజన్యసూను♦ల్గని రెదురఁగ్రతొ♦కౌశగంగాపరిష్వం
గను రంగత్తుంగభంగం♦గలితజలవిహం♦గస్పదాశంభుసంగన్
మునిగేహోపాంతరంగన్ ♦ మురహరపదసం♦భూతపూతాంబుసంగన్
జనతాంహోభంగచంగన్ ♦ సగరనృపనుత ♦ స్వర్గసోపానగంగన్. 1778

భాస్కరరామాయణము, బాల. పద్య 343.

ఉ. ముందటఁగాంచె నంత బుధ♦ముఖ్యుఁడు హల్లకఫుల్లపద్మని
ష్యందమరందపానవిల♦సన్మదభృంగజలత్తరంగమా
కందలతంగలుంగలతి♦కాచయసంగ మరాంగనాశ్రితా
నందితపుణ్యసంగయము♦నన్ భవభంగశుభాంగనమ్మిలిన్. 1779

భాగవతము, స్కం. 3 పద్య 167.

ఉ. ఉన్నతరంగధామలలి♦తోభయపార్శ్వములన్ బ్రసన్నమై
యన్నది యుబ్బిపాఱుఁగలి ♦ తాయతకంకణమాక్తికద్యుతి
చ్ఛన్నమృదుప్రవాహములు ♦ సాఁచి చిరాగతుఁబ్రాణనాయకుం
జెన్నగనిండుఁగౌఁగిటికిఁ♦జేర్చి చెలంగు మృగాక్షి కైవడిన్. 1780

శ్రీరంగమహత్త్వము, ఖైర. ఆ 1 పద్య 89.

ఉ. జీవనమెల్ల సత్కవిని♦షేవిత మాశయమెల్ల నచ్ఛతా
పావనతాగభీరతల♦పట్టు ప్రచారముల్లె విశ్వధా
త్రీవలయత్రికాలఫల♦దేశికముల్ నవకంబులెల్ల ము
క్తావళిభిభ్రమాస్పదము ♦ లానది పెంపు నుతింపశక్యమే. 1781

వసుచరిత్రము, ఆ 2 పద్య 105.

ఉ. ఫేనసమూహముల్ రుచులఁ♦ బెంపగుగొజ్జఁగిపువ్వుగుంపులై
కానఁబఢంగఁదుంపురులు ♦ గమ్మవిమల్లియలైతనర్పఁబెం
పానినసుస్లమొల్లవిరు♦లైవిలసిల్లఁగ నింపుపుట్టియో
ప్పూనె హరుండు లేనగవు♦పొందఁగడుందగునిమ్మహానదిన్. 1782

చిత్రభారతము, ఆ 4 పద్య 43.

సీ. ఉబ్బుబుగ్గలంగబ్బి♦గుబ్బలుగాఁగ బిత్తరమైనతరఁగలు ♦ తలుకుఁగాఁగఁ
బాళుసుత్తొగలుము♦తాలపేయలుగాఁగ, మురువనువెలిదమ్మి ♦ మొగముగాఁగఁ

దోరంపుఁదామర♦తూండ్లు చేతులుగాఁగ, నలతేఁటిచాల్పునూఁ♦గారుగాఁగ
బలులోఁతునుడియెగ♦క్కిలిగాఁగమిక్కిలి, కొమరైనచిందంబు ♦ తులికగాఁగఁ
గీ. గప్పగలవాఁచుగొప్పైన♦కొప్పుఁగాఁగ, మేఁతలిడినంచలిరువంక ♦ మూతిగఅవ
రాణఁదులకించుపూఁదీఁగె♦పేరెఁగాఁగఁ,బలుకుటెలవాఁగయమునబో లె♦నలరిమతియు.

యయాతిచరిత్రము, ఆ 2.

సీ. బహుపుణ్యవితరణో♦ద్భటములుతటములు, శ్రితలోకనాకని♦శ్రేణివేణి
యీషణత్రయజయో♦న్మేషంబుఘోషంబుఁ, భ్రశమితాఖిలభ క్త♦భయమురయము
దమితోపతాపపం♦తానంబు ఫేనంబు, పంసారశమనపే♦శలముజలము
జ్ఞానదాతపటుప్ర♦సంగముల్ భంగముల్, ఘనమోక్షలక్ష్మిన♦గల్లనుష్ల
ఆ. శంఖములకుఁబాండు♦జలజకుట్మలములు, మహితవత్సమునకు ♦ మధుపసమితి
పీతవసనమునకుఁ ♦ బృథుపరాగంబునై, మీఱువెలయు నీక ♦ వేరకన్య. 1784

పరమయోగివిలాసము, ఆ 8 పద్య 96.

సీ. వికసించునెత్తమ్మి ♦ విరిమోము బాగుగాఁ, గలువలుకన్నుల ♦ చెలువుగాఁగఁ
గప్పుమీఱినవాఁచు ♦ విప్పు పెన్నెఱులుగా, జక్కవల్ గుబ్బల ♦ నిక్కుగాఁగఁ
బుప్పొడినెమ్మేనఁ♦బూయుకుంకుమగాఁగఁ, దెల్లనితెరలుకు♦చ్చెళ్లుగాఁగ
జెపుకుజేడిసలుచూ♦పులమిటారంబుగా, జవ్వాదునురుగు దే♦నవ్వుగాఁగ
గీ. బహుళవిహగారవముమధు♦పానమత్త, కలకలాయిత మధురవా♦క్యములుగాఁగ
మగనికౌఁగిలియాసించి ♦ మగువవచ్చు, తీరుఁగనుపించిమించెఁ గా♦వేరియపుడు.

శ్రీరంగమాహాత్మ్యము, క.వ. ఆ 2.

సీ. కమనీయతరకచ్ఛ♦పములుమీఁగాళ్లుగా, సైకతస్థలికటి♦స్థలముగాఁగ
భానురావర్తక♦భ్రమమదినాభిగా, వరకోకములుకుచ♦ద్వయముగాఁగ
విదితశంఖములయొ♦ప్పిదముకంఠంబుగా, నొగిపద్మములసొంపు♦మొగముగాఁగఁ
దళుకుబేడిసమీలు♦ధవళనేత్రములుగా, నవకమౌ ఫేనంబు ♦ నవ్వు గాఁగ
గీ. ఘనతతనయందుపుణ్యముల్ ♦ గ్గలుగునంచు,వీచికాహస్తములుసాఁచి♦వేడ్కఁబిలుచు
మేటికామినివిధమున ♦ మెలఁగుచున్న, సప్తగోదావరిని గాంచె ♦ శంబరారి.

ధవాభిరామము, ఆ 2.

సీ. కంజాతవిమతశే♦ఖరజటాకోటీర, కావేరవారిజా♦కరమరాళి
ప్రకృతికైతవగవీ♦భరితశివాలయ, క్షితిధరోద్ధతక్షుర♦క్షీరలహరి
కపిలకోపజ్వర♦గ్లపితసాగరసము,ద్ధృతనవ్యదివ్యౌష♦ధీమతల్లి
జాతిమజ్జనకుబ్జ♦నాతిపాతకజాత, దర్దురీసందోహ♦దండధూళి

సీ. ఆహరిద్వారవార్ధిప♦ర్యంతచార, జటిహితనిమిత్తవిధికృత♦స్ఫటికరథ్య
యగునిది శరణ్యకృష్ణసే♦ణ్యాదిసింధు, జలజదృగ్జాలమూర్ధన్య♦జహ్నుకన్య. 1787
చంపూరామాయణము, ఆ 4 పద్య 69.

సీ. పతతభూభృత్సేవ♦పలుపునర్థాపేక్ష, గలుగు హేలావతీ♦గతిఁదనర్చి
తతకబంధస్ఫూర్తిఁ ♦ దనరారు రామసం,గ్రామభీమస్థలి♦కరణినలరి
వేళాభివృద్ధిగా♦ంచువాపరముఖ, లక్ష్మీవిలాసలీ♦లలఁజెలంగి
ముఖభంగవిభ్రము♦బులుగాంచు సతితెర, క్రుద్ధవృద్ధాంగన♦రీతి మెఱసి
గీ. విమలకమలాంతరభ్రమ♦ద్భ్రమరమధుర, ఝుంక్రియాగీతతానసం♦జననహేతు
భూతతటరుహాకీచకో♦ద్భూతశీత, పవనగతిఁబొల్చునాపరి♦త్రిభువధూటి. 1788
వాసవదత్తాపరిణయము, వ. వీ. ఆ 2 పద్య 8.

సీ. ఆలోలకల్లోల♦జాలదివ్యావృత, సీకరాచ్ఛాదిత ♦ శ్రినభంబు
తటసముత్కీర్ణసం♦తానాగశీతల,చ్ఛాయాశ్రయానేక♦జనకులంబు
గంభీరకుముదపు♦ష్కరసౌరభాగత, బంభరఝుంకార ♦ గుంభనంబు
సహస్మృణాళచ్ఛేద♦నవ్యాజవిభ్రమ, కలహంసమిథునవా♦క్కలకలంబు
గీ. విపులసైకతవేదికా♦సముదయంబు, సకలశైవాలజంబాల ♦ సంకులంబు
గౌతమీనామధేయప్ర♦కాశితంబు, గంగ గనుపట్టె నధికమో♦క్షప్రదంబు. 1789
యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 3.

ఉ. క్షోణిప యాతఁడక్కుధర♦కూటశిఖాంతరమందు గాంచె న
క్షీణజలోచ్ఛలన్మృదజ♦శీకరబంధురసింధురార్భక
శ్రేణిని హంసకోకబక♦చిత్రితరమ్యవిశాలసైకత
శ్రోణిని దీర్ఘవేణిని బ♦హుప్రభురాణిని గృష్ణవేణినిన్. 1790
ఆనందసుందరీచాతుర్యవిలాసము, ఆ 2.

సీ. ఏపుణ్యనదివీచి♦కాపరంపరసాగ,రస్వర్గసోపాన ♦ రాజియయ్యె
నేపావనతరంగి♦ణీపయోఝుర మిందు,ధరునిచేనౌదలఁ ♦ దాల్పఁబడియె
నేపవిత్రతరామ♦రాపగాంబులవంబు, సోఁకినంతన యఘ♦స్తోమమణఁగు
నేపరిశుద్ధకా♦హినిముజ్జగంబులఁ, దరియింపఁజాల్కొని ♦ తనరుచుండె
గీ. నట్టియమునాపరస్వతీ♦యమళసంగ, రంగదనుపమభూరిత♦రంగపద్మ
తంగనటనానుసంగసా♦రంగతుంగ, గంగనాతండుముదమెసఁ♦గంగఁగనియె.1791
బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 2.

మ. అవస్తోపమనాభియై కమలయై ♦ యబ్జన్మభర్తృదేహయై
శ్రీవిజ్ఞానసమగ్రయై కలుషరా♦జీవార్కి పజ్యోత్స్నయై
యాపై రించికిభార్యయై తలఁపఁబ్రా♦త్యక్షంపువాగ్దేవియై
యేవిశ్వేశ్వరియొప్పెఁ గృష్ణ ధరలో ♦ వేఁగొల్తుఁదద్వాహినిన్. 1792

కృష్ణామాహాత్మ్యము, ఆ 1 పద్య 301.

సీ. తటమాఘకుటవార♦చటులాళిపటలాఖ్య, నటజాలగానము♦త్కటముగాఁగఁ
గమనీయవిమలాబ్జ♦గమనాభ్యవతమహాంస, రమణీవిరావము ♦ త్క్రమముగాఁగ
లహరీచరహితాప్తి ♦ సహసోద్ధబహుచక్రి, మహిళానినాదమా♦గ్రహముగాఁగ
నిరతోదకరతాగ్ర♦సరరామతరుణాస్య, పరవప్రపంచము♦త్తరముగాఁగ
గీ. నళికిచూచుచునినుకది♦న్నెలఁజరించు, మానిమాఁవులొప్పపై♦పైనదాని
గౌతమీనదిఁగాంచితే♦కమలముకుల, సదృశవక్షోరుహావ్యయా ♦ సన్నుతాంగి.

సత్యాకామదాపరిణయము, ఆ 2.

నదీనామవిశేషములు.

సీసమాలిక. గంగ సరస్వతి ♦ కాళింది గౌతమి, చిత్రోత్పల విశాల ♦ శీత చంద్ర
భాగ కావేరి వి♦పాశి సితాలక, శీతలవాహిని ♦ సింధు సరయూ
గిరి విరావతి గండ♦కి దశార్ణ కృష్ణవేణిక శంఖమాల దే♦వికి తృణాఘ్న
బహుళ విశాఖిని ♦ బ్రహ్మభాగసురస, వాలుకావాహిని ♦ వర్ధమాన
శోకావధూత పి♦నాకినీబుహుఖతావర్త్రి, పర్ణివలని తామ్ర♦వతి విత్రస్త
నర్మద బాహుక ♦ నంద చిత్రిత యుత్పలావతి కపిల మా♦ల్యావతి త్రిదివ
లక్షణ హారిణి క♦లాంగలిని త్రిసామ, ద్యుమతి కుముద్వతి ♦ తుంగభద్ర
ఋషితజితాపగ ♦ ఋజ్వాభద్ర సునంది, భృగువరగండకి ♦ భీమరథి మ
హాజలగోమతి♦హంసావళీశ్వర, గండకహారిగండ♦క శతభద్ర
బ్రహ్మగండికనీల ♦ పద్మావతీశావతి హిరణ్యశాఖావ♦తి హిమక్రాంచ
హరితలమానస ♦ హంసకంబు సుమేఘ, సౌభద్ర కౌశికి ♦ చక్రధార
శ్యామమహోత్కట♦సోమఘహోవక్త్రి, శాక్లిపాశావతి ♦ చంద్రమత్త

పంచగం ధ్యరుణప్ర♦భాంజని వలరవ, వజ్రవాలుకశూక ♦ వరుణవక్త్రి
పంచమహామాయి ♦ ఫల్గుణినుగక్ష్మ్రి, షధనుస్మృతి వితస్త ♦ చంద్రవక్త్రి
స్కందావతి సమూల ♦ చతుకదంషక, పుండరీకపలోష్ణి ♦ భూతపాద
కూటనైఘయుఁజిత్రి♦కూటవేదవతినక్రవతి వేగవతి వే♦త్రవతి గర్భ
వతి యింద్రినందియుఁ ♦ గృతమాలకృష్ణపాండజయంతవందశా♦త్రాఖ్యాశుక్తి
మతిహరిధృతిసువ♦ర్ణతటీమణిప్రభాప్లక్ష కుజల పిప్ప♦ల శుచిసింధు
వర్ణకాశ్యపి మణి♦కర్ణిక మందాకిని మలప్రహారి సా♦నుమతి క్షీర
కౌమోదకీ సఖీ♦మోదితకరతాల, వేదత్రయి మయూఖ ♦ విలయవిదిత
భవనాశనియుసర్వ ♦ పాపహకటికక్షీ, పోత్రిదవేదస్మజం♦బూరకుంభ
కరణిత్రిసంధ్యయు♦గాయత్రిఋషికుల్య, ప్రభవిష్ణుపువికూట ♦ రత్నకృష్ణ
తోయపాపఘ్నవి♦ద్యుతదౌర్గ్యసర్వదా, వైర్ణదృష్టిద్యుతి ♦ వందవార
శిప్రఘోదయుఁబ్రిణీత♦చెయ్యేరుగుండ్లక, మ్మయుఁగుండ మొదలుగా♦మహిఁదనర్చు

గీ. పుణ్యకూలంకషాబృంద♦ముల నమంద, వికసదరవిందగంధిల ♦ విమలకమల
ఝరరవంబుల సురుభక్తి ♦ జలకమాడి, సకలదానాదిసత్క్రియల్ ♦ సలిపెనతఁ.

హంసవింశతి, ఆ 4 పద్య 205.

ఆ. శర్మ్మ కృష్ణవేణి ♦ నర్మద గౌతమి, గంగ పెన్నయలక ♦ తుంగభద్రి
సహ్యతనయయమున ♦ సప్తగోదావరీ, తీరముల మునింగి ♦ తిని వెలంది. 1795

సత్యభామాపరిణయము, ఆ 2 పద్య 49.

సంగీతము.



సీ. అమృతంపుసోనపై ♦ నడరినట్లైపాట, చెన్నైన మోరళ్లఁ ♦ జివుళులొత్తె
మారుతాహతి పేర ♦ మ్రాఁకులు దళ్ళయూఁపఁ, దొడఁగె మరందమా♦ధుర్యమునకు
నింపులుగనిద్రైన ♦ యీరాగరసముదీఁగలకుఁ గోరకపుల♦కముల నొసఁగె
సెలయేరులకునవు ♦ జలములుదొరఁగించె, గిరులునుమంజుల ♦ గీతిఁగరఁగె

ఆ. ననినఁబోలుఁబొసఁగు♦నగుఁ దగు ననఁగ స, చేతనంబులెల్లఁ ♦ జిత్రరూపు
లట్లుసొగినిలుచు ♦ నంగనయొక్కతి, పాడఁగల మనోజ♦భంగు లలర.

నృసింహపురాణము, ఆ 2 పద్య 8

క. తేనియ మునుఁగరో యమృతపు, వానయొ పుండ్రేక్షురసమొ ♦ వట్టోడిన పె
ల్లో నాఁ దుంబురునారద, గానరసం బభవ్రనోల♦గంబునఁ బర్వెన్. 1797

నన్నెచోడ కుమారసంభవము, ఆ 9 పద్య 235.

సీ. ప్రౌఢితో సరిగమ♦పధనిస్వరంబుల; ప్రతినియతప్రీతి ♦ క్రమము లెఱిఁగి
రాగభేదములవ♦ర్జములఁ దొలంగించి, లయతాళశుద్ధి నెం♦తయుఁ దలిర్ప
గ్రామవిశేషమూ♦ర్ఛనలేర్పడఁగ మంద్ర, మధ్యమతారసా♦మగ్రిఁ బరఁగ
ధాతుమాతువులు గీ♦తప్రబంధములందు, ననమానలీలమై ♦ నతిశయిల్లఁ
గీ. దోరమగు ప్రేమరసమునఁ ♦ దోఁచితోఁచి, వీనులకు నింపుఁ జిలువఁగ♦విస్తరిల్ల
నాకరణిఁ జపకాంత య♦నేకగతుల, సాత్మగుణగానములు సేయ ♦ నచ్యుతుండు.

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 83.

సీ. బహువిధాలంకార ♦ పర్యాప్తి చిత్తముల్, గరఁగించుటను వార♦కాంతఁ బోలి
పటుతరాలాపసం♦బంధ ప్రబంధనిర్వహణవైఖరిఁ గవి ♦ వాణిఁ బోలి
మహితాంగరాగసం♦పత్తి గ్రామస్ఫూర్తి, బహుళమై నృపునివై♦భవముఁ బోలి
వరతారకాంతర♦స్ఫురితవాదప్రౌఢిఁ, దగి మహాయోగిక్రు♦త్యంబుఁ బోలి
గీ. వెండియు భుజంగమోహనో♦ద్వేలరక్తి, జాలమాధుర్యగతి మించి ♦ శాలువెలయ
పారవశ్యైకహేతువై ♦ పవనసూను, మానితానూనవల్లకీ♦గాన మమరె. 1798

సమీరకుమారవిజయము, ఆ 6 పద్య 209.

గీ. సరసవైఖరి షడ్జమ♦స్వరస రాగ, సరణిఁ బాడిన మది భయ ♦ సంభ్రమములు
గలిగె భ్రమ సెందు పున్నాగ♦గణము లెల్ల, న్యాయమునన ప్పుడరయన♦న్యాయమయ్యె.

సీ. సరససారంగాతి ♦ శయనిరూఢిఁ దనర్చెఁ, బున్నాగవైభవ♦స్ఫూర్తి వలరె
రమణీయరూపవ♦రాళిసంగతిమించె, శంకరాభరణసౌ♦ష్ఠవముఁ జూపెఁ
గరిమ కళ్యాణవై♦ఖరులు గానఁగనయ్యె, ఘనమేఘరంజని ♦ క్రమత నమరె
మంజులశ్రీరాగ ♦ మంజరిసిరులబ్బె, హితజగన్మోహనా♦కృతి చహిరిచెఁ
గీ. గలికి దృగ్భ్రూభిచూర్ణకుం♦తలవిలోన, రోమరేఖాపఘనకచ♦స్తోమకుచవి
లాసమహిమాతిశయముల ♦ లలితగీత, కృతకవిద్యాధిదేవతా ♦ కృతి నటించె.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 3.

మ. అనురాగాంకురకందమై కృతమనో♦జ్ఞానందమై మాధురీ
ఘనసంపత్పరిణింది తామృతఝరీ ♦ కల్పప్రసూనాతి నూ


తనసంజాతమరంపమై శుశ్రితిపుటాం♦తఃప్రీణనామందమై
దనరున్ మంజులగాన మెవ్వరిది యు♦త్సాహంబుపుట్టున్విననన్. 1803
సుమనోమనోభిరంజనము, ఉల్లాస. 1 పద్య 101.

రాగ విశేషములు.



సీ. భైరవి మాళవి ♦ బంగాళ హిందోళ, రాజమంజరియు శ్రీ♦రాగగౌళ
భూపాళ లెన్మిది ♦ పురుషరాగంబులు, దేశాక్షి ఘూర్జరి ♦ దేశితోడి
దేవక్రి యాందోళి ♦ దేవగాంధారియు, గౌళ గుండక్రియా♦హోరిసలలి
త బిలాహరికురంజి ♦ ధన్యాశి పూర్ణగౌ,ళ వరాళి నాట భ♦ల్లాతకి మల
గీ. హరులు సారంగరామక్రి♦యలు ననంగ, గన్నడయనంగ మంగళ♦కౌశికియన
వెలయు నారాయణియుఁజతు♦ర్వింశతివిధ,ములనుదనరారుస్త్రీ రాగ♦ములనుమఱియు.
సీ. కాంభోజి కేదార♦గౌళ శోకవరాళి, పున్నాగ సుమ్మకాం♦భోజి శంక
రాభరణము మేఘ♦రంజి తోడి వరాళి,నాదనామక్రియ ♦ నాట రీతి
గౌళ రామక్రియ ♦ మేళరామక్రియ, గౌళనారాయణ ♦ గౌళ మధ్య
మావతియు ముఖారి ♦ మలహరి సామంత, పంతువరాళియు ♦ బాళిరాగ
గీ. చెంచుమలహరి దేశాక్షి ♦ శ్రీవరాళి, మాళవియుఁబౌండిసింధురా♦మక్రియయువ
సంత సామంతశుద్ధవ♦సంత గుజ్జ, రియును హేజిజ్జ్వనీలాంబ♦రియు ననంగ. 1804
గీ. బొసఁగ ముప్పదిరెండున♦పుంసకములు, మాళవశ్రీయనంగను ♦ మలహరి యన
దేవమలహరి శేగుప్తి ♦ దిరముకుంద, మలహ రన సైదుమిత్రలీ ♦ మర్మమరసి. 1805
హంసవింశతి, ఆ 5 పద్య 123, 124, 125.

వీణలనామములు—వీణ.



ద్విపద. రావణహస్తంబు ♦ బ్రహ్మవీణయును, లావణ్యవీణ కై♦లాసవీణయును
యాకాశవీణ కి♦నాకివీణయు వి,వేకింపసారంగ ♦ వీణయుఁ గూర్మ

వీణయు స్వాయంభు ♦ వీణయు గౌరి, వీణయుఁ గిన్నర ♦ వీణయు జనక
యనునవి మొదలుగా ♦ నందులో మున్ను, ధ్వనియించినట్టియా ♦ ఏండియడిగిచి.

బసవపురాణము, పా. సో. ఆ 4.

సీ. తళుకునీలపుదట్టి♦ములువోలెనీడలు, గానంగఁదగుగుబ్బ♦కాయ లమర
రతనాలపూసల ♦ రాజిల్లెడుసిరాజి, పగడంపుమెట్టుల ♦ జిగిఁ గ్రాలఁ
బ్రిమరరాగలతాంకు♦రములు వ్రాఁకినలీల, మెఱుఁగారుతంత్రులు ♦ మీటుచూప
ఘుమఘుమధ్వనినించు ♦ కొ్రిద్విపనయపరంజి, కళుకులయనుసుల♦మొనకుదనర
గీ. జీవరత్నంపు మేరువు ♦ చికిలికెంపు, బిరడలు గరుడపచ్చల ♦ కరవెజీని
వాగ్రిఁతపహాంబట్టుగవిసిన ♦ రాజనపు, వీణెయొకయింతినిర్వైన ♦ వెలఁదియెదుట.

వాల్మీకిచరిత్రము, ఆ 3.

వీణావాద్యము.



సీ. తతనితంబాభోగ ♦ ధవళాంశుకములోని, యంగదట్టిపుఁగాంతి♦రంగుపలన
శశికాంతమణిపీఠి ♦ జాజునాఁగఁగాయ, లుత్తుంగకుచపాళి ♦ నత్తమిల్లఁ
దరుణాంగుళీధూత ♦ తంత్రీస్వనంబుతో, జిలిబిలిపాటము♦ద్దలునటింప
నాలాపగతిఁజొక్కి♦యరమోడ్పుఁగనుదోయి, రతిపారవశ్యంబు♦భ్రమముఁదెలుపఁ
గీ. శ్రోత్రిఘఁబలికించుగీతప్రి♦బంధములకుఁ, గమ్రకరపంకరుహరత్న♦కటకఝణఝ
ణధ్వనిస్ఫూర్తి తాళమా♦నములుగొలుప, నింపుదళుకొత్త వీణవా♦యించుచుండి.

మనుచరిత్రము, ఆ 2 పద్య 27.

సీ. వలుదగుబ్బలుపరిసే♦వకవృత్తిఁ దగుగుబ్బ, కాయలకపరంజిఁ ♦ చాయ లొసఁగ
లలితాంగుళీదళం♦బులుసమేళముల్లైన, సారెలపైరంగ ♦ సంపద లిడఁ
బాణికంకణరుతుల్ ♦ ప్రాణానుబంధంబు, గలతాళగతికను ♦ గ్రహములీన
నాలాపభంగియ♦త్యక్తసంవాది స, మస్వరంబులకు గా్రి♦మంబు లునుపఁ
గీ. బ్రిచురతానామృతములమూ♦ర్ఛనలచే న, చేతనంబులు చేతన ♦ రీతిఁ దనరఁ
జేతనంబు లచేతన ♦ భాతినొనర, వీణవాయించు నొకయలి♦వేణిఁగంటి. 1809

మనుచరిత్రము, ఆ 2 పద్య 30.

సీ. తతకాంతికుముదబాం♦ధవకాంతమణిగణం,బులసాంద్రవిమలాంబు♦వులుజనింప
పవనీమసంచర♦స్వరమరుత్కాఖినీ, వితతులునిశ్చలా ♦ కృతులుగాఁగఁ
శయకంఠణోత్పన్న ♦ ఝణఝణారావంబు, తాళమానంబులై ♦ తనరుచుండ
సకలభూజోల్లస♦చ్ఛారికాశుకపికా, ళులకుసం♦తోషమై ♦ చెలఁగుచుండ
గీ. సాశెషరిగమపధనిసం♦జ్ఞాస్వరముల, కలితలలితాపరూపరా♦గములనెల్ల
వెలయునాలాపములసల్పి ♦ చెలులచెంత, నెలమిఁగొలువంగవీణవా♦యింపుచుండె.

తంభానలకూబరవిలాసము, ఆ 3.

సీ. కొంత్రివ్వాఁడికొనగోళ్లఁ ♦ గ్రుచ్చి తంత్రులుమీటు, నందంబు మదిజల్లు♦మని కలంచ
మురిపెంబుగాఁబల్కు ♦ ముద్దు వెలుంగున, కల్లనఁగోయిల ♦ లరుగుదేర
సొరములుకలిపించి ♦ సొగసుగాఁ బలికించు, వింతకు తాలెల్ల♦వెస్సఁ గరంగ
హాయలుగాఁబాడెదు ♦ నోఱపైనపాటకుఁ, జేరుపషోడులు ♦ చిగురు వెట్టఁ
గీ. దాను నెవ్వడిఁగవ్వడి ♦ పైనిమున్ను, గూరిచినతేటపాటను ♦ గూర్మి మీఱ
ప్లీణెషోఁదన్న హాయిగా ♦ వెలఁదిమిన్న, వింతగాఁబాడఁ జొచ్చెను ♦ వీను లలర,

రసికజనమనోరంజనము, ఆ 3 పద్య 43.

మృదంగవాద్యము.

ద్విపద. ఆసీతివచ్చిన♦యల్లమప్రభువు, బారిమద్దెలయూరు ♦ ఫలకంబువందు
స్తంభించి బంధించి♦సప్తతాళముల, బంధురగతులుత♦ప్పకయుండశ్రుతుల
కూడంగఁ గుడిచేతఁ ♦ గొట్టుచుముద్ద, కూడుదాపటికంటఁ ♦ గూడహత్తించి
పరిపాటిగాదిమ్మి ♦ పైరాతఁబోడిచి, కరవేగమునవాద్య ♦ కౌశల్యమెసఁగ
నందికేశ్వరునట్లు ♦ నాల్గుదండలను, బొందుగాఁగ బ్రమాణ♦ములు వినుపించె.

ప్రభులింగలీల, పి. బ. అ 1 గతి 4.

సీ. తత్తరిదొడుగుడాం♦తథికిటిదొడుగుడాం,దొఘతకతకతక♦తోంధిమికిటి
థిక్కుతోంధిమిధిమి♦తక్కుఝుంతరికిణ్ణ, ధింధిమద్దిమథిమ♦ద్ధేయటంచు
స్వరవినోత్తర ♦ శతతాళగరిమయు, సూళాదిభేదప♦స్ఫూర్తి యుఁదగఁ
ప్రస్తారశతవ్యాప్తి ♦ స్ఫారీణతలుమీఱఁ, జక్కణిప్రాబంధ ♦ స్వరణులల్లఁ

గీ. మర్దళంబులు మ్రోయించి ♦ మఱియు వేణు, వాద్యవిద్యావిశేషంబు ♦ వఱలు మించ
గానములు చేసిరప్పుడేక ♦ కాలమునను, వెలసె బుధుతుష్టకు సన్నిధి ♦ విరళగతిని.
కిరాతార్జునీయము, ఆ 3 పద్య 83.

నృత్యము—అభినయము.

:0:

సీ. శృంగారమే పార ♦ సంగవల్లికయందు, గీతసామగ్రియం ♦ గీకరించి
కరతలామలకంబు ♦ గాఁ గరాంబుజముల, నర్థమాద్యంతంబు ♦ నభినయించి
భావింపనరుదైన ♦ భావమర్మంబులు, మెఱుఁగుఁజూపులలోన ♦ మేళవించి
తాళమానములతోఁ ♦ దాళనిర్ణయలీలఁ, జరణపల్లవముల ♦ సంగ్రహించి
గీ. యఖిలమును మెచ్చఁ బ్రీత్యత్ను ♦ మైనయట్టి, నాట్యవిద్యాధిదేవత ♦ నాఁ దనర్చి
భరతశాస్త్రమర్మజ్ఞతా ♦ ప్రౌఢి మెఱసె, నూర్వశీకాంత వేల్పుఱే ♦ రోలగమున.
విక్రమార్కచరిత్రము, ఆ 2 పద్య 91.

చ. వెనుకకు మొగ్గవ్రాలి కడు ♦ విన్నను వొప్పఁగఁ దొట్టె నీళ్ళలో
మునిఁగి తదంతరస్థమగు ♦ ముంగర ముక్కునఁ గ్రుచ్చుకొంచు లే
చెనురసనాపరిణాళమున ♦ శీఘ్రము స్రుక్కెను నల్లపూసపే
రనుపమలీల నిప్పుడు చు ♦ పాయము లిట్టివి యెట్టు నేర్చెనో. 1815
క్రీడాభిరామము, పద్య 146.

సీ. సవ్యహస్తం బర్ధ ♦ చంద్రాభినయముతోఁ, గొనంటి కటితటిఁ ♦ గదియఁ జేర్చి
కొనగోళ్ళనుదుటఁ గ్ర ♦ మ్మిన చెంజెమట మాటి, మాటికిఁ దిగిచి పో ♦ మీటికొనుచుఁ
జనుకట్టు విప్పఁ జా ♦ ట్టు నుఘనస్తనకాంతి, చల్లించి యురముపై ♦ వెల్లివిరియఁ
గోపఘూర్ణితమైన ♦ కొదమనాగము వోలె, నలఁతి నిట్టూర్పు వం ♦ దందనిగుడ
గీ. నలసవళితంబులైన క ♦ టాక్షవీక్ష, ణాంచలంబులు యువధైర్య ♦ కంచుకములు
చించి చీకాకుపఱచి వి ♦ సంచుఁ జేసె, రామ నర్తనకేళీవి ♦ రామవేళ. 1816
వైజయంతీవిలాసము, ఆ 1 పద్య 91.

సీ. అర్ధాభినయవేళ ♦ నంగరేఖారూఢి, గల్లకెల్లవిజాతి ♦ గానికొప్పు
కడకట్ట రెడుతత్త ♦ కారగౌరవముకై, మొరయుగ్గడించుచో ♦ ముద్దుపలుకు

లయగయికొను పోటి ♦ లాస్యహావప్రౌఢి, యాదిగూడినచోటి ♦ యందగింపు
జతియెత్తి కోలుచో ♦ జతగన్నపొడలిక, తీరుమానముచోటి ♦ తేటసాలపు
గీ. కాంక్షఁగనువారిసేరుగాఁ ♦ గరచిపైచె, నున్నయన్నాట్యపాటవం♦బుండనిమ్ము
పాటలామోదయొకపాటఁ♦బాడఁబాడ, మాటకమ్మరొమ్రోటుమాన్ ♦ తేటలొత్తె.

సీ. చరణానుచితవాద్య♦మురజినెజ్జఁగఁజూచు, వాల్చూపుమరుతూఁపు ♦ వాఁడిదిద్దఁ
దెత్తెయ్యటంచు ధా♦త్రికిఁజూపు పదఘాత, మెంతనైష్ఠికుఁడైన♦నెవకుఁగోరఁ
బదవాక్యదృష్ట్యర్థ ♦ బాహాభినయలీలఁ, దమఁబిల్చుటయెకాఁగఁ♦గమనులెంచఁ
గదలెనో గదలదో ♦ నుదతిపుటాలమే, నవురంచుఁబ్రజచూడ్కి♦కౌఁగిలింపఁ
గీ. జేటికాశయధాటికా♦చేదగళిత, లలితతాళావసానోల్ల♦లత్కపోల
ఘర్మజలకణనైంకర్య♦కలనకొప్ప, నతనుఁడత్తన్వినృత్తాన్వి♦తతఁజెలంగె. 1818

బహులాశ్వచరిత్రము, ఆ 5.

సీ. సంయుతాసంయుత ♦ సంజీవహస్తముల్, పదుమూఁడునొకయిరు♦వదియునాల్గు
త్రింశద్గణంబున ♦ నృత్తహస్తంబులు, నైదువక్షంబులు ♦ నైదుఘటలు
స్కంధంబులాఱును ♦ గంధరల్తొమ్మిది, జానువులేడు పా♦ర్శ్వంబు లేడు
నుత్తమాంగంబులే♦కోనవింశతిదెశ, బాహుల్గ్రీకుక్షులుఁ ♦ బదము లాఱు
గీ. స్థాయిదృష్టులెనిమిది సం♦చారిభావ, దృష్టులిరువది రసదృష్టు♦లెనిమిదియును
బొంకముగఁజూపివింతకో♦పులు సెలంగ, నాడఁగలిగినఁగలహించఁ ♦ బాడినీకు.

వాల్మీకిచరిత్రము, ఆ 3.

క. రాణంగురుజులుశతముఖ, బాణంబులు మఱియుఁ జక్రి♦బాణంబులుఁ దే
ల్బాణములు గాల్చభోగము, గాణలునాట్యంబుసలుపఁ♦గాహాయలారన్. 1820

కవిజనచకోరచంద్రోదయము, ఆ 4 పద్య 209.

సీ. భారుడంబును శుద్ధ♦పద్ధతిబహురూప, లక్షణంబులుదండ♦లాస్యములును
బెక్కణపద్ధతి ♦ పేరణాపద్ధతి, కుండలీవృత్తంబు ♦ భాండికంబు
రాసకాఖ్యము నాట♦రాసకంబును జిత్ర, పద్ధతియును దేశ్య♦పద్ధతియును
జర్చరీకందుక♦చానరికోలాట,ములు నాఁగఁదగుపేళ్లఁ ♦ గలుగునట్టి
గీ. షోడశంబగునృత్తంబు♦చొరవలెఱిఁగి, సరవిఁజంచుపుటంబును♦జాంపుటమును
ధ్రువము మధ్యము రూపక♦త్రిపుట జంపె, యేకతాళాటతాళాదు♦లెల్ల నెఱిఁగి.

హంసవింశతి, ఆ 5 పద్య 122.

సీ. అన్యోన్యహస్తసం ♦ దావృత్తులై సరగొం, డొరులసామ్యక్రమ సఖ్యంబు ♦ గొందియొందియాపలావలవచ్చి ♦ యితరేతరము దొత్తి, నిల్చిన వెలందుల ♦ నిలిచి నిలిచి
కంకణమంజీర ♦ కాంచికల్ మ్రోయ స,వ్యాపసవ్యస్ఫూర్తి ♦ చూపి చూపి
తాళవాద్యరవాను ♦ మేళంబు గామండ, వృత్తమృదుగతులను ♦ దిరిగి తిరిగి
గీ. యనుపమోత్సాహయంబున ♦ నభినవాత్మ, చిత్రవర్తనభంగులఁ ♦ జెలఁగి చెలఁగి
పడిపడిన మర్త్యభోగ్యాప ♦ ద్వారపములన, సఖులు హల్లీసకము సల్ప ♦ సంతసిల్లి. 1822
ఉత్తరరామాయణము, ఆ 6 పద్య 140.

సీ. అలఁతినబోసంపు ♦ బోలపంగాచే దిమిం,ధిమిశబ్ద మెలయుమ ♦ ర్దలరవంబు
ఝంగుఝంగు సమ్రోయ ♦ కాంస్యతాళధ్వనుల్, కలమంజులవిపంచి ♦ కావిశేష
కాకలీకలనంబు ♦ లేకలీలగ నెంచఁ, గలయుపాంగశ్రుతిఁ ♦ గలసి మెలసి
కంకణఝణఝణల్ ♦ కాంచికా ఝణఝణల్, గజ్జెలఘుళఘుళల్ ♦ గడలుకొనఁగ
గీ. నాగవాసంబుమోసల ♦ నాగవాస, నాకవాసవిలాసిను ♦ లౌనఁగ వాసి
సరసలాస్యంబురసములా ♦ స్యములఁ దోఁప, నెఱపనరపాలపర్యండు ♦ నిరుపమముగ.
రామరాయవిలాసము, ఆ 3 పద్య 181.

గద్య.

శ్రీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ సుకవితావిలసిత
చరణజకులసంజనిత, దాసరి కొండయాఖ్య
సుజనసుత, పీఠికాపురప్రభుపోషిత, సకలజన
విధేయ, లక్ష్మణనామధేయ సంకలితం
బైన వర్ణనరత్నాకరమునందు
ప్రథమభాగము
సంపూర్ణము.




V. M. R. Press.

శ్రీ

పరమేశ్వరాయనమః

వర్ణనరత్నాకరము

ద్వితీయభాగము.



ప్రకీర్ణకములు.



పరతత్త్వస్తుతి.





యన గౌరి నాఁబరఁగు ♦ చెల్వకుఁ జిత్తము పల్లవింప భ
ద్రాయితమూర్తియై హరిహ♦రంబగురూపముఁ దాల్చి విష్ణురూ
పాయ నమశ్శివాయ యని ♦ పల్కెడు భక్తజనంబు వైదిక
ధ్యాయిత కిచ్చ మెచ్చు పర♦తత్త్వముఁ గొల్చెద నిష్టసిద్ధికిన్. 1824

భారతము, విరాటపర్వము. ఆ 1 పద్య 1.



విష్ణుస్తుతి.



ఉ. వీంగునపారసత్త్వగుణ ♦ విస్ఫురణఁ బరమేశ్వరోరువా
మాంగమునందు మున్నుదయ♦మై నియమస్థితిఁ గొల్చి తద్దయుం
లోంగొని పేర్మితో నఖిల♦లోకములుం దగఁ గాచు చున్నచే
దాంగు ననంతు విష్ణుఁ గమ♦లాధిపు సంస్తుతిఁ జేలి సమ్మతిన్. 1825

నన్నెచోడ. కుమారసంభవము, ఆ 1 పద్య 4.

సీ. పన్నగంబులరాజు ♦ పగవాఁడుఁగూడి నీ, శయనంబుఁ బఱుపంబు ♦ సంతరింప
దుగ్ధవారాశికూఁ♦తురు నాలుఁ గూడి నీ, శరణంబుఁ జరణంబు ♦ సపదరింపఁ
దామరపగవాఁడు ♦ దయితుండుఁ గూడి నీ, బడిచూపుఁ గుడిచూపుఁ♦బరికరింపఁ
జందురుచెలికాఁడు ♦ సైదోడుఁ గూడి నీ, యుల్లంబు మొల్లంబు ♦ నుపచరింపఁ
గీ. గంపమానమనోధ్యాన ♦ గతులుమాన, కేకతంబున్న మునులకు ♦ నేకతంబు
లేక పొడగాననచ్చు నీ ♦ లీల గాన, నన్యులేనాఁటి ధన్యులే ♦ యంబుజాక్ష. 1826

ఉత్తరహరివంశము, ఆ 1 పద్య 119.

సీ. తొమ్మండ్రుకొడుకులఁ ♦ దొలివేలుపులఁ జేయఁ, బొడమించు నేదేవు♦బొడ్డుఁదమ్మి
మూఁడుత్రోవలఁ బాఱి ♦ మున్నిటిగరితగాఁ, బరగు నేదేవుని ♦ పాదతటిని
పండ్రెండురూపులై ♦ పగలింటిరాజుగా, వలఁతి యేదేవుని ♦ వలనికన్ను
వేయిమానికపుది♦వ్వెలతోడఁ బడగలు, ద్రాల్చు నేదేవుని ♦ మలకపాన్పు
గీ. మునులకెల్ల నేదేవుని ♦ మూర్తి వెలుఁగు, హృదయగేహంబులో దీప ♦ మెత్తినట్లు
హరి మురారి నద్దేవు మ♦హానుభావు, మనసులోఁ గంటి భవములు♦మాననుంటి.

సీ. పుండరీకములతోఁ ♦ బురణించుకన్నులఁ, గారుణ్యమను తేనె ♦ గడలుకొనఁగ
మందారశాఖతో ♦ మలయఁజాలెడు కేలఁ, బాంచజన్యంబను ♦ పండు మెఱయ
నుదయాద్రితటముతో ♦ నుద్దించు నురమునఁ, గౌస్తుభం బను దివా♦కరుఁడుదోఁప
నాకలోకంబుతో ♦ నవ్వపాదంబున, నాకాశనదియను ♦ నమృత మొప్ప
గీ. నమృతధారాధరము మాట♦లాడినట్లు, భాగ్యదేవతరూపుచే ♦ పట్టినట్లు
లలితగతినున్న సద్గుణా♦లంకరిష్ణు, విష్ణుఁబొడఁగంటిభవముల ♦ వీడుకొంటి. 1828

ఉత్తరహరివంశము, ఆ 2 పద్య 144, 146.

చ. కలుములకొమ్మనున్ సతముఁ ◆ గాంచఁగ నొమ్మన మంచి యామెపై
వలపుదలిర్ప హారము ల◆వారణతో సవరించు నేర్పునం
గులుకుమిటారిగబ్బిపలి◆గుబ్బచనుంగవఁ గేలఁ గూర్చి తాఁ
గిలకిలనవ్వు శౌరి మముఁ ◆ గేవల సత్కృపఁ బ్రోచుఁగావుతన్. 1829

ఒడయనంబివిలాసము, ఆ 1 పద్య 18.

సీ. దండంబు శార్ఙ్గకో◆దండోగ్రకాండప్ర,కాండఖండిత దైత్య◆కాండ నీకు
జోహారు మదగజ◆ద్రోహగ్రహావహ,గ్రాహచ్ఛిదాహవో◆త్సాహ నీకు
వందనం బరవింద ◆ మందిరామందిర, త్సుందరోరస్స్థలా◆లింద నీకు
జేజే హరాజాది ◆ రాజీవపూజాస, మాజోచితాంఘ్రిపం◆కేజ నీకు
గీ. బహునమస్కారములు చక్ర ◆ పాణి నీకు, నైకసాష్టాంగములు జగ◆న్నాథ నీకుఁ
బ్రణతిశతములు సురసార్వ◆భౌమ నీక, నంత సేవాంజలులు సదా◆నంద నీకు.

ఉత్తరరామాయణము, ఆ 1 పద్య 322.

ఉ. ఎప్పుడు ధర్మహానియగు ◆ నీధరణిస్థలి నాక్షణంబునం
దప్పక మాటిమాటి కవ◆తారము లెత్తుచు సాధుకోటిమే
లొప్పఁగ నుద్ధరించి కుజ◆నోద్ధతిమాన్పిన విష్ణుమూర్తి మా
యప్ప కృపాపయోనిధి ని◆రంతరసౌఖ్యము మాకు నీవుతన్. 1831

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

ఉ. హరికరీంద్రవిగ్రహవి◆హారికి నాశ్రితబృందదుఃఖసం
హారికి ధూతదేవనివ◆హారికి కౌస్తుభసంజ్వలన్మణీ
హారికి హస్తపద్మగమ◆హారికి సాగరబాలికామనో
హారికి వాహనక్షణమ◆హారికి శౌరికిఁ గేలుమోడ్చెదన్. 1832

రాఘవపాండవయాదవీయము, ఆ 1.

సీ. వందన మిందిరా ◆ సుందరీహృదయార, విందమధ్యచరన్మి◆లింద నీకు
నంజలిసజ్జన ◆ పుంజదుస్తరవిప,ద్భంజనాధీనస్వా◆త్కంజ నీకు
దండము భుజగజ ◆ శుండామృణాళత్ప్రి,చండరక్షోగళ ◆ కాండ నీకు
జోహారు నైగమ◆వ్యాహారవారము,క్తాహార హారినీల ◆ తరల నీకు
గీ. నతిజితహృషీకయతిలోక◆తతికృతావ, చితిసమంచితచరణరా◆జీవనీకు
నమనముపిచండగోళవి◆భ్రమదనంత, తోయజాతభవాండని◆కాయనీకు. 1833

మనసోమనోభిరంజనము, ఆ 2 పద్య 138.

సీ. దండం బఖండమా♦ర్తండమండలవిభా, మండితాజాండ పి♦చండనిత్య
నందనం బజశతా♦నందసంక్రందన, వందితచరణార♦విందనీకు
జోహారు దానవ♦వ్యూహదుర్మోహచే,ష్టాహారి సాహసో♦త్సాహనీకు
నభివాదనము జగ♦త్ప్రభవాంతకర్తృతా, విభవాఢ్యచిద్విలా♦సభవనీకు
గీ. జగదధీశ్వరభక్తవ♦త్సలముకుంద, పరమపూరుష గోవింద ♦ పద్మనాభ
ఘనమనోవాధ మాధవ ♦ మద్భయంబు, మాన్పి వేగమె కావవే ♦ మహిమవెలయ,

శైవధర్మములు, అల్ల. సుబ్ర. ఆ 4.



మహేశ్వరస్తుతి.



సీ. రమణీయశృంగార ♦ రజతపర్వతమునా, శోభిల్లు సిద్ధవి♦స్ఫూర్తిమూర్తి
ఆపర్వతాగ్రిమో♦న్నైకశృంగంబునా, నమరు జటామకు♦టాతిభాతి
ఆతుంగశృంగశి♦లాపూర్ణసరసినాఁ, బొంగారు జాహ్నవీ♦భూరివారి
ఆనిమ్నసరసి వి♦హారమరాళికా, పంక్తినా నొప్పు క♦పాలలీల.
ఆ. యామహోర్మురాళి ♦ కాబ్జినీణాంభోజ, పుష్పనిభసమృద్ధ ♦ భోగిభోగి
సమ్మితిఁ దాల్చి పొల్చు ♦ శంకరుండంబికా,ధవుఁడు మా కభీష్ట♦దాత గాత. 1835

కుమారసంభవము, నన్నె. ఆ 1 పద్య 2.

సీ. తరుణపల్లవరాగ ♦ తామ్రవిద్యుల్లతా, భానుజంబగు జటా♦భార మెఱిఁగి
నిబిడసంతమసాళి ♦ నీలబాలతమాల, పరిపంథియగుకంఠ ♦ భాగ మెఱిఁగి
తారముక్తాహార ♦ ధవళశారదనీర,దాకార మగు విగ్ర♦హాంగ మెఱిఁగి
ద్రవశాతకుంభగౌ♦రతనుంబక్షమునకు కుం,ధనశీల మగు ఫాల♦నయన మెఱిఁగి
గీ. యెఱిఁగి శ్రీనవచ్చు నటుమీఁద ♦ హృదయకమల,కర్ణికాభద్రపీఠంబుఁ♦గదియఁ జేర్చి
ఘనసుధాభిషేకంబునఁ ♦ బరమయోగి, సార్వభౌముండవగువిష్ణు♦చంద్రమౌళి.

ఉత్తరహరివంశము, ఆ 2 పద్య 174.

సీ. కుజముకుంజరము ఛేఁ♦గూలునో కూలదో, కూలు గుంజరము నీ♦కుజము గూల్చె
[illegible]వేఁటిచే ♦ మడఁగునో మడఁగదో, మడఁగుఁ జేరెటిని♦మ్మ్రానుమడఁచె

ఘాలునో యొకనిచేఁ ♦ గాలవో సాలంబు, గాలునీసాలంబు ♦ గాల్చెనోకనిఁ
దునియునో పరశుచేఁ ♦ దునియదో వృక్షంబు, తునియునీవృక్షంబు ♦ తునిమెఁబరశు
సీ. వనుచుఁదమలోనఁజర్చించు ♦ నమరవరుల, కభిమతార్థఫలార్థమై ♦ యందవచ్చుఁ
పారిజాతంబునామోిలఁ ♦ బండియుండ, నందఁగంటె సాకోర్కులు ♦ నందఁగంటె.

ఉత్తరహరివంశము, ఆ 2 పద్య 176.

సీ. జయ విరూపాక్ష యీ ♦ శ్వర దివ్యలోచన, జయ వజ్రహస్తది ♦ శానివాస
జయ పినాకేష్వాస ♦ శాశ్వత నిత్య య,నిత్య నిత్యానిత్య ♦ నిరుపమాన
జయ చింత్య జయరుద్ర ♦ జయ మహాదేవయ,చింత్యచింత్యాచింత్య ♦ చిత్స్వరూప
జయ పాదభక్తార్తి ♦ సంహారకారణ, జయ ముకుందప్రియ ♦ జయగిరిశ
సీ. దివసమాసార్ధమాసస ♦ ద్విశ్వరూప, కల్పయుగవత్సరాధీన ♦ కాలఖేట
రుండ బహురూప చండీశ ♦ దండపాణి, జయ నమస్తే నమస్తే ప్ర ♦ సన్నమూర్తి,

హరవిలాసము, ఆ 6 పద్య 72.

సీ. శ్రీభీమనాయక ♦ శివనామధేయంబుఁ, జింతింప నేర్చిన ♦ జిహ్వ జిహ్వ
దక్షవాటీపురా ♦ ధ్యక్షమోహనమూర్తి, చూడంగ నేర్చిన ♦ చూపు చూపు
దక్షిణాంబుధితట ♦ స్థాయిపావనకీర్తి, చేనింప నేర్చిన ♦ చెవులు చెవులు
తారకబ్రహ్మవి ♦ ద్యాదాతయౌఁదల, విరులఁపూన్పఁగ నేర్చు ♦ కరము కరము
సీ. ధవళకర శేఖరునకుఁ బ్ర ♦ దక్షిణంబు, నర్థిఁ దిరుగంగ నేర్చిన ♦ యడుగులడుగు
లంబికానాయకధ్యాన ♦ హర్షజలధి, మధ్యమున, దేలియాడెడు ♦ మనసు మనసు,
సీ. గరళకూటవినీల ♦ కంఠాయ శంభవే, మదనాంతకా యోన్న ♦ మశ్శివాయ
శాదప్రివేయాధిప ♦ గ్రైవేయభూషాయ, ఘుధుభిత్సఖా యోన్న ♦ మశ్శివాయ
కుంభినీధరసుతా ♦ కుచకుంభ పరిరంభ, మఘాలోల్లుపా యోన్న ♦ మశ్శివాయ
వేదాదినిశ్శ్రేష ♦ విద్యావధూమాళి, మణికపాలా యోన్న ♦ మశ్శివాయ
సీ. గంధవంతావళిజలంధ ♦ రాంధకారి, ఖబుధపరిపంథివాహినీ ♦ నిబిడవర్గ
బంధఘోరాంధకారసం ♦ భారకిరణ, మాలినే శాశ్వతా యోన్న ♦ మశ్శివాయ,

భీమేశ్వరపురాణము, ఆ 3 పద్య 197, 210.

ఉ. వాలినభక్తి మ్రొక్కెద న ♦ వారితతాండవకేలికిన్ దయా
శాలికి శూలికిన్ శిఖరి ♦ జాముఖపద్మమయూఖమాలికిన్
బాలశశాంకమాలికిఁ గ ♦ పాలికి మన్మథగర్వపర్వతో
న్మూలికి నారదాదిముని ♦ ముఖ్యమనస్సరసీరుహాలికిన్. 1841

భాగవతము, స్కం. 1 పద్య 2.

ద్విపద. శ్రీగిరిజాధీశు ♦ శ్రీగిరినాథు, నాగచర్మాంబరు ♦ నాగకేయూరు
బాణవత్సలుఁ బంచ ♦ బాణసంహారు, వాణీశవినుతు గీ♦ర్వాణేశవంద్యు
గంధర్వకిన్నర ♦ గాంధర్వలోలుఁ, గంధరశ్యామల ♦ కంధరోదారు
దారుణాంధకదర్ప ♦ దళనప్రచారుఁ, జారుజాంబూనద ♦ శైలకోదండుఁ
గారుణ్యజలధిగం♦గాధరు నభవు, శారదాచందన ♦ శారదాంభోద
మల్లికాకర్పూర ♦ మాలికాయశుని, మల్లికార్జునదేవు ♦ మహితప్రభావు
మాపాలవేపట్ల ♦ మమ్మేలువేల్పుఁ, బాపాళిఁబాపప♦ద్భక్తిఁబూజించి. 1842
హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 1.

సీ. కడలేనిసంసార♦జలధిలోమునిఁగిన, జనులపాలిఁటినావ ♦ శంభుసేవ
కడుదూరమైయున్న ♦ కైవల్యసీమకుఁ, జక్కని పెనుత్రోవ ♦ శంభుసేవ
యతిభోగభాగ్యంబు♦లనుముత్తియంబుల, సతులఁగూర్చినకోవ ♦ శంభుసేవ
సకలాగమజ్ఞాన ♦ సారమహీజాత, జాతంబులోచేవ ♦ శంభుసేవ
గీ. నిరవధికఘోరపాతక ♦ దురవగాహ, గహనదహనసమున్నిద్ర ♦ గంధవాహ
సఖశిఖామాలికలరేవ ♦ శంభుసేవ, సద్గుణలతాంతములతీవ ♦ శంభుసేవ. 1843
రాజశేఖరచరిత్రము.

చ. కడుకఠినంబు లద్రులు జ♦గంబున నందున సంఘటించి పెం
పడరునిమం గరంప వశ♦మా యని నన్నిపు డంటివేకదా
వడిఁ గనకాద్రిచాపముగ ♦ వంచిననీకు హిమాద్రిజాతయా
పడఁతిఁ గరంచు టెంతయను ♦ పార్వతి మెచ్చు శివుం దలంచెదన్. 1844
అప్పకవీయము, ఆ 1 పద్య 20.

చ. వనితరో వెండికొండనెల♦వంకలు పెక్కు వహించెఁ జూచితే
యని పరసోక్తిఁ దా ననిన ♦ నచ్చపుగందపుఁబూఁతగుబ్బజా
జీన మనుఁబైఁటకొంగు సవ♦రించుచు నవ్వినగౌరిఁగౌఁగిటం
దనిపెడు చంద్రశేఖరుఁ డు♦దారకృపన్ మముఁ బ్రోచుఁ గావుతన్. 1845
ఉత్తరరామాయణము, పీఠిక. పద్య 3.

బ్రహ్మస్తుతి.

చ. అమితరజోగుణస్ఫురణ ♦ సాపహమైపరమేశుదక్షిణాం
గమునజనించిభక్తిఁజిర♦కాలము సద్విధిఁగొల్చితత్ప్రసా
దమున నజాండలోకజని ♦ తత్వనువేదకళాగమాది వి
శ్వము సృజియించిపొల్చునజు♦వాగ్విభు సంస్తుతిచేసి సన్మతిన్. 1846

కుమారసంభవము, ఆ 1 పద్య 8.

ఉ. ఆతతసేవఁ జేసెద స♦మస్తచరాచరభూతసృష్టివి
జ్ఞాతకు భారతీహృదయ ♦ సౌఖ్యవిధాతకు వేదరాశిని
ర్ణేతకు దేవతానికర ♦ నేతకుఁ గల్మషజేతకున్ నత
త్రాతకు ధాతకున్ నిఖిల ♦ తాపసలోకశుభప్రదాతకున్. 1847

భాగవతము, స్కం. 1 పద్య 3.

ఉ. నాలుగుమోముల న్నిగమ♦నాదము లుప్పతిలం బ్రచండవా
తూలహతిన్ జనించురొద ♦ తోడి గుహావళి నొప్పు మేరువుం
బోలెఁబయోజపీఠిముని ♦ ముఖ్యులుగొల్వఁగ వాణిఁగూడి పే
రోలగ మున్నధాత విభ♦వోజ్జ్వలుఁజేయుతఁ గృష్ణరాయనిన్. 1848

మనుచరిత్రము, ఆ 1 పద్య 3.

చ. తనజనికారణంబయిన ♦ తామరకున్ హితుఁ డౌటచే విక
ర్తనునకు వేయిఘృష్ణులిడి ♦ దానికి శత్రుఁడు గాన నేణచి
హ్నునకుబదేనుజేసి యవి♦యున్ శిఖిభానుముఖామరాళిచే
దినమొకటప్పఁగైకొనను ♦ దిష్టనుజేయు విధాతఁ గొల్చెదన్. 1849

అప్పకవీయము, ఆ 1 పద్య 18.

చ. అలిఁగినభారతీసతి ని♦జాంఘ్రులపై నిటలంబుఁ జేర్చి యా
దలపడు యావకాంకములు ♦ పొల్లకసాయకసాయకత్తుతో
కలనముగాఁ దలంచి దయఁ ♦ గౌఁగిటఁ జేర్చుచు సంతసిల్లు న
జ్జలరుహసూతి మా కొసఁగు ♦ సమ్మతభూతి చిరాయురున్నతుల్. 1850

భోజసుతాపరిణయము, ఆ 1 పద్య 5.

చ. కరిరథవాజిముఖ్యములు ♦ గాక మరాళము మీకు యానమై
పరగుట కేమి హేతు వన ♦ భారతి నీగమనంబుదీనికిం
దొరకుట మాకు నిచ్చలు న♦నూనము పేర్మిమని పల్కు ధాతయా
దరమున నిచ్చుఁ గాకనిర♦తంబు మదీయమనోరథార్థముల్. 1851

మూర్తిత్రయోపాఖ్యానము, కృత్యాది. పద్య ౩.

చ. భువనములం బ్రసిద్ధిఁ గని ♦ భూరితరోర్మివరప్రభావ మొం
ది విధునిరాక కుబ్బుచు సు♦దీర్ణగుణాంచిత రత్నరాశియై
కవులు సమాశ్రయింపఁదగి ♦ కర్బురగర్భతిశ్రీగురుత్వముం
దవులు సరస్వతీశ్వరుఁ డు♦దారతమాకుఁ జిరాయు వీవుతన్. 1852

ఉత్తరరామాయణము, పీఠిక. పద్య 5.

మ. తనరన్ మోముల నిల్చి పల్కు చెలియు♦క్త్రప్రౌఢిసూచించుటన్
ఘనులన్ విష్ణుపదప్రవేశులుగ సం♦కల్పించి యుత్కృష్టప
ద్మినులం దావుల నెప్పుడున్ నరసులం♦దేలించి చెన్నొందు స
ద్వనజాతాసను విశ్వనిర్మితకళా♦వ్యాపార మూహించెదన్. 1853

నృసింహవిలాసము; ఆ 1.

చ. ప్రజలసృజించి వారలపు♦రాకృతకర్మఫలానుభూతులన్
నిజముగ ఫాలదేశముల ♦ నెమ్మి లిఖింపఁగ నేర్పు గల్గు పా
రిజభవుఁ డష్టనేత్రుఁడు వి♦రించి సురాసురమౌనిసన్నుతుం
డజుఁడు విభుండు మా కొసఁగు ♦ నాయువు శ్రేయము సర్వసిద్ధియున్. 1854

బ్రహ్మోత్తరఖండము; ఆ 1.

ఉ. జాతునిరస్తసర్గవిధి ♦ జాతుని పీడితభక్తలోకజీ
వాతుని దానవాంబుధర♦వాతుని తోషితదేవమౌని సం
ఘాతు నిరాకృతేంద్రియవి♦ఘాతుని నిర్జరపూజ్యవత్సరో
జాతుని విష్ణునాభినళి♦జాతుని జేతులుమోడ్చి మ్రొక్కెదన్. 1855

రాఘవపాండవయాదవీయము, ఆ 1.

చ. అనుపమమైనయాత్మచతు♦రాననరూఢికిఁ దోడు సత్యవ
ర్తనము మెఱుంగుపెట్ట విబు♦ధప్రకరంబుల కెల్లఁ బెద్దయై
మనుమనిన న్గళాకలన ♦ మానితుఁజేసినసద్దయార్ద్రహృ
ద్వనరుహుఁడౌ మహామహుఁ బి♦తామహుని న్నుతియింతు నెంతయున్. 1856

మహేంద్రవిజయము, ఆ 1 పద్య 5.

హరిహరస్తుతి.

సీ. దక్షాధ్వరధ్వంసకుండును ♦ యజ్ఞవిధ్వంసియు, నై లోకనుతులఁ బెం♦పారువారు
కందర్పజనకుండుఁ ♦ గందర్పదర్పఘ్నుఁ, డమనుండు, నై లీలఁ ♦ దనరువాఁడు
భువనసంభర్తయు ♦ భువనసంహర్తయు, నన నాప్తగుణకృత్యు♦లైనవారు
భూధరోద్ధారియు ♦ భూధరావాసియు, నగుట నిత్యప్రీతి ♦ నెగడువారు

గీ. విషధిజాతంబులగు రత్న♦విషములురమునఁ, గప్పుకంఠంబుఁగా సేయ♦నొప్పువారు
భుజగశయనుండు భుజగవి♦భూషణుండు, నెపుడుఁ గరుణతో వరదుల♦యియ్యెడరు మాకు.

హరివంశము, ఆ 6.

సీ. అభ్రంకషంబైన ♦ యాలపోతునితండు, త్రుంచినాఁడీతండు ♦ పెంచినాఁడు
సాధుసమ్మతముగా ♦ సామజంబునితండు, గాచినాఁడీతండు ♦ వ్రేల్చినాఁడు
బర్హిర్ముఖాగ్రమై ♦ పర్వతేశునితండు, దాల్చినాఁడీతండు ♦ వాల్చినాఁడు
ఫణపరంపరతోడి ♦ పన్నగేంద్రు నితండు, మెట్టినాఁడీతండు ♦ చుట్టినాఁడు

గీ. నేఁడు నాఁడును నాఁడును♦నేఁడు మనకుఁ, జూపఁ జెప్పంగఁ జెప్పంగఁ♦జూపఁగలిగె
ననుచుఁ గొనియాడు సంయమి♦జనుల కొదవె, రజతగిరిమీఁద హరిహరా♦రాధనంబు.

ఉత్తరహరివంశము, ఆ 2 పద్య 180.

సీ. బవరాననూతుఁడై ♦ పాథ్థనకాతండు, నచ్చినాఁడీతండు ♦ మెచ్చినాఁడు
చంచత్కృపానూర్తిఁ♦బంచాస్త్రునాతండు, పెంచినాఁడీతండు♦నొంచినాఁడు
శేషపన్నగరాజు ♦ సెజ్జగా నాతండు, బ్రాల్చినాఁడీతండు ♦ దాల్చినాఁడు
హాలాహలముఁ జూచి♦యల్లంత నాతండు, చెంగినాఁడీతండు ♦ మ్రింగినాఁడు

గీ. చక్రియాతండు వసుమతీ♦చక్రియితఁడు, నననపుఁడాతఁడీతఁడు♦హరణపరుఁడు
విశ్వమయుఁడాతఁడీతండు ♦ విశ్వనాథుఁ, డనుచు హరిహరసాధుల♦నభినుతింతు.

శివజ్ఞానదీపిక.

శ్రీకృష్ణస్తుతి.

సీ. ప్రాణంబుతోఁగూడ ♦ రక్కసిచన్నుల, పాలుద్రావిన ప్రౌఢ ♦ బాలుఁడీతఁడె
వేడ్కమీఁద జాఱువారు ♦ వితతచిలోకమూలమే, చ్చించిన యాజగ♦జెట్టి యితఁడె
దుర్వృత్తుఁడగు కంసుఁ ♦ దునిమి యాతని తండ్రిఁ, బట్టంబుగట్టిన♦ప్రభుఁడితండె
సత్యభామకుఁ బారి♦జాతంబు పైఁగల, కోర్కె దీర్చిన దని♦షుండితండె

47

గీ. వెన్నలును గోపికాచిత్త ♦ వృత్తములును, నరసి మ్రుచ్చిలనేర్చిన ♦ హరి యితండె
శ్రుతిశిరోభాగములఁ దన ♦ శుభగచరణ, సరసిజామోదమును గూర్చు ♦ చతురుఁ డితఁడె.
భారతము, ఉద్యో, ఆ 3 పద్య 175.

శా. ఓనారాయణ! యో మురాసురహరా! ♦ యో భక్తచింతామణీ!
యో నీలాంబుదవర్ణ! యో గుణనిధీ! ♦ యో లోకరక్షామణీ!
యో నీరేజమహాపత్త్రనేత్ర! కృప నా ♦ యుల్లంబులో నుండవే
యో నా వేభవబంధముల్ చెఱుపవే ♦ యో దేవకీనందనా! 1861

శా. గోవిందాయ నమోనమో భగవతే ♦ గోపాలభర్త్రే నమో
దేవేశాయ నమోనమో మురభిదే ♦ దిక్పాలకర్త్రే నమో
భావజ్ఞాయ నమోనమో మదహృతే ♦ పాపప్రహర్త్రే నమో
శ్రీవత్సాయ నమో యనంగ శుభముల్ ♦ చేకూరు మాకెప్పుడున్. 1862
ఉత్తరహరివంశము, ఆ 2 పద్య 129, 130.

శా. శ్రీకైవల్యపదంబుఁ జేరుటకునై ♦ చింతించెదన్ లోకర
క్షైకారంభకు భక్తపాలనకళా ♦ సంరంభకున్ దానవో
ద్రేకస్తంభకుఁ గేళిలోలవిలస ♦ ద్దృగ్జాలసంభూతనా
నాకంజాతభవాండకుంభకు మహా ♦ నందాంగనాడింభకున్. 1863
భాగవతము, స్కం. 1 పద్య 1.

సీ. వీఁడె పేరక్కసి ♦ విగతజీవఁగఁ జన్నుఁ, బాలు ద్రావిన మేటి ♦ బాలకుండు
వీఁడె నందుని ♦ వెలఁదికి జగమెల్ల, ముఖమందుఁ జూపిన ♦ ముద్దులాఁడు
వీఁడె మందలో ♦ వెన్నలు దొంగిలి, దర్పించి మెక్కిన ♦ దాపరీఁడు
వీఁడె యేలయించి ♦ వ్రేతలమానంబు, చూఱలాడిన లోక ♦ సుందరుండు
గీ. వీఁడు లేకున్నపుర మటవీస్థలంబు, వీనిఁ బొందని జన్మంబు ♦ విగతఫలము
వీనిఁ బల్కని వచనంబు ♦ విహగరుతము, వీనిఁ జూడని చూడ్కులు ♦ వ్యర్థలు వ్యర్థలు.
భాగవతము, స్కం. 9 పద్య 1249.

మ. జయ గోవింద! ముకుంద! చక్రధర! కం ♦ సద్వేషి! సాత్రాజితీ
ప్రియ! నారాయణ! కౌస్తుభాభరణ! కుం ♦ భీతాహ్రిపారీణ! కా
ళియదర్పఘ్న! పతంగవాహ! వనమా ♦ లీ! కృష్ణ! వైకుంఠశా
యి! యశోదాత్మజ! భక్తవత్సల! మురా ♦ రీ! గోపికావల్లభా. 186
పారిజాతాపహరణము, ఆ 2 పద్య 56.

సీ. కోఱమాలి విసమిష్ట◆కఱకురక్కసి జెండి, పటుప్రమీరాసురబండి◆విఱుగఁద్రొక్కి
వాఱిగొప్పచేరితల◆మొఱఁగి వెన్నలు మెక్కి, తఱిమాచి వస్త్రలు◆పెఱికిదాచి
యలచేతఁగొండఁ జూ◆పలువోగడఁగఁబూని, సెటిసిప్టులో లివేల్పు◆మఱియడంచి
చిఱుతపాయపుగొల్ల◆తెఱవల వలపించి, మఱపకపనులఁ బ◆ల్మఱుఁగుదాచి
గీ. వెలుపెలుంగక మసువుస◆నులకికడిమి, పెఱయదక్కఁ కివిసదాలి◆బలునుఁదటిమి
మఱియుఁ జేగ తులువల◆నలును చేసి, పలు కఱివేల్పు నెవనెంతు◆గుఱిదలిర్ప.

సీమంతినీపరిణయము, ఆ 1.

శా. శ్రీవైదర్భివివాహవేదిక విరిం◆చిస్థాణుశక్రాదికం
బావిర్భావపమస్తభూమనమణీ◆హారప్రభాహారియై
యావేశన్ దివిమాయఁదోప్రియు నిజవి◆శ్వాకారతన్ శోఁమ స
ద్భావం బెన్న వెలుంగు కృష్ణుఁడు కృపన్◆బాలించు మమ్మెప్పుడున్. 1867

యాదవరాఘవపాండవీయము, ఆ 1.

మ. పరపుంభావకళానిరూఢి ధరణీ◆వామాక్షి క్రీడించి యం
త రతిశ్రాంతిని బ్రాల వక్షమునఁ ద◆త్స్త్రైచ్ఛవిస్ఫూర్తి మే
దురమై నెమ్మెయియందునిండ విలప◆ద్దూర్వాంకురగ్రాహియా
హరినీలంబనఁ బొల్చు కృష్ణుఁడు మదీ◆యాభీష్ట మిచ్చుం గృపన్. 1868

భోజసుతాపరిణయము, ఆ 1 పద్య 3.

శా. శ్రీలక్ష్మీజలజాక్షియంశములచేఁ◆జెల్వొందువారిం బదా
ర్వ్యలస్త్రీల ననేకరూపములచే◆శ్రీమీఱ నుద్వాహమై
యాలోలాక్షుల నేకరూపమగు సౌ◆హార్దంబుతో నేలు గో
పాలుం డెప్డు వసించు మామకమనః◆పద్మాంతరాళంబునన్. 1869

మూర్తిత్రయోపాఖ్యానము, కృత్యాది. పద్య 1.

శా. శ్రీరాధాధరబింబమున్ దొరయురా◆చిల్కన్ నిజోరస్స్థలీ
రారాజన్మణికాంతిరాఁబిలిచి త◆ద్రాకేందుబింబాననా
స్మేరాంకూరముచేఁ గృతార్థుఁ డనుచుం◆జెల్వొందు గోపాంగనా
జారగ్రామణి కృష్ణుఁ డీవుత మహై◆శ్వర్యంబు మాకెప్పుడున్. 1870

ఉత్తరరామాయణము, పీఠిక. పద్య 1.

శ్రీరంగశాయిస్తుతి.

సీ. అపవర్గకాంక్షచే ♦ నాఁకొన్నవానికిఁ, గంగ్రోలజున్న శ్రీ♦రంగశాయి
నిర్వాణదారిద్ర్య ♦ నిర్విణ్ణుఁ డగువాని, మ్రుంగిటిసేవధి ♦ రంగశాయి
సంసారమలవిమో♦చనము నాకాంక్షించు, పంగునుపైఁగంగ ♦ రంగశాయి
పరమార్థలాభత♦త్పరుఁడైనవానికి, ముంగొంగుపసిఁడి శ్రీ♦రంగశాయి

గీ. చెదరకాఁకటియమృతంబుఁ♦బిదికికొనఁగ, శృంగములులేనిమొదవు శ్రీ♦రంగశాయి
కోరువారలకోర్కులీఁ♦గోరివచ్చు, జంగమామరతరువు శ్రీ♦రంగశాయి. 1871

కవికర్ణరసాయనము, ఆ 1 పద్య 92.

సీ. శ్రీభూమినీళారు ♦ చిరముఖరాగ్గర, రసమధుపాయి శ్రీ♦రంగశాయి
ఘనతపోధనమనో♦వనజాతషట్పదాయు, రమ్యతరస్థాయి ♦ రంగశాయి
కద్రూతనూజాగ్రజ ♦ ఘనఫణామండల, రమ్యతల్పకశాయి ♦ రంగశాయి
నిజపదాశ్రితభక్త♦నివహకామితమనో, రథఫలదాయి శ్రీ♦రంగశాయి

గీ. రాజలోత్తుంగమఘయాయి ♦ రంగశాయి, రాఘవార్చనాపముదాయి♦రంగశాయి
రావణానుజవరదాయి ♦ రంగశాయి, రక్షరక్షదయానిధీ ♦ రంగశాయి. 1872

పద్మినీపరిణయము, ఆ 2 పద్య 48.

సీ. పంకజబంధుబిం♦బస్థాయి త్రైలోక్య, మంగళదాయి శ్రీ♦రంగశాయి
సకలజనానంద♦సంధాయి గరుడతు, రంగమయాయి శ్రీ♦రంగశాయి
సహ్యకన్యాతటాం♦చలకులాయి ప్రపంచ, రక్షణోపాయి శ్రీ♦రంగశాయి
యఖిలదైవతసంస♦దధిశాయి యగణిత, బ్రహ్మాండకాయి శ్రీ♦రంగశాయి

గీ. నిఖిలజగదింద్రజాలంబు ♦ నెఱపుమాయి, యచ్చ్యులకునెల్ల మొదల న♦చ్చైనవాయి
కొలుచువారల పాలిటి ♦ తలఁపురాయి, రావణానుజదాయి శ్రీ♦రంగశాయి. 1873

వాల్మీకిచరిత్రము, ఆ 2 పద్య 32.

శ్రీరామస్తుతి.

శా. శ్రీవైదేహమతన్ భృగూద్వహజయ♦శ్రీనజ్జభృచ్చాపలీ
లావాప్తిన్వరియించి సత్కుశలవ♦త్వామూల్యమాంగల్యతీ

సాపాలంబగు నాపరిగ్రహాయుగంబగోష్ఠ్యస్యహార్దంబునన్
సేవింపందగు రామచంద్రుఁడుశుభశ్రీలిచ్చు మాకెప్పుడున్. 1874
హరిశ్చంద్రనలోపాఖ్యానము, ఆ 1 పద్య 1.

శా. శ్రీరామాంశజరైనజానకి యురస్సీమాంతరాత్యంతవి
స్తారప్రోజ్జ్వలహారనాయకమణీ సందర్శితంబౌ నిజా
కారం బారసి యన్యకాంతయను శంకం జెందునం జెంచి ల
జ్జారీరత్నము నంకపీఠి నిడు సీతాభర్త నన్ బ్రోవుతన్. 1875
షాంసవింశతి, ఆ 1 పద్య 1.

చ. కనుఁగొనఁ జేరెడం బుడమి కానుపుచక్కవకుంకుమద్యుతిన్
బెనఁగొను క్రొత్తముత్తియపుఁ జేరు సముజ్జ్వలసాంధ్యరక్తిమం
బెనసినతారకాళియన నింపెసలారు దినేంద్రవంశపా
వనుఁడగు రామచంద్రుఁ దనవద్యకృపారసదృష్టిఁ బ్రోచుతన్ 1876
శకుంతలాపరిణయము, పె. నా. ఆ 1 పద్య 3.

శా. శ్రీసీతాసతికేళియం దభిముఖాసీనప్రియోరస్స్థలో
ద్భాసిప్రస్ఫుటహారరత్నకలితాత్మచ్ఛాయనీక్షించి య
వ్యాసంగేహముఁజెందఁ దద్గళమునం దాహారముం బూన్చు శ్రీ
కౌసల్యాతనయుండు మత్తనుగదాఖరోద్ధతుల్ మాన్చుతన్. 1877
ఇందుమతీపరిణయము, మ. నృ. ఆ 1 పద్య 3.

శా. శ్రీగంజిల్ల నొనర్చుఁ గావుత శిలాజీవప్రధానప్రథా
ధౌరంధర్యముఁ గాంచి దారుశకలద్వంద్వంబునుం బాదుకా
కారంబూని భజింప భూభరణభాగ్యస్ఫూర్తిఁ గల్పించు సీ
తారామాంఘ్రియుగంబు మాకు స్వసుఖోదారాయు రైశ్వర్యముల్. 1878
మహేంద్రవిజయము, ఆ 1 పద్య 1.

ఉ. శ్రీకమనీయదర్శనుఁడు సేవకమానసమోదకృద్ఘనా
లోకుఁడు రమ్యతారకుఁడు లోకచయాభయదాంబకుండు భ
వ్యాకృతిభావిభాసితుఁడు నై తనరారెడు రామచంద్రుఁ డ
స్తోకకృపాకటాక్షములఁ జూచి సదా మముఁబ్రోచుఁ గావుతన్. 1879
నయనోల్లాసము, ఆ 1 పద్య 1.

లక్ష్మణస్తుతి.

మ. నిజనిద్రాలసతావిహీనమెదల♦న్నిర్నిద్రితావృత్తిఁబూ
నిజగత్పాలనహృతిపరివాదముడుగ♦న్విశ్వావనోత్సాహియై
యజరాశాలివిఘాతికిన్ వనవిహా♦రాధారమై పొల్పు మూ
రిజనప్రస్తుతశేషభావనిరతున్ ♦ శ్రీలక్ష్మణున్గొల్చెదన్. 1880

హరిశ్చంద్రనలోపాఖ్యానము, ఆ 1 పద్య 4.

ఉ. కంటికి ఱెప్పవోలెఁ దన♦కంటె మఱెవ్వరు సేవకుల్గలా
రంటకుఁ బాత్రమై వదినె ♦ యన్నయు సంతసిలంగ భారమ
న్నింటను దానె పూని కడు♦నెమ్మదిఁగావఁగఁగొల్వదంటయున్
బంటును నైన లక్ష్మణునిఁ ♦ బ్రార్థనఁ జేసెద నిష్టసిద్ధికిన్. 1881

నయనోల్లాసము, ఆ 1 పద్య 3.

భరతస్తుతి.

ఉ. అంచితరాజ్యరక్షకఖి♦లావనపావన రామపాదుకల్
గాంచినమేటిగావునన ♦ కంటకకోమలతాయుతాత్మని
శ్చంచలభావనాసరణి ♦ సారెఁజరింపఁగ నమ్మహాత్మ సం
ధించితదాత్మతన్నగు సు♦ధీనిరతున్ భరతున్ భజించెదన్. 1882

హరిశ్చంద్రనలోపాఖ్యానము, ఆ 1 పద్య 3.

మ. భగవద్భక్తియుఁబోలె భాగవత సే♦వాయుక్తి భక్తాళికిం
దగు నన్మాటకు సూటిగాఁగ భగవ♦త్సంబంధమౌ పాదుకా
యుగళం బౌఁదలయందుఁ దాల్చికొని యా♦ర్యుల్మెచ్చఁ బూజించి భ
వ్యగుణశ్రీగణనీయుఁడైన భరతుం ♦ బ్రార్థింతు నశ్రాంతమున్. 1883

నయనోల్లాసము, ఆ 1 పద్య 4.

శత్రుఘ్నస్తుతి.

మ. లవణోదాత్తశరప్రకర్షహృతిలీ♦లాధీరసారాచలా
[illegible]వమాత్మశ్రితరామభద్రపదర♦క్షాలక్ష్మియుం గార్ముకా

రవనిర్భిన్నసితమేఘనాదతనయుఁడై ◆ రంబూని త్రిలోక్యసం
స్తవనీయాగ్రభపత్రయాచరితుఁడై ◆ శత్రుఘ్నుఁ బ్రార్థించెదన్. 1884

హరిశ్చంద్రనలోపాఖ్యానము, ఆ 1 పద్య 5.

శా. స్వామిం గొల్చుటకంటెఁ దచ్చరణదా◆సశ్రేణి సేవించుటెం
తే మేలంచుఁ దలంచువాఁ డగుటచే ◆ భృత్యానుభృత్యత్వసు
స్థేమన్ మత్సర్వదా భరతున◆న్ స్ఖన్ సాహచర్యక్రియా
స్వామీచీన్యమునస్ఫురించు ఘనుఁడై ◆ శత్రుఘ్నుఁ బ్రార్థించెదన్. 1885

వయనోల్లాసము, ఆ 1 పద్య 5.

ఆంజనేయస్తుతి.

సీ. తరుణార్కకబళనో◆ద్ధతిఁ జూపె నెవ్వాఁడు, రుచులచే ఫలమోహ ◆ రుచులచేత
నకలంకరామ ము◆ద్రికఁ జూపె నెవ్వాఁడు, నయముచే హృత్కుశే◆శయముచేత
మున్నీరు పల్వలం◆బుగ దాఁటె నెవ్వాఁడు, జవముచే గుణగణా◆ర్ణవముచేత
నక్షశిక్షాప్రౌఢి ◆ నలరారె నెవ్వాఁడు, రణముచే నియమధా◆రణముచేత
గీ. ధరణి నెవ్వాఁడు దానవ◆ద్విరదదళన, విహృతిఁ దనకేసరికిశోర◆వృత్తిఁ దెలిపె
నతనిమత్కావ్యభవ్యవా◆గమృతఘటన, మంజులస్వాంతు హనుమంతు◆మదిఁ దలంతు.

వనుచరిత్రము, ఆ 1 పద్య 8.

చ. కమలదళాక్షు భక్తుల క◆గాధభవార్ణవ మింతబంటియ
నిమణఁగటిస్థలంబునఁ గ◆రంబిడి రాముఁడె సర్వదైవతో
త్తముఁడని చాటుచుండెడి వి◆ధంబున దక్షిణపాణి నెత్తి ని
త్యమును బ్రతాపముద్రి నల◆రారు సమీరకుమారుఁ గొల్చెదన్. 1887

చంద్రభానుచరిత్రము, ఆ 1 పద్య 3.

ఉ. తిరముగ వింట వేవెలుఁగు◆ దేవునిఁ గన్గొని పట్టియూస ని
బ్బరముగ నేఁగి చేఁగడిమిఁ◆బట్టినలావరి నేలచెల్వకూఁ
తురిచెలువంపుటునిరొద◆తుందుడుకెల్లను దీర్చినట్టి యా
కరువలిపట్టి నాదుమదిఁ◆గల్గినకోరిక లెల్ల నీవుతన్. 1888

బహులాశ్వచరిత్రము, ఆ 1 పద్య 8.

ఉ. పాయక కొల్తు రామజన◆పాలుఁడు జానకిఁ జూడ నంపఁ బో
దోయధి గోష్పదంబు క్రియఁ◆దాఁటఁ జవాలున దాఁటి లంక క
త్యాయతలీలఁ బోయి దివి◆జారుల దోషులఁ బోలెఁ బట్టి బా
హాయతశక్తిఁ గొట్టి సతి◆నారసి తద్విభుఁ గన్న మారుతిన్. 1889

అప్పకవీయము, ఆ 1 పద్య 15.

ఉ. ఎక్కడ రామకీర్తన మె◆కించుక యేఁ విన నైన వేడ్కఁ దా
నక్కడ వచ్చి రంజిలి కృ◆తాంజలి యై ప్రమదాశ్రుపూరముల్
పిక్కటిలంగ మైఁ బులక◆పుంజము జాదుకొనంగఁ బాడుచున్
జొక్కుచు నాడు నయ్యనిల◆సూనుఁ బ్రభానతభానుఁ గొల్చెదన్. 1890

వాల్మీకిచరిత్రము, ఆ 1.

ఉ. దంతనిశాతహేతినిరు◆డంతనిశాచరకోటిధాటిదు
ర్దాంతనితాంతశక్రముని◆దాంతుని శాంతనిశాంతమానసున్
సంతతభక్తిమద్వనవ◆సంతుని కాంతనుకీర్తి నెంతయున్
మంతుకు నెక్కుపీరహను◆మంతుఁ దలంతు నిరంతరంబుగన్. 1891

తారాశశాంకవిజయము, ఆ 1 పద్య 16.

సీ. వనరాశిభంగంబు◆గనఁ జేసె నెవ్వాఁడు, కరము చేఁ బర్వతో◆త్కరము చేత
ఘనవలాహకశక్తిఁ◆గలిగించె నెవ్వాఁడు, రుషము చే వేగమా◆రుతము చేత
నరిపురవిస్ఫూర్తిఁ◆బరిమార్చె నెవ్వాఁడు, హేతి చే నిజనఖ◆హేతి చేత
తతమహామిత్త్రివ◆ర్ధన మూన్చె నెవ్వాఁడు, క్షణము చే మధురవీ◆క్షణము చేత
గీ. నవని నెవ్వాఁడు జానకీ◆స్వాత్మసూచ, నాంజనాత్మజవిఖ్యాతి◆నధిగమించె
నతని మామకకృతిచమ◆త్కృతికిఁ దలఁతు, మహితధీమంతు హనుమంతు◆మానసంతుఁ

చంద్రికాపరిణయము, ఆ 1 పద్య 8.

సీ. శైశవంబున నె భా◆స్కరు గ్రమింగె నితని తేజమున కే ఘనుఁ డింక◆సదృశుఁ డనుచు
హాటకతటోద్ధతి వజ్ర◆మడఁచె నీతని తనుద్రఢిమ కేమిటికిఁ బోల్పఁ◆దగు నటంచు
గురుధాటిఁ గడలిలో◆మెఱసె నీతని గతి, రతకు నెయ్యది యింకఁ◆బ్రతి యటంచు
వాలాగ్రమున గిరుల్◆వ్రాల్చె నీతని ధైర్య, సంపద కేక నెవ్వ◆సాటి యనుచు
గీ. జానకీరామచంద్రులే◆శౌర్యవంతు, పటుగుణస్ఫూర్తులప్పటి◆ప్పటికి నెంతు
రామహాశాంతు నతిదాంతు◆నధికశాంతు, నతులమతిమంతు హనుమంతు◆నభినుతింతుఁ

ఉత్తరరామాయణము, పీఠిక. పద్య 8.

ఉ. తావకపాదపద్మముల ♦ తాడన మొక్కటిపక్క నేపనుల్
గావు మదీయపాణులకుఁ ♦ గావునఁ జాడము వీనినంచు నీ
తావిభుమౌళిలనిల్పి భ్రమ♦యించుసఁ జూపెడురీతి మోడ్చుఁగే
ల్పావనభక్తిఁ బూనెడు కృ♦పావని పావని నెంతు నామదిన్. 1894

హంసవింశతి, ఆ 1 పద్య 7.

సీ. ఏవీరవర్యున ♦ హీనప్రతాపంబు, తాపంబుఁ గల్పించె ♦ దైత్యతతికి
నేమహామహు దివ్య♦నామసంతానంబు, తానంబుగా జగ♦త్త్రయముఁ బాడె
నేజిష్ణుపాదపం♦కేజపరాగంబు, రాగంబు భక్తాళి♦రాజి కొసఁగె
సరవినేకత్రికు♦జ్జ్వలదకూపారంబు, పారంబుఁ జూపె సు♦దారభంగి
గీ. నట్టిగుణవంతు సామంతు♦నరికృతాంతు, దాంతుఁ హరిపదస్వాంతుని♦తాంతశాంతు
రక్షితసమంతుభువని♦శాంతింతుఁ గాంతు, నచలపరకుంతుహనుమంతు♦నాశ్రయింతు.

నృసింహవిలాసము, ఆ 1.

మ. ఉదయాస్తాచలసీమల న్నిలిచి య♦య్యుష్ణాంశునింజేరి నె
మ్మది నాచార్యునిగా వరించి సకలా♦మ్నాయాదివిద్యార్థుఁడై
కదనక్షోణిని దైత్యవీరవరులన్ ♦ ఖండించి శ్రీరామకా
ర్యదయాళుండను నాంజనేయుని డగన్♦బ్రార్థింతు నశ్రాంతమున్. 1896

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

సీ. శోషితాంభఃపూర ♦ శుంభదంభోధిరా, డ్జంబాలపరిలుఠ♦జ్జలచరములు
తతదవీయఃప్రేషి♦తామితవ్యత్యస్త, సంచరగ్రహగణా♦ఖ్యంచితములు
బంభ్రమ్యమాణదు♦ర్భరకందుకచ్ఛటా, దభ్రవిభ్రమభూమి ♦ ధరవరములు
భూనభోంతరపరి♦స్ఫుటవలన్మక్షికా, పరికరాయమాణధా♦రాధరములు
గీ. వనధిలంఘనసమయభా♦స్వన్మరుత్కు, మారజంఘానముద్భూత♦మారుతములఁ
బ్రాగ్భవాకల్పదుర్భర♦పరికరతూల, విసరములనెల్లఁదూలంగ♦విసరుఁగాత 1897

కృష్ణభూపాలీయము, పద్య 6.

సీ. కలుము లీనోపఁడే ♦ కమలాప్తసుతరాజ్య, సంఘటనోపాయ ♦ చతురమంత్రి
యుష్టార్థము లొసంగఁ♦డే జానకీరఘు, వాన్యోన్యవ్యాకులశ్లవా♦ర్తైక దూత
చిరతరాయుర్వృద్ధిఁ ♦ జేయఁజాలండె లక్ష్మణజీవదానభి♦షగ్వరుండు
కళల నీనేరఁడే ♦ ఘనమౌని సంపూర్ణ, రామ సత్త్రైక పౌ♦రాణికుండు

గీ. పావనాకృతి శైవాంశభవుఁడు శ్రీహరిస్వరూపుఁడు భావివిరించ నుండు
నిరవధికకీర్తి యగు నాంజనేయమూర్తి, తత్ప్రసేవనములు జగత్పావనములు.
మహేంద్రవిజయము, ఆ 1 పద్య 7.

సీ. త్రిజగద్విభుత్వకల్పితచరిత్రస్ఫూర్తి, దగు సమీరేంద్రుఁ డెద్దానిఁ దెచ్చె
సర్వజంతువ్రాతచైతన్యహేతువై, తగుజగత్ప్రాణుఁ డెద్దానిఁ దెచ్చె
లోకభీకరదైత్యలుంటాకపటిమచేఁ, దగు రాఘవేంద్రుఁ డెద్దానిఁ గోసరెఁ
బ్రథితసంపూర్ణసంపత్ప్రదానఖ్యాతి, దగు మహీతనయ యెద్దానిఁ బడసె
గీ. నట్టి హారంబు నలుతపట్టాభిషేక, సమయసత్కారముగఁ దాల్చి యమరునట్టి
యాంజనేయుండు రామభూజాధిపతికి, భోగబలవిక్రమైశ్వర్యములనొసంగు.
రామమంత్రముక్తావళి, ఆ 1 పద్య 81.

గరుడస్తుతి.

ఉ. ఆయతచండతుండనిహతాహినికాయుని దప్తహాటక
చ్ఛాయుని సర్వవేదమయసన్నుతకాయుని దేవదానవా
జేయుని నప్రమేయుని నశేషవిహంగకులాధిపత్యధా
చేయునిఁ బ్రస్తుతింతు సుచరిత్రవిధేయుని వైనతేయునిన్. 1900
శ్రీరంగమహత్త్వము, భైర. ఆ 1 పద్య 8.

గీ. నామదిఁ దలంచెద సుపర్ణనామధేయు, మురహరవిధేయు నమరసమాజగేయుఁ
గనకనిభకాయు భక్షితకాద్రవేయు, శక్రకాంతిజితాత్రేయు వైనతేయు.
అప్పకవీయము, ఆ 1 పద్య 13.

చ. తన తనుకాంతి కాంచనకృతంబులరీతి రహించ మారుతా
శనవరభూషణౌఘములు సారెఁ గనుంగొని చేయిసాఁచి కై
కొనఁ బటుఫూత్కృతుల్ నిగుడ ఘోరఫణావళు లెత్త భీతిచా
లనమునహించు నైజసతులం గని నవ్వు సుపర్ణు వేఁడెదన్. 1902
హంసవింశతి, ఆ 1 పద్య 8.

మ. జననీదాస్యము బాపఁగాఁ దలఁచి యుచ్చైః కచ్ఛపేభంబులం
దనకాళ్ళం దవిలించి శతానికులజాతస్ఫీతభూజాతశా
ఖను యొక్కప్పలిడించి దైవతపతిం గంపింపఁగాఁ జేసి గ్ర
క్కున దివ్యామృత మర్విపైనను నచు తార్క్ష్యు స్వశక్తితోఁ గొల్చెదన్. 1903
భార్గవపురాణము, ఆ 1.

శా. దానుం డై సఖుఁడై ధ్వజంబయి సము♦ద్యద్వాహమై యాసనం
బై సద్వీజనమై వితానమయి య♦య్యబ్జాలయాకాంతుకు
ల్లాసం బొప్ప భజింపుచుండినమహా♦త్రయ్యాత్మకు న్విద్విషు
త్త్రాసాపాదిబలున్ బ్రశాంతుని గరు♦త్మంతు న్దలంతు న్మదిన్. 1904
రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 1 పద్య 4.

ఉ. అరవిందప్రభవాండభాండనికరం♦బబ్బింబుగన్ దుండకం
దరమందాని మెలంగు శ్రీరమణు న♦ద్వ్యల్లీలమై వీపునన్.
సరవిం దాల్ప ననల్పశక్తిగల యా♦ఛందోమయాకారుఁడౌ
గరుటామంతుఁడు మాకృష్ణరాయధరణీ♦కాంతాగ్రణిం బ్రోవుతన్. 1905
కృష్ణరాజవిజయము, ఆ 1 పద్య 8.

సుదర్శనస్తుతి.

సీ. దైతేయమదవతీ♦ధమ్మిల్లములతోడ, విరులనెత్తావికి♦ వీడుకోలు
దనుజసుధాంతకాం♦తాకటాక్షములతోఁ, గలికికాటుకలకుఁ ♦ గానివాపి
దానవమానినీ♦స్తనకుంభములతోడఁ, బసుపుఁబయ్యెదలకుఁ ♦ బాయుతెరువు
దైత్యావరోధన♦దయితాధరములతో, సొబగువీడెములకుఁ ♦ జుక్కయెదురు
గీ. చేసి సురసుందరీకరా♦శీరతాళ్ళ, వృంతచలితాంతకుంతల♦విలసదింద్ర
కులవధూటీలలాటికా ♦ కుంకుమంబుఁ, బదిలపఱుపఁ జక్రంబ నీ♦భరమకాదె.

మ. సతతంబు న్నతియింతు జంతుమయసం♦సారక్రియారక్షణా
క్షతశౌర్యక్షపితారిపక్షమగుటన్ ♦ సంగ్రామభీమభ్రమా
గతనేహోంతికదీర్ఘికాతటలుఠ♦త్కాంతచ్ఛిదాచ్ఛాదన
క్షతజక్షాళితకేళితామరసర♦క్షశ్చక్రిముం జక్రమున్. 1907
ఉత్తరహరివంశము, ఆ 3 పద్య 147, 149.

చ. అడరు గళాగ్రఘాటల మ♦హాముఖ వాంత సుధాంబుధారలు
న్బొడవగు వహ్నికీలములు ♦ పొంగుసుగాఁ జెఱ దైత్యకోటికి
న్బెడిదపుఁ గిన్కతో నెసరు ♦ వెట్టిన పెద్ద పసంటి వోలె నా
క్కడు పెన రాహు మస్తకము ♦ గొన్న సుదర్శన దేవుఁ గొల్చెదన్. 1908
ఆముక్తమాల్యద, ఆ 1 పద్య 9.

మ. క్షారిపీనోన్నతబాహుదండకృతసా♦హాయ్యంబునం దుర్నిరీ
క్ష్యరయస్ఫూర్తులశోణవిభ్రమముమిం♦చంగానరిప్రఖ్యయు

ర్వారఁ జెల్వార నజాండభాండతతి సంవ్యగ్రంబుగాఁ జేయు సు
స్థిరచక్రంబు మదీయ దుర్దశల సంక్షీణంబుగాఁ జేయుతన్. 1909

ఇందుమతీపరిణయము, మ. నృ. ఆ 1 పద్య 13.

మ. అనువేలంబుననంతకోటిహరిదశ్వాభాసమాహానమే
యనితాంతప్రథితాపముజ్జ్వలసహస్రార్కప్రదీప్యచ్ఛిఖా
ఘనమై శత్రుకరాళమయ్యు హరిభక్తశ్రేణికెల్లన్ సుద
ర్శనమై యార్తులఁ బాపు చక్రమొసఁగున్ సౌఖ్యంబు మాకెప్పుడున్. 1910

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 1 పద్య 6.

చ. అనువుగ దేనిఁ బూని వనజాక్షుఁడు సజ్జనరక్షణంబు దు
ర్జనగణశిక్షణంబును నిరంతరముం బొనరింపుచుండు న
య్యనుపమతేజమౌ బుధజనైకసుదర్శనమైన శ్రీసుద
ర్శన మొనగూర్చు మార్యమహీజాని కనూనజయోచ్ఛ్రయంబులన్. 1911

యతిరాజవిజయము, ఆ 1 పద్య 3.

పాంచజన్యస్తుతి.

మ. హరిపూరింపఁ దదాస్యమారుత సుగంధాకృష్టమై నాభిపం
కరుహక్రోడమిళిందబృంద మెదురేఁగ్రక్కం ముష్క్రియాపంక సం
కర దైత్యాను పరంపరం గమిచు రేఖం బొల్చు రాకా నిశా
కర గౌర ద్యుతి పాంచజన్య మొసఁగుం గళ్యాణ సాకల్యమున్. 1912

ఆముక్తమాల్యద, ఆ 1 పద్య 5.

మ. దినమున్ మ్రొక్కెద దుష్టపంచజనదైతేయోదరోచ్ఛేదవృ
త్తిని జన్మించుట దుష్టపంచజనదైతేయోదరోచ్ఛేదనం
బెనయుం జూడ మముం గలంచుటిదినీకేధర్మమంచాడు రే
ఖను గొండల్ ప్రతిమోయఁగా మొరయుశంఖశ్రేణికామాళికిన్. 1913

ఇందుమతీపరిణయము, మ. నృ. పద్య 14.

మ. కమలావల్లభుఁ డుల్లమం దలరువేడ్కం దన్నుఁ బూరింపఁ ద
త్కమనీయామలసస్మితాధరసుధాధారస్ఫురత్ఫేనవృం
దమొకో నా విలసిల్లుచుం బుధులకున్ సౌఖ్యంబులం గూర్చు శం
ఖము మాకీవుత సంతతంబఖిలమాంగళ్యంబులత్యాదృతిన్. 1914

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 1 పద్య 7.

క. ధన్యంబై హరిపూనుట, మాన్యంబై సకలసకల ♦ మండలికి నసా
మాన్యమగు పాంచజన్యము, జన్యములం గెలుపు సూర్య ♦ జనపతి కొసఁగున్.

యతిరాజవిజయము, ఆ 1 పద్య 6.

కౌమోదకీస్తుతి.

ఉ. యాదవ సార్వభౌమ భుజ♦దాయత బాహునియుక్తిఁ జేసి యం
దే దనుజేంద్ర సాళ్వపుర ♦ హేమమణీవరణంబు సంగతం
బై దివి నాత్మ కంకణము♦లందొక కంకణ మయ్యె నట్టి కౌ
మోదకి మోదకీలిత స♦ముజ్జ్వల కల్పకమాల్యఁ గొల్చెదన్. 1916

ఆముక్తమాల్యద, ఆ 1 పద్య 7.

మ. వరిణదత్కాంచనకింకిణీగణఘనా ♦ రావంబు గర్జాసము
ల్బణమైతోఁచ మురారివారిదమనా ♦ భాసిల్లఁ దద్ఘోర్మరు
, ద్రణసంప్రేరితమై ద్విషద్గిరులవ♦జ్రిప్రక్రియందాఁకి గీ
టణఁగంజేయు గదాయుధంబడచు మ♦ద్యన్మద్ధదోద్ధత్యముల్. 1917

ఇందుమతీపరిణయము, ము. వృ. పద్య 15.

ఉ, సాదరలీల నాత్మనయ ♦ నాంచలచాలనసంజ్ఞ సేసమా
పాదితవేగమై యమర ♦ సంఘము లుబ్బఁగ లేచి శత్రువ్యా
చ్ఛేదన మాచరించి హరి♦చిత్తము నుల్లసిల్లంగఁజేయు కౌ
మోదకి మమ్ము నిత్యముఁ బ్ర♦మోదిత చిత్తులఁజేసి ప్రోవుతన్. 1918

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 1 పద్య 8.

క. అరిదరకలనాస్పదమై, హరిదైదవకరసరోరు♦హంబువితానం
బుఁగడు నల కౌమోదకి, నిరతముఁ గృతిపతి కొసంగు ♦ నిఖిలశుభంబుల్.

యతిరాజవిజయము, ఆ 1 పద్య 4.

నందకస్తుతి.

మ. వరితతోర్ధ్వాధరభాగ పీఠ యుగళీ ♦ భాస్వత్త్సరుస్తంభ సం
స్థితిఁ దిండిరించెడు జాళువా మొనలివా ♦ దీప్తార్చిగా కజ్జలా
న్వితధూమాసిత రేఖ పైయలుగుగా ♦ విజ్ఞాన దీపాంకురా
కృతి నందం బగు నందకం బఘ లతా ♦ శ్రేణిచ్ఛిదం జేయుతన్. 1920

ఆముక్తమాల్యద, ఆ 1 పద్య 6.

మ. తనునీలాభసమిత్ప్రభావితవిభా ♦ ద్యద్గోర్గ్రహోభామకే
తునితాంతోత్థితధూమరేఖగతి స్వ ♦ ర్ధర్ధామకేతుద్యుతిన్
గని రక్తాభితచుద్దతార్చియన సం ♦ గంబయ్యెఁ దా నందకం
బనఁ బేర్గాన్న మహాద్భుతాసిమదరి ♦ వ్యాపాదనంబుం జేయూతన్. 1921

ఇందుమతీపరిణయము, మ. నృ. పద్య 16.

ఉ. స్పందితచిత్తదుష్టరిపు ♦ సంచయకంఠవిలుంఠనక్రియా
నందితదేవతార్చితఘ ♦ నస్ఫుటకల్పక ప్రసూమాలికా
బృందసుగంధయుక్తమయి ♦ పెంపువహించు సమస్తసజ్జనా
నందకమైన నందక మ ♦ నారతమున్ మముఁగాచుఁగావుతన్. 1922

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 1 పద్య 9.

క. బృందారకబృందావన, సందర్భవినిర్భరైక ♦ శక్త్యాకరమౌ
నందకము విహితమహితా, నందక మగుఁ గాత సూర్య ♦ నరనాథునకున్. 1923

యతిరాజవిజయము, ఆ 1 పద్య 5.

శార్ఙ్గస్తుతి.

చ. పిడికెడు కానుఁ గొప్పుఁ గని ♦ పేర్మిఁ ద్రివక్ర సమాంగి జేసితేఁ
బిడికెడు కానుఁ గొప్పుఁబయిఁ ♦ బెచ్చు గుణంబును గంటి నంచు నీ
ర్పడక నిజత్రివక్రతయుఁ ♦ బాయఁగ మ్రొక్కెడు నానుమాలిపైఁ
జడిగొన నమ్మురళీసుహరి ♦ శార్ఙ్గ ధనుర్లత గాచుఁ గావుతన్. 1924

ఆముక్తమాల్యద, ఆ 1 పద్య 8.

మ. ఋజుభావాదృతమయ్యు వక్రిమగుణో ♦ పేతాత్మకంబై పర
వ్రజదైకవికర్షణక్రిమకళా ♦ పరివ్యక్తమయ్యున్ సదా
నిజదైకవికర్షణక్రిమకళా ♦ నిర్ణిద్రమౌ తచ్ఛతు
ర్భుజుశార్ఙ్గంబు మదంగసంగతమహా ♦ భూరివ్యథల్ మాన్పుతన్. 1925

ఇందుమతీపరిణయము, మ. నృ. పద్య 17.

ఉ. ఖండనకేళిచండతర ♦ భావవిజృంభణశైలవిద్విష
త్ఖండనలోల విష్ణుకర ♦ తామరసంబున సారయుక్తమై
తాండవమాచరించు విబు ♦ ధభ్రమదావహమైన శార్ఙ్గకో
దండము మాకు నిత్యసుఖ ♦ దం బగుచున్ విలసిల్లుఁగావుతన్. 1926

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 1 పద్య 10.

ఉ. ధృతిఁ జెడ సాత్త్వికత్వము జనించిన కల్మషలవాలుగంటి భ్రూ
లతికల సామ్యముం గని చెలంగుట గెల్వ ఘటించు నంచ్యసం
తతమును శౌరి కోరికను ♦ దాలుచు శార్ఙ్గ మురప్రతాపదీ
పితునిఁగఁ జేయుచుంగాత సుక♦విస్తవనీయునా సూర్యరాయనిన్. 1927

యతిరాజవిజయము, ఆ 1 పద్య 7.

ఆదిశేషస్తుతి.

మ. శయనంబై యుపధానమై నిలయమై ♦ సచ్ఛత్రమై పాదుకా
ద్వయమై మంగళపీఠమై మృదులవ♦స్త్రంబై సమస్తోచిత
క్రియలం జక్రికి నిత్యసన్నిహితమూ♦ర్తిన్ బొల్చు శేషాహి న
క్షయమేధానిధిఁ గావ్యలక్షణకళా♦చార్యున్ బ్రశంసించెదన్. 1928

శ్రీరంగమహత్త్వము, భైర. ఆ 1 పద్య 2.

మ. హరినాభిన్ జనియించు నబ్జజుఁడు బా♦ల్యక్రీడనాసక్తి బం
ధురభోగాగ్రిమరత్నరత్నరుచిసం♦దోహైకవాంఛాప్తి త
ద్భరణోద్యుక్తతచే రచించినఫణా♦వ్యాసక్తపద్మప్రిగా
భరణశ్రీరహిఁ జెందు శేషుఁడు వచః ♦ ప్రాగల్భ్య మిచ్చుం గృపన్. 1929

భోజసుతాపరిణయము, ఆ 1 పద్య 8.

మ. స్థిరదీప్రప్రతిబింబితోరమణిఫణ♦శ్రీదీప్తులన్ భోగమం
దిరకేళీరతి లక్ష్మివల్లభునకున్ దై♦తేయారికిన్ లజ్జనొం
దు రమాదేవికి మోద మల్కఁగను మదిన్ ♦ దోడ్తోడఁ బర్యాయవృ
త్తి రహిం జేయుచు శేషుఁ డుంచుఁ గృతిమ ద్ధీవైభవోన్మేషముల్. 1930

ఇందుమతీపరిణయము, మ, నృ. ఆ 1 పద్య 10.

మ. ఘనశయ్యాసనపాదుకాంశుకసమ♦గ్రచ్ఛత్రిముఖ్యోల్లస
త్తనుభేదంబులచే రమాధవునకున్ ♦ దా శేషమై యుండుటన్
జనులెల్లం దను శేషుఁ డండ్రు వినుతిం♦చన్నిండు నత్యంతకాం
తు ననంతున్ స్మరభక్తి మింతు ఫణికాం♦తుం గొల్తు నశ్రాంతమున్. 1931

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 1 పద్య 1.

ఉ. ఇలను ధరించు సేవ్యుని య♦హీనఫణాఫలకంబు లేని మే
నలరులసెజ్జయై యలరు♦ నాహరి కట్టి యనంతమూర్తి ని

స్త్రులతరకీర్తి పూర్తి నిడి • తోరపుఁగూరిమిఁ బ్రోచుఁగాత ని
ర్మలనుగుణాంకు వేంకటకు • మారమహీపతి సూర్యరాడ్విభున్. 1932

యతిరాజవిజయము, ఆ 1 పద్య 6.

విష్వక్సేనస్తుతి.

క. శ్రీరమణచరణసేవా,చారనిమా ఘావదాను • సత్కీర్తిజయ
శ్రీరాజమానుదానవ, వీర • గస్త్యేనుఁదలఁతు • విష్వక్సేనున్. 1933

శ్రీరంగమహాత్మ్యము, భైర. ఆ 1 పద్య 4.

ఉ. త్యాజ్యజనాఘశాసనవి • ధానముహుళ్ళలనక్రియామహో
పాప్రిజ్యతగొన్న వేత్రము క • రంబునఁదాల్చి యజాండభాండసా
మ్రాజ్యధురంధరుండయి ర • మావరభుక్తవిముక్తశేషమే
భోజ్యముగా గ్రహించుమహిత • భుగ్ద్యుతి సైన్యపతి న్భజించెదన్, 1934

రుక్మిణీకల్యాణము, జ. వేం, రం. ఆ 1 పద్య 5.

మ. ఇభవక్త్రాదికపారిషద్యపటలం • బెల్లప్డు నుద్యత్తటి
త్ప్రిభ పాణిప్రచలత్సువర్ణమయవే • త్రప్రాప్తసంజ్ఞన్ జగ
త్ప్రిభవద్విఘ్ననివారణార్థము హరి • ద్భాగంబులం బర్వ స
త్ప్రభ నన్వర్థసమాహ్వయంబు గను వి • ష్వక్సేను సేవించెదన్. 1935

ఇందుమతీపరిణయము, మ. నృ. ఆ 1 పద్య 9.

వీరభద్రస్తుతి.

ఉ. కేలు మొగిడ్చి గొల్చెదను • గేవల దీనజనావనక్రియో
ద్వేలదయాపముద్రు రిపు • వీర మహాప్రళయోగ్రరుద్రు భ
క్తాళిగృహీతభద్రు రుచి • రాత్మముఖోపరిలగ్నభద్రికా
శీలలనాకపోలయుగ • లీనహరిద్రుని వీరభద్రునిన్. 1936

రాఘవపాండవయాదవీయము, ఆ 1.

రవిస్తుతి.

చ. అనుపమదివ్యమూర్తియను • నంతియకాదు భవాష్టమూర్తులం
దును పరమూర్తిదాన ప్రభ • తోడ జగజ్జనరాజికెల్ల నిం

ఒనయము దాన దృష్టియను ♦ నంతియకాదు త్రిలోచనాదిలో
ఘనములు దానయైన రవి ♦ చారునిజప్రభమాకు నీవ్రతన్. 1937

కుమారసంభవము, ఆ 1 పద్య 6.

కుమారస్తుతి.

క. తనజనకుఁ డుదుస్థాణువు, జననియపర్ణాఖ్య దా వి♦శాఖుం డనఁగాఁ
దనరియు నభిమతఫలములు, జనులకు దయ నొసఁగుచుండు♦షణ్ముఖుఁ గొలుతున్.

కుమారసంభవము, ఆ 1 పద్య 8.

మల్లికార్జునస్తుతి.

మ. అమలజ్ఞానసుదీపవర్తిఁ గొని వృ♦త్త్యాచారుఁడై వేడ్కశా
స్త్రములందున్న పదార్థ మెల్లఁ గొని వి♦ద్యుత్ప్రీతిఁ గావించు వా
ని మహాత్మ్యం బనఁ బొల్చు పుణ్యనిధి వా♦ణీముఖ్య సర్వజ్ఞ జం
గమలింగం బగు మల్లికార్జును సదా ♦ కల్యాణుఁ గీర్తించెదన్. 1939

కుమారసంభవము, ఆ 1 పద్య 15.

హయగ్రీవస్తుతి.

శా. క్షీరాంభోధిలసత్తరంగపటలీ ♦ శీతీకృతాష్టాపదో
దారాశ్వత్థమహీజమూలమునఁ బ♦ద్మస్థాయియై శిష్యుల
త్యారూఢస్థితి శాస్త్రముల్ చదువఁగా ♦ వ్యాఖ్యానముద్రాన్వితుం
డై రాజిల్లు హయాననుం గొలుతు వి♦ద్యాజాలహృద్యాననున్. 1940

మ. అకలంకస్థితి శంఖచక్రవిలస♦ద్వ్యాఖ్యానముద్రాసుపు
స్తకయుక్పాణి చతుష్టయుండు పరప♦ద్మస్థుండు శుభ్రాంశుమం
డ్యక్కృతాహానుఁడు జ్ఞానదుండు హయవ♦క్త్రస్వామి నిత్యంబు మా
మకచిత్తంబున నిల్చి కూర్చు మృదుశుం♦భద్వాక్య సందర్భమున్. 1941

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 1 పద్య 11, 12.

విఘ్నేశ్వరస్తుతి.

చ. తను వసితాంబుదంబు సిత♦దంతయుగం బచిరాంశు లాత్మగ
ర్జన మురుభిస్సనంబు గర♦సద్రుచి శక్రశరాసనంబు నై

చన మదవారివృష్టి హితసస్యసమృద్ధిగ నభ్రవేల నాఁ
జను గణనాథుఁ గొల్తు ననిశంబు నభీష్టఫలప్రదాత గాన్. 1942

కుమారసంభవము, నన్నె. ఆ 1 పద్య 7.

ఉ. అల్లన తుండమెత్తి శివు సౌఁదలయేటిజలంబు పీల్చి సం
ఫుల్లతఁ బాదపీఠమున హొంతనయున్న సహస్రనేత్రుపైఁ
జల్లి శివార్చనాకమలసంహతిఁ బ్రోక్షణ సేయునట్లు శో
భిల్లు గజాననుండు మదభీప్సితసిద్ధికరుండు గావుతన్. 1943

విజయసేనము, ఆ 1.

ఉ. గ్రక్కున నేత్రయుగ్మము కరద్వితయంబున మూసిపట్టి యా
మిక్కిలికంటికిం దనదు మిక్కిలిహస్తము మాటుచేసి యిం
పెక్కుడు బాలకేళిఁ బరమేశ్వరుచిత్తము పల్లవింపఁగాఁ
దక్కక ముద్దునం బొలుచుదంతిముఖుం గొలుతున్ బ్రసన్నుఁగాన్. 1944

దశకుమారచరిత్రము, ఆ 1 పద్య 5.

చ. తనరఁగఁ గుచ్చి యంబిక ముదంబునఁ గౌఁగిటఁ జేర్చుచో ఘన
స్తనయుగకుంభయుగ్మములు దాకొని యొప్పునకై యనూయమైఁ
జెనకి కనంగ నొండొకటిఁ జేరినలాగున నుల్లసిల్లఁ జెం
పెనసినవానిఁ బ్రీతి నుతియించెద నేనికమోమువేలుపున్. 1945

నృసింహపురాణము, పీఠిక. పద్య 5.

చ. పరముఁడు కంధరస్థలముపై నిడి వేడుక ముద్దులాడఁగాఁ
గరమునమౌళి గంగయుదకంబులఁ మెల్పునఁ బీల్చి యూఁదిశీ
కరములు భూమణీందునకు గౌరవతారకలీలఁ జేయు త
త్కరివదనుండు మత్కృతికిఁ దానుముఖస్థితితోడఁ దోడగున్. 1946

విక్రమసేనము, ఆ 1.

శా. జేజే యంచు భజింతు నిష్టఫలసంసిద్ధుల్ మదిం గోరి ని
ర్వ్యాజప్రౌఢకృపావలంబునిఁ గటప్రస్యందిదానాంబునిం
బూజాతత్పరదేవదానవకదంబున్ బాలకేళీకళా
రాజత్కౌతుకరంజితోరగపతి ప్రాలంబు హేరంబునిన్. 1947

శృంగారనైషధము, ఆ 1 పద్య 4.

సీ. కలితశుండాదండ గండూషితోన్ముక్త, సప్తసాగరమహా జలధరములు
[illegible]క్రియాకేళి వశవర్తిస్వర్ణ, మేదినీధరరత్న మేఖలములు

పక్వజంబూఫల♦ప్రకటసంభావనా, చుంబితభూభృత్క♦టంకములు
వికటకండూలగం♦డకరేహామండలీ, ఘట్టితబ్రహ్మాండ ♦ కర్పరములు
గీ. శాంభవీశంభులోచనో ♦ త్సవకరములు, వాసవాద్యమృతాశన ♦ వందితములు
విఘ్నరాజముఖోల్లాస ♦ విభ్రమములు, మించి విఘ్నోపశాంతిఁగా♦వించుఁగాత.

హరవిలాసము, ఆ 1.

ఉ. ఆదర మొప్ప మ్రొక్కెదను ♦ నద్రిసుతాహృదయానురాగసం
పాదికి దోషభేదికిఁ బ్ర♦పన్నవినోదికి విఘ్నవల్లికా
చ్ఛేదికి మంజువాదికి న♦శేషజగజ్జననందవేదికిన్
మోదకఖాదికిన్ సమద♦మూషకసాదికి సుప్రసాదికిన్. 1949

భాగవతము, స్కం. 1 పద్య 5.

మ. తొలుప్రొక్కుల్ గొనువేల్పుఁ గొల్తు శశభృ♦త్కోటీరుఁ గోటీరట
త్కలభూషాంకితగాత్రు గాత్రమరసం♦ఘుష్టోత్రివేళానిర
ర్గళధారాళకటప్రదానతటినీ♦రక్తద్విరేఫాళికా
కలికాలోలవిచారుఁ జారుహరి భు♦క్ప్రాలంబు లంబోదరున్. 1950

జైమినిభారతము, ఆ 1 పద్య 4.

ద్విపద. సారంబుగా వేద♦ సమకొల్పు బీజ, పూరంబువలకేలఁ♦బొలుచురత్నాల
హారంబు డాకేల ♦ నాదిత్యమకుట, హీరంబు నెదఁగల్గు ♦ హేరంబుఁ బొగడి.

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన.

ఉ. అంకముఁజేరి శైలతన♦యాస్తనదుగ్ధము లానువేళ బా
ల్యాంకవిచేష్టఁ దొండమున ♦ నవ్వలి చన్గబళింపఁబోయి యా
వంకకుచంబుఁ గాన కహి♦వల్లభహారముఁ గాంచి వే మృణా
ళాంకురశంక నంటెడు గ♦జాస్యుని గొల్తు నభీష్టసిద్ధికిన్. 1952

మనుచరిత్రము, ఆ 1 పద్య 4.

చ. అరుదుగ వామభాగలల♦నాకలనాచలనాస్త్రుఁడైన యా
హరు గురుఁ గాంచి తాను స♦దాకృతిఁ దాఁగతి నేకదంతుఁడై
కరికరిణీగుణంబులు మొ♦గంబునఁ దాల్చి జగంబు లేలు నాం
తరకరుణాసనాథు గణ♦నాథు మరుద్గణనాథుఁ గొల్చెదన్. 1953

నరసభూపాలీయము, పద్య 6.

సీ. చంద్రఖండకలాపుఁ♦జారువామనరూపుఁ, గళితచంచలకర్ణుఁ ♦ గనకవర్ణు
హాటకోజ్జ్వలబాహు♦మూషికోత్తమవాహు, భద్రేభవదను స♦ద్భక్తసదను

సన్మునిస్తుతిపాత్రు ♦ శైలసంభవపుత్త్రు, ననుదినామోదు వి ♦ ద్యాప్రసాదుఁ
బరశువరాభ్యాను ♦ బాశాంకుశోల్లాను, నురుతరఖ్యాతు నా ♦ గోపవీతు
గీ. లోకసన్నుతగుణవంతు ♦ నేకదంతు, నమితహేరంబు సత్కరు ♦ ణావలంబు
విమలరవికోటితేజు శ్రీ ♦ విఘ్నరాజుఁ, బ్రథితవాక్ప్రౌఢి నెప్పుడుఁ ♦ బ్రస్తుతింతు.
మొల్లరామాయణము, ఆ 1.

మ. నిజదంతప్రసవంబు హస్తమధుపో ♦ న్మేషంబు హేరావళీ
భుజగవ్రాతలతాసమేతము మదాం ♦ భోవారమారందమున్
భుజశాఖాగ్రశ్రుతిపత్త్రముల్ ఘటఫలం ♦ బుల్ గల్గి సొంపొందు నా
గజరాజానన కల్పభూజ మొసగుం ♦ గల్యాణసాఫల్యమున్. 1955
బహులాశ్వచరిత్రము, ఆ 1 పద్య 7.

చ. తనుఁ గని యొక్క యెత్తునని ♦ దక్షజయు న్నిటలాక్షుఁడు న్ముదం
బున నిరుచెక్కులుం గదిసి ♦ ముద్దు గొనంగ నొకింత నెమ్మొగం
బనువుగ వెన్కకుం దిగిచి ♦ యత్నవిహీనపరస్పరాస్యచుం
బనమునఁ దల్లిదండ్రులకుఁ ♦ బన్నుగఁ జూపు గజాస్యు నెన్నెదన్. 1956
అప్పకవీయము, ఆ 1 పద్య 22.

ఉ. ఒండురదంబు పోవిడిచి ♦ యొక్కనఁ జక్కని మొక్కలీఁడనన్
రెండవకొమ్ము తొండమున ♦ నేర్పున మాటి మతంగశృంగవే
దండములన్ గ్రహించి తన ♦ దాసుల కీఁబరికించి హస్తివ
క్త్రుండయి మాయజోయదొర ♦ కుం గొడుకై తగు వేల్పుఁ గొల్చెదన్. 1957
పాంచాలీపరిణయము, ఆ 1.

ఉ. మోదకహస్త హస్తిముఖ ♦ మూషకవాహన యేకదంత లం
బోదర తప్తకాంచనస ♦ ముజ్జ్వలవిగ్రహ బాలచంద్రరే
ఖాధృతమౌళి యంచుఁ దను ♦ నచ్చపుభక్తిఁ దలంచు వారలన్
మోదమువీఱఁ బ్రోచు గణ ♦ ముఖ్యుని విఘ్నపతిం దలంచెదన్. 1958
వాల్మీకిచరిత్రము, ఆ 1.

ఉ. మ్రొక్కులొనర్తుఁ గేలఁగవ ♦ మోడిచి జొక్కపుఁగొక్కుజక్కిపై
నెక్కుడుబల్వజీరునకు ♦ నిమ్ముగ సమ్మినవారి మేల్పనుల్
చక్కఁగఁజేయు దేవరకు ♦ జక్కెర గొబ్బెరపండు లుండ్రముల్
మెక్కెడు పాపజందెముల ♦ మేటికి బత్తిని మాటిమాటికిన్. 1959
నీలాసుందరీపరిణయము, ఆ 1.

మ. హరజూటానటదానగాంగ స్ఫురిఁ గుం♦ డాగ్రంబునం ద్రిప్పి సా
గరవం పెజ్జలజంబు తీర్చి సము♦ ద్యత్పుష్కరాక్షప్రసా
గరగౌర్య్యగ్రకరెంధరాంతరఫణి ♦ గ్రైవేయకం బద్భుత
స్ఫురణం బెంద్రి కొసంగి మున్సుఁగొను దే♦వుం డిచ్చు నిర్విఘ్నతన్. 1960
తారాశశాంకవిజయము, ఆ 1 పద్య 17.

మ. కలుషేభావళినాఁప నంకుశము వి♦ఘ్నధ్వాంతదర్శేణి వ్ర
క్కలు గావింప వరస్ఫురత్కులిశమున్ ♦ గర్వప్రమత్తారిపీ
రుల బంధింపఁగఁ బాశమున్ దమనో♦రుగ్రోజువుల్ మాన్పఁ బు
ష్కలదానాంబువు లూను వేల్పడఁమ మ♦త్కావ్యాంతరాయచ్ఛటల్. 1961
ఉత్తరరామాయణము, పీఠిక. పద్య 7.

ఉ. సంతత మేను లోఁ దలఁతు ♦ సంతస మొప్పఁగఁ గాంతిఁ బర్వు
కాంతుని పాలితత్రిదశ♦కాంతుని సర్వకళాతి కాంతునిన్
శాంతుని భక్తహృద్వనలని♦శాంతుని నిష్ప్రతిపాదకోక్తి వే
దాంతునిఁ గీర్తిపూర్ణహరి ♦ దంతుని దంతుని నేకదంతునిన్. 1962
రాఘవపాండవయాదవీయము, ఆ 1.

సీ. విలసితాబ్జధరాతి ♦ కలనాభిచర్యుండు, నరవినతానంద ♦ వర్ధనుండు
రాజితానంబాశి♦రణతతచర్యుండు, మహితామలినతుండ ♦ మండితుండు
శర్వాణధామస్వ♦ఘనపక్షనుస్ఫూర్తి, వర్ణనీయసుముఖ ♦ చర్మలుండు
విదితవేగాభోగ ♦ విలపదచరణుండు, సమరపోత్కటదాన ♦ సౌరభుండు
గీ. నగుచు నగజేతనుగుణత ♦ నతిశయముగ, నలరునట్టి వినాయకుఁ ♦ డస్మదీయ
నిర్భరగ్రంథసందర్భ ♦ నిఖిలయుక్తి, పటిమఘటనాగరిష్ఠుఁడై ♦ పరఁగుఁగాత.
కృష్ణభూపాలీయము, పద్య 5.

సీ. తనకర్ణయుగ్మచా♦లనవిలాసంబులు, చామరాందోళన ♦ సరణిఁ బెనుపఁ
దనరదనాగ్రము♦ద్గామతస్రై కాత, పత్రిమహాస్రై భ♦వంబుఁ బొనుపఁ
దనపుష్కరాగ్రంబు ♦ ధారాప్రవాహంబు, లమితరాజ్యాభిషే♦కములఁ దన్పఁ
దనగణనాయక♦త్వము సంగరాభంగ, చతురంగసైన్యప్ర♦శస్తి మనుపఁ
గీ. దన పవిత్రమపూజ్యభావంబు ♦ ధరణిపలయ, నాథ లోకవరాగ్రగ♦ణ్యత్వ ఘనుఁడ
వనుపమ ప్రేమ హేరంబుఁ♦డనిశ మొసఁగు, రామరాయేంద్రరాజకా♦ర్యములక్షలము.
రాఘవవంశముక్తావళి, ఆ 1 పద్య 7.

సరస్వతీస్తుతి.

క. వేదాగమరూపమున మ, హాదేవునపారగుణ మ♦హాసంస్తుతిసం
పాదితయగుభారతి నేఁ, డాదిగ మత్కృతికి నెలయు ♦ నది గాక దయన్. 1965
కుమారసంభవము, ఆ 1.

చ. కరకమలంబెసంగఁబట్టి♦కంపుఁ గమండలువంటికాంతిభా
సురమగు మౌక్తికంపుజప♦సూత్రముదాల్చుట బ్రహ్మవాడమై
పరగిన హంసమున్ బిలిచి ♦ బాలమృణాళముఁ జూపుచందమై
సిరితిలకింపనొప్పు బుధ♦సేవితమూర్తిఁ దలంతు భారతిన్ 1966
నృసింహపురాణము, పీఠిక. పద్య 6.

సీ. సింహాసనము చారు ♦ సితపుండరీకంబు, చెలికత్తె జిలువారు ♦ పలుకుఁజిలుక
శృంగారకుసుమంబు ♦ చిన్నిచుక్కలరాజు, పసిఁడికిన్నెరవీణె ♦ పలుకుఁదోఁడు
నలువనెమ్మోముఁద♦మ్ములు కేళిగృహములు, తళుకుటద్దంబు స♦త్కవులమనము
వేదాదివిద్యలు ♦ విహరణస్థలములు, చక్కనిరాయంచ ♦ యెక్కిరింత
గీ. యెపుడు నేదేవి కాదేవి ♦ యిందుకుంద, చంద్రచందనమందార ♦ సారవర్ణ
శారదాదేవి మామక♦స్వాంతవీథి, నిండువేడుక విహరించు ♦ చుండుఁ గాక.
శృంగారనైషధము, ఆ 1.

సీ. రాజీవభవునిగా ♦ రాపుఁబట్టపుదేవి, యంచబాబానెక్కు ♦ నలరుఁబోఁణి
పసిఁడికిన్నెరవీణెఁ ♦ బలికించునెలనాఁగ, పదునాల్గువిద్యల ♦ పట్టుఁగొమ్మ
యీరేడుభువనంబు ♦ లేలు సంపదచేడె, మొలకచందురుఁ దాల్చు ♦ ముద్దరాలు
వెలిచాయకొడమ రా♦చిలుకనెచ్చెలికత్తె, ప్రణవపీఠికనుండు ♦ పద్మగంధి
గీ. మందరాచలకందర♦మథ్యమాన, దుగ్ధపాథోధిలహరికా ♦ ధూర్తయైన
లలితసాహిత్యసౌహిత్య ♦ లక్ష్మినొసఁగు, వరదయై మాకు వినతగీ♦ర్వాణివాణి.
భీమేశ్వరపురాణము, ఆ 1.

ఉ. క్షోణితలంబు నెన్నుదురు ♦ సోఁకఁగ మ్రొక్కి నుతింతు సైకత
శ్రోణికిఁ జంచరీకచయ ♦ సుందరవేణికి రక్షితామర
శ్రేణికిఁ దోయజాతభవ ♦ చిత్తవశీకరణైకవాణికిన్
వాణికి నక్షదామశుక♦వారిజపుస్తక రమ్యపాణికిన్. 1969
భాగవతము, స్కం. 1 పద్య 6.

సీ. ప్రణవపీఠమున మం♦త్రపరంపరలు గొల్వ, నుండు నే దేవి పే♦రోలగంబు
భావజ్ఞులకుఁ బరా♦పశ్యంతిమధ్యమా, వైఖరులే దేవి ♦ వర్ణసరణి
జపహారకీరపు♦స్తకవిపంచిసఖుంచి, తంబు లే దేవి హ♦స్తాంబుజములు
కుందేందుమందార ♦ కందళీబృందంబు, చంద మే దేవి యా♦నందమూర్తి
గీ. కాంచి నే దేవి కాంచన ♦ గర్భచతుర, పూర్వదంతకవాటవి♦స్ఫుటమనోజ్ఞ
చంద్రికాంతశిరోగృహా♦స్థలవిహార, మమ్మహాదేవి వాగ్దేవి ♦ నభినుతింతు. 1970

జైమినీభారతము, ఆ 1 పద్య 5.

ద్విపద. వల్లకీమృదుపాణిఁ ♦ వరనీలవేణిఁ, బల్లవారుణపాణిఁ ♦ బరమకళ్యాణిఁ
జారుహారశ్రేణి ♦ సైకతశ్రోణి, వారిజాసనురాణి ♦ వాణిఁ బ్రార్థించి. 1971

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన.

సీ. చేర్చుక్కగా నిడ్డ ♦ చిన్నిజాబిల్లిచే, సిందూరతిలకంబు ♦ చెమ్మగిల్ల
నవతంసకుసుమంబు♦నందున్న యెలదేఁటి, రుతికించిదంచిత ♦ శ్రుతుల నీన
ఘనమైన రారాపు♦చనుదోయిరాయిడి, దుంబీఫలంబు తుం♦దుడుకుఁ జెందఁ
దరుణాంగుళిచ్ఛాయ ♦ దంతపుసరికట్టు, లింగిలీకపుపింత ♦ రంగు లీన
గీ. నుపనిషత్తులు బోటులై ♦ యోలగింపఁ, బుండరీకాసనమునఁ గూ♦ర్చుండి మదికి
నింపు వేడుకవీణ వా♦యించుచెలువ, నలువరాణి మదాత్మలో ♦ వెలయుఁ గాత.

మనుచరిత్రము, ఆ 1 పద్య 5.

శా. కాసారంబులు సాహిణంబులు సరి♦త్కాంతుండు పూఁదోఁట వి
ద్యాసీమంబులు రచ్చపట్లు సురకాం♦తాలోకసీమంతభూ
షాసిందూరము పాదలాక్షయగు భా♦షాదేవి మత్ప్రీతి జి
హ్వాసింహాసన మూనుఁ గాతఁ గృతియు♦క్తాలంక్రియాహంక్రియన్. 1973

కవికర్ణరసాయనము, పీఠిక. పద్య 5.

మ. రమణీయాక్షసరాకృతిం బొలుచు వ♦ర్ణశ్రేణి వీణానుకే
పము చేతం గరఁగించి యందు నిజబిం♦బం బొప్పన చ్ఛామృత
త్వము నాత్మప్రతిపాదకత్వమును ప♦ద్వర్ణాళియం దెల్లఁ బూ
ర్ణము గావించిన వాణి తిర్మలమహా♦రాయోక్తిఁ బొల్చుం గృపన్. 1974

వసుచరిత్రము, ఆ 1 పద్య 4.

సీ. ఒకటి యక్షరవిలా♦సోల్లాసమున నమించ, నొకటి తాళప్రౌఢి ♦ నుల్లసిల్ల
నొక్కటి నారికే♦ళోన్నతిఁ దాల్ప నొ,క్కటి గోస్తనీగుచ్ఛ ♦ కలనఁ బసర

నొకటి సుస్పష్టభా♦వోన్మేష మొండ నొక్కటి వల్లకీతుంబి ♦ కలనఁ జెలఁగ
నొకటి భారతిశ్లేష♦యుక్తి బెంపొంద నొక్కటి గిరీశమతాను ♦ కారిగాఁగ
గీ. ననమసాహిత్యసంగీత ♦ రసము లనెడు, గుబ్బపాలిండ్లు దాల్చు ప♦ల్కులచెలంః
సరసగుణహారుఁ డోబయ ♦ నరసధీరు, నవ్యకృతినాయకునిఁగా నొ♦నర్చుఁ గాత.
నరసభూపాలీయము, ఆ 1 పద్య 4.

మ. పరమప్రౌఢిని శేషవర్ణరచనా ♦ పారీణుఁడౌ భర్త హృ
త్సరణిన్ డాయుదు నేన యేన యను నో♦జన్ వర్ణసంధానభా
స్వరవృత్తిన్ సమమూర్తులై యెురయు నా♦సంగీతసాహిత్యబం
ధురవక్షోజము లాను తల్లిని భజిం♦తుం దత్ప్రసాదాప్తికిన్. 1976
చంద్రభానుచరిత్రము, ఆ 1 పద్య 4.

శా. వీణాతంత్రులసద్గుణంబులు ముదా♦విర్భావముం జేయఁగాఁ
బ్రాణంబున్బలె బొమ్మ డించుకసుధా ♦ ప్రాయానులాపంబులన్
బాణింసూర్చుచు సారెసారెకు రుచుల్ ♦ వ్యాటింపఁ బల్కించు న
వ్వాణీదేవి నటించు మద్విమలజి♦హ్వారంగమధ్యంబునన్. 1977
వైజయంతీవిలాసము, ఆ 1 పద్య 8.

శా. శ్రీచింతామణిమంత్రదేవతజగత్ ♦ క్షేమంకరాపాంగవీ
క్షాచంద్రోదయ భక్తశేవధిమహా ♦ సంగీతసాహిత్యవి
ద్యాచారుస్తనకుంభశారద మదీ♦యస్వచ్ఛజిహ్వాస్థలిన్
వాచానృత్యము సల్పుఁగావుతఁ గవి♦త్వస్ఫూర్తి వర్తిల్లఁగన్. 1978
కవిరాజమనోరంజనము, ఆ 1 పద్య 6.

చ. తనహృదయాంబుజాతమునఁ ♦ దార్కొను సాధగతానురాగవా
హిని వెలిఁగ్రమ్మఁ జేసెనొకొ ♦ యీగతి నాఁగ విధాతచెంగటన్
దనరి జపాప్రసూనసవి♦ధస్ఫటికాకృతిరక్తిఁ గుల్కు వా
గ్వనజదళాక్షి మాకొసఁగుఁ♦గాత వచోరచనాచమత్కృతుల్. 1979
ఉత్తరరామాయణము, పీఠిక. పద్య 6.

గీ. వాణి నజురాణి ఘననీల♦వేణి మధురవాణి పల్లవసంకాశ ♦ పాణి పృథుల
సైకతశ్రోణి సాత్త్వికలో ♦ సన్నుతింతు, సుమధుమధురసుధావచ♦స్స్ఫూర్తి కొఱకు
హంసవింశతి, ఆ 1 పద్య 5.

ఉ. చేవిలసిల్లు రాచిలుక ♦ చెచ్చెర బింబమనీష నొక్కఁ గ
[illegible] బలిర్చుగంటుకలు ♦ మోములవేలుపుఁ గాంచి నవ్వఁ ద

... పెంపొంగ నిద్ధతడఁ ♦ బాటున వెూ మరవంచు భారతీ
... నమునంగఁ గాఁప పరి♦దీప్తకవిత్వ... విచిత్రతన్. 1981

వసంతలాపరిణయము, పె. వా. ఆ 1 పద్య 6.

... మి సమస్తభాగ్యసమా♦... డు ప్రస్ఫురము వేల్పు పెద్దవాఁ
డెలఁ... ముబ్రహ్మ నుతి♦చిత్రముగాఁ బనమాటలోపలన్
... దేయభారతి స♦మిష్టకరావతి పెద్దతిమ్మభూ
తలపతి వేంకటేంద్రునకు ♦ ధన్యతకోస్తు లొసంగువేడుకన్. 1982

శెట్టిమతశాస్త్రము, ఆ 1 పద్య 3.

ఉ. హారి కనకాంబరుండగు మహా♦నారి హిరణ్యగిరీంద్రచాపుఁ డ
య్యారె ప్రియ భాగ్యసంపదలు స♦... వారలకంటె నెక్కుడై
పరగిరి ఓపు నీకడుపు ♦ బంగరుబొక్కసమంచుఁ గాంచనో
దరు నలరించువాణి కవి♦తాచతురత్వము మాకొసంగెడున్. 198

కృష్ణార్జునచరిత్రము, ఆ 1 పద్య 6.

ఉ. అంచలతేరుపైని గమ♦లాసనుతోడ వసించి చేతఁ గ
చ్ఛ్రంచలచారుపీతమ కృ♦పామృతధార ... మీఁద నం
చంచల ... కోరిక ల♦హర్నిశముం దయసేయుభారతీ
చంచలనేత్ర ... ♦ సల్పుత ... నాంగణంబునన్. 1984

...పాండవయాదవీయము, ఆ 1

ఉ. ... లిచ్ఛక్తిని గ♦... మోదచ్చెదఁ ... సైకత
శ్రోణికిఁ జంచరీకచయ ♦ మందరవేణికిఁ బల్లవప్రభా
పాణికి జంఘుకావిజిత ♦ భావజతూణికి దివ్యభూషణ
శ్రేణికిఁ గీరవాణికిఁ ... తప్పృగేణికి వాణి కెయ్యోడన్. 1985

గణోదయము, ఆ 1 పద్య 2.

ఉ. పీనాపుస్తకపాణి పట్సుచలన♦ద్వేణిన్ బృహత్సైకత
శ్రోణిన్ ... రాణి సర్వసుగుణ♦క్షోణిన్ బురాణి న్నతేం
ద్రాణి శ్చేత్రజిత్సైణిఁ బావగతగీ♦ర్వాణిన్ బ్రవృద్ధాశ్రిత
శ్రేణి న్వాణి నభీష్టసిద్ధికి మదిన్ ♦ సేవింతు నశ్రాంతమున్. 1986

గోపీనాథరామాయణము, బాల. పద్య 6.

ఉ. అమ్మనిఁజేసి యర్థ్మనవ♦మాంతునజాహ్వయయోగశక్తిన
న్వోడ్యుని సత్యవాఙ్మనిని ♦ జేర్చినొవర్చి స్వరాష్టిపతుర

ప్రాద్యుఁ బ్రకాశనాము నొన♦రం బొనరించి విమర్శరూపమై
నూద్యత పీఠయక్షర ♦ శోభితయౌ నల వాణి సెంచెదన్. 1987

విశ్వేశ్వరీయము, పీఠి. 1 పద్య 106.

సీ. ఘననీలముల చొప్పు♦లను బోలఁగల కొప్పు, చిన్ని జాబిలి [illegible]
గపురంపుమగమాని♦కపురంపునగు మేని, తళతళల్జిలుఁగు వె♦న్నెలలు గాయ
నరవిందదళపు బృంద ♦ వరసుందరితనిందఁ, బరచుకస్గవ తెల్వ ♦ బాదుకొల్పి
పసమించు వలమంచు ♦ హాసియింపఁదలపించు, తెలిపట్టు పుట్టంబు ♦ తేటగులుక

గీ. నలువనలువైననలువాలఁ♦జెలువు మెఱయ, విలువగానున్న పలుకుల♦వెలఁదిమిన్న
కృతివధూనాథుఁడగు రామ♦నృపతివర్యు, రసనకసమాన సరసవా♦గ్విసర మొసఁగు.

రావువంశముక్తావళి, ఆ 1 పద్య 6.

లక్ష్మీస్తుతి.

సీ. తోడఫులఁ దనరూపు ♦ దోఁప సేవాసన్న, కాంతాంతరమనీష ♦ గప్పుకరణి
జగడంబగాన భూ♦జనుల కప్యయసౌఖ్య, విభవంబు లిమ్మని ♦ వేఁడుకరణి
బలిబంధవేళ సం♦ధిలు ననంతాచంక్ర,మణ భూరివిక్రాంతి ♦ మడఁపుకరణి
నవ్యాబ్జములు మాని ♦ యమృతకరపత్రికా,శోన్నతాబ్జములు గై♦కొన్నకరణి

గీ. వక్షివనరుకూలచేలాంకి ♦ తాంకపాళి, నంబుజోదరుపదపల్ల♦వంబు లుంచి
యొలమిసంవాహ మొనరించు♦కలిమిచెలువ, చిరతరైశ్వర్యములు మాకుఁ♦జేయుగాత.

చంద్రభానుచరిత్రము, ఆ 1 పద్య 2.

సీ. కమలగర్భాండభాం♦డము లఖండజ్యోతి, నెనయు బంగరుబొమ్మ ♦ రిండ్లుగాఁగ
నీరేడులోకంబు♦లెడనెడఁ జెన్నారు, పన్నారుదొంతుల ♦ బాగుగాఁగ
బ్రహ్మాదిసర్వగీ♦ర్వాణసంఘము లెల్ల, నాడించు బొమ్మల ♦ జాడగాఁగఁ
బ్రాహ్మితీభారతీ ♦ ప్రముఖాదిశక్తులు, ప్రియమిచ్చు చెలిమిక♦త్తియలు గాఁగఁ

గీ. దలఁపు నజనను నింట ను♦దారమహిమ, బాలలీలలు సలిపె నే♦భామ యట్టి
దుగ్ధగర్భయనుంగుగా ♦ రావుఁబట్టి, మమ్ముఁ జేపట్టి సుఖలీల ♦ మనుచుఁగాత.

వాల్మీకిచరిత్రము, ఆ 1.

ఉ. కమ్మని తెమ్మరదెమ్మెరలు ♦ గ్రమ్మగ నిమ్మగు తమ్మి మేడలోఁ
దుమ్మెదకొమ్మలెమ్మెలను ♦ దూఁకొని నీటుగఁ బాటఁ బాడఁగా
గొమ్మని పూపుఁదేనియలఁ ♦ గూరిమి నామెత లిచ్చి నిచ్చలున్
సెమ్మది నుండు పాలకడలి ♦ నెయ్యపుఁగూఁతురు మమ్ముఁ బ్రోవుతన్. 1991

నీలాసుందరీపరిణయము, ఆ 1.

మ. తళతళాహోపురహాటకరత్నరుచిరస్తంభస్ఫురత్కాంతిశుభ
ద్ద్యుతిసంతానవితాన హారలతికా ప్రోద్యత్ప్రసూనస్రగ్వహా
పతివక్షంబునఁ బొంది యుండెలు నమాపంతేజస్త్రాణిక్ష మా
కతులైశ్వర్యము లిచ్చుఁ గావుత దయావ్యాపారపారీణతన్. 1992

భోజసుతాపరిణయము, ఆ 1 పద్య 4.

సీ. కస్తూరితిలకసంకలితాననాబ్జంబు, జాయమానశశాంక శంకనీన
నతిరాగయోగదృశ్యాధరాధరసీమ, మహితపవిత్రాళి పామగిరిచూచు
నతికృశోదరభాగ గతవళినిచయంబు, సలిలవీచీవిలాసంబుఁగూర్చ
దఘకాంతిమిళితాపాదమంజహాసంబు, సముదీర్ణఫేనవిభ్రమముఁ బెంపఁ
గీ. విశ్వసమాత్మస్వరూపయై యతులభాగ్య, లక్షణముఁగన్న శ్రీమహాలక్ష్మి కమల
నేత్రివక్షస్స్థలీనిత్యనిలయ యెపుడు, తిరముగ వసించు మత్ప్రహాంతరమునందు.

మూర్తిత్రియోపాఖ్యానము, కృత్యాది. పద్య 4.

సీ. పుష్కరవిహరణస్ఫురణంబు వహియించి, యచలానుగుణవృత్తి యవధరించి
యార్యాభిగణ్యసౌకర్యంబున రహించి, పరిబలహిరణ్యవర్ధనతమించి
త్రిభువనాంచితరూపవిభవంబుప్రాపించి, భృగుకులంబుపవిత్రముగజనించి
యంభోధిభంగిలీలాసక్తి వర్తించి, కామపాలనరీతి ఖ్యాతిఁ గాంచి
గీ. పుణ్యజనముల పూజనములు గ్రహించి, కలికితన మెందునిట్టిది గలదె యనఁగఁ
జెలువుచెలువుననలువొందుకలిమిచెలువ, మెచ్చినిచ్చలు మాకోర్కు లిచ్చుఁ గాత.

ఉత్తరరామాయణము, పీఠిక. పద్య 2.

సీ. ఏసుందరాంగిపాలేటిరాచూలన, నమృతంబుతోఁగూడ నవతరించె
నేభామినికటాక్ష మెసఁగిననజరుద్ర, మఘవుల కబ్బె సామ్రాజ్యపదవి
యేచకోరేక్షణకేపార్గు శ్రీవిష్ణు, వక్షస్స్థలంబు నివాస మయ్యె
నేదేవిభజనంబు హితమతిఁ గావింపఁ, జలియించి లేములు తొలఁగిపోవు
గీ. శారదయు శంభురాణియు శక్రసతియు, నేజగన్మాతసఖ్యంబు నిచ్చగింతు
రట్టి విష్ణువధూటి భాగ్యములపేటి, శ్రీమహాలక్ష్మి మమ్ము రక్షించుగాత. 1995

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

సీ. అబ్జారిధారుండు నబ్జారిధారుండు, మగఁడును మనుమఁడై మిగుల వెలుఁగ
హైమవతీసతి హైమవతీపతి, చెలికత్తె కూఁతురై చెన్నుదనరఁ
గమలసంభవుఁడును గమలసంభవుఁడును, దోబుట్టు కొడుకునై తోడరుమిగుల
విషధరనాథుండు విషధరనాథుండు, బావయు సెజ్జయై పసఁబొసంగఁ

నేరుపు మెచ్చవచ్చు నని ♦ నిచ్చలు మచ్చిక శంభుఁ గేరునీ
హారగిరీంద్రకన్యక దయామతిఁ గోర్కులు మాకొసంగుతన్. 2007

ఉత్తరరామాయణము, పీఠిక, పద్య 4.

క. హార్యనుకంపాముదితమ, హార్యను నిజజనకశీత ♦ లాహార్యను సౌం
దర్యకళార్ధాంగీభవ,దర్యను గుణపర్య నార్య ♦ నాత్మఁ దలంతున్. 2008

రాఘవపాండవయాదవీయము, ఆ 1.

ఉ. స్నానజలంబు ధాతవస♦నంబనులేపన మోగిరంబుఁ దా
నే నెఱిఁగూర్చి నాథు సెనఁ♦యించును బెండిలీకూఁతు రంచు సం
ధ్యానముఁ బూని యవ్వరుని ♦ యవ్వనటంచు నటించు భృంగిచం
దానకు నెచ్చెలుల్ నగిన ♦ నవ్వెడు శాంకరి మమ్ముఁ బ్రోవుతన్. 2009

మహేంద్రవిజయము, ఆ 1 పద్య 4.

సీ. సర్వమంగళ గాన ♦ సర్వమంగళదాన, చాతురీకలనంబు ♦ సంతరించి
దుర్గ గావున మహా♦దుర్గావనస్పృహా, నిరతతాత్పర్యవి♦స్ఫురణఁగాంచి
యార్య గావున సమ♦స్తార్యసేవాక్రమ, స్థిరతత్పరత్వవృ♦త్తిని ఘటించి
యచలాత్మభవ గాన ♦ యచలాత్మభవమాన, నీయసంపదగరు♦ణించిమించి
గీ. రాజరాజేశ్వరీదేవి ♦ రావురామ, ంయరాజమౌళికినిరంత♦రాయరీతి
రహిదగనితోధికాఖండ♦రాజ్యలాభ,ములనొసఁగుఁగాతభూతప్ర♦మోదయగుచు.

రావువంశముక్తావళి, ఆ 1 పద్య 4.

జానకీస్తుతి.

సీ. సకల లోకాభినం♦ద్యకలాకలాపంబు, దొరయునెమ్మోముచం♦దురునితోడ
బహుదివ్యఫలపరి♦పాకసౌభాగ్యంబు, నెరపుకెమ్మోవిమా♦నికముతోడ
నవవయశ్శ్రీనిధా♦నంబులై తగునురో, భవసుధాపూర్ణకుం♦భములతోడ
నమ్లానసుమమాలి♦కాభిరూప్యముఁదాల్చు, లలితభుజాకల్ప ♦ లతలతోడ
గీ. నడరి జనకాబ్ధిసీమరా♦మాభిధాన, హరికహీనగుణప్రీత♦హరశరాస
గిరిమథనయత్నమునఁదోఁచు♦సిరియశేష,రాజ్యములొసంగుఁదిరమఁ ♦ రాయమణికి.

వసుచరిత్రము, ఆ 1 పద్య 2.

సీ. నిఖిలలోకానంద♦నీయస్థిరోద్భూతిఁ, బొలుచుననాదృతాం♦భోజపాణి
యంభోధిమథనాస♦హాయశౌర్యవరాప్తిఁ, జాలమించుననాప్త ♦ సంఖ్యశీల

పంకజహస్తకృపీట ♦ భవనికేతప్రౌఢిఁ, బరగునపద్మితిపన్న♦భంగధామ
[illegible]త్రాక్షిణ ♦ సుప్రసంపదఁదనర్చు, నకళంకసహజక♦శాధిపసతి
[illegible] మతిం[illegible]క్షీసవ ♦ సురుచిరమణి, యొనయకుండనిజాధీశ♦హృదయపీఠి
[illegible] వాన స♦హీనలక్ష్మి, నిశ్చలైశ్వర్యములు గరు♦ణించుఁగాత. 2012

హరిశ్చంద్రనలోపాఖ్యానము, ఆ 1 పద్య 3.

ఉ. కాలికిఁ గేలుసాఁచి యుడి♦గంబున మొ్రొక్కుము రాచమిన్నయి
బ్లాలికి నాడెమైన జన♦రాలికి దోసపుదీరుతాల్పు పెన్
గాలికి జోగిగాటుపని♦గారపు జెందిపుఁడమ్మిజంటము
క్కాలికి మేటిమిాఱెడు జ♦గంబులమేలికి నేలచూలికిన్.

అచ్చతెలుఁగురామాయణము, యుద్ధ. పద్య 470.

చ. తనకిది కేళిసద్మమయి ♦ తన్వియుఁ బర్వుపహించి తొల్లిలో
చనముఖహస్తపాదయుగ♦సామ్యముఁ జెంది సుగంధసంపదన్
దనరఁబొడంగె నిప్పుడని♦తా డయమిాఱఁగఁ జేతఁ బట్టె నో
యన వనజాతపాణియగు♦నట్టి మహీసుత మమ్ముఁ బ్రోవుతన్. 2013

హంసవింశతి, ఆ 1 పద్య 2.

సీ. మున్నిటిపెంపులనూలి ♦ ముగుడగర్భముచల్ల, నిదియన్నయెన్నికఁ♦బొదలఁ బెంచె
రెంపైదుతేరుల ♦ దండిరాతొలిచూలి, కనువుగా నిలుతేని♦తనము నిలిపె
సెకకంటి దొరవింటి♦చిద్రుపలు దునుప నుం,కువయని జగమాడి♦కొనఁగ వెలసెఁ
దొలిమేన నోఁచు నో♦ములపంటనాకిది,యని తంద్రిడితనుఁగొని♦యాడ మెఱసె
గీ. మొగులుతెగఁ బాయనిమెఱుఁగు ♦ మొత్తిమటులు, మగనిఁడాచక్కిఁబెలసె నే♦సాగనుఁదమ్మి
గీముదొరసాని యారాము♦గేస్తురాలు, పుడమికానుపు సిరులిచ్చి♦ప్రోచుఁగాత.

శకుంతలాపరిణయము, పె. నా. ఆ 1 పద్య 4.

మ. ఒనరన్ ధాత్రి జనించి సంభృతవయః ♦ పోల్లాసముం గాంచి స్వ
ర్ణనమాత్రోద్ధళితాసమాంబకధను ♦ స్సంభావితామోదవ
ర్ధనదివ్యాగమసంస్తవాన్వితమహా ♦ రామాభియోగాస్తి మిం
చిన వైదేహి యొసంగుఁగావుత బల♦శ్రీసంభృతాశాగ్యముల్. 2015

ఇందుమతీపరిణయము, మ. న్ర. ఆ 1 పద్య 4.

చ. వసుధ జనించి యాజనక ♦ వంశము వయ్యునవంశ మింపుసొం
పెసఁగ సమున్నతత్వము వ♦హింపఁగమించిన సీత శీతదృ

కృపీసరణము ల్బ్రఘారస ప్రసంపన్నలై యలరారుఁ గాత నేఁ
డసహృతపోహసన్నగరా నస్మదభీష్టలతాఫలాప్తికిన్. 2016

మహేంద్రవిజయము, ఆ 1 పద్య 2.

చ. సుకవులవాక్యలన్ కృపల చూడ్కుల సాధ్వుల మోములందు గో
పకరములం బయోజవన వాటికలందునుబోలె లీల నా
మకమగు మందిరంబున సమగ్రముదాస్పదయై వసించి యా
నకియగు లక్ష్మి మమ్ముల సనారతసంపద లిచ్చి ప్రోవుతన్. 2017

నయనోల్లాసము, ఆ 1 పద్య 2.

దశావతారస్తుతి.

మ. గురుపాఠీనమవై జలగ్రహమవై కోలంబవై శ్రీనృకే
సరివై భిక్షుఁడవై హయాననుఁడవై క్ష్మాదేవతాభర్తవై
ధరణీనాథుఁడవై దయాగుణగణోదారుండవై లోకముల్
పరిరక్షించిననీకు మ్రొక్కెద మిలాభారంబు వారింపవే. 2018

భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 100.

సీ. నీటిలోఁ జిప్పకక నిలిచి క్రిమ్మఱుపూన్కి, గరినకర్పరపుఁజాకాన్కనుబిసుప్ర
దంష్ట్రనెత్తి నమహీతలపుగాడుపుఁజీర, యురుదారుకలనయందుపయా మకుట
పరులకుఁ దనపట్ల బలిమిచూపువిధంబు, పులిమిన వెత్రుగుగ్గెలపు...
ద్వీపాంతరముపకుఁ దెగువమైఁ జను పెంపు, చేముట్టినాఁగంటెఁ ...
గీ. సౌగతాగమమూలిమి శాస్త్రసరణి, పల్లవల్లవచిత్ర...
నిన్నుఁ దరిచేసి భవవార్ధి నిస్తరించి, ... మసురారి.

పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 66.

క. భువనగకచ్ఛపకిటిమా, నవసింహాదిత్యభృగుజ ననరాఘవయా
దవబుద్ధకల్కులను గేశవరూపవిరూపములు మది నజస్రముఁ దలఁతున్. 2020

అప్పకవీయము, ఆ 1 పద్య 9.

మ. సరసుల్ మెచ్చఁగ మీనమై కమఠమై సత్పోత్రియై మర్త్యకే
సరియై వామనుఁడై త్రిరామసుఁడై సర్వజ్ఞుఁడై కల్కియై
ధర జన్మించి భయంబు మాన్చి భువనత్రాణైకదీక్షాధురం
ధరుఁడై యొప్పెడు దైవతం బొసఁగు భక్తశ్రేణికిన్ సౌఖ్యముల్. 2021

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 1 పద్య 2.

1. మత్స్యావతారస్తుతి.

క. మీనంబు తానతలగతుం, డైనిగమచయంబుఁదెచ్చి ♦ యజునకునొసఁగం
గా నేర్చిన సుమహత్వ, మ్మానితవిగ్రహాభజింతు ♦ మత్స్యత్వహరిన్. 2024
భారతము, శాంతి. ఆ 2 పద్య 39.

సీ. కపటమత్స్యంబనై ..వ్వ♦గడలినడుమఁ, బుచ్ఛ మల్లార్చ నెగసిన ♦ భూరిజలము
మింటఁగడుఁబెల్లైపాఱు♦చుంటఁజూచి,యాభ్రనదియంచుపట్టించు♦నఖిలజగము.
శృంగారనైషధము, ఆ 8 పద్య 120.

ఆ. ప్రకటమకరవరుణ♦పాశంబులందుల, జలములందు నెందుఁ♦జొలియకుండఁ
గాచుఁ గాక నన్ను ♦ ఘనుఁ డొక్కఁడైనట్టి, మత్స్యమూర్తి విద్య♦మానకీర్తి.
భాగవతము, స్కం. 6 పద్య 301.

ఉ. మిత్తి ..పసం దిమింగిలత ♦ మెప్మెయి నెంచిననీదువాతఁగు
త్తిసపలాశిబొక్కిఱు♦జేపడికొస్లటనీవుమ్రింగుచే
ద్రుతుంబగు నూరుపు ల్మగుడఁ♦జొచ్చుతఁటి స్వవదేహనైధనై
ఛితజనశక్తి నీడ్చుకొని ♦ తెచ్చుటకాక తదల్పతాల్పతన్. 2025
ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 19.

ఉ. వాలముతాఁకున న్వియులు ♦ వజ్రినిపాతముసంస్మరింపఁ బెన్
వాలుగవై మహార్ణవము♦నం దొలుఁబల్కుల వొంగరక్కనున్
వాలికపంకవాఁడిగతి♦వ్రచ్చి వెసన్నిగమాలిఁ దమ్మిపూ
చూలికిఁ దెచ్చియీవె త్రిద♦శుల్గొనియాడ మురాసురాంతకా. 2026
పారిజాతాపహరణము, ఆ 3.

ఉ. విలయానమినవ్రివేశ నతి♦వేలమహాంబుధినూర్ధ్వలోకవా
సులు దనుకై కనుంగొనెడు ♦ చోద్యముల కార్యవహుతాళనకిరియా
కలితగతిన్ వెలుంగు ఘన♦కాయవిజృంభణఁ జోఁబమీనవై
శలయుఁగఁ గ్రాలునీవెడఁడ ♦ కన్నులు ప్రోచు మమున్ మురాంతకా. 2027
మనుచరిత్రము, ఆ 6 పద్య 106.

చ. ముదమున సోమకానురుఁడు ♦ ముచ్చిలి యచ్చలమూరఁగొన్న ప్రాఁ
గ్నుపులు తెచ్చి తజ్జరఁ♦సాందరితరాంత్రములంటనంటు బల్

గదుఱవోలంగఁ గీర్తియను ♦ గంగఁ దోలంచి విధాతృవిస్ఫుర
ద్వదనసరోజగంధలక్ష్♦తంబులు చేసితి గా జగన్నిధీ. 2028

పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 56.

సీ. మొగము శంఖము మీస♦ముల్గదాఖడ్గము, లొప్పులనుచక్రమువాల♦మునుతశార్ఙ్గ
మునుబూని వఁగమీన♦మూర్తివై మెఱసి పా, తాళమొఱసి తట♦స్థలి దొఱసి య
రసి "స్వయంతీర్ణః ప♦ రాంస్తారయతి" యని, నోజగానీఁది "య♦త్యుచ్ఛ్రియః ప
తనహేతు" వనిసోమ♦కునకుఁ దెల్ప గుభాల్గు, భాల్గుభాల్న నెగసి♦పడుచుఁగడలిఁ
గీ. గ్రిచ్చుకొనివచ్చుమ్రిచ్చుమై♦వచ్చిశ్రుతులు, దెచ్చివిధికిచ్చినట్టినీ♦హెచ్చువినుతి
సేతు వైకుంఠనాథ! ల♦క్ష్మీసనాథ!, రక్షణపరాయణుండ! నా♦రాయణుండ!

రుక్మిణీపరిణయము, స. భ. ఆ 4 పద్య 102.

మ. ప్రళయాపూర్ణజలార్ణవాంతరవివ♦ర్ణాకీర్ణధానత్తిమిం
గిలదూరాతానుగతస్వతాలుయుగవి♦క్షేపాంబునిర్ఘోషని
ర్గళితామ్నాయ సనత్సనః పతనకృ♦ద్భ్రాంతిప్రదాత్మస్వరూ
పలసత్ప్రాభవమూర్తి మ్గురు చర♦బ్రహ్మాంబధీవేహరీ. 2030

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

మ. హితమత్స్యాకృతిఁదాల్చి యబ్ధిఁబడి పెం♦పేపారదోర్వీర్యవి
శ్రుతరుద్భానుపసోమకానురు గతా♦నుంజేసి మున్నంచిత
శ్రుతికాంతామణి నుద్ధరించినగతిన్ ♦ శుంభద్బలారాతిసం
హతిఖండించి ననుగ్రహింపుము మహా♦త్మా దేవకీనందనా. 2031

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. కైఆ 4.

౨. కూర్మావతారస్తుతి.

క. అమృతమథనమున మంథన,గములీలోద్ధరణకేలిఁ ♦ గైకొనిసురసం
ఘమునకు బ్రియమొనరించిన, యమేయుఁగూర్మాత్ము నంబు♦జాక్షుఁగొలుతున్.

భారతము, శాంతి. ఆ 2 పద్య 40.

క. గతభువనసర్గసముదయ, ధృతభూవలయాంకసదృశ ♦ దృఢచరమతనూ
వితతబహుచక్రచిహ్నముఁ, బతగధ్వజకపటకచ్ఛ♦పమునినుఁగొలుతున్. 2033

శృంగారనైషధము, ఆ 8 పద్య 121.

మ. జలపూరప్లవమానమృణ్మయమహీ♦సంరక్షకై గారయీ
బలె, ముక్తామణిశుక్తిశంఖనికురం♦బంబెల్లఁ జూర్ణంబుగా

బలభిద్వజ్రసదృక్షకోటి దరివరి ♦ భ్రామ్యన్మహామందరా
చలసంఘృష్టిఘురట్టమైన తమశ♦స్స్వామి న్నినుం గొల్చెదన్. 2034

ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 20.

చ. చటుల కృపీటసంస్థితర♦సాస్థలిపీఠికయుంప గాకయి
చ్చులకుచుబోలె శంఖమణి♦శుక్తికదంబము నుక్కగా విశం
కటచరమాంగమంథగిరి♦ఘట్టనఁజేసి ఘురట్టమైకృపా
పటిమ జగంబుఁబ్రోచు నల ♦ ప్రాక్కమఠంబు నినున్ భజించెదన్. 2035

మనుచరిత్రము, ఆ 6 పద్య 107.

ఉ. కోపనశాపనవ్యశిఖి ♦ గోర్మసఁగం గనుగందిమ్రంది త
త్తాపము నాఁపలేక తిమి♦ధామజలభ్రమిఁ గూలి తూలుజం
ఘాపహరాజ్యలక్ష్మి వెర♦వారఁగఁ దేల్పవె యాతకాయరూ
పైప్పృఘకర్పరంబమర ♦ నాశ్రితరక్షణదక్షరేతకా. 2036

పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 57.

సీ. అమృతవారాశి ఘ♦టము మందరముఁ గవ్వ,ము ఫణి రజ్జువుఁజేసి♦పూర్వదేవ
తలు దేవతలుఁ బట్టి♦తరుపగా ఘుమఘుమ, ధ్వనుల బ్రహ్మాండము♦తల్లడపడ
నపుడు "పరోపకా♦రార్థ మిదం శరీ,ర" మని కూర్మావతా♦రమునఁ గ్రుంకి
నగిరి క్రిందనిలచి ♦ "నానోదకసహ దా,న" మని యింద్రాదుల♦కమృతమిచ్చి
గీ. నిరుపమానలక్ష్మీరమ♦ణీమణీమ,ణులు గొలువ విలసిల్లితా ♦ నలఘుదాన
శీల! వైకుంఠనాథ!, ల♦క్ష్మీసనాథ!, రక్షణపరాయణుండ! నా♦రాయణుండ!

రుక్మిణీపరిణయము, స. భ. ఆ 4 పద్య 103.

మ. సుచిరాలబ్ధమధూశగూహనకశా♦తున్నక్యార్ణవస్వర్ణదీ
ద్విచరుష్టైకకరసార్ద్రికేళివిధిసా♦ధీభూతమందాచలో
ద్ధ్యచరప్రస్థరధూర్వహాభ్రగసుధాం♦ధస్సాధనాషధ్యదా
ప్రచనాఘట్టఘురట్టపృష్ఠకమఠ♦బ్రహ్మాంబ వీచే హరీ. 2038

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

చ. విగతరజస్తమోనుతుఁడు ♦ విశ్వమయుండు ననాది రూపుఁడై
సెగడిన యెవ్వఁ డీత్రితుల ♦ నేర్పడలిర్ప సృజించిమించె ని
జ్జగతి నజస్రముం గమఠ ♦ సత్త్ముఁడై భరియించె నెవ్వఁ డ
య్యగనిలయప్రియున్ హరి న♦నంతుని నే శరణంబు నొందెదన్. 203.

కృష్ణాభ్యుదయము, పద్య 50.

మ. అసురాదిత్యకృతోరుమంథనమహీ◆ధ్రాలోడనోద్యత్పరి
త్ర్యాసక్తదుగ్ధాబ్ధివికర్షణభ్రమితమ◆గ్రాంభోధిమధ్యోచ్ఛ్రిత
వ్యనుఘోత్తుంగతరంగసంగతమహా◆వర్ణోద్భవన్ లక్ష్మినిం
బెనఁగన్ గైకొనినట్లు చేకొనుము సం◆పన్నిశా సముల్లాసినై. 2040

రుక్మిణీకల్యాణము, జన్నా. వేం. రం. ఆ 4.

౩. వరాహావతారస్తుతి.

క. వారాహరూపమునఁ జెం, పారినదనదంష్ట్రనొకట ◆ నవనిసగిరికాం
తారంబుగ నెత్తినయా, శౌరింగ్రోడాత్ముఁడలఁతు ◆ సమ్యగ్భక్తిన్. 2041

భారతము, శాంతి. ఆ 2 పద్య 41.

శా. క్రూరుండైన హిరణ్యనేత్రుఁడను ర◆క్షోవీరుఁ డక్షోభ్యుఁడై
వేమాపేదఁగఁ గ్రుంగఁద్రొక్కిన మహా◆విశ్వంభరాచక్రమున్
వారాహాకృతి నుద్ధరించి సుచిరా◆వాప్తిం బ్రతిష్ఠింపఁగా
గారుణ్యం బొనరించి తెవ్వనికి శ◆క్యం బిట్లు క్రీడింపఁగన్. 2042

హరివంశము, పూర్వ. ఆ 6.

గీ. చిందివెడలిన తనురుహ◆శ్రేణి చెలఁగ, బద్మజాండంబు కడపపూ◆బంతిఁ బోలఁ
జెలఁగియున్నట్టి కిటిరూప◆ధరుని విష్ణు, ఖురచతుష్టయఖిలచతు◆శ్శరధిఁ గొలుతు.

శృంగారనైషధము, ఆ 8 పద్య 122.

ఉ. అరయఁగ నెల్లలోకములు ◆ నంకిలి నొంది మహార్ణవంబులో
నొరగి నిమగ్నమైనధర ◆ నుద్ధతిఁ గొమ్మున నెత్తినట్టియా
కిరిపతి యగ్నికల్పుఁ డురు◆ఖేలుఁడు నూర్జితమేదినీమనో
హరుఁడు కృపావిధేయుఁడు స◆దాధ్వముల న్ననుఁ గాచుఁ గావుతన్. 2044

భాగవతము, స్కం. 6 పద్య 804.

చ. ఒకమఱి బుద్బుదింప విల◆యోదకము ల్పయిమబ్బి చిప్పవ్రి
చ్చుకొని మహాభ్రవీథిఁ జన ◆ సూకరత న్మెయివెంచి వెండి క్రిం
దికిఁ గయివ్రాలు తత్సలిల ◆ నిర్మలధారనతః పరస్ఫుర
త్ప్రకృతికి నీయజాండము ◆ బంగరుముంగఱఁగా నొనర్పవే. 2045

ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 21.

ఉ. ఆపెనువెల్లిఁ జొచ్చి మక◆రాకరమేఖల నీవు దేర్చి య
[illegible]పదటంకవిభ్రమాడం◆బరినియా నిజదంష్ట్రఁ గూర్చి త

ప్రోషము దీపించఁగ స॥ోదరహాలోచన ! సప్తజిహ్వాజి
హ్వోపరిభాగసూచనల॥యోపమహై బిలయోపలబ్ధులన్. 2046

పాండురంగమాహాత్మ్యము, ఆ 5 118.

సీ. హిమగిరిఁ గేరుకే॥హముప్రజములతీక, రోమములుఁ బ్రజయా॥రణ్యలసరి కనుఁ
గవయు బ్రహ్మాండముఁ॥గొలిచియుట్టిపా, తాశముఁ దెకలించు॥దంష్ట్రయొప్పఁ
గ వరాహమూర్తియై ॥ కదిసి హిరణ్యాక్షు, గర్వనిర్భేదియై॥భూర్భువస్సు
వస్థయచ్ఛేదియై ॥ వారాశిమగ్నభు, గ్నవసుంధరోద్ధర॥ణపరిమోది

గీ. నై జగతి "యతో దర్మస్తతో జయ" యను, వచనము నిజముఁ జేసిన॥వర్ధమాన
కీర్తి ! వైకుంఠనాథ ! ల॥క్ష్మీసనాథ, రక్షణపరాయణుండ ! నా॥రాయణుండ.

రుక్మిణీపరిణయము, స. భ. ఆ 4 పద్య 104.

మ. ఖరకృద్ధన్యాహిరణ్యాక్షదైత్యహరణో॥గ్రప్రక్రియాకల్పితో
ద్ధరణాంభోజభవాండభాండచనా॥త్కృష్టకృతస్వాస్థ్య
ద్వరపిండోపమమేరుమండితదిగం॥తక్షోణిచక్రాద్యని
ర్భరశంకాకృతదంష్ట్రికాంకురకిటి ॥ బ్రహ్మాంబ వీవే హరీ. 2048

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

చ. సురరిపుభీతిచే వెగడు॥చున్ ఫణివాసము డాసియున్న యి
ద్ధరణి సముద్ధరింప నిశి॥తక్షురనిష్ఠురభీకరస్ఫుర
త్ఖురనికరక్షతిన్ దనుజ॥కోటులమీటి కిటీంద్రరూప మే
హరి! ధరియించె నయ్యజున ॥ నంతుని నేశరణంబు నొందెదన్. 2049

కృష్ణాభ్యుదయము, పద్య 51.

౪. నరసింహావతారస్తుతి.

ఆ. నారసింహరూప॥దారభావమునొంది, ఘనహిరణ్యకశిపు ॥ ఖరనఖముల
వ్రచ్చిదీప్తమూర్తి ॥ వరలునృసింహాత్మ, నాత్మభవుని భక్తి ॥ నాశ్రయింతు.

భారతము, శాంతి. ఆ 2 పద్య 42.

క. మెచ్చి ప్రియభక్తునకునై, వ్రచ్చితి ఖరనఖరముల హి॥రణ్యకశిపు న
య్యాచ్చెరువు నృసింహాకృతి, యిచ్చఁ దలఁచి తలఁచి కొలుతు॥ మేము నిను హరీ

హరివంశము, పూర్వ. ఆ 6.

మ. అతిగంభీరహిరణ్యదైత్యహృదయా॥హంకారకూపోదరా
పతితస్వర్ధరమానువర్ణకలశ॥ప్రత్యర్థ్యత్యృతిప్రక్రియా

యతిపంచాంగుళలోహయంత్రమగునీ ♦ హస్తంబువర్ణింతును
ద్ధతకంఠధ్వనికుంఠతారిహృదయో♦త్కంఠాన్నృకంఠీరవా. 2052

శృంగారనైషధము, ఆ 8 పద్య 123.

ఉ. అడవుల సంకటస్థలుల ♦ నాజిముఖంబుల నగ్నికీలలం
దెడరుల నెల్ల నాకు నతి ♦ కెక్కఁగ దిక్కగుఁగాక శ్రీనృసిం
హుఁడు సురశత్రుయూథపవ♦ధోగ్రుఁడు విస్ఫురితాట్టహాసవ
క్త్రుఁడు ఘనదంష్ట్రపావకవి♦ధూతదిగంతరుఁ డప్రమేయుఁడై. 2053

భాగవతము, స్కం. పద్య 303.

మ. అసురేంద్రాశయకుండికాచ్ఛరుధిర♦వ్యాప్తస్వకచ్ఛాయఁగాం
చిసముద్యత్ప్రతిసింహమత్సరమిళ♦చ్చేష్టన్ దదుద్దామదీ
ర్ఘసటాఝాటముఁ బెల్లగించుగతి నాం♦త్రశ్రేణిఁగిన్కం బెరం
జు సితక్రూరభవన్నఖావళులు ప్రో♦చు న్మర్త్యపంచాననా. 2054

మ. మునుమున్ దెల్పను దూఱఁదూఱ మతికిం♦పున్వొండియుం దూఱఁగం
దనగాయంగల నల్పుఁ దోఁపనఖకో♦ణశ్రేణిచే విక్రమం
బున వాఁడు గ్రొత్తఁగొన్న యట్టి విలస♦న్మూర్తి త్రయీ తేజముం
గొనులీలన్విదళింపవే యసురవ♦క్షోభిత్తి మిథ్యాహరీ. 2055

ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 22, 23.

చ. అలఘుజగద్విపద్విపఘ♦టాంకుశశాతనఖాంకురాగ్రలాం
గలములమున్న నీవసుర ♦ ఘస్మర! వైరిభుజాంతరాళజాం
గలమహిఁ జాలువట్టిపయిఁ ♦ గ్రమ్మెడు నెత్తురు నీరువెట్టి యం
దలుకవెకీర్తిపూర్తికల♦మాంకురమిందిరమాఫలార్థివై. 2056

పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 59.

సీ. ఎంతఁ జదివిన ర♦వంతకులాచార, ధర్మ మెఱుఁగడని♦తనకుమార
కుఁడయిన ప్రహ్లాదు ♦ నొడిసిపట్టి తెగన,ఱకవచ్చినట్టి హి♦రణ్యకశిపు
కట్టైదుట నినుప♦కంబము పటపటఁ, బగులఁబొగ లెగయ ♦ భగభగ మను
పెనుమంటఁ జిటజిట♦మనుమిడుఁగురులు బ్ర,హ్మాండము నిండ బ్ర♦హ్మాదులు గడ
గీ. గడ వడఁక నల్గడ లడల♦ వెడలి కెవ్వు,నార్చి రిపునేర్చి వటు నేలి♦నట్టి శ్రీనృ
సింహ! వైకుంఠనాథ! ల♦క్ష్మీసనాథ!, రక్షణపరాయణుండ! నా♦రాయణుండ!

రుక్మిణీపరిణయము, స. భ. ఆ 4 పద్య 105.

మ. సదసత్సంశయవాదభేదనపరీ♦క్షారంభకుం ... ...
భదయస్తంభనిగుంభితాత్మనుఖచి♦త్ప్రస్ఫోటగుర్వత్యయా
స్ఫుటదోస్సారవిదారలోకసదన♦చ్ఛద్మార్థనిర్మిత
త్వదృశాఘాతియుగప్రభావన్నృహరి ♦ బ్రహ్మంబ వీవే హరీ. 2058

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 8.

ఉ. ప్రోదిచెడన్ హిరణ్యకశి♦పుక్రితుభుగ్రిపురాట్పుతారసా
రాదృతవత్సు మగ్రినఖ♦రప్రకరంబుల గ్రుచ్చివ్రచ్చి ప్ర
హ్లాదున కేదయానిధి హి♦తాపహుఁడయ్యె నృసింహమూర్తియై
యాదనుజవ్రజాంతకు న♦నంతుని నే శరణంబు నొందెదన్. 2059

కృష్ణాభ్యుదయము, పద్య 52.

మ. చటులస్ఫూర్తివిశంకటప్రకటనో♦త్సారస్ఫురత్ప్రౌఢిమో
త్కటితస్తంభవినిర్గమోద్భటమహో♦దీప్యన్నృసింహాకృతిన్
పటుబాహాబలుఁడౌ హిరణ్యకశిపున్ ♦ భంజించి ప్రహ్లాదస
త్కటసద్భక్తిరమన్ గ్రహించుగతినన్ ♦ గైకొమ్ము లక్ష్మీశ్వరా. 2060

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 4.

5. వామనావతారస్తుతి.

క. వామనరూపంబునను,ద్దామబలున్ బలినడంచి ♦ త్రైలోక్యాతి
క్రామత శేర్చిన యద్భుత, ధాముం గ్రాంతాత్ముఁ దలఁతు ♦ దామోదరునిన్.

భారతము, శాంతి. ఆ 2 పద్య 43.

క. వామనరూపంబున నీ, వామెయి బలివేఁడఁ జనుట ♦ యటమీఁద మహో
ద్దామమహిమ యటఁజూపుట, దామోదర మాదృశులకుఁ ♦ దరమె నుతింపన్.

హరివంశము, పూర్వ. 8.

గీ. భోగి సహవాససంబంధ♦ములు భజింతు, భువనదారహస్తంబునఁ♦బోయు మనుచు
కొంటమాటల బలిఁ బ్రతా♦రించినట్టి, దంభవామన మామన♦స్తావ ముదుప. 2063

మ. తతినాక్రాంతసమస్తలోకబలిదై♦త్యధ్వంసి యో దేవ నీ
యతిశాలుద్ధతి రాహుమండలము బ్ర♦హ్మాండంబుతో నొత్తినం
గుఱుగు త్తించెడసంది బిట్టొరలు వ♦ర్గోరాహినీయంఘ్రికిన్
గిఱుఁజైపైనవిధంబు వామనములోఁ ♦ గీలించినట్లయ్యెడున్. 2064

గీ. తిరిగెనోట జాంబవంతుండు ♦ దేవనీకు, దైత్యబంధనవేళఁ బ్ర♦దక్షిణంబు
దద్భ్రమీచక్రవలయంబు ♦ దంభవటుక, యుచితబంధనరజ్జువై ♦ యుండకున్నె.
శృంగారనైషధము, ఆ 8 పద్య 124, 125, 126.

క. పటుఁడు సమాశ్రితమాయా, నటుఁడు బలిప్రబలశోభ ♦ నప్రతిఘటనో
ద్భటుఁడు త్రివిక్రమదేవుఁడు, చటులస్థలమందు నన్ను ♦ సంరక్షించున్. 2066
భాగవతము, స్కం. 6 పద్య 302.

మ. బలిదైతేయ భయాంధకారభరిత ♦ బ్రహ్మాండగేహంబులోఁ
జలఁ బైమండెడు తత్ప్రతాపమయదీ♦పజ్వాల డిందఁ గ్గడుం
దలమై మింటికి గ్రక్కున న్నెగయు న♦ద్యత్తన్మహోచ్ఛాయనాఁ
గలనీలాంగము శింశుమారమొరయం♦గాఁ బెంపవే వామనా. 2067
ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 24.

క. దండితబలివై జగములు, నిండఁ బెరుగుచున్నవేళ ♦ నీయడుగున భూ
మండల మతిసూక్ష్మకృతిఁ, గొండిక మచ్చయునుఁబోలెఁ ♦ గొమరొందు హరీ.
పాండురంగమాహాత్మ్యము, ఆ 11 పద్య 60.

సీ. అదితికశ్యపునకు ♦ "నంగుష్ఠమాత్రఃపురుష"యనువచనము ♦ రూఢిసేయ
వామనమూర్తి న♦వతరించి వడుగవై, గొడుగు జందెముఁ బచ్చ♦గోఁచిపంచె
పంచశిఖలు మౌంజి ♦ పాలాశదండము, కృష్ణాజినము చెంబు♦నిట్టివేష
మమర"నణోరణీ♦యాన్మహతో మహీ,యా"నన్న వేదవా♦క్యము ప్రసిద్ధి
గీ. పడ బలికడను బుడమి మూఁ♦డడుగు లడిగి, త్రిభువనములాక్రమించువ♦ర్ధిష్ణువనిభ
జింతు వైకుంఠనాథ! ల♦క్ష్మీసనాథ!, రక్షణపరాయణుండ! నా♦రాయణుండ!
రుక్మిణీపరిణయము, స. భ. ఆ 4 పద్య 106.

మ. కృతదీక్షాధ్వరదేశకాలఫలము♦క్తిజ్ఞానసత్పాత్రస
త్కృతిదానప్రదదానవేంద్ర విభవ♦శ్రీమూర్ధబుద్ధ్యుద్భవా
మితతత్పుణ్య యశోలతాసముదయో♦న్మేషప్రవేషోత్సవ
వ్రితసంవర్ధిత విశ్వశాశ్వతవటు♦బ్రహ్మాంబ వీవే హరీ. 2070
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

ఉ. వేలుపుఁబోఁడిలునేలుట క♦వేలపులీల పొసంగ వామనుం
డై లఘురీతి నబ్బలిగృ♦హంబున కేఁగి త్రిపాదమాత్రమీ

గ్రసించి యేఘనుఁడు • సేర్పుగఁ గ్రక్కెనా మూఁడులోకముల్
హా! హరించె సాహరి సమంతుని నే శరణంబు వొందెదన్. 2071

కృష్ణాభ్యుదయము, పద్య 53.

మ. వటులీలన్ జనియించి యంతట మహా • బ్రహ్మాండసంపూర్ణ వృ
త్త్యటవింగ్యుతిచే నెసంగి బలిదైత్యాఢీశభాస్వచ్ఛిర
స్తటిసైజాంఘ్రినిరోధికృ స్వాదరమ నిమ్నంగోన్నచరదాన నన్
బటులీలంగయికొమ్మ వేగ వసు దేవత్స్మాధిరాజాత్మజా. 2072

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. అ4.

6. పరశురామావతారస్తుతి.

ఆ. పరశురాముఁడనఁగ • ధన్యుండుజమదగ్ని, కుద్భవించియిరువ • దొక్కమాఱు
మనుజపతులనెల్ల • దునిమినలోకవిఖ్యాతు, నధికభక్తి శార్ఙ్గి • నాశ్రయింతు. 2073

భారతము, శాంతి. ఆ 2 పద్య 44.

సీ. చేయుచేతులకొల్లు నీవన • పేరఁదుర్మింప, నుర్వివేత్రిఁగువో నిర్వది • యొక్కమాటు
రాజపోవృల నుఱుపను • రామమూర్తి, వైననినుఁ జెప్పుదురు మును • లాదిదేవ.

హరివంశము, పూర్వ. ఆ 6.

క. రాముఁడు రాజకులైకవి, రాముఁడు భృగుసత్కులాబ్ధి • రాముఁడు సుగుణ
స్తోముఁడు నను రక్షించును, భీమమహిలోన్నతుఁడన నది • శిఖరములందున్. 2075

భాగవతము, స్కం. 6 పద్య 305.

సీ. క్షత్త్రిజాతికి నీచేయు • కారణంబు, పలతుయంబున కదియ ని • దాన మయ్యెఁ
గారణమునందె విలయంబు • గార్యమునకు, ననుటయుచితంబుగాదె రా • మావతార.

శృంగారనైషధము, ఆ 8 పద్య 127.

మ. శమితక్షత్త్రియక్షత్రనేత్ర బలవ • ద్గ్రావేశ నీకీర్తిహం
సము క్రౌంచస్ఫుటతానకాంబరముదిం • జాఁగంగ నీక్షించి ప
క్షము రా సంచలునంద నేఁడుఁ జనుని • చ్చన్నాటితచ్ఛేష్టవా
యమిఁ దిర్యక్తతిదా గతానుగతికం • బౌఁగాకురారీ హరీ. 2077

ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 25.

శా. మాతృకకోరకంఠబిల • మార్గగళద్రుధిరారుణాననం
బై తపుకోత్తమోపరశు • హంసికి మేఁత యొసంగవే రిపు

క్ష్మాతలనాథ మేచకక♦చాకుచహారమృణాళనాళసం
ఘాతము నూతనైణమద♦కర్దమవర్ధన సంప్రభూతమున్. 2078

పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 61.

మ. జరతాభావ మహోత్తరూపమవపు♦శ్శాఖాసహస్రాంకుర
త్పరిశంకావహబాహుబాహుజకులో♦త్తంసప్రశంశాతివీ
రరసావేశరసైకఖండితకప♦ర్యాయాపహ్నాద్విశ్వరా
ట్పరశుస్వీకృతమార్గభార్గవపర♦బ్రహ్మంబ వీవే హరీ. 2079

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

సీ. జమదగ్నిగర్భవా♦సమునఁ బుట్టి వివిధ,విద్యాతపోధను♦ర్విద్యల కధి
పతినై ప్రబలి "ఇదం ♦ బ్రాహ్మ్య మిదంక్షాత్రి",మనిమునిరాజచి♦హ్నములశాప
చాపనైపుణిఁ జూపి ♦ పాపభూపతుల శ,తారికతోరకు♦తారధార
నస్రధారాప్రవా♦హములు గా శతధా స,హస్రధా ఖండించి ♦ యానదులను
గీ. దర్పణముభూమి భూదేవ♦తార్పణముగఁ, జేసినపరశురామవే♦షి వని నిను భ
జింతు వైకుంఠనాథ ! ల♦క్ష్మీసనాథ!, రక్షణపరాయణుండ! నా♦రాయణుండ !

రుక్మిణీపరిణయము, స. భ. ఆ 4 పద్య 107.

చ. క్షితిపతులం బరశ్వధము♦చే వధియించుచుఁ దత్క్షితీశ్వర
క్షతజజలంబుచేతఁ బితృ♦కర్మ మొనర్చి తనర్చె నెవ్వఁ డ
వ్వితతపరాక్రమాకరు న♦వేలవిభావిజితప్రభాకరున్
హతనతపాపసంతతిన♦నంతుని నే శరణంబు నొందెదన్. 2081

కృష్ణాభ్యుదయము, పద్య 54.

మ. వ్రతసంరక్షక తొల్లి భార్గవకులీ♦నఖ్యాతిచే నేకవిం
శతివారంబులు హైహయప్రముఖరా♦జవ్రాతమున్ ద్రుంచి యం
చితదోశ్శక్తి త్రిలోకసన్నుతజయ♦శ్రీఁగొన్నమాడ్కిం ద్విష
త్ప్రతతిన్ మాన్చి ననుంగ్రహింపుము జగ♦త్ప్రఖ్యాతి వాటిల్లఁగన్. 2082

రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 4.

7. రఘురామావతారస్తుతి.

క. సుత్రాత్ముఁ గొలుతు దశరథ, పుత్త్రిన్ శ్రీరాముఁ డనఁగఁ ♦ బొలిచినదేవున్
శత్రుభయదు రావణు నొక, మాత్రిం దునుమాడినట్టి ♦ మధుసూదనునిన్. 2083

భారతము, శాంతి. ఆ 2 పద్య 45.

చ. నికృతి సేతు వర్థి నవి♦నీతు దశాస్యు సబాంధవంబుగాఁ
గలరాముని బ్రదీప్తపటు♦కాండములం గడతేర్చి తెల్లవా
రలకు వినంగఁ జెప్ప నఖి♦రాముఁడు నీరఘురామజన్మయుం
గళగుణవైభవంబు బహు♦కల్మషపంకపయోధి మాధవా. 2084

హరివంశము, పూర్వ. ఆ 6.

సీ. తనుసృజించినవిధా♦తకుఁ బూర్వరాముండు, లీలాభ్యసనహస్త♦లేఖనముగఁ
దనవిశ్వభూషణ♦త్వముతోడ ఖరదూష,ణచ్ఛిదాకేళియా♦న్వయము నొందఁ
దన్నుఁ జింతించున♦ధ్యాత్మవేదులు రావ,ణానీకహృన్మోహ♦మానపడఁగఁ
దనఖడ్గధారఁ ద్రెం♦చ్చినశంబుకునికీర్తి, కదలికంబుకొజంజ♦కంబు గెలువ
గీ. దివ్యనామసహస్రప్ర♦తినిధి యనఁగఁ, దారకబ్రహ్మమనఁ దన♦ పేరు మెఱయ
నతిశయిల్లిన నీసప్త♦మావతార, మహరహంబును వర్ణింతు ♦ నాదిపురుష. 2085

సీ. జనకాజ్ఞకును లోక♦జనవాదమునకుఁగా, నుర్వీజయగు లక్ష్మి♦నుజ్జగించి
తజ్జనిఁ బుత్త్రినిఁజేసి♦తట్టి నెయ్యముపాంటె, నజుని పౌత్త్రిండవై♦యవతరించితి
ధాత్రి నిక్ష్వాకుసం♦తతినుద్భవంబొంది, యాశ్రయించినవారి♦కమృత మిత్తు
వాలాయముగ విశ్ర♦వసుకూర్మికన్నెకు, విశ్రవస్సూనుగూర్ప ♦ వేడ్క పడితి
గీ. పెద్దకాలంబు వాసితి ♦ ప్రియవధూటి, ననుజునొకనాఁడునావిదే♦హంబుదొఱఁగి
తెవ్వఁ జెలుఁగును నీచంద♦మిట్టి దనఁగ, రాజితానేకగుణభద్ర♦రామభద్ర. 2086
గీ. కామసమ్మోహితక్రౌంచ♦ఘాతమునకు, వగచి నీచాటుకవిచెంచు♦వానిఁగినిసెఁ
గాముసమ్మోహితయగువింతిఁ♦గస్తిపలుప, ననుజుఁ బురికొల్పితిగ కసఁ♦జనునె రామ.

శృంగారనైషధము, ఆ 8 పద్య 128, 129, 130.

సీ. తాటక మర్దించి ♦ తపసిజన్నముఁ గాచి, హరువిల్లు విఱిచి ధై♦ర్యమున మెఱసి
ప్రబలులైనట్టివి♦రాధకబంధోగ్ర, ఖరదూషణాది రా♦క్షసులఁ దునిమి
వానరవిభు నేలి♦వాలిఁ గూలఁగ జేసి, జలరాశి గర్వంబుఁ ♦ జక్కఁజేసి
సేతువు బంధించి♦చేరి రావణకుంభ, కర్ణాదివీరులఁ ♦ గడిమిఁ ద్రుంచి
గీ. యలవిభీషణు లంకకు♦నధిపుఁ జేసి, భూమిసుతఁ గూడి సాకేత♦పురమునందు
రాజ్యసుఖములుగైకొన్న♦రామవిభుఁడు,వరుసననుఁద్రోచుచుండుఁబ్రా♦పసగతుల.

భాగవతము, స్కం. 8 పద్య 306.

మ. పవిధారాపతనంబుఁ గైకొనని య♦ప్పౌలస్త్యుమైనప్తధా
తువులందూఱఁ బరిశ్రమంబునకును♦వ్యోగించెనా పప్తసా

లవిభేదంబొనరించి నిల్వక దెసల్ చన్నట్టి యయ్యస్త్రము
జవనాస్త్రంబొసఁగుం సిరుల్ రఘుకులస్వామీ సమాపద్విభా ! 2089

సీ. స్యందనస్థితబిడౌజఃసుతభ్రూజాడ్యకృజ్జంఝూనిలపుష్కరాగ్రాత్కృతములు
క్రవ్యాశిరాడ్గాత్రకనదసృగ్గాహన,స్ఫుటశల్యహావ్యథూత్కృతములు
యోధవర్మితహృత్పుటోత్కీలితనిజపాశ,సాలాశ్మకృలము హుమ్పాత్కృతములు
పతితోగ్రరక్షఃకబంధభారభృశార్తి, భగ్నభోగిఫణీంద్రఫూత్కృతములు
గీ. క్రాంతరథ్యనిరంతరచ్ఛాయదములు, దివ్యతాపకకార్ముకోత్పీడితములు
కలుషము లడంచుఁగాత లంకాపురాంగ,ణాంబరచరత్కలంబకడంబకములు.
ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 26, 27.

ఉ. దారుణబాణపాతమదధారలుగాఁగఁ గ్రాలుదోర్ధను
ర్వారణరాజుఁ గొల్పి దశవక్త్రముఖాంబుజవాటిఁ గూల్చి బ్రం
దారక హృత్సరోజములు దానసచేసి వికాసమూసరా
కారతనొందఁజేసిన ప్రగల్భత నీకరిభున్ దగున్ హరీ. 2091
పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 62.

సీ. సూర్యవంశము పవిత్రముగ నుని దశరథుఁడు కుమారమనోరథుఁడని భరత
లక్ష్మణశత్రుఘ్నులకు సన్నమైపుట్టి, సౌందర్యచాతుర్యసౌకుమార్య
శౌర్యధైర్యౌదార్యవీర్యసత్యౌచిత్య, గాంభీర్యకరుణకదృమన్య
థాకర్త మతిపమర్థత్వసత్త్వఘుట, ఘటనాపటీయస్త్వఘనయశస్త్వ
గీ. సౌఖ్యముఖ్యదయాముఖ్యశాలివైన, రాముని సరాముని దయాభిరాము వినుభ
జింతు వైకుంఠనాథ లక్ష్మీప్రవాథ, రక్షణపరాయణుండ నారాయణుండ.
రుక్మిణీపరిణయము, స.భ. ఆ 4 పద్య 108.

మ. సవర్ణిద్భక్తవిశిష్టదౌష్ట్యచిరసూక్తత్వేశసమ్మేళనో
ద్భవసంపద్వశదిఙ్ముఖోద్గతశిఖోద్దామానలభ్రాంతికృ
ద్భవనద్విడ్దేశకంకరదళనప్రోత్కంఠితాకుంఠవై
భవనిర్మగ్నరాఘురాఘవపరబ్రహ్మంబ వీచే హరీ. 2093
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

సీ. మిత్రకులుండవై మించితాటకఁ ద్రుంచి, మునియాజ్ఞమారీచఘనసుబాహు
లను గొట్టి యజ్ఞపాలన మొనర్చి యహల్యఁ, బోషించి జనకుని పురివివిల్లుఁ
దునిమి సీతనుగొని జనకాజ్ఞ వనికేఁగి, యాలినిగోల్పోయి వాలిఁ గూల్చి
శరధినిగట్టి లంకాపురికేఁగి రావణుఁ జంపి యల విభీషణుని కలచి 2094

గీ. గాత్రము సోఁకంగ సీతాద్య•లక్ష్మి పుట్టినప్పుడు, పుష్పకంబున నిడి గొని•పోయినట్లు
ద్వి. . . ఊరించి కేసి సన్నిపుడు సీదు,స్యందనంబున నిడికొని•చనుమూ కృష్ణ.
రుక్మిణీకల్యాణము, జ. వేం. రం. ఆ 4.

ఉ. . . . దశకంఠ . . . . త్రిలో
కవిపినానలుం గలుషు•కృత్యు . . . .
ప్రాణము రావణుస్ . . . . రామనామకుం
డై . . . . నంతుని 2096
కృష్ణకర్ణామృతము, పద్య 55.

౯. బలరామావతారస్తుతి.

క. హలముసలధరునిఁ గిరుణా, నిలయప్రాదయుం . . . . సితాంగుస్
బలవద్విభాంబరుని పుచిం, దలఁతును గోవిందు శౌర్య•ధనుఁ భోగాత్మున్.2097
భారతము, శాంతి. ఆ 2 పద్య 46.

గీ. కుముద బాంధవ రేవతీ•రమణ భద్ర, కామపాల శరన్మేఘ • గౌరవర్ణ
త్రిజగతీలోచనోత్సవ • దేవసీకు, నందనుఁడై యుండు నీలాంబ•రాకలనము. 2098

క. బలరామకృష్ణసంజ్ఞలఁ, జెలువు నలుప్ర సైన దివ్య • తేజంబులతో
నిలమీఁద నవతరించిన, జలజాక్షుని నెఱులు శర్మ•సౌరభ మొసఁగున్. 2099
శృంగారనైషధము, ఆ 8 పద్య 136, 137.

చ. క్షితిపాలకృష్టిఁ బుట్టె యడఁ•గెన్ క్షితియందున సీతయంచుఁ ద
ప్పతి విరహార్తి పాండిమముఁ • దాలిచి రామశరీర మెత్తి యీ
క్షితి ఘనవక్రియ న్మగుడఁ • జెందఁగఁ గాక కళిందజాతట
క్షితి మన నేటికిన్ హలము•చే మఱి నీ కవశాత్మతన్ హలీ. 2100
ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 28.

మ. . . . . . . ంభిత సీరభోగపటలీ • విస్ఫూర్తి మన్మూర్తి కం
చుకనిర్మోకభయానకంబు వికృతా•సుశ్వేళ మగ్నిచ్ఛటా
వికిరత్క్రూరనిరీక్షణంబు నగు నీ • వేషంబు శేషానుకా
రికళన్ గ్రాలదె క్రోలదే సమదదై•రిపాళిణవాతూలముల్. 2101
పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 63.

మ. ప్రియకృత్పూర్వభవాగతద్వితయ కీ•ర్త్యస్ఫూర్తిమూర్త్యంతరా
శ్రయగాత్రద్యుతి నేత్రకల్పకలన•ద్రామావతారాప్తిత

ద్భయరూపాపయశోపహ ప్రకృతి సీ♦తాదర్శనోపాయ ని
ర్ణయలీలాహల సాధనోజ్జ్వల పర♦బ్రహ్మంబ వీవే హరీ. 2102

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

ఉ. హంసబకాఘకంసనర♦కాది నృశంసవతంస సంఘ వి
ధ్వంసన మాచరింప యదు♦వంశమునం జనియించెఁ గృష్ణుఁడై
హంసనవచ్ఛవిప్రవిక♦చాబ్జరుచి ప్రచురాస్యుఁ డెవ్వఁడా
హంససమున్ లసద్యశు న♦నంతుని నే శరణంబు నొందెదన్. 2103

కృష్ణాభ్యుదయము, పద్య 57.

మ. ధరణీకాంతభరంబు మాన్పుటకు నీ ♦ ధాత్రీస్థలిన్ దేవకీ
వరపుత్త్రత్వముఁ దాల్చి మించి త్రిజగ♦ద్వామామనోహారి సుం
దరరూపంబుననున్న నీదు ఘన సౌం♦దర్యంబు వీక్షించి యే
తరుణుల్ నిన్ను వరింపకుందురు ముకుం♦దా! కృష్ణ పద్మేక్షణా! 2104

రుక్మిణీకళ్యాణము, జ॥ వేం॥ రం॥ ఆ 4.

౯. బుద్ధావతారస్తుతి.

గీ. బుద్ధ, నీగట్టిహృదయ సం♦పుటముఁ దాకి, కుంఠితము లయ్యె మరునంప♦కోల లెల్ల
మొద్దువోయిక దా యుప్ప ♦ మురవిరోధి, యలరు లెల్లను వర్తులా♦స్యంబు లయ్యె.
గీ. ముఖ్యచతురాననుఁడ వీవు ♦ మునిశరణ్య, గౌణచతురాననుండల ♦ కమలభవుఁడు
నీవు సర్వజ్ఞుఁడవు బుద్ధ♦దేవ నిజము, శంభు సర్వజ్ఞుఁ డనుట లౌ♦కికవృత్తి.

శృంగారనైషధము, ఆ 8 పద్య 138, 140.

మ. తరుణత్వోత్సుక బాణపంచకమునం ♦ దైత్యాబలాశ్రేణిత
ద్వరసందోహము యుష్మదాత్మకజర♦ద్బాణంబొకంట జైడన్
ద్వరఁగావించితి వేటికో యహహ బు♦ద్ధంబయ్యె నీభావ మ
త్తరుణీశీలతనుత్ర మేరికి నసా♦ధ్యంబౌటఁగా కేశవా. 2107

ఆముక్తమాల్యద, ఆ4 పద్య 30.

చ. ప్రతిదినకేశలుంచనపు♦రాయిడి నెట్టన బట్టఁగట్టి పైఁ
బ్రతుకుతమంచునున్న కుటు♦బోడతలన్ ధరియింప నోడితయున్
పతముగ సౌమ్యగాన నిడఁ♦జాలవు గా శిఖిపింఛవల్లి సౌ
గతమతధుర్య! దానిఁ గటిఁ ♦ గట్టుము పుట్టము మిన్న కేటికిన్. 2108

పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 64.

సీ. త్రిపురస్త్రీత్వ్యలను మి♦థ్యాకిఁ బుత్తెఁ జేయఁ దలఁచి తదీయాంగన ♦ ఆయతిజృంభ
కుచకుంభపరిరంభ ♦ గుంభనరంభాత, రుస్తంభకుంభదూ♦రఘనజఘన
బింబబింబాధర ♦ పీడనతాడన, దంతక్షతనఖక్ష♦తప్రముఖ ర
తుల వతులగతులఁ ♦ గలసి మెలసిఖిల,పిత తపస్వితక్షతిఁ ♦ జేసి చేసి
గీ. కంటకొంటమ్ము ప్రమింపు ♦ గంటకత్రి,పురచరులఁ గాల్చికాల్చిన ♦ బుద్ధ! గుణస
మృద్ధ! వైకుంఠనాథ, ల♦క్ష్మీసనాథ, రక్షణపరాయణుండ! నా♦రాయణుండ.

రుక్మిణీపరిణయము, స. భ. ఆ 4 పద్య 119.

మ. త్రిజగద్భీతి త్రిపురాశ్రితవ్రాతకుల ♦ స్త్రీలోకలోకోత్తరా
త్మజిత ప్రాగ్వ్రత భంగసంగర సమ♦ర్థస్వర్థసర్వార్థమో
హాజుగుప్సోదయ ధర్మకర్మబలని♦ర్యత్పుణ్య చైతన్య దా
ర్ఢ్యజయార్చిష్పరిశుష్క బుద్ధితను భృ♦ద్బ్రహ్మాంబ వీవే హరీ. 2110

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6

10. కల్క్యవతారస్తుతి.

క. కలకాలచలితధర్మము, నిలుపంగలయట్టి విష్ణు♦నిం గల్క్యాత్మం
దలఁతుఁ దురగవాహను మ్లే,చ్ఛుల నెల్లం గీటడంచు ♦ శుభచారిత్రున్. 2111

భారతము, శాంతి ఆ 2 పద్య 48.

గీ. జ్ఞానకర్మేంద్రియోపాధి ♦ సంప్రభూత, దశమహాకల్కనీహార ♦ దళశతాంశు
దశమదివ్యావతారు న♦త్యంతనియతిఁ, గల్కిదేవుని నినుఁ గొల్తుఁ ♦ గైటభారి.
క. విశ్వవ్యాప్తయశోని,త్యైశ్వర్యసమృద్ధి విష్ణు♦యశుఁడను నామం
బీశ్వర కల్కిసమాహ్వయ, నిశ్వసదర్థమయి చెల్లు ♦ నీజనకునకున్. 2113

శృంగారనైషధము, ఆ 8 పద్య 141, 142.

శా. ఘోరాపారమహౌఘపంచకముఁ జె♦క్కుల్సేయఁగా నేర్ప నా
ధారాపంచకధావనం జెలఁగు గం♦ధర్వంబుఁ ద్రొక్కించుబల్
బీరంపున్నెఱరౌతు కీటకశరా♦శీ వారవాణీభవ
ద్ఘోరుద్భాభ్రింత కృపాణికాద్వితయ వి♦ద్యుద్గ్రంథి నిం గొల్చెదన్. 2114

ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 31.

చ. కలి హిమవేళ శోభనపుఁ ♦ గమ్మవిరుల్ సకలంబు తుల్చి భూ
వలయవనంబుఁ గప్పికొని ♦ వర్తిలు జాడ్యపుటీఁదొ హర్వగాఁ

వలపుల కారులీల భవ◆దాగమనంబటఁ గల్గ రోపపా
టలమగునీ కనుంగడల ◆ డాలునగున్ జిగురాకు నాకృతిన్. 2115

పాండురంగమాహాత్మ్యము, ఆ 11 పద్య 65.

సీ. కలియుగాంతమున దు◆ష్కరముష్కరతుష్కర, చండాలపతితపా◆షండమండ
లీమండితాఖండ ◆ భూమండలముఁ జూచి, కమ్రిమ్రిపర్ణార్ణ ◆ తామ్రపర్ణి
తటమున బ్రహ్మవి◆ద్బ్రాహ్మణునకుఁ బట్టి,వై పుట్టి యుత్తమా◆శ్వాధిరూఢుఁ
డవయిజోడుఁదొడిగి ◆ డాలుకత్తి కమానుఁ, బూని పూనిక మీఱఁ ◆ బుడమిఁబుట్టి
గీ. నట్టిదుష్టులఁ బుడమిఁ జెం◆డాడ నున్న, కలికిమూర్తి! గుణస్ఫూర్తి ◆ కలితశౌర్య
కీర్తి! వైకుంఠనాథ, ల◆క్ష్మీసనాథ, రక్షణపరాయణుండ! నా◆రాయణుండ.

రుక్మిణీపరిణయము, స. భ. ఆ 4 పద్య 111.

మ. ఆసక్లిన్నేచ్ఛయుత ప్రపంచకృత పం◆చాఘౌఘతామిస్రతై
జసధారాగతి పంచకస్ఫుర దుపాం◆చత్పంచ కళ్యాణికా
శ్వసమారూఢ భవత్కరాసి రుచివి◆జ్ఞాన ప్రతీపాంత ని
ర్వ్యసనాంతఃకరణప్రదీప కలికి ◆ బ్రహ్మంబవీవె హరీ. 2117

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6 పద్య 113.

ఉ. చండతరస్వరూపుఁడయి ◆ సర్వసుఖావహసత్క్రియాంగనా
షండ కలిప్రభావ కలు◆షవ్యకులాశ్రమధర్మషండపా
షండ విఖండనార్థము ప్ర◆సంగొను నెవ్వఁడు కల్కిభావమ
య్యండజరాజవాహను న◆నంతుని నే శరణంబు నొందెదన్. 2118

కృష్ణాభ్యుదయము, పద్య 58.

11. కృష్ణావతారస్తుతి.

మ. యదువంశంబున వాసు దేవుఁడన ప్రీ◆డార్థంబు జన్మించి దు
ర్మదదైత్యావలిఁ గూల్చి పార్థునకు సా◆రథ్యంబు త్రైలోక్యస
మ్మదమారంగ నొనర్చి దేవముని స◆మ్మానోద్ధృతిన్ భూభరం
బు దొలఁగించినచక్రి నంబురుహనా◆భుం గొల్తుఁ గృష్ణాత్మునిన్. 2119

భారతము, శాంతి. ఆ 2 పద్య 47.

చ. వలపులికన్ను నీకు రవి◆వారిజలోచన చందురుండు దా
పలినయనంబు; కర్ణుఁడును ◆ బార్థుఁడుఁ దత్ప్రియనందనుండుఁ ద

రుచ్యాంబుజంబు; వీరోకం శోకనితోఁ గలపింప సహించి తెట్లొకో ?
వచ్చెబో లోచనాంబుజము • వామమృగాక్షము వేఱె యచ్యుతా. 2120

శృంగారనైషధము, ఆ 8 పద్య 133.

ఉ. ఆయత యుష్మదాకృతి కటాగ్రనగాంచలవాంతవారిధా
రాయుత చంద్రకాంతి పల•కావళిబింబితయై వెలుంగ నా
రాయణమూర్తి మత్స్యపశుదేహములచేఁ బరిరక్షఁ గాంచె నా
నో యదువీర వృష్టిఁ జనియించి పరీక్షిత బ్రోవవె సప్తరాత్రిముల్. 2121

ఆముక్తమాల్యద, ఆ 4 పద్య 29.

సీ. బ్రహ్మాను గన్న సంబరబ్రహ్మమూర్తివై, యాద్యంత శూన్యుండవయ్యు •ధర్మ
సంస్థాపనార్థాయసంభవామి యుగే యుగే యటంచును దేవకీతనయుఁడ
వయి బలరామసహాయుండవై శిష్ట, రక్షణమును దుష్టశిక్షణమును
సలుపుచు రుక్మిణి • సత్యభామ సుదంత, భద్ర కాళింది జాంబవతి మిత్ర
గీ. వింద లక్షణయనుబడా•స్త్రీలనూర్వు, రంగనలు గొల్వ వెలయుకృష్ణాహ్వయప్ర
సిద్ధ! వైకుంఠనాథ! లక్ష్మీపనాథ!, రక్షణపరాయణుండ! నారాయణుండ! 2122

రుక్మిణీపరిణయము, సీ. భ. ఆ 4 పద్య 129.

ఉ. శ్రీధర చక్రపాణి సరసీరుహపూర్ణసువర్ణనేత్ర స
త్యాధిప గోపికామదన • తత్త్వమయాత్మక దాసదాస ము
రాధిని కంధరాగ మగధాధిపకృతమోక్షనిరాసయోగ వి
ద్యాధర రాజరాన్య వనతత్పర సత్పరమార్గవాంఛితా. 2123

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

క వి స్తు తి.

క. నాకౌంగ్రమపద్యకవితా, నాకక్రమయ కావ్యహేమమండనులగుత
ల్వాచ్యస్తనుకవుల నియమా, త్యక్తుల వాల్మీకి కాళిదాసులఁ గొలుతున్. 2124

దశకుమారచరిత్రము, ఆ 1 పద్య 9.

శా. సందీప్తార్కసమప్రకాశజలద•శ్యామాంగుఁ గ్లిష్టాఖిల
చ్ఛందోబృందవిభాగుఁ బావనయశ•స్సందోహువప్పండధీ
సందర్భాంచిత భారతాగమకథా•సద్భావు లోకత్రయీ
సంపాదిస్తకరుం బరాశరసుతున్ • సర్వజ్ఞుఁ గీర్తించెదన్. 2125

మ. చతురోద్యన్మతివాతపోతకమహా♦సాంయాత్రికుండై తగన్
జతురామ్నాయపయోధుల న్మెలఁగి భా♦స్వద్రత్నముల్ రామస
న్నుతిరూపంబుగఁ గూర్చి విశ్వజగమున్ ♦ భూషించె నేధన్యుఁ డా
ప్రతిముఖ్యుండు ప్రసన్నుఁ డయ్యెడుఁ గృపన్ ♦ వాల్మీకి మాకెప్పుడున్. 2126

హరివంశము, పూర్వ. ఆ 1.

ఉ. భానురభారతార్థముల ♦ భంగులు నిక్క మెఱుంగ నేరమిన్
గానట బీసచే చదివి ♦ గాథలు దవ్వుతెనుంగు వారికిన్
వ్యాసమునిప్రణీత పర♦మార్థము తెల్లఁగఁజేసినట్టి య
బ్జాసనకల్పులం దలఁతు ♦ నాద్యుల నన్నయ తిక్కనార్యులన్. 2127

నృసింహపురాణము, పీఠిక. పద్య 9.

సీ. వ్యాస వాల్మీకి సం♦యమివాక్సుధాంభోధి, లోలోర్మిపంక్తుల ♦ నోల లాడి
భట్ట బాణ మయూర♦భారతీ సందర్భ, సౌభాగ్యగరిమంబు ♦ సంగ్రహించి
భాస సౌమిల్లిక ♦ ప్రతిభాసము న్మెప్ప, హేలావిశేషంబు ♦ నిచ్చగించి
మాఘ భారవి వచో♦మకరంద నిష్యంద, మాధుర్యమునకు స♦మ్మదము నొంది
గీ. కాళిదాసుమనంబులోఁ ♦ గాంచిమిక్కి రాజశేఖరుఁగవిరాజుఁ ♦ బ్రస్తుతించి
ధీరమతి నన్నపార్యుని ♦ తిక్కయజ్వ శంభుదాసుని గరమర్థి ♦ సన్నుతించి. 2128

శృంగారనైషధము, ఆ 1 పద్య 7.

మ. వనజాతోపమ వామలూరుతనయున్ ♦ ద్వైపాయనున్ భట్టభా
ణుని భాసున్ భవభూతి భారవి సుబం♦ధున్ బిల్హణుం గాళిదా
సుని మాఘున్ శివభద్రు మల్హణకవిన్ ♦ జోరున్ మురారిన్ మయూ
రుని సౌమిల్లిని దండిఁ బ్రస్తుతులఁ జే♦ర్కొందున్ వచశ్శుద్ధికిన్. 2129

ఆ. వ్యాసరచిత భార♦తామ్నాయ మాంధ్రభా,షగ నొనర్చి జగతిఁ ♦ బొగడుఁగనిన
నన్నపార్యుఁ దిక్క♦నను గృతికెక్కు శంభుదాసు నెఱ్ఱనుకవిఁ ♦ దలఁతుభక్తి.

మనుచరిత్రము, ఆ 1 పద్య 7, 8.

సీ. భువిఁ గవితాకన్యఁ ♦ బుట్టించె నెవ్వాఁడు, బడిసాగమము లెల్ల ♦ నడపె నెవ్వఁ
డేను నీవనుమాట ♦ లెనయించె నెవ్వాఁడు, కోమలపదలీలఁ ♦ గూర్చె నెవ్వఁ
డనఘు తులాకోటి ♦ నలరించె నెవ్వాఁడు, నిఖిలగుణంబులు ♦ నేర్పె నెవ్వఁ
డినకరసంప్రాప్తి ♦ వెనఁగించె నెవ్వాఁడు, రహినించె నర్థగౌ♦రవము నెవ్వఁ
గీ. డట్టి వాణీగురుత్వమ♦హత్త్వఘనుల్క, ఘనులఁ బ్రాచేతసవ్యాస ♦ కాళిదాస
దండిభవభూతి మాఘప♦క్కవిమయూర,భారవులభారవులనాత్మఁ ♦ బ్రస్తుతింతు.

మ. మహి మున్వాగనుశాసనుండు సృజియిం♦పం గుండలీంద్రుండు ద
న్మహనీయస్థితి మూలమై నిలుప శ్రీ♦నాథుండు పోషింప సన్
మహులై సోముఁడు భాస్కరుండు వెలయిం♦పన్ సొంపువాటించు నీ
బహుళాంధ్రోక్తిమయ ప్రపంచమునఁ ద♦త్ప్రాగల్భ్య మూహించెదన్. 2132
వసుచరిత్రము, ఆ 1 పద్య 9, 10.

సీ. ఎవ్వాఁడు మొదలఁ దా ♦ నిలకు భారతిఁ దించెఁ, దగ భగీరథుఁ డభ్ర♦తటినిఁ బోలెఁ
భ్రమరకీటన్యాయ♦భాతి నేకవిరాజు, వాగ్దేవి దానయై ♦ వన్నెకెక్క
వరవృత్తములు మాని ♦ వాణి యెవ్వానికై, వలచి నానాశ్లేష♦ములకుఁ జిక్కె
నెవ్వాని వాఙ్మాత్రమి♦మినుని ధాత్రికిఁ దెచ్చి, పేర్మితోఁ గరముల♦ర్పించుకొనియెఁ
గీ. నట్టి మహిమాధికులఁ గొల్చి ♦ యఖిలమునివచోనుపమశక్తిధృతపురా♦ణార్థవితతు
లనఁగుఁ దెనుఁగను భవ్యది♦వ్యాంజనమునఁ, గనుఁగొనఁగఁ జేయు సాంధ్రసత్♦కవులఁ
నరసభూపాలీయము, ఆ 1 పద్య 8. (దలఁచి.

ఉ. ఏయెడ నర్థగౌరవస♦మృద్ధియు శబ్దవిశుద్ధియుం దిరం
బై యనవద్యతం బరఁగ ♦ నాంధ్రవచస్స్థితి భారతంబు రా
మాయణమున్ రచించిన మ♦హాత్ముల నాత్మఁ దలంచెదన్ జగ
ద్గేయుల నన్నపార్యునిఁ ♦ దిక్కనుధీమణి నెఱ్ఱసత్కవిన్. 2134
రాఘవపాండవీయము, పీఠిక, పద్య 4

క. పుట్టకుఁ బుట్టెడు వేళం, దిట్టపు నునుపచ్చి పుట్ట♦తేనియచవితోఁ
బుట్టె నన నమృతముట్టెడు, పుట్టనిసువు సత్కవిత్వ♦ములు వర్ణింతున్. 2135

క. ఇట్టాడరాని యాగమ, ఘట్టమునకు నడవ యచ్చు♦కట్టిన మునిరా
ట్పట్టాభిషిక్తుఁ దపముల, పుట్టిన నెలవయిన వ్యాస♦ముని వర్ణింతున్. 2136

గీ. వ్యాస వాల్మీకి ముఖసూక్తి ♦ వైభవముల, నేర్పుమీఱంగ నిజకార్య♦ధర్పణములు
సరసమానసముల నేలు♦పలుచుకీర్తిధవుల నన్నయ భట్టాది ♦ కవులఁ దలఁతు.
పాండురంగమాహాత్మ్యము, ఆ 1 పద్య 10, 11, 12.

సీ. శారదోన్మేషంబు ♦ జగతి సంధించియుఁ, బరమపారదమైత్రిఁ ♦ బరఁగుసుకృతి
నుపమైకధన్యుఁడై ♦ యొనరియు ననుపమ, ప్రఖ్యాతిఁ గాంచిన ♦ భవ్యచరితు
నసమబాణాంకత♦నలరారియు నలిక, నేత్రుమెప్పించిన ♦ నిర్మలాత్ము
ఘనశబ్దవిస్ఫూర్తిఁ ♦ దనరియు హంసస, మాగమశ్రీఁ గాంచు ♦ ననఘుశీలు
గీ. మఱియు వగణితమహనస్స♦మాజమునకు, నమృతధారా♦పార్వణమున
నా మెతల విచ్చలునొ వఱ్చు!♦ వలఘుమహిమ, వెలపిపవిచిత్రసత్కవీం♦నిధులఁ దలఁతు.
చంద్రిభానుచరిత్రము, ఆ 1 పద్య 5.

సీ. ఘనవాల్మీకిభుజం◆గప్రభాతంబెన్ని, ఘనతాపసింహాసు◆శుద్ధవాగ్విడి
యాలకాళిదాసుని ◆ యార్యసన్నుతి చేసి, దండివాక్సౌష్ఠవ◆క్రమము గణించి
యల మయూరకుమార◆లలితసంగతి మెచ్చి, బాణపుష్పసులతఁ ◆ బ్రస్తుతించి
భవభూతిశశికళా◆భాసురత్వం బెన్ని, మఱి ధనంజయు వచో◆మతి నుతించి
గీ. ప్రౌఢిఁ గాంచు కవిత్రయీ◆ప్రవణమహిమ, సార్వభౌముని స్వభా◆వస్ఫురణి కాంచి
భీము మత్తేభ బలమును ◆ సోముహరిణి, నటులనమవేశ్వరుని ప్రజ్ఞ◆పటిమఁ దలఁతు.

బహులాశ్వచరిత్రము, ఆ 1.

ఉ. శ్రీకరరామభారత వి◆శేషకథాజలరాశి వెలి యా
శ్లోకపదార్థరత్నములు ◆ దోరముగా బుధకోటి కిచ్చి య
శ్లోకరుచుల్ దిగంతముల ◆ లోకములన్ బ్రసరింపఁజేయు వా
ల్మీకి పరాశరాత్మజుల◆ మేటికవీంద్రులఁ బ్రస్తుతించెదన్. 2140

దశరథరాజనందనచరిత్రము, ఆ 1 పద్య 7.

సీ. ఎవ్వాఁడు సాహితీ◆హేతుభూతుం డయ్యె, నెవ్వాఁడు శ్రుతిచిక్కు◆ లెడలఁజేసె
నెవ్వాఁడు కావ్యంబు◆ లిలకుదుర్గ్రాసఁబూన్చె, నెవ్వాఁడు రసవృత్తు◆ లెలమిఁ బఱచె
నెవ్వఁ డాంధ్రకవిత్వ◆మిల వెలుంగఁగఁజేసె, నెవ్వాఁడు తజ్జాతు◆ లిరువు గొల్పె
నెవ్వాఁడు శృంగార ◆ మిదియని తెలిపించె, నెవ్వాఁడు పదశయ్య ◆ లేర్పరించె
గీ. నట్టి వల్మీకజు వ్యాసు ◆ ననఘు కాళి,దాసు బాణుని నన్నార్య◆తత్కృతిపరు
నైషధాధారు పెద్దన ◆ నతులభక్తి, నరసి సేవింతు ప్రార్థింతు ◆ నభినుతింతు.

శంకరవిజయము, ఆ 1.

సీ. వాక్యనిర్జితశేష ◆ వాల్మీకి వాల్మీకి, హరిభక్తియుక్తిదో◆ర్వ్యాసు వ్యాసు
ఘనభావకాళిదా◆సుసు గాళిదాసును, చారుమాధుర్య వా◆క్చోరుఁ జోరు
దిపిజేంద్ర ధనదవై◆భవభూతి భవభూతి, ధర్మబుద్ధి నవీన ◆ దండిదండిఁ
గవితాభిరామ్యప్రమా◆ధవమయూరు మయూరు, భానురాకృతిపుష్ప◆బాణు బాణు
గీ. మానితాచారమతితాప ◆ మాఘు మాఘు, ధ్యానబద్ధమురారి ము◆రారి గాత్ర
పటువిభారవి భారవిఁ ◆ బ్రస్తుతింతు, సర్వశబ్దార్థవిజ్ఞాన ◆ సరణికొఱకు. 2142

హంసవింశతి, ఆ 1 పద్య 10.

సీ. పదపదార్థజ్ఞాన ◆ భాషావిధానముల్, వ్యంగ్యనానావస్తు ◆ వర్ణనములు
బహువిధాలంకార ◆ భావకర్మంబులు, శబ్దప్రయోగర◆సజ్ఞతలును
ఛందోవిశేషల◆క్షణలక్ష్యభేదముల్, కవిసమయముచమ◆త్కారములును
గతిశతుర్విధమిశ్ర ద◆ర్శగ్రహఫలములు, రీతిశయ్యాపాక ◆ నీతివిధులు

గీ. గద్యపద్యచతుర్భద్ర♦ఖడ్గచక్ర,మురజగోమూత్రికానాగ♦ముఖ్యబంధ
కావ్యరచనల నెఱిఁగిన ♦ ఘనుల నాది, కవుల నభినుతిఁ జేసి త♦త్కరుణ మెఱసి.

చైత్యపురాణము, ఆ1.

సీ. శబ్దశాసను శబ్ద♦శాసనుం డని కుండ, లీంద్రుని వెలిఁ గుండ♦లీంద్రుఁ డనియు
శ్రీవాధకవిచంద్రు ♦ శ్రీనాథుఁడని భాస్క,రుని జగద్భాస్కరుం ♦ డనియు రంగ
నాథుని శ్రీరంగ♦నాథుం డనియు మల్లి,కార్జును లలిమల్లి♦కార్జునుఁ డని
రామభద్రకవిని ♦ రామభద్రుం డని, సోమకవీంద్రుని ♦ సోముఁ డనియు
గీ. నవనిఁ జెప్పఁ జెల్లని ♦ యలఘు ధూర్జటికవి ధూర్జటి యని యనంత♦కవి యల య
నంతుఁ డని యమ్మహాత్ముల ♦ నెంతు మదిని, నేఁ బలుకు కబ్బమున నిష్టి ♦ నెగడు కొఱకు.

ఓఘవతీపరిణయము, ఆ 1 పద్య 16.

సీ. రామలీలాభివ♦ర్ణనఁ జేసె నెవ్వాఁడు. పరధర్మగుణలీలఁ ♦ దాల్చె నెవ్వఁ
డాగమ సత్కళారుచి ♦ నొప్పారె నెవ్వాఁడు, గజరాజగిరిజఖ్యాతి ♦ వెలసె నెవ్వఁ
డార్యానుకూలుఁడై ♦ యలరారె నెవ్వాఁడు, పరిశ్రీనరసమానాప్తిఁ ♦ బరగె నెవ్వఁ
డర్థసంగ్రహణకీర్తి♦ యలమి యెఱె నెవ్వాఁడు,ఘనవిభ్రమముఁ గాంచి ♦ దనరు నెవ్వఁ
గీ. డట్టి భాస్కరభానుపో♦మాఖ్య భీమ, సూరిశంకరశ్రీనాథ ♦ చోరకవి మ
యూరులను సారవచనప్ర♦చారులను సు,ధీరుల సుదారులను భక్తి ♦ మీఱఁ దలఁతు.

కవిచకోరచంద్రోదయము ఆ 1.

చ. కవులు రచించు గ్రంథములు ♦ గన్గొని తద్గుణముల్ సభ స్మహో
త్సవమున వేర్పరించి యప♦రాధము లున్న గుణంబుగా గ్రహిం
చి వనధిజాతచంద్రవిమ♦లేతరభోగ్యపదార్థశోభియౌ
శివునిగతిం జెలంగు, కవి♦శేఖరులం గొనియాడఁగాఁ దగున్. 2146

భార్గవపురాణము, ఆ I.

శా. వ్యంగ్యాలంకృతి వృత్తి రీతి గుణశ♦య్యాపాక నానాభిధా
ఖ్యంగ్యాదిక్రమనోజ్ఞవాక్యము నద♦భ్రప్రజ్ఞ వీక్షించి న
క్రమాంగ్యాసమ్మిత మానటంచు రసయో♦గ్యత్వంబుచే శోభవై
సంగ్యంబొప్పెడు సత్కవీశ్వరులకున్ ♦ సన్మానముం జేసెదన్. 2147

శ్రీరంగమాహాత్మ్యము, నల్లా. చ. నృ. ఆ I.

సీ. వల్మీకజవ్యాస♦వాగభ్రగంగామ, హోర్మిమాలికలలో ♦ నోలలాడి
కాళిదాసమురారి ♦ కావ్యనవ్యామృత, ధారాపరంపరల్ ♦ దనియఁ గ్రోలి
భవభూతిమాఘభా♦రవిచోరచనాచ,మత్కారములకు స♦మ్మదముఁ గాంచి
బాణమయూరను♦బంధుప్రబంధమ,రందరసాస్తికా♦నందమొంది

గీ. భానుసోమిల్లిబిల్హణ ♦ ప్రతిభ మెచ్చి, సారమతి నన్నయార్యుని ♦ శంభుదాసు
దిక్కయజ్వాని శ్రీనాథు ♦ ధీరుఁ బెద్దకవిని భీముని సోమభా ♦ స్కరులఁ దలఁచి.

కృష్ణకళ్యాణము, గ్రంథాం 1.

సీ. ప్రకటతరాహీన ♦ పద ధురంధరుఁడైన, యనఘువల్మీకజా ♦ తుని భజింత్రి,
వరశక్తి జాత వి ♦ స్ఫురిత తేజఃపరా, శరసముద్భవున కం ♦ జలియొనర్తు
లాలితాత్యుపమోజ్జ్వ ♦ లాలంక్రియాభివర్ణితకాళిదాసధీ ♦ నిధిఁ దలంతు
రహిసకలార్థగౌ ♦ రవ పారదర్శితా, తతభారవికి నమ ♦ స్కృతులొనర్తు

గీ. జితవిమతబాణు, బుధజన ♦ హితమయూరు, ఘనునిదుర్వచోపహ్నుతిదం ♦ డినినితాంత
కలితభవభూతిసుగుణమా ♦ ఘులఁదలంతు, సూరినిమురారినిభజింతు ♦ సొంపువిూఱ.

కృష్ణభూపాలీయము, పద్య 7.

మ. కవనాఖ్యోత్తువనంబునాటి జగతిం ♦ గాండోన్నతిం బెంచి ప
ర్వవితానస్థితిసంఘటించి రసనం ♦ పన్మాధురీసాధురీ
తివిశేషంబు రసజ్ఞజాలమునకుం ♦ దెల్లంబుగాఁ గూర్చి గౌ
రవముం జెందినవారి భక్తిఁదలఁతుం ♦ బ్రాచేతసవ్యాసులన్. 2150

మహేంద్రవిజయము, ఆ 1 పద్య 7.

చ. గురురుచి మూఁడుమూర్తులును ♦ గూడిత్రయీమయమూర్తిఁ దోఁచిన
ట్లురుదుగ ముప్పురుం గలసి ♦ యంచితపంచమవేదభారత
స్ఫురణముఁ జూపినట్టి పరి ♦ శుద్ధుల నెన్నద నన్నయార్య భా
స్వరమతి నెఱ్ఱపెగ్గడను ♦ జక్కఁగఁ దిక్కనసోమయాజినిన్. 2151

రామరాజవిలాసము, ఆ 1 పద్య 10.

కుకవినింద.

చ. పలుకుల పొందులేక రస ♦ భంగము సేయుచుఁ బ్రాఁతవడ్డ మా
టలఁ దమ నేర్పుచూపి యొక ♦ టన్ హృదయం బలరింపలేక యే
పొలమునుగాని యట్టిక్రమ ♦ ముం దమమెచ్చుగ లోకమెల్ల న
వ్వులఁబొరయం జరింత్రు కుక ♦ వుల్ ధర దుర్విటులట్లు చూడఁగన్. 2152

నిర్వచనోత్తరరామాయణము, ఆ 1 పద్య 8.

చ. ఘన వసుధాస్థలంబునఁ గ ♦ వీంద్రులు గొందఱు శేముషీమషీ
రసము మనఃకటాహకుహ ♦ రంబుల నించి కలంచి జిహ్వికా
కిసలయ తూలికంగొని లి ♦ ఖింతురు కబ్బము లెన్నఁగా మహా
వ్యసనమ్ముతో నిజాననని ♦ యత్తలతాళపలాశరేఖలన్. 2153

భీమేశ్వరపురాణము, ఆ 1 పద్య 12.

ఉ. తొల్లిటి సత్కవుల్ కృతులు ♦ దొంతులు పేర్చినమాట లూఁతగా
జల్లిపదంబు లూఁదుకొని ♦ సంధులు దూఁటుచు నొక్క జాదుగా
నల్లిన కబ్బముల్ వఖల ♦ నార్యులు నవ్వఁ బఠించు దుష్కవుల్
పొల్లము వారిచేతఁ దుద ♦ ముట్టునె భవ్యములైన కావ్యముల్. 2154

శ్రీరంగమహాత్మ్యము, భైర. ఆ 1 పద్య 16.

మ. ఖరమై తోఁచు కుటుంబరక్షణకుఁగాఁ ♦ బ్రాల్మాలి చింతన్ నిరం
తరతాళీదళసంపుటప్రకరకాం♦తారంబునం దర్థపుం
జెరువాటుల్ దగిఁ గొట్టి తజ్జపరిమ♦ద్విజ్ఞాత చౌర్యక్రియా
విరసుండై కొఱతం బడుం గుకవి ప్పృ♦థ్వీభృత్సభాక్షితిన్. 2155

మనుచరిత్రము, ఆ 1 పద్య 9.

శా. భావం బెక్కడలేక వృత్తనియమా♦పాయంబుఁ జింతింప కెం
దే కత్తించి పరార్థవంచనలచే ♦ దీపించి మూర్ఖాళిసం
భావింపం గుకవిప్రణీతకృతి సా♦మాన్యాకృతింబూని పై
పై వన్నెల్పచరింప దానిఁ దిలకిం♦పంబోరు ధీరోత్తముల్. 2156

వసుచరిత్రము, ఆ 1 పద్య 11.

ఉ. పైకొను కాంక్షచేఁ దగిలి ♦ పల్మఱుభీకరలోభిగేహవ
ల్మీకములందుఁ బాయని య♦మేయమదోద్ధత దుష్కవీంద్రద
ర్వీకరరాజికి న్వివిధ♦విశ్రుత కావ్యకళావిశేషదీ
క్షాకుశలార్యతంత్రములు ♦ గారుడమంత్రము లెందు సారయన్. 2157

హరిశ్చంద్రోపాఖ్యానము, శంకర. ఆ 1 పద్య 14.

సీ. శబ్దదరిద్రుఁడై ♦ శారదాభ్రముఁ బోలుఁ, బ్రాసంబువిడిచి సం♦క్రాంతిఁ బోలు
నపహృతాన్యాలంక్రి♦యతఁ దస్కరునిఁబోలుఁ, బృథుతార్థ దూరుఁడై♦ పేదఁబోలు
విగళితాపస్కుఁడై ♦ పగలింటినెలఁ బోలు, నవిదితధ్వనికుఁడై ♦ చెవిటిఁబోలు
పద్యానభిజ్ఞతా♦భంగిఁ బంగువుఁ బోలు, భిన్నమాధుర్యుఁడై ♦ పిప్పిఁ బోలు
గీ. ముక్తిసూక్తప్రసాదుఁడై ♦ మూర్ఖుఁ బోలు, జీర్ణపాదత నదియోర♦చెట్టుఁ బోలు
లుప్తసముదాయభావుఁడై ♦ లోభిఁ బోలు, సుకవివాసరధవదివాం♦ధకవి కుకవి.

బహులాశ్వచరిత్రము, ఆ 1.

గీ. ఛంద మెఱుఁగుట శబ్దశా♦స్త్రము చదువుట, బహునిఘంటుపరిజ్ఞాన♦పాటవంబుఁ
గాదు కుకవులకవితకుఁ♦గారణంబు, లుచిత లజ్జాపరిత్యాగ♦మొకటిగాని. 2159

సీమంతినీకళ్యాణము, ఆ 1.

మ. పరపాకంబులఁ గోరి యొందుకయినం ♦ బ్రాల్మాలివృత్త్యర్థమై
యొరుపాదంబులనంటె యర్థకలనా♦యోగంబు లేమి న్నిరం
తరచింతన్ దగులీతిదోఁచక విమ♦క్షత్వంబునన్ దీనులౌ
నరులం జూచి సుదృగ్జనంబు రసవ♦న్నహ్యోక్తిష్టలం బల్కునే. 2160

తారాశశాంకవిజయము, ఆ 1 పద్య 20.

గీ. జల్లు పొల్లుల నొకపద్య♦మల్లఁగాని, తవిలి కృతి సెప్పఁగలఁడె కా♦కవి తృణాంకు
రములు గైకొని యొకకులా♦యము ఘటించుఁ, గాని గిజిగాఁడు మాడువు♦గట్టఁగలఁడె.

విజయనందనవిలాసము, ఆ 1.

చ. గొనకొని జల్లుపొల్లులొనఁ♦గూర్చి యొకానొక పద్య మల్లనే
ర్చిన కుకవీంద్రుఁ డంచితవి♦శేషపదార్థసమృద్ధిఁ గావ్యక
ల్పన నతిఁగాంచునే పుడమి♦పైఁ బులుఁబోఁచలగూఁ డమర్పఁబూ
నిన గిజిగాఁడు గట్టఁడగు♦నే మణికాంచన సౌధరాజముల్. 2162

వేదాంతరసాయనము, అవతారిక. పద్య 7.

గీ. సత్కవీశ్వరు లెఱుఁగరు♦జాలకవలఁ, జెందుకూఁత లెకూయును♦జెనఁటి మొఱకు
మత్తకరికుంభవిదళనో♦ద్వృత్తహరిని, మొనయ లేకను గుక్కలు ♦ మొఱుగునటుల.

భోజసుతాపరిణయము, ఆ 1 పద్య 13.

ఉ. సంఘలు జాతి సత్కవుల♦సంగతిఁ గానక హీనవృత్తిసం
బంధములే యొనర్చుచుఁ గు♦పంకిలజీవనరూఢిఁ గాంచి హృ
ద్బంధుర సౌమనస్య పరి♦పాటి యొకింతయుఁ గాంచరన్నళు
ప్కాంధులె నిక్కమౌ సరసు♦లా తలఁపం గుకవీంద్రు లెందునున్. 2164

వాసవదత్తాపరిణయము, ఆ 1 పద్య 15.

గీ. మహితవిశ్రమపదనియ♦మం బెఱుఁగక, శబ్దరూపంబులందు సౌ♦ష్ఠవము లేక
నుదరవివరైకపూర్తికై ♦ యొదిగి తిరుగు, కవులు వివరించి చూచినఁ♦గవులు గారె.

మూర్తిత్రయోపాఖ్యానము, కృత్యాది.

ఉ. నిబ్బరమైన యక్కరము ♦ నేర్చినవారలపోలె వట్టిత
బ్బిబ్బులు నాలుగల్లి తమ♦ భీకరవేషవిశేషపుష్టికై
యుబ్బి భ్రమల్ గొనన్ దడిసి ♦ యొంటరిపాటున మూఢసన్నిధిన్
దబ్బులు గొట్టు దుష్కవులు ♦ డాయఁగనోపుదురే రసజ్ఞులన్. 2166

రంగరాయచరిత్రము, ఆ 1.

సీ. సరసమృదుపదశబ్ద మెం◆చకను రంధ్రములను వెదకుచు నన్యార్థ◆ములగ్రహించి
ప్రాసముల మోసమొందుచుఁ◆బరఁగు కుకవి, సారముల నిరాకరించెద◆సారిదిమదిని.
కవిజనచకోరచంద్రోదయము, ఆ 1.

క. పిటపంప్రాప్తార్థముగా, స్ఫుటనం జనరాయసేవ్య ◆ పూఁబోఁడివలె
స్ఫుటియింతురు కుకవులు తా, ల్లటిసత్కవిరాట్ప్రబంధ◆తస్కరవృత్తిన్. 2168
నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 1.

గీ. సుభ్రవర్ణలసత్పద◆స్ఫురితగతులు, సుకవిమణిపోలెఁ గాకవి◆నూపఁగలఁడె.
శుభ్రవర్ణలసత్పద◆స్ఫురితగరులు, సుకవిమణిపోలెఁ గాకవి ◆ నూపుటెట్లు. 2169
కృష్ణకళ్యాణము, ఆ 1.

చ. వికలపదప్రపుంభనల◆వేమఱు మూర్ఖజనాళికెంతయున్
బ్రికటముదంబుసేయుచును ◆ బండిలనిందితమైనయట్టి యా
కుకవిసమాఖ్యఘూకతతి ◆ రోదుఁడె కవిభానుఁ డొప్పుచో
నొకవిముసంబునున్ దనదు ◆ నుగ్రితఁ జూపుచు నిల్వనేర్చునే. 2170
కృష్ణామాహాత్మ్యము, ఆ 1 పద్య 12.

సీ. రమణీయశబ్దస్ఫు◆రణపదకీర్తి చమత్కారసత్కార్య ◆ మహిమ మెన్న
పతులితపరసము◆పాగమార్గపరిచారరహితసత్త్రిసం◆చరలకలిమి
మలినహీనసుపద్ధ◆తి లలితపరమహాంసావళితోడ సం◆ఖ్యాగతి లేమి
తమినికళానిధిఁ◆దాము జూడఁగలేక, కుజనులతోఁ బొందు◆గోరుకతన
గీ. బహుళమ్మదులదర్శనాభావ◆పటిమవలనఁ, దప్పఘటితపటుప్రబం◆ధమధనస్వ
శక్తిహీనతసభలోన◆చలితగతిని, కావ్యకావము కవులుకా◆కవులెచూడ. 2171
కౌసల్యాపరిణయము, ఆ 1.

చ. గడియకుఁ గావుకావుమనఁ ◆ గాడని దోలినఁ దూలిపోవుచుం
గడు మతినవ్వ మొంది గుణ◆గౌరవమందక నేకదృష్టిచే
నుడుగక దోషకీటముల ◆ నొద్దిక నేర్చుచుఁ బక్షపాతమె
క్కుడఁదగఁగల్గి దూఱుపడు◆కాకవికాకములం దలంతురే. 2172

ఆ. ఇంటియింటికేఁగి ◆ యెదురుచుఁ గిచకిచ. పాసమొదవఁగాఁ బరార్థములను
సంగ్రహించి సుకవి◆జనులపై దుముకు వానరులుగారె కుకవి ◆ నవులు దలఁప.
భార్గవపురాణము, ఆ 1.

మ. తమకావ్యాదుల సత్కృపుల్ "సుకవినిం◆పంజేపె" యంచొక్కభా
గముఁగల్పించి రకారణంబ యది ని◆ష్కార్పణ్యమాత్సర్యభా

వమై కాకోఘను అంతకున్న నలసే◆వానాం ప్రియశ్రేణికై
ల్లిమరుం గీష్మవిశేషపూర్తి యిలం గా◆వ్యాసారపూరోత్థమై. 2174
మహేంద్రవిజయము, ఆ 1 పద్య 11.

మ. ధ్వనివాక్య ప్రకటంచు శయ్యాయనం దల్పంబంచు దోషంబునా
గనుబాపంబను చర్ధమన్న సమభా◆గంబంచుఁ బాకం బటం
చనిన న్వాంటయటంచు వృత్తియనిన◆న్వ్యాపారవానంచు నే
ఘనబుద్ధుల్వివరింతు రక్కవుల వ◆క్కాణించఁగా నేటికిన్. 2175
రాఘవంశముక్తావళి, ఆ 1.

—◆ సప్తసంతానములు. ◆—

క. తనయుఁడు చెఱువును గావ్యం,బు నిధానము గుడి వనంబు ◆ భూదేవస్థా
పనమును ననునిర్యోఁడును, జను శాస్త్రములందు సప్త◆సంతతు లనఁగన్. 2176
అప్పకవీయము, ఆ 1 పద్య 15.

సీ. శిఖిసాక్షిగాఁ బ్రాణ◆సఖియైన కులకాంత,యందు నౌరసపుత్త్రుఁ◆ గెందుటయును
మధువైరికైన మ◆న్మథవైరికైన మం,దిరము సుందరముగ ◆ నిలుపుటయును
శ్రోత్రియద్విజవర్య◆పుత్త్రుఁబావనగుణాం,చితచరిత్రునిఁ బెండ్లి◆సేయుటయును
పూర్వమహారాజ◆పుణ్యకథాలీల, వెలయఁ గావ్యంబు ని◆ర్మించుటయును
గీ. ధనము పాఁతుట పుణ్యసా◆ధనముగాఁగ, వనము నిల్పుట పుణ్యజీ◆వనముగాఁగఁ
జెఱువుఁ ద్రవ్వుటయనఁగ న◆చ్చెరువు మీఱు,సప్తసంతానములుజగ◆త్సంతతులను.
సీమంతినీకళ్యాణము, ఆ 2.

—◆ కావ్యప్రశంస. ◆—

క. ధర్మములలోన నుత్తమ, ధర్మము కావ్యము నిజంబు ◆ ధర నెవ్వని కా
ధర్మము చేకుఱు నతఁడు సు,ధర్మను వసియించుఁ బెక్కు ◆ దైవత యుగముల్.
గీ. దుష్కృతము లెన్ని చేసినఁ ◆ దుదిని సప్త, సంతతులలోన నొక్కటి◆సలుపునతఁడు
కుతుకమునఁ దననూటొక్క ◆ కులమువారి,నరకములఁబాపిముక్తికి◆నడుపునిజము.
క. ఇల సప్తసంతతులలో,పలఁ గావ్యము దక్క దేవ◆భవనవనాదుల్
స్థిరము లగుఁ గొన్నివర్షం,బుల కని చంపువు రచించె ◆ భోజుం డెలుకన్.2180
గీ. నిలిపి. లెక్కడ వచటనె ◆ నిలిచియుండు, నగ్రహారాదిసంతతు ◆ లరసి చూడ
నిరియుఁగృతిముఖరచనచే◆నఖిలదిశల, నెగడుఁగావునఁగావ్యమ◆న్నిటికిఁదొడవు

క. పురిటిఁబడసిరి గోదావరిఁ గలసిన యోగ్య మైన ♦ వడువునఁ గడు దు
శ్చరితుం డైనను గావ్యాంతరమునఁ జెప్పఁబడి పావ ♦ నచరిత్రుఁ డగున్. 2182

క. క్షితి నెవ్వని నామము సత్కృతి నెన్నిదినంబు లుండు ♦ దివి నాపుణ్యా
త్ముఁ డంతకాలముండును, శ్రుతి నింద్రద్యుమ్ను నునికి ♦ దృష్టాంతముగాన్.

క. తనకు హితార్థము లెట్టఁగించు నఘంబు లడంచు ధనము ♦ శోభనము యశం
బును నూర్చు నఖిలసురలన్, గనఁబడఁ గాఁజేయు నెపుడుఁ ♦ గావ్యము కవికిన్.

సీ. మేటి బ్రహ్మర్షి యయ్యె వల్మీకభవుఁడు, గాంచె రవిని మయూరుండు ♦ గడియలోన
హరిహరమ్ములు వాని శీర్ష ♦ హస్తములనకుఁ, గావ్యమునఁ జెందరాని సంపత్తులు గలవె.

చ. అలరఁ బురాణకావ్యముల ♦ నార్యులు చెప్పినవారు దక్కఁగాఁ
దెలియఁ జతుర్యుగంబులను ♦ దీవుల నేఁడిట నెంద రెంచిచో
యిల నసనంబు నొందె మని ♦ యేఁగిరి పుణ్యచరిత్రు లందులో
పల నిపు డొక్కఁడేనియును ♦ బ్రస్తుతి కెక్కఁ డెఱుంగ మెక్కడన్. 2186

గీ. రామకథలోనఁ గపులు వా ♦ రాశిఁ గట్టి, రనుచు వాల్మీకి చెప్పంగ ♦ నఖిలజనులు
సేతు వనుచు నెఱింగిరి చెప్పకున్న, నదియు నొకసొగదీవి య ♦ టండ్రు గాద.

క. వివరించె యజుర్వేదము, కవి యగు విప్రుండు శుచి జ ♦ గంబుల నేత
త్పవిమలకావ్యము మిక్కిలి, పవిత్ర మగుఁ గపిలగోవు ♦ పాల తెఱఁగునన్. 2188

అప్పకవీయము, ఆ 1 పద్య 14,16,17,18,19,20,21,22,23,24,25.

——♦ కవితాప్రశంస. ♦——

గీ. విబుధలోకంబు "కవితైవ ♦ విద్య" యనుచుఁ, జదువు వచనార్థమున నుసం ♦ శయము గలదె
విద్యలకు నెల్ల నుత్తమ ♦ విద్య కవిత, దానిఁ దెలియుట విశ్వ మం ♦ తయును గనుట.

క. ధారుణి నాకుజమారుతి, పారాశర్యులు చరించు ♦ భావుకశిష్టా
చార మవశ్యక మని కవి, తారతమతు లైరి కాళి ♦ దాసప్రముఖుల్. 2190

మ. జననాథాగ్రిణి యాత్మరాజ్యమున ని ♦ శ్చల్ పూజ్యుఁ డానీమఁ బా
సినఁ దా గవ్వయుఁ జేయఁ డన్నికడలన్ ♦ శ్రేష్ఠుండు విద్వాంసుఁ డా
యనకన్నం గవి మేటి యౌ "సుకవితా ♦ యద్యస్తి రాజ్యేన కిం"
మ్మను వాక్యంబు నిజంబు దీనిఁ గని కా ♦ వ్యంబుల్ రచింపం దగున్. 2191

క. వనితయుఁ గవితయుఁ దానై, చను దెంచుట గలుగు నేని ♦ పరసం బగు ధా
త్రిని బట్టికోలు గావించిన విరసం బగు నటంచుఁ ♦ జెప్పిరి విబుధుల్. 2192

క. ఛందోలంకారాదుల, యందలిపాటెల్లఁ దుదని◆వ్యక్తము గావే
సుందర మగువాక్యంబుల, పొందెఱిఁగి రచించుబుద్ధి ◆ పుట్టకయున్నన్. 2193
క. విరచించుశక్తి పుట్టని, పురుషునిచదువులు పరికాళ◆ములు గావు వసుం
ధరదీపరహితసదనాం,తరమున రేయిఁ బడియున్న ◆ ద్రవ్యములకు క్రియన్. 2194
గీ. ఆశుధారాకవిత్వంబు◆నందు శయ్య, యుపమ లుత్ప్రేక్షలును లేక◆యుండుఁగాన
నెంతయోజించినను బద్య◆మంత సారవంత మగుఁగానసిలుకదే◆వలయుఁగృతికి.
అప్పకవీయము, ఆ 1 పద్య 53, 54, 55, 56, 57, 58, 59.

—◆ కావ్యభేదంబులు. ◆—

సీ. ఉచ్చారణక్రియ ◆ నొప్పారు వర్ణంబు, వర్ణసంచయమున ◆ వఱలుఁ బదము
పదవితానముచేత ◆ భాసిల్లు వాక్యంబు, వాక్యభేదమున ని◆ర్వర్తిలు నర్థ
మర్థవశంబున◆నమరును భావంబు, భావసంగతిఁ గను◆పట్టు రసము
రసనుపరిశస్తిచేఁ◆బొసఁగును బద్యంబు, పద్యరాశిని గూర్పఁ◆బడును గావ్య
గీ. మట్టికావ్యంబు ద్వివిధమై◆యతిశయిల్లుఁ, బరువడిఁబ్రబంధచాటుప్ర◆బంధములన
సర్గములసంస్కృతముననా◆శ్వాసములను, దెనుఁగునఁబ్రబంధమనునది◆తనరుఁగృష్ణ.
సీ. పురమును బుతుషట్క◆మును బ్రయాణంబును, శైలంబు వేఁటయు◆సాగరంబు
మానీంద్రపుణ్యాశ్ర◆మంబును మంత్రింబు, ద్యూతంబు పిదప న◆ద్భుతరణంబు
విజయంబు మద్యపా◆నజవికారంబును, వనవిహారంబును ◆ వారికేళి
కన్యాంగసౌందర్య◆కథనంబు హిమకరా,భ్యుదయంబు విప్రలం◆భోదితంబు
గీ. పద్మమిత్త్రోదయంబును ◆ బరిణయంబు, సురతమునుదౌహృదంబును◆సుతజననము
ననఁగ నిరువదిరెండు వ◆ర్ణనలు గూర్చి, చెప్పవలయుఁ బ్రబంధంబు◆శ్రీనివాస.
క. కనుఁగొన సంఖ్యాబద్ధం,బు నసంఖ్యాకంబు నాఁగ◆భువి నిరుదెఱఁగై
తనరారుఁ బూర్వకవిమత,మున నాచాటుప్రబంధ◆ములు జలజాక్షా. 2198
గీ. నాల్గుదెగలయుదాహర◆ణములుముక్త, కాదిపంచాదశమును సం◆ఖ్యాన్వితములు
గద్యరగడద్విపదదండ◆కములు మంజ,రులునుసంఖ్యారహితచాటు◆వులునృసింహ.
అప్పకవీయము, ఆ 1 పద్య 27, 28, 29, 30.

—◆ సుకవిమాహాత్మ్యము. ◆—

గీ. మణివలనఁ గంకణమును గం◆కణమువలన
మణియును బరికాశ మగునట్లు ◆ మదిఁ దలంప

సుకవివలన నాయకుఁడు నా◆యకునివలన
సుకవియుఁ బ్రసిద్ధిఁ గాంతురు ◆ సకలదిశల. 2200
తే. నాకుజాతునిచే రఘు◆నాయకుండు, వ్యాసుచేఁ బాండవులు కాళి◆దాసుచేత
భోజుఁడు ప్రసిద్ధినొందిరి ◆ భువినిదమున, నదక చెల్లను గథలుగా ◆ నుడుప్రకటన.
క. ఇమ్మహిని మునులచే సెల,సె మ్మను గావ్యములు "నాస్పృ◆షిః కురుతే కా
వ్య" మ్మనువచనార్థం బే, నమ్మతి గలిమిని సుకవి◆జమతే మానుల్. 2201
అప్పకవీయము, ఆ 1 పద్య 41, 42, 43.

—◆ సత్కవిలక్షణము. ◆—

క. ధరణీసురుఁడు ప్రశాంతుఁడు, గురుభక్తుఁడు శుచియుఁ గల్ప◆కుఁడు పూర్వకవీ
శ్వరవాక్ప్రయోగదక్షుఁడు, గరుణామతి యెవ్వఁడతఁడు ◆ కవియనఁ బరగున్.
క. శ్రుతిశాస్త్రాంగపురాణ, ప్రతతియు నితిహాసకావ్య◆భరతాగమముల్
స్మృతిసంగీతరతికళా, గతుల నలంకృతుల నెఱుఁగఁ◆గాఁ దగుఁ గవికిన్. 2203
అప్పకవీయము, ఆ 1 పద్య 44, 45.

—◆ సప్తవిధకవులు. ◆—

ఆ. వినుతిఁ గాంతు రిల వి◆వేకివాచకరోచి, కార్థశిల్పభూష◆ణార్థు లనఁగ
మార్దవానుగతస◆మాహ్వయుఁడు ననంగఁ, గవులు సప్తనామ◆కములతోడ. 2204
సీ. గణవర్ణశబ్దార్థ◆గుణదోషనికరంబుఁ, బరికించి కూర్పఁ గ◆బ్బము వివేకి
బహుతరానుప్రాస◆పదబంధనియమంబు, వదలక కృతి సేయు◆వాచకుండు
మృదుమధురోక్తులు ◆ వెదకి కావ్యంబెల్ల, రచియించుఁ బదపడి ◆ రోచికుండు
మితశబ్దములలోన ◆ నతివిపులార్థంబు, నిమిడించు నర్థాఖ్యు◆ నెసఁగునతఁడు
తే. చెప్పు యమకంబులెప్పట్లు ◆ శిల్పకుండు, పొందుపఱుచు నలంకృతుల్ ◆ భూషణార్థి
సరళపదవిరళార్థవి◆స్ఫురణముగను, జూపు రస మెందు మార్దవ◆స్ఫుటకరుండు.
అప్పకవీయము, ఆ 1 పద్య 46, 47.

—◆ వాచికుఁడు. ◆—

క. ఛలవర్ణగుచ్ఛపిచ్ఛిల, లలితపదాడంబరావ◆లంబనకవితా
సులభవిరచనాచతురుం, డలవడు వాచికుఁడు నా ను◆దగ్రప్రౌఢిన్. 2206

—◆ అర్థుఁడు. ◆—

క. మితశబ్ద మయ్యు నర్థము, సతతవ్యాఖ్యానలాల◆సతఁ బవిపుల
స్థితి నొప్పఁ గవిత చెప్పెడు, నతఁ డర్థుం డనఁగ నెగడు ◆ నార్యులసభలన్.

—• శిల్పకుఁడు. •—

క. మహితసుశబ్దార్థంబులు, బహువిధయమకాద్యబంధ • బంధురరచనా
నిహితవిచిత్రములై చన, విహరించున్ శిల్పకుండు • విశ్రుతకృతులన్. 2208

—• రోచికుఁడు. •—

క. పదవెడుకృతిపైఁ గలసొబ, గదలక యెందాఁక నిష్ట•మగు నందాఁకన్
మృదుమధురరచన నవిశ్రాంతుఁడై సాధించునతఁడు • రోచికుఁ డెందున్. 2209

—• భూషణార్థి. •—

క. తివుటవడి నోడువునప్పుడు, వివిధాలంకారసరణి • విడువక చవి గా
నవహితుఁడై కృతిచెప్పెడు, కవి యెందును భూషణార్థి•కడుఁ బొగడొందున్.

—• మార్దవానుగతుఁడు. •—

క. సరళము లగుశబ్దములను, విరళము లగునర్థములను • వీనుల కింపం
దరళత లేక రసౌఘము, లరుదుగఁ గృతి చెప్పు మార్ద•వానుగుఁ డెపుడున్.

—• వివేకి. •—

క. ప్రతిశాస్త్రాలంకార, ప్రతిభుఁడు శబ్దాదిదోష•పటుగుణఘటనా
చతురుఁడు వివేకి నాఁ జను, నతఁడు మహాకవిశతంబు•లందుఁ జరించున్. 2213

కావ్యా॥ చూడా॥ ఉల్లాస॥ 3 పద్య 81, 82, 83, 84, 85, 86, 87.

—• అష్టాదశవర్ణనలు. •—

మ. పుర వారాశి మహీధరర్తు శశభృ•త్సూర్యోదయోద్యాన పు
ష్కరకేళీ మధుపాన మోహన వియో•గ క్షేమయాన స్వయం
వర పుత్రోత్సవ మంత్రి దూత్య రణదో•ర్వ్యాక్రాంతి సంకీర్తనా
కర మష్టాదశవర్ణనాన్వితము త•త్కావ్యంబు భవ్యం బిలన్. 2214

కావ్యాలంకారచూడామణి, ఉల్లా॥ 3 పద్య 92.

కవితాపాకములు.

క. పాక మనంగా నర్థని,రాకులగంభీరయుక్తి•యది యిరుదెఱఁగై
లోకమునఁ జేర్చు ద్రాక్షా, పాకంబును నారికేళ•పాకము ననఁగన్. 2215

కావ్యాలంకారచూడామణి, ఉల్లాస॥ 4 పద్య 55.

ఉ. పాక ముదీరితార్థపరి•పాక మనం దగు నందు గోస్తనీ
పాకము నారికేళఫల•పాక మనన్ ద్వివిధంబు గోస్తనీ

పాకము సంస్కృతోక్తపరి◆పాకనివేద్యము నారికేళ పా
కాకలనంబు గూడి నిది◆ద్రాక్షకనాద్యము పినిలద్యముల్. 2216

నరసభూపాలీయము, ఆ 2 పద్య 85.

క. తెలియంగ ద్రాక్షాపాకము, కదళీపాకంబనంగ బహుళ◆కంబై తగనా :
నిల నారికేళపాకం, బలరును మజ్జీకగ పాద◆మై కృష్ణనృపా. 2217

కృష్ణభూపాలీయము, పద్య 106.

ద్రాక్షాపాకము.

శా. శ్రీ మన్మాధ్వీ మాధ్వీకంబులఁ గన్నా◆ లాలిత భ్రూలతా
కేళీలోలతలం గపోల ఫలమున◆ కుంతానురాగంబులున్
నాలస్యంబులు నైనకౌతుకపరి◆తాలోకజాలంబులన్
బాలారత్నము గీలుకొల్పె మునప మొ◆ప్పన్ విశ్వభూపాలుపై. 2218

కావ్యాలంకారచూడామణి. ఉల్లా॥ 4 పద్య 57.

క. వాలికలై జేసిదమ్ముల, పోలికలై చందమామ◆పులుఁగులకును దా
కేలికలైననిరీక్షణ, మాలికల నృసింహుఁ జూచె◆ మదనతి వేడ్కన్. 2219

నరసభూపాలీయము, ఆ 2 పద్య 86.

మ. అవురా వాతెఱతేట ఘుమఘుమ పిలు ద్రో◆ణ్యాకరంబు మజ్ఞానెగ
ద్గవతళుక్కుల్ భళి దంతకాంతు లరరే◆ కన్నెళుక్కు లప్పప్ప కో
ప్పువిలాసం బహహా తనూరుచి బలా◆బో మ్మంద మయ్యారె యూ
రువికాసంబు సెబాసు చెల్వ మని పే◆ర్కొంగగ్ద నిక్కామినిన్. 2220

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము.

క. అందముతై, వేలిదమ్ములు, చందముతై, కుసుమచాప◆ సరసవిలాసా
మందముతై తనువీక్షణ, బృందములను గలికి కృష్ణ◆విభు వీక్షించెదన్. 2221

కృష్ణభూపాలీయము, పద్య 107.

నారికేళ పాకము.

శా. వ్యాజ్ఞాతుండు నటుండు పోలె నదె పి◆శ్వైకక్షమాభర్తకున్
లజ్జాకాండపటంబుచాటున వధూ◆లావణ్య లాస్యంబులన్
సజ్జాతంబులఁ జేసి చూపెడు లస◆త్సాంగహారాళిచేఁ
బ్జైం గొండటు కామినీమణులు కు◆వ్యద్దర్పులై మాటగన్. 2222

కావ్యాలంకారచూడామణి, ఉల్లా॥ 4 పద్య 59.

మ. పరభూపాలురపై మనంబిడక దృ◆గ్వ్యాపార మెంలేఁ బరా
పరసందర్శనపాతిభిన్న మయి మా◆పట్టింగఁ గార్యాంతర
స్మరణం బేమియు లేక నిశ్చలప నే◆సాంగత్యముం గోరి మా
వారిణీలోచన యాత్మయందు నరసిం◆హా నిన్నె ధ్యానించెరా. 2223

నరసహూపాలీయము, ఆ 2 పద్య 87.

సీ. సారవత్స్ఫారవజ్రో◆జ్జ్వలదంఘ్రిశృంగార, నూపురంబలిబిలి ◆ గోపురంబు
గణనదుస్సిద్ధమణి◆గణఘృణిచుంబిత, గోపురంబలిబిలి ◆ గోపురంబు
ఘనమునిజనచిరం◆తనప్రత్యనరణక, వాఁపురంబలిబిలి ◆ గోపురంబు
కీర్తితవైరాక్ష◆తీక్ష్మపత్రుక్ష్మలాక్షికిఁ, గాఁపురంబలిబిలి ◆ గోపురంబు

గీ. కాంతచిత్రప్రసన్నని తాంత◆కాంతియుతన, నీపధమధులిట్పికపిక◆నికరకలక
లారవావృత వృషభాచ◆లాగ్రమునను, మాఁపురంబైన యలిబిలి ◆ గోపురంబు.

శా. బంధుద్వేష దవాగ్ని గంధవహముల్ ◆ బాపావలంబాజ్ఞతా
గ్రంథుల్వంచితవిత్తభూరుహకుఠా◆రంబుల్ సునంసారజీ
ర్ణాంధుపరిస్ఫుటపాతహేతువులు వే◆దాంతజ్ఞ శైర్యాబ్జినీ
గంధేభంబులు వారకామినులపే◆క్షల్ నీ పపేక్షింతువే. 2225

సీ. ఉత్తముం డురుతత్త్వ◆వేత్తయు నిర్జితేంద్రియుండు దుర్గనజయా◆ధికుఁడుసర్వ
శాస్త్రార్థపారఁగుఁ◆డస్త్రశస్త్రవినోది, సకలభూతహితుండు ◆ శాంతచిత్తుఁ
డతిథిపూజాపరుం◆డార్తావనుఁడు దయా,శాలి సముండు సు◆జ్ఞాననిష్ఠుఁ
డర్థవంతుండు స◆దాచారసంపన్నుఁ, డీపరాత్రయదూరుఁ◆డింగితజ్ఞుఁ

గీ. డన్నదానచణుండు మ◆హానుభావుఁడు పితృభక్తికల్పుండుని◆ష్కపటగుణుఁడు
సత్యవచనుండు నిఖిలల◆క్షణతనుండు, శౌరికీర్తనయుతుఁడు స◆జ్జనుఁడుగాని.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 22, 681, 682.

మ. హరికాంచాంచితకాండజాత పటుకాం◆డావార్యవిస్ఫూర్తికిన్
హరికాండప్రథితావతంసకరకాం◆డాభంగురప్రౌఢికిన్
హరికాండస్ఫురితప్రచారముల కా◆హా ఖిన్నయై యున్న మా
హరిణీలోచన నేలుకొమ్ము గుణహో◆రా కృష్ణభూవల్లభా. 2227

కృష్ణభూపాలీయము, పద్య 108.

—◆ కదళీపాకము. ◆—

శా. వేదోద్ధారకవేణునాదకుతుకా◆వేల్లత్కృపా వీక్షణా
దేవాంతాటన వేదనావిరహితా ◆ వేశ్మకృతార్థస్థలా

వేదశ్రోణిశిరమేశవేపదశకా♦వేదస్ఫురద్విక్రమా
వే(ధోం)ద్ధావన వేంకటాచలపతీ ♦ వేదండరక్షాకృతీ. 2228

మ. కరిసంరక్షణకామపాలసహితా♦కంజాతకాకోదరే
శ్వరతల్పాకమనీయరూపకనకా♦క్షుధ్వంసకారుణ్యసా
గరకళ్యాణమయాంబరాంతకటిభా♦నాకంపసంహారకా
తరసందోహభయాపహారికలితా♦తార్క్ష్యాశ్వగోత్రాధిపా. 2229

చ. శరధిశయాన శార్ఙ్గధర ♦ శంఖశశాంకదివాకరాక్షశం
బరహర శౌరి శక్రమణి ♦ భాసురభాసిత తాటకేయశం
కరసఖశార్వతాశరవి♦ఖండితవాసవిశౌర్యధుర్య శం
బరజభవాండపాలక శ♦మప్రియభద్రిమహీంద్రవల్లభా. 2230

ఉ. నరసఖ నవ్యరూప నర♦నాథశిరోగనక్రకుండలా
భరణ నగాత్మజావినుత♦పావననామక నందనందనా
నరహయమిత్రిమాపహర♦నారదగానసకౌతుకానతా
దర నవనీతచోర నయ♦దానవినోదర నాగభూధరా. 2231

చ. వరద వరాహరూప వసు♦వాసవశీకృత లోకవార్ధిభూ
వరవరుణాలయోన్మదని♦వారణవందితమానిజాలవా
సరమణిపుత్రికాహృదయ♦శాసన సోదరవాసుదేవవా
ర్ధరతనుకాంతిశోభివన♦దంత్యవనావరనీలశైలపా. 2232

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 379,380,381,382,383.

కవిత్వము.

చ. సరసముగాఁగ భావములు♦జానుఁదెనుంగున నింపుపెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఘణితి♦పేర్కొన నర్థము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మధుమ్మ♦మత్వరసంబునఁ గందళింప న
క్షరములు నూక్తు లార్యులకుఁ♦గర్ణరసాయనలీలఁ గ్రాలఁగాన్. 2233

కుమారసంభవము, ఆ 1 పద్య 35.

క. తెలుఁగుకవిత్వము చెప్పం, బలుఁచినకవి యర్థమునకుఁ♦బగియుం డెడుమా
టలుగొని వడులుం బ్రాసం,బులు నిలుపక యొగిని బులిమి♦పుచ్చుట చదురే.

క. అలవడ సంస్కృతశబ్దము, తెలుఁగుబడివిశేషణంబు ♦ తేటపడంగాఁ
బలుకనెడ లింగవచనం,బులు భేదింపమికి మెచ్చు ♦ బుధజనము కృతిన్. 2235

గీ. ఎట్టికవికైనఁ దనకృతి ♦ యింపు బెంపఁ, జాలుఁ గావునఁ గావ్యంబు♦సరసు లైన
కవులచెవులకు నెక్కినఁ ♦ గాని నమ్మఁ, డెందుఁ బరిణతిగలుగు క♦వీశ్వరుండు.

నిర్వచనోత్తరరామాయణము, ఆ 1 పద్య 7, 8, 9.

సీ. పొసఁగ ముత్తెపుసరు♦లోఁ బ్రహరించినలీలఁ, బదములోన దొరయుశ♦బ్దములు గూర్చి
యర్థంబు వాచ్యల♦క్ష్యవ్యంగ్యభేదంబు, లెఱిఁగి నిర్దోషత ♦ నెసఁగఁ జేసి
రసభావములకు స♦మర్థంబుగ వైదర్భి, మొదలైనరీతు లి♦మ్ముగ నమర్చి
రీతుల కుచితంబు♦లై తనరారెడు, పాకంబు లింపుగాఁ ♦ బాదుకొల్పి
గీ. యమర యుపమాదులును యమ♦కాదులు నగు, నట్టియర్థశబ్దాలంక్రి♦యలు ఘటించి
కవితఁ జెప్పంగ నేర్చు స♦త్కవివరునకు, వాంఛితార్థంబు లొసఁగని♦వారుగలరె?

కళాపూర్ణోదయము, ఆ 1 పద్య 186.

మ. లినగ్ వ్యాకరణజ్ఞుఁ డండ్రియనుచుం♦దర్కజ్ఞునిం ద్రాతయం
ఘను మీమాంసకునిన్ నపుంసకుఁ డటం♦చు న్వీడి దూరంబునం
గని యన్ప్రసన్ననిబోలె ?ండనుని వే♦డ్కం గావ్యలీలారస
జ్ఞు నిజేచ్ఛం గవితావధూమణి వరిం♦చున్ భావగర్భంబునన్. 2238

ముకుందవిలాసము, ఆ 2 పద్య 227.

చ. అరసి పదార్థశబ్దములు♦నర్థములన్ ధ్వనివైభవం బలం
కరణముచే తివృత్తులును ♦ కల్పన పాకము శయ్యయున్ రస
స్ఫురణము దోషదూరత యం♦చుం బరికించి భావము లొప్పు చిత్రవి
స్తరమధురాశులీలకవి♦తల్ రచియింపఁగ నేర్చె నంతటన్. 2239

తారాశశాంకవిజయము, ఆ 3 పద్య 54.

సీ. సకలాంధ్రతత్త్వజ్ఞ♦శబ్దశాస్త్రజ్ఞునిఁ, గన్నతండ్రిగ నెంచి ♦ గౌరవించు
ఘనతరసాహిత్య♦కల్పకు లైనట్టి, తార్కికులందు సో♦దరత నిల్పుఁ
బరమపుణ్యామ్నాయ♦పరనశీలుర నంట, రానివారినిగ దూ♦రతఁ జరించు
మహితధీయుతుల మీ♦మాంసశాస్త్రజ్ఞులఁ, బుంస్త్వహీను లంటంచు♦బుద్ధి నెంచు
గీ. భూరినాటకకావ్యశృం♦గారభావ, కనదలంకారశబ్దల♦క్షణము లరయు
వానికడఁ జేరి మదిలోన ♦ పలపులూరఁ, దొడరి పరియించుఁ గవితావ♦ధూలలామ.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 1.

ఉ. ఆసుకవిత్వమన్న నది♦యా గణికాకృతి చిత్రకావ్యమో
కీశలచిత్రలేఖనము♦వింతగు గర్భకవిత్వ మన్ననో

కోశగతాస్థిశోధన మ◆గుం గనబంధబంధమందమే
కేశవసంభవాపగగఁ ◆ గీర్తితమాధ్వనికావ్య మేకమే. 2241

విశ్వేశ్వరీయము, బింబ. 1 పద్య 199.

కావ్యము.

చ. పరగ నుపజ్ఞబంధమృదు◆భావము గల్గియు లోనుమాడఁగాఁ
బొరపగు చిత్రరూపమును◆బోలె ననర్ఘ్యవికావ్య మిమ్మహిన్
బరగు నువజ్ఞబంధమృదు◆భావవిశేషము లొప్ప జెల్వలన్
సరియగు రత్నపుత్రికయు ◆ నర్ఘ్యవికావ్యము నొక్కరూపమై. 2242

కుమారసంభవము, ఆ 1 పద్య 37.

క. లోకోత్తరగుణపుణ్య, శ్లోకకథామధురిమధుర◆శుభవాఙ్మయమై
తాఁ కల్పం బగు కావ్యం, బాకల్పంబగుఁ గృతాత్మకుఁ ◆ డగుఁ గవివరుఁడున్.

శ్రీరంగమహాత్మ్యము. ఆ 1 పద్య 13.

గీ. తరుతటాకాదిసంతతు◆ల్ధరణి నెచట, నిలిపి రచటనె యుండు వా◆నికిని గృతిము
ఖంబునను విశ్వవిఖ్యాతి◆గానఁ గృతియె, సంతతివతంస మదిమాకు◆సంఘటింపు.

ఉ. కేవల కల్పనాకథలు ◆ కృత్రిమరత్నము లాద్యసత్కథల్
వావిరి పుట్టురత్నము ల◆వారితసత్కవికల్పనావిభూ
షావహపూర్వవృత్తములు ◆ సానలఁ దీరిన జాతిరత్నముల్
గావున నిట్టి మిశ్రకథ◆గా నొనరింపుము నేర్పు పెంపెసన్. 2245

వసుచరిత్రము, ఆ 1 పద్య 18, 19.

మ. పరమజ్ఞానలతాలవాలము జగ◆త్ప్రఖ్యాత విఖ్యాతసా
గరచంద్రోదయ మిష్టసంఘటనరే◆ఖాదివ్యధేనూత్తమం
బురుకార్పణ్యపిశాచికాదినముఖం◆బుద్వేలనిర్వాణభ
వ్యరసాస్వాదరసాయనం బనిన గా◆వ్యం బెన్న సామాన్యమే. 2246

నరసభూపాలీయము, ఆ 1 పద్య 26.

సీ. తనయన్వయమునందు◆మును జనించినవారి, చరితమంతయుఁ బ్రశ◆స్తముగఁ జేయుఁ
దనమాతృవంశంబు ◆ జనుల పౌరుషశీల, లాస్థానవర్ణనీ◆యములు సేయుఁ
దనకు సద్బంధులై◆తనరెడువారి స,ద్వృత్తంబు లన్నియు ◆ వెలయఁ జేయుఁ
దానొనర్చిన మహో◆త్తమపౌరుషంబులు, ధరలోనఁ దగఁ బ్రసి◆ద్ధములు సేయు

గీ. వివిధశాస్త్రార్థచాతురి♦విన్నయంత, కవిజనులు మెచ్చు కావ్య మొ♦క్కటి రచించి యట్టికావ్యంబు రచియించు♦నట్టి విబుధుల, భాగ్యవంతుల నిజవంశ♦పావనులను.

సింహాసనద్వాత్రింశిక, ఆ 1.

సీ. రాజవిద్వత్సభా♦రంజనం బగు నెద్ది, పరదేశసంచార♦బలము నెద్ది
సకలసంపద్విభవా♦సౌఖ్యదం బగు నెద్ది, ముక్తిసాధనశుభ♦మూల మెద్ది
పాపపుణ్యజ్ఞాన♦భాజనం బగు నెద్ది, తలఁపఁగాని మహాప♦దార్థ మెద్ది
పటుతమోజలదవి♦భంజనం బగు నెద్ది, తనుభూషణంబయి ♦ తనరు నెద్ది
గీ. అట్టి యనవద్యహృద్యవి♦ద్యావిశేష, మెలమిఁగని కవితాలీల ♦ నలరుచున్న
సుకవికావ్యము విరచించి♦శుభచరితుఁడు, ప్రకటత్రిభువన కోపఁగర♦క్షింపవలయు.

కౌసల్యాపరిణయము, ఆ 1.

మ. తెనుఁగుంగావ్యముఁ జెప్పవయ్య మృదువై♦దేశీయమై భావమై
వినినంపై సరసత్వమై రసికమై ♦ విఖ్యాతమై కీర్తిదమై
జనితామోదకహృద్యపద్యకరమై ♦ సత్పాత్రమై చోద్యమై
తనరం బల్కవె చింతయేల యనుచుం ♦ ధర్మజ్ఞ భాషింపవే. 2250

వైశ్యపురాణము, ఆ 1.

ఆ. భువి యశంబును దివి♦భోగంబు నిచ్చును, సరసకావ్యకన్య ♦ వరకవులకుఁ
బడసినవల్లభునకుఁ ♦ బండితులకు నిహపర, వివిధసుఖము లొసఁగు ♦ వెలఁది వోలె.

నారాయణాచలమాహాత్మ్యము, ఆ 1 పద్య 13.

ఉ. ద్వైతముభాతిఁ బెంపుగనె ♦ పట్టిపెనంగక బాహ్యవృత్తిన
ద్వైతమురీతిస్వీయమను♦భావమె మాన మటంచు సంగ్రహం
బెంతగఁ బట్టకందుపయి ♦ చూడక యేదక సాంఖ్యపద్ధతిన్
ఖ్యాతిగఁ జేయుకావ్యమె జ♦గన్నుతహా హితసత్యసంపదన్. 2251

విశ్వేశ్వరీయము, బింబ. పద్య 204.

—♦ నవరసములు. ♦—

క. ధర శృంగారము హాస్యము, కరుణయు వీరము భయానక♦కముబీభత్సం
బురురౌద్ర మద్భుతము శాంతరసంబును రసము లనఁగఁ ♦ దనరుం గృతులన్.
సీ. మరకతాసీకదంభ♦భమున శృంగారంబు, హాస్యంబు ముక్తాఫ♦లౌఘరుచులఁ
గరుణవిద్రుమవర్ణ♦గౌరవచ్ఛలమున, రౌద్రంబు కురువింద♦రత్నకలన
వీరంబు గోమేధి♦కారోపితస్ఫూర్తి, భయము వైడూర్యశో♦భావిషమున
భీభత్స మింద్రనీ♦లాభాగుణంబున, శాంతి నిర్మలహీర♦కాంతిగతుల

తే. రక్తకేతము పుష్యరాగరా♦గావదేశ, విలసితంబైన సాకార♦వృత్తిఁ దాంచి
నవరసంబులు నొల్చెనే♦ధవనపీఠిఁ, గ్రాలి సుబలస్వరింహ ము♦బయస్పసింహ.
నరసభూపాలీయము, ఆ 3. పద్య 6, 153.

—♦ శృంగారరసము. ♦—

చ. ఇల వలరాజురూపునకు ♦ నెక్కుడ యాదెన్నము విశ్వమేదినీ
శ్వరునిరూపమానవ♦విలాసములం జెవిమాటు చేసి యు
ర్వరికపు స్వైరకేతుకాల♦క్రందుగ కర్షవదంగనాస్మరుల్
మెలఁతుకఁ వాలుఁజూపులచే ♦ పేపులు జెప్పెదరఁ గాచితే సఖీ. 2254

—♦ హాస్యరసము. ♦—

క. ఁ నాచారుల ఒహుకోలాహలు కరపసప్త♦లీలఁ జూడం
బూనెడు విశ్వేశ్వరుని నృపీనరసస్త్రీలు లచ్చు♦వెన్నెలఁ బోలున్. 2255

—♦ కరుణరసము. ♦—

క. అరిఁ దృణము గఱచి జే యని, నినదించుచుఁ గొలు విమత♦నికరముఁ గరుణన్
గనుఁగొని కాచుట నైజము, గొనకొని యరిరాజ సంత♦నోపాలునకున్. 2256

—♦ రౌద్రరసము. ♦—

క. రుద్రుం డగు విమతనరో,వద్రవకరణములఁ బట్టి♦బలభద్రుఁ డగున్
ముద్రణితకదనగతి నున్నిద్రాకృతి విశ్వమేది♦నీపతి చూడన్. 2257

—♦ వీరరసము. ♦—

క. అరివీరుల నమరావతి, కరిగించుచు వివిధ ధనము ♦ లర్థివరులకై
యురవడి నొసఁగుచుఁ బరఁగెడు, నిరతోత్సాహంబు విశ్వ♦నృపునక యొప్పున్.

—♦ భయానకరసము. ♦—

క. రిపునృపులు విశ్వనాథ, ప్రపటుధ్వజదంష్ట్రిఁ జూచి ♦ వరఁగినభీతిన్
విపినవరాహంబుల నిల, నిష్టురుం గనుఁగొనఁగ వెఱతు♦రెట్టితలఁపులో. 2259

—♦ భీభత్సరసము. ♦—

మ. అతిదృప్యన్యప్రగండభైరవభుజో♦ద్యద్దుగ్ధకృత్తాహిత
చ్యుత భూరిక్షతజప్రవాహములలో ♦ శుండాలరుండావలీ
కృతకేలాచరయానపాత్రములలోఁ ♦ గ్రీడించు నాయోధన
స్థలి ఘ నేంబులు మజ్జమాంసరసమ♦స్త్రీపక్షప్రమత్తంబులై. 2260

—♦ అద్భుతరసము. ♦—

క. సమధిక మగు నచ్చెరు వ,చ్చముగా విశ్వేశుదాన♦జలధారాపూ
రముచేతఁ జేతి కందును, విమలాంబర కనకహయులు ♦ విద్వత్తతికిన్. 2261

—♦ శాంతరసము. ♦—

క. విశ్వేశుమహిమ విని కని, విశ్వంభర విడిచి మదము♦వీడ్కొని విమతుల్
శశ్వద్దమశమయుక్తి న, నశ్వరులై నిలుతు రమర ♦ నగముల నదులన్. 2262
కావ్యా.చూడా. ఉల్లా॥ 5 పద్య 60, 61, 62, 63, 64, 65, 66,67, 68.

కృతిసమర్పణము.

సీ. ఆయురారోగ్యని♦త్యైశ్వర్యములుగల్గి, విభవంబుతో ధాత్రి ♦ వెలయుకొఱకు
ధనమునకై నరా♦ధముల సన్నుతి సేయఁ, బొడమిన పాపముల్ ♦ చెడుటకొఱకు
హృదయంబు లక్ష్మీశ ♦ పదపంకజములందు, నిశ్చలవృత్తితో ♦ నిలుచుకొఱకు
రౌరవంబులఁ బాసి ♦ రయమున వైకుంఠ, సదనంబునకు వేడ్కఁ ♦ జనెడుకొఱకుఁ
గీ. బరమవైష్ణవజను లెల్లఁ ♦ బ్రస్తుతింప, మత్కృతంబయ్యు హరికథా♦మాన్య మగుచు
నుత్తమం బగు విష్ణుధ♦ర్మోత్తరంబు, రంగనాథున కర్పింతు ♦ రాగ మెలసి. 2263
మత్స్యపురాణము, ఆ 1 పద్య 7.

సీ. వరతరోత్ప్రేక్షాల♦వక్రమోదాత్తవి,భావనాలంకార ♦ పటిమతోడ
శయ్యాచమత్కార ♦ శబ్దస్ఫురణపదా,వృత్తి పాంచాలికా♦రీతితోడ
నుపమానపదగోప♦నోక్త్యన్నతనవయ,మకగతదీపక ♦ మహిమతోడ
సురసప్రధానవ♦స్తుప్రధానపదార్థ,పక్వమృద్వీఫల♦పాళితోడ
గీ. సకలశృంగారలీలాభి♦సరణితోడ, వృద్ధిబొందెడుకృతికుమా♦రిక వివేక
హీనధనిభూతలమున కిడఁ ♦ బూను టెన్న,బూడిదెను బోయు పన్నీరు♦పోల్కె గాదె.
కౌసల్యాపరిణయము, ఆ 1.

సీ. మత్తేభగామిని ♦ మత్తకోకిలకంఠి, శ్రీకర్ణవరసర♦సిరుహవదన
పృథుపీతతనితంబ♦బింబ చంపకనాస,లలితపదాలాప♦జలదవేణి
యుత్పలగంధి వి♦ద్యున్మాలికాంగి శ్రీ,ఫలవృత్తవక్షోజ♦పాళితరళ
నయనమదన దర్పణ కపోలతలశంఖ,గళభుజంగోరువి♦గ్రహరుహాళి
గీ. యగుచు విలసిల్లు కావ్యక♦న్యకను సుకవి,లసదలంకారశయ్యార్థ ♦ లలితహర్ష
కలనఁ జేలుసరమున కీ♦వలయుఁ గాన కృతిపతిని జేతు నీ మహో♦న్నతసుకృతిని.
ఓఘవతీపరిణయము, ఆ 1 పద్య 71.

ఆశుకవితానిరసనము.

క. నిరలంకృతియును నసరస, పరపాకప్రక్రియాని♦వారితశయ్యా
విరహాకృతిబాధహీనము, ధర నాశుకవితదనరు వి♦ధవకాంతవలెన్. 2266

ఆ. ఆశుకవితయందు ♦ హావభావాదులు, శేషకల్పనలును ♦ జేరకుండఁ
జేసి కవులశక్తి ♦ వాసి దొలంగును, అటులఁగామి కీర్తి ♦ యధిక మగును. 2267

క. ఆశుకవిత్వంబందున, సౌశబ్ద్యం బుండదెపుడు ♦ సభలో దానన్
ప్రాశస్త్యహానిగలుగదె, యీశసముండైన వాని♦ కెప్పుడు భువిలోన్. 2268

క. ఆలోచించని కవనం, బాలోచింపంగవలయు ♦ నందఱు విబుధుల్
ఆలోచించినకవనం, బాలోచింపంగవలయు ♦ నాలోచింపన్. 2269

క. స్వవనము కపనము కవులకు, సువిచారతకలిగెనేని ♦ శోధింపంగన్
స్వపనము స్వవనము కవులకు, సువిచారతకలిగెనేని ♦ శోధింపంగన్. 2270

(?)గీ. రసము లేనట్టి కవిత వ్యర్థంబు గాదె, ఫలముకతిని రూపంబు ♦ వగిది గాన
రసము కలిగిన సుకవిత ♦ తానుభవము, గలిగియుండును ధరణిశ్లా♦ఘ్యంబుగాదె.

క. మండనమిశ్రునియంతటి, పండితవరునకునుయతిరో ♦ భంగం బయ్యెన్
కుండలిపతులా మరియా, ఖండలగురులా దలంప ♦ కవులాధునికుల్. 2272

సావిత్రీపరిణయము, పీఠిక.

ఆశీర్వచనము.

సీ. శ్రీరస్తు శుభమస్తు ♦ ధీరస్తు విజయోస్తు, పుత్త్రికంజనమస్తు ♦ పుణ్యమస్తు
ధనమస్తు ధాన్యమ♦స్త్వనవద్యసుఖమస్తు, చిరతరసంకల్ప♦సిద్ధిరస్తు
సత్యమస్తు మహోస్తు ♦ శౌర్యమస్తుయశోస్తు, స్వస్త్యస్తు సుగుణోస్తు ♦ శక్తిరస్తు
సామ్రాజ్యమస్తు శా♦శ్వతధర్మఫలమస్తు, వృద్ధిరస్తు మహాప్ర♦సిద్ధిరస్తు
గీ. జ్ఞానమస్తు శ్రీయఃపతి ♦ ధ్యానమస్తు, గురుచరణభక్తిరస్తు స♦త్కుశలమస్తు
శాంతిరస్తు నిరంతరై♦శ్వర్యమస్తు, భాగ్యమస్తు మహాసార్వ♦భౌమ నీకు. 2273

హంసవింశతి, ఆ 1 పద్య 47.

సీ. శతపణ్ణిశాంతసం♦తపనుండు తపనుండు, రంజితసద్ద్విజ♦రాజు రాజు
ఘటితమహోన్నమం♦గళుఁడు మంగళుఁడు సం,పూజితవృషలవ♦బుధుఁడు బుధుఁడు
చితనభస్సంచార♦జీవుండు జీవుండు, దృఢదళదామ్నాయ♦భృగుఁడు భృగుఁడు
నఖిలాఘపద్రిమ♦హాశనిశనిసుక,న్మనిహితసత్ప్రరి♦గ్రహము గ్రహము

గీ. సీతపరిపూర్ణసుజనతా♦కేతుకేతు, వెలమిఁ దగవిల్చి ప్రోతుఁ♦హేసరాష్ట్ర
పూసపాట్యన్వయాబ్ధిరా♦కాసుధాంశు, విజయరామావనీంద్రుస♦ద్విభవసాంద్రు.

కౌసల్యాపరిణయము, ఆ 1.

కుశలప్రశ్న.

సీ. మాతామహుం డైన♦ మసశూరుఁడున్నాఁడె, మంగళమే మన♦మాతులునకు
సోదపే నలుఁగురు ♦ ముగురుతేవత్తెల, కానందమే వారి♦యాత్మజులకు
నక్రూరకృతవర్మ ♦ లాయుష్మంతులే, బ్రతుకుఁడే యుగ్ర♦సేనవిభుఁడు
కళ్యాణయుక్తులే♦గదసారణాదులు, మాదవ్రులమ్మలు ♦ మానధనులు
గీ. నందమే మనసత్యక♦నందనునకు, భద్రమే శంబరాసుర ♦ భంజనునకుఁ
గుశలమే బాణదనుజేంద్రు♦కూఁతుపతికి, హర్షమే పార్థమునజిత్♦హాలికిబలికి.

భాగవతము. స్కం. 1 పద్య 347.

సీ. శౌనకా సుఖమె వి♦శ్వామిత్రులెస్సలా, కణ్వ మంచిదియె భా♦ర్గవశుభంబె
సుత పరిణామంబె ♦ సుతపసంతోషంబె, చ్యవన సేమమెపరా♦శర శివంబె
కపిల మంగళమె మా♦ర్కండేయ కుశలమే, వత్ససౌఖ్యమెకాత్య♦యోత్సవంబె.
మాండవ్య భవ్యమే♦మైత్రేయ భద్రంబె, సుజలమేలె వశిష్ఠ♦శోభనంబె
గీ. క్రతుభరద్వాజగౌతమ♦కశ్యపాత్రి, కలశసంభవ కౌండిన్య♦గర్గమంద
పాల జాబాలి రోమశ♦ప్రముఖులార, యారలానందముగ నున్న♦వారె యిచట.

వాల్మీకిచరిత్రము, ఆ 1.

వందనము.

సీ. చేమోడ్పులగు నీకు ♦ శేషశయాన జో, హారులు నీకుఁ బ♦రాపరేశ
వందనంబులు నీకు ♦ వాసుదేవ, రమేశ, దండముల్ నీకు వే♦దండవరద
ప్రణతులు నీకు శ్రీ♦రంగరాజముకుంద, సాష్టాంగములు నీకు ♦ సృష్టినాథ
దాస్యముల్ నీకు స♦దాస్యనిర్జితచంద్ర, నడియఁడ నీకు భ♦వాభవేశ
గీ. చేరిసేవించెదను నిన్నుఁ♦జిదచిదీశ, యంజలులు నీకు సర్వహృ♦దబ్జవాస
కడునమస్కారములు నీకు♦కమలనాభ, మ్రొక్కులొనరించెదను నీకు♦జక్కనయ్య.

భార్గవపురాణము, ఆ 2.

సీ. చక్రపాణికి నమ♦స్కారంబుఁ గావించి, శార్ఙ్గపాణికిఁ గరాం♦జలి ఘటించి
కుంభేశ్వరునకు మ్రొ♦క్కులుగూర్చి యలసోమ, నాథులకభివంద♦నములు సేసి

నాగనాగ్నినకుఁ బ్రణామంబు నవరించి, విశ్వనాథునకును ♦ వినతి సలిపి
అవిముక్తశివునకు ♦ సాష్టాంగదండంబు, లాచరించి మఱియు ♦ నచటఁ గలుగు
గీ. దేవతాతతికెల్లను ♦ భావశుద్ధి, చెలఁగుచుండ నమోవాక ♦ ములవరించి
యాభ్రసభఁ జూచు కుతుకమ ♦ నభ్రలీల, నలర నస్తానిపుంగవు ♦ లవలదాఁటె. 2278

వాల్మీకిచరిత్రము, ఆ 2.

గురుఁడు.

క. గురుఁడే తల్లియుఁ దండ్రియు, గురుఁడే దైవంబు బంధు ♦ కోటియు హితులుం
గురుఁడే యని నమ్మిన సు,స్థిరభావుల కన్య మున్న ♦ దే చిక్కన్నా. 2279

నీలయంతిలావిలాసము, ఆ 2.

క. గురుఁడే యాప్తమ్ము ప్రపము, గురుఁడే గతిపాపములను ♦ గూల్చుం గురుఁడే
నరుల కది గాన నమను, నరసి ప్రయత్నమున నమ్మ ♦ నగు నిరతంబున్. 2280

వేంకటాచలమాహాత్మ్యము, దా॥ చిన॥ వేం॥ ఆ 3 పద్య 209.

క. విద్యోపదేశగురుఁ డన, పద్యమతిసుబోధకత్వ ♦ పద్ధతి వైశా
రద్యుఁడు జాతిపరిమాణమహిమ, మాద్యన్మతివందనీయుఁ ♦ డై యొనరవలెన్. 2281

మహేంద్రవిజయము, ఆ 2 పద్య 32.

శిష్యుఁడు.

చ. వినయవిధేయవర్తనుఁ డ ♦ విస్మృతిశాలి యసంశయాశయుం
డనితరసక్తమానసుఁ డ ♦ పాస్తవిదూరుఁ డశేషపారవిం
దనపరుఁడున్ సుఖగ్రహణ ♦ ధారణగణ్యుఁడు సూక్ష్మబుద్ధి న
స్వనుఁడు గురుప్రియుండు నగు ♦ వానిని శిష్యునిగాఁ గొనం దగున్. 2282

మాహేంద్రవిజయము, ఆ 2 పద్య 33.

గురుధర్మము.

సీ. ఆలస్యనాస్తికా ♦ హంకారపంచక, ద్వేషవిద్యాఘోర ♦ మాషకులకు
పాషండనిష్ఠుర ♦ పతితకార్యకృతఘ్న, కలహప్రియ విషయా ♦ సక్తమతులకు
స్తంభనమోహనో ♦ చ్చాటనమారణ, వశ్యకుహకవిద్య ♦ వాదులకును
నమలోభమోహాతి ♦ శయకామ్యకరులకు, నోదకోద్వనియుక్తి ♦ సోమరులకు

గీ. వినయభయభక్తి విశ్వాస♦ఘనతచేత, గురులశుశ్రూషసేయని ♦ శూద్రులకును
స్వస్వరూపోపదేశంబు ♦ సార్వభౌమ, యెన్నివిధములకైన ని♦య్యంగరాదు. 2283

శ్రీరామస్తవరాజము, ఆ 2.

క. పరగురు సేవ పాపము, పరిహరణము నిచ్చి పుత్ర♦భావ మునిచి స
ద్గురు శిష్యులఁజేయుట, ధరణిని గురువులకు సహజ ♦ ధర్మము గాదే. 2284

కుప్పాకృష్ణవిలాసము, ఆ 4.

శిష్యధర్మము.

సీ. జడివాఁజట్టిన ♦ చాడ్పున వాదించు, వట్టి చదువుహోరు ♦ గట్టిపెట్టి
యుదరపోషణకోఱ♦కొడిగట్టినట్టియా, భయరూపములనెల్లఁ ♦ బడటఁగలిపి
నానావిధన్యాయ ♦ నటనలు తనచేసె, గాన యొండోరులది♦గాని దెలిసి
యేలోకసుఖములు ♦ శైలుపచారము, లోను లోకారమనే ♦ లోఁ తెలంగి
గీ. దేహవర్ణాశ్రమాచార♦దేశకాల, రూపరేఖాభిమానముల్ ♦ రోసి విడిచి
చిన్నపెద్దతనంబులు ♦ పిండి గలిపి, యార్యశుశ్రూష సేయు మో♦క్షార్థుఁ డగును.

శ్రీరామస్తవరాజము, ఆ 2.

గురుశుశ్రూష.

సీ. నాల్గుశుశ్రూషల ♦ నడకల వేర్వేఱ, విభజింతు వినవయ్య ♦ విమలచరిత
ఆర్యాభిమతపదా♦ర్థానుకూలము సేయు, నది యాత్మశుశ్రూష♦యండ్రు బుధులు
ఆపాదమస్తకా♦భ్యంజనాతిథ్యము, లంగడున్ శుశ్రూష♦లనఁగ నొప్పు
క్షేత్రగృహారామ♦సీమలనరయుటల్, స్థానమన్ శుశ్రూష♦జాడలౌను
గీ. తాత దైవంబు తల్లియుఁ ♦ దండ్రి కర్త, యేదుగడయును గురుఁడంచు♦నెంచి భక్తి
సేయ సద్భావశుశ్రూష♦సిద్ధ మిట్టు, లెఱిఁగి నడువంగవలయును ♦ గురునిఁ జేరి.

శ్రీరామస్తవరాజము, ఆ 3.

—♦ విద్య. ♦—

సీ. కమనీయవిద్యదాఁ♦గామధేనువుభంగిఁ, గామితార్థంబులఁ ♦ గలుగఁ జేయు
సజ్జనవిద్వాంస♦సంఘంబులోపల, మానుగాఁ దను బెద్ద♦మాన్యుఁ జేయు
నెన్నిదేశంబుల♦కేఁగిన సాయమై, తల్లిచందంబునఁ ♦ దన్నుఁ బ్రోచుఁ
జిన్నగాఁ దనపుణ్య♦పాపము లెఱిఁగించు, సాధించు నిహపర♦సాధనంబు

గీ. నగ్నిఁ గాలదు రాజుల♦కలవి గాదు, నీళ్ల నానదు చోరుల♦పాలుగాదు
అన్నదమ్ములపాళ్లకు♦ నలవిగాదు, చెలఁగి విద్యాధనమునకుఁ♦ జేటు లేదు. 2287
పంచతంత్రము, మా॥ నా॥ ఆ1 పద్య 56.

ఉ. హర్తకుఁ గాదు గోచర మ♦హర్నిశమున్ సుఖపుష్టిఁ జేయు స
త్కీర్తి ఘటించు విద్యయను♦ దివ్యధనం బఖిలార్థికోటికిం
బూర్తిగ నిచ్చినం బెరుఁగుఁ♦బోదు యుగాంతపువేళనైన భూ
భర్తలు తద్ధనాధికుల♦పట్టున గర్వము మాను టొప్పగున్. 2288

ఉ. భూషలు గావు మర్త్యులకు♦ భూరిమయాంగద తారహారముల్
భూషిత కేశపాశ మృదు♦పుష్పసుగంధజలాభిషేకముల్
భూషలు గావు పూరుషుని♦ భూషితుఁ జేయు పవిత్రవాణివా
గ్భూషణమే సుభూషణము♦ భూషణముల్ నశియించు నన్నియున్. 2289

ఉ. విద్య నిగూఢగుప్తమగు♦ విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి♦విద్య గురుండు విదేశబంధువున్
విద్య విశిష్టదైవతము♦ విద్యకు సాటిధనంబు లేదిలన్
విద్య నృపాలపూజితము♦ విద్య నెఱుంగనివాఁడు మర్త్యుఁడే. 2290
భర్తృహరిసుభాషితము, ఏ॥ ల॥ నీతి. పద్య 14, 16, 17.

విద్యలు-కళలు.

సీ. వేదంబువాదంబు♦వీణాదివాద్యంబు, లాలేఖ్యకర్మంబు♦ లాగమములు
మంత్రతంత్రంబులు♦ మందులు మాయలు, సింధురగంధర్వ♦ శిక్షణములు
జూదంబు ముచ్చిమి♦జోస్యంబు గానంబు, ధర్మార్థకామశా♦స్త్రములు కవిత
కావ్యనాటకములు♦ కథలు పురాణంబు, లాయుధనైపుణ♦మంజనంబు
గీ. నాదిగా నన్నివిద్యలు♦ నన్నికళలు, నభ్యసించిరి యౌవన♦ముమరె నలరి
యక్కుమారులఁ గనుఁగొని♦యవ్విభుండు, సమ్మదాంబుధిలోఁ దేలి♦సలుపుచుండె.
దశకుమారచరిత్రము, ఆ 2 పద్య 116.

సీ. చదివెను ఋగ్యజు♦స్సామాదివేదంబు, లధికరించెను తద్ర♦హస్యజాత
మభ్యసించెను లక్ష♦ణానీకముల నెల్ల, నధిగమించెను షడం♦గాంగములను
పఠియించెఁ గాణాద♦భాష్యమీమాంసలు, తెలిసె వ్యాసమతంబు♦ తేఁటపడఁగ
గ్రహియించె సాంఖ్యయో♦గములమర్మము లెల్ల, నాకళించెను పురా♦ణాదికముల

గీ. నేర్చెఁ దెల్లముగా దండ♦నీతిశాస్త్ర, మరసె సాద్యంతముగను వై♦ద్యాగమంబు
నెఱిఁగె సాంగధనుర్వేద ♦ మెల్లనపుడు, సోముఁడుత్కృష్టశాస్త్రను♦ధాముఁడగుచు.

తారాశశాంకవిజయము, ఆ 2 పద్య 53.

ధనుర్విద్యానైపుణ్యము.

చ. దొనపయిఁ జేయిపెట్టుడును ♦ మూపు వెడల్పుచు నున్నరీతిఁ దాఁ
జమమరచేర్పు నందెపుడు ♦ జారకయమ్మకిఁ బోనియున్న చా
ద్పున శ్రవణాంతసీమ సెబు♦షున్ వలయీకృతచాపమై నశిం
చినగతిఁ దోఁచెఁ దత్కరముఁ ♦ జిత్రరయంబునఁ జెక్కురూపులై. 2293

కళాపూర్ణోదయము, ఆ 8 పద్య 122.

శకునవిద్యలు.

సీ. గౌరిపంచాంగంబు♦గౌళిపంతులచంచ, పక్షులశకునముల్ ♦ పైడికంటి
పలుకులరీతులు♦ప్రశ్నభాగంబులు, గల్యాలు సూయఁగఁ♦గలుగు మేలు
కీడును బోఁచిళ్ళ♦జాడ జెలింగడి నేర్పు, దిక్కువిదిక్కులు♦దెలిసినుడువు
దుమ్ములక్షణములు ♦ తొడెరు కాకగపంబు, సాముద్రికస్థితి ♦ జలుసమహిమఁ
గీ. దెలియ నేర్చిన యొకమహా♦ధీరవరుఁడు, శకునవిద్యావిచక్షణా♦ధికుఁడు సోకు
మార్యరేఖలమారట♦మారుఁడైన, యానసదికజుండు మతిమంతుఁ♦డనెడివాఁడు.

హంసవింశతి, ఆ 4 పద్య 46.

విద్యాహీనుఁడు.

ఉ. గద్యము పద్యముం దెనుఁగు♦సైకొనుటొండె ధురీణవృత్తబంధసం
పద్యుతుఁడౌటయొండె మృదు♦భాషల పాడ్దులు పుచ్చుటొండె లో
లోద్యమలక్షణం బెఱుఁగ♦టొండె గడున్ భజియించుఁగాక యే
విద్యలు నేరఁడేని పశు♦వాతఁడె గాడె గణించిచూడఁగన్. 2295

శా. సంగీతంబుఁ గవిత్వతత్త్వమును సౌ♦జన్యంపుభావంబు స
త్సాంగత్యం బెఱుఁగంగ లేని భువి నా♦శ్చర్యంబుగా వాలమున్
శృంగద్వంద్వము లేని యొద్దతఁ దనన్ ♦ జెల్లుం దృణం బాతఁడు
ద్యాంగీకంబున మేయఁడా పసులభా♦గ్యం బిచ్చటం గల్గుటన్. 2296

ద్వాత్రింశత్సాలభంజికాకథలు, ఆ 4.

—♦ గురువులేనివిద్య. ♦—

అ. తల్లిదండ్రిలేని ♦ తనయుని పోషింప, పతికి పతియు లేని ♦ చందమునను
గురువు లేనివిద్య ♦ కూడ గొందులకైన, నజునకైన నిజము ♦ యారసి చూడ. 2297
శ్రీరామస్తవరాజము, ఆ 2.

కరణము.

చ. తెలితలపాగ చొక్కమొల ♦ త్తి భుజంబునఁ జల్వపచ్చడం
బల చిటివేలిముద్రిక యు ♦ యారము మీఁదఁ జొగాకుచుట్ట సం
పలచెడు కాదివోవతి వ ♦ దాట్ఠయుగంబున ముక్కు గొప్పఁగా
నల విభుఁ డంత గ్రామకర ♦ ణంబటవై చనుదెంచి వేడుకన్. 2298
హంసవింశతి, ఆ 3 పద్య 93.

కుమ్మరి.

సీ. ఆదివరాహంబు ♦ మేదిని యెత్తిన, మాడ్కిఁ దోపుడుగఁ దా ♦ మన్ను మోయుఁ
బ్రథమవేళల సృష్టి ♦ బ్రహ్మ చేసినయట్లు, ఘటకోటు లుత్సాహ ♦ గరిమఁ జేయు
విష్ణువు చక్రంబు ♦ వేడుకఁ ద్రిప్పెడు, చాడ్పునఁ బలుమాఱు ♦ సారె ద్రిప్పు
బయలిపురంబులు ♦ భర్గుండు గాల్చిన, దంబు సూపట్టినా ♦ వంబుఁ గాల్చు
గీ. కపివరుఁడు పర్వతంబులు ♦ గమిచి తెచ్చి, కుప్ప లిడుకైతిఁ గుండలు ♦ కుప్ప వెట్టు
నవి దివియు ధాతి కాండంబు ♦ లడఁచుసరణి, సాధుజనవర్తి ఘటకారచక్రవర్తి.
గీ. తీర్చు పూజాలు కులుకులు ♦ త్రేటగట్లు, గరలముచులు వడికట్లు ♦ కిడుముకట్లు
బొద్దుటీవలు మునువ్రలు ♦ మొదలు గాఁగఁ, బనులు నిర్మించుఁ గుండగో ♦ పైపై సతంబు.
హంసవింశతి, ఆ 5 పద్య 10, 13.

గొల్లలు.

ఉ. తెల్లని పట్టెనామములు ♦ దీగెల నొక్కెములుం బసుంబులన్
చిల్లల చెర్మాలున్ జెవులఁ ♦ బింఛములున్ మొలనున్న క్రొత్తకం
బళ్లను వన్నెగాఁ బెరుగుఁ ♦ బాలును చేతులు వీఁక వంకకా
వళ్ళు ధరించి శౌరిఁ గన ♦ వచ్చిరి కొందఱు గొల్లలర్థితోన్. 2301
సీ. కోరగించెడు కొండ ♦ గోఁగుఁబువ్వల చాయ, దీవన్నె గోర్పడం ♦ బెట్టు గలిగె
మెఱుఁగుజొక్కుల చాయ ♦ మించు నీ తెల్లని, గురువింద పే రెంచుఁ ♦ గూర్చు కొంటె

నిగుడుగప్పనిచండప్రి♦నిప్పుకైవడి నున్న, దీర్ఘోష్ణపూస నీ♦కెవ్వఁ డిచ్చెఁ
బోలసిన గిబ్బకం♦పులు నోడుముక్కైను, నీనల తిరునామ ♦ మెచట దొరకె
గీ. జడలు మెడమీఁద వ్రేలెడు ♦ జక్కితోఁక, నేడనపరించుకొంటివి ♦ బోడకోడె
యనుచు నాడెడువాగ్ధారా♦క్యములకలరి, ప్రియుఁడునారిఁగృపనాదరించెనపుడు,

జైమినిభారతము, ఆ 3 పద్య 71, 74.

సీ. కిఱ్ఱుచెప్పులు గొప్ప♦గిరునామములు, మొలకౌపు కత్తులు ♦ నిలువు సిగలు
కుడిముక్కుప్రమ్ములు ♦ సుదుఱింద పేరులు, పిల్లగోవ్రలు మేటి ♦ వస్త్రతొప్పు
లోరగట్టుపంచెలుఁ♦జెరసుఁ బచ్చడములు, గారెన్నలోవంక♦కఱియొడప్పు
గుండపోగులు చిప్ప♦గొడ్డెండ్లు సెలగోల, లాపారు పలువంక♦యుంగరములు
గీ. గలిగి వాటంబుగా నెల్ల♦సపలనుండి, పెల్లుమీఱఁగ నిబ్బలక్షీప పాడఁచి
కొర్కె లిగురొత్తఁ గన్నెఁజే♦కొనెడ మంచు, మొల్లముగఁ జేరి చటికి♦గొల్లలెల్ల.

నీలాసుందరీపరిణయము, ఆ 3.

సీ. కంబళి తలపుడ్డు ♦ కవ్వము మజ్జిగ, బానగొడ్డలి నుమ్ము♦పాఁతలగుది
కావడి యుట్లు చి♦క్కము సందికడియంబు, నాకలతోఁప పా♦గా కుతిత్తి
బొప్పి మజ్జిగముంత ♦ బొటవంచిపిల్లల, గాడు దామెన త్రాడు♦కోఁతకత్తి
తొల్లగట్టెయుఁ జల♦దుబ్బ చిలుకుడుగుంజ, బూజబింకెలు వెన్న♦పూసచట్టి
గీ. పాలబుడిగలు వడిసెల♦ప్రాతమెట్లు, మలపమందులపాడిబుజ్జ♦మన్నెముల్లు
తోలుకుళ్ళాయితొడుపున♦దొడ్డికంప,చుట్టుచవిరెయుఁ గొంపప్ప♦సొలయునతఁడు.

హంసవింశతి, ఆ 2 పద్య 75.

సుద్దులగొల్లలు.

ఉ. కొమ్మలు వీరజాలుజిగిఁ♦గుల్కెడువాలితల కృష్ణలీలలం
గ్రమ్మఁ గుడార్ల వీరుఁడగు ♦ కాటమరాజుకథానులాపముల్
బమ్మినపుస్తకాలు ముకు♦పట్టికకట్టురుమాలలు న్నెఱా
సొమ్ములు నామముల్వ్రేలయు ♦ సుద్దులగొల్లలు వచ్చి రెంతయున్. 2305

సీ. ఘళఘళవిరణాల్ ♦ ఘలిఘలిపాయించి, పోటుబోకొమ్ములు♦నాట నూది
దొనకొండగంగను♦దోలుత సన్నుతిఁజేసి, కృష్ణున కతిభక్తిఁ ♦ గేలు మోడ్చి
యాదికాలపు గొండ్ర ♦ నందఱఁ గొనియాడి,తాతతండ్రులపేర్ల♦దలఁచిపొగడి
బిరుదులనరుదుగాఁ ♦ జేర్కొని కొనఁజయించి, దీవించి వీరుల ♦ త్రోవ లెన్ని

గీ. పలుమఱు పెద్దలకథ లాయి • కోనఁగఁ జెప్పి, శివము పుట్టించి పుత్తిలఁ • జెంపఁగలరు
వీరులను గొల్వఁ జని తెల్పి • నేడుకొల్ప, ఎవరి పద్దులగొల్లలు • నంతసిల్లి. 2308

హంసవింశతి, ఆ 2 పద్య 87, 88.

—• చండాలుఁడు. •—

సీ. నడుమెత్తి గోష్ఠఁ గ•ర్ణములఁ గీలించిన, తెల్లనిముడుసుఁ జెం•దిరపుబొట్టు
కొలఁగా కెఁ బోసెన•ముత్తికిపాఁతయు నందు, నడుముబిగించిన • నరపవాలు
పలవిట్టునట్టుగా•నలసియొల్లమిగాఁగఁ, జెనచిచుట్టినకావి•క్రేపెలికయును
కైద్రిప్పికప్పిన • పాళ్ఁదోలుపోయయుఁ, జేనున్నసీలయా•ష్టియును గలిగి
గీ. కోరి పసరపునంజుటి•గుదియుఁ గల్లు, బుంగయునుఁ బూనితన మేని•బోలనుకంపు
లలముకొన వీరబాహును•నాహ్వయమున, గపటచండాలవేషసం•కలితుఁ డెగుచు.

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక ఆ 4 పద్య 213.

—• చాకలి. •—

ద్విపద. మాసినవస్త్రముల్ • మతిమోసికొనుచు, వేవుజామున నేఁగి • వేఱొక్క రేవు
గావించి యుదుకుచు • గడియలు చేసి, శస్త్రసమేతుఁడై • సద్భక్తి వితతి
వస్త్రముల్ రజక ప•ర్వతభాతిఁ దాల్చి, పరిగొనివచ్చు నోఁ • బురవీథి భవులఁ.

బసవపురాణము, పా॥ సో॥ ఆ 4.

ఉ. వేళ మె కోడికూఁతయగు•వేళలఁ జద్దిభుజించి బండ్లుగం
గాళముకూడునీరుచవ్వ•కారముఁ దేపడియంపుఁ జొక్కుతో
మైలలమోపు వీఁపున న•మర్చినరేవ్ర గుణాని నెక్కి వ
య్యాళిగఁబోవు వాఁడు విమ•లాపతటాక సమీపభూమికిన్. 2309

శుకసప్తతి, ఆ 3.

—• చెఱువిద్యార్థి. •—

సీ. నన్నయ్యవారలో • నామాలు దిద్దుకొ, మ్మనిన పొఁ గడుపు నొ•ప్పనుచు నేడ్చి
పండమ్మ నను గుణిం•తము పెట్టరమ్మన, నంసుళిక్రణమాయె • ననుచు జుట్టి
శిష్యులచేఁ గాలు•సేతులు గట్టించి, తెచ్చి పద్యముఁ జెప్పఁ • జెమట నుండి
పలక వ్రాసుమటంచు • పటి క్రొత్తకొనిపోవ, బలపంబు లేదని • పలక నుండి
గీ. యులకచేసుంప [illegible] • సలీమిఁ [illegible], లోడలు నడిపెట్టి కోదండ • మదరఁ గట్టి
కొట్టిలెగఁ బెట్టఁబట్టించు • కేపుమాపుఁ, గొట్టు బెట్టుగ సజ్జన•కోల దగను. 2310

సీ. గద్దించి వడి దిట్టి ♦ దిద్దుమంచును బ్రేలు, వెట్టింప నచటనేఁ ♦ బెట్టి కొందుఁ
బలుమాఱు లోయని ♦ పల్కుమంచును గొట్టి, చెప్పిన శిలవృత్తి ♦ దప్పకుందు
నొకటికి సెలవియ్య ♦ నుజ్జ కి చీకటిదాఁక, బసులగాపరుల వెం ♦ బడిన పోదు
జనని యడుకొన్కని ♦ చదువుకోఁ బొమ్మన్న, నివక వేమఱు వెక్కి ♦ వెక్కి యేడ్తు
గీ. సౌరిపద్యపుఁ బలుకపైఁ ♦ జముము వ్రాతు, నెన్నుడుతు పెద్దసలకపా ♦ కైత్తఁ జేతు
బాలరామాయణము పుస్త ♦ కాలు దాతు, వేయు సజ్జనకోలలు ♦ విఱిచివైతు. 231
క. చరికుండ పగులఁగొట్టుదుఁ, బరువడి నూత్రంబు ద్రెంచి ♦ పారగవైతు
న్నత్రిజిమతి బలపములిచ్చినఁ, బొరి దినము బగులఁగొట్టి ♦ పోయెనటందున్.
గీ. నన్ను బింగిలు పెట్టించు ♦ నాఁడె యయ్య, వారు నిదురింపఁ గాఁ జూచి ♦ చేరి యచట
జింతవెర్రిలొ[illegible]మ్మవంచుక ♦ సిగ ముగట్టి, విడిచియు జికిలినయు గారు ♦ మిడికికూయ.
హంసవింశతి ఆ 3 పద్య 141. 142, 143, 144.

—♦ చోరుఁడు. ♦—

ఉ. పొంచువల నీలీ దిందొలిపి ♦ బూడిద ముండులబంతి గాలచీ
రయు సెలగోలకత్తి భ్రమ ♦ రమ్మల గ్రోలలు మైలమందుగో
య్యాయు నురిగోలింకి నారసము ♦ నాదిగఁ గల్గిన సాధనంబుల
న్నియు సమకూరఁ జేసికొని ♦ నేర్పున నేఁగితి మిచ్చుప్రొద్దునన్. 2314
దశకుమారచరిత్రము, ఆ 5 పద్య 72.
ద్వి. మొలకు వెండు గిలుకలును ♦ ముదురుమీసములుఁ, గలకునల్లని మేనుఁ ♦ గలచోరనొకని
దడయక పుట్టించి ♦ ధాత్రీతలేశు, పడఁతిఁ జంపింప ను ♦ పాయంబుఁ గఱపి
పొరిఁబొరిఁ బొమ్మన్నఁ ♦ బోయి తల్లాపి, చిరముండ్లబంతియు ♦ సెలకట్టె కత్తి
బలపంబు భ్రమరాలఁ ♦ బట్టినకోవి, యొలికి లోపలిభూతి ♦ యొగి మైలమందు
కులు నీలికా సెయుఁ ♦ గొంకి నారసము, నొఱత్రగాఁ బూని వాఁ ♦ డుక్కున నేఁగి
యావారణాసిపు ♦ రాధీశు నగరు, పావిరిఁ గన్నంబు ♦ వడివేసి చొచ్చి. 2315
హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. భా. 2.
క. మొల నీలికా సెయును బద, ముల నోరచ్చులు ధరించి ♦ ముదము దలిర్పన్
సెలగోలయు ముల బంతియు, బలపముఁ గత్తియును బూని ♦ పటుసాహసియై.
హరిశ్చంద్రోపాఖ్యానము, శంక ఆ 5 పద్య 111.
సీ. కఱుకైన కన్నపు ♦ కత్తియు బలపంబు, వన్నెమీఱిన యట్టి ♦ సన్న పినుక
పాటవమాతలముళ్లు ♦ మునుపు నల్లని చీర, కుక్క వాకట్టులు ♦ నక్కు నవలు

ష్టతరయంత్రముల్ గొట్టి ♦ బూడియు గప్పిరో, రాకుచుట్టియు నొంటి ♦ యట్టె చెప్ప
లరనోల గొలుసు క ♦ త్తెర యదృశ్యఖడ్గమాలికలు గట్టి తాయతుల్ ♦ తలను దాల్చి
గీ. కజ్జలమురీతి గాఢాంధ ♦ కారమైన, యర్ధరాత్రింబవందు తా ♦ రరుగ దలచి
సన్నసన్నగ జీకటి ♦ చాటు చేసి, తెనవలో నేగి ఒనుపని ♦ నగరుకడకు. 2817

సీ. ఈవేళ నాతలం ♦ పేకేర్చి బోర్చితే, భ్రామరాంబను మన్న ♦ బలి యొసంగుదు
నీశర్వరిని కార్య ♦ మింపుగా సాగితే, నూకాలమ్మకు ♦ మేక లిత్తు
నీవేళ నాకోర్కె ♦ లింపుగా సాగితే, పోతురాజుకు బలి ♦ పోతు కూడు
నీతఱి భయముకే ♦ కింటికి జేరితే, కొల్లాపురీదేవి ♦ కోర్కె దీర్తు
గీ. ననుచు శక్తుల వేల్పుల ♦ నాత్మ దలచి, దైవగణముల నెల్ల జి ♦ త్తమున నిల్పి
యిలను ద్రవ్యాపహర్త య ♦ న్నేకకట్టి, పిడియుదండులు నగడియించి ♦ వడిగ దిర్గె.
శ్రీకంఠలక్ష్మీవిలాసము, ఆ 1.

— ♦ జంగములు. ♦ —

సీ. కళ్ళుపాలలు పైడి ♦ కట్లబెత్తంబులు, శంఖసంఖ్యల మించు ♦ శంఖములును
పిడిగంటలును గేకి ♦ పింఛంపుగుంచెలు, పత్రము ల్బెట్టి తోళ్లు ♦ చామరములు
యోగదండంబులా ♦ యోగపట్టెడలును, గండపెండేరములా ♦ ప్రపెలములు
తనువుల భూతిపూ ♦ తలు కాషవస్త్రముల్, పేరైన రుద్రాక్ష ♦ మాలికలును
గీ. శ్వేతకేతనములు రాగ్ని ♦ పేటియలును, బాత్రమగునట్టి రజతంపు ♦ పాత్రికలును
గేలు దామరబలుసైన ♦ శూలములును, మొలకబంగరు పులుసుపా ♦ వలును గల్గి.
రాజశేఖరవిలాసము, ఆ 1 పద్య 167.

— ♦ జాలరులు. ♦ —

సీ. కాళ్ళు మోసల్లె వా ♦ కట్టుమందులు చగ, కొంగుళ్లబాలు దాక ♦ టుంగరములు
కనలేనినవ గట్టి ♦ పడిన చిక్కులు చుట్టి, చెక్కిన మొలత్రాళ్లు ♦ చిక్కములును
జుంగు లల్లాడుగో ♦ చులు తండుగోలల, నెట్టుకొల్పిన మీల ♦ పుట్టికలును
ప్రతిదినాందోళికా ♦ కృతి నల్లనై పెంపు, కలు నిండి కాయలు ♦ గల భుజములు
గీ. చెవులపోగులు కుబుసాప్రాంత ♦ పెద్దలాగు, పడిగె ప్రోగులు మెడ గొన్న ♦ పచ్చడములు
నమరగు శిగ గూడి జాలరు ♦ లరుగు దెంచి, రలపమొగములతో ద్రాటి ♦ వలలు గొనుచు.
పంచతంత్రము, దై॥ వేం॥ ఆ 3 పద్య 693.

—◆ తైర్థికుఁడు. ◆—

సీ. కావడిపై నంటఁ◆గట్టిన తొంకకావి, శాటికంబళియాత్ర◆సంచి యలర
నేతిలక్ష్మిగనీష్ణ◆నించిన సొఱకాయ, బుఱ్ఱ లిర్వంకలఁ ◆ బొసఁగి యుండ
నెగనెత్తి కుఱుచగా◆బిగియఁగట్టిన పంచె, పైఁ బిగించినపాఁత◆బట్ట యొప్ప
ముఖఘర్మములు ట్రోపి ◆ మణుఁగఁ జుట్టినవల్లె, కోసల మారుతలోల్య◆మునహరింప
గీ. గమనజవమున నుట్టాడు◆కావ డదరి, కిఱ్ఱుకిఱ్ఱని భుజమునఁ ◆ గేలి సల్ప
గౌతరుద్రాక్షమాలిక◆ల్కంఠసీమఁ, దనరవచ్చెను వేడ్కన◆ తైర్థికుండు. 2321

హంసవింశతి, ఆ 2 పద్య 172.

—◆ బలిజశెట్టి. ◆—

చ. సరిపెనతోడిసజ్జ జలు◆సందిటి తాయితు లంగవస్త్రముల్
సరిగచెఱంగుపాగ విల◆సన్మణిముద్రిక లంచుకమ్ములన్
మెఱుఁగులుగుల్కు దోవతియు ◆ మిన్నగు నీలపుఁబోఁగుజోడు చి
త్రరపుడిభూతిరేఖ లఱు◆తన్ రుదురక్కలు గల్గి భాసిలున్. 2322

హంసవింశతి, ఆ 5 పద్య 95.

—◆ బుడబుడక్కవాఁడు. ◆—

సీ. నొసలిపైఁ జుక్కల◆మిసిమిసామపురేఖ, లసువొంద భుజముపై ◆ నసిమి సంచి
వాలుమీసులగాజు ◆ నీలాలపోఁగులు, పైఁగొప్పుపప్పళి ◆ పచ్చడంబు
మెలిగొనఁ జుట్టిన ◆ తలపాగ చెఱఁ గుంచి, పైటపేటాచుట్టు ◆ పట్టునేలు
కడిఁదిమీఱఁగఁ జంక◆నిడిన బొట్టియకోల, చాకపోఁగెడు డుబు◆డక్కకేల
గీ. పఱల దిక్కుల నెంచి దు◆ర్వారమైన, కీడు మేలును దెల్పుచుఁ◆ గేక లిడుచుఁ
గర్ణికొనుచును దనపేరు◆ కేరికొనుచు, వచ్చె నచటికి డుబుడక్క◆వాఁ డొకండు.

హంసవింశతి, ఆ 2 పద్య 28.

—◆ మల్లురు. ◆—

సీ. కంబము కొణిదెలా◆గనుడొల్లతాటిదం, డములు త్రోయంగ రె◆ట్టలగమకము
సఁగడాల్ ఫూన బా◆జాలపురాయంబు, బరిలోడుద్రిప్పు మేల్ ◆ బరులయుబ్బ
బలఁగోతమయురళిం◆పఁగ సురంబులటోకు, పడితాళములు సేయు◆తోడలకండె
మొరఫుగ తిరుపక్టె◆కురుచ లెత్తఁగ కొంచ, ములలాడు డంకలు ◆ బోరల మెడల

గీ. బలిమి గనిపెట్టి గంధపు♦బ్రైటి కెఱమట్టి, కావితియకాశదట్టులు ♦ గావుజొట్లు
మొల్లసరులొప్పు చరితాళ్ళిటి♦పిల్లజుట్లు, పెద్దచేత్రాళ్లుగలజోదు♦బిరుదుజెట్లు.
గీ కవడిగ విశలుప్రతిధ్వనుల్♦బొదసునటులుం, గామినులుమల్లసఱచిన♦లాములిడుచు
ముందఱను నిల్వఁగాదస♦ంపకత్త్రకౌ,దమ్మ కీరుసొలఁబూని వ♦రాకటంచు. 2325

చ. పిడిబిసయంత చుల్లు లటుం♦వెన్కకుఁజెంగుసపంగడింప్రముస్
బడిబడిమీసలంటి మెలిఁ♦బట్టుచు పంపలనిల్చి కమ్మసుస్
బిడికిస లూవపట్టుకొని ♦ పిట్టుగఁజేకలు వేయుమన్ జొమల్
ముడిగొనఁ బండ్లు గీటుచు ప♦ముద్ధతిచేఁ జెయిసోక విటుచున్. 2326

క. భాయిణా ఋదెమొకనుపిలో, మాయనుపించెదను మాను ♦ మాయనికరిమై
చాయఁగని బొమ్మగుఱ్ఱిన, చాయగగుఱ్ఱపటను పెట్టు ♦ సరిగాఁ దాకెన్. 2327

సీ. అత్తిఱఁ గలఁబడి♦బిత్తరులను వాత్తి, చేతులజట్టికా♦నెలనుజేర్చి
నుడిగాలితిరిగెడు♦వడువువవడిఁజుట్టు,కొంచుపైకొనలా♦గించివేఁయు
వేఁటులోలాగించి♦వేఁపిసమ్మగాఁ, బుడమిపైఁబడియుంట♦లిడకలేచి
మెడలపైఁ గర్పొదు♦లిడి ఫులుల్ వలెతాఁటిఁ, జక్కనఖమ్ములఁ♦జిమ్మకరణి
గీ. రెమ్మచును పొంచములు గూర్చి♦రెండుకడల,నిరికిగళక త్తెరలుగట్టి♦ కెటిఁగికహాత
తిరుగఁబడి కురులతగరుల్♦స్కీకొనుగతి, నురడితలఁదలఁగాకించు♦నొకరొకరు

ఉ. కొక్కసచేటిగింప మెడ♦గొబ్బునకేల్వడిఁ బెట్టి దీసి మే
లొక్కటబట్టి త్రిప్పి చెయి♦లావునదున్నకరెండుప్రక్కలన్
డొక్కరసందువేఁయఁ దొడ♦నొక్కుచు సంపెడఁజేసి త్రోసి వెన్
జక్కనురాట మెక్కి పడి♦జాటికడంబడఁడింకఁ జొగ్గఁగన్. 2329

సీ. వడిగకన్నమునకు♦వచ్చి చక్కఁగకాళ్లు, వెనుకకు నిగుడింప♦నెంపడిగను
మోకాళ్ళనంచి తే♦ప్పునహోటవ్రేళ్ళచే, తిరుకాశదూర్చి యె♦త్తి పొరలించి
సరనుకరొూరరాఁ♦బరిబడి పొరలించి, యొకకేలఁగుత్తుక ♦ నొడిసిపట్టి
ముడిగిగడ్డముకిఱ్ఱింప ♦ ముష్టియానించి యం,కిణిగొట్టి సీసాన ♦ కినిసినిలువఁ
గీ. జంకలను చేతు లునిచి పై♦చక్కనెత్తి, తలకు సందిలితప్పించి ♦ తొలఁగిలేచి
వివసమాయించఁజూచి యా♦వీఁజెట్లు, కెలమి బిరుదులొసంగి వీ♦డ్కోలిపియంత.
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, 8౯—88.

సీ. వెడఁద రొచలుపల ♦ బెడిపంపు గతినత, సరకుసేయని యుర♦స్థ్సలులతోడ
గండెదెరిగి యుక్కు ♦ కంబాలతో మాఱు, మలయుబాహువులయు♦గ్గలికతోడఁ

బలమల్లజయలక్ష్మి ♦ విపదమాల్యములతోఁ, బరగు ముంజేతుల ♦ గరిమతోడ
నగధాతుపత్రక్రి♦యాశోభిగజలీల, నగు చెన్నుమీఱ్పై ♦ నగపత్రతోడఁ
గీ. బోలుపు మీఱుచు నెగుభుజం♦ములునుగట్టి, బలిమియా పుంగములతోడ♦నమరుచుల్లి
రంపుటాఁబోతులును బోలెఁ ♦ దెంపుమీఱు, జెల్లుచును దెంచు రాన్నృపు♦సేవకాళి.

పరమయోగివిలాసము, ఆ 3 పద్య 48.

—♦ మాస్టీసు. ♦—

సీ. తలపాగపారమీఁదఁ ♦ జెలఁగెడు వాయిదార్చన సల్పినట్టిదా♦నవపుఁబూవు
నెడముచే గొలునును ♦ దోడపుఁగత్తియుఁ బూల, బిరువొందు కుడికేలఁ♦బెద్దకత్తి
వట్టితోఁ జెక్కుని♦ద్దావంకి కనుమపూ, వన్నియదుప్పటి ♦ వల్లెవాటు
పజములు విరులచేఁ ♦ బూజించు బోడిక, ల్కురునైన ముందటి♦బిరుదుడవిణ
గీ. దండసాంవీరతలగుండు ♦ గండసునుముఁ, బద్యము పఠించుజీతంబు♦బంట్లుఁజూడ
మాగికొను పౌరజనులగుం♦పులు జెలంగ, నతఁడు వొరకొల్వుచేసి నే♦హామునకరుగు.

శుకసప్తతి, ఆ 3.

—♦ రాజసేవకులు. ♦—

చ. అలసుతరాఘువోగ్రకలి♦యంబున నైజపు ధర్మపద్ధతిన్
నిలిచి పవిత్రత న్వదలి♦ నిశ్చలబుద్ధిఁ బరోపకారులై
చెలిమి బహుప్రజావనము ♦ సేయుటయందు నె బద్ధదీక్షులై
కొలుతురు వీరు రాజుల స♦ముంరితసౌఖ్యనిరాసభావులై. 2233
సీ. అపకలంకైనసం♦ధ్యావిధి వీరికి, లేశమాత్రంబైన ♦ లేదు మిగుల
నమ్యాతసంగంబు♦నైనలేదు కలంబు, స్వస్వకాలమునందు ♦ సవననియమ
ములు నొనర్పుటలేదు ♦ తలఁపనొకప్పుడు, వేదాధ్యయనచింత ♦ లేదు చూడ
సన్నపానాదులు ♦ నాఁకటిసమయాన, నవకాశమే చాల ♦ దాహరింప
గీ. నిలిచి సుఖనిద్రఁ గావింప ♦ నిమిషమైన, సమయమేకల్గకుండునే♦సమయమునను
ఇష్టులనుజూచి భాషించు♦టేలుపడదు, మహీపతులసేవఁగావించు♦మానవులకు.

విశ్వగుణాదర్శము, తి. బుక్క. చిన. తా.

—♦ రెడ్డి. ♦—

సీ. కవిమ్రపచ్చడమును ♦ గంటీలపోఁగులు, మొలఁజీటికమ్మలు ♦ ముదుగువల్లె
నిండుచల్వరుమాలు♦రెండొంకటుంగరం, బులుఁజుక్క బొట్టుసాం♦పొలయ మెడను

గండంపుననుఁబూఁత ♦ కర్ణయుగంబున, నేర్పుగాఁ బెట్టుఁగ ♦ న్నేమపూలు
కత్తెరగండంబు ♦ గజ్జెలు వంకెలు, నానించుజిగిపక ♦ లానెలిత్తి
గీ. పాపములఁ గిత్తాకిత్తాలి ♦ పలుకు మెట్టు, గమ్మపస్తాలు కేసట్టు ♦ నేల యమక
నెత్తిక్రియరాశి వాకిటఁ ♦ జేర్చి నిలిచి, వాకిలి పడల్పు ముసుఁగ ♦ [illegible]

హంసవింశతి, ఆ 3 పద్య 90.

—♦ దరిద్రుఁడు. ♦—

సీ. చేయప్పులనుచని ♦ చ్చినవారు కటువుగా, నదుగ నుంకించి నో ♦ రాడకుండగ
నెవ్వరైనచుట్టాల ♦ మనుచు వచ్చినవారు, బడలిక వేరఁ బె ♦ ట్టినయి ఘటిగ
నాయవారంబున ♦ కనుచుఁ జేరినవారు, పరిహాసింపక మున్నె ♦ తిరిగిపోవ
నెక్కటిజోగంపు ♦ నేతెంచువారు మా, బాడిమాపక వేగ ♦ ముపలి కేగ
గీ. శిశువు లెల్లను గలవాని ♦ చిన్నవాండ్రు, తినెడిచిఱుతిండిగని యడి ♦ లేము [illegible]
గిజుపోరుటకెన్నఁ జెల్ల ♦ గిల్లఁ [illegible] కాఁ ♦ పురము సేయు.

శుకసప్తతి, ఆ 3.

—♦ దాసరి. ♦—

సీ. చేమాకుతాళము ♦ ల్చెలగ కొండుల కేతు, లుంచి యందఱ వెక్కి ♦ రించుకొనుచుఁ
బజ్జఘూపమున దీ ♦ పపుఁగోలరాజహస్తము సాఁచి జేగంట ♦ చఱచికొనుచుఁ
దలమోరగిలఁ గుర్రంకి ♦ తప్పెటతికి వ్రాయించి [illegible] సా ♦ ధించుకొనుచుఁ
దివవడిపాను ♦ కెరసిగంటలు మ్రోయ, బోడచప్పరముల ♦ వాడికొనుచుఁ
గీ. క్రొవ్వఁగూర్చుండిబొంతలు ♦ చెవ్రాలఁ బఱచి, ముదురు బెండలకోరఁగా ♦ ముసుఁగుఁ జెర్చి
పట్టెదండలు మెడవయించి ♦ పాడుకొనుచు, నలరు దాసరి [illegible] ♦ మూర్ఖమున.

చంద్రభానుచరిత్రము, ఆ 5 పద్య 45.

—♦ చెడ్డపుత్త్రుఁడు. ♦—

సీ. గుడిమీఁదఁ బడునావి ♦ కడిలోని చెడు గీఁగె, పుణ్యనదీతీర్థ ♦ మునను మొసలి
కంటిలోఁ గొంటెపెంట్రు ♦ కయు రచ్చమఱ్ఱిని, బ్రహ్మరాక్షసి కాపు ♦ రమ్ము సేయు
భవనసీమను దాఁచు ♦ పాము కల్పకుజంబు, కడ గచ్చపొదపాల ♦ [illegible]
వనమునఁ జిచ్చు ది ♦ వ్యౌషధికిఁ బుప్పి, బ్రతుకు బాలెడు వింటఁ ♦ బరశురాము
గీ. హస్తమునకాననగు ర్త్రిడ్డ ప ♦ స్యమున మల్లె, జీవితతికి రోగంబు ♦ చెఱకు వెన్ను
మణికి దోషంబునట్లు పునందు ♦ మాద్దవంబు, పుట్టు చండాలుఁబుట్టెను ♦ పుత్త్రుఁడొకఁడు.

గీ. వాఁడు నానాఁటి కభివృద్ధి♦వఱలఁ జెడి కలఁగి, కాకలను దేఱి గడిమీఱి♦గట్టిపాఱి
రాలుఁ గాయతనాన బే♦రజజు దారి, నాఁటి తేఱియుఁ బలుగుంట♦మారి యయ్యె.

మ. గుణమా సున్న వివేకమా నహి మనో♦గ్రాహకత్వమా లేదు భా
షణమా కల్ల విచారమా రసవి వం♦శాచారమా నాస్తి మా
ర్గణముఖ్యావనశీలమా శశక శృం♦గప్రాయ మాప్తాది తో
షణమా దబ్బర సత్యమా హుళి గ♦ణించన్ వానికద్రిస్తనీ. 2340

సీసమాలిక. ఆకతాయబికారి♦యడిబండగుండడుఁ, జొండికట్టెగులాము♦జొప్పగొప్ప
పోతెవాఁ డగచాట్ల♦పోఁతు దుర్మార్గుండు, పడిసేటు నగరాను♦పంద లండి
కొయ్యదిమ్మ ఖరాబు♦కూళ బందెలమారి, ముండటెపాపాల♦ముద్ద ధగిడి
పోగు దూబరదిండి ♦ పోచవాఁ డపలక్షణము లాడుగోల ♦ వ్రాత్యుఁడు బజారి
పలువిత్తు పలుగాకి ♦ ప్రాడ్వాకుఁ డుచ్ఛిష్ట, మొండునుద్దులమారి♦యులిపికట్టె
పాపిష్ఠి బజగేడి ♦ పంచమహాపాతకియు వ్యతీపాత పో♦కిళ్ళమారి
దరిబేసి చెడుగొట్టు ♦ బెరికి దగాకోరు, విషపాలవిత్తు చి♦ల్లివచము దగులు
బాజి హరాంకోరు ♦ వ్రాజప్రక్కలముచ్చు, చీవాట్లమారి ప్రా♦చీనవిత్తు
మూసినమురికి ని♦ర్మోహి స్వామిద్రోహి, దుష్టరోఁతలమారి ♦ దోసకారి
బడిమికూళ్ళకుమిత్తి ♦ పడిసె యెంగిలికాయ, బడుపుగూడెసగొట్టు ♦ పాడెగట్టు
గుండెకుళ్ళిడము తా♦కట్లమారియభాసి, కడుపేరిత నడకేస్తు ♦ గలపడింపు
దూబదర్శన మూఁడుతోకగుక్కన గుల్ల, గుత్తాల గోవాడె ♦ కొరుకు బల్లి

గీ. కొంటె కసమాళమును దూబ ♦ కొంపచెఱుపు, చేడిగేరియ చెరపన♦చేటరోసు
బడియ దుర్బీజమును భ్రష్టు♦మడియు చేట, పెయ్యకల్మచ్చు చెడుగుసా♦పెనలమారి.

క. అనుచుఁ జొగుగిరుగువారుం, డనవారుం గానివారు ♦ తక్కినవారున్
దనుఁ దిట్టఁ జేయు దుడుకులు, మనమున లజ్జింపకతఁడు ♦ మతియున్మతియున్.

లని యతి మందభాగ్యుల కి◆లాస్థలియందున జన్మమేటికిన్. 3119

క. తనయులఁ గుణ వంతులఁ గాంచని మానవపతుల సకల ◆ సంపద లెన్నన్
వనమునఁ గాచిన వెన్నెల, కెనగా వృథ యగును సుమ్మి ◆ యిందు నిభాస్యా.

రాఘవపాండవయాదవీయము, ఆ 1.

క. ధాత్రిం బుట్టిమ్మెన్నవర, కాత్త్రియత యనవె శ్రుతులు ◆ గణ్యచరిత్రుం
బుత్త్రుం గనక నరుండు జగత్త్రితయము గెలిచె నేని ◆ గతి గనఁ గలఁడే. 3121

సుదక్షిణాపరిణయము, ఆ 2 పద్య 40.

చ. లడబడతొక్కుఁ బల్కు లమృ◆తంబులు చిందఁగఁ దప్పటప్పు చి
ట్టడుగులు నందియ ల్మొరయ ◆ నాదల నిష్టపురావిరేక ము
ట్టిడుకొన నాడు బాలకుల ◆ నెత్తు కృతార్థుల పుణ్య మెట్టిదో
కొడుకులు లేని వానిబ్రదు◆కున్ బ్రదుకే పరికించి చూచినన్. 3122

చ. జననిమృదూరుపీఠి దిగ◆జారి తనుంగని బారచాపుచున్
దనయుఁడు రాఁగఁ గ్రక్కున ని◆ధానము వచ్చెను దండ్రి వచ్చె న
క్కని యపరంజి వచ్చె నను◆గాచినయయ్యలు వచ్చినారు మో
హనపు మురారి వచ్చెనని ◆ యక్కునఁ జేర్పని జన్మ మేటికిన్. 3123

సీ. తరియింప నేర్చునే ◆ నిరయకూపానలా,వరణ వృథాతాప◆భర పయోధి
కడతేర నేర్చునే ◆ వడలిపోనిపిత్ర్యాణ, గాఢాయసోమశృం◆ఖలచయంబు

శ్రేయఃజాలునె నిర♦పాయ జన్మాంతధి, క్రమసమార్జిత ఘోర♦కలుషరాశి
యనుభవించునె యిలో♦కన తపస్కుల, మానంద సౌఖ్యాది♦సాముభవము(?)
గీ. కటకటా పుత్త్రహీనుఁ డే♦కరణిఁ గాంచు,నుభయలోకసుఖంబు లెం♦దున్న నేమి
వ్యర్థజీవనుఁ డేలెక్క♦వాఁడుఁగాఁడు, తగుని యనపత్యవదన సం♦దర్శనంబు.
శా. కేలం దమ్ముల బాలుఁ డాసరిపిలున్ ♦ గీలించి బాలామణుల్
డోలాకల్యఁ గుమారకున్నిడిపి లా♦లో లాలి లాలమ్మ లా
లీ లాలీ యని జోలపాడఁ జెవు లా♦లింపంగ నే పుణ్యముల్
చాలా చేసిరొకో నృపాలకులు స♦త్సంతాన భాగ్యాఢ్యులై. 3125
సీ. ముద్దులతనయుండు ♦ ముంగటఁ నాడంగ, వలుకఁజే స్పృహములు♦గల ఫలంబుఁ
జెవులలో జోలలు ♦ జిలుకుకుమారుని, గమటగా కన్నులు♦గల ఫలంబు
పట్టి నాగారాపు♦పట్టి యనుచునెత్తఁ, గాంచునె నెమ్మేను♦గల ఫలంబు
మాటికి నవ్యక్త♦మధురోక్తముల నుతుల్, పలుకుట వీనులు♦గల ఫలంబు
గీ. సుతవిహీనుని సామ్రాజ్య♦సుఖము లేల. కామినీమణు లేల భో♦గంబు లేల
చింతసేయుట గతజల♦సేతుబంధ,నంబు చందంబు చరమకా♦లంబు నందు. 3126
శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 7.
క. తనయవిహీనుఁడు పుణ్యం,బున నధికుండైన లోక♦పూజితుఁ డైనన్
జను నంతకుని పురంబున,కును బంధనమేతుఁ దగుచుఁ ♦ గోరిక లెడలన్. 3127
మత్స్యపురాణము, ఆ 5 పద్య 125.
సీ. జ్ఞానోదయంబుఁ గాం♦చనిసదాచారంబు, వైరాగ్యమొదవని ♦ భక్తిరసము
సుకవిత్వమబ్బని ♦ సకలకలాప్రౌఢి, రక్తిమంగననితో ♦ రంపుఁబాట
పరమార్థమెఱుఁగని ♦ పాండిత్యకలనంబు, భోగమూనవిమలో♦ద్యోగలీల
పాడిపోఁడిమి లేని ♦ వ్యవసాయగరిమంబు, రంజనం బలరని ♦ రాజనీతి
గీ. వినయమొనరనిసద్గుణ ♦ విలసనంబు, విద్య నేరనిధారుణీ ♦ విభుని పెంపు
జగతిసంతతి లేనట్టి ♦ జనులకలిమి, యొలమి వెలయింపఁ జాలునే ♦ నృపవరేణ్య.
నయనోల్లాసము, ఆ 1 పద్య 60.

—♦ పుత్త్రిసంతానము. ♦—

క. అనుదినసంతోషణములు, జనితశ్రిమతాపదుఃఖ ♦ సంశోషణముల్
తనయులసంభాషణములు, జనకులకుం గర్ణయుగళి ♦ సద్భూషణముల్. 3128
భాగవతము, స్కం. 7 పద్య 140.

సీ. కాంతా కుచద్వయీ ♦ కాఠిన్య సంపద, వెలితి యయ్యెను వేడ్క ♦ విస్తరిల్లి
తనుతాంగి యవలగ్న ♦ తనుతావిలాసంబు, కొదవయయ్యె మదంబు ♦ కొనలుసాగఁ
గలకంఠకంఠి చెక్కుల నిండు తేటలు, గలుచ నయ్యెను కుతూ ♦ హల మొసంగు
మృగనేత్రి యవాలత ♦ జిగిదీసాగను తక్కువయయ్యెఁ బ్రదపుంబు ♦ కొమరుమిగులు
గీ. యావనోన్మాద జనిత చే ♦ ష్టా వికార, కలిత లలితవతీరతి ♦ కౌశలంబు (తము.
పెంపుపెట్టఁగియొఘటియించు ♦ నింపుమిగులఁ, బురుషునకుఁబుత్త్రిలాభంబె ♦ పరమహి
కవిరాజమనోరంజనము, ఆ 2.

సీ. సిద్ధాంజనము వేలె ♦ సిద్ధింప వలయునే, పుత్త్రుండు గల్గిన ♦ భూవరేణ్య
సుర మహీజము వేలె ♦ దొరకంగ వలయునే, తనయుండు గల్గిన ♦ మనుజనాథ
యమర రత్నము వేలె ♦ సమకూఱ వలయునే, తనయుండు గల్గిన ♦ ధారుణీశ
దైవ ధేనువు వేలె ♦ దక్కంగ వలయునే, సూనుండు గల్గిన ♦ మానవేంద్ర
గీ. సుతుఁడుగల్గినఁబరలోక ♦ సుఖముఁగాంచు, నాత్మజుఁడుగల్గగులమెల్ల ♦ నతిశయిల్లుఁ
గొడుకుగల్గినఋణశుద్ధిఁ ♦ బడయవచ్చుఁ, బరమసుఖకారణముతనూ ♦ భవుఁడునువ్వె.
నిరంకుశోపాఖ్యానము, ఆ 1 పద్య 70.

గీ. సుతులు పలు రాచకార్యసం ♦ గతులఁ భోగ, తతులుజేకొన్నసతులువి ♦ ద్యాప్రసంగ
యుతులు దినదిన రంజితో ♦ న్నతు లలర్చు, సుతులులేనట్టివారికి ♦ గతులు గలవె.
సత్యభామాపరిణయము, ఆ 2.

గీ. పుడమిసంసారభూరుహం ♦ బునకుఁ బండుఁ, బ్రకటగార్హస్థ్యధర్మము ♦ నకు ఫలంబుఁ
గులకలశతోయరాశికిఁ ♦ గుముదబాంధ, వోదయంబుగదా యప ♦ త్యోదయంబు.
నయనోల్లాసము, ఆ 1 పద్య 62.

—♦ పతివ్రత. ♦—

క. ఒక్కటిగల దైన మనో, వాక్కాయములందు చెడ్డ ♦ వారల త్రోవల్
ద్రొక్కక తక్కక నొక్కఁడె, దిక్కని దక్కిన నదే ప ♦ తివ్రత తలఁపన్. 3134
రాధామాధవసంవాదము, ఆ 1.

చ. పురుషుని కన్న ముందె మృతిఁ ♦ బొంది ప్రియాగమనంబె కోరుచుం
బరువడిఁ జూచుచుండు మఱి ♦ భర్తయె పోయిన వెంట నేఁగి తాఁ
జిరముగ నాథుఁ జెందును ప ♦ తివ్రత యట్టి వధూశిరోమణిం
గర్మమవమాన రీతిఁ గనఁ ♦ గాఁ జనుచే దురితంబు భూవరా. 3135
శకుంతలాపరిణయము, ష. వేం. ఆ 3.

భార్య.

ద్విపద. పతి లేని గృహ మేల ♦ సౌఖ్యంబు లేల, పతి లేని మగువేల ♦ సంపద లేల
పతియుఁ గల్గినఁ గల్గు ♦ సకలభాగ్యములు, పతియుఁ గల్గిన గల్గు ♦ సకలపుణ్యములు
పతి గల్గినను గల్గు ♦ సత్పుత్త్రనిచయము, పతి గల్గినను గల్గు ♦ సద్గతి తోఁప.

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌర. భాగ. 2.

గీ. భార్యయుండిన వనమైనఁ ♦ బట్టణంబు, పత్ని లేకున్న గృహమైన ♦ బహుళగహన
మగుచుఁ గాన్పించు నరులకు ♦ నంతయేల, నాలు లేకున్నవిధ్వస్తవ ♦ పథమఁదండ్రు.

క. యాగముల నరోగ్యుఁడగు, భోగములకు బాహ్యుఁడౌ నుఁ♦ పుత్త్రోదయతీ
లాగ్యమైనభార్య, రోగము లేకుండ నరుల ♦ కుచితమె చెప్పఁగా.

ఆ. ఎంత దుఃఖమైన ♦ నింటికి వచ్చి యిల్లాలి మోము జూచి♦నప్పుడె తలఁగు
విది రొంతింగి కాదె ♦ ఋషులు వసిష్ఠాదులును సభార్యు లగుచు♦ విమతిఁగనిరి.

క. ఓడలంటఁ గాల్గుపినుకం, గడువుఁడు వేస్నేళ్ళ నీయఁ ♦ గంచము పెట్టన్
బడక యమర్పఁగఁ లేతికి, విడె మీయఁగ భార్య కాక ♦ వేఱొక రగునే.

గీ. తిథుల యందైనమతియన♦త్నిఁ కుడనుచు, బ్రాహ్మణార్థంబుఁ జెప్పరే♦ పాటివారు
నొకతె రూపసిగాకున్న ♦ నోపియున్న, నోయి పెదుమాత్రమునకైన♦ మందమతియు.

శుకసప్తతి, అ 2.

సీ. భుజియించు వేళ నో♦ప్పఁగఁ గల్గి పోలిక, పవళించు వేళ రం♦భా విధంబు
నాలోచనము సేయు♦వేళ మంత్రి విధంబు, పని చేయుచో దాసి♦పగిదిని గుణముల
గుణమున నెన్నంగఁ ♦ గుంభిని పోలిక, ధర్మ మందున నరుం♦ధతి విధంబు
గలకొమ్మ భార్యగా ♦ గలుగుట యుక్తి, మార్గంబు మదికి సం♦మ్మతము వంశ

గీ వృద్ధి కాధార భూతంబు ♦ వృజిన విపిన, తతికి దావాగ్నివైభవం♦బునగుఁ దాన
శోకకలితుంట యాపద♦ల్గొట్టుజెట్టి, శోధనములసమాలంబు ♦ మవ్యనాథ.

శకుంతలాపరిణయము, పి. వేం. అ 3.

గీ. ఎన్ని కడగండ్లు తోడరియు ♦ నెల్లరకును, నన్నిటిని వోలి కాచెడి♦దాలుగాద
యాలుతోఁ గూడియుండెడు ♦ నాతఁడెన్ని, యిక్కటులఁ గుడిచియును దా♦నె
ఱుఁగకుండు.

క. ఆఁగును నెదల దగయుఁకుఁనాఁ, కలియును నగు తతివివాహ♦ కాడే పేగల్
తోఁలఁచును దన పెయ్యనికిం, గలఁగుడు సత్కారణీ జాలిఁ♦గైకొన చేలా.

శుద్ధాంధ్రనిర్వచననైషధము, అ 2 పద్య 12, 13.

భర్త.

ద్విపద. మదముమఱ గులకాంతలు మదిం గోరి, ఒగ్గుకుపతివ్రతాత్వంబులు మొ
ఒతిలేని రాజ్యసంపద యది యేల, పతిలేని మతు లేల బంధువు లేల
పతిలేని హితు లేల భాగ్యంబు లేల, మతిం దలపోయ నీవగాన వేశ్యపుడు
నాకుమ్మనిలుకడ నాతోడు నీడ, నాకన్నపెన్నిధి నా నోము ఫలము
నా మేలు కట్టెకాండు నా పట్టంగొమ్మ, నా మెచ్చువలరాజు నన్నేలు రాజు.

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 1.

శా. వాలుంగంటికి నింటియాతండు మనోవాంఛాప్రదానక్రియా
శీలుండు నిలువేల్పు ప్రియుండె పాప్రిస్తు పాప్రురుల
కాలంకారము కాంతకున్ మగండు సంతానదసంపాదియుం
జేలా జేయును జెప్ప నేటి తరుణ ప్రాణేశుండె తన్వంగికిన్.

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ 3 పద్య 184.

సీ. వనితకు నిష్టదైవము జీవితేశుండు, భామకు ముంగొంగు పసిడి భర్త
సుదతికి నలువేని చుట్టంబు పెనిమిటి, తరుణికిం బ్రాణమిత్త్రంబు ధవుండు
వనజలోచనకుం బెట్టనికోట దయితుండు, నాతికి నక లక్ష్మి దార ప్రియుండు
కాంతకు మానరక్షకుండింటియాతండు, సతికి నాయడి లేని హితుండు మగండు
గీ. కంబుకంఠికి నిక్కళ్యాణ గాంధి ధవ, వల్లికకు నాలవాలంబు వల్లభుండు
పల్లవోష్ఠికి సౌభాగ్యభాగ్యలక్ష్మి, గలుగ మొనరించు శ్రేలు యీపుడయు మగండు.

శకుంతలాపరిణయము, పి. వీ. ఆ 4.

సీ. కులహీనుండైన సంకోలసంభవుండైనం, బతి యిష్టదైవంబు భామినులకు
జడుండైన సకలశాస్త్రజ్ఞాననిధియైన, నాత్మనాథుండు సేవ్యుండంగనలకు
సముండైనం డైన పాపసాధకుండైన, ధవుండు పూజ్యుండు పద్మాననలకు
వత్యాకించుండైన సవినీకాంచుండైనం, గాంతుండీశ్వరుండు సీమంతినులకు
గీ. కామినీవిందనకల్పతరువుండైనం, గీర్తిరుమనోజాకమూర్తి యైన
వనలపాక్షికి జనరాస్త్రయుండినట్టి, యతఁడె రెండవ తండ్రి ఋగ్వేదతంతు.

సీమంతినీకళ్యాణము, ఆ 2.

మ. అతిమార్గస్థ నితాంతచిత్తుం బతిదుర్వ్యాపారపారంగతుం
[illegible] కెదొ పతిచే గాఢేకసంపీడితుం

దతిప్పష్టం బరిగోకశాలి గాలితోపాయుతాకాయుఁ ద్రిపక్ష భూప
తెలంటెక్ మరి యొందు తెల్పు గలఁడే పంతేడబతాన్రిక్.

నవనాథచరితము, ఆ 3 పద్య 48.

సంపతులు.

క. సొంపలరఁ బరిమైద దైనమ, సంపద్ దైవ గతిక్రూరపేఁగు దెఁగుం
గలయది సంపదకుఁ దెలిక్, దలఁపఁ బవనం బగుట జన్మవాసన చేతన్.

మనుచరిత్రము, ఆ 6 పద్య 38

గీ. తలఁపు లొక్కటిగాఁగ దంపతులు పలుకు, చేరి యిరువురి తలఁపులు గలసి వెలసి
భువిని శ్రీ రోదసి నాయందు నునచు తెలియు దంపతులకే నట్టి కేతపమతికము.

శారంగధరచరిత్రము, ఆ 2 పద్య 185.

అనురూపదాంపత్యము.

సీ. సగరుఁ గేశినితోడ సౌదామనియుఁ బతితోఁ, గలిసి పరిమ్లానవతిచరితంబై
నిను నుదర్చులక్షణాంగి నింద్రుని కుచి మాడ్కిఁ, జంద్రుఁడు రోహిణితోడనె వర్తిల్లెను
సావిత్రి సత్యవంతునంతు సుకన్యక, యహల్యలు కలసియుండిరి పోల్కి
సువలు శ్రీమతి రేలఁగుంభసంభవుని లో, పాముద్రి కైవడి భక్తి తోడ

గీ. రఘుకులాబ్ధిరాకాచంద్రుఁ డారామచంద్రుఁ, గొలిచియే నుసన్మార్గమునం జెలఁగుచుండె
నా నిరీక్షించు నెయ్యపి హీనుఁడైన, నెట్టివాఁడైనఁగాని నా కెట్టు లెన్న.

భాస్కరరామాయణము, సుంద. పద్య [illegible]

పతిభక్తి.

సీ. కనకశైలంబు తలయందు గాఁగ యుంచి, చిదిపిర తేరఁ బోయుచు వెలుఁగు గాదె
యుపాకరము లిచ్చు పతిభక్తి సడలియుతి, యొండు ధనువు వీఁగుఁ గాని ఎందజనులు.

రుక్మాంగదచరిత్రము, ఆ 4 పద్య 87.

ద్విపద. పతిభక్తి సతులకుఁ బరమశీలంబు, పతిభక్తి సతులకు భాగ్యమౌఁ గాంబు
పతిభక్తి సతులకుఁ బరమభూషణము, పతిభక్తి సతులకు భాగ్యశోభనము

పతిభక్తి సతులకు భయనివారణము, పతిభక్తి నిఖిలశో♦భనకారణంబు
పతిభక్తి నాతికిఁ ♦ బడయంగరాని, యతులితపుణ్యంబు♦లిచ్చుచుండుఁ గలత్ర.
హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. భాగ 1.

క. పతిభక్తిగలుగుసతికిన్, వ్రతములతో గొదవ యేల ♦ వఱలు సుకృతముల్
పతిభక్తిలేని చెనఁటికి, వ్రతములు తను జేయు టొక్క ♦ వ్యభిచారమునన్.
శుకసప్తతి, ఆ 1.

భర్తృసేవ.

సీ. ఆభోగభోగపు♦ష్పారామమధుమాస, మధికవ్యథాసాగ♦రౌర్వవహ్ని
వ్యాధియానరాగ♦క్షీణఘనాఘనలక్ష్మి, దారిద్ర్యపిటకకు♦ఠారధార
సకలసంపల్లతా ♦ వికరాలవాలంబు, శంకాకళంకభు♦జంగనకులి
బహుశుభచరిత్రకార్య♦పద్మవనీహేళి, సంతాపకరటికే♦సరికిశోర
గీ. మభిమతార్థాంకురసుధార♦సాభిషేచనము విపద్భారతిమిరసం♦తానభాను
మండలము భర్తృసంసేవ ♦ మానవతికి, మదియదియ కోరఁదగునమ్మ♦యుదితభక్తి
క. లలితగుణవృత్తి నిర్మల, తలరంజితతరుణియాత్మ♦ధవపదసేవా
కలనఁ దొలంగక యున్నఁ, దలకొనఁ దగు పారతంత్ర ♦ తరళతముఁ బోలెన్.
ఉ. తేజినబుద్ధికర్మ యువ♦తీమణి భర్తృహితంబుగాఁ దగన్
వేళ్లోక కార్యచింత మదిఁ♦ బెట్టక బంధుసహృజ్జనావళి
స్మృతిననుప్రియుఁ బోచుచు స♦నిందితసద్గుణరత్నరాశియై
భూతలమందు పట్టు నాకపురి♦మక్షిగ భోగము లుత్సుకంబునన్. 3159
గీ. చాన యాబాల్యపాతివ్ర♦త మదమాది, సుగుణలకల కుపఘ్నమై ♦ జగమువొగడ
భర్తఁ బాయక తద్భక్తిఁ ♦ బరఁగె నేని, సాధ్వియనియంద్రుఁ దానిస♦జ్జనులు మిగుల.
శకుంతలాపరిణయ, పి. వీ. ఆ 3 పద్య 135–138.

సీ. కుసుమకోమలులకు ♦ గుజ్జుమామిడిపండు, ప్రాణనాయకుపాద♦పద్మసేవ
శాతోదరుల కశ♦చేతిమాణిక్యంబు, ప్రాణనాయకుపాద♦పద్మసేవ
కీరవాణులకు మూఁ♦గిటి పెన్నిధానంబు, ప్రాణనాయకుపాద♦పద్మసేవ
కుటిలకుంతలలకుఁ ♦ గొంగుబంగారంబు, ప్రాణనాయకుపాద♦పద్మసేవ
గీ. వలవ దే నోములును నో♦మ వనరుహాక్షు,లకు మనోరథఫలకమ♦లంబు గొప్పుడు
మదముతోడ భజించిన ♦ నదియె చాలుఁ, దలఁచి చూచిన సఖి మతా♦ర్థంబు లొసఁగ
హరిశ్చంద్రోపాఖ్యానము, రంక. ఆ 4 పద్య 174.

పతివియోగిని

ద్విపద. బలవంతమనుకడ్డి ♦ పాసినసుఁ బోవ, పలుచని చెంబున ♦ ధరసఘనసక
భాగంబు హారంబు ♦ భాసురగంధ, సారంబు బనాటి ♦ సారకాసార
తీరంబు దూరంబు ♦ తెలిసిస్థానప,కీరంబు కీర్ణిబు ♦ శ్వరముల,
వాసంబు ఖేదంబు ♦ వసనచంద్రకాంత, వేసులు సాదులు ♦ సౌదితోద్యాన
చూతంబు భూతంబు ♦ సురభికస్తూరి, పూఁతలు రోఁతలు ♦ పూర్ణచంద్రికల
మెఱపులు వెఱపులు ♦ మెత్తనిమాది, పఱుపులు ముఱుపులు ♦ పరిధృతపఙ్క్తి
కూఁతలు ఘాతలు ♦ గోదముతుమ్మెదల, మోఁతలు వ్రేఁతలు ♦ మోహనరాగంబు
మురువులుపరువులు ♦ మోహంపుఁజిలుకల,సరసముల్ విరసముల్ ♦ చందనానిలపు
మెలఁకువ యలఁకువ ♦ మేల్మిచెంగావి, జిలుగులు సిలుగులు ♦ చిత్రరుచిప్పుష్పు
బొంతలు వింతలు ♦ పూఁబొదరిండ్లు, కప్పింతలు వంతలు ♦ కమనీయసరసి
తీసములు నుసములు ♦ పృథుమకరంద, రసములు విసములు ♦ రమ్యహిమాంబు
పూరంబు గాదు క♦ర్పూరంబుసేదు, వీఱుండు మారుఁడే♦విధమునుగాక. 3162

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. భా 1.

క. సతి కిహపరసౌఖ్యములకుఁ, బతియె నిదానంబు చూడ ♦ పరికింపంగా
పతి నెడఁ బాసి చరించెదు, సతికిన్ వృథగావె సకల ♦ సౌభాగ్యములున్ 3163

ఉ. కోరిక లెల్లఁ జాలనోడఁ ♦ గూర్చు ప్రియుం దెడఁబాసినట్టివం
కేరుహపత్రలోచనకుఁ ♦ గీరము వైరము పోఁ దొంతరయున్
భారము మంచికప్పురపుఁ ♦ బిల్కులు ముల్కులు వచ్చువెచ్చశీతం
గారవనాంతరాళశశి ♦ కాంతపువేదులు సూదు లారయన్. 3164

క. ఓ మునిరాజతనూభవ, పోముని యెడఁ బాసియున్నఁ ♦ బాపం దగునే
యామిని యట్ల తలంపఁగ, భామినియును బ్రాణనాథుఁ ♦ బాసినవేళన్. 3165

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ ౪ పద్య 161, 162.

వితంతువు.

సీ. ఓర్పుమై మప్పిండి ♦ నుపవాస ముండనీ, మగనాలి సరిపోల్పఁ ♦ దగదు విధవ
సద్భక్తి దేవతా ♦ ర్చనము సేయంగనీ, మగనాలి సరిపోల్పఁ ♦ దగదు విధవ
ఆశ నానాదివ్య ♦ దేశముల్ ద్రొక్కనీ, మగనాలి సరిపోల్పఁ ♦ దగదు విధవ
తిరిగి నానాపుణ్య ♦ తీర్థంబు లాడనీ, మగనాలి సరిపోల్పఁ ♦ దగదు విధవ

గీ. నిద్రి మేల్కాంచి రేపాడి♦నియమపరత, నహిమభానుని వీక్షింప♦కటక మున్న
తగదు వీక్షింప నరుసకుఁ♦ దల్లి వదినె, వత్తి గారిని దప్పించి ♦ యన్యపధవ. 3166

ఉ. జీవముతోడఁబాసి యాశు♦చిత్వముఁ బొందినమేను గంధతో
యావభృథాభిషేకము స♦మానపిశుటంబుల నాచరించినన్
బావన మౌనె యట్లు పతిఁ♦బాసి పతంతుత నొందినట్టి రా
జీవదళాయతాక్షి యశు♦చిత్వము వాయదు తే తెలంగులన్ 3167

కాశీఖండము, ఆ 2 పద్య 83, 85.

సీ. ఉపవాసములఁ బడ్డ♦యును గృశింపక మేను,తిండిచేఁ బోషించు♦చుండె నేని
మస్తకాంబరముల ♦ మాటిస్వభావంబు, నందక వన్నెపెట్టె♦రెయ్యేని
దానధర్మముల నష్టింబు చెద్బింపక, కట్టెడిరైకూడ ♦ బెట్టెనేని
తనపుట్టినింట వం♦చనతోడ నిల్వక, యాచుగింప్ల పాలయి ♦ తిరిగెనేని

గీ. సంతసంబున శ్రీహరి♦స్మరణ లేక, కలుకుఁదనమున దుర్భావ♦లఱచె నేని
విధవ పెనిమిటితోఁగూడె♦నవిధవలెక,యూపబాధలఁ బడుఁ గడు♦గుఱుతు లేక.

క. నాలుకయుఁ [illegible] ము, సిలరుచిగొనగ సేని ♦ నెతిచరణంబుల్
శేల పరిమాపవేసిరయు, వాలాయము నది వహించు♦వైధవ్యంబున్. 3169

క. కంతుసుఖకేళిఁ దేలుచి,తంతువుతో నెవ్వఁడో వ♦తఁడు దన పుణ్యం
బంతయుఁ గోల్పడి కూలు ని,రంతరముమ రౌరవాదు♦లగునరకములన్. 3170

జైమినిభారతము, ఆ 3 పద్య 34–36.

సీ. ఆనిశంబు దివ పాంత♦మందు హావిద్యంబు, లేకహారము భుజి♦యింప వలయుఁ
దైలంబు దివ్యవ♦స్త్రంబు గంధద్రవ్య,మంజనంబును జంద♦నాదికములు
శంఖసింధూరభూ♦షణములు వర్జించి, సంతత మర్థి ని♦ష్కామ యగుచు
మలినాంబరము ♦పచ్చి♦వలను గా ధాతాంబ,రముఁ దాల్చి హరిని దీ♦రంబు గాఁగ

గీ. మదిఁ దలంచుచు భక్తిఁ దత్పదసరోజ, పూజ సేయుచుఁ బురుషాని♦బుత్రసముని
గాఁ దలంపుచు విథవాది♦కంబు విడిచి, వృత్తిని వర్తింపఁగాఁ దగు♦విధవకాంత.

కృష్ణజన్మఖండము, ఆ 6.

పతివ్రతలకస్వధర్మములు.

సీ. పరమేశ యామాత ♦ పైశాచి రాక్షసి, యను పేళ్లు గల పత♦త్రాంగనలకు
ప్రతివారతత్వర♦త్వంబు వారికి సెల్లఁ, గల దమరాంగ జ♦శ్రీర్యనిరత
ఘలఘుప్రశాలియించు♦థనధాన్యములుచల,హృదయభోగపరాత్మ♦యార్ష్యగలదు

పైశాచి కోర్కినక్షత్రపుస్త్రీలయందు,నిస్నేహ స్నేహకార్య ♦ విప్రు.. గాదు
గీ. కలహశీల రాక్షసి సయిఁకంగ లేదు, బొంకు పల్కు నెప్పుడు నిద్ర♦నో ప్రపిక
లజ్జ యుండదు నాథుకు♦లంబువారి, దురిత మొందించి పోదుర ♦ నరకమునకు.
ఆ. ఎఱుక గలిగి పిదప ♦ నేనియుఁ బతిభక్తి, గలిగి ధర్మమార్గ ♦ జరిపి కాంతి
గలిగియున్న మున్ను♦గలపాపములు కాల్చి,పురుషునో పదిపికిఁ ♦ గాంచుచుండ్రి.
ఆ. అట్లుఁగాక పతుల ♦ యందు తిమనసమయుంబు,నందుఁ జింత పల్కు ♦ ... చున్నదాన
నేని లేని సుగతి♦సిద్ధిఁ బొం పతిసహా,యంబు గాఁగ నన్ని♦రిం... 3174
క. ద్విజభామినికి సధర్మము, ప్రీజఁ గాంచినపిదప సత్య♦నుని ...
ద్విజతయుఁ బతిభక్తియు మై,త్ర్యజించి యనుమరణ ... యతి♦ ... ముకోరా.
అను, ఆ 5 పద్య 299-302.

స్త్రీధర్మములు

క. ఎట్టి సాధ్వులకును ♦ బాత్రీనయింఫ్లను, ... ల మునికి ♦ లెస్స తెగదు
పతులకడన యునికి ♦ సతులకు ధర్మంబు, సతుల ... ♦ ... తుల చూపె.
క. పతిహీన లయినభామిను, లతిఘనవతు లయ్యుఁ గుల♦లయ్యును ననలం
కృత లయ్యెదు మాంగల్యర,హిత లగ్రదుఁ గృ... ♦ ... ముదలుగాన్.
భా... ము, ... పద్య 65, 228.
సీ. ఇదియాదిగా సతు♦లెన్నండుఁ బరపురు,... గాఁ ... ♦పన్యపురుష
సంగమంబునఁ జేసి ♦ సకలపాలకములు, ... ♦లయినసతుల
కిట్టిమర్యాద ♦ యిమ్మమష్యుల ..., ... లోక... ♦ ... గాఁగ
వని ధర్మ్య మైనమ♦ర్యాదమానవులకుఁ, దద్దయుఁ నీతిముగా ♦ ధర్మమూర్తి
ఆ. యజ్ఞభవసమానఁ♦డగుశ్వేతకేతుండు, నిలిపె ... ♦ ... జనంబు
నందు లోకపూజ్య♦మై ప్రవర్తిల్లుచు,నుండె శిష్టసంప్ర♦యుక్తిఁ జేసి. 3178
క. పురుషులచే ధర్మస్థితిఁ, బరిగ్రహింపంగఁ బడిన♦భార్యలకు నిరం
తరము నిజపురుషభక్తియుఁ, బరపురుషవిసర్జనంబు ♦ ... మయ్యెన్. 3179
గీ. భర్తచేత నియోగింపఁ♦బడక సతికి, సెద్దియును జేయఁగాఁదగ ♦ దద్దయైన
భర్తచేత నియోగింపఁ♦బడినదానిఁ, జేయ కునిక దోషం బని♦ చెప్పె మనువు.
ఆదిపద్యము, ఆ 5 పద్య 85-88.
ఆ. పురుషుకంటె మున్ను♦పరలోక మేఁగిన, సతియ నోఁచినదియు ♦ సతులలోనఁ
బతిపహీనయైనఁ ♦ బరమపతివ్రత,యయ్యు, జగముచేతఁ ♦ బ్రయ్యఁ బడదె.

క. పతిహితము గానిధర్మము, సతికి నడపుట దప్పు దింక ♦ నైనను బతికిన్
హితములగువానిఁ జేసిన, సతి నిలయము దివినిఁ జనిరో ♦ సజ్జనువరలన్.

క. లలన యిలువాడి నాథుఁడు, వలచినచవివంటకములు ♦ వండి యిడి తనుం
గలయఁ దలంచిన మెయికోని. రెలమిం గయినేని హృదయ ♦ మీ వలయు శివా.

గీ. పనులయెడ మాట పలుకక ♦ యనవధానుఁ, డైనపతిఁ దలపించి ధ ♦ ర్మార్థకలిత
కృతులు నడపుచు సవతి గ ♦ ల్గినను బోరి,వంబు లే కొక్కటై యుండి ♦ దగవు సతికి.

క. సవతాలికిఁ బతి వలచిన, నవ్వఁ గాకని యానియిచ్చ ♦ కను హాపము గాఁ
దివిరి నడచుసతి దైవము, శివ యది దగు నెల్లజనము ♦ చే మెచ్చుకొనన్. 3202

క. తనచేతికి నిచ్చినవ,స్తునికాయము నిల్పిరుష్టన ♦ నొప్పఁగ మగఁడుం
గొన వచ్చి భార్య పతి దె,మ్మనినప్పుడ యిచ్చు టొప్పు ♦ నకపటవృత్తిన్. 3203

క. పతి దనకు నేమి యిచ్చిన, సతిముదిమునఁ బొంది వలయు ♦ నాత్మజుఁ డైనన్
మతిఁ గొంకక యేకాంత,స్థితి నేకాసనత నుక్కి ♦ స్త్రీ క్రమమిడరున్. 3204

క. ధని యధనుఁడు రూపసి యో,గ్యనివాఁ డపవేకి మూఢ ♦ భావుఁ డరోగుం
డనుగతరోగుఁ డనక యుం,డిన పతిఁ బాటింప వలయుఁ ♦ గామధ్వంసీ. 3205

క. బలి భిక్షము గడపక వ,న్నలయును దేవపితృపూజ ♦ నంబుల కాలం
బులఁ బతి శుభ మందుటఁ ని,త్యలంబు గాఁ గోరు టొప్పి ♦ దము సతికి శివా.

క. గతి పతియు చువ్వ భార్యకు, నతనిఁ గడచినట్టిసత్ప ♦ రాయణము గృపా
యుత కలదే కావునఁ దా,నతనికి భర్త యగు టిచ్చు ♦ నఖిలశుభంబుల్. 3207

ఆను. ఆ 5 పద్య 285–297.

తే. ఒక్కమన్ననతో మన్న ♦ నొల్లకున్నఁ,గరము నెయ్యుఁడై యున్నను ♦ గాకయున్న
మగఁడుపిప్రియతముఁడనియుండు ♦ మానవతికి, నెల్లలోకసుఖంబులు ♦ నెదురువచ్చు.

క. నడవడి యొప్పక యుండినఁ,గడు నిర్ధనుఁ డయిన పతియె ♦ గతియును విను మె
క్కుడు బంధుండుఁ బ్రియుఁడుం,బడఁతులకుం బరమగురుఁడుఁ ♦ బరదేవతయున్.

తే. ఇంతిశీలదోషంబుల ♦ నిట్టి పతికి, నతివ లెవ్వరు ప్రతికూల ♦ లయి చరింతు
రమ్మహాపాపవతులు దు ♦ ర్గ్యశము నొంది, కూలి కాంతు రధోలోక ♦ ఘోరగతుల.

క. పతిపరిచర్యాపరిణత, గతి లోకము మేలుకీడు ♦ గనియుండుపతి
ప్రతలు వినుఁ బోని గుణవతు,లతులితసుఖకీర్తు లెందు ♦ నందుదు రబలా. 3211

ఉ. నావుడు బల్కికిం బతియ ♦ వమ్మిత్రనబంధుఁడు నిష్టదైవముం
గా వివరించి పజ్జనని ♦ గారవ మారఁగ మున్ను పిల్చె నా

కీ॥ ఘ మత్తగారుఁ గృప•యేర్పడ జానకి యిచ్చి రిష్టవి
చేకని ధన్యనైతి నిల•సిల్లె మనంబు మహాతపస్వినీ. 3212

ఉ. సత్యము లైన జన్మములు నూఱును వేయు: సేసినం దప
స్సత్యశమక్షమాదిగుణ•సంపదతోడ వ్రతైకధాములై
నిత్యసమాధియోగమున • నిల్చిన సేరికిఁ గాంచఁజచ్చునే
పత్యనుకూలలైనకుల•పాలిక లందెడు పుణ్యలోకముల్. 3213

చ. పతియెడ సెందు లేక కుల•భావము తా రతిఁ బెట్టెఁ దైన స
న్మతిఁ జరియించు టొప్పు పని•నం గమనీయచరిత్రుఁడుం గృపా
న్వితుఁడు జితేంద్రియుండు నతి•నిర్మలధర్మయుతుండు సూనృతో
ర్జితుఁడును రాముఁ డీరఘువ•రేణ్యుని నెగతిఁ గొల్చు టొప్పదే. 3214

క. విను కౌసల్యకుఁ దక్కన, జనముల కతిభక్తి నొక్క • సరియై సడమం
జనపతి యొకపరి మెట్టిన, వనజాక్షులఁ దక్కనొక్క • వదువునఁ జూచున్.

క. గుణవతి సావిత్రియును,త్ప్రియుతయరుంధతియు ధర్మ•పరిణత యారో
హిణియుఁ గనుట పతిశుశ్రూ,షణమునన కదా పదా య•శస్స్వాస్థ్యంబుల్.

భాస్కరరామాయణము. అయోధ్య, 291–300.

మ. తప వన్నన్ ధన మన్నఁ బుణ్య మనినన్ • గోత్రోదయం బన్న జే
వర యన్నన్ మన మన్నఁ దుష్టి యనినన్ • వాత్సల్య మన్న న్నికే
శ్వరుఁ డన్నం బరమోపకార మనినన్ • స్వర్గంబు నన్నం దలో
దరి నీకున్ నిషధాధినాథుఁడె సుమీ • తథ్యంబుగాఁ జెప్పితిన్. 3217

సీ. పాటించి కొలువుము • భవనదైవంబుల, సవతులఁ గొనియాడు • సఖులఁ బోలె
నారాధనము సేయు • మత్తమామల కెప్డు, పరిజనంబులమీఁదఁ • గరుణ గలిగి
యలుగకు కోపించి•నపుడు నాథునితోడ, మదిలోన నుబ్బకు • మన్ననలకుఁ
దోఁడికోడండ్రతోఁ•గూడి యాడి చరింపు, దాసీజనముఁ బ్రోవు • తల్లికరణి

గీ. బ్రాహ్మణులయందు గురులందు • బంధులందు, భక్తివిశ్వాససౌహార్ద•పరత నెఱపు
భవ్యపతిదేవతాచార • పరమపుణ్య, ధర్మ మేమర కుండుమీ•తల్లి కాన. 3218

శృంగారనైషధము. ఆ 7 పద్య 8, 9.

సీ. ప్రాణేశుఁ డారగిం•పక భుజింపవు భర్త, నిద్రింపకయమున్న•నిద్ర వోవు
నాథుండు మేలుకొ•నకమున్న మేల్కాంతు. వైసేయ కెన్నఁడు • గనయ నధిపు

ధనఁడు బ్రోషితుఁ డైన • తతి వాడియుండుదు, పతికి నెక్కుడు నూఱు • నలుకఁ జేప్ర
పురుషునికి నల్ప • మనక సంతోషించు, మొగ మెత్తి చూప • మగని యెదురఁ

గీ. జెలఁగు మాసిన మూన్నాళ్లు • సిగ్గుతోడఁ, బతికి లోకినమార్గంబుఁ • బరిహరించి
సవిత్రఁ జుదయింప వాలాళ్ల • జలక మాడి, చూడ నెవ్వారిఁ బురుషుని • జూడఁ గాని.

మ. పసపుం గుంకుమ కజ్జలంబు నునుగో • ర్వాసంబు తాంబూలముల్
గుసుమంబుల్ కబరీభరంబు చెవియా • కుల్ మంగళాలంకృతుల్
విను వోక్కింతయు లేక తాల్పవలయున్ • వీనిన్ సదాకాలము
న్వసిఁ జక్కంగఁ బ్రియుండు వర్తిలుటకై • నారీకపతివ్రతకిన్. 3220.

గీ. రజకితోడను ద్వక్తతో • శ్రమణతోడ, విధవతో నాథుతో రాయ • వెలఁదితోడఁ
జెడి పెతోఁ జాలఁ బోరామి • సేయుఁ జనదు, ప్రాణసంకటములనుబు • ణ్యాంగనలకు.

సీ. పతి పిల్వఁ బంచినఁ • బని యేమియని వచ్చి, చెప్పినయది గంబు • చేయవలయు
భర్తయానతి లేక • పరిస్కృతి బంధువ కైన, నేపదార్థంబును • నీగి పెట్ట
జీవితేశ్వరుఁడు డిం • చినయోగరంబులు, గుత్స నేయక భుక్తిఁ • గొనుట నిగవు
ముఖముపుఁ దగు నిజే • శుఁ బ్రబోధ మొనరింపఁ, గా దనుమానభం • గమునఁ దప్పి

గీ. కొంటి నెచ్చోటి కరుగుట • యుక్తి గాదు, తడుపు గట్టక నీళ్లాడఁ • దగవు గాదు
కడపమీఁదను మతిసన్నె • కంటి మీఁద, జక్కి మీఁదను గూర్చుండ • జాడ గాదు.

క. నాగరికత్వము వాచా, ప్రాగల్భ్యముఁ జూపఁ జనదు • పతినుండట సం
భోగక్రీడావిధవో, ద్యోగంబులఁ దక్క సతికి • నుత్పలనయనా! 3222

క. ఇది ధర్మం బిది యాలువ, ఇది వ్రత మిది సద్వివేక • మిది యాచారం
బిది దేవపూజ యధిపతి, యుచితం బాలంబు నెయు • కుండుట సతికిన్. 3224

క. కాంతుఁడు సంతోషించిన, సంతోషింపంగవలయు • సతి కతఁ డాత్మన్
సంతాపించినపట్టున, సంతాపింపంగవలయు • జలజేక్షణకున్. 3225

సీ. చీకటితప్పఁ జే • సినసరోరుహనేత్ర, గూబయై వసియించుఁ • గోటరమున
వింతవానిఁ గటాక్ష • వీక్షణంబునఁ జూచు, కిసలయోష్ఠి వహించు • గిల్లకన్ను
మగఁడు దన్మోర్తిన • మా ర్మోత్తునలివేణి, వ్యాఘ్రియై జనియించు • వనములోనఁ
జిఱుతిండి తనవారి • మొఱఁగి యాహారించు, సతివ సూకరజాతి • యందు బుట్టు

గీ. పతిపుఁ గోపించి హుంకార • మాచరించు, పడతి మూఁగవు పవతి సౌ • భాగ్యలక్ష్మిఁ
జూడఁ జాలక మదిలో న • సూయ సేయు, భామ దుర్భగయగు నన్య • భవములందు,

ఉ. దూరము వోయి యొండఁ బడి • దూపిలి వచ్చిన ప్రాణనాథునిన్
ద్వారకవాటగేహములు • దాఁక నెదుర్కొని తీర్థ మార్చి యా

హారమువెట్టి పాద్యము స♦మర్పణచేసి విహారశయ్యపై
నూరువు లొత్తి చిత్తమున♦కుబ్బొనరించుట ధర్మ మింతికిన్. 3227

గీ. తగవు పాటించి యల్ప బా♦దండ్రి యిచ్చు,నల్పమల్పంబ భ్రాతయు♦నాత్మజుండు
ప్రార్థితంబైన ధన మన♦ల్పముగ నిచ్చు,బ్రాణనాథుని సరిరారె యే♦బంధువులును.

కాశీఖండము, ఆ 2 పద్య 72-82.

సీ. నిలయము వాటించి♦ నిర్మలదేహయై,శృంగార మేర్పాటుఁ♦ జేయ వలయు
సత్యప్రియాలాప♦చతురయై ప్రాణేశు, చిత్తంబు ప్రేమరం♦జింప వలయు
దాక్షిణ్యసంతోష♦ ధర్మమేధాదుల,దైవత మని ప్రియు♦దలఁప వలయు
నాథుఁ డేవస్థతి♦ నడచు నావస్థతి, నడచి సద్బంధుల♦నడప వలయు

ఆ. మార్దవమునఁ బతికి♦ మజ్జనభోజన, శయనపానకతుల♦ జరప వలయు
విభుఁడు పతితుఁడైన♦నింటిఁ బాతివ్రత్య, మహిమఁ బొందఁజేసి♦మనుపవలయు.

క. తరుణి దనప్రాణవల్లభు, హరిభావముగా భజించి♦ యతఁడును దానున్
సిరినైకపడి వర్తించును, హరిలోకమునందు సంత♦తానందమునన్. 3230

క. ఉపవాసంబులు వ్రతములుఁ, దపములు వేయేల ధర్త♦దైవత మని ని
ష్కపటతఁ గొల్చినసాధ్వికి, నృపవర దుర్లభము లేదు♦ నిఖిలజగములన్. 3231

భాగవతము, స్కం. 7 పద్య 416, 417, 418.

క. నడవడి గొఱగాకున్నను, బడుఁగైనఁ గురూపియైనఁ♦ బామరుఁ డైనన్
జడుఁడైన రోగి యైనను, విడుచుట మరియాద గాదు♦ విభు వంగనకున్. 3232

భాగవతము, పూర్వ. పద్య 976.

గీ. బాల్యమునఁదల్లిదండ్రులు♦ ప్రాయమున ధ,వుండువార్ధకమునసంద♦నుండుఁజెప్పి
నట్లుచేయంగఁదగుఁగాని♦యరసిచూడఁ,దెఱవలకు నెందుఁదమయిచ్చఁ♦దిరుగఁజనదు.

జైమినిభారతము. ఆ 2 పద్య 37.

సీ. జీవితేశ్వరుఁ బాసి♦ చిరకాలవసతిగాఁ, బుట్టినింటనె యున్కి♦బుద్ధి గాదు
పొరుగిండ్ల నిరుగిండ్లఁ♦ బొద్దువోకలనైనఁ, బలుమాఱు వరుగుట♦ పాడి కాదు
దాసీజనులతోడఁ♦ దఱచుగాఁగూడి త్రిస్తరమాట లాడుట♦ తగవు గాదు
తనకెంతయాప్తులై♦నను నన్యపురుషసం,సర్గంబుఁ జేయుట♦ జాడ గాదు

గీ. జనకగృహమున నైనను♦ మనను వఱపి, కూరవారకుఁ బంపుట♦ గుణముగాదు
హాస్యకథలందు గీతవా♦ద్యములయందుఁ, బ్రీతినెఱపుట మగనాలి♦రీతి గాదు.

సీ. జలక మాహారము♦ శయనసౌఖ్యము భర్త,కంటెను మున్నుగాఁ♦ గాదు సేయ
విభుఁ డారగించిన♦వెనుక తద్భాజనం,బునఁ జేయ నర్హంబు♦ భోజనంబు

వితివరాఁ దడి లేనదేగ ♦ బిల్వ పండినభూమి,నింపుతో మిత్యజు స్నానమ్ము నెంచుటొ ప్ప
వ్రతములు సేసతొ♦వ్వనలు శాంతుఁడు సమ్మతింపక చేత యెం♦తెనికలుచు
గీ. మహిప్రియాంబులు చేసిన ♦ నధిపుమీఁదఁ, జిన్నఁ బోవక మరి సంత♦సింపవలయు
మంచి [illegible]నను వాక్యేశుఁ♦మనసు రాని,పనులు మానుట ధర్మంబు ♦ వనితలకును.
శా. ఏకంగిన్ పతిచిన్నాదునో పతిసుసం♦జేభంగి రంజింతునో
యేభంగిం గులకీర్తి దాఁ గలుగునో ♦ యేచందఁ బత్తెంతునో
యేభంగి న్నడి రాక యుండఁ గలనో ♦ యేజా హాలంటంచు నా
యాభఁగి స్మరించుచుండఁ దగుఁ బు♦ణ్యస్త్రీకి సెన్నాళ్ళలయున్. 3236
ఉ. కంపెలయుం బటీరతిల♦కంబును బాపట పెండిపంబు శా
లాంచలసీమ లేఁ బనుపు♦టచ్చుతబొట్టుఁ జెవాకుగాజులుం
గొంచెపు వీద్యము న్విరులు ♦ కొప్పున నొప్పు నొసల్పు పెన్పుదుం
జంచలనేత్రియుండఁ దగు ♦ సంతతభర్తృఫలాభికాంక్షకున్. 3237
సీ. జలమాడి మడుఁగువ♦స్త్రముఁ గట్టి కైచేసి,కొనికానికపయఁబో♦జనము ప్రియుని
మునుపు మేల్కాని భర్త♦పాదముఁగన్గొనికాని,కాఁ గాదుఁ వీక్షింపఁ♦గా నితరుల
గడపమీఁదను సన్నె♦కట్లన [illegible]టిమీఁదను నున్కి చేతను ♦ దలుఁగు యశము
తడికాల్తో పీడు♦దలతోడఁ గప్పప,తప్రియులతో నిడ ప్రియుఁ♦ణ్యంబు దలుఁగు
గీ. సంజెఁ దలయంటుకొనుట వ♦స్త్రంబు లేక, మజ్జనము చేత విరియాకు♦మట్టగించి
తాల్చుటయు విరుగేలను ♦ దల పుణుకుట, భర్తగలభామినుల కశు♦భప్రదములు.
క. వ్రతములు నుపవాసంబులు, మతియింప నిరర్థకములు ♦ మానవపతులకున్
బ్రతివాసరమును సేవల, పతిభక్తియ చాలు నిహముఁ ♦ బరము ఘటింపన్.
చ. తెలువకు వల్లెమందు పర♦దేశము వోయిన వన్నె మాని తో
నతితికి నల్లబూసలును ♦ నచ్చుతబొట్టును మట్టెవన్నెగాఁ
గులమణుగైనపుట్టమును ♦ గూడఁగ దువ్వనిమైలకొప్పు నై
మలు గిడె యింటిలోఁ బతిస♦మాగమునస్మరియింపు టొప్పగున్. 3240
శకుంతలాపరిణయము, పి. వీ. ఆ 4.

సీ. మాఱుమాటాడదు ♦ మఱచియైనను గురు,వ్యాహారమున కీ య♦హార్యతనయ
యానక్రమగతిఁ బూను ♦ మానంపునవతు లె,ట్లైన నీదివ్యర♦త్నానుజాత
బాగయై మేరమీఱ ♦ దొకప్పుడును ఘన,శీలిఁ బొంగియును నీ♦సింధుకన్య
యొకాకృతి వహించు♦నిను రాగశృత్తికి, నపరాగవృత్తికి♦య బ్జవదన

తే. [illegible] ♦ [illegible] ♦ [illegible]
యా[illegible] ♦ [illegible] ♦ మెలఁగ [illegible].

చ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] కన్య [illegible]
[illegible] ♦ [illegible]. 3242

ఉ. తమ్ముల [illegible] ♦ [illegible] పంపుదు [illegible]
[illegible] ♦ [illegible] దేవలోక [illegible]
[illegible] ♦ [illegible]
తమ్ముల [illegible] ♦ [illegible]. 3243

[illegible], ఆ 6 పద్య 56, 57, 60.

సీ. [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible] గనిన
[illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ♦ [illegible]

ఆ. [illegible] ♦ [illegible] ♦ చేరనీక
[illegible] ♦ [illegible] ♦ [illegible].

చ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] వేదమున్ గురుఁడు ♦ [illegible]
[illegible] ♦ [illegible]. 3245

క. [illegible] ♦ [illegible] సేయుట తే
దనుమానింపక [illegible], [illegible] ♦ [illegible].

కళాపూర్ణోదయము, ఆ 4 పద్య 120, 135, 136.

చ. అలుకలు దువ్వరాదు సర♦సాన్నములన్ భుజియింపరాదు [illegible]
కలప మలందరాదు తెల♦కంబురకంబుగ దిద్దరాదు సా
మ్ములు గయిసేయరాదు సుమ♦ముల్ ధరియింపఁగ రాదు సాధ్వి యా
[illegible] ♦ [illegible]. 3247

[illegible], ఆ 2 పద్య 156.

సీ. సర్వస్థలంబుల ◆ సరస మాడఁగ రాదు, వలసినప్పుడు రతి◆సలుప రాదు
బంధభేదంబుల ◆ బ్రిజ్జ మాపఁగ రాదు, గళరవంబులఁ బూని ◆ కలుప రాదు
కెమ్మోవిమీఁదను ◆ కెంపు లుంచఁగ రాదు, చెలఁగి నఖాంకముల్ ◆ చేయ రాదు
కూర్మి నిద్రాగోష్ఠి ◆ కూడియుండఁగ రాదు, సారిద వాశ్ప్రిష్టమ◆చూప రాదు
గీ. మఱియు సంగీతసాహిత్య◆సహితముఖ్య,విద్యలన్యోన్యమును చూపి◆విభవ మెసఁగ
కళలు రంజిల్ల వేడ్కగా ◆ మెలఁగరాదు,ఘాతిరైపంపతులకెల్లఁ◆దగదు బోఁడి.

ఒడయనంబివిలాసము, ఆ 2.

సీ. వంశధర్మనిరూఢి ◆ వదలించె నీనారి, మహితశాస్త్రాధిగ◆మంబు కలిమి
గురుతరులకు వన్నె◆గూరిచె నీశ్యామ, ఘనమనోవిక◆సనము చేత
వినుముడయాంబున ◆ నెసఁగునీపద్మిని, మంజులామోదసా◆మగ్రి మెఱయ
ద్విజరాజిఁ బోషించి ◆ దీపించు నీకొమ్మ భానురఫలదాన ◆ పటిమఁ బూని
గీ. యనుచు జగమెల్ల నుల్లాస◆మతిశయిల్ల,సంతతము మెచ్చ మనుమన్య◆కుమకుజన్మ
పద మనఁ దనర్చు నంభోజ◆పాణి జీవ,నమ్ము జీవన మని యెంచు ◆ మమ్మ కొమ్మ.

చంద్రికాపరిణయము, ఆ 6 పద్య 99.

కం. మానమె ధనముం దేహము, మానమె సర్వంబు చూడ ◆ మానవతులకున్
మానము బోయినవెనుకం,బ్రాణముతో నుండ వలెనె ◆ పద్మదళాక్షీ. 3250

రాధికాసాంత్వనము, ఆ 4.

సీ. అనఘప్రాతఃకాల◆మున లేచి రాత్రి వస్త్రము విడిచి ధౌతవ◆స్త్రంబుఁ గట్టి
మునుకొని పతిపాద◆ములకు నమ్రత మ్రొక్కి, సంతస మొప్ప సం◆స్తవ మొనర్చి
యవ్వేల గృహకార్య ◆ మరుదారఁ గావించి,సలలితాంబువుల మ◆జ్జనముఁ జేసి
సుచిరపరిశుద్ధ ◆ శుక్లాంబరముఁ గట్టి, రమణీయశుక్లపు◆ష్పముల చేత
గీ. పతినిఁ బూజింప వలయు స◆ద్భక్తితోడఁ, బూతజలముల నర్ఘ్య మ◆స్నాతుఁజేసి
ధౌతవస్త్ర మొసంగి త◆త్పాదయుగళి, మంచితమ్ముగఁ దడియొత్తి◆యాదరమున

కృష్ణజన్మఖండము, ఆ 6.

సీ. అల బ్రహ్మచారిణిం◆బలెఁ బట్టె నలపట్టి,హరుమీఁది తమిఁ బాసి◆యలరెనయ్య
విబుధసంయమినుతు◆శ్రేణి గనెను సావిత్రి, తండ్రిమాటకు జన◆దాఁటెనయ్య
అవనిరాణ్మణిపుత్రి◆యయ్యు లోపాముద్రి, యొక తాపసి వరింపఁ◆గుండెనయ్య
ముందు గాదనుకొన్న ◆ పురుషుఁ గాదని సతీ,తిలక మెవ్వతె యన్య◆వలచె నయ్య
గీ. యిది జనకుండు పెమ్మట ◆ నధిపుఁ డనఁ,దనయుఁడు మశాపకుల్గదా! ◆ వనితకుర్వి
నెన్నఁ దేఱియు స్వాతంత్ర్య◆మున్నదయ్య,కానసీయాన నెటు దాఁటు◆దాననయ్య.

సీ. నిరుపమదివ్యసుం♦దరవిగ్రహుండె కాని, సకలాతిశయకలయా♦నకుండె కాని
సంపతాధికుడై♦శ్వర్యభర్తుండె కాని, ఘనమహాదివ్యప్రతా♦పుండె కాని
సకలకళాకలా♦పకళానిధియే కాని, నిర్భరయ...తా♦న్వితుండె కాని
గరతరవ్రిఖ్యాత♦కీర్తిఁజనిఁడే కాని, బహు నీతిమత్తస♦మృద్ధుఁడె కాని
గీ. మానినీరత్నములకు సే♦వ్యాదిఁ దొలుత,జనకుఁ డూహించుటీవ సే♦శ్వరుఁడుగాఁగ
సతఁ డెసాగసరిదినసమ♦న్వితుఁడువలెఁ డై,యతఁ డెప్రాప్తించునుగతీసుఁ♦వతఁడెయువ్వ

ఖనోల్లాసము, ఆ 2 పద్య 95, 96.

సీ. అభ్యంగనముసేసి ♦ గా శ్మశ్రు ముస్తకములఁ దీర్చి శాగ్ని♦గానువలయుఁ
...చిత్తమెఱిఁగి మె♦ప్పడఁ గూడుఁ గూడు,వేసవోమతి నె కా♦వింపవలయు
వివిధపక్వాన్నముల్ ♦ వేడ్క వండించి, ప్రియునకు భుజియింపఁ♦ బెట్టవలయుఁ
దద్భుక్తశేషమై ♦ దినఁగు ముచ్చిష్టాన్న,మింపుతోడుత నా♦రగింపవలయు
గీ తయ్యావిడలించి పైపై♦చక్కఁ జేసి, ప్రమదఁ బవళింపఁ జేసి తాఁ♦బాలమెసఁగి
యూరువులనుంచిపాదంబు♦లొత్తియొత్తి,దిడపనిద్రింపఁదగుఁ బంద్రి♦బింబముఖికి.
సీ. మందె మేలములైన♦ మాటలాడఁగరాద, యెదురుమంచము పూన్కి♦నెక్కరాదు
మొదలవెట్టిక వీస♦మును వర్తియింపఁగరాదు, కోపించెనని మానఁ♦గుందరాదు
సామ్మొవెట్టెఁడటంచు ♦ సొలసి పల్కఁగరాదు,చెలువుఁగైకొనికాని♦కలయరాదు
సంభోగమునఁగాని ♦ చనవు నూపఁగరాదు, కులటతో నమరక్తిఁ ♦ గూడరాదు
గీ. తెల్లవాఱినపిదపని♦ద్రింపరాదు, కుడువరా దధిపతికి మున్ ♦ గూడఁగూర
యన్యపురుషులతో హాస్య♦మాడరాదు, మఱపుతోనైన నొకనాఁడు ♦ మానినులకు.
చ. వ్రతములు సల్ప వల్వ దుప♦వాసములంగృశియింపవల్దు సం
తతమును దీర్థసేవలకుఁ ♦ దాఁ జనవల్వదు దేవతార్చనల్
ప్రతిభ నొనర్పఁగావలదు ♦ పంకరుహాయతచారు నేత్రికిన్
పతినిజభక్తిఁ దావిడిచి ♦ పామరయై నరకంబునన్ బడున్.
...ఁ చన్నపిడపన్ ♦ బ్రాణేశురాకన్ నిరం
... ♦ స్థలకాల్పికలన్ చేతులం
... పూసలఱుతన్ ♦ జూపట్టుచుండంగ నుం
డరి యుక్షింతలబొట్టునుం ... ఁ గాల్పందగున్.
సీ. కామనీమణికి మం♦గళసూత్రమే చాలు, శృంగారములకల్లఁ ♦ జెలువొనర్ప
ధవళలోచనకు నై♦మనతనంబే చాలు, వైభవంబులకల్ల ♦ వన్నెవెట్ట
వంబుజాననకుఁ బు♦ణ్యాస్త్రీతనమే చాలు, రాజసంబులకల్లఁ ♦ దేజమొసఁగ
సతికి నాథుఁడు దృఢ♦స్థితినుండుటయె చాలు,భాగ్యలక్ష్ములకల్లఁ ♦ బ్రభయొసఁగ

గీ. వెన్నిజన్మంబులందుఁ బద్మేక్షణలకుఁ, బతిహితంబునకంటెఁ, శోభనముగలదె ఇహపరములిచ్చునట్టిదియేశుమహిమదెలియ,కథపుతో వాదులుడుఁగా నష్టమగునె.

రుక్మాంగదచరిత్రము, ఆ ౪ ప 82-91.

శిశుపోషణము.

ద్విపద. దొంగిళ్లపై నుండి లింగమూర్తికిని, అంగన గావించు నర్త్యంగసంబు
మ కొక్కత్తుఁ జెక్కొత్తు మాకు, నాన్నవేలుమా,నకొక్క స్తుతి పాటపట్టునటకు ప్రతిఫరు
పెరుఁగింగ వలెనని తరుణి పీడ్పఁగ, పరిణములు జాగంగఁ దిగుచు
పలుగులు పలుచు నర్మిలి గట్టిపెట్టి, జలములు పోపుచు ఉంచు నంపంప
విగచి వెగడకుండ వెన్ను వేసినాను. నిగి మస్తకమున నొస్తు నోయిటను
పదనంబుఁజొచ్చునో యుపకింబ లనుచు, నడుమ గట్టిన నొత్తిడంబు పెట్టి
చెన్నుగాఁ బసపార్చి నేయు మజ్జనము, కన్నులు పెట్టలను గాడంగ నూఁదు
నంగుడు ముక్కుప్పు నడంప వేలి, దొంగిళ్లఁ గాన్పించు వోసెత్తి పిడుచు
పడతి చేసి మాపదచి పెట్టిన, మహతి యాంగుప్పంగా మన్నింత మెదిపి
కదనాన విన్నగా సేకర ఘూతి, మడుఁగ నింగి నోసంగఁ బూయు
నెత్తి కుచ్చిగడునని ఎత్తి పెట్టి, నావేళ్ళి మస్తుద నిక్కిన నడుము
కాటుక యిడు నంత కన్నుగు నడుము, గాటుక యిడుమూడు కన్నులగలయఁ
జన్నిచ్చుఁ బతులఁ జననీదు మీఁద, నవ్వుతి గొంటిన వెన్నయుఁ బెట్టి
చెక్కిలిగిలిడు చెలఁగ యొప్పఁగ, నొక్కవేళ్లిడిపోయు నొకకొన్నిపాలు
యుస్సలు వేడఁగ నుపిప లంపిత్తి, నంచు నంచు నట బుజ్జగించు
ముద్దాడు నగియించు ముద్దులు వేఁడు, నద్దరో మీ రెవ్వరయ్యారో యనుచు
పన్నుగా నుడిరించు పాన్పుగాఁజేసి, సన్న జోచజుచు నన్నులిఁబాడు.

బసవపురాణము, ౩. నొ ఆ 3.

సీ. అలఁదు నలుంగు దేహమున వేణ్ణిగార్పుఁ, దడియొత్తు మెత్తని ధవళవస్త్ర
మునఁ గాళ్ళ వేలిమన్నున బొట్టు వెట్టుఁ గన్నవఁ బెట్టుఁ గాటుక కడుపునకును
పెట్టుఁ బొత్తులమీఁద బొట్టఁ జన్నిచ్చుజో,కొట్టుఁ జోలలుపాడు మట్టెపఱచుఁ
దలయంటుఁ బట్టమాపమున దుష్టిగంధ, మునఁ జోలలు మంచమున నమర్చుఁ

గీ. ప్రాణపతి లేనిదాయెఁ గాన స్త్రీ హేయమునఁ గట్టు, సుశ్వేత [illegible] ధారిణి [illegible]
దిగ్ప్రియుడు సృష్టిలోపలం బీద [illegible], ప్రేమ మీరంగ పిల్లలఁ బెంచు నపుడు.

కాశీమహాత్మ్యము,

సీ. తల నంటి పేనఁ దాల్చి, పిల్లలఁ జమురు పూసి, సకలాంగములు దీర్చి చక్కఁ జేసి
జలకముల్ [illegible] జలములచే నార్చి, తడి పోవ కప్పురపు గంధముల బూసి
చలువ వస్త్రపు లొల్లెముల మేనఁ బడియొత్తి, పట్టు పాన్పుల మెత్తపఱచి
నునుమైన కాటుక కనుఁదమ్ముల నుంచి, చొమ్ములు దీరిచి చుక్కఁబొట్టుఁ బెట్టి
గీ. పాదముల జేర్చి పాలిచ్చి బుజ్జగించి, తొంటి రసచెక్కడంపు నిద్దంపు సొంపు
నింపు నుయ్యాలలోన నిద్రింపు మనుచుఁ, బాటఁ బాడుచు రామ రా పట్టినపుడు.

బాలాంకసంచి పరిణయము.

స్త్రీశుద్ధాంతవాసము.

(ఘోషా)

క. చీరలు గృహములఁ దగుప్రాకారములును దగిన తెఱలు గాపులు మఱి వే
వారిజనులకు సవ్యాజ,దారం బను చరిత మొకటి దాల్పంపంగన్. 326

క. వ్యసనంబులఁ బరిణయముల, వసమములను సంగరముల యాగంబులఁ బొ
ల్లసదుత్సవముల మఱువ్రలు, బిసరుహనయనలకు వలదు పృథ్వీలవిచారా. 3263

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 2324, 2325.

స్త్రీవిద్య

చ. ఉవిదలు తాము బాల్యమున యుక్తముగాఁ జదు వభ్యసింపకే
యవని మెలంగు చుండిన నవస్థము లౌ పను లాచరించుచుం
బ్రవిమలభావముం గనక కన్నన మూర్ఖతపాలుగా కొకో
యవుఁగద విద్య నేరని జనావళి కేఁటివివేకసంపదల్. 3264

క. రాతిరికి నిండువెన్నెల, చేతం దమ మెడలి వెలుఁగు చేకుఱురీతిన్
నాఁతికిని విద్యచేత మ,హాతమముం దొలఁగి తెలివి యలవడును గదా. 3265

శా. పాతివ్రత్యముచేత నెట్టిఫలముల్ ప్రాపించునో యెట్టివి
ఖ్యాతం బైతగుపుణ్యముల్ శ్వశురసేవాసక్తిచేఁ గలునో

సీగెం దవ్వశయాన్న సత్కృ సుకృతానీకంబు జేకూడునో
యేశ్రేయస్సు లెల్లఁ జెల్లు నుగుఁ గాదే విద్యచే ? శ్రీలకున్. 3266

చ. ఇహపరసౌఖ్య హేతువగు నింతులకున్ బతిభక్తి దానికిన్
మహిత వివేకసంపద ఘటనంబగుకారణ మౌను దానికిన్
సహజనిమూఢతన్ గెడపఁ జాలినవిద్యయె ముఖ్యమూలమై
మహి వల రొందుఁ గాన నదిమానినికిం దగు నభ్యసింపఁగన్. 3267

ఉ. ఎయ్యది యోగ్యమిం గెడపు నెయ్యది పాపము బాపవర్తనం
బెయ్యది తామసం బణఁచు నెయ్యది రూపముఁ జేయు సాహసం
బెయ్యది సత్స్వభావ మిడు నెయ్యది గూర్చును సూనృతవ్రతం
బయ్యనవద్యవిద్య వలదా యిలఁ దారతివల్ పఠింపఁగన్ ? 3268

నయనోల్లాసము, ఆ 1 పద్య 95-102.

— గద్య. —

శ్రీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ సుకవితావిలసిత చరణజకులసంజనిత, దాసరి కొండయాఖ్యసుజనసుత, పీఠికాపురప్రభుపోషిత, సకల జనవిధేయ, లక్ష్మణ నామధేయ సంకలితం బైన వర్ణనరత్నాకరమునందు ద్వితీయభాగము సంపూర్ణము.







పరబ్రహ్మము.

సీ. అమలమై స్వచ్ఛమై ♦ యాద్యంతశూన్యమై, శుభ్రమై ఘనసంప♦దభ్ర మగుచు
నిత్యమై సత్యమై ♦ నిర్గుణాకారమై, యంపమై యానంద♦కంద మగుచు
పూర్ణమై దివ్యమై ♦ బోధస్వరూపమై, బుద్ధంబునై స్వత♦స్సిద్ధ మగుచు
నమితమై నిర్వ్యాప్య♦మై నిరంజనమై పరంజ్యోతియై మహా♦రమ్య మగుచు
గీ. సర్వమయబ్రహ్మచైతన్య♦మై వెలుంగు, నట్టిదైటను నేమి గ♦న్పట్టు బట్టు
లైన నిర్బంధి తెల్వికై♦నెనికే క,లిగె ననవలసె రజ్జుస♦ర్పగతి ననఘ.

మ. కనకం బొక్కటె యనేకభూషణములై ♦ గాన్పించుచందంబునన్
ధ్వని యా నొక్కటె వాద్యభేదముల భే♦దంబైనచందంబునన్
ఘననానాకారవిచిత్రదృశ్యనత బ్ర♦హ్మాభాస తేజంబు తాఁ
గనుపట్టు న్సకలంబు నాచు నిజమో♦క్షశ్రీ వివాహోత్సవా.

శ్రీరామ స్తవరాజము, అ 2.

గీ. డెందమును వాక్కు నెవ్వాని ♦ నందలేవు, కాంతు రెవ్వానిదహరపు♦ష్కరమునందు
పరమయోగీంద్రు లధిక తా♦త్పర్యలీల, నట్టి నీకు నమస్కార♦మఖిలవంద్య !
సీ. బుద్ధ్యహంకారరూ♦పుని భజింతుము నిన్నుఁ, బంచతన్మాత్రస్వ♦రూపా ధరింపు
పంచకర్మేంద్రియ ♦ పంచబుద్ధీంద్రియాత్మక ! మనోరూప! యే♦మఱకు మమ్ము
క్షిత్యాదిపంచకా♦కృతి ! మమ్ము రక్షింపు, విషయాత్మకా! మమ్ము♦ విడువవలదు !
బ్రహ్మాండరూప ! మా♦పాలి పెన్నిధి వీవు, ప్రాణపుము మఁ పద♦భ్యంతరస్థ !
గీ. కొలుతు మర్వాక్పరాగ్రూపుఁ♦గోరి నిన్ను, విశ్వరూపుని నిన్ను సే♦వింతు మెపుడు
నవధరింపుము నిత్యస♦త్యస్వరూప !, సదసదీశ్వర ! యభయహ♦స్తంబు నూపు !
సీ. నిగమత్రయంబు నీ♦నిశ్వాసపవనంబు, నీమూర్తిభేదంబు ♦ నిఖిలజగము
నీయంఘ్రి మేదిని ♦ నీమూర్ధమాకాశ, మంతరిక్షము నాభి♦యండ్రు నీకుఁ
జంద్రుండు హృదయంబు ♦ చక్షువు సవితుండు, తనురుహవ్రాతంబు♦దరులు నీకు
నీవు సర్వంబును ♦ నీయందు సర్వంబు, స్తోతృస్తుతిస్తవ్య♦జాతి మీవు

గీ. మొప్పెనను సినినివిమహా♦మునులుసురలు,నలికతలమునసేవాంబ♦లుఘటింప,

\+ \+ \+ \+ \+ \+

కాశీఖండము, ఆ 2 పద్య 3–7.

సీ. ఏకమై పరమై విశోకమై సత్యమై,లోకమై వ్యాపకా♦లోక మగుచు
జ్ఞానమై బోధఘ♦నానమై ముక్తిని, దానమై మాయావి♦హీన మగుచు
నిండుమై కేవలా♦నందమై సంతత,స్పందమై త్రిగుణాతీ♦కంద మగుచు
సారమై చిదచిదా♦కారమై త త్త్వ,కారమై. ....సర♦వారి మగుచు
తే. జిలుఁగుమొలసూకలఁకలు♦...కోనుచు, మెలఁగుప్రకృతినిఁడకలక♦నిగిడి వెలుఁగు
వెలుఁగవెలుఁగంగఁజేయుచుఁ♦గలయ వెలుఁగుఁ,బరమపరిపూర్ణనిర్గుణ♦బ్రహ్మమనఘ.

సీతారామాంజనేయసంవాదము, ఆ 2 పద్య 6.

సీ. బ్రహ్మంబు నిజము ప్ర♦పంచంబు సత్యంబు, బ్రహ్మమే జీవుడై ♦ పరగుచుండు
బ్రహ్మవిజ్ఞానంబు ♦ ప్రభవించ జీవుండు, బ్రహ్మమై భాసిల్లు ♦ పట్టుమీఱ
నామరూపగుణాదు♦లేమియు లేవు బ్రహ్మంబునకవి యెల్ల♦మాయకాల
కల్పితంబులు ధర్మ♦కర్మాదు లను దేహ,భ్రాంతిచేఁ బుట్టును ♦ ప్రాణులకును
గీ. ఘటకుటీరాదిసభములు ♦ ఘటముఖములు, చెడిన పూర్ణనభంబునఁ ♦ జేరుభంగి
జీవము లుపాధిపటలంగఁ♦జెందు బ్రహ్మ,మందుననటంచు ననియె నా♦యజ్ఞమూర్తి.
సీ. బ్రహ్మంబునకుగుణా♦భావంబుఁ జెప్పవో, హేయగుణాభావ♦మేయనఁదగు
జీవేశ్వరైక్యమే ♦ చెప్పిన బ్రహ్మంబు,నకుఁ బరాత్పరతచే ♦ నికపరించు
నదిగాక నీకుస♦కుపయాంతిములు చెప్ప, నిగమశాస్త్రంబున ♦ కగు వికలత
నంతియు గాక ని♦త్యానందమున్జ్ఞాన,ములు బ్రహ్మమందునం♦చలత నొందు
గీ. నామరూపాదికములకు ♦ లేమిఁ జెప్ప, వట్టి ప్రాకృతనామరూ♦పములు లేవు
దివ్యనామాదినాకృతు♦లైరియుబ్రహ్మ,మునకుఁ గలపంచుఁ జెప్పుట♦ముఖ్యమరయ.

భార్గవపురాణము, ఆ 8.

విగ్రహారాధననిరసనము.

గీ. తామ్రమృద్దారుశిలలను ♦ దలఁపులోన, యీశ్వరుం డని పూజింప♦నేమి ఫలము
తనమదినయుండు నీశుండు♦తన్ను దాను, తెలియ నేరనివానికి♦దెరవు లవియు.

శ్రీరామస్తవరాజము, ఆ 1.

ఏకేశ్వరోపాసనము.

సీ. పరిమళద్రవ్యంబు ♦ బహుళమై వర్తింపఁ, జని కర్దమముఁ బూసి♦కొనినయట్లు
సరిలేని రత్నభూ♦షణములు వర్జించి, గురుగింజసరములు ♦ గోరినట్లు
సరసాన్నభక్ష్యభో♦జ్యములు నిరసించి, మించి శాకమున కా♦శించినట్లు
వన్నెమీఱినపట్టు♦వస్త్రముల్ విడనాడి, కంబళిచేలముల్ ♦ గట్టినట్లు
గీ. అఖిలజగదేకనాథుఁడ♦వైన నిన్ను, దలఁప నొల్లక దేవతాం♦తరములందు
భక్తిసంపన్నులగునట్టి ♦ పాపరతులు, పొందుదురు గౌరవంబుల ♦ భువనవంద్య.

మత్స్యపురాణము, ఆ 4 పద్య 144.

స్త్రీపునర్వివాహప్రశంస.

క. నాపత్నిని గొంపోయిన, పాపాత్ముని తలలు ద్రుంచి ♦ పరుసకుఁ బత్నీ
రాపరిణయముం జేయుట, కై పూనితి మాఱికాల♦ముప్రాతముఖా.

ఉ. కావున నీవు సాధ్వి నొక♦కష్టుని కిచ్చుట గూడ దంక స
ద్భావుఁడు కోపమందు మితి♦భాషి విభీషణుఁ డెన్ని భంగులన్
శ్రీవిభవంబు వాని నిముఁ♦జేర్చుట మాకు శుభం బటంచు నా
భూవిభుఁ డానతిచ్చెను ♦ బుష్పసుగంధి వచించె నత్తఱిన్.

ఆ. అనఘ మున్ను రావ♦ణాసురభార్యలై, సుతులఁ బడసి యిప్పు♦డితరపురుష
పరిణయంబు గొనిన ♦ ధరలోన నగుదురు, గాదె నీ వెఱుంగ♦వే దశరథి.

సీ. అనిన భూపతి పల్కె♦నతివ నాకమునకు, పతు లెందఱైనను ♦ భార్య యొక్క
శచి పొల్పడదె పద్మ♦జాతుల కొక సర,స్వతి పరివర్తించదే♦చంద్రధరుల
కేకమై శక్తి దా♦నెలమి వర్తింపదే, శుదిపుట్టువుల కొక్క♦పద్మగేహ
కులసతి యగుచు సం♦కోచంబు మానదే, ప్రియముతో నివు వి♦భీషణునకు
గీ. భార్య వైనను బ్రతినిష్ఠఁ♦బాయకుండు, సతులలో నగ్రగణ్యవై♦సౌఖ్యసిద్ధి
బొందెదవటన్న నాదరి♦మెసగి మయుని, పుత్రికరములు మోడ్చె భూ♦భుజునికనియె.

క. నలినాసనసురముఖ్యులు, దలఁచఁగ నీచిత్తవృత్తి ♦ దప్పఁగలేరో
జలజాక్ష యేమబాయం,గలననుటకు నెంతదానఁ♦గరుణావార్ధీ.

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 6.

వనవాసనివసనము.

సీ. నిల మంగళ జడలు దికాం♦తల దొరవడనంతనే, ఘనరు కామంబు రే♦చ్చకుండు మనుచు
గురుజరాభారంబు ♦ ధరియించినంతనే, యూరిపోదు క్రోధ♦మూ మనుచు
గంధమాల్యాదిభ♦ోగ దూరుఁడైనయంతనే, వదలు లోభంబు వి♦స్మారక మగుచు
సంతతవ్రతజపా♦సక్తు నున్నంతనే. విడువదు మోహంబు ♦ విరళ మగుచు
గీ. నజినవల్కలములు గట్టి♦నంతమాత్రి, మదము చెదరదు మత్సరం♦బెదురఁ కుండ
దనఘ ! యాటుగావవనవాసి♦యైనయంత, భూరినిర్వాణసౌఖ్యంబుఁ♦బొందవశ మె
గీ. చిత్తశుద్ధిఁగన్న ♦ యతఁడుత్తమపురుషుండు, నిలయమునవసింపఁ♦గలుగుముక్తి
హీరమెన్నిదోషము♦లేకీతినున్నవో,కింతయైనవికృతి ♦ నేలఁగాంచు.

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 2.

జాతిభేదము.

సీ. మహిత మేదశ్చర్మ♦మజ్జాదికములైన. సప్తధాతువు లేక ♦ సరణిగాను
సకలజంతువులందు ♦ సమకూడియుండఁగా, హెచ్చు తక్కువజాతు♦లేర్పరించు
విధమేమి భైరవు ♦ విప్రులశాసనమున, మాతృగర్భమున నె♦వ్వఁడు జనించి
మలయు దేహమునకే ♦ మందుఁ డేనియు నుచ్చ,నీచంబు లెంచునే♦నెమ్మనమున
గీ. నట్టిగుట జాతిసంగతు♦లపరిమాణ, మని తలంపరు జాతిద్వ♦యంబు గలదు
యోషిదలోకజాతి మగవాని♦లోకజాతి, దానస్త్రీజాతి యెక్కువ♦దలఁచిచూడ.

శంకరవిజయము, ఆ 4.



భవ్యపదాకరము ! భావసుధాకరము !! పరిమళకుసుమాకరము !!

వర్ణనరత్నాకరము

3, 4, భాగములలో ముద్రింపఁబడుచున్న విషయములు.

బ్రహ్మవిష్ణుమహేశ్వరస్తుతి	వరాహమూర్తి	వసిష్ఠుఁడు
వాణీలక్ష్మీపార్వతీస్తుతి	దశావతారములు	వాల్మీకి
శ్రీవేంకటేశ్వరస్తుతి	వామనుఁడు	వేదవ్యాసుఁడు
నృసింహస్తుతి	మాధవుఁడు	మార్కండేయుఁడు
దత్తాత్రేయస్తుతి	వీరభద్రుఁడు	అగస్త్యుఁడు
భీమేశ్వరస్తుతి	విశ్వరూపము	మనవాళమహాముని
మహేంద్రస్తుతి	వేంకటేశ్వరుఁడు	సప్తర్షులు
గంగాస్తుతి	భీమేశ్వరుఁడు	ప్రహ్లాదుఁడు
బ్రహ్మ	రామేశ్వరుఁడు	విప్రనారాయణుఁడు
విష్ణువు	విశ్వనాథుఁడు	ఆంజనేయుఁడు
ఈశ్వరుఁడు	వరదరాజులు	సూర్యుఁడు
శేషశాయి	వృషభేంద్రుఁడు	చంద్రుఁడు
వటపత్రశాయి	భైరవుఁడు	తక్షకుఁడు
శ్రీరంగశాయి	అష్టదిక్పతులు	కలిరాజు
శార్ఙ్గపాణి	ఇంద్రుఁడు	కాముఁడు
అర్ధనారీశ్వరుఁడు	కుబేరుఁడు	క్రోధుఁడు
రాముఁడు	యముఁడు	మోహము
కృష్ణుఁడు	యమకింకరులు	లోభము
కూర్మావతారము	బలిచక్రవర్తి	రావణుఁడు
పరశురాముఁడు	క్షేత్రపాలకుఁడు	కుంభకర్ణుఁడు
నృసింహమూర్తి	నారదుఁడు	వాలి
	విశ్వామిత్రుఁడు	సుగ్రీవుఁడు

కబంధుఁడు
హిరణ్యకశ్యపుఁడు
నరకాసురుఁడు
సారంగధరుఁడు
పాండవులు
ధర్మరాజు
అర్జునుఁడు
దశరథుఁడు
రాజశ్రేష్ఠులు
దేవతలు
బ్రాహ్మణకవి
పద్మనాయకులు
లక్ష్మి
పార్వతి
విశాలాక్షి
జగన్మోహిని
రతీదేవి
అప్సరసలు
రంభ
ఊర్వశి
మేనక
మోహిని
అహల్య
చిత్రాంగి
దేవదేవి
మధురవాణి
పూతన
తాటక

కుబ్జ
మునికన్యలు
స్వర్గలోకము
వైకుంఠము
కైలాసము
సత్యలోకము
ఇహపరలోకతారతమ్యము
స్వర్గముఁ గలదోషములు
పుణ్యలోకము
నిరృతిలోకము
వరుణలోకము
ఈశానలోకము
సూర్యలోకము
చంద్రలోకము
బుధలోకము
అంగారకలోకము
బృహస్పతిలోకము
శనైశ్చరలోకము
నరకలోకము
అలకాపురము
పాతాళలోకము
కాశీపురము
జగన్నాథము
శ్రీరంగము
కాంచిపురము
గయ
ద్వారకాపురము

కాళేశ్వరము
శ్రీవిలుబుత్తూరు
పీఠికాపురము
సర్పపురము
దక్షారామ
పల్వెల
బొబ్బిలి
బ్రహ్మసభ
ఈశ్వరసభ
ఇంద్రసభ
రామసభ
కృష్ణసభ
వరుణసభ
కుబేరసభ
మయసభ
యమసభ
శ్రీశైలము
అహోబలశైలము
వేంకటాచలము
వీరభద్రాచలము
హిమవత్పర్వతము
మేరుపర్వతము
మందరపర్వతము
వింధ్యపర్వతము
సింహాచలము
బదరీవనము
అగస్త్యాశ్రమము, నైమిశము
తీర్థసేవ

విషయానుక్రమణికము.

పుష్పమాలికాబంధము
గోమూత్రికాబంధము
పద్మబంధము
కంకణబంధము
అష్టదళపద్మబంధము
తలకట్లకందము
గుళ్లకందము
ఏత్వములకందము
ఏకాక్షరకందము
ఓష్ఠ్యము
ఓష్ఠ్యనిరోష్ఠ్యసంకరము
అచలజిహ్వము
ద్వ్యక్షరికందము
ద్విరుక్తికందము
త్రిప్రాసకందము
ముక్తపదగ్రస్తము
సర్వతఃప్రాససీసము
సర్వలఘుసీసము
ద్వాదశప్రాసకందము
యతిభేదకందము
శబ్దచిత్రసీసము
పాదభ్రమకందము
పాదయమకము
వృత్తకందగర్భసీసము
ఆంధ్రగీర్వాణభాషాశ్లేషము
నవగ్రహరత్ననిధానసీసము
పాదాంతపాదాదిముక్తపదగ్రస్తము
సింహావలోకనముక్తపదగ్రస్తము
వృత్త్యనుప్రాసము
లాటానుప్రాసము
ఉభయభాషాకందము
అనులోమము
సగర్భకందగీతము
గర్భితకందము
గర్భగీతము
చతుర్విధకందము
గూఢపంచమసీసము
సంవత్సరయుక్తసీసము
ఫలశ్రుతి
మంగళము

ఇట్లింకను వందలకొలఁది ననేకవిషయములు ముద్రింపఁబడుచున్నవి. మఱియు ననేకచాటుపద్యరత్నంబులును, సమస్యలునుగూడ నిందుఁ జేర్పఁబడుచున్నవి.

వెయ్యేల ! భారతభాగవతరామాయణాదిసద్గ్రంథములయందును, దక్షిణ ప్రబంధంబు లన్నిఁటియందునుఁగల వర్ణనలు, నీతులు, ధర్మములు, భక్తివైరాగ్యాది సమస్తవిషయంబు లీగ్రంథమువలన నామూలాగ్రముగ గ్రహింపవచ్చును.

వెల రు 3-8-0 లు మాత్రమే. [redacted]. పోష్టుఖర్చులు ప్రత్యేకము.

[redacted] దాసరి లక్ష్మణస్వామి.

పిఠాపురం, తూర్పుగోదావరిజిల్లా.

ఈగ్రంథకర్తవలన రచింపఁబడిన యితరగ్రంథములు.



విజయవిలాసనాటకము.

ఇది చేమకూర వేంకటకవికృతమగు విజయవిలాసములోని రసవంతములగు పద్యములఁ జేర్చి రచియింపఁబడిన నాటకము.

బలరాముని సందేశము.

సీ. మునివేసముధరించి ♦ ముగుదనుగొంపోవుట గన వీరులకును ♦ మగతనంబె
ఒరున కీఁదలఁచిన ♦ యువిదకై కాంక్షింపఁ, బాక్షికోత్తములకుఁ ♦ బౌరుషంబె
వీట నెవ్వరులేని ♦ వేళఁగన్గొని ముచ్చు,రీతి నిర్గెగుట ♦ నీతి యగునె
అడ్డువచ్చినసేవ ♦ కావలిఁ గడిమిమై, మట్టుపెట్టుటలు స♦న్మార్గమౌనె
గీ. అర్జునా క్షత్రియుండవై ♦ పగుదువె? త్రప,లేదె? యనురులపైనాశ♦లేదె? యంత
యేలచెప్పెద వర్పింపు ♦ మింతిఁదెచ్చి, వేఁడికొమ్మిప్డె క్షమియింతు♦వేగవిన్ము.

పార్థుని ప్రత్యుత్తరము.

సీ. పడఁతులగాంక్షించి ♦ బల్మిఁగొంపోవ నీ,తమ్ముఁడే నేర్పిన ♦ ధర్మమనుము
తన్నుఁ బ్రేమించిన ♦ తన్వికేల్ గైకొంట, నృపసత్తములకిదె ♦ నీతియనుము
అనురాగవతియు నే♦నాత్మకాంతుఁడనైగాన, ముచ్చుఁదనంబనఁ ♦ బోలదనుము
క్షత్రియుండనో నేను♦గాక హాలికుఁడనో, చేచాయఁ జూచినఁ ♦ జెప్పుమనుము
గీ. బాపనుండనిపైదయనుంత♦ తప్పుమనుము, వ్యర్థమాదురాచారంబు♦వదలుమనుము
బుద్ధిగనకున్న యుద్ధమే♦సిద్ధమనుము, జాగుసేయక భద్రివే ♦ వేగచనుము.

వెల 10 అణాలు.

భర్తృహరిప్రబోధము.

ఈనాటకమునందు (1) కన్యాశుల్క వరశుల్క నిరసనము (2) స్వయంవరణము (3) గృహస్థవిధులు (3) సంసార వివేచనము (5) గురుపదుపదేశము (8) జ్యోతిష్కుని దుర్వృత్తము (7) వార్ధక్య విచారము (8) భగవత్సేవా విధానము (8) పతివ్రతాధర్మములు (10) నిర్వేదము మున్నగు విషయములు గలవు.

భర్తృహరిప్రబోధము.

సీ. కుసుమకోమలులమ్ము ♦ కొంగుమేలిమి యగుఁ, బ్రాణనాథునిపాద ♦ పద్మసేవ
కుటిలకుంతలులపా ♦ లిటినిధానంబగుఁ, బ్రాణనాథునిపాద ♦ పద్మసేవ
కలభాషిణులపాలి ♦ కల్పవృక్షంబగుఁ, బ్రాణనాథునిపాద ♦ పద్మసేవ
కేలిసౌధగలవా ♦ కిట కామధేనువు, ప్రాణనాథునిపాద ♦ పద్మసేవ
ఆ. వె. కలికిమనలముఖి ♦ కలుషాపహరణంబు, ప్రాణనాథుపాద ♦ పద్మసేవ
సతుల కతులవితత ♦ సౌఖ్యావహంబగుఁ, బ్రాణనాథుపాద ♦ పద్మసేవ.
సీ. వస్త్రగాధపుఁడును ♦ పక్షీంద్రుఁ డొకవేళ, వరమైత్రిఁ గనఁ జూడ ♦ వచ్చుఁ గాని
యిభరాజు మత్తసిం ♦ హేంద్రుఁ డొకటఁ బక్ష్యంబుఁ జెందుటఁ జూడ ♦ నగును గాని
వెలిజికటియు సూర్య ♦ కిరణంబు లొకవేళఁ, గలసియుండఁగఁ జూడ ♦ గలుగు గాని
కలువయుఁ బద్మినీ ♦ కాంతుఁ డొక్కట మైత్రిఁ, జెలంగుటఁ జూడఁ ♦ జెల్లు గాని
గీ. యాచకుండును యాచకుం ♦ డరియు నరియు, వంతువాసికిఁ గలహించు ♦ వైశ్యజనులుఁ
బరమమైత్రి నుండఁగఁ జూడ ♦ వచ్చుగాని, సవతులందు సఖ్యతఁ జూడ ♦ జగతి నసునె?

వెల 10 అణాలు.

వేశ్యాసహవాసఫలితము.

సీ. అగ్నిసాక్షిగఁ బెండ్లి ♦ యాడినసతిఁ బీడి, వేశ్యల దరిఁ జేరు ♦ వెఱ్ఱులార
సానియింటనె యున్కి ♦ సౌఖ్యంబు గాఁదల, పోయుచుండెదు పశు ♦ ప్రాయులార
పూర్వార్జితంబులఁ ♦ బూనిక్కమీఱఁగ వెల, యాండ్రపాలొనరించు ♦ నధములార
కమనీయ దేహంబు ♦ గణికాంగనారతి, సంకటపడఁ జేయు ♦ జారులార
గీ. బంధుజనబోధనల రోసి ♦ పగలు రేయి, రోవెలందులఁ గూడెదు ♦ క్రూరులార
కులము మర్యాదలను గూల్చు ♦ కూళలార, యాలకింపుఁడీ హితము మో ♦ హాంధులార.
మ. ధనమే ప్రాణము ద్రవ్యసంగ్రహణమే ♦ ధర్మంబు, వశ్యప్రిపీ
డనమే నిష్ఠ, యసత్యమే వ్రతము, బల్ ♦ డంబంబె విజ్ఞానమౌ
చనమా రోచెలికట్టి దానికయి యా ♦ శం జెందఁగా నేలనో
మనమా! స్వస్థతఁ జెంది యింక మనుమా ♦ మౌర్ఖ్యంబుఁ బోనాడుమా.
మ. అనపత్యంబోవఁ గూడుటొక్కటియు, న ♦ న్యాయంబుగా నింటభా
ర్యను నేకింపుచుటరెండు, రోగచయవా ♦ రాశిం దగుల్కొంట మూఁ
డును, వారాంగవఁ గోరువారలకు మూఁ ♦ డుం గాన యోజించి యో
మనమా స్వస్థతఁ జెంది యింక మనుమా ♦ మౌర్ఖ్యంబుఁ బోనాడుమా.

వెల 4 అణాలు.